శ్రీః

# భూమిక

ఆజానశుద్ధచరితే పరమార్థ బోధే
వైరాగ్యశక్తివిభవేపి చ యే విశిష్టాః
తత్పాదపంకజరజః పరిపూతశీర్షాన్
లక్ష్మీపతి ర్లలిత దృష్టిభి రీక్షతాన్నః।

## విశిష్టాద్వైతసిద్ధాంతముయొక్క ప్రాచీనత

వేదాంతులు అని వ్యవహరింపబడే వైదికులు, ప్రస్తుతకాలంలో ఈదేశంలో మూడు రకములైనవాళ్లుగా కనబడుతారు. శ్రీశంకరాచార్యులవారి సిద్ధాంతాన్ని అనుసరించినవారు, శ్రీరామానుజాచార్యులవారి సిద్ధాంతాన్ని అనుసరించేవాళ్లు, శ్రీ మధ్వాచార్యులవారి సిద్ధాంతాన్ని అనుసరించేవాళ్ళున్నూ ఈ మూడురకములు. వీరందరూ మన ఉపనిషత్తులను ప్రమాణముగా అంగీకరించినవారే. కాని ఆ ఉపనిషద్వాక్యాలకి అర్థాలని చెప్పటంలోమాత్రం వారందరూ వేరువేరు అభిప్రాయాలు గలవారు. వీరిలో మొదటి రెండురకములవారిచే ఆదరించి చెప్పబడిన సిద్ధాంతములు చాలా ప్రాచీనమైనవనే చెప్పుకోవాలి. శ్రీశంకరాచార్యులవారికి పూర్వం శ్రీగౌడపాదులు అనే ఒక ఆచార్యుల చేతను, వారికి పూర్వం మరికొంతమంది ఆచార్యులచేతను అద్వైతమతం ఉపదేశింప బడినది. వారికి పూర్వమున్నూ అతిప్రాచీనులైన ఒక అద్వైతవాది ఉండేవారనీ, వారినుండి, భేదాభిప్రాయముతో వేరైనారని తెలియటానికి కారణం ఉన్నది. కాని ఆ ప్రాచీనాద్వైతుల సిద్ధాంతం, మాయావాదాన్ని శ్రీ శంకరులు దృఢపరచటానికి తగినవిధంగా ఉన్నదని చెప్పటానికి తగిన ఆధారాలు లేవు. శ్రీమద్రామానుజాచార్యపరంపర శ్రీబోధాయనులనే ప్రసిద్ధులైన మహర్షికాలం నుండి వస్తున్నదేనని తెలుస్తోంది. ఆ బోధాయనుల సమయంకూడా, వేదాంతసూత్రాలను రచించినవారున్నూ, మహాభారతకర్తయైన వ్యాసమహర్షియే అని అందరిచేతను అంగీకరింపబడిన శ్రీబాదరాయణుల కాలానికి సమీపమైనదని చెప్పవచ్చును. ఈ బోధాయనులు శ్రీ బాదరాయణుల వేదాంతసూత్రాలకి అతివిస్తృతంగా "వృత్తి" అనే పేరుగల ఒక వ్యాఖ్యానాన్ని రచించేరు. ఈ వృత్తి గ్రంథంలో చెప్పబడిన అనేక విషయాలు శంకరభాష్యంలో పూర్వపక్షంగా చెప్పబడియున్నవి. ఈ వృత్తి గ్రంథానికి టంకనామధేయులైన ఆచార్యులవారు ఒక వ్యాఖ్యానాన్ని రచించేరు.

ఈ టంకమహాచార్యులవాక్యములను “వాక్యకారుల వాక్యములు” అని భాష్యకర్తలు ఉదాహరిస్తున్నారు. బ్రహ్మనంది అని శ్రీభాష్యకారులచే చెప్పబడిన వేదాంతికూడా ఈ టంకమహాశయులేనని పెద్దలంటారు. శ్రీవేదార్థసంగ్రహవ్యాఖ్యానకర్తయైన శ్రీసుదర్శనాచార్యులవారు అట్లు టంకమహాశయులే బ్రహ్మనంది అని చెప్పడంతోబాటు శ్రీ వేదాంతదేశికులుకూడా తమ తత్త్వటీక అనే గ్రంథంలో అదే విషయాన్ని అనుగ్రహించేరు. ఈ టంకాచార్యులు ఒక గొప్ప బ్రహ్మవేత్తయనీ, వాదాలలో అతి సమర్థులుగానూ ఉండి యుండాలని అంగీకరించక తప్పదు.

తమిళదేశవిద్వాంసుడనే అర్థం వచ్చే ద్రమిడాచార్యులనే పేరుగల మరియొక విశిష్టాద్వైతాచార్యులు శ్రీబాదరాయణసూత్రాలకి భాష్యాన్నొకదాన్ని రచించేరనికూడా తెలుస్తోంది. శ్రీమద్రామానుజులు ఈ ద్రమిడాచార్యకృతమైన సూత్రభాష్యాన్నే “భాష్యం” అని పేరుపెట్టి దానినుంచే ఎన్నో వాక్యాలను తమ శ్రీభాష్యంలో సంగ్రహించేరు. శ్రీశంకరుల ఛాందోగ్యభాష్యానికి వ్యాఖ్యానం రాసేటప్పుడు ఆనందగిరి అనే ప్రసిద్ధ అద్వైతవేదాంతి ద్రమిడాచార్యుల ఉపనిషద్భాష్యాన్ని గురించి ప్రస్తావించి, దానిని ఒక గొప్ప గ్రంథంగా చెప్పేరు. శ్రీ శంకరుల ఉపనిషద్భాష్యంలోకూడా, అక్కడక్కడ, ఆ కాలంలో మరొక భాష్యంకూడా ఉన్నదనిసూచించే కొన్నివాక్యాలని రాసేరు. ఈ ద్రమిడాచార్యుల ఉపనిషద్భాష్యాన్నే వారు దృష్టిలో పెట్టుకొన్నట్లు భావించటానికి హేతువున్నట్లు కనిపిస్తోంది. ఆకాలంలో వేరొక భాష్యంకూడా ఉన్నట్లు ఎక్కడా కనపడదు. వేదాంతసూత్రాలు మొదలైన మూలగ్రంథాలకి భాష్యం రచించిన శ్రీమద్రామానుజులు కూడా వారి కాలానికి పూర్వముండియున్న ఇతర విశిష్టాద్వైత ఆచార్యులున్నూ ఉపనిషత్తులకు ఒక్కటైనా విశిష్టాద్వైతసిద్ధాంతపరంగా వ్యాఖ్యానం రచించకుండా వదలి వేయటానికి ఆ కాలంలో ఈ ద్రమిడాచార్యుల ఉపనిషద్భాష్యం ప్రచారంలో ఉండడమే కారణమౌతుందని భావించవచ్చును.

ద్రమిడాచార్యుల తరువాత శ్రీవత్సాంకులనీ, గుహదేవులనీ, ఇద్దరు గొప్ప ఆచార్యులు ఉన్నట్లు తెలుస్తోంది. శ్రీవత్సాంకులు అనేవారు ద్రమిడాచార్యుల సూత్రభాష్యానికి ఒక వ్యాఖ్యానం రాసినట్లు ఉన్నది. గుహదేవులు విశిష్టాద్వైత సిద్ధాంతవిషయంగా కొన్ని గొప్ప గ్రంథాలను రచించినట్లుగా తెలుస్తున్నది. కాని ఇక్కడ చెప్పబడిన గ్రంథాల్లో ఏఒక్కటీ ఇప్పుడు లభించటం లేదు. శ్రీభాష్యంలోనూ, వేదార్థసంగ్రహంలోనూ ఉదాహరింపబడిన కొన్ని వాక్యాలు “ఆయా గ్రంథాలు ఒకప్పుడు ఉండినవి” అని తెలియ చెప్పటమే తప్ప వేరు గుర్తులేమీ ఇప్పుడు లేవు. ఈ ఆచార్యుల నామధేయాలు మాత్రం శ్రీ యామునాచార్యులవారి సిద్ధిత్రయంలోనూ, శ్రీమద్రామానుజులవారి వేదార్థసంగ్రహం



లోనూ ఘనంగా కీర్తించబడ్డాయి. సిద్ధిత్రయంలో టంకాచార్యులు భాష్యకారులైన శ్రీవత్సాంకమిశ్రులు అని ఈ విశిష్టాద్వైతాచార్యుల పేర్లతోపాటు భర్తృమిత్ర, భర్తృహరి, బ్రహ్మదత్త మొదలైన కొన్ని అద్వైతాచార్యుల పేర్లు ఉదాహరింపబడినాయి. శ్రీ వేదార్థసంగ్రహంలో బోధాయన, టంక, ద్రమిడాచార్య, గుహదేవ, కపర్ది, భారుచి అనబడే నామాలు కనబడుతాయి. మహావిద్వాంసులైన ఈ ఆచార్యుల గ్రంథాలన్నీ ఈ విధంగా లుప్తమైపోవటం చాల శోచనీయమైనదే. అయినా, ఆ గ్రంథకర్తలచే చెప్పబడిన విశేషమైన, అరుదైన విషయాలన్నీ ప్రస్తుతకాలంలో ఉన్న శ్రీయామునుల సిద్ధిత్రయం మొదలైన గ్రంథాల్లోనూ, శ్రీమద్రామానుజుల శ్రీభాష్యం, శ్రీ వేదార్థసంగ్రహం ఈ రెండు గ్రంథాలలోనూ ఉదాహరింపబడి మనకి అందుబాటులోకి తేబడటం కొంత ఆశ్వాసకరమే.

విశిష్టాద్వైతసిద్ధాంతముయొక్క ప్రాచీనత ఇంతమాత్రమే కాదు. శ్రీవిశిష్టా-ద్వైతులందరూ పాంచరాత్రమతానుసారులు. ఈ పాంచరాత్ర మనేది శ్రీమన్నారాయణుని చేతనే ప్రకాశింపచేయబడిందన్నది వారి సిద్ధాంతము. ఈ పాంచరాత్రంలో ఆలయాల్లోనూ, గృహాల్లోనూ భగవానుని అర్చారూపిగా ఆరాధనము చేయవలసిన క్రమం చెప్పబడి ఉండటమేకాకుండా, ఉపనిషత్తులలో చెప్పబడిన తత్త్వహితపురుషార్థాలు విస్తరంగానూ, స్పష్టంగానూ వివరింపబడియున్నాయి. చిదచిదీశ్వరులనే తత్త్వత్రయము; చేతనాచేతనములకు భగవానునికీ ఉన్న శరీరశరీరి భావమూ, శ్రీమన్నారాయణుడే పరదేవత అనిన్నీ, ఇటువంటి విషయాలే పాంచరాత్రంలో చేయబడిన తత్త్వనిర్ణయాలు. భగవానుని శరణంగా పొందటమే మనకు పరమహితమని పాంచరాత్రంవల్ల చేయబడే ఉపదేశమూ, ఉపనిషత్తులో చెప్పబడినవిషయమే అని విశిష్టాద్వైతుల సిద్ధాంతం. పురుషార్థవిషయంలో కూడా ఉపనిషత్తులు చెప్పినదానికి, పాంచరాత్రం చెప్పినదానికీ ఏవిధమైన భేదమూలేదని, కనుక భాగవతమతమని చెప్ప వచ్చును. ఈ పాంచరాత్ర సిద్ధాంతమే శ్రీవిశిష్టాద్వైతసిద్ధాంతమని చెప్పవచ్చును. ఈ పాంచరాత్రసిద్ధాంతం మహాభారతంలో విస్తారంగా చెప్పబడింది. శ్రీబాదరాయణులు, తమ వేదాంతసూత్రాలలో కూడా ఈ పాంచరాత్రాన్నిగురించి ప్రస్తావించేరు. కనుక విశిష్టాద్వైతసిద్ధాంతము శ్రీవ్యాసులవారి కాలానికే బాగా స్థాపితమైయుండేదని, అందుచేత అప్పటికే అది పురాతనమైనదనీ, చెప్పవచ్చును. సూత్రాలైతేనేమి, భగవద్గీత అయితేనేమి, పాంచరాత్రతంత్రములైతేనేమి, ఎంతకాలంనుంచీ ఉన్నాయి ఎప్పుడు అవతరించేయి? అనే విషయాలగురించి నిర్ణయించటానికి మనకి ఇప్పుడు లభించే సామగ్రీ అంతాకూడా సరిపోయేవి కావన్నది సత్యం. ఇంతవరకూ నిరూపకులందరిచేతనూ అతిప్రయాస

పూర్వకంగా, ఈవిషయంలో చేయబడిన ప్రయత్నాలన్నీ విఫలమైనాయనే చెప్పాలి. అయినా, స్థూలంగా, ఈ గ్రంథాలన్నీ చాలాకాలంగా వస్తూన్నాయని చెప్పటానికి ఆ సాధనసామగ్రి అంతా సరిపోయినదే. వాటిని అవలంబించి మనం శ్రీవిశిష్టాద్వైత సిద్ధాంతమును శ్రీవ్యాసులవారికాలానికే నడుస్తున్న సిద్ధాంతంగానే చెప్పవచ్చు. ఆళ్వారులచేతకూడా ఈ సిద్ధాంతమే ఆదరింపబడియుండటంవల్ల ఇది చాలా ప్రాచీనమనే ఒప్పుకొనవలెను.

## సిద్ధాంతస్వరూపము.

ఇట్లు చాలాకాలంనుండీ ప్రచారంలోనున్నప్పటికీ, ఈ సిద్ధాంతానికి ఉపనిషత్తులు ఎట్లా ముఖ్యమైన ఆధారమైనాయనిన్నీ, ఎట్లా బోధిస్తున్నవో అనిన్నీ, విచారించవలసినది వివేకులైనవారికి ప్రాప్తము. శ్రీవేదార్థసంగ్రహంలో శ్రీరామానుజులు ఈ విచారమునే చేస్తున్నారు. “సమస్తకల్యాణగుణములకు స్థానమైనవాడున్నూ, ఏ ఒక్క హేయగుణముచేతనూ స్పృశింపబడనివాడున్నూ అయిన శ్రీమన్నారాయణుడే జగత్తంతటికీ పరమకారణవస్తువు. చేతనవస్తువైన జీవాత్మ, అచేతనవస్తువులైన ప్రాకృతవస్తువులు – వీటన్నిటికంటెనూ ఆ ఈశ్వరుడు అత్యంతమూ విలక్షణమైనవాడు. అతడు చేతనాచేతన వస్తువులన్నింటినీ తనకు శరీరముగా కలిగియున్నాడు. అతడే సమస్తచేతనులచేతను పరమగతిగా పొందబడతగినవాడు. ఆవిధముగా అతనిని పొందుటకు ఆయన కృపయే ముఖ్యోపాయము, ఆ కృపకు మనము ఆయనకు చేయు భక్తిప్రపత్తులు వ్యాజములగుచున్నవి. ఆ భక్తియు వేదనము, ఉపాసనము మొదలగు శబ్దములచే చెప్పబడు జ్ఞాన విశేషమే. అది ఉపాసకులచే చేయబడు వర్ణాశ్రమధర్మానుష్ఠానమును అంగముగా కలిగియున్నది. ఆ భగవానుడు తన నిత్యేచ్ఛచే ఒక స్థానవిశేషమందు భక్తులకు ఆనందకరమైన ఒక దివ్యమంగళవిగ్రహముతో ఆవిర్భవించి యుండును. ఆ విగ్రహమును ఆ స్థానమును అతడి స్వరూపమువలెనే అందరికిని పరమప్రాప్యములు” ఇత్యాది అర్థములే ఉపనిషత్తులలో ప్రతిపాదింపబడియున్నవని ఈ గ్రంథంలో నిరూపించబడుచున్నది.

ఉపనిషత్తులలో మనం రెండువిధములైన వాక్యములను చూస్తాము. కొన్ని వాక్యాలు ‘బ్రహ్మము గుణములు లేనిది’ అని చెప్పుచున్నవి. మరికొన్ని వాక్యాలు ‘బ్రహ్మానికి జ్ఞానం, బలం, మొదలైన కల్యాణగుణాలన్నీ ఉన్నాయి’ అని చెప్తున్నాయి. ఈ రెండు రకాలైన వాక్యాలూ పరస్పరవిరుద్ధములైనవిగనుక రెండూ తత్త్వములుగా ఉండటం కుదరదుగదా! వీటిలో ఏదో ఒకటే తత్త్వంగా ఉండగలదు. అందుచేత వేదాల ఆప్తత్వం సిద్ధించాలి అంటే, ఈ రెండువిధములైన వాక్యములకూ పరస్పరం విరోధం లేకుండా ఒక సమన్వయాన్ని చేయటం సాధ్యమా అన్నది విచారించవలసియున్నది. గుణములన్నీ



గుణియొక్క వాస్తవస్థితిని బహిర్గతంజేసేవే గనుక అపరిచ్ఛిన్నమైన బ్రహ్మానికిగుణాలని చెప్పటం న్యాయానికితగదని వాదించి శ్రీ శంకరాచార్యులు నిర్గుణవాక్యాలకే ప్రాధాన్యం ఇయ్యాలని నిర్ణయించారు. “ఏకమేవాద్వితీయమ్”(వస్తువు ఒక్కటే, రెండవది లేదు) “నేహ నానాస్తి”(అనేకత్వమనేదే ఇక్కడ లేదు) వంటి బ్రహ్మైక్యాన్ని తెలిపేవాక్యాలే వారికి ప్రమాణం. “బ్రహ్మానికి గుణములు ఉన్నవి” అని చెప్పే వాక్యములన్నీ వారికి అప్రమాణాలే అవుతున్నాయి. వీటిని కార్యబ్రహ్మమని వ్యవహరించబడే మాయాగ్రస్త బ్రహ్మమును గురించినవే అని వారు ప్రక్కకి నెట్టివేసేరు. ఇట్లా పరమైనటువంటి బ్రహ్మాన్ని గురించిన వాక్యాలు కొన్ని, అవరమైనటువంటి (వ్యావహారిక)బ్రహ్మాన్ని గురించినవి మిగిలినవి అని విభాగం చేయటానికి ఉపనిషత్తుల్లో ప్రమాణం ఏదీ కనబడ లేదనేదే దీనికి శ్రీమద్రామానుజాచార్యులవారి ముఖ్యాక్షేపం. ఉపనిషత్తులు నిర్గుణబ్రహ్మం అని ఒకటుంటుందని ఎక్కడా ఒక్కచోటకూడా చెప్పనే లేదుగనుక నిర్గుణవాక్యాలకు క్షయం వినాశము మొదలైన హేయగుణాలు బ్రహ్మానికి లేవని చెప్పటంలోనే తాత్పర్యమని మనం అర్థం చెప్పుకోవాలనే శ్రీమద్రామానుజులవారి అభిప్రాయం.

చేతనాచేతనవస్తువులు బ్రహ్మంకంటె వేరైన వస్తువులనీ, అవి సత్యమైనవే అనిన్నీ చెప్పటం, బ్రహ్మం ఒక్కటే ఉంటుందని చెప్పటానికి విరోధం కాదా? అని వచ్చే శంకకి ఈ క్రింది విధంగా సమాధానం చెప్పబడుతోంది. అవి వేరైన వస్తువులైనా, అవి బ్రహ్మాన్ని వదలియుండే యోగ్యత లేనివి అనిన్నీ, బ్రహ్మానికి విశేషణములవటంచేతనూ, బ్రహ్మమొక్కటే ఉన్నదని చెప్పే వాక్యాలకు చేతనాచేతనముల సత్త ఏ విధంగానూ విరోధించేది కాదు. ప్రళయదశలోనూ, సృష్టిదశలోనూ ఈ బ్రహ్మమొక్కటే ఉంటుంది. ప్రళయదశలో అతిసూక్ష్మమై ఎటువంటి నామరూపములూ లేకుండా ఉండే చేతనా–చేతనములను తనయొక్క విశేషణములుగా ఆ బ్రహ్మం కలిగియుంటున్నది. సృష్టిదశలో ఆ చేతనాచేతనవస్తువులే ఆ బ్రహ్మముయొక్క సంకల్పంచేత సూక్ష్మదశని వదలి స్థూలములై ప్రళయదశలోవలెనే ఆ బ్రహ్మానికి విశేషణాలుగా ఉంటున్నాయి. ఇట్లు ఆ విశేషణాలకి బ్రహ్మాన్ని వదలి వేరై ప్రత్యేకమైన స్థితే ఎప్పుడూ లేదుగనుక బ్రహ్మం ఒక్కటే ఉన్నది అని చెప్పటానికి ఆక్షేపం ఉండే అవకాశమే లేదు. ఇదే వారిచేత చెప్పబడే సమాధానం. “బ్రహ్మం ఒక్కటే సత్యం, ఇతరములన్నీ అసత్యం అన్నదాన్నికూడా విశిష్టాద్వైతులు ఒక విధంగా అంగీకరిస్తున్నారు. సత్యం అనే శబ్దానికి వికారానికి ఆస్పదం కాకుండా ఉండే వస్తువని అర్థం చెప్పి, చేతనాచేతనాలను విశేషణాలుగాగల ధర్మిగా ఉండే బ్రహ్మ స్వరూపానికి ఎటువంటి మార్పులూ లేవుగనుకనూ, విశేషణమైయుండే చేతనాచేతన–వస్తువులకు మాత్రం సృష్టిప్రళయకాలాల్లో మార్పులు ఉండటంచేతను బ్రహ్మం సత్యమనీ,

ఇతరములైనవి అసత్యములనీ చెప్పవచ్చునని వాదిస్తున్నారు. చేతనులకు జ్ఞానసంకోచవికాసములనే మార్పులు, అచేతనవస్తువులకు స్వరూపంలోనే మార్పులున్నూ ఉంటాయి. ఆ కారణంచేతనే అవి అసత్యములౌతున్నాయి అని వారిచేత ఒప్పుకొనబడినాయి. విశేషణములుగా ఉండే చేతనాచేతనాలలో బ్రహ్మముయొక్క సంకల్పప్రకారమూ ఇటువంటి మార్పులు కనబడుతున్నా, వాటిని విశేషణములుగా గల బ్రహ్మాన్నిమాత్రం ఆ మార్పులు స్పర్శించలేవనిన్నీ వారి సిద్ధాంతము. ఇట్లు వారి భావాలని చెప్పటం అవిద్యచేత బ్రహ్మం ఆక్రమించబడినప్పటికీ, ఆ అవిద్యాకార్యములచేత ఆ బ్రహ్మం స్పృశించబడకుండనే ఉంటుంది అని అద్వైతులచేత అంగీకరింపబడిన ప్రతిపాదనవంటిదే. ఈ విధంగా బ్రహ్మం గుణములులేనిదే అనే అర్థంఉన్న ఉపనిషద్వాక్యాలకి హేయగుణములు లేవు అనటంలోనే తాత్పర్యమనిన్నీ, సృష్టిని చెప్పే వాక్యాలకి చేతనాచేతనవస్తువులైన విశేషణాలు మాత్రం మార్పులను పొందుతాయని తాత్పర్యం అనిన్నీ, బ్రహ్మైక్యాన్ని చెప్పే వాక్యాలకి విశేషణాలతో కూడిన విశేష్యమైన బ్రహ్మంలోనే తాత్పర్యమనిన్నీ, బ్రహ్మం అద్వితీయం (అంటే, రెండవది లేదు ) అనే వాక్యాలకి ఆ బ్రహ్మం తప్పిస్తే మరొక నియంత లేడనటంలోనే తాత్పర్యమనిన్నీ అర్థం చెప్పే పక్షంలో విరుద్ధాలుగా తోచే వాక్యాలన్నిటికీ సరియైన సమన్వయం చెప్పబడుతున్నది గదా!

గ్రంథవిషయవివరణం

ఇవన్నీ వేదవాక్యాలకి సవిశేషపరత్వాన్ని నిరూపించే ఈ గ్రంథంమొదటి భాగంలో, విస్తారంగా వివరింపబడి ఉన్నాయి. వీటిని వివరించేటప్పుడు శ్రీభాష్యకారుల ఆర్జవమూ, వేదవాక్యాల యథార్థమైన తాత్పర్యాన్ని చూసి గ్రహించటంలోనూ వాటిని స్పష్టంగా బహిర్గతం చేయటంలోనూ ఉన్న అభినివేశం, యథార్థాన్ని తెలుసుకొనవలెననే శుద్ధమైన జిజ్ఞాస వంటి విశేషమైన గుణాలు అన్యాదృశంగా ప్రకాశించటం ఈ గ్రంథాన్ని అవధానంతో శ్రద్ధగా చదివేవారందరికీ బాగా కనబడుతాయి. ఈ విధంగాఅనేకవిధాలుగా తమ పక్షాన్ని సాధించే ప్రమాణాలను చెప్పటమే కాకుండా తరువాత పరమతశంకా నిరసనంలో ఈ గ్రంథం ప్రవర్తిస్తున్నది. శంకర,భాస్కర,యాదవప్రకాశమతాలను నిరసించటంతోబాటు, శ్రీమన్నారాయణుడిని తప్ప వేరు దేవతలకు పరమకారణత్వాన్ని చెప్పే మతములుకూడ నిరసింపబడినాయి. వేదవాక్యాలను ఎత్తుకున్నా, ఆ వేదానికి ఉపబృంహణములైన స్మృతి, ఇతిహాస, పురాణాదులను ఎత్తుకున్నా, సరైన న్యాయవిచారం చేసేవారికి అన్ని వాక్యాలచేతనూ శ్రీమన్నారాయణుడే పరతత్త్వముగా చెప్పబడుతున్నాడని బాగా తెలుస్తుంది. అంతేకాకుండా ఆ తరువాత అంతవరకూ ఉపపాదింపబడిన అర్థాన్ని దృఢపరచటంకోసం సిద్ధవ్యుత్పత్త్యభావవాదమని చెప్పబడే మీమాంసకుల మతం



ఖండింపబడు తున్నది. శ్రీభాష్యం మొదలైనవాటిలో ఇది సంబద్ధంగా కనబడే యుక్తులని, ప్రమాణాలనీ చూపినా విశేషమైన యుక్తులని, ప్రమాణాలనీ ఇందులో చూడవచ్చు.

ఈ విధంగా, ఇతరమతాల నిరసనాన్ని చేసిన తరువాత, విశిష్టాద్వైతులకంటె ఇతరవేదాంతులకి అనభిమతమైన నిత్యవిభూతియొక్క సమర్థనాన్ని చివరలో చేసేరు. ఈ ప్రాకృతప్రపంచానికి బయట అప్రాకృతమైన స్థానవిశేషం ఒకటి ఉన్నదనీ, అందులో ఏ సందర్భంలోనూ కర్మబంధంలో చిక్కుకొనని కొంతమంది జీవులు ఎల్లవేళలా పరమాత్మ యొక్క మహిమను సేవిస్తూ దానివల్ల కలిగే ఆనందాన్ని అనుభవిస్తూంటారనీ, అక్కడ భగవానుడు దివ్యమంగళవిగ్రహంతో నిత్యులకూ, ముక్తులకూ ప్రకాశిస్తూంటాడనీ, ఇవన్నీ పరమాత్మ స్వరూపానికి ఇతర ప్రాకృతప్రపంచంవలె ప్రకారములుగా ఉంటూ, వాటివలెనే ప్రళయకాలంలో ఎటువంటి లయమునూపొందకనే పరమాత్మయొక్క నిత్యసంకల్పం కారణంగా నిత్యములుగానే ఉన్నవనీ, ఈ స్థానవిశేషాన్ని పొందటానికి ముక్తజీవులచేత అనుసరించబడే మార్గమొకటి అర్చిరాదిగా ఉండుననీ, ఉపనిషద్వాక్యముల నుండి నిశ్చయమౌతున్నదనీ ఇక్కడ ఉపపాదింపబడుతున్నది. ఈ విషయాలని సమర్థించటంలో శ్రుతిస్మృతిమొదలైనవాటి వాక్యాలే ప్రమాణాలుగా అవలంబించబడినాయి. ఇట్లా కేవలం శాస్త్రప్రమాణాలను మాత్రం ఆధారంగా తీసుకొని ఇవి సమర్థింపబడినాయనే కారణంచేత ఇవి అంతగా ఆదరణీయములుగానేరవని కొంతమంది ఈకాలపు నిరూపకుల అభిప్రాయము. ఏదో ఒక అభినివేశంచేత శ్రీభాష్యకారులు వీటిని విశిష్టాద్వైతమత ప్రతిపాద్యాలలోకి తీసుకువచ్చి చేర్చినారనీ, ఇట్లు ఇవి చేర్చబడినప్పటికీ, వారిచేత స్థాపించబడిన విశిష్టాద్వైతమతము ఇతరాంశములలో చాలా శ్లాఘ్యంగా ఉండటంచేత ఈ దోషం దానిని అంతగా బాధింపజాలదనిన్నీ ఈ నిరూపకులు గ్రంథాలలో వ్రాసియుండటాన్ని మనం చదువుతున్నాం. కాని, ఎట్లా ఈ ప్రతిపాదనల అభ్యుపగమం విశిష్టాద్వైతమతానికి లోటుపాట్లని కలిగిస్తున్నదో మాత్రం మనకి చెప్పలేదు. యుక్తులచేత ఏయే విషయాలు స్థాపించదగినవో వాటినిమాత్రం దోషాలులేనివని మనచేత ఒప్పుకొనదగినవన్నది వారి అభిప్రాయమైన పక్షంలో ఆప్తవాక్యాలతోమాత్రం స్థాపింపదగినవైన అతీంద్రియ వస్తువుల నన్నింటినీ, వారునిరాకరించే ప్రసంగంచేసే అద్వైతులు, విశిష్టాద్వైతులు మొదలైన వేదాంతులందరూ అతీంద్రియవిషయాల విషయంలో శ్రుతిస్మృత్యాది ఉపబృంహణాలనీ మాత్రమే ప్రమాణాలుగా అంగీకరిస్తారు. ఇంద్రియగోచరములైన విషయాలని తప్పిస్తే మిగతావాటిలో ఎందులోనూ కూడా యుక్తికి అవకాశమే లేదుగనుక ఇంద్రియాలకి అందని నిత్యవిభూతివిషయంలో యుక్తులకు అవకాశమే లేదని చెప్పటం ఆ నిత్యవిభూతి యొక్క యథార్థతని అంగీకరించే సిద్ధాంతానికి ఎటువంటి లోటుపాట్లనూ ఆవహింపచేయ

లేదు. సర్వశక్తుడైన ఈశ్వరుడు ఈవిధంగా, ఒక లోకాన్ని సృష్టించటమో, లేక దానిని నిత్యంగా స్థాపించటమో అసాధారణమైన దివ్యమంగళవిగ్రహమొకదానిని ధరించటమో చేస్తే, ఎట్లా ఆయన అశక్తుడౌతాడు? అందుచేత ఈ నిత్యవిభూతిని చూసి ఎవ్వరూ భయపడటానికి కారణం లేదు. వేదప్రామాణ్యాన్ని అంగీకరించినవారందరూ ఈ విభూతిని అంగీకరించవలెను. దీనిని అంగీకరించకపోతే వారు వేదంతాలూకు ప్రామాణ్యాన్ని శంకిస్తున్నారనటానికి ఆక్షేపం లేదు.

గ్రంథకర్త చరిత్రము

ఈ గ్రంథాన్ని కటాక్షించినవారు శ్రీమద్రామానుజులు. వీరు చెన్నైనగరానికి సమీపంలోనున్న శ్రీపెరుంబూదూర్ అనే గ్రామంలో శ్రీ కేశవసోమయాజి అనే మహానుభావుడికి కుమారుడుగా క్రీ.శ. 917లో అవతరించేరు. శ్రీ యామునాచార్యుల శిష్యులలో ఒకరైన శ్రీశైలపూర్ణులకు ఇద్దరు అక్కచెల్లెళ్ళు ఉండేవారు. వారిలో ఒకరైన కాంతిమతి అనేవారు ఈ రామానుజాచార్యులవారి తల్లిగారు. బాల్యంలో బాలశిక్ష అంతా పూర్తియైన తరువాత, తరువాతి విద్యాభ్యాసానికి ఆ రోజుల్లో కాంచీపురంలో ప్రసిద్ధ విద్వాంసుడుగా పేరుగల యాదవప్రకాశులవద్ద ఈ పిల్లవాడిని మేనమామగారైన శ్రీశైలపూర్ణులు చేర్పించేరు. వీరు ఆ ఆచార్యులగృహంలోనే నివసిస్తూ వారినుండి ఎప్పటికప్పుడు మంచిమార్గంలో శిక్షింపబడుతూ వారినుండి, తర్కం, మీమాంస మొదలైన సామాన్యశాస్త్రాలన్నింటినీ పరిపూర్ణంగా, స్పష్టంగా అభ్యసించేరు. పూర్వమహర్షుల కాలంలో పిల్లవాళ్ళని ఆచార్యుల విద్యాభ్యాసానికి చేరిస్తే, ఆపిల్లలు ఆ ఆచార్యుడి ఇంట్లోనేఉంటూ, భిక్షాచరణంవల్ల లభించే అన్నాన్ని ఆచార్యుడివద్దకి తెచ్చి సమర్పించి, తరువాత వారి అనుమతిపొంది వారిచేత వడ్డించబడిన అన్నాన్ని తిని ఆవిధంగా ఉంటూండటం జరుగుతూ ఉండేది. శ్రీమద్రామానుజులకాలానికి కూడా, ఈ పద్ధతి నడుస్తూండేదని తెలుస్తోంది. బాల్యంలో ఆవిధమైన శిక్ష చిన్నవాళ్ళకి ప్రాప్తమయ్యే పక్షంలో కదా ఆ చిన్నవాళ్ళకి మంచి నడువడి, మంచిగుణా లబ్బటం బాగా వస్తాయి! ఇటువంటి ఏర్పాటుకు విరుద్ధంగా నేటికాలంలో చిన్నవాళ్ళు స్వతంత్రంగా తమకి ఇష్టమైన రీతిలో తమకి కావలసిన స్థలాల్లో భోజనం చేసి తమ అభిమతస్థలాల్లో నివసించటం సదసద్వివేకంలేకుండా, సంఘాలని ఏర్పాటు చేసుకుంటూండేటట్లు తల్లిదండ్రులు వదిలేస్తున్నారు. దీన్ని చూస్తూంటే, ఇక జనాలకి మంచి ఏవిధంగా సంభవిస్తుందన్నది ఎన్నో పెద్ద శంకలు మనస్సులో కలుగుతున్నాయి. ఈ కాలపు పిల్లలు దైవభక్తి లేక, పెద్దల విషయంలో ఎటువంటి మర్యాదలు ప్రదర్శించకుండా, శాస్త్రాలకి అనుగుణంగా లేకనూ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూంటే, అట్లావాళ్ళ నడవటం అంతాకూడా వాళ్ళని మనం చిన్నప్పుడు చిన్నవయసులో నేర్పటంలో



ఉన్న దోషాల బలమనే చెప్పుకోవలెను.

యాదవప్రకాశులవద్ద సుశిక్షితులైన శ్రీమద్రామానుజులు విద్యలను అభ్యసించటంలో కొన్ని వేదాంతగ్రంథాలని అభ్యసించవలసిన దురదృష్టం కలిగింది. కొన్ని వేదాంతగ్రంథాలని చదివినతరువాత ఉపనిషత్తులను అభ్యసించటం మొదలైంది. ఆ అధ్యయనంలో కొంచెంకాలంగడిచిన తరువాత కొన్ని ఉపనిషద్వాక్యాలకి యాదవ ప్రకాశులచేత చెప్పబడిన అర్థం తమ మనస్సుకి ప్రశస్తంగా తోచలేదు. అంచేత మరోవిధంగా అర్థం చెప్పవచ్చుగదా అని రెండుమూడుసార్లు శిష్యుడు ఆచార్యులని అడగగా, అదే కారణంగా ఇద్దరికీ అప్రీతి కలిగింది. ఇద్దరూ ఒకరినివదలి ఒకరు దూరమవవలసి వచ్చింది. ఆ తరువాత శ్రీరామానుజులు కంచి దేవరాజపెరుమాళ్ల సన్నిధిలో పెరుమాళ్ళకి యథోచితం అనేకవిధములైన కైంకర్యాలని చేస్తూండగా వారికి అనురూపమైన ఒక భార్య లభించగా ఆమెని వివాహం చేసికొని వారు గృహస్థధర్మాలని నెరవేరుస్తూ కాలం గడుపుతూండేవారు. ఈ సమయంలో శ్రీ యామునాచార్యులవారు అతివృద్ధులై శ్రీరంగంలో ఉంటూ వారెందరో శిష్యులకి ఆ రోజులలో వేదాంతగ్రంథాలని ప్రవచనం చేస్తూ వచ్చేరు. కర్ణాకర్ణిగా, శ్రీరామానుజుల మేధస్సును, భగవద్భక్తిని అనుష్ఠానంగురించిన్నీ శ్రీయామునాచార్యులు విని వారిని తమవద్దకు రప్పించుకొనవలెనని ఆశించి, మహాపూర్ణులు అనే తమశిష్యులొకరిని శ్రీరంగంనుంచి కాంచీపురానికి పంపేరు. శ్రీరామానుజులున్నూ అదివరకే శ్రీయామునాచార్యుల మహత్త్వాన్ని గురించి ఎన్నో విధాలుగా విని ఉండటంచేత ఈవిధంగా వారు తమను వారివద్దకు వచ్చేటట్లుగా నియమనం చెయ్యటం తమకి ఒక మహాభాగ్యంగా భావించి వెంటనే ఆ మహాపూర్ణులతో శ్రీరంగం బయలుదేరి వెళ్ళేరు. వారు శ్రీరంగం చేరిననాడు వారు రావటానికి ఒకటిరెండు ఘడియలముందు, శ్రీయామునాచార్యులవారి ప్రాణవియోగం జరిగింది. ఆవిధంగా జరగడంతో చాల దుఃఖించినవారై శ్రీరామానుజులు శ్రీయామునుల ఉత్తరక్రియలు పూర్తి అయ్యేంతవరకూ అక్కడే ఉండి, తిరిగి కాంచీపురం వచ్చి, పూర్వంలాగనే భగవత్సన్నిధిలో కైంకర్యాలని చేస్తూ వచ్చేరు. ఆరోజుల్లో శ్రీ దేవరాజపెరుమాళ్ళమీది ప్రీత్యతిశయంచేత, కాలమంతా పెరుమాళ్ళసన్నిధిలోనే ఉంటూండి ఇతరవిషయాలన్నిటినీ వదలివేసి, భగవదేకచిత్తులై, వర్తిస్తూన్న శ్రీ కాంచీపూర్ణులు అనే ఒక వైశ్యభక్తులతో వీరికి సమాగమం కలిగింది. అప్పుడు వారిద్దరికీ ప్రబలమైన పరస్పర సౌహార్దం కలిగింది. ఈరకంగా ఆ రామానుజులకు శ్రీరంగం వెళ్ళాలని, శ్రీయామునాచార్యుల శిష్యులైన మహాపూర్ణులవద్దనుండి, మంత్రోపదేశములను పొందవలెననే త్వర ఒకటి కలిగి, శ్రీ కాంచీపూర్ణులతో తమ అభిప్రాయాన్ని చెప్పి, వారివద్దనుండి బయలుదేరి రావటంలో,

మార్గమధ్యంలో శ్రీమధురాంతకంలో శ్రీమహాపూర్ణులని సేవించటం జరిగింది. ఎదురుజూడని ఈ సన్నివేశంతో ఇద్దరికీ చాలా సంతోషం కలిగింది. వెంటనే అక్కడనే శ్రీమహాపూర్ణులు, శ్రీరామానుజులకు అష్టాక్షరీమంత్రరాజాన్ని ఉపదేశం చేసేరు. ఉప దేశమైన తరువాత, ఇద్దరూ కాంచీపురం చేరి, కొంతకాలం వేదాన్తవిచారాలను చేస్తూ కాలాన్ని గడిపేరు. తరువాత, శ్రీ మహాపూర్ణులు తిరిగి వెళ్ళిపోవలసి వచ్చింది. దాంతో శ్రీమద్రామానుజులు కూడా సంసారంమీద విరక్తికలిగి చతుర్థాశ్రమస్వీకారం చేసేరు. శ్రీదేవరాజపెరుమాళ్ సన్నిధిలోనేఉంటూండి తమని ఆశ్రయించిన ఆస్తికులందరికీ వేదాన్తప్రవచనములు చేస్తూవచ్చేరు. ఇలా ఉండగా, కాంచీపురానికి సమీపంలోనున్న కూరం అనే గ్రామంలో నివసిస్తూండే ధనికులైన శ్రీకూరేశులు అనే ఒక ఆస్తిక మహాశయులు, శ్రీరామానుజుల భాగినేయులైనదాశరథిఅనేవారున్నూ, ఇంకా మరికొంత మందిన్నీ వారిని ఆచార్యులుగా వరించి వారి ముఖ్యశిష్యులుగా అయినారు.

ఇట్లా కొంచెంకాలం గడిచింది. అతరువాత శ్రీరంగంనుంచి చాలామంది శ్రీవైష్ణవులు శ్రీరామానుజాచార్యులవారిని శ్రీరంగం వేంచేయాలని ప్రార్థించగా, ఆ ప్రార్థనకి అంగీకరించి, తమ ఆప్తశిష్యులైన దాశరథితోబాటు శ్రీరంగం చేరేరు. వీరు కాంచీపురం వదిలి వెళ్ళిన స్వల్పకాలానికే శ్రీకూరేశులుకూడా తమ ఆస్తినంతటినీ పేదవాళ్ళకి పంచిపెట్టి, తాము, తమపత్నితో కలసి శ్రీమద్రామానుజాచార్యులవారి సన్నిధికి చేరుకున్నారు. అక్కడ ఉంఛవృత్తిచేసుకుని జీవిస్తూ ఆచార్యకైంకర్యం చేస్తూ పరమానందాన్ని అనుభవిస్తూవచ్చేరు. శ్రీరామానుజాచార్యులవారున్నూ ఈ సమయంలో తమకి అంటూ కొన్ని రహస్య ఉపదేశాలని జాగ్రత్తగా సంరక్షించుకుంటూ వచ్చిన శ్రీయామునాచార్యులశిష్యులైన గోష్ఠీపూర్ణులు మొదలైనవారిని, శాస్త్రార్థములను చెప్పేవిధంగా వారిని ఉపసదనం చేసి వారినుండి ఆయా ఉపదేశాలన్నింటినీ పొందేరు. శ్రీగోష్ఠీపూర్ణులనుండి మంత్రాలను గ్రహించటంకోసం శ్రీరామానుజాచార్యులు పద్ధెనిమిది తడవలు శ్రీరంగంనుండి గోష్ఠీపురం వెళ్ళేరని ఐతిహ్యం చెప్పుతున్నది. ఈసమయంలోనే తిరుపతి యాత్రగా వెళ్లి అక్కడ ఒక సంవత్సరంకాలం ఉండి తమ మేనమామగారైన శ్రీశైలపూర్ణులవారివద్ద శ్రీమద్రామాయణరహస్యార్థాలను గ్రహించేరు.

ఈ విధంగా రహస్యార్థోపదేశాలన్నింటినీ పొందిన తరువాత, పూర్వాచార్య పరంపరగా ఉపదేశింపబడిన విశేషార్థాలనన్నింటినీ తరువాతికాలంలో వచ్చే మహాజనుల ఉపకారార్థం గ్రంథరూపంగా వ్రాయాలనే ఒక అత్యుదారమైన తలంపు శ్రీమద్రామానుజాచార్యులవారికి కలిగింది. దాని ఫలంగానే వారు అనుగ్రహించిన మొదటి గ్రంథం ఈ శ్రీవేదార్థసంగ్రహం. తరువాత శ్రీ వ్యాసులవారిచేత రచించబడిన



వేదాంతసూత్రాలకి భాష్యాన్ని వ్రాయనారంభించినవారై దాన్ని పూర్వాచార్యుల అనుగ్రహించిన ప్రకారం వ్రాయాలని తలంచి, దానికోసమని భగవద్రామానుజులు తమ శిష్యులైన శ్రీకూరేశులతోబాటు మరికొందరు శిష్యులతోనూ ఉత్తరదేశాలని తిరిగి కాశ్మీరదేశం పోయి, అక్కడనున్న శ్రీబోధాయనవృత్తిగ్రంథాన్ని చదివి, తరువాత అక్కడనుండి తిరిగి శ్రీరంగం వచ్చి, శ్రీ కూరత్తాళ్వానుల సహాయంతో శ్రీభాష్యాన్ని అనుగ్రహించేరు. ఈ యాత్రలో శ్రీ కూరేశులే కాక ఇంకా ఎంతోమంది శిష్యులు వెళ్ళేరని, మొదట ఆళ్వార్‌తిరునగరి మొదలైన దక్షిణదేశాలకి వెళ్ళి తరువాత అక్కడనుండి అనంతశయనం మీదుగా ద్వారక, మధుర, బదరికాశ్రమం వెళ్ళి అక్కడనుండి కాశ్మీరం చేరినట్లు తెలుస్తోంది.కాశ్మీరంలో ఉండినప్పుడు వారికి చాలా కష్ఠంమీద గ్రంథాన్ని చదవటానికి మాత్రమే అనుమతి లభించిందని దాని ప్రతి ఒకదానిని వ్రాసుకొనేందుకు అక్కడున్నవారు అనుమతి ఇవ్వలేదని, దానికోసం శ్రీకూరేశులు అక్కడున్నప్పుడు వృత్తిగ్రంథాన్ని పూర్తిగా హృదయస్థం చేసుకొన్నారని ఐతిహ్యము చెప్పుతున్నది. వృత్తిగ్రంథంలోని వాక్యాలలో కొన్ని వాక్యాలు శ్రీభాష్యంలో కనబడుతున్నవి అనేదే వీరు వృత్తిగ్రంథాన్ని ఆధారంగా చేసుకొనే శ్రీభాష్యాన్ని అనుగ్రహించేరనిచెప్పటానికి తగిన ప్రమాణం. ఈ వృత్తిగ్రంథాన్ని చదవటానికి వీరు కాశ్మీరయాత్ర చేసేరనేది యథార్థమా అని శంకించేవారు కొంతమంది ఉన్నారు. బాధకప్రమాణం ఎక్కడా కుదరక ఐతిహ్యాలన్నీ మనకు ప్రమాణాలేగనుక ఇట్లా వారు శంకించటానికి ఎలాంటి కారణమూ లేదు.

శ్రీభాష్యాన్ని అనుగ్రహించినతరువాత వేదాంతసారం వేదాన్తదీపం అనే గ్రంథాలని, శ్రీభాష్యంతాలూకు సంగ్రహంగా చదివినవారి సౌకర్యంకోసం వేరువేరుగా రచించేరు. వీటి తరువాత భగవద్గీతాభాష్యం, గద్యత్రయమూ నిత్యగ్రంథమున్నూ అనుగ్రహింపబడ్డాయి. శ్రీరంగంలో ఉండి వీరు ఆశ్రితులను అనుగ్రహించిన కాలంలో వేలకొద్దీ జనాలు వీరి శ్రీపాదాలని ఆశ్రయించారు. దాదాపుగా ఏడువందలమంది సన్యాసులును, డెబ్బైనలుగురు సింహాసనాధిపతులున్నూ. తరువాత శ్రీరామానుజాచార్యులవారిచే నియమింపబడదగినవారు ఎన్నోవిధముల యోగ్యతలుగల పెద్దలున్నూ, ఇంకా లెక్కకుమించిన ఎంతోమంది పుణ్యపురుషులు, స్త్రీలున్నూ శ్రీమద్రామానుజులను దైవంగానే ఆశ్రయించినట్లు తెలుస్తోంది. దాదాపుగా డెబ్బైతిరునక్షత్రాలవరకూ వారు అక్కడనే ఉన్నారు. శ్రీయామునాచార్యులవారికి ప్రాణవియోగం వచ్చినప్పుడు శ్రీరామానుజాచార్యులు వారి దేహాన్ని సేవించినట్లున్నూ అప్పుడు వారి కుడిచేతి వేళ్ళు ముడుచుకొని ఉండడాన్ని చూచి, దగ్గరనున్నవారిని “ఇది

ఏమి" అనిప్రశ్నించగా, వారు "శ్రీయామునాచార్యులవారికి మూడుకోరికలు ఉండినవి వాటిని తీర్చలేకపోవటంచేత ఆ మూడువ్రేళ్ళున్నూ ముడుచుకొనే ఉండిపోయినాయి" అని చెప్పటంతో శ్రీరామానుజులు ఆ మనోరథాలను తాము నెరవేరుస్తామని చెప్పినట్లున్నూ, అప్పుడు వారు ఆవిధంగా ఒప్పుకొనటంతో ఆ వ్రేళ్ళు విడ్డాయనిన్నీ ఒక ఐతిహ్యంఉన్నది. శ్రీవ్యాససూత్రాలకు భాష్యం ఒకదానిని వ్రాయాలని, ఆ మూడింటిలో ఒకటి. అది ఇప్పుడు నెరవేరినది. మరి రెండు శ్రీశఠకోపులవారివద్దనూ, శ్రీపరాశర మహర్షివద్దనూ శ్రీవైష్ణవు లందరికీ ఉన్న ప్రతిపత్తిని సూచించేందుకు వారి నామములను తగిన పాత్రులు ఇద్దరు శ్రీవైష్ణవవిద్వాంసులకు పెట్టవలెనని అన్నవే. వీటినికూడా నెరవేర్చటానికి తమ మేనమామగారుగను, ఆచార్యులుగాను ఉన్న శ్రీశైలపూర్ణుల కుమారులకు శ్రీశఠకోపుల తిరునామాన్ని "కురుకేశులు" అనే పేరునూ, తమకి సుహృత్తుగను, శిష్యులుగను ఉన్న శ్రీ కూరేశుల కుమారులకు పరాశర, అనే నామాన్నీ అనుగ్రహించేరని ఐతిహ్యము. వీరు ఇద్దరూ ఆయా నామాలకి తగినట్టుగా, అయినారని వారువారు రచించిన గ్రంథాలవల్ల చక్కగా ప్రకటితమౌతోంది. కురుకేశులు అన్న వారు శ్రీ శఠకోపుల తిరువాయ్‌మొழிకి "ఆరాయిరప్పడి"అన్న పేరుతో అత్యద్భుతమైన వ్యాఖ్యానాన్ని కటాక్షించేరు. శ్రీపరాశరులవారు రచించిన గ్రంథాలలో శ్రీసహస్రనామ భాష్యం, శ్రీరంగరాజస్తవము, శ్రీగుణరత్నకోశమున్నూ ఈ మూడూ వారి ప్రసిద్ధిని తెలియ చెప్పటానికి చాలు.

వార్ధక్యంలో శ్రీరామానుజులకు స్వల్పమైన కష్టాలు కలిగించే సంఘటనలు కొన్ని జరిగేయి. అప్పుడు చోళదేశపు రాజైన కులోత్తుంగచోళుడు అనే ఒక వీరశైవుడు "శివుడే పరదేవత" అని అంగీకరించి ఒక పత్రాన్ని పంపించాలని ఒక శాసనం శ్రీరామానుజులకు పంపేడు. శ్రీ కూరేశులు అనే శ్రీమద్రామానుజుల శిష్యులు తామే పోయి నారాయణ పరత్వాన్ని స్థాపించి రావాలని శ్రీరామానుజులనుండి అనుమతి పొంది, చోళరాజుసభకి శ్రీమహాపూర్ణులనే శ్రీరామానుజుల ఆచార్యులతోకూడా పోయి చేరేరు. అక్కడికి పోయిన ఇద్దరున్నూ వాదించినప్పుడు రాజుకి కోపంవచ్చి వారిద్దరి కన్నులను పెరికివేయమని భటులకు ఆజ్ఞ ఇచ్చేడు. అట్లే వారి నేత్రాలు పెరుకబడినాయి. ఆ బాధతో వారు తిరిగి శ్రీరంగం వస్తున్నపుడు శ్రీమహాపూర్ణులకి బాధ వయస్సుచేత సహించలేనిదై దారిలోనే మరణించేరు. శ్రీ కూరేశులు మాత్రం శ్రమపడి శ్రీరంగం చేరేరు. అప్పుడు శ్రీరంగంలో రాజాజ్ఞచేత శ్రీవైష్ణవులకి పట్టణప్రవేశం అనుమతించకబడకపోవటంచేత వారు అక్కడినుండి తిరిగి చాలా ప్రయాసతో మధురవైపు పోయి, తిరుమాలిరుంజోలై చేరి అక్కడ నున్న కొంతమంది సాధువులచేత ఆదరింపబడి అక్కడనే నివసిస్తూండేవారు. రాజుదగ్గరనుండి



మొదటి ఆజ్ఞరావటంతోనే శ్రీరామానుజులున్నూ శ్రీరంగంలో ఉండడానికి భయపడి శ్రీకూరేశులకి ఏమయిందో అని అనుమానిస్తూనే కొంతమంది శిష్యులతో శ్రీరంగాన్ని వదలి రాత్రుళ్ళలో ప్రయాణిస్తూ ఒకగ్రామంనుంచి మరొక గ్రామానికి చేరుతూ నీలగిరి అడవులను చేరి చివరగా మైసూరుకి పడమటగా 50మైళ్ళ దూరంలోనున్న వహని పుష్కరిణి అనే ఒక స్థలంచేరి అక్కడినుండి బయలుదేరి నివాసయోగ్యమైన స్థానాన్నొకదాన్ని వెతుక్కుంటూండగా తూర్పున సాలగ్రామం అనే ఒక గ్రామం వచ్చింది. అక్కడ ఉన్నవారు కొంచెం ఆదరించటంతో అక్కడ నే కొంతకాలం ఉన్నారు. ఆంధ్రపూర్ణులని తరువాత ప్రసిద్ధిచెందిన శిష్యులు ఒకరు అక్కడ వారిని ఆశ్రయించేరు. అదే సమయంలో దగ్గరనున్న తొండనూరనే ఒకచోట ద్వారసముద్రం అనే ఒక చిన్న జైనదేశపురాజు పిశాచంచేత పీడింపబడుతున్న తనకుమార్తెతో మాంత్రికులను వెతుక్కుంటూ వచ్చేడు. శ్రీరామానుజులు అక్కడికి వెళ్ళినప్పుడు ఆ రాజు ఎవరో ఒక పెద్దవారు అక్కడకి వచ్చేరని తెలుసుకొని వారిని రమ్మని ప్రార్థించగా, వీరు అక్కడికి వెళ్ళి అతడి ప్రార్థనతో అతడి కుమార్తెకి చికిత్స చెయ్యటానికి అంగీకరించి, ఇరవైయొక్కరోజులు తన కమండలతీర్థంచేత భగవన్నామాన్ని జపించి ఆ రాజకుమారికను ప్రోక్షించుతూ వచ్చేరు. ఆ ప్రోక్షణమాత్రంచేతనే ఆ రాజకుమార్తె యొక్క సమస్తరోగములున్నూ తొలగిపోయినదై చక్కగా లేచినది. రాజు చాలా సంతోషించి శ్రీరామానుజులమహిమను, వారి కల్యాణగుణములనూ చూచి, వారిశ్రీపాదములను ఆశ్రయించి జన్మచేత తనకి ఉన్న జైనమతాన్ని వదలి వైష్ణవమతాన్ని స్వీకరించేడు. తరువాత అక్కడ ఎంతోమంది జైనులు కలిసి శ్రీరామానుజులతో మతవిషయంగా వాదించినట్టుగను, అప్పుడు శ్రీరామానుజులు ఒక తెరలోనుండి వెయ్యి పడగలున్న ఆదిశేషుడిగా ఆవిర్భవించి అందరికీ ఏకకాలంలో ప్రత్యుత్తరాలు ఇచ్చేరని అది చూచిన జైనులు భయపడిపోయి దిక్కుదిక్కులకి పారిపోయినారనిన్నీ ఐతిహ్యాము చెప్పుతోంది.

ఈవిధంగా ఆ తొండనూరులోనే ఇరవైసంవత్సరాలకాలం వేంచేసి శ్రీరామానుజులు అనేకులకి ఆత్మోజ్జీవనోపాయాలని అనుగ్రహించేరు. అప్పుడు అక్కడ వారియొక్క శ్రీపాదములను ఆశ్రయించినవారిలో ఎంతోమంది ప్రసిద్ధవిద్వాంసులుండేవారు. వారి సంతతిలో జన్మించిన కొంతమంది పెద్దలు ఇప్పటికిన్నీ అక్కడ కనబడుతారు. మైసూరుకి కొంచెం ఉత్తరంగానున్న మేలుకోట అని వ్యవహరింపబడుతున్న తిరునారాయణపురం అనే దివ్యదేశంలో ఒకచోట శ్రీమన్నారాయణుడి దివ్యమంగళవిగ్రహాన్ని చూచి, ఎత్తుకొని ఆ తిరునారాయణపురంలోనే ప్రతిష్ఠించి అక్కడ ఆ భగవానుడికి ఒక పెద్ద కోవిలనికూడా కట్టేరు. అప్పుడు మరొకనాడు స్వప్నంలో మరొక అతిశయం వారికి కనపడింది. శ్రీమన్నారాయణుడి దివ్యమూర్తి యైన రామప్రియులు అనే విగ్రహమొకటి ఢిల్లీలో ఒక

మ్లేచ్ఛరాజపుత్రికవద్ద ఉన్నట్టుగను. ‘దానిని వెనుకకు తీసుకొని రావటానికి ఉద్యుక్తులై ఢిల్లీకి పోయి, మహాప్రయాసతో తమ ఇష్టాన్ని సాధించుకొని తిరిగి వచ్చి తిరునారాయణ పురంలో ఆ విగ్రహాన్ని ప్రతిష్ఠించి శాస్త్రోక్తంగా నిత్యతిరువారాధనలు,ఉత్సవాదులనీ శాశ్వతంగా జరిగేందుకు కావలసిన ఏర్పాట్లను చేసేరు. మైసూరుమహారాజుకూడా శ్రీరామానుజుల జ్ఞానాన్ని, శక్తినీ చూచి, వారియందు పూర్ణమైన ప్రతిపత్తితో భగవత్కైంకర్యమునకు కావలసిన వ్యవస్థలనన్నింటినీ చేసేరు. శ్రీకూరేశులకిన్నీ శ్రీమహాపూర్ణులకున్నూ కలిగిన విపత్తు వారికి అప్పుడు శిష్యపరంపరద్వారా తెలిసింది. వారిని గురించి చాలా దుఃఖించి శ్రీ కూరేశులను చూడవలెనని కోరికతో వారు అక్కడి నుండి బయలుదేరేరు. అక్కడనున్న శ్రీవైష్ణవులందరూ వారు ప్రయాణానికి సన్నాహాలు చెయ్యటం చూసి వారి ప్రతికృతిని ఒకదానిని విగ్రహరూపంగా తిరునారాయణపురంలో వేంచేపుచేయటానికి అనుమతించాలని వారందరూ ప్రార్థించగా, వారికి అట్లు అనుమతి నిచ్చి, అక్కడినుండి బయలుదేరి చాలా తొందరగా శ్రీరంగం వచ్చేరు. చోళదేశపు రాజైన కులోత్తుంగుడి కాలంకూడా ఇంతలోఅయిపోయినందున వీరికి శ్రీరంగం చేరటానికి గాని, అక్కడ పూర్వంలాగనే సిద్ధాంతప్రవచనం చెయ్యటానికిగాని ఎటువంటి శ్రమకూడా కలగలేదు. నేత్రహీనులైన శ్రీ కూరేశులని కలిసి, వారిబాధచేత తాముకూడా చాలా దుఃఖించినవారై, వారి మనస్సుకి ఓదార్పుమాటలని చెప్పి హితములైన కార్యాలని చేస్తూ యథాపూర్వం సిద్ధాంతాన్ని స్థాపించటంలోనూ, ప్రవర్తింపచేయటంలోనూ ప్రవర్తిస్తు, కొంతకాలం వేంచేసియున్నారు. చోళదేశరాజుతాలూకు క్రూరరాజ్యనిర్వాహం నడిచినప్పుడు చిదంబరంలో వేంచేసియున్న శ్రీ గోవిందరాజపెరుమాళ్ళవిగ్రహానికి అపాయం వచ్చేటట్టు  సూచనలురాగా, కొంతమంది శ్రీవైష్ణవులు ఆ విగ్రహాన్ని అక్కడినుండి తీసుకొనివచ్చి తిరుపతిలో దాచియుంచేరనే వృత్తాంతం వారికి అప్పుడు తెలిసింది. దాంతో వారు శ్రీగోవిందరాజులను తిరిగి ప్రతిష్ఠించాలని భావించి దానికోసం తిరుపతి వేంచేసి అక్కడ ప్రజల ప్రార్థనతో తిరుపతిలోనే ఒక కోవిలని నిర్మింపచేసి, ఆ విగ్రహాన్ని అక్కడే ప్రతిష్ఠింపచేసేరు. ఇప్పుడు క్రింది తిరుపతిలో ఆ పెరుమాళ్ళే సేవ సాయిస్తున్నారు. తరువాత అక్కడినుండి శ్రీరంగం తిరిగి వచ్చి కొంతకాలం పూర్వంలాగనే ప్రజలకు ఉపకారకమైన  కార్యాలని చేస్తూ శ్రీభగవానుడి నియమనంప్రకారం ప్రాకృతమైన ఈ తిరుమేనిని వదలి నిత్యవిభూతిని అలంకరించేవిధంగా జరిగింది. ఆ విధంగా పరమపదానికి వేంచేయటానికి కొంచెం ముందుగా శ్రీ కూరేశులుకూడా పరమపదించేరు.

ఇది ఈ మహాత్ముని చరిత్రం వీరు సకలకల్యాణగుణములచేతనూ పరిపూర్ణులైన వారని నిరూపించప్రయత్నించటం అనావశ్యకమే. వీరి చరిత్రలో ఇక్కడ చెప్పబడని



కొన్ని ఐతిహ్యాలని యథార్థమనిభావించి వీరిమీదకొందరు అదేకారణంగా దూషణములనుచెయ్యటం మనం విన్నాం. ఆ ఐతిహ్యాలన్నీ అసత్యాలే గనుక ఆ దూషణలకి అవకాశమే లేదు. ఒకప్పుడు, శ్రీకాంచీపూర్ణులనే తమ వైశ్యస్నేహితులను తమ గృహానికి భోజనంకోసం పిలచి వారివిషయంలో తమకున్న ప్రీత్యతిశయంచేత వారు భోజనం చేసినతరువాత మిగిలిన అన్నాన్ని తాము తినవలెనని శ్రీరామానుజులు ఉద్యుక్తులైనారనిన్నీ, తమ ఆచార్యులైన మహాపూర్ణులన్నూ తామున్నూ ఒకే ఇంట్లో ఉంటూన్నప్పుడు ఒకప్పుడు తమభార్య ఆచార్యపత్నితో వివాదపడటాన్ని చూసి, కోపం తెచ్చుకొని భార్యను వారి పుట్టింటికి పంపివేసి తురీయాశ్రమాన్ని స్వీకరించేరనిన్నీ, శ్రీగోష్ఠీపూర్ణులవద్ద పద్ధెనిమిది సారులు వెళ్ళి వారినుండి పొందిన రహస్యమంత్రాలను వారి ఆజ్ఞకున్నూ వారికి తాము చేసిన ప్రతిజ్ఞకి విరుద్ధంగానూ మంత్రగ్రహణం చేసిన ఉత్తరక్షణంలోనే బహిరంగంగా అధికారి, అనధికారి అనే తేడా లేకుండా, అందరూ ఉజ్జీవించవలెనని పెద్ద సమావేశంలో అందరికీ తెలిసేలా గట్టిగా చెప్పి, ఉపదేశించేరని, తాము సన్యాసిగా ఉన్న సమయంలో ఒకప్పుడు తమకి ఒక ఆపత్తు రావటంతో తమను ఆ ఆపదనుండి తప్పించుకొనటంకోసం వేషం మార్చి గృహస్థుగా వస్త్రం మొదలైన వాటిని ధరించి ఆ విధంగా అనుష్ఠానాదులని చేసేరనీ, ఢిల్లీనుంచి శ్రీరామప్రియవిగ్రహాన్ని వెనుకకు తేవటంలో పంచములచేత తమకి లభించిన సహాయాన్ని గురించి వారికి అ ఆలయప్రవేశాన్ని, అది శాస్త్రవిరుద్ధమని తెలిసీ అనుగ్రహించేరనీ, తొండనూరులో జైనులను వాదంలో జయించినతరువాత ఆ రాజు తనకి విధేయుడైయుండగా అతనితో తనకి ప్రతివాదులైన ఎంతోమంది జైనులని రాళ్ళతో బాధింపచేసేరనీ, ఇంకా ఇలాంటి ఎన్నో ఐతిహ్యాలని కొంతమంది చెప్పటం ఉన్నది. కాని అట్టివి కొంచమైనా నమ్మతగినవి కావు. శ్రీరామానుజులవద్ద తమకున్న గౌరవాతిశయంతో వారి శిష్యపరిశిష్యులలో కొందరు ఈ విధమైన ఐతిహ్యాలను కల్పించి వారి చరిత్రంలో చేర్చినారనే మనం గ్రహించవలెను.  బాధకప్రమాణములలో ఐతిహ్యములన్నీ అప్రమాణములే.

అందరూ ఆత్మోజ్జీవనం పొందాలనే తీవ్రమైన ఆశతో వర్ణంచేతనూ, ధనం చేతనూ జ్ఞానంచేతనూ అతినిహీనులైనవారి విషయంలో మంచి గుణాలేమైనా కనబడితే అది ఏవిధమైన ఆగ్రహమూ లేక ప్రీతితో ఆదరించే ఉదారత, భూతదయ, సత్యవచనం, ఇంకా ఇటువంటి ఉత్తమగుణాలు రామానుజులవద్ద స్వాభావికంగానే ఉండినవని వారి చరిత్రనుండి బాగా తెలుస్తుంది. వీటన్నింటికంటే చాలా ఉత్తమమైన మరొకగుణవిశేషం వారిలో ఉన్నది. ఆ గుణమేమిటంటే భగవత్కటాక్షం పురుషప్రయత్నంచేతగాని జ్ఞానవిశేషంచేతగాని సాధించుకొనతగినదికాదు గనుక దానిని వారు భగవానుడి

యందుగల ప్రీతిచేతనే పొందేరని చెప్పాలి. ఆ గుణం భగవానుడివద్ద వారు చేసినది హార్దమైన ఉత్తమమైన భక్తిమాత్రమే. ప్రీతి అనేది పురుషప్రయత్నంచేత కలిగించుకొన గలిగినది కాదు. అది మనస్సులోంచి ప్రవహించిరావాలి అన్నదే లౌకికులు చెప్పేది. ఆ ప్రీతి సామాన్యులవిషయంలో గలిగి ఉన్నదే అయితేదానిని జన్మాంతరవాసనచేత కలిగినదేనని, అదే భగవానుడి విషయంలో అతిశయించినదే అయితే దాన్ని భగవత్కృపచేత కలిగినదేనని వైదికులు చెప్తారు. ఆళ్వారుల విషయంలో వలె శ్రీమద్రామానుజులవిషయంలోకూడా ఈ ప్రీతి ఎటువంటి మరుపు లేనిదిగను, చాలా అతిశయించినదిగాను ఉండటంచేత పెరుమాళ్ళకృపచేతనే కలిగింది అనే చెప్పుకొనవలె. శ్రీరామానుజుల జ్ఞానవిశేషంగూర్చి వారి గ్రంథాలే విస్తారంగా చెప్పుతాయి.

ఈ మహాత్ములు సాయించిన గ్రంథాలు - 1. శ్రీ వేదార్థసంగ్రహం, 2. శ్రీభాష్యం అనబడే శారీరకసూత్రాలకు వ్యాఖ్యానం, 3. భగవద్గీతాభాష్యం, 4. వేదాంతసారం, 5. వేదాంతదీపం, 6. గద్యత్రయం, 7. నిత్యగ్రంథం అనే ఏడు గ్రంథాలు.

శ్రీరామానుజుల కాలం క్రీ.శ. 1017- 1137

యోసావచ్యుతభక్తియన్త్రవిభవాత్కోలాహలం దుష్కులే
వాగ్వజ్రైరుదమర్దయ చ్ఛకలాశః కుర్వంస్తదాడంబరమ్।
మార్గం వైదికమస్తదోషమకరోద్భోగక్షమం శాశ్వతం
కారుణ్యాంబునిధిస్స లక్ష్మణముని ర్జీయాత్సతాం శ్రేయసే॥

వంగీపురం వాసుదేవదాసః

శ్రీః

భగవద్భాష్యకారులు

శ్రీమద్రామానుజాచార్యులవారిచే

అనుగ్రహింపబడిన

వేదార్థ సంగ్రహమ్

---

శ్రీసుదర్శనసూరివారి

తాత్పర్యదీపికను అనుసరించి

వంగిపురం శ్రీ వాసుదేవాచార్యులవారిచేత1934లో

తమిళభాషలో వ్రాయబడిన వ్యాఖ్యానము

శ్రీభాష్యం శ్రీనివాసాచార్యులచేత

తెలుగుభాషలో అనువదింపబడినది.

శ్రీరస్తు

శ్రీమతే వేంకటేశాయ పరస్మై బ్రహ్మణే నమః

శ్రీమతే రామానుజాయ నమః

ఉపోద్ఘాతము

ఓం నమో వేఙ్కటేశాయ జగన్మఙ్గళభూమయే ।
వేదార్థసంగ్రహసుధా యత్ప్రసాదాద్వినిసృతా ॥



వేదార్థసంగ్రహసుధాం వేదాన్తాబ్ధేర్య ఆహరన్ ।
రామానుజాయ మునయే తస్మై భగవతే నమః ॥

అవిస్తృతాః సుగంభీరా రామానుజమునేర్గిరః ।
దర్శయన్తు ప్రసాదేన స్వం భావమఖిలం దృఢమ్ ॥

హే సారాసారవివేకజ్ఞులారా! సహృదయతల్లజులారా! విపశ్చిదపశ్చిములారా!

ఈ వేదార్థసంగ్రహమను వేదాంతరచన సర్వాంగ సుందరముగను, సర్వాఙ్గీణమంగళమయముగను సర్వాతిశాయిగను, సాటిలేనిదిగను దోషరహిత మైనదిగను చక్కగా రచియింపబడినది. ఇది ప్రబంధృ–ప్రబంధ–ప్రమేయ పరమవైలక్షణ్యాది దివ్యపరిమళపరికర్మితమును, తత్త్వ–హిత–పురుషార్థములయొక్క పరమయాథార్థ్య నిరూపణమును చేయు రచన. ఈ గ్రంథరాజము పరమపురుషార్థ ప్రాపణముచేత అలంకృతమును, మృదుమధురము, ఉదారము, ఉదాత్తగంభీర పదబంధములతో నిండినదియు, వికల్పములను సహించక వివిధకుతర్కకల్క కల్పితులును, కుదృష్టిమతవితతులనబడు తూలములను ఎగుర గొట్టునది.

**శ్రీః**

**శ్రీమతే లక్ష్మీనృసింహపరబ్రహ్మణే నమః**

**శ్రీమతే రామానుజాయ నమః**

**శ్రీ వేదార్థసంగ్రహః**

**అశేష చిదచిద్వస్తు శేషిణే శేషశాయినే ।**
**నిర్మలానన్తకల్యాణనిధయే విష్ణవే నమః 1**

---

శ్రీః

శ్రీనివాసపరబ్రహ్మణే నమః

రామానుజగురుం నత్వా తస్య వేదార్థసంగ్రహం
భాషాపదైర్వ్యాకరోతి శ్రీనివాసః సతాం ముదే॥
సుదర్శనార్యతాత్పర్యదీపికాదర్శితాధ్వనా
సంగ్రహం భావగంభీరం వ్యాకుర్వన్నస్మి నిర్భరః ॥

శ్రీ భాష్యకారులు వేదార్థసంగ్రహం అనే గ్రంథాన్ని సాయించాలని సంకల్పించి మొదట ఇష్టదేవతయొక్క ఉపాసనా రూపంగా గురూపాసనారూపంగానూ రెండు మంగళశ్లోకములను సాయించేరు. ఈవిధంగా మంగళశ్లోకాలని చెప్పటం స్మృతి ఆచారం వీటివల్ల వచ్చింది. ఆరంభించబడిన గ్రంథం విఘ్నములు లేకుండా పూర్తి అవటానికి గ్రంథమును విన్నవారికి దాని అర్థసిద్ధిపొందటానికీ ఈ మంగళశ్లోకరూపమైన ఉపాసనాఫలమగును.

మొదటి శ్లోకమునకు అర్థము - "సకల చేతనాచేతన వస్తువులకును శేషిగను, శేషశాయిగను, నిర్మలుడుగను అనంతునిగను ఆనందనిధిగనుఉన్న విష్ణువునకు నమస్కారము చేయుచున్నాను"



అశేష చిదచిద్వస్తు శేషిణే - సమస్తమైన చిత్తు, అచిత్తు అనబడు వస్తువులకు శేషియైన. నిత్యవిభూతి, లీలావిభూతి అని చెప్పబడుతున్న భగవానుని విభూతి రెండుగా విభాగము చేయబడు చున్నది. ఈ పదము "ఆయన లీలావిభూతిని గలవాడు" అనిన్నీ, తరువాతి పదము "ఆయన నిత్యవిభూతిని గలవాడు" అనిన్నీ చూపుతున్నవి. చేతన అచేతనవస్తువులను గలిగిన జగత్తుకంటే, బ్రహ్మము వేరైనవస్తువు అని ఈవిశేషణం సూచిస్తున్నది. జగత్తు శరీరము, భగవానుడు శరీరి (అనగా ఆ జగత్తునకు ఆత్మయైనవాడు) అన్నది మన సిద్ధాంతముగనుక, 'జగత్తు బ్రహ్మమే" అని శ్రుతులలో చెప్పబడే సామానాధికరణ్యము పూర్తిగా ఈ శరీరశరీరి సంబంధమును కలిగియున్నదేతప్ప "జగత్తును, బ్రహ్మమును ఒకటియే" అను ఐక్యతను పొందలేదు. "అశేషమైన చేతనులు" అని చెప్పుటచేత జీవుడు ఒకడు కాదు, ఆ జీవులు అనేకులు అని చెప్పుటయు జరిగినది. చేతన, అచేతనములు అని విడదీసి చెప్పుటచేత అవి రెండును వేరువేరు అని మనము తెలుసుకొన వలెను. వస్తు అను పదముచేత జగత్తు పరమార్థమే, మిథ్యకాదు అని సూచితమగుచున్నది.

శేషశాయినే - శేషునిపై పవళించియున్నవాడు - అనగా, ఆ శేషునితో కూడినవాడు అని అర్థమును చెప్పుచున్నది. శేషునితోపాటు లక్ష్మీ, పరిజనములతోకూడ కలసియున్నవాడు అని తాత్పర్యము. కనుక, నిత్యవిభూతితో కూడియున్నవాడు అని సూచింపబడుచున్నది. ఈ సంబంధము స్వాభావికము, నిత్యము అనియును సూచితమగుచున్నది.

నిర్మలానంత కల్యాణనిధయే - ఎట్టి దోషములును లేని నిర్మలుడుగను, అవధిలేనివాడుగను కల్యాణగుణములకు నిధియైనవాడును. నిర్మలుడును అపరిచ్ఛిన్నుడును, కల్యాణగుణ నిధియును అని విభాగము. నిర్మలుడనగా, హేయగుణరహితుడు, అనంతుడు అనగా ఎందును(దేశ, కాల, వస్తు) పరిచ్ఛేదము లేనివాడు. కొన్ని కొన్ని స్థలములలోనే నైర్మల్యము కనబడుచున్నను, ఆనంత్యముతో కూడిన నిర్మలత్వము ఈయన ఒక్కనిలోనే ఉన్నది అని దీనివలన చెప్పబడుచున్నది. అనంతుడు అనగా, లెక్కలేని కల్యాణగుణములు గలవాడు అనియును చెప్పవచ్చును. కల్యాణము అనునది ఆనందమును చెప్పుచున్నది. అట్టి గుణమునకు నిధియనగా, ఆనందము అనునది గుణము, ఈయన ఆ గుణమును గలవాడు అనియును అర్థము. కల్యాణ అనగా కల్యాణగుణములు అనియును చెప్పవచ్చును. ఈవిధముగా భగవానుడు హేయగుణములు లేనివాడనియు, కల్యాణగుణసంపన్నునిగను ఉన్నవాడని ఆయనయొక్క ఉభయ లింగవిశిష్టత్వము చెప్పబడుచున్నది.

విష్ణవే - ఈ శబ్దముచేత విష్ణువే పరదైవతము అని చెప్ప బడినది. మనకు ప్రాప్యముగా నుండు వస్తువు ఈవిధముగా నున్నది అనిచెప్పి, అదియే మనముపూర్తిగా అనుసరించవలసిన ఉపాయ మనుటను నమః అను శబ్దముచే చెప్పుచున్నారు. కేవలము ప్రణామముచేయుట ఉపాయముకాదు, భక్తి ఒకటియే ఉపాయము గనుక ఇచ్చుట చెప్పబడిన నమశ్శబ్దము భక్తియందు అంతర్గతము. ఈ విధముగా దేవతయొక్క ఉపాసనమును చెప్పు ఈ శ్లోకము



**పరంబ్రహ్మైవాజ్ఞమ్ భ్రమపరిగతం సంసరతి త**
**త్పరోపాధ్యాలీఢం వివశమశుభస్యాస్పదమితి।**
**శ్రుతిన్యాయాభేదం జగతి వితతం మోహనమిద**
**న్తమో యేనాపాస్తం స హి విజయతే యామునమునిః॥**

---

స్వపక్షమును కూడ సంగ్రహముగ ప్రతిపాదించుచున్నది అని భావించవలెను. నమః అను శబ్దముచే ఉపాయము, ఇతర శబ్దములచే ఉపేయమును చెప్పబడుచున్నవి. ఇవియే స్వపక్ష మందు ప్రతిపాదింపబడవలసినవి.

రెండవ శ్లోకమునకు అన్వయము: పరం బ్రహ్మైవ అజ్ఞం భ్రమపరిగతం సంసరతి, తత్ (ఏవ) పరోపాద్యాలీఢం(సచ) వివశం, తత్ (ఏవ)అశుభస్య ఆస్పదం' ఇతి శ్రుతిన్యాయాభేదంజగతి వితతం ఇదం మోహనం తమః యేన అపాస్తం యహి యామునమునిః విజయతే॥ (పరబ్రహ్మమే అవిద్యచేత కప్పివేయబడినదియు, అనేక భేదములనుచూచి భ్రమించుస్వభావము కలదియునై, జన్మ, మరణము మొదలైన దుఃఖభాగియైనది అనియు, ఆ బ్రహ్మమే పారమార్థికమైనబుద్ధి ఇంద్రియము మొదలైన ఉపాధులతో సంబంధముకలిగి కర్మవశమైయున్నది అనియు, ఆ బ్రహ్మమే చేతనాచేతనములుగ పరిణమించి అచేతనవస్తువునకున్న పరిణామయోగ్యత అను అశుభమునకును, చేతనవస్తువునకున్న అపురుషార్థాన్వయరూపమైనఅశుభమునకును ఆస్పదమగు చున్నది అనియు ఇట్లుశ్రుతిస్మృతివిరుద్ధముగా జగత్తులో వ్యాపించియుండు మోహకమైన ఈ అంధకారము అనునది ఏయామునమునులచే దూరముగా త్రోసివేయబడినదో, ఆ యామునమునులు విజయముతో విరాజిల్లుచున్నారు.

ఈ శ్లోకము ఆచార్యోపాసనారూపమైన మంగళాచారముగా నున్నది. అంతేకాక పరపక్షప్రతిక్షేపమును సంగ్రహముగా చెప్పుచున్నది. పరమతములయందు మూడుమతములు మొదటి మూడుపాదములచేతను ఇచ్చట ప్రస్తావించబడుచున్నవి. ఇతరమతములును శ్రీయామునులచే నిరసింపబడుటచేత అవియును ఇచ్చట వివక్షితములే. ఆ మూడు మతములేవియనగా,

1. శంకరమతము- బ్రహ్మమునిర్విశేషచిన్మాత్రము, అది అవిద్యచే తిరోహితమై భ్రమించుచున్నది.అదియే సంసారము. అనగా బ్రహ్మమొక్కటే ఎట్టి భేదమును లేని స్వయంప్రకాశమైన వస్తువు. మాయయొక్క సంబంధముచే జగత్తుగా అవభాసించుచు భేదదర్శనమందు భ్రమించుచు జన్మ, మరణము మొదలగు దుఃఖములను పొందుచున్నది.

2. భాస్కరమతము- పరబ్రహ్మమనునది నిర్విశేషము కాదు. సగుణమే. కానిఅది బుద్ధి, ఇంద్రియము, దేహముమొదలైన యథార్థోపాధులతో కలసి జీవుడిగా మారి భ్రమించి జన్మమరణాది దుఃఖములను పొందుచున్నది.

3. యాదవప్రకాశమతము- ఆ బ్రహ్మమే చిత్ అచిత్ ఈశ్వరుడు అని మూడుగా పరిణమించి తనకంటే వేరుగాని వస్తువులలో భేదబుద్ధిని కల్పించి భ్రమింపజేసి సంబంధమును పొందుచున్నది. అనగా బ్రహ్మమే అచిత్తుగాపరిణమించుటచేత అచిత్తుకు కనబడు పరిణామార్హతయను అశుభమునకు ఆస్పద మగుచున్నది. బ్రహ్మమే చిత్తుగా కూడ పరిణమించి చిత్తుకు కనబడు అపురుషార్థములయందు అన్వయించుట అను అశుభమునకు ఆస్పదమగుచున్నది.



ఈ విధముగ వీరి సిద్ధాంతములుండుటచేత శ్రీభాష్యకారులు ఈ శ్లోకమందు ఈ మూడు మతములనుగురించి చెప్పుచున్నారని వ్యక్తమగు చున్నది.

పరంబ్రహ్మైవ- పరబ్రహ్మమే. అనగా ఏ బ్రహ్మము హేయగుణ ములు లేనిది అనియు కల్యాణగుణములతో కూడియున్నదనియు అందుచే సమస్తపదార్థములకంటే విలక్షణమైనదనియు, స్వయంప్రకాశమే స్వభావముగాగలదనియు, అంగీకరించబడినదో, దానికే భ్రమము సంభవిం చుచున్నది యనిచెప్పుట విరుద్ధముగాదా?అనునది ఏవ అను పదమునకు తాత్పర్యము. బ్రహ్మ సంసారము, ఇవి తొలగుటకై ఏ బ్రహ్మము మనచే ఆశ్రయింపబడుచున్నదో, అదియే భ్రమించుచున్నది అనుట ఆశ్చర్యమే కదా!

అజ్ఞం - అవిద్యచే కప్పబడినదిగా చెప్పబడుచున్నది. తన స్వరూపమునే తెలుసుకొనలేదు.

భ్రమపరిగతమ్ - భేదము లేని చోట భేదమును చూచి భ్రమించుట.

సంసరతి - తిరుగుచున్నది. భేదమును తెలుసుకొనుటచేత కలుగు సమస్తదుఃఖములకును పాత్రమగుటచే సంసరించుచున్నది. ఇంతవరకును శంకరమతము.

పరోపాధ్యాలీఢం - వేరొక (తనవంటిదే సత్యమైన) ఉపాధిచే బంధింపబడి. శంకరుల మతమునందు అంగీకరింపబడు మిథ్యారూపమైన అవిద్యకంటె, సత్యమైన ఈ ఉపాధి వేరైనది అని తెలుసుకొనవలెను.

వివశం - కామపరవశమై. ఇంతవరకును భాస్కరమతము.

అశుభస్యాస్పదం - అశుభములకు ఆస్పదమగుచున్నది. అచేతనవస్తువు ఎల్లప్పుడును పరిణమించుచునే యున్నది అని దానికి అశు భము. చేతనము కర్మకు వశమై జ్ఞానసంకోచము పొందినదై అల్పమైన

**అశేష జగద్ధితానుశాసన శ్రుతినికరశిరసి సమధిగతోయమర్థః,**

అర్థకామములనెడి అపురుషార్థములను పురుషార్థములుగా భావించుట చేతనములకు అశుభములు. ఇది యాదవ మతము.

గతి శ్రుతిన్యాయాపేతమ్ జగతి వితతం - ఈ విధముగా వేదము, తర్కము ఈ రెంటికిని విరుద్ధమై జగత్తున వ్యాపించియుండి.

మోహనమ్ - మోహింపజేయునదియు. పరమార్థము కానిదానయందు పరమార్థబుద్ధిని కల్పించుటచే ఇవి మోహములే.

ఇదం తమః యేన అపాస్తమ్ - ఏ యామునులచే ఈ అజ్ఞానము నిరసింపబడినదో. అజ్ఞానమును తమస్సుగా(చీకటిగా) చెప్పుట దానికి తగియున్నదే.

స హి విజయతే - వారు విజయమును పొందుచున్నారు అని చెప్పుటచే వారియొక్క ఉపాసనము చెప్పబడుచున్నది. జయత్యతిబలో రామః అని హనుమ ఉద్ఘోషించెను గదా!

"అశేష జగద్ధిత" అనునది మొదలు "ప్రతివాదయన్తి" అన్నంత వరకు శ్రీభాష్యకారుల స్వపక్షమును సూక్ష్మముగా చెప్పుచున్నారు.

అశేషజగత్ - సకలజగత్తుకును. అనగా ఎన్నోవిధములైన అధికారులు గల జగత్తుకు, సమస్తమైన అధికారులకును

హితానుశాసన - హితమును స్పష్టముగా తెలియచేయుటయందు ప్రవర్తించుట. హితము అనగా ఉపాయము ఉపేయములను విషయముగా గలది. అనుశాసనమనగా వివరముగా జ్ఞాపనము చేయుట. ఇట్లు హితమును బోధించు ప్రవృత్తి, వేదము భ్రమను చెప్పదు అని సూచించు చున్నది. అపురుషార్థమైన స్వర్గమునకుపోవు ఉపాయమును మిక్కిలి నింద్య మైన అభిచారక్రియలను వేదము చెప్పుచున్నదే ఇది ఉపపన్నమేనా? అని ఒక శంక ఉదయించవచ్చును. వేము స్వర్గము మొదలైన అపురుషార్థ ములను చెప్పుట అటువంటి అధికారులును లోకములో నుండుటచేతనే. అత్యంతము అహితమైన అభిచారములనుచెప్పుటయు అటువంటి కోరికల



**జీవ పరమాత్మయాథాత్మ్యజ్ఞానపూర్వకవర్ణాశ్రమధర్మేతికర్తవ్యతాక**

యందు దృష్టిగల దుష్టులను భక్ష్యవిశేషములచే చిన్నపిల్లలను వశీకరించు కొనినట్లు, వారిని వశీకరించుటకే. "త్రైగుణ్య విషయా వేదాః" (2-45) అను శ్రీ గీతావాక్యమునకు శ్రీ భాష్యకారులు క్రిందివిధముగా భాష్యమును కటాక్షించిరి - లోకములోని జనులందరి విషయమునను వేదము వాత్సల్యము గలదిగనుక వారివారికి తగిన విధముగా అది హితమును ఉ పదేశించునుగదా! అట్లు ఉపదేశించనిచో రజస్తమోగుణములచే నిండిన జనములు తమచే అపేక్షింపబడు ఫలమును పొందు ఉపాయము తెలియక ఉపాదేయములు కానివాటియందు ఉపాదేయములను బుద్ధిని కలిగి ఆమార్గమున నాశమును పొందుదురు. "యథా తాంబూలాద్యర్థినఃపుత్రాః పిత్రాదిభిస్తత్ప్రదానాభావే చౌర్యాదినా ప్రణశ్యన్తి' అనునది శ్రీ తాత్పర్యచంద్రిక వాక్యము.

శ్రుతి నికరశిరసి - వేదములన శిరోభాగమునందు. పరదేవతను గురించియే ప్రతిపాదించు వేదభాగమునకు "వేదశిరస్" "వేదాన్తము" అని పేరు.వేదములు అనేకములైన శాఖలు గలవి. "సకలశాఖలయందును కనబడు వేదాన్తవాక్యములయందు అని అర్థము. 'శ్రుతిః' అనగా "శ్రూయతే నిత్యమ్' ఎల్లప్పుడును వినిపించునది అని అర్థము. అనగా, పురుషులచే చెప్పబడకపోవుటచేతనే నిత్యమైనదియు ఎట్టి దోషములులేని వేదము.

అయమర్థః సమధిగతః - ఈ అర్థము( అనగా తరువాత చెప్పబడు అర్థము) బాగుగా తెలియుచున్నది.

జీవపరమాత్మ యాథాత్మ్యజ్ఞానపూర్వక - జీవాత్మ, పరమాత్మ, వీటియొక్క యథార్థమైన జ్ఞానమును గలిగిన. అనగా, అట్టిజ్ఞానముచే కలుగు. యథార్థమైన జ్ఞానమనగా ప్రపంచమంతయు పరమాత్మను ఆత్మగా గలిగియుండుటయే యథార్థము అని చెప్పబడుచున్నది.

వర్ణాశ్రమ ధర్మేతికర్తవ్యతాక- వర్ణాశ్రమధర్మానుష్ఠానమును

**పరమపురుషచరణయుగళధ్యానార్చనప్రణామాది రత్యర్థప్రియస్తత్ప్రా**

అంగముగాగల "వెనుకచెప్పబడిన యథార్థజ్ఞానమును కలిగి, ధర్మాను ష్ఠానమును గల అనుటచే కేవలము వాక్యజన్యజ్ఞానము ఉపయోగించదని చెప్పుట. కొంతమంది ధర్మానుష్ఠానము కేవలము బ్రహ్మోపాసనమునందు ఒక ఇచ్ఛను కలిగించును అని చెప్పుదురు. మరికొంతమంది ధర్మానుష్ఠాన ముచే ప్రతిబంధములు తొలగును, జ్ఞానముచే బ్రహ్మమును పొందును. కనుక రెంటిని సమముగా కారణములగుచున్నవి అని చెప్పుదురు. ఇవి రెండును శ్రీభాష్యకారులకు అభిమతమైనవే. ఈ ధర్మములే భగవదారాధన మగుచున్నవి. అందుచే భగవానుడు ప్రసన్నుడై అనుగ్రహించుచున్నాడనియు తమమతమును ఇది సూచించుచున్నది.

పరమపురుషచరణయుగళ-పరమపురుషుని శ్రీపాదములయందు. పరమపురుష అనుటచే దేవతావిశేషమును చరణయుగళ అనుటచే దాస్యమునకు తగిన వ్యాపారము తోచుచున్నవి.

ధ్యానార్చనప్రణామాదిః- ధ్యానము, అర్చనము, ప్రణామము మొదలైన. అనగా నామసంకీర్తనము, యజనము మొదలైనవి అని సూచన. వీటియందు ధ్యానము ముఖ్యమే. అయినను, వీటిచే కలుగు పరమభక్తిని గమనించి వీటిని తుల్యములని చెప్పబడినట్లు అర్చనము, ప్రణామము లతో కూడిన ధ్యానమే ఉపేయమును పొందనీయకుండ ఆటంకపరచు ప్రతిబంధకములను తొలగించగలిగినది.

అత్యర్థప్రియః- చాల ప్రీతియైన. ధ్యానము మొదలైన అంతులేని ప్రీతిపూర్వకముగనే చేయబడవలెను. ప్రీతిలేని ధ్యానము మొదలైనవి ఉపాయములు కాలేవు అనితాత్పర్యము.

మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు అని భక్తిస్వరూపమును చెప్పు శ్లోకమందు

మద్భక్తస్తు మన్మన భవ - అత్యంతమైన ప్రీతితో నాయందు



**ద్వివమలాః । అస్య జీవాత్మనో అనాద్యవిద్యాసంచితపుణ్యపాపరూప**

మనస్సునుంచవలెను.

మద్భక్తస్తు మద్యాజీ భవ - అత్యంతమైన ప్రీతితో నాయందు శేషవృత్తిని చేయుము.

మద్భక్తస్తు మాం నమస్కురు - అత్యంతమైన ప్రీతితో నాకు నమస్సును చేయుము అనిగదా అన్వయము.

తత్ప్రాప్తిబలాః - ఇటువంటి ధ్యానము మొదలైనవి వానిని పొందుటయే బలముగా గలిగినవాడు. అత్యర్థప్రియఃప్రణామాదిభిస్తత్ప్రాప్తి బలాః అనునది అన్వయము.

అస్య జీవాత్మనః - ఈ జీవాత్మకు. పరమాత్మకంటె వేరైన స్వభావమును గల ఈ జీవునికి. వస్తుస్థితి ఈవిధముగనుండుటచే ఐక్యమెట్లు చెప్పసాధ్యము? అని భావము.

అనాద్యవిద్యాసంచిత- అనాదికాలముగా వచ్చుచున్న అవిద్యచే కలిగిన. అవిద్యయనగా - దేహమును ఆత్మయనియు, ఆత్మ స్వతంత్రమైనదనియు భ్రమించుట.

"శ్రూయతాం చాప్యవిద్యాయాః స్వరూపం కురునందన ।
అనాత్మన్యాత్మబుద్ధిర్యా అస్వే స్వమితి యా మతిః ॥"

(ఆత్మభిన్నవస్తువునందు ఆత్మబుద్ధియు, మనదికానిదానిని మనది అని భావించుబుద్ధియు అవిద్యఅని చెప్పబడును.) అవిద్యచే కామము, కామముచేత దేహప్రాప్తి, దేహప్రాప్తిచే అవిద్య అని అన్యోన్యాశ్రయరూపమైన దోషము అనాది అను పదముచే పరిహరింపబడినది.

పుణ్యపాపరూప - పుణ్యము పాపము అను రూపమున. పుణ్యము అనగా, దేహముకంటె ఆత్మ వేరు అని తలంచుటయే అది అవిద్యయొక్క కార్యము అని ఎట్లు చెప్పగలము అనినచో, ఆ జ్ఞానము ఉన్నను జీవాత్మ పరమాత్మకే శేషము అను జ్ఞానము లేకచేయబడుచున్నది గనుక అది అవిద్యాకార్యమే. స్వర్గము మొదలైన ప్రయోజనమును ఉద్దేశించిగదా

**కర్మప్రవాహహేతుక బ్రహ్మాది సురనరతిర్యక్స్థావర చతుర్విధదేహప్రవేశ క్రుతతత్తదాత్మాభిమానజనితావర్జనీయ భవభయవిధ్వంసనాయ వెూహాతిరిక్తాత్మస్వరూపతత్స్వభావ తదన్తర్యామి పరమాత్మ**

వుణ్యము చేయబడుచున్నది! శ్రీగీతాభాష్యమందు శుభాశుభపరిత్యాగీ(11×17) అనుదానిని వివరించునపుడు పాపవత్పుణ్యస్యాపి బంధహేతుత్వా విశేషాదుభయపరిత్యాగమ్.' (పాపమువలె పుణ్యమును బంధమునకు కారణము గనుక రెండింటిని త్యజించవలెను) అని చెప్పబడియున్నది. శ్రుతియందుకూడ 'న సుకృతం న దుష్కృతం' అనుదానికి తరువాత సర్వే పాప్మానః అనునది ఉండుటచే ముముక్షువునకు సుకృతముకూడ పాపమువలెనే బంధకమే అని చెప్పబడినది.

కర్మప్రవాహహేతుక - కర్మపరంపరకు కారణమైన.

బ్రహ్మాదిసురనరతిర్యక్స్థావరాత్మక - బ్రహ్మ మొదలు దేవతలు, మనుష్యులు, పశుపక్ష్యాదులు, వృక్షములు మొదలైనవి ఇత్యాదియనగా.

చతుర్విధదేహప్రవేశకృత- నాలుగువిధములదేహములలో ప్రవేశించుటచేత కలుగునట్టి.

తత్తదాత్మాభిమానజనిత- ఆయా దేహములయందు చేయబడు ఆత్మజ్ఞానఫలమై కలుగు. అవిద్యచే పుణ్యపాపరూపమైన కర్మము, దానిచే దేహప్రవేశము, దేహప్రవేశముచే దేహాత్మాభిమానము అని అనాదిప్రవాహము.

అవర్జనీయ భవ విధ్వంసనాయ - తప్పించలేనిసంసారభయమును పోగొట్టుకొనుటకు. ఇదయంతయు మిథ్య అని ఎన్నిసారులు చెప్పినను ఇది నివర్తింపసాధ్యము కాదు అని తెలియచేయబడుచున్నది.

దేహాతిరిక్తాత్మస్వరూపతత్స్వభావ - దేహముకంటె వేరైన జీవాత్మయొక్క స్వరూపము, దాని స్వభావము. దీని స్వరూపము జ్ఞానానందములను లక్షణముగా గలది, స్వభావము భగవానునికి శేషముగా నుండుట. ఉపాసించగోరువానికి ఈ రెండును అనుగుణమైనవి.

తదన్తర్యామి పరమాత్మస్వరూపతత్స్వభావ- ఆ జీవాత్మకు



**స్వరూపతత్స్వభావ తదుపాసన తత్ఫల భూతాత్మస్వరూపావిర్భావ పూర్వకానవధికాతిశయానందబ్రహ్మానుభవజ్ఞాపనే ప్రవృత్తం హి**

అంతర్యామిగా నుండు పరమాత్మయొక్క స్వరూపము, దాని స్వభావము. దీని స్వరూపము అందరికిని ప్రభువుగా ఉండు గుణము, స్వభావము, ఆశ్రితులకు శుభమైనవాడుగానుండు గుణము. ఉపాసింపబడువానికి ఈ రెండును అనుగుణమైనవి.

తదుపాసన - ఆ పరమాత్మను ఉపాసించుట. ఇది ఉపాయము, ఇది ఇంతకుపూర్వమే విస్తారముగా వివరించబడినది.

తత్ఫలభూత - ఆ ఉపాసనకు ఫలమైన.

తత్స్వరూపావిర్భావపూర్వక - ఆత్మస్వరూపావిర్భవించుటతో జరుగు. ఉపాసనముతో ఆత్మయొక్క స్వరూపము తెలియుచున్నదని భావము. శుద్ధాత్మ నిర్దుష్టమైన వస్తువు. సర్వజ్ఞత్వము మొదలగు గుణములు దానికి గలవు. ప్రకృతిసంబంధముచే జ్ఞానసంకోచము కలిగి, ఆ గుణములు ప్రకాశించకనున్నవి. కర్మబంధము వదలగనే మొదట ఆ గుణములు ఆవిర్భవించుచున్నవి. తరువాత బ్రహ్మానందము కలుగుచున్నది.

అనవధికాతిశయానందబ్రహ్మానుభవజ్ఞాపనే -అంతులేని అతిశయముతో నున్న ఆనందమును గుణముగా గల బ్రహ్మమును అనుభవించుటను అనుశాసించుట. వెనుక అనుశాసన అను పదమును, ఇచ్చట జ్ఞాపన అను పదమును ఒకే అర్థమును గలవి.

వేదాన్తవాక్యజాతం ప్రవృత్తం హి సకలవేదాన్తవాక్యములును ప్రవర్తించుచున్నవే గదా! కేవలము ఒక వాక్యమును అవలంబించి చెప్పలేదు. అన్నివాక్యములును ఈవిధముగనే చెప్పుచున్నవి అని తాత్పర్యము.

ఆ వాక్యములేవనగా -

తత్త్వమసి - నీవు అదియే. అనగా నీ పరమాత్మను ఆత్మగా కలిగియున్నావు. నీవు అని ఒక జీవునిఉద్దేశించి చెప్పబడినది.

అయమాత్మా బ్రహ్మ - ఆత్మయని చెప్పబడు వస్తువు పరమాత్మను

**వేదాన్తవాక్యజాతమ్,**

**"తత్త్వమసి" (ఛాందోగ్యే6-8-7)**

**"అయమాత్మా బ్రహ్మ" (బృహదారణ్యక 6-4-5)**

**"య ఆత్మని తిష్ఠన్ ఆత్మనోన్తరో యమాత్మా న వేద, యస్యాత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి స త ఆత్మా న్తర్యామ్యమృతః" (బృ 5-7-22)**

**ఏష సర్వభూతాన్తరాత్మాపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః (సు.7)**

**"తమేతం(కం) వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి యజ్ఞేన దానేన తపసా౽నాశకేన(బృ.6-4-22)**

---

ఆత్మగా గలది. ఇది జీవసామాన్యమునకు లక్షణము.

యఆత్మని అమృతః - ఏ భగవానుడు జీవాత్మతో ఉండి, ఆ ఆత్మయందు ఉన్నాడో, ఎవనిని ఆ ఆత్మ తెలుసుకొనలేదో, ఎవనికి ఆ ఆత్మ శరీరమో, ఎవడు ఆ ఆత్మను నియమించుచున్నాడో, ఆ వికారమును చెందని అంతర్యామి నీకు ఆత్మ. ఇట్టి వాక్యములు భేదశ్రుతులను, అభేద శ్రుతులను, సమన్వయము చేయుటచే ఘటకశ్రుతులని చెప్పబడుచున్నవి.

ఏష...నారాయణః- సమస్తభూతములకును అంతరాత్మగా ఉండు ఈ పరమాత్మ కర్మసంబంధము లేక దివ్యునిగా ప్రకాశించు అద్వితీయుడైన నారాయణుడే. ఈ శ్రుతి ఆ పరమాత్మ నారాయణుడే అని చెప్పుచున్నది.

తమేతం ...అనాశకేన- అటువంటి ఈ పరమాత్మను వేదవాక్యములతో బ్రహ్మవేత్తలు అనన్యప్రయోజనముగా చేయబడు వర్ణాశ్రమధర్మానుష్ఠానమనెడి యజ్ఞము, దానము, తపస్సులచేతను తెలుసకొనవలెనని కోరుచున్నారు. ఇది వర్ణాశ్రమధర్మానుష్ఠానరూపమైన బ్రహ్మోపాసనకు అంగమే అని చెప్పుచున్నది.



**బ్రహ్మవిదాప్నోతి పరమ్(తై)**

**"తమేవం విద్వానమృత ఇహ భవతి నాన్యః పన్థా అయనాయ విద్యతే" (పు.సూ.) – ఇత్యాదికమ్.**

**జీవాత్మనః స్వరూపం దేవమనుష్యాది ప్రకృతిపరిణామవిశేష**

---

బ్రహ్మవిదాప్నోతి పరం - పరమపురుషుని ఉపాసించినవాడు ఆబ్రహ్మమునే పొందును ఇది ఉపాసనమే ఉపాయము అని చెప్పుచున్నది.

తమేవం ...విద్యతే - ఈవిధముగా ఉపాసించువాడే ముక్తుడగును. ఇది తప్ప వేరుమార్గము లేదు. పరమాత్మప్రాప్తికి వేరు ఉపాయము లేదు అని తెలియబరచుచున్నది.

ఇత్యాదికం - ఇటువంటివే ఆ వాక్యములు. ఆదిశబ్దముచేత భేదశ్రుతులును ఉపాసనశబ్దములోనున్న శ్రుతులును గర్భించబడుచున్నవి.

జీవాత్మనః ఇతి- వెనుక ఉదాహరింపబడిన శ్రుతివాక్యములలో జీవునియొక్క స్వరూపము. పరమాత్మయొక్క స్వరూపము వివరింపబడలేదే అని శంకించుకొని, వేదోపబృంహణములైన స్మృతిపురాణములు మొదలైన వాటిలో అవి ఉపపాదించబడియున్నవని, అందుచే అవి శ్రుతి ప్రతిపన్నములేయని భావించి ఆ ఉపపాదనములను వివరించుచున్నారు.

వాక్యముయొక్క అర్థము - జీవాత్మయొక్క స్వరూపము దేవ శరీరము, మనుష్యశరీరము, మొదలగు ఏప్రకృతిపరిణామవిశేషముండునో, అట్టి భేదమేమియులేనిది, జ్ఞానత్వ, ఆనందత్వాది గుణములను మాత్రమే కలిగియున్నది. కర్మలచే ఏర్పడిన దేవమనుష్యభేదము నశించగనే ఆ జీవాత్మలకు పరస్పరముస్వరూపములోని భేదములను చెప్పుట సాధ్యము గాదు. వాటియంతటఅవియే తెలుసుకొనగలవు. అందుచే ఆ స్వరూపము జ్ఞానస్వరూపము అని మాత్రమే చెప్పవచ్చును. అట్టి స్వరూపము అన్ని జీవాత్మలకును సమానమే.

దేవమనుష్యాది ....రహితం- 'ఒకడు దేవత, మరియొకడు

**రూప నానావిధభేదరహితం జ్ఞానానందైక గుణం తస్యైతస్యకర్మకృత దేవాది భేదే విధ్వస్తే స్వరూపభేదో వాచామగోచరః జ్ఞానస్వరూప**

---

మనుష్యుడు అని వ్యవహరింపబడు భేదములన్నియు దేహమువలననే వచ్చినవి తప్పఆత్మవలన వచ్చినవి కావు అని చెప్పబడుచున్నది.

తథాత్మా ప్రకృతేఃసంగాదహంమానాదిభూషితః।
భజతే ప్రాకృతాన్భ్రమా నన్యదేహ్యాపి సోప్యయః ॥

(ప్రకృతివికారమైన దేహసంబంధముచే ఆత్మకు దేహాత్మభ్రమమును, స్వతంత్రాత్మభ్రమమును ఇకను ఇట్టి ప్రాకృతధర్మములు సంభవించుచున్నవి ఆ ఆత్మ వీటన్నిటికంటెను వేరైనదే.

''పుమాన్ దేవో న నరో న పశు ర్నచ పాదపః ।
శరీరాకృతిభేదాస్తు భూపైతేకర్మయోనయః ॥

(దేవాది భేదములన్నియు ఆత్మకు లేవు. శరీరమునకే.ఇట్టి శరీరభేదమునకు కారణము కర్మయే. అని ఉపబృంహణములయందుకనబడుచున్నవి.

నానావిధభేద - అనేకములైన భేదములు. దేవమనుష్య తిర్యక్స్థావరములు అను భేదములతో 'ఒకడు సుఖి, వేరొకడు దుఃఖి వంటి భేదములను వివక్షితములు.

జ్ఞానానందైకగుణం- జ్ఞానత్వము, ఆనందత్వము వీటినే గుణములుగా గలది అని అర్థము. శరీరమందు కనబడు భేదములు నశించినపిదప, ఆత్మలకు జ్ఞానానందగుణత్వముండుటచే ఎట్టి భేదమును చెప్పసాధ్యము గాదు.

వాచామగోచరః, స్వసంవేద్యః - ఒక ఆత్మయు, వేరొక ఆత్మయు వేరు అని తమంతట తామే తెలుసుకొనునట్లుండును. అనగా, కర్మకృతమైన శరీరభేదములతోఆత్మభేదమును చెప్పసాధ్యముగాదుగాని, స్వాభావికంగా భేదమున్నది అని భావము. ''జ్ఞానస్వరూపమిత్యేతావదేవనిర్దేశ్యం''- ఆత్మవస్తువు జ్ఞానస్వరూపమని మాత్రము చెప్పతగినది. ''నిర్దేశ్యం'' అనునది



**మిత్యేతావదేవ నిర్దేశ్యమ్। తచ్చ సర్వేషా మాత్మనాం సమానమ్।**

**ఏవం విధ చిదచిదాత్మకప్రపంచస్య ఉద్భవ స్థితి ప్రళయ**

---

అన్వయించుటకు ఆత్మవస్తు అనునది అధ్యాహారము తెచ్చుకొనవలెను.

తచ్చ సర్వేషాం ఆత్మనాం సమానం - ఆజ్ఞానస్వరూపము అన్ని ఆత్మలకును సమానమే. ''నిర్దోషం హి సమం బ్రహ్మ'' (శుద్ధాత్మలన్నియు సమానములే) అని శ్రీగీతాచార్యుడు చెప్పెనుగదా!

''ఏవం విధ'' ఇతి. దీనిచే అంతర్యామి స్వరూపము చెప్పబడు చున్నది. దీని అర్థము - అంతర్యామిస్వరూపమనగా ఇటువంటి చేతనాచేతన వస్తువులతో నిండిన ప్రపంచముయొక్క సృష్టి, స్థితిసంహారము, మోక్షము వీటన్నిటికిని ఒకే కారణమై, ఎట్టి హేయగుణములు లేని, అనంతమైన ఆనందమునకు స్థానమైయుండుటచే, తనకంటె భిన్నమైన సమస్త ఇతరవస్తువులకంటెను విలక్షణమైన స్వరూపమును గలదియు, సర్వాత్మా, పరబ్రహ్మము, పరంజ్యోతి పరతత్త్వము, పరమాత్మ, సత్ మొదలైన శబ్దభేదములచే అన్ని వేదాన్తములయందును ప్రతిపాదింపబడినదై, షాడ్గుణ్యపరిపూర్ణమై, ఉభయవిభూతులను గల నారాయణుడు అను పురుషోత్తముడని చెప్పబడు స్వరూపవేతీ అంతర్యామియొక్క వైభవమును ప్రతిపాదించు సమస్త శ్రుతులును, ఆ అంతర్యామి తనకంటె భిన్నమైన సమస్త చేతనాచేతనవస్తువులన్నింటికిని అంతరాత్మగా ఉండి, సకల వస్తువులను నియమించుచున్నాడు అనువిషయమును 'ఇతరవస్తువు లన్నియు ఆయనయొక్క శక్తి', ఆయనయొక్క అంశము, ఆయనయొక్క విభూతి, ఆయనయొక్క రూపము, ఆయనయొక్క శరీరము, ఆయన యొక్క తనువు వంటి శబ్దములచే ''ఇవి అన్నియు అతడే'' అను సామానాధి కరణ్యమును చెప్పి ప్రతిపాదించుచున్నవి.

ఉద్భవః - సృష్టి, స్థితి- సత్తయొక్క అనువృత్తి. అనగా సంరక్షణము. ప్రళయ- నాశము లేక సంహారము. సంసారనివర్తన- మోక్షముగా ఈ నాలు

**సంసార నివర్తనైకహేతుభేదః. సమస్త హేయప్రత్యనీకతయా, అనన్తకల్యాణైకతాన తయా చ స్వేతరసమస్తవస్తు విలక్షణ స్వరూపోనవధికాతిశయాసంఖ్యేయ కల్యాణగుణగణః సర్వాత్మపరబ్రహ్మ**

---

గింటికిని ఆయనయే కారణము. "జగజ్జన్మస్థితిధ్వంస మహానందైకహేతవే" అను ఆగమప్రామాణ్యశ్లోకము, "జగదుద్భవస్థితిప్రణాశసంసార విమోచ నాదయః" అను శ్రీస్తోత్రరత్నశ్లోకమును, "నిఖిలజగదుదయవిభవలయ మహానందైకకారణం" అను శ్రీభాష్యవాక్యమును జగత్తుయొక్క సృష్టి స్థితి సంహార,మోక్షము అనబడు నాలుగింటిని ప్రస్తావించుచున్నవి. కనుక, అవి ఇచ్చట అనుసంధేయములు. భృగువల్లిలోను "యతో వా ఇమాని భూతాని జాయన్తే"అని సృష్టియు,"యేనజాతాని జీవన్తి"అని స్థితియు, "యత్ప్రయన్తి" అని మోక్షమును (యత్)"అభిసంవిశన్తి" అని ప్రళయమును ఇట్లు నాలుగిం టికిని కారణము పరబ్రహ్మమేనని చెప్పబడియున్నది.

సమస్త... విలక్షణస్వరూపః- భగవానుని స్వరూపము ఇతరవస్తువుల స్వరూపము వంటిది కాదు. అని చెప్పినచో చాలదా? "హేయగుణములు లేవుగనుకను, కల్యాణగుణములు నిండుగనుండుటచేతను, ఇతర వస్తువులకంటె విలక్షణుడు" అని కారణమును చెప్పుటయేమి? అన్నచో, లోకమందు ప్రతివస్తువును, వేరొకవస్తువుకంటెను విలక్షణమైయుండుట చేతను కేవలము వైలక్షణ్యము గొప్పదనమునకు కారణము కాదుగనుకను ఇచ్చట కారణమును సూచించి, వైలక్షణ్యము చెప్పబడినది. 'కల్యాణ' అను పదము ఆనందమును జెప్పుచున్నది.

అనవధిక...గుణగణః- ఆ బ్రహ్మము అపరిమితమైన పరత్వముతో కూడిన కల్యాణగుణములను గలది అని చెప్పుటచే, ఆ పరబ్రహ్మము అందరిచేతను ఉపాసింపదగినది, పొందదగినదియును అదియే అని వివరింపబడుచున్నది.



**పరజ్యోతిః పరతత్త్వ పరమాత్మ సదాది శబ్దభేదైర్నిఖిలవేదాన్తవేద్యో భగవాన్ నారాయణః పురుషోత్తమ ఇత్యన్తర్యామిస్వరూపః। అస్యై వ చ వైభవప్రతిపాదనపరాః శ్రుతయః స్వేతరసమస్తచిదచిద్వస్తుజాతాన్త రాత్మతయా నిఖిలనియమనం తచ్ఛక్తి తదంశ తద్విభూతి తద్రూప**

---

సర్వాత్మవేద్యః- పరమాత్మ, పరబ్రహ్మము, పరంజ్యోతిస్, పర తత్త్వము, సత్ వంటి పదములచే భగవానుడైన నారాయణుడే శ్రుతుల యందు చెప్పబడుచున్నాడని భావము. ఈ అర్థమును శ్రీ కూరేశులు "జ్యోతిః పరం పరమతత్త్వమథోపరాత్మా బ్రహ్మేతిచ శ్రుతిషు యత్పరవస్త్వధీతం నారాయణస్తదితి" (శ్రీవై.స్త26)అనివివరించియున్నారు.

నారాయణః - ఇందుచే ఆయన రెండు విభూతులను గలవాడు అనియు, పురుషోత్తమ అనుటచే తనవిభూతిలోనే ఉన్న ఇతరవస్తువులకంటె విలక్షణుడు అనియు చెప్పబడుచున్నది.

అస్యైవచ ... ప్రతిపాదయన్తి - వెనుక చెప్పబడినదంతయు, "పరమాత్మ, జీవాత్మ వేరువేరైనవే" అని చెప్పు శ్రుతులకు తగినవే. 'రెండును ఒకటి' అని చెప్పు శ్రుతులకు ఇది విరుద్ధము కాదా? అన్నట్లైతే, దానికి సమాధానము చెప్పబడుచున్నది. - "విరుద్ధము కాదు. ఎందుకనగా - అటువంటి అభేదశ్రుతులును భేదశ్రుతులచే ప్రతిపాదింపబడు నారాయణుని వైభవమునే చెప్పుచున్నవి. సకలవస్తువులకును అన్తర్యామిగా నుండుచు, సమస్తమును నారాయణుడే నియమించుచున్నాడని చెప్పినచో అది ఆయనయొక్క పరత్వమును చూపుచున్నది గదా! అభేదశ్రుతుల అర్థమును అట్టి నియమనమే.

తచ్ఛక్తి - పరస్య బ్రహ్మణః శక్తిస్తథేదమఖిలం జగత్ (జగత్తంత యును ఆయన శక్తియే), జగత్తు ఆయనకు శరీరము, అందుచే కార్యోపయోగి విశేషమగుచున్నది. అందుచే శక్తి. తదంశ - 'విష్ణోరంశో ద్విజోత్తమ'- (జగత్తు విష్ణువుయొక్క అంశము) నారాయణుడు విశేష్యము జగత్తు ఆయనకు

**తచ్ఛరీర తత్తనుప్రభృతిభిః శబ్దై స్తత్సామానాధికరణ్యేన చ ప్రతిపాదయన్తి।**

విశేషణము. కనుక జగత్తు విశిష్టముయొక్క అంశము. తద్విభూతి - (విష్ణోరేతా విభూతయః) (అంతయును విష్ణువుయొక్క విభూతులు) విష్ణువు నియమించువాడు, జగత్తు నియమింప బడు వస్తువు. కనుక అది అతడి విభూతి. తద్రూప తచ్ఛరీర తత్తను-"పరస్య బ్రహ్మణో రూపమ్" "జగత్సర్వం శరీరం తే" "తాని సర్వాణి తద్వపుః" (అంతయు ఆయన రూపము, శరీరము, తనువు); విష్ణువు వ్యాపకుడు, జగత్తు ఆయనచే వ్యాపించబడియున్నది. ఆయనచే నియమింప బడుచున్నది. కనుక అది ఆయనయొక్క శరీరము. సంస్కృతభాషలో తను అన్నచో శరీరము అనియే అర్థము. ఇచ్చట, తను, శరీరం అని వేరువేరుగా చెప్పుట 'ఎట్లు ఇవి రెండును ఒకే అర్థమును చెప్పుచున్నవో, అట్లే ఇతర 'శక్తి', మొదలైన శబ్దములును ఆ ఒక్క అర్థమునే చెప్పుచున్నవి అనుటను సూచించుటకే. "ఆయన అంతర్యామిగనుండి సమస్తమును నియమించుచున్నాడు" అనుదానిని ఈ శబ్దములన్నియును చెప్పుచున్నవి. నిఖిల నియమనం ప్రతిపాదయన్తి అని అన్వయము. సామానాధికరణ్యేన చ - వెనుక చెప్పబడిన శబ్దములు ఆయనయొక్క నియమనమును చెప్పుచున్నట్లే సామానాధికరణ్యమును చెప్పు అభేదశ్రుతులును ఆయన యొక్క నియమనమునే చూపుచున్నవి. కనుక, అన్ని శ్రుతివాక్యములును ఆయనయొక్క వైభవమునే ప్రతిపాదించుచున్నవి అనుటలో సందేహమే లేదు.

సామానాధికరణ్యం - సమానమైన అధికరణమును గల స్వభావము. అనగా వేరువేరు అర్థముగల రెండు శబ్దములు ఒకే వస్తువును ఆశ్రయించియున్నచో వాటిని సమానమైన అధికరణమును గలవి (సమానాధికరణములు) అనియును, వేరువేరు పదార్థములను ఆశ్రయించియున్నచో వేరువేరు అధికరణములను గలవి(వ్యధికరణములు)అనియును వ్యవహరింపబడుచున్నవి. 'జగత్తు బ్రహ్మమే' అని చెప్పునపుడు జగత్తు అను



శబ్దమును బ్రహ్మము అను శబ్దమును ఒకే వస్తువును ఆశ్రయించి యుండుటచే, ఆ రెండు శబ్దములును సమానాధికరణములు. జగత్తు అనునది ఒకటి, బ్రహ్మము అనునది మరియొకటి అని చెప్పునప్పుడు రెండు పదములును వేరువేరు వస్తువులను ఆశ్రయించియుండుటచే అవి వ్యధికరణములు. మన సిద్ధాంతమందు బ్రహ్మము, ప్రపంచమును వేరువేరైనందున వాటికి సామానాధికరణ్యము లేదు. ఉన్నను, ప్రపంచమునందున్న బ్రహ్మ అంతరాత్మగా ఉండి, దానిని నియమించుచు వచ్చుటచే, శరీరమును చెప్పు శబ్దములు శరీరివరకును పోవును అను న్యాయముచే వాటికి సామానాధికరణ్యము చెప్పవచ్చును. కనుక, సామానాధికరణ్యమును చెప్పునపుడు అన్నియును బ్రహ్మముయొక్క నియమనము (అన్ని వస్తువులను బ్రహ్మము నియమించుచున్నది అనునది) చెప్పబడుటచే ఆ బ్రహ్మముయొక్క వైభవము చెప్పినట్లుగనే అగుచున్నది.

ఇంతవరకును స్వపక్షసంరక్షణం. అనగా, చిత్ అని చెప్పబడు జీవుడు జ్ఞానానందమునే గుణముగా గలవాడు, జ్ఞానస్వరూపుడు, కర్మకారణముగా వేరువేరు దేహములను పొందుచున్నాడు ఆ కర్మనివృత్తి పిదప స్వరూపమందు భేదమున్నను, వేరువేరుదేహములచే పరస్పరము కలుగు భేదము నశించుచున్నది. అది పోయినచో సకలజీవులును సమమే. అచిత్తు అని చెప్పబడు ప్రకృతి ఒకవిధమైన పరిణామమును పొంది ఆ జీవులకర్మచే వచ్చు దేహములుగా మారుచున్నది. అది నశించుస్వభావము గలది. చిత్తు, అచిత్తు - ఇవి రెండును కలిసి ఉత్పన్నమైయుండు ప్రపంచమును సృష్టించువాడు పరమాత్మయగు నారాయణుడు, దానిని రక్షించి సంహరించి చేతనవస్తువునకు ఆయా సమయములందు మోక్షమునిచ్చుచున్నవాడును ఆయనయే. ఆయన హేయగుణములు లేనివాడు. ఆనందనిధి. ఇతర వస్తువుల స్వరూపముకంటె వేరైన విలక్షణమైన స్వరూపముగలవాడు ఆయన కంటే వేరైన ఇతరవస్తువులకన్నింటికిని అంతర్యామిగానుండి, వాటినన్నింటిని నియమించుచున్నాడు. అది

? కారణముగా, ఆయన శరీరిగను, ఇతర వస్తువులు ఆయనయొక్క శరీరముగను శ్రుతులయందు చెప్పబడుచున్నది. ఆ కారణముచేతనే, ఆయనే ప్రపంచము అనియు ఆ శ్రుతులు పెక్కుచోట్ల చెప్పుచున్నవి. మరికొన్నిచోట్ల ప్రపంచమును ఆయనయొక్క అంశమనియు, శక్తి అనియు, విభూతి అనియు, చెప్పుచున్నవి. ఆ శ్రుతులు ఆ నారాయణునే ఆత్మ అనియు, జ్యోతిస్ అనియు, తత్త్వమనియు, వ్యవహరించుచున్నవి.

ఇట్టి యథార్థమైన జ్ఞానముతో ఆ నారాయణునిచే చెప్పబడియున్న వర్ణాశ్రమధర్మమును లోపములేక శ్రద్ధతో ఆయనయొక్క ఆరాధనముగా చేయుచు, ఆయన శ్రీపాదములయందు ధ్యానార్చనప్రణామ నామసంకీర్త నాది ఉపాసనమును అత్యంతప్రీతితో చేయుచున్నచో, తమ కర్మము నివర్తించి వేరు వాక్యార్థజ్ఞానము మొదలగు వాటిచే మాత్రమే పోగొట్టుకొన లేని సంసారభయమునుండి ఒడ్డెక్కి, తమ స్వరూపావిర్భావమును పొంది, అంతులేని ఆనందమునిచ్చు బ్రహ్మానుభవమును సమస్తజీవులును పొందుచున్నారు. శ్రుతుల చెప్పునది ఇదియే.

ఇంతవరకును స్వపక్షసంక్షేపము చెప్పబడినది. ఇక 'తస్య' అని ఆరంభించి 'వర్ణయన్తి'వరకును శంకరమతమును, 'అపరే'అని ఆరంభించి 'వ్యవస్థితః' అనునంతవరకును భాస్కరమతమును, 'అన్యే' మొదలు, 'ప్రత్యవతిష్ఠన్తే'అనునంతవరకును యాదవమతమును సంగ్రహముగా చెప్పుచున్నారు. ఈ ముగ్గురు మతప్రవర్తకులును బ్రహ్మమే జగత్తు అని అర్థమున్న అభేదశ్రుతివాక్యములనే బలిష్టములుగా భావించి, రెండును ఒకటే నని అంగీకరించనిచో ఈ వాక్యములకు విరోధమువచ్చునను భయముతో వారివారి మతములను ప్రవర్తింపచేయుచున్నారని చెప్పవలెను. బ్రహ్మము జగత్తు వేరువేరైనవను అర్థముగల భేదశ్రుతివాక్యములను వారు ఏకారణము చేతనో అనాదరించియున్నారు. పరస్పరవిరుద్ధములుగా తోచు భేద-అభేద శ్రుతివాక్యములను సమన్వయముచేయు 'జగత్తు బ్రహ్మమును ఆత్మగా గలది' అను అర్థముగల ఘటకశ్రుతివాక్యములు వారికి స్ఫురించినట్లు లేదు.



## తస్య వైభవప్రతిపాదనపరాణా మేషాం సామానాధికరణ్యాదీనాం

తస్య ... ప్రవృత్తాః కేచన - (ఆ బ్రహ్మయొక్క వైభవము ప్రతిపాదిం చుటయే ముఖ్యముగా గల సామానాధికరణ్యము మొదలైన వాటియొక్క వివరణము చేయు కొంతమంది) అభేదశ్రుతివాక్యములలో చెప్పబడిన సామానాధికరణ్యము, వెనుక వివరించబడినప్రకారము మన సిద్ధాంతమందు జగత్తుకు బ్రహ్మమే అన్తరాత్మగా నుండుచు జగత్తునంతయు నియమించు చున్నది అని చెప్పుచున్నది. ఆ కారణముచే అది బ్రహ్మము యొక్క వైభవమును ప్రతిపాదించుచున్నది అనియే చెప్పవలసియుండగా, వీరు ఆ సామానాధికరణ్యమునకు వేరువిధముగా వివరణముచేయ ప్రారంభించి నారే అని ఆశ్చర్యపడుచున్నారు. సామానాధికరణ్యాదీనాం - సామానాధి కరణ్యము మొదలైన- అనగా సామానాధికరణ్యమునుచెప్పు అభేదశ్రుతులు, "ప్రపంచము శరీరము, బ్రహ్మము ఆత్మ" అని చెప్పు ఘటకశ్రుతులు, భేదమును చెప్పు భేదశ్రుతులు - ఈ శ్రుతులన్నియు అని అర్థము. కేచన - కొంతమంది. అనగా శంకరమతస్థులు.

ఈ సామానాధికరణ్యశబ్దము తరచుగా వచ్చుచుండుటచే దానిని స్పష్టముగా తెలుసుకొనుట చాల అవసరము. వెనుక చెప్పినప్రకారము, వేరువేరు అర్థములుగల అనేకశబ్దములు ఒకే వస్తువును చెప్పుచుండగా, వాటికి సామానాధికరణ్యమున్నది అని చెప్పుదురు. దీనిని వేరువిధముగా చెప్పవచ్చును. విశేషణములచే భిన్నార్థత్వము, విశేష్యముచే ఏకార్థత్వము ఉన్నపుడు సామానాధికరణ్యము వచ్చును. ఉదాహరణము - నీలమైనది, గుండ్రముగా నున్నదియు పెద్దదియుగానున్న కుండ అని చెప్పినపుడు సామానాధికరణ్యము వ్యక్తమగుచున్నది. అదేవిధముగా, "బ్రహ్మము విశేష్యము ప్రపంచమంతయు విశేషణము" అని చెప్పు మన సిద్ధాంతములో సామానాధికరణ్యము ఎల్లప్పుడును ఉన్నది. విశేషణమైన ప్రపంచము విశేష్యమైన బ్రహ్మమే (అనగా విశేషణవిశేష్యములు రెండును ఒకటే) అని చెప్పు శంకరమతమునందు ఐక్యము చెప్పబడునే తప్ప సామానాధికరణ్యము

**వివరణే ప్రవృత్తాః కేచన "నిర్విశేష జ్ఞానమాత్రమేవ బ్రహ్మ; తచ్చ నిత్యముక్తస్వప్రకాశస్వభావమపి తత్త్వమస్యాది సామానాధికరణ్యావగత**

చెప్పబడదు. "సత్యంజ్ఞానమనంతం బ్రహ్మ" అనే శ్రుతివాక్యముయొక్క అర్థమును వివరించునపుడు ఇది వ్యక్తముగా కనబడును.

నిర్విశేష... బ్రహ్మ (బ్రహ్మము అనబడునది ఎట్టి విశేషమును లేని జ్ఞానమాత్రమే)జ్ఞానమాత్రము అనుటచే పూర్తిగా జ్ఞానమేనని చెప్పబడు చున్నది. స యథా సైంధవ ఘనః(ఉప్పుగడ్డవలె బ్రహ్మము ఉన్నది) అను దృష్టాంతము దీనిని చెప్పుచున్నది. ఉప్పుగడ్డ ఎట్లు లోపల బయట ప్రతిఅంశ మందును ఉప్పుగనే ఉండునో, అదేవిధముగా బ్రహ్మము పూర్తిగా జ్ఞానమే. "నిర్విశేష" అనగా, 'భేదములేని' అని అర్థము. భేదము మూడు విధములు. విజాతీయము, సజాతీయము, స్వగతభేదము. బ్రహ్మమునకు అచేతనవస్తువులకును ఉన్న భేదము విజాతీయము. బ్రహ్మమునకు, చేతన వస్తువులకును ఉన్న భేదము సజాతీయము. బ్రహ్మమునకు, దాని గుణములకు ఉన్నభేదము స్వగతభేదము. ఈ మూడు భేదములును లేక పోవుటయే నిర్విశేషత్వము. అనగా బ్రహ్మమొక్కటియే సత్యము, దానికంటే భిన్నముగా ఏదైన ఉన్నదన్నపుడు అటువంటిదిలేదు అని చెప్పటమన్నమాట.

తచ్చ... ముచ్యతే చ - (బ్రహ్మము ఒక్కసారికూడ ఎట్టి బంధము లేకుండ స్వయంప్రకాశత్వము స్వభావముగగా గలదై, "నీవు బ్రహ్మముగనే ఉన్నావు" అని చెప్పు సామానాధికరణ్యావాక్యముచే జీవునికంటె అది వేరైనది కాదు అని చెప్పబడుచున్నది. ఆ బ్రహ్మము అవిద్యచేత కప్పబడినదై భేదభ్రమను అనుభవించి బంధమోక్షములను పొందుచున్నది.) అనగా అభేదవాక్యబలముచే ఇట్లు మనము కల్పించుకొనవలెను. అట్లు కల్పించుట చేతనే దానికి బంధమోక్షములు రెండును ఉపపన్నమగుచున్నవి అని చెప్పవలెను. తనయొక్క యథార్థస్థితిని తెలియకపోవుటచే బంధమును, అది స్వయంప్రకాశమైన పదార్థమునందు సంభవించదుగనుక బంధములేక, స్వయంప్రకాశముగానుండును అని చెప్పవలసివచ్చుచున్నది. బంధమును



**జీవైక్యం బ్రహ్మైవాజ్ఞం బధ్యతే ముచ్యతే చ, నిర్విశేషచిన్మాత్రాతి రేకిశేశితవ్యాద్యనన్త వికల్ప స్వరూపం కృత్స్నం జగన్మిథ్యా; కశ్చిద్బద్ధః కశ్చిన్ముక్తః ఇతీయం వ్యవస్థా న విద్యతే; ఇతఃపూర్వం కేచన ముక్తా ఇత్యయమర్థో మిథ్యా; ఏకమేవ శరీరం జీవవత్; నిర్జీవానీతరాణి**

పొందు పదార్థము మోక్షమును పొందు పదార్థము అన్నియును బ్రహ్మమే. ఈ అర్థమే "పరంబ్రహ్మైవ సంసరతి" అని రెండవ శ్లోకమందు చెప్పబడు చున్నది. ఈవిధముగా కల్పించవలెనే తప్ప దీనికి సాక్షాత్ప్రమాణము లేదని గుర్తించవలెను.

నిర్విశేషచిన్మాత్ర..కృత్స్నం జగన్మిథ్యా - ఈ జ్ఞానమాత్రముగానున్న బ్రహ్మముతప్ప ఇతరమైనదంతయు మిథ్యయే. ఒకటి ఈశ్వరునివలెను, ఇతరములు ఆ బ్రహ్మమునకు శేషములువలెను ఇట్లు లెక్కలేని భేదములను స్వరూపముగాగల జగత్తంతయు మిథ్యయే.) శ్రుతిలోనే "ఈశ్వరుడు అని ఒకడు ఉన్నాడు, జగత్తు అంతయు అతనికి వశమైనది' అని అనేకవిధములుగా చెప్పబడియున్నను ఇట్టి అభేదవాక్యబలముచే ఆ వాక్యములన్నియు మిథ్య అనియే చెప్పవలసివచ్చుచున్నది.

కశ్చిద్బద్ధః... న విద్యతే- (ఒకడు సంసారమునందు బంధిపబడి నాడు, వేరొకడు అందునుండి ముక్తుడను వ్యవస్థయు లేదు) బద్ధజీవుడు, ముక్తజీవుడు అను వ్యవస్థను అంగీకరించినచో జీవభేదమును అంగీకరించ వలసివచ్చునని భయముజెంది, అట్టి వ్యవస్థయే లేదు అని అందురు.

ఇతఃపూర్వం ... మిథ్యా - (ఇంతకుముందు కొందరు ముక్తిని పొందియున్నారు అనుటయు మిథ్యయే.) శుకుడు మొదలైనమహర్షులు ముక్తులు అని చెప్పబడుచున్నారే అన్నచో అదియును మిథ్యయే.

ఏకమేవ ...వ్యవస్థితమ్ - (ఒక శరీరమే జీవునితో కూడినది, ఇతర శరీరములన్నియును జీవుడు లేనివి, అట్లు జీవునితోనున్న శరీరమేదో చెప్పుట సాధ్యముగాదు.)ఈ కల్పన చాల ఆశ్చర్యమును కలిగించగలదు. ఆత్మలకు

**శరీరాణి, తచ్ఛరీరం కిమితి న వ్యవస్థితం; ఆచార్యో జ్ఞానోపదేష్టా మిథ్యా; శాస్త్రం చ మిథ్యా; శాస్త్రప్రమాతా చ మిథ్యా; శాస్త్రజన్యం జ్ఞానం చ మిథ్యా ఏతత్సర్వం మిథ్యాభూతేనైవ శాస్త్రేణావగమ్యతే ' ఇతి వర్ణయన్తి. (19)**

పరస్పరము భేదములేదు అని స్థాపించుటకు ఈవిధమైన కల్పనలను చేయవలెను. జీవులన్నియు ఒకటే అయినచో, ఒకడు సుఖమునను భవించినచో అందరును సుఖమునే అనుభవించవలెనుగదా! ఇటువంటివి ఎన్నో సంఘటనలను ఉద్దేశించి, ఒకే శరీరము జీవునితో కూడినది. అది ఏది అను వ్యవస్థ లేదు'' అని కల్పించుచున్నారు.

ఆచార్యః... అవగమ్యతే - (జ్ఞానోపదేశము చేయు ఆచార్యుడును మిథ్య, శాస్త్రము మిథ్య, దానిని వినువాడును మిథ్య, శాస్త్రముచే కలుగు జ్ఞానమును మిథ్య, ఇవి యన్నియు మిథ్యయైన శాస్త్రముచే తెలియుచున్నవి) ఒకరు ఆచార్యుడు, ఇంకొకడు శిష్యుడు, అను వ్యవస్థను అంగీకరించినచో, ఆత్మలు అనేకములు అనునది ప్రసక్తమగును. శాస్త్రము ప్రమాణమని అంగీకరించినచో బ్రహ్మేతరవస్తువులు కూడ సత్యమని అంగీకరించవలసి వచ్చును. ఇవి అన్నియు అనిష్టములు గనుక అంతయుమిథ్య అని కల్పింతురు. "ఇట్లు అంతయు మిథ్య అని మిథ్యయగు శాస్త్రమునుండియే" అనియు చెప్పుట ఆశ్చర్యము కాదా! అందుచే మిథ్య అని మరలమరల చెప్పబడుచున్నది.

ఇతి వర్ణయన్తి - ఈవిధముగా వర్ణించుచున్నారు. అనగా చెప్పు అర్థము స్థిరముకాదు అని సూచన.

అపరే... వ్యవస్థితాః - (మరికొంతమంది (భాస్కరమతస్థులు) బ్రహ్మ మనునది నిర్విశేషముకాదు, కర్మబంధము లేనిది, సకలకల్యాణగుణములు దానికి ఉన్నవి, అట్లు ఉన్నప్పటికిని, కొన్ని ఉపాధులతో సంబంధమును పొంది సంసారబంధమోక్షములకును అనేకరకములైన దోషరూపములైన వికారములకు ఆస్పదమగుచున్నది. ఇట్లు కల్పించుటకు ఐక్యమును చెప్పు



**అపరే, అపహతపాప్మత్వాదిసమస్తకల్యాణగుణోపేతమపి బ్రహ్మ, ఏతేనైవైక్యావబోధేన 'కేనచిదుపాధివిశేషేణ సంబద్ధమ్, బధ్యతే ముచ్యతే చ, నానావిధమలరూపపరిణామాస్పదంచ" ఇతి వ్యవస్థితాః**

ఆ అభేదశ్రుతివాక్యజ్ఞానమే కారణము అని సిద్ధాంతము చేయుచున్నారు.) ఈ భాస్కరమతస్థులును సామానాధికరణ్యవాక్యముయొక్క వివరణమందు ప్రవర్తించువారే. వారు శంకరమతస్థులవలె కాక, బ్రహ్మము సగుణమే అని ప్రమాణబలముచే అంగీకరింతురు. కానిఐక్యోపదేశమునకు వేరు ఉపపత్తిని చెప్పలేక ఉపాధిసంబంధమును అభ్యుపగమించుచున్నారు. దేవ, మనుష్య , తిర్యక్, స్థావరదేహములను ఉపాధులనియు, వాటి సంబంధముచే బ్రహ్మము జీవునిగా మారుటతో అచేతనవస్తువుగను మారుచు అనేకదోష రూపమైన పరిణామమునకు ఆస్పదమగుచున్నది.

వీరిమతమున బ్రహ్మము నిర్విశేషముకాదు. అనగా బ్రహ్మముకంటె సజాతీయముగను, విజాతీయముగను స్వగతముగను భేదములు ఉన్నవి. ఉపాధి సత్యము. అందుచే ఆ ఉపాధికార్యమైన ప్రపంచమును సత్యమే. బ్రహ్మమునకు చేతనవస్తువులకును స్వభావముచే భేదము లేకపోయినను, ఉపాధిచే భేదమున్నది. ముక్తిపొందిన తరువాత భేదమే లేదు. బ్రహ్మమునకు అచేతనవస్తువులకును భేదము, అభేదము రెండును స్వాభావికములు.

అన్యే... ప్రత్యవతిష్ఠన్తే - (మరికొందరు (యాదవప్రకాశమతస్థులు) ఐక్యము చెప్పుట సత్యమని క్రిందివిధముగా నిశ్చయము చేతురు. బ్రహ్మము స్వభావముచే గుణములన్నిటికిని స్థానమైనది, ఆ గుణములు, అసంఖ్యాకములు, అనంతమైన గొప్పదనమును గలవి. ఉత్కృష్టములు. అటువంటి బ్రహ్మమే దేవ,మనుష్య, తిర్యక్స్థావరములుగా, స్వర్గనరక మోక్షములలో ఆత్మలుగానుండు స్వభావమును కలిగినది. స్వాభావికముగనే వీటికన్న ఆ బ్రహ్మము వేరైనదిగను, వేరుకానిదిగను ఉండును. ఆకాశము మొదలగు పలువిధములైన దోషరూపములైన వికారములకు

**అన్యే పునః ఐక్యావబోధయాథాత్మ్యం వర్ణయన్తః స్వాభావిక నిరతిశయాపరిమితోదారగుణసాగరం బ్రహ్మైవ సురనరతిర్యక్స్థావర నారకిస్వర్గ్యపవర్గి చేతనైకస్వభావం స్వభావతో విలక్షణమవిలక్షణం చ వియదాది నానావిధమలరూపపరిణామాస్పదంచ' ఇతి ప్రత్యవతిష్ఠన్తే।**

---

ఆస్పదమగుచున్నది.

భాస్కరమతమున చేతనాచేతనవస్తువులకును బ్రహ్మమునకును అభేదము స్వాభావికము. భేదము అచేతనవిషయమందు స్వాభావికము, చేతనవిషయమందు ఔపాధికము అని చెప్పబడినది. అది యుక్తికి తగినది కాదని ఈ మతస్థులు చేతనాచేతనములవిషయమందు అభేదము స్వాభావి కముగా ఉన్నట్లే భేదమును స్వాభావికమేనని చెప్పుదురు. కాని, అభేద మును చెప్పునపుడు యథార్థమును వర్ణించనారంభించిన వీరికి భేదమును స్వభావముచేతనే కలుగుచున్నది అని చెప్పుట అసంగతముగా తోచలేదేమో. వీరిమతమునందు బ్రహ్మమే ఎట్టి ఉపాధియులేకనే చిదచిదీశ్వరులుగా పరిణమించుచున్నది గనుక ఈ మూడుతత్త్వములును సత్యములు. భేదమును పారమార్థికము అని చెప్పుదురు.

తత్ర ప్రథమపక్షస్య అని శంకరమతమునందున్న దోషములను చెప్పనారంభించుచున్నారు.

తత్ర ... ఉదాహరన్తి- (ఈ మూడు మతములలో మొదటిదైన శంకరుల మతమునకు శ్రుతుల అర్థమును చక్కగా ఆలోచించి చూచిన యామునాచార్యులు మొదలైన పూర్వాచార్యులు ఈ క్రింది విధముగా దోషములను చెప్పుదురు. ఆ దోషములు పరిహరించరానివి.) ఈ దోషములు తమచేత చెప్పబడినవికావు, పెద్దలవల్లచెప్పబడినవి అని చెప్పటం గమనించ తగినది. ఆ పెద్దలు ఒకవాక్యంతో మాత్రమే తృప్తిచెందక అభేదశ్రుతి వాక్యములవలెనే ఇతర భేద, ఘటకశ్రుతివాక్యములనుకూడ బాగుగా పరామర్శించి చూచి ఈ దోషాలను చెప్పుచున్నారనేది "పర్యాలోచనపరాః" అన్నపదంవల్ల చెప్పబడుతున్నది. కనుక ఆ దోషాలు దుష్పరిహారాలు.



**తత్ర ప్రథమపక్షస్య శ్రుత్యర్థపర్యాలోచనపరా దుష్పరిహరాన్**

---

మొదట ఈ అభేదవాదులచేత అతిప్రధానంగా అంగీకరింపబడిన "తత్త్వమసి" అనే అభేదశ్రుతికి వారు చెప్పే అర్థంలో ఉన్న దోషాలను చెప్పుతున్నారు.

ఆ శ్రుతివాక్యము ఏసందర్భంలో ఎక్కడ వచ్చినది అనే విషయమును మనముతెలుసుకొనవలెను. ఇది ఛాందోగ్యమందు ఆరవ ప్రపాఠకములో ఎనిమిదవ ఖండమందున్నది. ఈ ప్రపాఠకములో చెప్పబడు విద్యను 'సద్విద్య'అని వేదాంతులు వ్యవహరింతురు. ఆఖ్యాయిక అనగా- అరుణుడి కుమారుడైన ఉద్దాలకుడికి శ్వేతకేతు అని ఒక కుమారుడు ఉండెను. అతనికి పన్నెండుసంవత్సరముల వయస్సువచ్చినను, బలవత్తర మైన అనుపపత్తిచేత ఉపనయనం కాకుండపోయెను. దానికి విచారించిన తండ్రి ఒకనాడు తన కుమారుడినిచూచి, "ఓ శ్వేతకేతూ! ఒక గురువుని వెతికి బ్రహ్మచర్యం చేసి, అధ్యయనం చేసిరమ్ము" అని పంపెను. కొడుకు దానికి అంగీకరించి, ఒక గురువుగారివద్దకు వెళ్లి పన్నెండు సంవత్సరాలు గురుకులవాసంచేసి, వేదాలనన్నింటినీ అధ్యయనం చేసి, విద్యతో తనను పరిపూర్ణుడైనట్టుగా భావించుకొని ఇరవైనాలుగవ సంవత్సరంలో తండ్రిగారి వద్దకు తిరిగివచ్చెను.ఆవిధంగా వచ్చి కుమారుడిని చూచి, వాడిని అనుగ్రహిం చవలెనని భావించిన తండ్రి బ్రహ్మవిషయములో ఒక ప్రశ్న వేసెను దానికి సమాధానము చెప్పలేక అశక్తుడైన ఆకుమారుడు మరియొకసారి తండ్రి గురుకులమునకు తిరిగి పంపునేమోనని భయపడి "ఓ తండ్రీ! ప్రశ్నయొక్క సమాధానం నాగురువుగారికే తెలియలేదనుకుంటాను, అది తెలిసియుంటే, దానిని ఉపదేశించక ఉండరు. కనుక మీరే నాకు దానిని ఉపదేశించప్రార్థన" అనిప్రార్థించెను. అప్పుడు ఆ తండ్రి ఈ సద్విద్యను వానికి ఉపదేశించు చున్నాడు. "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్ ఏకమేవాద్వితీయమ్" అని ఈ విద్య ఆరంభించబడుటచేతను, ఇందు బ్రహ్మము సత్ అని వ్యవహరింప బడినందువలనను, దీనికి సద్విద్య (అనగా బ్రహ్మవిద్య) అని పేరు, ఈ

ఉపనిషద్వాక్యముల అర్థమునుగురించి గ్రంథమందు విచారం రావటంవల్ల దాని విషయమును ప్రత్యేకంగా తెలుసుకొనుట కర్తవ్యము. మొదట తండ్రి అడిగిన ప్రశ్న -

"ఉత తమాదేశ మప్రాక్ష్యః, యేనాశ్రుతం శ్రుతం భవత్యమతం మత మవిజ్ఞాతం విజ్ఞాతమ్" (దేనిని వినినట్లైతే విననిదంతయు వినినట్లే అగునో, దేనిని మననంచేస్తే మననం చెయ్యబడనిదంతా మననం చేసినట్లే అగునో, దేనిని నిదిధ్యానించినచో నిదిధ్యానం చెయ్యబడనిదంతా నిదిధ్యాసితమే అగునో, అట్టి ఆదేశమును నీవు విన్నావా?) ఆదేశము అంటే ప్రశాసితా. అనగా, నియమించేవాడు అని అర్థము. అతనిని తెలుసుకొని నట్లైతే, సమస్తము తెలిసినదే అగునుగదా! ఈ ప్రశ్నయొక్క భావం తెలియని కుమారుడు "అది యెట్లు" అని శోధించగా, తండ్రి ఒక దృష్టాంతాన్ని చెప్పుచున్నాడు.

"యథా సోమ్యైకేన మృత్పిండేన సర్వం మృణ్మయం విజ్ఞాతం స్యాత్" (ఏవిధముగా ఉపాదానకారణమైన ఒక మట్టిముద్దను తెలుసుకొన్నంత మాత్రముచేదానిచే ఉపాదేయములైన కుండ, పాలిక మొదలైనవి అన్నీకూడా తెలియబడినవే అగునో, ఓ కుమారా, అట్లే) అనగా, ఉపాదానము, ఉపా దేయమును పరస్పరము భేదములేనివి అని భావము. ఆ రెండున్నూ ఎట్లు ఒకటియగును? అని శంకించిన పుత్రుని చూచి తండ్రి మరల చెప్పుచున్నాడు - "వాచారంభణం వికారో నామధేయం, మృత్తికేత్యేవ సత్యమ్" (మన వాగ్రూపమైన వ్యవహారంకోసం కుండ, పాలిక మొదలైన లక్షణము లున్న మార్పులు, ఆవిధంగా పేరులు మట్టి అనే ద్రవ్యంచేత స్పర్శించబడుతున్నవి. కనుక మట్టికంటె అవి వేరు కావు) అనగా, మట్టియే ఈవిధమైన రూపము, నామము కలిగినదిగా అగుచున్నది అని అర్థం. ఈవిధంగా, అనేక దృష్టాంతాలను చూపి, "ఈవిధంగానే ఆ ఆదేశమున్నూ అగుచున్నది" అని కుమారుడు ప్రార్థించగా తండ్రి ఉపదేశిస్తున్నాడు.

"సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవాద్వితీయమ్" (ఓ సోమ్య! (వేరువేరు రూపములు నామధేయములు మొదలైనవాటితో అనేకముగా



నున్న) ఈ జగత్తు సృష్టికిపూర్వం ఒకటైన (నామరూపములు లేకుండా ఒకటైన అవస్థను గలిగిన) సత్తగనే ఉండెను. ఆ సత్త తప్ప వేరు రెండవది లేదు.)

"తదైక్షత "బహుస్యాం ప్రజాయేయ" ఇతి" (ఆ సత్ అని చెప్పబడు వస్తువు సంకల్పించినది, ఏమి సంకల్పించినది అనగా, "విచిత్రమైనదియు అనంతమైన చేతనాచేతనములు కలసిన జగత్తురూపమై, అనేకములుగా అగుదునుగాక, దానికొరకు మొదట తేజస్సు, అప్, అన్నము ఇవి మొదటి రూపములుగా అగుదునని సంకల్పించెను) ఐక్షత అనుదానికి సంకల్పించెను అని అర్థము. ఈ విధముగా తేజస్సు, అప్, అన్నము వీటిని మొదట సృష్టించుట తరువాత సంకల్పించెను.

"సేయం దేవతైక్షత "హన్తాహమిమాస్తిస్రో దేవతా అనేన జీవేనాత్మనా అనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి" ఇతి - (సత్ అనబడు ఆ దేవత సంకల్పించినది అనగా- "ఈ తేజస్. అప్ అన్నమ్ అను ఈమూడు దేవతలలో నేను ఈ జీవుని శరీరముగాచేసికొని, అనుప్రవేశము చేసి, విచిత్ర మైన రూపము, పేరు, వీటిని ఆ తేజస్ మొదలైనవాటికి కలిగింతును) తేజస్సు మొదలైన మూడును ఇచ్చట దేవతలుగా చెప్పబడినవి. దానివలన వాటికి అభిమానదేవతలు వివక్షింపబడిరి. మొదటి సంకల్పముచే, ఏర్పడిన తేజస్సు మొదలైనవాటి సృష్టిని సమష్టిసృష్టి అనియు, తరువాత చేసిన సంకల్పముచే ఏర్పడినవాటిని వ్యష్టిసృష్టి అనియు చెప్పుదురు. ఇట్లు సమస్త అచేతనవర్గమునకును బ్రహ్మము కారణమని చెప్పి తరువాత, సకల చేతనవర్గమునకునుఆ బ్రహ్మమే కారణమని ప్రతిపాదింపనారంభించి, మొదట "సుషుప్తికాలమందు ఈ జీవులందరును సత్ అనబడును, బ్రహ్మముతో సంగతములైనవి" అని చెప్పి వాటికిని బ్రహ్మమునకును ఉన్న శరీర-శరీరిభావమును చెప్పుచున్నారు.

"సన్మూలాః సోమ్యేమాః సర్వాః ప్రజాః సదాయతనాః సత్ప్రతిష్ఠాః॥" (జీవులతో కూడిన ఈ జగత్తుసమస్తమును, సత్ అను బ్రహ్మమునకు అధీనమైన ఉత్పత్తిని గలదు. బ్రహ్మాధీనమైన లయమును గలదు, ఆ సత్

**దోషానుదాహరన్తి ।**

**తథాహి - ప్రకృతపరామర్శి తచ్ఛబ్దావగతస్య బ్రహ్మణః స్వ**

---

అనబడునదానినే ఆధారముగా గలదు.) "ప్రజ"అనగా జీవులతోనున్న జగత్తు చెప్పబడుచున్నది. మూలము అనగా, ఉత్పత్తి. ప్రతిష్ఠ అనగా లయము, ఆయతనమనగా ఆధారము. కనుక, జగత్తు బ్రహ్మమునకు శరీరస్థానమందు ఉన్నది అని చెప్పబడినది. సుషుప్తికాలమందు జీవులకు సత్ అనుదానితో చేరియుండుటను చెప్పి, దేహవియోగమైన తరువాత ప్రయాణకాలమందు కూడ జీవులకు ఆ సత్‌తోనే సంబంధమును చెప్పి, ఉపదేశమును క్రింది విధముగా పూర్తిచేయుచున్నారు.

"ఐతదాత్మ్యమిదం సర్వం, తత్సత్యం స ఆత్మా, తత్త్వమసి, శ్వేతకేతో" (ఇదియంతయు ఈ సత్ అనుదానిని ఆత్మగా గలదు. జీవులతోకూడిన ఈ జగత్తు పూర్తిగా, సత్ అనదానినే ఆత్మగా గలదిగానున్నదని ప్రామాణికము, ప్రమాణప్రతిపన్నముగా నుండుటచే 'సత్' అనబడు వస్తువు దీనికి ఆత్మ, ఓ శ్వేతకేతూ! నీవును అదియే) అభిముఖమైయున్నశ్వేతకేతువును చూచి, నీవు అని చెప్పుట, శరీరవాచి శబ్దములన్నియు శరీరిపర్యన్తము సూచించును అను న్యాయముచేత శ్వేతకేతువునకు అంతర్యామిని సూచించుచున్నది. సంసారియైన శ్వేతకేతువునకును నిత్యముక్తమైయున్న సత్ అను బ్రహ్మమునకును అభేదము ఆకారణముచేతనే కలుగుచున్నదని వెనుక చెప్పినదానివలన వ్యక్తమగుచున్నది.

ఈ ఉపనిషత్తుయొక్క క్రమము - మొదట ప్రశ్నము, అందు ఏక-విజ్ఞానముచే సర్వవిజ్ఞానము ప్రతిజ్ఞాతము. తరువాత దాని సమర్థనమునకు 'బ్రహ్మవ్యతిరిక్తమైన జగత్తంతకును ఆ బ్రహ్మమే కారణము అని చెప్ప నారంభించి,'అచేతనమంతటికిని బ్రహ్మమే ఉపాదానకారణము'అని మొదట చెప్పి, తరువాత 'చేతనవస్తువునకును ఆబ్రహ్మమే కారణము' అని ప్రతిపాదించుచున్నది. ఈ విధముగా జీవునితోకూడిన జగత్తు అంతయు బ్రహ్మముయొక్క శరీరము' అనివివరించి, చివరగా "బ్రహ్మము జగత్తుకు



**సంకల్పకృత జగదుదయవిభవవిలయాదయః, 'తదైక్షత, బహుస్యాం, ప్రజాయేయ' ఇత్యారభ్య 'సన్మూలాః సోమ్యేమాః సర్వాః ప్రజాః**

---

ఆత్మ' అని చెప్పి, 'అందుచే నీవును అదియే' అని శ్వేతకేతువును చూచి, తండ్రి చెప్పినట్లు పూర్తిచేయబడినది.

ఇందు ఇప్పుడు మనము విచారించవలసినఅంశము ఒకటే. అనగా, ఈ ఉపనిషత్తులో చెప్పబడు బ్రహ్మము నిర్విశేషమా, సవిశేషమా' అనియే. అద్వైతులు నిర్విశేషమనియు, విశిష్టాద్వైతులు సవిశేషమనియు చెప్పుచున్నారు.

ఇక గ్రంథమును అనుసరించుదుము.

తథా హి... విహన్యన్తే - ( నీవు అదియే అను వాక్యమునందున్న 'అది' అను పదము ప్రకృతమును పరామర్శించుచున్నది. ప్రకృతమనగా - 'తదైక్షత బహుస్యాం ప్రజాయేయ' అని ఆరంభించి 'సన్మూలాః సోమ్యేమాః సర్వా ప్రజాః సదాయతనాః సత్ప్రతిష్ఠితాః' అనునంతవరకునున్న పదములచే చెప్పబడు భగవత్సంకల్పాధీనమైన జగత్తుయొక్కసృష్టిస్థితిసంహారములు. కనుక తత్ అను పదమునకు 'తన సంకల్పముచే జగత్తుయొక్క సృష్టిస్థితి సంహారములను చేయునట్టి బ్రహ్మము' అని అర్థము. కనుక ఇక్కడ చెప్ప బడు బ్రహ్మము సవిశేషమే. అంతేకాక ఈ జగత్కారణవస్తువైన బ్రహ్మవిషయ మైన వేరు శ్రుతులలో అనేకగుణములు బ్రహ్మమునకు చెప్పబడియున్నవి. అవి యేవనగా, సర్వజ్ఞత్వము, సర్వశక్తిత్వము, సర్వేశ్వరత్వము, సర్వ ప్రకారత్వము, సమాభ్యధికరహితత్వము, సత్యకామత్వ సత్యసంకల్ప త్వములు, సర్వమును ప్రకాశింపచేయుగుణము, అనవధిక పరత్వము మొదలైన అసంఖ్యేయమైన కల్యాణగుణగణములు, ఇంకను ఇతరములైన అనేకవాక్యములలో అపహతపాప్మత్వము మొదలైన హేయగుణ రాహిత్యము చెప్పబడియున్నది. ఇవి అన్నియును బ్రహ్మము నిర్విశేషము అని చెప్పు పక్షమునకు విరుద్ధమైనవి.)

ప్రకృతపరామర్శితశబ్ద- ప్రకృతమును పరామర్శించు తత్ అను

**సదాయతనాః సత్ప్రతిష్ఠాః' ఇత్యాదిభిః పదైః ప్రతిపాదితాః తత్సంబం ధితయా ప్రకరణాన్తర నిర్దిష్టాః సర్వజ్ఞతా సర్వశక్తిత్వ సర్వేశ్వరత్వ**

శబ్దము. ప్రకృతమును పరామర్శించుటచే గుణములతోకూడినబ్రహ్మమునే ఆ తచ్ఛబ్దము చెప్పుచున్నది అని సూచితము.

ఉదయవిభవవిలయాదయః- సృష్టిస్థితి సంహారము మొదలైనవి. ఆదయః-మొదలైన అనుటచేఈ ఉపనిత్తులోనే చెప్పబడిన అనుప్రవేవము, నామరూపవ్యాకరణము ఇవి చెప్పబడుచున్నవి.

సర్వజ్ఞతా- అన్నింటిని తెలియు గుణము. ముండకోపనిషత్తులో 'యస్సర్వజ్ఞః సర్వవిత్' అని చెప్పబడినది స్మర్యము.

సర్వశక్తిత్వం- సర్వశక్తునిగానుండు లక్షణము. 'పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే' (శ్వేతాశ్వతరోపనిషత్)

సర్వేశ్వరత్వం- అన్నింటికిని ప్రభువుగా నుండు లక్షణము. "ఈశోస్య జగతో నిత్యమేవ నాన్యో హేతుర్విద్యతే ఈశనాయ' (శ్వేతాశ్వతర)

సమాభ్యధికనివృత్తి- సమమైనవాడును, అధికుడును లేకుండుట. (నతత్సమశ్చాభ్యధికశ్చ దృశ్యతే(ఛాందోగ్యమ్)

సత్యకామత్వం- నిత్యవిభూతితోకూడియుండుట. 'సత్య' అనుటకు అమోఘమైన అనియును, 'కామ' అనుపదమునకు కోరిక లేక ఇచ్ఛ అని అర్థము చెప్పవచ్చును. అప్పుడు సత్యకామ అనగా అమోఘమైన ఇచ్ఛను గలవాడు (అనగా ఆయన కోరినవన్నియును వెంటనే నెరవేరుచున్నవి) అని అర్థము వచ్చును. కాని ఆ అర్థము తరువాత వచ్చు సత్యసంకల్పత్వ మను శబ్దముచే చెప్పబడును గనుక, ఈపదమునకును అదే అర్థము చెప్పుట నిష్ప్రయోజనమగును. కామ అను పదమునకు కోరబడునవి- (కామ్యన్తే ఇతి కామాః) అను అర్థము చెప్పవలెను. అనగా కల్యాణగుణములు. అప్పుడు సత్యకామఅనుపదమునకు సత్యమైన కల్యాణగుణములను గలవాడు అని అర్థము వచ్చును. కాని మరికొన్ని గుణములు ఇచ్చట వేరుగా చెప్పబడియుండుటచే ఆ అర్థమును కుదరదు గనుక, ఈ అర్థములను



**సర్వప్రకారసమాభ్యధికనివృత్తిః సత్యకామత్వ సత్యసంకల్పత్వ సర్వావ భాసకత్వాద్యనవధికాతిశయసంఖ్యేయ కల్యాణగుణగణాః అపహత పాప్మేత్యాద్యనేక వాక్యావగత నిరస్త నిఖిలదోషతా చ, సర్వే తస్మిన్ పక్షే**

ప్రక్కకుబెట్టి, భోగ్యభోగోపకరణభోగస్థానరూపములైన కామములను గలవాడు (అనగా నిత్యవిభూతిని గలవాడు) అని అర్థము చెప్పబడుచున్నది.

సత్యసంకల్పత్వం- అప్రతిహతమైన (అనగా - ఎట్టి ఆటంకములు లేక ప్రవర్తించునట్టి) సంకల్పమును గలవాడు ఆయన సంకల్పించునవి అన్నియును ఎట్టి ఆటంకమును లేక సిద్ధించును.

సర్వావభాసకత్వం- అన్నిటిని ప్రకాశింపజేయు శక్తిగలవాడు. "తస్య భాసా సర్వమిదం విభాతి." (కఠోపనిషత్తు)

అనవధికాతిశయ- అంతులేని పరత్వమును గల. వానివద్ద నున్న గుణములు ఒక్కొక్కటియు అంతులేని గొప్పతనమును గలవి. అట్లు అతని యందుండు గుణములును లెక్కలేనివి.

ఒకవస్తువును జగత్కారణమని అంగీకరించినచో, అట్లు కారణముగానుండుటకు ఈ గుణములన్నియును అపేక్షితములు గనుక జగత్కారణవస్తువును చెప్పు 'తత్' అను పదము ఈ గుణములతో కూడినది గనే యుండవలెనని సూచితము. ఇదేవిధముగ ఆ కారణవస్తువుయందు హేయగుణములు ఒక్కటియును ఉండరాదు. అవిలేకనేయుండుటను అపహతపాప్మ అని మొదలగు వాక్యముచే చెప్పబడుచున్నది.

అపహతపాప్మ - పాపమనగా సుకృతదుష్కృతములు. ఈ లోకముయొక్క సంబంధము లేకుండ, ఎట్టి కర్మము అనిష్టమును కలిగించునో అది పాపము. కనుక దుష్కృతములన్నియు పాపములు. మోక్షమును కోరువానికి స్వర్గము మొదలగు ఫలములు అనిష్టముగనుక, అట్టి స్వర్గమునకు కారణమగు సుకృతములును ముముక్షువునకు పాపములేయగును. అపహత అనగా పోగొట్టబడిన అని అర్థము

**విహన్యన్తే ।**

**అథస్యాత్ – ఉపక్రమే తు ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానముఖేన కారణస్యైవ సత్యతాం ప్రతిజ్ఞాయ, తస్య కారణభూతస్యైవ సత్యతాం వికారజాతస్య చ అసత్యతాం మృద్దృష్టాన్తేన దర్శయిత్వా సత్యభూతస్యైవ బ్రహ్మణః**

---

చెప్పవచ్చును. కాని, పోగొట్టబడిన పాపముగలవాడు అని చెప్పినచో, ఏదో ఒకసమయమందు పాపము అతనివద్ద ఉన్నది అని అర్థము వచ్చును. అది బ్రహ్మమునకు తగదు. అందుచే, అపహత అనగా అంటని అని అర్థము చెప్పవలెను. అంటని సుకృతదుష్కృతములుగలవాడు అని చెప్పవలెను. అనగా, ఈశ్వరునిచే చెయ్యబడు పుణ్యపాపరూపమైన కర్మలు శుభాశుభఫలములను కలిగించలేవు, పాపము చేయ్యబడినను దాని ఫలమునివ్వక నుండునట్లు దానిని అడ్డుకొను ఒక స్వభావవిశేషము సర్వేశ్వరునికి ఉన్నది అని చెప్పినట్లైనది. ఈశ్వరుడు పాపమును చేయునా? చెయ్యవచ్చునా? అని ఒక శంక కలుగవచ్చును. అది అర్థముగాదు. మనకు పాపములుగానుండు కర్మలను ఆయన చెయ్యవలసివచ్చినను, అవి ఆయనకు ఫలప్రదములుకావని అర్థము. అట్టి స్వభావమునే అపహతపాప్మత్వం అని చెప్పుచున్నారు. అపహతపాప్మా విజరో విమృత్యుర్విమోకొ విజిఘత్సోపిపాసః' అని ఉపనిషత్తులో భగవానునికి దోషములు లేకపోవుటనుచెప్పబడియున్నది.

జగత్కారణవస్తువు ఏవిధమైన గుణములును లేనిది అని చెప్పుట ఈ ఉపనిషద్వాక్యములకన్నింటికిని కుదరదని చెప్పుట జరిగినది.

అథస్యాత్...అర్థవత్వాదితి - దీనిచే ఈ ఉపనిషద్వాక్యములకు శంకరమతస్థులు చెప్పు అర్థము వివరింపబడుచున్నది. (అది ఏమనగా - ఉపనిషదారంభమున 'ఒకదానిని తెలుసుకొనుటచే సర్వము తెలుసుకొనినదగును.' అని ప్రతిజ్ఞచేసియుండుటవలన సకలమునకును కారణమైయున్న బ్రహ్మమను వస్తువే యథార్థమైనవస్తువు అని చెప్పబడినది. తరువాత మట్టియొక్క దృష్టాంతముచే 'కారణవస్తువే యథార్థము, దాని



**'సదేవ సోమ్యేదమగ్ర ఆసీ దేకమేవాద్వితీయం' ఇతి సజాతీయ విజాతీయ నిఖిలభేదనిరసనేన నిర్విశేషతైవ ప్రతిపాదితా ।స తచ్ఛోధకాని**

---

పరిణామములన్నియు మిథ్య' అనునది నిరూపించబడుచున్నది. తరువాత 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీతేకమేవాద్వితీయం' అను వాక్యముచే 'ఆ యథార్థమైన బ్రహ్మము సజాతీయవిజాతీయములైన సకలభేదములును లేనిది' అని చెప్పబడుచున్నది. ఇట్లు సకలవిధభేదములును నిరాకరింపబడుటచే 'బ్రహ్మము నిర్విశేషమే' అని ప్రతిపాదింపబడినది. వేరు ప్రకరణములలో కనబడు 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' నిష్కలం నిష్క్రియం, నిర్గుణం, నిరంజనం' విజ్ఞానం ఆనందం' మొదలైన వాక్యములును 'సదేవ సోమ్య' ఇత్యాదివారణవాక్యముచే చెప్పబడు బ్రహ్మమును శోధించు వాక్యములగుటచేత ఆ బ్రహ్మము అన్ని విశేషణములకును విరుద్ధమైన స్వరూపమును గలది' అనిమాత్రమే చెప్పుచున్నవి. ఇట్లు 'ఒకే విధమైన స్వరూపమును గలది' అనుదానినే తెలుపుటచేత ఆ పదములన్నియు ఒకే అర్థమును చెప్పవలెను (అనగా నిష్ప్రయోజనములే కావలెను) అనునది కాదు. వస్తువు ఒకటై యున్నను, ఆ వస్తువును చెప్పునట్టిపదములు 'బ్రహ్మము ఆపదములచేత చెప్పబడు విశేషములన్నింటికిని విరుద్ధమైన స్వరూపమును గలది' అనుదానిని స్థాపించుటచే ఆ పదములకన్నింటికిని ప్రయోజనమున్నది. కనుక, నిర్విశేషమైనబ్రహ్మమే ఇచ్చట చెప్పబడుచున్నది.) ఇదియే ఈ ఉపనిషత్తునకు శంకరమతస్థులు చెప్పు అర్థము.

బ్రహ్మమును ప్రతిపాదించు శ్రుతివాక్యములలో కారణవాక్యములు కొన్ని, శోధకవాక్యములు కొన్ని. సదేవ సోమ్య అనువాక్యము కారణవాక్యము. సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ'ఇత్యాది వాక్యములు శోధకవాక్యములు. అన్నింటికిని కారణము పరబ్రహ్మమే అనిచెప్పు వాక్యము కారణవాక్యము. ఆ వాక్యముచే చెప్పబడిన బ్రహ్మము ఎటువంటిది అను దానిని శోధించునవి శోధకవాక్యములు. ఈ శోధకవాక్యములలో కొన్ని (నిర్గుణం నిష్కలం మొదలైనవి) వ్యక్తముగా నిర్విశేషబ్రహ్మమును చెప్పు చున్నవాటివలె

**ప్రకరణాన్తరగతవాక్యాన్యపి 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ 'నిష్కలం నిష్క్రియం నిర్గుణం నిరంజనం' విజ్ఞానమానందం' ఇత్యాదీని సర్వవిశేషప్రత్యనీకాకారతాం బోధయన్తి। న చైకాకారతావబోధే పదానాం పర్యాయతా, ఏకత్వేపి వస్తునః సర్వవిశేషప్రత్యనీకాకార త్వోపస్థాపనేన**

ఉన్నవి. మరికొన్ని (సత్యం జ్ఞానం అనంతం బ్రహ్మ మొదలైనవి) అంత వ్యక్తముగా నిర్విశేషత్వమును చెప్పకపోయినను కారణవాక్యమునకును, ఇతరశోధకవాక్యములకును అవిరుద్ధముగా నుండవలసినవిగనుక అవియును నిర్విశేషపరములుగనే ఉండవలెనని ఈ మతస్థుల భావము.

సజాతీయ విజాతీయనిఖిలభేద - భేదములు రెండు విధములు అని వెనుకనే చెప్పబడియున్నది. (39-40పుటలలో చూడుడు)

సత్యం జ్ఞానం అనంతం బ్రహ్మ - ఈ వాక్యము తైత్తిరీయోపనిషత్తు ఆనందవల్లిలో నున్నది. దీనికి సత్యముగను, జ్ఞానముగను అనంతముగను ఉండు బ్రహ్మము అని అర్థము. అనగా బ్రహ్మము అసత్యము కానిది, అజ్ఞానము కానిది, బ్రహ్మమునకు అంతము లేనిది అని చెప్పినట్లైనది. శంకరమతస్థులు ఈ విధముగా అర్థమును చెప్పుదురు. ఇట్లు అర్థమును చెప్పిననే బ్రహ్మము నిర్విశేషము అనుట సిద్ధించును. ఉన్నది యున్నట్లుగా అర్థము చెప్పినచో బ్రహ్మముకంటెను వేరైన సత్యము మొదలైన గుణములు బ్రహ్మమునకు చెప్పినట్లగును. అది వారి ప్రతిపాదనలకు భిన్నముకదా!

ఈవిధముగ అన్ని విశేషణములును ఒకే స్వరూపమును బోధించునవిగా ఉన్నచో వాటిలో ఏదో ఒకదానిని చెప్పినచో సరిపోవునుగదా! ఇతరములు నిష్ప్రయోజములగునుగదా! అని ఒక ఆక్షేపము రావచ్చును. దానికి సమాధానముగా వారు చెప్పునదేమనగా - అన్ని విశేషణములును ఒకే స్వరూపమును చెప్పుచున్నవి అనునది నిజమే! కాని, వాటిలో ఒక్కొక్క పదమును తమతమ వ్యతిరిక్తమైన విశేషములను జ్ఞప్తికి తెచ్చి ఆ విశేషమునకు విరుద్ధమైన ఆకారము గలది బ్రహ్మము' అని చెప్పుచున్నది. అందుచే అన్ని పదములును ప్రయోజనమును గలవియే' అనియే వారి



**సర్వపదానామర్థవత్వాత్ ఇతి ॥**

**<u>నైతదేవమ్ – ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానమ్ సర్వస్య మిథ్యాత్వే</u>**

సమాధానము. ఇచ్చట 'నచైకాకారతావబోధే' అని ఆరంభించు వాక్యముచే వివరించబడియున్నది.

ఇట్టి అర్థమును చెప్పు శంకరమతస్థులు సత్యంజ్ఞానమనంతం అను మూడుపదములకును సామానాధికరణ్యము ఉన్నది అనుదానిని అంగీకరింతురు. అనేకవిశేషణములు ఒకే విశేష్యమును అవగాహించి యుండుట ఆ విశేషణములకు ప్రవృత్తి నిమిత్తములు(అనగా అర్థములు) వేరై యుండుట సామానాధికరణ్యమునకు ముఖ్యమైన లక్షణము. ఇచ్చట మూడువిశేషణములును బ్రహ్మమను ఒకేవిశేష్యమును అవగాహించు చున్నవి అనుట వ్యక్తము. వాటియొక్క ప్రవృత్తినిమిత్తములును వేరైనవి అని నిరూపించినచో సామానాధికరణ్యలక్షణము ఇచ్చట అన్వయించును. జ్ఞాపనముచేయబడు వ్యతిరేకములైన అర్థములు (అనగా ప్రతియోగి విశేషములు) ప్రవృత్తి నిమిత్తములగుటచే ప్రతియోగివిశేషములు వేరగుటచే ప్రవృత్తినిమిత్తముల భిన్నములుగానున్నవి అనుట నిరూపించబడు చున్నది.

ఈ సత్యంజ్ఞానమనంతం బ్రహ్మ అనువాక్యమునకు మన ఆచార్యు లేమి అర్థమును చెప్పుదురనునది తరువాత విచారింతుము.

నిష్కలం, నిరవయవం (అవయవములు లేనిది) నిష్క్రియం, కృతకృత్యం-చెయ్యబడవలసినది ఏమియును లేదు), నిర్గుణం- గుణములు లేనిది, నిరంజనం- అసంగస్వభావము(అంటని స్వభావముతో నున్నది)

విజ్ఞానం ఆనందం - జ్ఞానస్వరూపము, ఆనందస్వరూపము.

నైతదేవమ్... సిద్ధ్యతి - ఇది శంకరమతస్థులకు విశిష్టాద్వైతులు చెప్పు ఆక్షేపము. (అది అట్లు కాదు. ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానం (ఒకదానిని తెలియుటచే అంతయును తెలిసినదేయగును.) అనునది మీమతమునందు ఎట్లు సిద్ధించును? మీరో! అంతయు మిథ్య అని చెప్పుచున్నారు. అంతయు మిథ్యే అయినచో తెలుసుకొనదగినవస్తువు లేకపోవుటచే సర్వవిజ్ఞానం

**సర్వస్య జ్ఞాతతవ్యస్య అభావాత్ న సేత్స్యతి, సత్యమిథ్యాత్వయోరేకతా ప్రసక్తిర్వా, అపితు, ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞా సర్వస్య**

(అన్నింటిని తెలుసుకొనుట)అనునదే ఉండదుగదా! లేనిచో జగత్తు సత్యమనిగాని బ్రహ్మము అసత్యమని చెప్పవలసివచ్చును. అది మీకు అనిష్టము. మామతములోనైతే జగత్తు అంతయు బ్రహ్మమును ఆత్మగా కలిగియున్నది గనుక జగత్తంతయు సత్యము. కనుక సర్వవిజ్ఞానం అనునది సిద్ధించును.

ఈ ఆక్షేపప్రక్రియ ఈ క్రిందివిధముగానుండును - 'ఒకే వస్తువు ఉన్నది. ఇతరములేవియులేవు.' అని తెలియుట 'ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానం' అనుటకు అర్థమనినచో అట్లు అర్థమువచ్చుటకు ''ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానం''(ఒకదానిని తెలుసుకొనినందుచే అంతయు తెలిసినదగును) అని చెప్పకూడదు. ''ఏకవిజ్ఞానేన సర్వాభావజ్ఞానం'(ఒకదానిని తెలుసుకొనినందున మరియొకటి ఏదియును లేదుఅనునది తెలియును)అనిగదా చెప్పవలెను! సర్వ అనుపదమునకు సర్వాభావమని అర్థముండునా? ఒకసారి, ఒకే వస్తువుమాత్రమే ఉన్నది, ఇతరములైనవి ఉన్నట్లుగా తోచునది అంతయును అసత్యమే, అవి ఆ ఒక్కవస్తువుయొక్క స్వభావమునుపోలిన స్వభావమును కలిగియుండుటచే అవి అన్నియును అదియే' అనిగదా ఆ వాక్యమునకు అర్థమనిచెప్పినచో, అప్పుడు రెండింటికిని స్వభావము ఒకటిగానుండుటచే బ్రహ్మవంటి ప్రపంచమును సత్యమనియు. లేక ప్రపంచమువలె బ్రహ్మము అసత్యము అనిగాని అంగీకరించవలసివచ్చును. అదియును బాధకమేగదా! ఒకసారి 'ఒకనిని ప్రధానుడు అని చెప్పినచో ఇతరులకు అప్రాధాన్యము తోచినట్లే ఒకటి ఉన్నది అని తెలియుటచేతనే ఇతరముల లేవని అగుచున్నది అన్నదే దాని అర్థము అని చెప్పుదుము అనినచో అపుడు అంతయును తెలిసినది అనుటకు బదులుగా అంతయును అసత్యమని తెలియును అని ఒక మాటను అధ్యాహరించుకొనవలసివచ్చును. అది అంతసరసమైనది కాదు. అంతేకాదు, ఒకటి సత్యమను జ్ఞానము, మరియొకటి అసత్యమను జ్ఞానము, కనుక వాటికి వైరూప్యము తోచును.



**తదాత్మకత్వేనైవ సత్యత్వే సిద్ధ్యతి।(30)**

**అయమర్థః- శ్వేతకేతుం ప్రత్యాహ "స్తబ్ధోసి ఉత తమాదేశమప్రాక్ష్యః? ఇతి - (పరిపూర్ణ ఇవ లక్ష్యసే, తానాచార్యాన్ ప్రతి**

అదియును స్వరసమైనది కాదు. 'ఒకదానిని తెలుసుకొనుటచేత అంతయు తెలియబడును'' అన్నపుడు జ్ఞానములకు సారూప్యముచెప్పుటగదా స్వరసముగానుండును! 'ఆ సారూప్యము ఎట్లు చెప్పగలము' అని ప్రశ్నించినచో, 'బ్రహ్మము అనునది ఒకటి, దానినే ఆత్మగా గలిగినది వేరైనది (ప్రపంచము)' అని అంగీకరించి ఒకదానిని తెలుసుకొనినంతమాత్రమున దానినే ఆత్మగా కలిగియున్న ఇతరముకూడ తెలియబడును' అని సమర్థించుటచేత సారూప్యము చెప్పినట్లగును. అనగా 'ఏకమ్' అనునదియు, సర్వమ్ అనునదియు ఒకే విశేష్యమును అవగాహించుచున్నవి, ధర్మి ఒకటియైనందున, ఏకవిజ్ఞానముచేత సర్వవిజ్ఞానప్రతిజ్ఞ సమర్థింపబడుచున్నది. ఇదియే వాదప్రక్రియ.

ఇక అయమర్థః ఇత్యాదిచే తమ అర్థప్రకారము ఉపనిషత్తును వివరించుచున్నారు. అయమర్థః...పృష్ఠవానసీతి- (దీని అర్థము- స్తబ్ధోసి, ఉత తమాదేశమప్రాక్ష్యః? అని శ్వేతకేతువును చూచి, చెప్పుచున్నారు. స్తబ్ధోసి అనుదానికి పరిపూర్ణ ఇవ లక్ష్యసే(పరిపూర్ణునివలె అనగా సమస్తమును తెలసినవానివలె కనబడుచున్నావు) అని అర్థము. ఉతతమాదేశమప్రాక్ష్యః అనుదానికి తానాచార్యాన్ప్రతి తమప్యాదేశం పృష్ఠవానసి( ఆ ఆచార్యుల వద్ద ఆ ఆదేశమును అడిగితివా/వింటివా) అని అర్థము)శ్రుతియందు తానాచార్యాన్ ప్రతి అనుటకు పదములు లేవు. ఇది అర్థముచేతనే తెలియుచున్నది. తమప్యాదేశం అనుదానిలో అపి అను పదమును శ్రుతియందు లేదు. వ్యాఖ్యానమందు చేర్చబడినది. ప్రశ్నించినవానికి దుర్బలతను ఆ అపిశబ్దము చెప్పుచున్నది.

ఇక ఆదేశః అను శబ్దముయొక్క అర్థమును విచారించి, ఉత తమాదేశమప్రాక్ష్యః అని ఆరంభించు వాక్యముయొక్క భావమును

**తమప్యాదేశం పృచ్ఛవానసి? ఇతి) ।"**

**ఆదిశ్యతే అనేనేత్యాదేశః। ఆదేశః- ప్రశాసనమ్, "ఏతస్య వా అక్షరస్యప్రశాసనే గార్గిసూర్యాచంద్రమసౌవిధృతౌ తిష్ఠతః"ఇత్యాదిభి**

---

వివరించుచున్నారు. 'ఆ' అను ఉపసర్గతో దిశ్ అనుదానికి ప్రశాసనము (అనగా నియమనము)అని అర్థము. ఆధాతువునుండి ఆదిశ్యతే అనేన అని ఆదేశః అను శబ్దము వచ్చినది. అనగా ఎవనిచేత నియమింపబడు చున్నదో, అతడు 'ఆదేశించువాడు'అని అర్థము. బ్రహ్మముచేతనే ఈ ప్రపంచ మంతయు నియమింపబడుటచేత ఆ బ్రహ్మమే ఇచ్చట 'ఆదేశ'శబ్దముచే చెప్పబడుచున్నాడు. బృహదారణ్యకోపనిషత్తులోకూడ 'ఏతస్యవా' అని ఆరంభమగు వాక్యముచే బ్రహ్మమే ఈ ప్రపంచమును నియమించు చున్నది' అని చెప్పబడుచున్నది. (ఆ వాక్యముయొక్క అర్థమేమనగా - ఓ గార్గీ! సూర్యుడు, చంద్రుడు వీరు ఈ బ్రహ్మముయొక్క నియమనముచేతనే ధరింపబడినవారై నిలచియున్నారు.) మనుస్మృతిలోకూడ 'ప్రశాసితారం సర్వేషాం' (సకలవస్తువులను నియమించుచుండు)ఇత్యాదివాక్యము కనబడుచున్నది. ఈ ఉపనిషత్తులోకూడ'ఏకమేవాద్వితీయమ్' అను వాక్యమందు 'ఏకమేవ' అనుపదముచే 'బ్రహ్మమే జగత్తునకు ఉపాదాన కారణము' అనునది మొదట చెప్పబడి, తరువాత 'అద్వితీయం' అను పదముచే 'ఈ ప్రపంచమును నియమించువాడు వేరొకడెవ్వడును లేడు' అని చెప్పబడుచున్నది. ఇట్లు ఈ ప్రపంచపు నియమనము బ్రహ్మమునకే అసాధారణమైన ధర్మముగా నుండుటచే, ఆ అసాధారణధర్మమును 'ఆదేశ' అను శబ్దముచే సూచించి అట్లు నియమించువానినే 'ఆదేశః' అని ఈ ఉపనిషత్తు చెప్పుచున్నది అనునది వ్యక్తమగుచున్నది. తరువాత "యేనాశ్రుతం శ్రుతం భవతి" ఇత్యాదియైన వాక్యము వచ్చుటచే దాని అర్థమును పరామర్శించుటచే 'ఉత తమాదేశమప్రాక్ష్యః?' అనుదానికి జగత్తును నియమించువానిగను, జగత్తంతటికిని ఉపాదానకారణముగాను ఉన్న బ్రహ్మమునుగురించి నీవు వినినావా?' అనియే అర్థము చెప్పవలెనని



**రైకార్థ్యాత్। తథా చ మానవం వచః- "ప్రశాసితారం సర్వేషాం" ఇత్యాది। అత్రాపి "ఏకమేవ" ఇతి జగదుపాదానతాం ప్రతిపాద్య "అద్వితీయ"**

---

స్పష్టమగును. ఉపాదానకారణమును తెలసినగదా ఉపాదేయము తెలసినదగును! కనుక, ఈ వాక్యముయొక్క అంతరార్థము ఏమనగా - 'సకలజగత్తునకు ఉత్పత్తి, స్థితి, లయము ఇటువంటివాటికన్నింటికిని కారణముగను సర్వజ్ఞత్వము, సత్యకామత్వము, సత్యసంకల్పత్వము మొదలైన లెక్కకుమించిన ఉదార గుణములన్నింటికిని సముద్రమువలెనున్న బ్రహ్మము నీవలన తెలుసుకొనబడినదా?'అనియే.

శంకరమతస్థులు 'ఆదేశ'శబ్దమునకు వేరు అర్థము చెప్పుదురు. ఆ అను ఉపసర్గతో కూడిన దిశ్ అను ధాతువునకు ఉపదేశము అని అర్థము చెప్పి 'ఉపదేశింపబడు వస్తువేఉపదేశము అని చెప్పబడుచున్నది' అని వ్యుత్పత్తిచెప్పి, ఆదేశః అనగా ఉపదేశింపబడు వస్తువు - బ్రహ్మము అని చెప్పుదురు. ఈ విధముగా చెప్పుటచే వారికి ఏమి లభించినదనగా - ఆదేశ అన్నపదముచే నిర్విశేషబ్రహ్మమే చెప్పబడుచున్నది అనియే. 'నియమించు వాడు'అను అర్థమును అంగీకరించినచో 'నియమించు గుణము కలవాడు అని సవిశేషబ్రహ్మమే చెప్పబడునుగదా! ఈ రెండు అర్థముల స్వారస్య-తారతమ్యమును చూసినచో, మన మతస్థులు చెప్పు అర్థమందే అధికస్వారస్యమున్నదని చెప్పవలెను. మొదటి, ఆ అను ఉపసర్గతో కూడిన దిశ్ అను ధాతువునకు నియమమే ప్రసిద్ధమైన అర్థము, ఉపదేశము అను అర్థము అంత ప్రసిద్దమైన అర్థము కాదు. ఇక రెండవది ఇచ్చట అసాధారణమైన ధర్మమును చెప్పి బ్రహ్మమును సూచించుటయే సంగతమగునుగాని ఇతరవస్తువులకుకూడ సామాన్యమైన ధర్మమును చెప్పి సూచించుట సంగతముకానిది. నిరుపాధికప్రశాసనము బ్రహ్మమునకే అసాధారణము. ఉపదేశ్యతగాని లౌకికాలౌకికధర్మబ్రహ్మము పరాగర్థ సాధారణము. కాని ఆదిశ్యతే అనేన ఇతి ఆదేశః అను వ్యుత్పత్తి ప్రత్యయ సంబద్ధముగా వ్యాకరణవిరోధము కొంచెము ఉన్నది. 'ఉపదిశ్యతే అయమితి

**పదేనాధిష్ఠాత్రన్తర నివారణాదస్యైవాధిష్ఠాతృత్వమపి ప్రతిపాద్యతే। అతః "తం ప్రశాసితారం జగదుపాదానభూతమపి పృష్ఠవానసి యేన శ్రు**

---

ఉపదేశః' అనువ్యుత్పత్తిలో ప్రత్యయస్వారస్యము అధికమే. ఇట్లు ప్రత్యయముయొక్క ఔచిత్యముకూడ ఉన్నను, ప్రకృత్యర్థముయొక్క స్వారస్యమును అర్థౌచిత్యమును మనమతస్థులు చెప్పు అర్థమునందుండుట చేత అధికస్వారస్యము ఉన్న మన అర్థమే అంగీకరించతగినది.

'ప్రశాసితారం జగదుపాదానభూతమపి' అనుదానికి 'నియమించు వానిగను, జగత్తునకు ఉపాదానకారణముగను ఉన్న' అని అర్థము. 'ఆదేశ' అనుటచే నియమించుచున్నవాడు అను అర్థమును, 'యేనాశ్రుతం శ్రుతం భవతి' ఇత్యాదిచేత ఉపాదానకారణముగా ఉన్నవాడు అను అర్థమును, లభించుచున్నవి. శ్రీ విష్ణుపురాణములోకూడ

"యన్మయం చ జగద్బ్రహ్మన్ యతశ్చైతచ్చరాచరమ్"

అనువాక్యములలో యన్మయం అనుటచే ఆత్మస్వరూపమును, 'యతశ్చైత చ్చరాచరం' అనుటచే ఉపాదానమును, ఈ రెండే చెప్పబడి యున్నవి. ఇచ్చటకూడ పైన 'సన్మూలాః' ఇత్యాదియందు 'సదాయతనాః' అనుటచే ఆత్మత్వమును, సన్మూలాః సత్ప్రతిష్ఠాః' అనుటచే ఉపాదానత్వమును ప్రతిపాదింపబడుచున్నవి.

'అద్వితీయపదేనాధిష్ఠాత్రన్తర నివారణాత్'- 'అద్వితీయ' అను పదము 'వేరొక అధిష్ఠాత లేదు' అని చెప్పుచున్నది. 'అధిష్ఠాతా' అనగా ప్రేరకుడు (ఆజ్ఞాపించువాడు) అని అర్థము గనుక నియమించువాడు అనియే ఫలితము.

యేనశ్రుతేన అశ్రుతం శ్రుతం భవతి- ఉపనిషత్తులో 'యేనాశ్రుతం శ్రుతం భవతి'అని మాత్రము ఉన్నది. దీని అర్థము- దేనిచే వినబడని దంతయు వినబడినదగునో' అనియే. అనగా 'ఏది వినబడినచో, వినబడని దంతయు వినబడినదగునో' అని చెప్పినట్లైనది. దీనిని వివరించుటకే 'యేన శ్రుతేన అని వ్యాఖ్యానమందు 'శ్రుతేన' అను పదమును చేర్చియున్నారు.



**తేన మతేన విజ్ఞాతేన అశ్రుతమమతమవిజ్ఞాతం శ్రుతం మతం విజ్ఞాతం భవతి?" ఇత్యుక్తం స్యాత్ । "నిఖిలజగదుదయవిభవవిలయాదికారణ భూతం సర్వజ్ఞత్వ సత్యకామత్వ సత్యసంకల్పత్వాద్యపరిమితోదారగుణ**

---

అదేవిధముగా, 'యేన మతేన' అనియు, 'యేన విజ్ఞాతేన' అనియు అంతయు వివరించి చూపబడుచున్నది. ఇట్లు అర్థము చెప్పక ఉపనిషత్తులో నున్నట్లు అర్థమును చెప్పినచో 'దేనిచే వినబడనిదంతయు వినబడినదగునో', (అనగా దేనిచే దేనియొక్కఅస్తిత్వముచే ఏది ఉండుటచే) అని అర్థము వచ్చును. అది అసంగతము. దృష్టాంతమందును 'మట్టియున్నచో ఘటము మొదలైనవి తెలియబడుచున్నవి' అనికాదు. 'మట్టిని తెలుసుకొనినచో, దాని వికారము లైన కుండ, చట్టి మొదలైనవాటిని తెలుసుకొనినట్లు అగును'అని చెప్పుటయే సంగతము. ఈ విషయమును వివరించు వేరు ఉపనిషత్తులను చూచినను ఈ అర్థమే సంగతమగును. 'కస్మిన్ను విజ్ఞాతే సర్వమిదం విజ్ఞాతం భవతి' (దేనిని తెలుసుకొనుటచే సమస్తము తెలసినదగును?)అని చెప్పబడి యున్నది.

నిఖిలజగదుదయవిభవవిలయాదికారణభూతం- ఈ పదము 'యేనాశ్రుతం శ్రుతం'ఇత్యాదిలో జగత్కారణత్వము కంఠోక్తముగా లేకున్నను అది ఫలితమగుచున్నది' అనుదానిని వివరించుటకు. ఇకపైన చెప్పబడు సర్వజ్ఞత్వము మొదలైన గుణములును ఈ కారణత్వమునకు ఉపయోగిం చునవిగనే యున్నవి.

కనుక 'ఉత తమాదేశమప్రాక్ష్యః, యేనాశ్రుతం శ్రుతం భవతి, అమతం మతం అవిజ్ఞాతం విజ్ఞాతం' అను వాక్యమునకు 'జగత్తునకంతటికిని ఉపాదానకారణముగను, అటువంటి కారణత్వమునకు ఉపయోగించు సమస్తకల్యాణగుణవిశిష్టముగనున్న బ్రహ్మమును గూర్చి ప్రశ్నించితివా?' అనునది సూచితమనినచో ప్రశ్నించినతరువాత శ్రవణము కలుగవలెననియే.

'తస్య ... పృచ్ఛవాన్ పితా..' బ్రహ్మము జగత్తంతటికిని కారణము అనునది అంగీకరించినను బ్రహ్మమును తెలుసుకొనుటచే జగత్తంతయు

**సాగరం కిం బ్రహ్మత్వయా శ్రుతమ్?"ఇతి హార్దోభావః ।**

**తస్య నిఖిలకారణతయా, కారణమేవ నానాసంస్థానవిశేష**

---

తెలిసినదగునా? కారణమును, కార్యమును వేరువేరు ద్రవ్యములుగదా! ఒకే ద్రవ్యముగా నున్నచోబ్రహ్మమునకు వికారమను హేయసంబంధము ప్రసంగించదా! వంటి శంకలను ఉద్దేశించి 'తస్య...పితా' అనుటచే వాటన్నిటికిని సమాధానమును చెప్పుచున్నారు.

దీని అర్థము - (కారణమైన బ్రహ్మమును, కార్యమైన జగత్తును వేరువేరు ద్రవ్యములు కావు. ఒకటే ద్రవ్యము, సంస్థానము వేరువేరుతప్ప, ద్రవ్యము వేరుకాదు. ఒకవిధమైన ఏర్పాటుతో కూడినది కారణము, వేరొక విధమైన ఏర్పాటుతో కూడియున్నది కార్యము. సూక్ష్మావస్థలోనున్న చిదచిత్తులను శరీరముగాగల బ్రహ్మము కారణము, స్థూలావస్థలోనున్న చిదచిత్తులను శరీరముగాగల బ్రహ్మము కార్యము. కనుక సమస్తమునకును కారణమైయున్న బ్రహ్మమును తెలసినచోకార్యమైయున్న జగత్తంతయు తెలసినదే అగును అని చెప్పుట ఉపపన్నమే. ఈభావమును మనస్సులో నుంచుకొని 'యేనాశ్రుతం శ్రుతం భవతి' అనువాక్యమును ప్రయోగించి తండ్రి పుత్రునిచూచి ప్రశ్నించెను) "నిఖిలకారణతయా కార్యభూతమఖిలం జగద్విజ్ఞాతం భవతి" అని అన్వయము.

చేతనవస్తువును, అచేతనవస్తువును ఈశ్వరునికి శరీరము. ఇవి కొంతకాలమున సూక్ష్మమని వ్యవహరించబడు అవస్థయందును మరికొంత కాలమున స్థూలమనియు వ్యవహరింపబడు అవస్థయందును ఉన్నవి. సూక్ష్మావస్థను ప్రళయమనియు, స్థూలావస్థను సృష్టి అనియు చెప్పుదురు. ఈ అవస్థల మార్పు పూర్తిగా శరీరమునకే తప్ప శరీరి ఏవిధమైన మార్పును లేకనే యుండును. కనుక, 'ఈ మార్పును అంగీకరించినచో బ్రహ్మము హేయాస్పదమగును' అని ఆక్షేపించుటకు అవకాశమే లేదు. కారణమును, కార్యమును ఒకే ద్రవ్యమనిగూడ ఉపపన్నమగును.

పుత్రంప్రతిపృచ్ఛవాన్ పితా - పుత్రుని తండ్రి ఈవిధముగా



**సంస్థితం కార్యమిత్యుచ్యత ఇతి కారణభూతసూక్ష్మచిదచిద్వస్తు శరీరక బ్రహ్మవిజ్ఞానేన కార్యభూతమఖిలం జగద్విజ్ఞాతం భవతీతి హృది నిధాయ "యేనాశ్రుతం శ్రుతం భవత్యమతం మత మవిజ్ఞాతం విజ్ఞాతం" ఇతి పుత్రం ప్రతి పృచ్ఛవాన్ పితా।**

**తదేతత్ సకలస్య వస్తుజాతస్యైకకారణత్వం పితృహృదినిహిత**

---

ప్రశ్నించెను. అనగా - తండ్రి కుమారునికి ఉపదేశించెను అనునది సూచితము. బ్రహ్మమునకును, చేతనాచేతనములకును ఉన్న శరీరిశరీర సంబంధము, కారణకార్యభావము మొదలైన రహస్యార్థములు వైరాగ్యము చేత ఉపసన్నుడైన శిష్యునకుగదా ఉపదేశించబడవలెను. ఇచ్చట ఎట్లు తామే దానిని ఉపదేశించుచున్నారు? అని ఒక శంకకలుగవచ్చును. దానికి సమాధానము - 'పుత్రునికంటే వేరైనవానికిమాత్రము అట్టి నియమము, పుత్రునికి పుత్రత్వమే బ్రహ్మోపదేశహేతువు' అను శాస్త్రార్థము దీనిచే జూచితమగుచున్నది.

తదేతత్... ఆదేశ ఇతి - (ఇట్లు తండ్రియొక్క హృదయమందున్న భావమును తెలియని కుమారుడు, పరస్పరము విలక్షణములైయున్న వస్తువులయందు ఒకదానిని తెలసినందున ఇతరములన్నియు ఎట్లు తెలియబడినవగును అని శంకించి 'కథన్ను భగవః స ఆదేశః' అని తండ్రిని చూచి ప్రశ్నించుచున్నాడు) 'హేపితాభగవన్! ఆ ఆదేశము అనునది ఎట్టిది?' అని ఆ వాక్యముయొక్క అర్థము. ఈ ప్రశ్నమునకు తండ్రి దృష్టాంతములతో ప్రతివచనమును చెప్పి ఉపపాదించుటచే 'ఒకదానిని తెలుసుకొనుటచే ఇతరముల జ్ఞానము కలుగుచున్నది అనునది ఎట్లు కుదురును?' అనునదియే ఈ ప్రశ్నయొక్క తాత్పర్యము అని మనము తెలుసుకొనవలెను.

పరిచోదితః పునః... దృష్టాన్తమాహ - (ఈవిధముగా ప్రశ్నించబడిన తండ్రి, తాను మనస్సులో పూర్వమేగల భావమును నిరూపించుటకు లోకములో కనబడు దృష్టాంతమును చెప్పుచున్నారు. ఆ భావము ఏమనగా

**మజానన్ పుత్రః పరస్పరవిలక్షణేషు వస్తుషు అన్యస్యవిజ్ఞానేన తదన్యవిజ్ఞానస్యాఘటమానతాం బుద్ధ్వా పరిచోదయతి "కథన్ను భగవః స ఆదేశః" ఇతి ।**

**పరిచోదితః పునస్తమేవ హృది నిహితం జ్ఞానానందామలత్వైక స్వరూపమపరిచ్ఛేద్య మాహాత్మ్యం సత్యసంకల్పమిశ్రై రనవధికాతిశయా**

---

- జ్ఞానము, ఆనందము అమలత్వము వీటినే స్వరూపముగా గలదియును, పరిచ్ఛేదింపసాధ్యముగాని మాహాత్మ్యమును గలదై, సత్యసంకల్పత్వము మొదలైన అనంతమైన పరత్వమును గల అసంఖ్యేయమైన కల్యాణగుణ గణములను గలదియు, ఎట్టి వికారమును లేని స్వరూపమును గలదియు నగు పరబ్రహ్మమే, మొదట నామరూపవిభాగమునకు అనర్హమైన సూక్ష్మా-వస్థలోనున్న చేతనాచేతనవస్తువులను శరీరముగాగలిగి, పిదప తనలీలార్థము తనసంకల్పమాత్రముచేత ఆ చేతనాచేతనవస్తువులకు అనంతమైన విచిత్ర మైన జంగమస్థావరరూపములను జనియింపచేసి వాటిని తన అంశముగా గలిగియున్నది. కనుక ఆ కారణవస్తువును తెలసినచో ఇతరకార్య వస్తువులన్నియు తెలిసినట్లే అగును)

ఇందులో 'బ్రహ్మము కారణము, జగత్తు కార్యము' అనియును, అట్టి కారణముగానుండుటకు ఉపయోగించు అసంఖ్యేయమైన గుణ ములు ఆ బ్రహ్మమునకు ఉన్నవి అనియును అట్లు కారణముగా నుండుట చే దానికి ఎట్టి దోషమును సంభవించలేదనియు సూచితమగుచున్నవి.

బ్రహ్మము జగత్తునకు ఎట్లు కారణమనినచో - తనసంకల్పముచే జగత్తును సృష్టించినందున అది నిమిత్తకారణము, తనయొక్క అంశమైన శరీరముతోటే దానిని సృష్టించినందున అది ఉపాదానకారణము. ఈ విధముగా రెండువిధములుగను కారణమైనదని సమాధానము. చట్టి, పాలికలను కుమ్మరి చేసినందున అతనిని నిమిత్తకారణమనియు, మట్టిచే అవి చెయ్యబడుటచే మట్టిని వాటికి ఉపాదానకారణమనియును తార్కికులు



**సంఖ్యేయకల్యాణగుణగణై రుజ్జుష్ట మవికార స్వరూపం పరంబ్రహ్మైవ నామరూపవిభాగానర్హ సూక్ష్మచిదచిద్వస్తుశరీరం స్వలీలాయైవ స్వసంకల్పేనానన్తవిచిత్ర స్థిరత్రస చరాచరస్వరూపజగత్సంస్థానం**

---

చెప్పుదురు. అట్లే ఇచ్చటకూడ. కాని తన శరీరముతోటే తానే జగత్తును సృష్టించుటచేత బ్రహ్మమే రెండు కారణములుగనుండుటయే విశేషము.

ఒక్కొక్కవస్తువునందును రెండు అంశములుండును అవి యేవి యనగా, ఏగుణములచేత ఆవస్తువు తెలియబడుచున్నదో అవి ఒక అంశము, ఆ గుణములతోనున్నభాగము మరియొక అంశము. మొదటి అంశమును విశేషణమను ధర్మము అనియు, రెండవదానిని విశేష్యమను ధర్మి అనియు చెప్పుదురు. సత్యము, జ్ఞానము, అనంతమునగు బ్రహ్మము అనుదానిలో సత్యత్వము, జ్ఞానత్వము, అనంతత్వము అనునవి బ్రహ్మము యొక్క విశేషణాంశములు, ఇవి దేనికి ధర్మములో అది విశేష్యాంశము. అనగా సత్యత్వాదులు ధర్మములు, వాటిని కలిగియున్నది ధర్మి అని చెప్పుదుము. మనసిద్ధాంతమునందు సమస్తచేతనాచేతనవస్తువులును బ్రహ్మమునకు శరీరముగా నుండుటచే అవియును, సత్యత్వము మొదలైన గుణములవలె బ్రహ్మమునకు విశేషణాంశములగుచున్నవి. ఈ విశేషణవిశేష్యాంశములు రెండును ఒకదానిని విడచి మరియొకటి ఎప్పుడును వేరుగా ఉండవు. విశేషణములను ప్రక్కనుబెట్టి, విశేష్యమును మాత్రము వేరుగా భావించుట కుదరదు. అయినను, వ్యవహారముకొరకై వాటియందు ఒకదానిని విశేషణమనియు, ఇంకొకదానిని ధర్మి అనియు మనము వేరువేరుగా చెప్పుట కలదు. ప్రకృతమున బ్రహ్మముయొక్క విశేషాంశమైన చేతనాచేతనవస్తువులు మొదట నామరూపములు లేని సూక్ష్మావస్థలోనుండి తరువాత నామరూపములతో కూడిన స్థూలావస్థను పొందుటచే ఈ స్థూలావస్థలోనున్న ప్రపంచమునకు బ్రహ్మమే ఉపాదాన కారణమగుచున్నది అని మనము అంగీకరించుచున్నాము. ఆ మార్పుకూడ బ్రహ్మముయొక్క సంకల్పముచేత సంభవించుటచేత, ఆ బ్రహ్మమే ఆ

**స్వాంశేనావస్థితమితి తద్జ్ఞానేనాస్య నిఖిలస్య జ్ఞాతతాం బ్రువన్ లోకదృష్టం కార్యకారణయో రనన్యత్వం దర్శయితుం దృష్టాన్తమాహ।**

**“యథా సోమ్యైకేన మృత్పిణ్డేన సర్వం మృణ్మయం విజ్ఞాతం స్యాత్ వాచారమ్భణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యమ్”ఇతి।**

---

ప్రపంచమునకు నిమిత్తకారణముగను అగుచున్నది అనునది మన సిద్ధాంతము. కాని ఆ మార్పు విశేషణాంశమునకే కలిగి, ధర్మియైన బ్రహ్మమునకు సంబంధము లేకపోవుటచే బ్రహ్మముయొక్క స్వరూపము (అనగా ధర్మ్యంశము) అవికారి(మార్పులేనిది) అని చెప్పబడుచున్నది. ఈ అర్థము 'అవికారస్వరూపం', 'స్వాంశేనావస్థితం' అను పదములచే తెలియచేయబడుచున్నది. అందుచే బ్రహ్మమును ఉపాదాన కారణముగ అంగీకరించుటచేత ఏవిధమైన దోషమును ప్రసంగించదు. అవాప్తసమస్త కామునిగ యుండుటయందును లీలార్థముగా ఈ జగద్వ్యా పారమును చేయుచుండుటచేత ఆ భగవానుని జగత్తుకు నిమిత్త కారణముగను అంగీకరించుటలో ఎట్టి దోషమును లేదు. సంకల్పమాత్రము చేతనే ఈ జగద్వ్యాపారమంతయు జరుగుచున్నందున ఇందు ఎట్టి ఆయాసమును భగవానునికి కలుగుటకు కారణము లేదు.

ఇచ్చట చేతనాచేతనవస్తువులను భగవానుని శరీరముగ చెప్పుటలో అర్థమేమి అనుదానిని కొంత విచారించుదము. ఈ అర్థమును ఈ గ్రంథము నందేవిశదముగా తరువాత విచారించబోవుటచే ఇప్పుడు స్థూలముగా మాత్రమే దాని భావమును తెలుసుకొనినచాలును. న్యాయసూత్రమందు చెప్పినప్రకారము శేషతేన ధరించబడు ఆశ్రయము శరీరమని శరీరలక్షణ మును ఎత్తుకొనకూడదు, ఏ ద్రవ్యము మరియొకదాని నియమముచే ధరింపబడి, నియమనముచేత నియామ్యమై నియమేన శేషముకూడ అయియున్నదో అది ఆ మరియొకదానికి శరీరము అని వేదాంతులు చెప్పు లక్షణమే పరిగ్రాహ్యము. చేతనాచేతనములయొక్క సత్తయున్న కాల



మంతయు వాటి స్వరూపస్థితి ప్రవృత్తులు, ఈశ్వరుని స్వరూపమును సంకల్పమును చేరియుండుటచే వాటిని ఈశ్వరుని శరీరమని మనము గ్రహించుచున్నాము. దీని సంపూర్ణవిచారము ముందుముందు చేయబడును.

జ్ఞానానందామలత్వైకస్వరూపమ్- జ్ఞానము, ఆనందము, అమలత్వము వీటినే స్వరూపముగా గలిగియున్న. అమలత్వం అంటే ఎటువంటి దోషమున్ను లేకుండుట. ఇచ్చట 'స్వరూపం' అన్నది ధర్మియొక్క స్వరూపమును నిరూపించి చూపు ధర్మమును (అనగా విశేషణాంశమును) చెప్పుచున్నది. జ్ఞానం మొదలైనవి బ్రహ్మముయొక్క స్వరూపమును నిరూపించి చూపు ధర్మములేగదా!

అపరిచ్ఛేద్యమాహాత్మ్యం - హద్దుచెప్పలేనంత పరత్వమును గలిగినదై. ఇందు సత్యంజ్ఞానమనంతం బ్రహ్మ' అనుదాని అనన్తశబ్దార్థము వివక్షితము.

సత్యసంకల్పత్వమిశ్రై..- ఇత్యాదిచే గుణములచేతను భగవానుడు అనంతుడు అనునది సూచింపబడుచున్నది.

అవికారస్వరూపమ్- ఎట్టి వికారమును(మార్పును) లేనట్టి స్వరూపమునుగల. ఇది సత్యమ్ అనుశబ్దమునకు అర్థమును చెప్పుచున్నది. ఇందు స్వరూప అను శబ్దముచేత విశేష్యాంశమైన ధర్మి చెప్పబడుచున్నది. సూక్ష్మావస్థనుండి స్థూలావస్థకు మారునదియంతయు విశేషణాంశమైన చేతనాచేతనవస్తువులనుగురించియే తప్ప విశేష్యాంశమును స్పర్శించలేదు గనుక అవికారముగా ఉన్నది విశేష్యాంశమే.

స్థిరత్రస- స్థావరజంగమరూపమైన. త్రస అనగా జంగమము అని అర్థము. చరాచరములు అనియే తాత్పర్యము.

యథా సోమ్య...భవతీత్యర్థః - 'యథా ... సత్యమ్' అను శ్రుతివాక్య మునకు అర్థమేమనగా - మట్టి అను ఒకే వస్తువు అనేకములైన వ్యవహారము లకు ఆస్పదముగా నుండుటకు తనలోని కొంతభాగముచే కుండ, చట్టి మొదలగు అనేకసంస్థానములను అవస్థారూపములైన వికారములను

**'ఏకమేవమృద్ద్రవ్యం స్వైకదేశేన నానావ్యవహారాస్పదత్వాయ యథా ఘటశరావాది నానాసంస్థానావస్థారూపవికారాపన్నం నానానామధేయ మపి మృత్తికాసంస్థానవిశేషత్వాత్ మృద్ద్రవ్యమేవేతి వ్యవస్థితం, న వస్త్వన్తరమితి. యథా మృత్పిణ్డవిజ్ఞానేన తత్సంస్థానవిశేషరూప ఘట శరావాది సర్వం జ్ఞాతమేవ భవతి' ఇత్యర్థః।**

---

పొంది,ఎన్నో పేర్లను కలిగియున్నను, మట్టి అను ఒకే వస్తువుయొక్క అనేక రకములైన సంస్థానములుగ మాత్రము ఉన్నది గనుక, అవి అన్నియు మట్టిద్రవ్యమే అనియు, వేరు వస్తువుకాదనియు, మనము తెలుసుకొను చున్నాము గదా! ఆ మృత్పిండమును తెలుసుకొనినందుననే దానియొక్క పలువిధములైన సంస్థానములుగల కుండ, చట్టి మొదలైనవన్నియు, తెలియబడుచున్నవిగదా! అట్లే ప్రకృతమునందును అని దాని అర్థము.

ఈ శ్రుతివాక్యమందు రెండు ఖండములున్నవి. అవి యేవనగా- 'యథా...స్యాత్'' అనునది ప్రథమఖండము. ''వాచారంభణం..సత్యమ్'' అనునది ద్వితీయఖండము. కారణజ్ఞానముచేత కార్యజ్ఞానము సిద్ధించుచున్నది అని ప్రథమఖండముచే చెప్పబడుచున్నది. రెండవఖండము దాని ఉపపాదనము. శ్రీభాష్యకారుల వ్యాఖ్యానమందు ''ఏకమేవ... న వస్త్వన్తరమితి'' అనువాక్యముచేత ద్వితీయఖండముయొక్క అర్థమును, ''యథా మృత్పిణ్డ... భవతి''అనుటచే ప్రథమఖండముయొక్క అర్థమును వివరింపబడినవి. పుత్రునిశంక ''కారణమును కార్యమును వేరువేరుగనుక ఒకదానిజ్ఞానముచేత ఇంకొకదాని జ్ఞానమెట్లు సిద్ధించును?''అని. ''కారణమును, కార్యమును వేరువేరు కావు' అనునది సమాధానము.

నానావ్యవహారాస్పదత్వాయ- అనేకవ్యవహారములకు ఆధారముగా నుండుటకు. ఇది శ్రుతిలోనున్న 'వాచా'అనుపదమునకర్థము. వాక్ అనుదానిచే వాక్కుచే చేయబడు వ్యవహారము గ్రహింపబడుచున్నది. వాక్పూర్వకవ్యవహారము ప్రయోజనము అని చెప్పబడినది.



**తతః కృత్స్నస్యజగతో బ్రహ్మైకకారణతామజానన్ పుత్రః పృచ్ఛతి "భగవాంస్త్వేవ మే తద్బ్రవీతు"ఇతి ।**

**తతః సర్వజ్ఞం సర్వశక్తి బ్రహ్మైవ సర్వకారణమిత్యుపదిశన్ స హోవాచ "సదేవ సోమ్యేదమగ్ర ఆసీ దేకమేవాద్వితీయమ్" ఇతి।**

---

తతః... బ్రవీత్వితి- దీనిని వినిన తరువాత, 'సమస్తమైన ప్రపంచము నకును బ్రహ్మమొక్కటే కారణము' అని తెలియని పుత్రుడు 'భగవాంస్త్వేవ మే తద్బ్రవీతు'(ఓ పూజ్యులైన తండ్రీ)నాకు దానిని చెప్పవలెను) అని అడుగు చున్నాడు.

తతః సర్వజ్ఞం.. ఏకమేవాద్వితీయమితి - తరువాత తండ్రి 'సర్వజ్ఞమై సర్వశక్తియైయున్న బ్రహ్మమే సమస్తమునకును(విజాతీయములైయున్న అనేకవిధకార్యములకును) కారణము అనుదానిని ఉపదేశించుటకు 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవాద్వితీయమ్' అని చెప్పుచున్నారు.

అత్ర ప్రతిషిద్ధమ్ - ఈ సదేవఅద్వితీయం అను వాక్యములో ఇదమ్

---

**ఇచ్చటినుండి శ్రుతివాక్యములకు వివరణము చెప్పబడుచున్నది. దీని మీది భాగములో అనువాదము చెప్పబడుచున్నది.**

**(రెండవఖండముయొక్క అన్వయము స్వల్పశ్రమతోకూడుకొనినది. వికారో నామధేయం(ఏతద్ద్వయం) వాచా(వాక్పూర్వకవ్యవహారార్థం) ఆరంభణం (ఆరభ్యతే ఆలభ్యతే స్పృశ్యతే. మృద్ద్రవ్యేణ ఇతి శేషః) వాక్పూర్వకహానోపాదానాది వ్యవహారార్థం ఘటశరావాదిలక్షణో వికారో ఘటశరావాదినామధేయం చ మృద్ద్రవ్యేణ స్పృశ్యతే, మృత్పిణ్డఏవ నామరూపభాగ్భవతి ఇత్యర్థః**

**అజానన్- తండ్రి ఉపపాదనము చేయుటవలన 'కారణజ్ఞానముచే కార్యజ్ఞానము సిద్ధించవచ్చును' అనుదానిని మాత్రము పుత్రుడు తెలుసుకొనినాడు. అట్లు అది సిద్ధించినను ప్రపంచమున కార్యములు విజాతీయములుగను అనేకములుగను ఉండుటచే వాటినన్నింటికిని కారణము ఒకటేననుట అసంగతము, కనుక ఒకదానిని తెలిసినందున సమస్తమును తెలియబడుచున్నవి అనునది**

**అత్ర ''ఇదమ్' ఇతి జగన్నిర్దిష్టమ్। 'అగ్రే' ఇతి చ సృష్టేఃపూర్వకాలః । తస్మిన్ కాలే జగతః సదాత్మకతాం 'సదేవ' ఇతి ప్రతిపాద్య, తత్ సృష్టికాలేప్యవిశిష్టమితి కృత్వా 'ఏకమేవ' ఇతి**

అను వాక్యములో ఇదమ్ అను పదముచేత జగత్తు సూచింపబడుచున్నది. 'అగ్రే' అను పదముచేత సృష్టికిపూర్వము అనగా ప్రళయకాలము సూచితము. 'సదేవ' అనుటచే అట్టి పూర్వకాలమందునుజగత్తు సత్‌స్వరూపముగనే (అనగా కారణస్వరూపముగనే) ఉన్నదని ప్రతిపాదింపబడుచున్నది. 'ఏకమేవ' అనుటచే సృష్టికాలమందు జగత్తునకు ఆ సత్‌గనే యుండు లక్షణము

ఉపపన్నముకాదు అని శంకించి తిరిగి ప్రశ్నించుచున్నాడని తాత్పర్యము.

సర్వజ్ఞం– దీని అర్థము **53**వ పుటలో చెప్పబడియున్నది. కొంతమంది ఆచార్యులు దీనికి మాత్రము ఒక అర్థము చెప్పుదురు. ఆ అర్థములో స్వారస్యవిశేష మున్నదిగనుక, అది ఇచ్చట ప్రస్తావింపదగినది. "సర్వశ్చ అసౌ జ్ఞశ్చ –పూర్తిగా జ్ఞానస్వరూపము. భగవానుని స్వరూపము పూర్తిగా జ్ఞానస్వరూపము అని చెప్పినట్లు 'కృత్స్నం ప్రజ్ఞానఘనః'అను శ్రుతి ప్రక్రియచే విభువుగానుండు ఈశ్వరుడు అంతటను జ్ఞానస్వరూపుడు 'సర్వ' అను శబ్దముచేత సర్వశరీరత్వము, 'జ్ఞ' అనుపదముచే చేతనత్వము చెప్పబడుచున్నవి అని భావము.

ఇదమితి జగన్నిర్దిష్టమ్– ఇదమ్(ఇది) అను పదము ఒకవాక్యమందు ప్రయోగము చెయ్యబడియుండుటచే ప్రస్తుతము ఏపక్షమో దానినే ఆపదము చెప్పవలెనని న్యాయము. ప్రకృతమున ఏదియును లేదుగనుక ప్రత్యక్షము మొదలైన ప్రమాణములచే ప్రసిద్ధమైన ఒక పదార్థమును సూచించవలెననునదే ఉచతమగును. కనుక ఇచ్చట ఇదమ్ అనునది జగత్తును చూపును.

'అగ్రే' ఇతి సృష్టేః పూర్వకాలః – తరువాత సృష్టికాలము ప్రస్తావింప బడుటచే ఇచ్చట 'అగ్రే' (పూర్వమందు) అనుటచే సృష్టికి పూర్వముందు ప్రళయకాలము చెప్పబడవలెను.

తత్ సృష్టికాలేప్యవిశిష్టమ్– సృష్టికి పూర్వకాలమందును సృష్టికాల మందును అది సత్‌గనే ఉన్నది.కనుక సత్‌గనే ఉన్నది ఈ రెండుకాలములకును తుల్యమైనదే.



**సదాపన్నస్య జగత స్తదానీం విభక్తనామరూపతాం ప్రతిపాద్య, తత్ప్రతిపాదనేనైవ సతో జగదుపాదానత్వం ప్రతిపాదితమితి స్వవ్యతిరిక్త**

తుల్యము. కాని ఆ సత్‌గనే యుండు ప్రపంచము ప్రళయకాలమందు ఇట్టిది అని చెప్పుటకు సాధ్యముగాని నామరూపములనుగలదిగానున్నదని చెప్పబడుచున్నది. కనుక (ఇట్లు చెప్పబడుటచేత) సత్ అనునదే ప్రపంచమునకు ఉపాదానకారణము అని చెప్పబడినట్లే. ఇట్లు జగత్తునకు సత్ ఉపాదానకారణము అనుదానిని ఏకమేవ అనునది నిరూపించుటచే 'అద్వితీయమ్' అను పదము ఆబ్రహ్మమే జగత్తుకు  నిమిత్తకారణము,

ఇట్లు రెండుకాలములందును అది సమానముగనే ఉన్నచో రెండు కాలములకును తేడాఏమి?అని ఒకఆక్షేపము రావచ్చును. దానికి సమాధానమేమ నగా – ద్రవ్యము నిత్యము. కాని ప్రళయకాలమందు అది ఇట్టిది అని చెప్పుటకు వీలులేని నామరూపములను గలదిగానున్నది. సృష్టికాలమందు విభక్తములైన నామరూపములతోనున్నది. ఇదియేతేడా అనునదియే సమాధానము. ఈ సమాధానము శ్రుతిలోనున్న 'ఏకమేవ'అను పదముచేతచెప్పబడినది.

తత్ప్రతిపాదనేనైవ సతో జగదుపాదానత్వం ప్రతిపాదితమ్ – దీనిచేతనే బ్రహ్మము జగత్తునకు ఉపాదానకారణము అని చెప్పబడినది. ఉపాదాన కారణమనగా నేమి? 'భావ్యవస్థావిశేషవతః ప్రాగవస్థాయోగ ఉపాదానత్వమ్' – రాబోవు ఒక కొత్త అవస్థనుగల ద్రవ్యమునకు పూర్వమున్న అవస్థయొక్క సంబంధమే ఉపాదానత్వము. మట్టిని దృష్టాంతముగా చెప్పినచో ఇది తెలుపు మట్టిముద్దగానుండుట పూర్వావస్థ. ఘటము, పాలిక మొదలైనవిగానుండుట ఉత్తరావస్థ కనుక, మృత్పిండమును ఉపాదానమనియు, కుండ, పాలిక మొదలైనవి ఉపాదేయములనియు వ్యవహరించుచున్నాము. ఇట్లే అవిభక్తనామరూపావస్థలో నున్న చేతనాచేతనములు ఉపాదానము, విభక్తనామరూపావస్థలోనున్న చేతనాచేతనములు ఉపాదేయములు. ఈ చేతనాచేతనములు బ్రహ్మమునకు విశేషణాంశములు గనుక, అవిభక్తనామరూప చేతనాచేతనవిశిష్టబ్రహ్మముఉపాదానకారణమనియు, విభక్తనామరూప చేతనాచేతన విశిష్టబ్రహ్మమే ఉపాదేయమనియు చెప్పుట కుదురును.

**నిమిత్తకారణం 'అద్వితీయ'పదేన ప్రతిషిద్ధమ్.**

**"తమాదేశమప్రాక్ష్యః, యేనాశ్రుతం శ్రుతం భవతి?" ఇత్యాదావేవ ప్రశాసిత్రైవ జగదుపాదానమితి హృది నిహితమ్, ఇదానీం**

---

దానికంటె వేరైనది మరియొకటి కాదు అనుటను వివరించుచున్నది.

తం..నిహితం- ఉపక్రమంలోనే చెప్పియున్న ప్రశాసితగానుండు వాడే జగత్తుకు ఉపాదానకారణమగుచున్నాడు అనువిషయమును మనసులో నుంచుకొనిగదా "తమాదేశమప్రాక్ష్యో యేనాశ్రుతం శ్రుతంభవతి'అని అడిగెను.

ఇదానీం సువ్యక్తం - ప్రజాయేయేతి - ఇదే అర్థమును ఇప్పుడు

---

**స్వవ్యతిరిక్త నిమిత్తకారణమద్వితీయపదేన ప్రతిషిద్ధమ్ – "ఏకమేవ" అనునది ఉపాదానకారణమును చెప్పుటచేత 'అద్వితీయమ్' – నిమిత్తకారణమును గురించి చెప్పుచున్నది కాక కారణకార్యములకు ఐక్యమును చెప్పునపుడు, దానితో కారణజ్ఞానము కార్యజ్ఞానమునకు సాధనము అనుదానిని నిరూపించ వలెను.దానికి ఉపాదానకారణమును దాని కార్యమును ఒకటే అని చెప్పి సరిపోదు. బ్రహ్మముకాక వేరొక నిమిత్తకారణము లేదు అని నిరూపించవలెను. దానిని 'అద్వితీయం' (రెండవదానితోకూడినది కాదు. అనగా – ఇంకొక నిమిత్త కారణముతో కలసినది కాదు) అను పదము ప్రతిపాదించుచున్నది.**

**ఇట్లు బ్రహ్మము జగత్తునకు ఉపాదానకారణముగను, నిమిత్త కారణముగను ఉన్నది అనుదానిని వివరించి, ఈ వివరణము ఉపక్రమమునకు సంగతమనుదానిని చెప్పుచున్నారు – తమాదేశమప్రాక్ష్యః హృది నిహితమ్" అని ఆదేశః అను శబ్దముచేత నియమించుస్వభావము(అనగా నిమిత్తకారణముగా ఉండు స్వభావము) స్ఫుటముగా ప్రకటితమగుచున్నది. యేనాశ్రుతమ్ ఇత్యాది ప్రతిజ్ఞచే ఉపాదానకారణముగనుండు స్వభావము సూచింపబడియున్నదిఅని చెప్పుట. ఉపనిషత్తులో "తదైక్షత బహుస్యామ్ ప్రజాయేయ" అని మాత్రము ఉన్నది. "స్వయమేవ– సత్" అను పదములు అర్థమును పూరించుటకని శ్రీభాష్య కారులచే ఇచ్చుట చెప్పబడినవి. "సదేవ" ఇత్యాదియైన వాక్యము సజాతీయ విజాతీయ**



**సువ్యక్త మేతదేవోపపాదయతి–స్వయమేవ జగదుపాదానం జగన్నిమిత్తం చ సత్ "తదైక్షత బహుస్యాం ప్రజాయేయ" ఇతి । తదేతత్సచ్ఛబ్దవాచ్యం పరంబ్రహ్మైవ సర్వజ్ఞం సర్వశక్తి సత్యసంకల్పం అవాప్తసమస్తకామమపి లీలార్థం విచిత్రానన్త చిదచిన్మిశ్ర జగద్రూపేణ "అహమేవ బహుస్యాం, తదర్థం ప్రజాయేయ ఇతి స్వయమేవ సంకల్ప్య స్వాంశైకదేశాదేవ**

---

స్పష్టముగా ఉపపాదించుచున్నారు. ఎట్లనగా - తానే జగత్తుకు ఉపాదానకారణముగను, నిమిత్త కారణముగనున్న ఆ సత్ అనబడు బ్రహ్మము 'నేను అనేకములుగ అగుగాక, దానికై ఉత్పత్తిని పొందగలను' అని సంకల్పించినది అని చెప్పుటచేత. తదేతత్సచ్ఛబ్దవాచ్యం...వ్యాకరవాణీతి - అటువంటి ఈ సత్ అనబడు శబ్దమునకువాచ్యముగానుండు పరబ్రహ్మమే

---

**భేదములను నిషేధించుచున్నదని అద్వైతులు చెప్పుదురు. మన సిద్ధాంతమున దీనికి అర్థమేమనగా జగదుపాదానత్వము, జగన్నిమిత్తత్వము వీటిని చెప్పుచున్నది అని వివరించుటకే ఈ పూరకపదములు.**

**ఇచ్చుట సర్వజ్ఞం మొదలైన శబ్దములుచెప్పబోవు సృష్టిని ఉపపాదించు విశేషణములు. విచిత్ర అను శబ్దమును, అనంత అను శబ్దమును ఉపనిషత్తులో నున్న 'బహు' అనుదానిని వివరించుచున్నవి. సత్యసంకల్పం అను శబ్దము ఇంత పెద్దజగత్తును సృష్టించుట బ్రహ్మమునకు ఎట్టి ఆయాసమును కలిగించలేదు అనువిషయమును చెప్పుచున్నది. భగవానుడు అవాప్తసమస్త కామునిగా నుండుటచే ఈ జగత్సృష్టి ఆయనకు ఎందుకు అను ప్రశ్నకు లీలార్థం అనునది సమాధానమును చెప్పుచున్నది.**

**బహుస్యాం తదర్థం ప్రజాయేయ – (నేను అనేకములుగ అగుదునుగాక, దానికొరకు ఉత్పత్తిని పొందగలను). మొదట ఉత్పత్తి, తరువాత అనేకములుగ అగుట అనునది క్రమమైయుండగా, సంకల్పించునపుడు అనేకములుగా నగుటను సంకల్పించితరువాత అట్లు అనేకములుగా అగుటకు ఉత్పత్తిని పొందుదును అని చెప్పువరుస ఉపపన్నమేగదా! ఈ ఉపనిషత్తులో శ్రీభగవానుడు మొదట తన అంశమైన**

**వియదాది భూతాని సృష్ట్వా పునరపి చైవ సచ్ఛబ్దా భిహితా పరాదేవతా ఐక్షత – "హన్తాహమిమాస్తిస్రో దేవతా అనేన జీవేనాత్మనానుప్రవిశ్య**

సర్వజ్ఞమై సర్వశక్తిగను సత్యసంకల్పముగను అవాప్త సమస్తకామముగను ఉండుటలో లీలార్థముగా "నేను విచిత్రములైనవియును అనంతములైన చేతనాచేతనవస్తువులతో జగద్రూపముగా అనేకములుగా నుందును, దానికొరకు ఉత్పత్తిని పొందుదును. అని తానే సంకల్పించి తనయొక్క అంశమైన(విశేషణాంశమైన) ప్రకృతియొక్క ఒకభాగముచే ఆకాశము

---

ప్రకృతిని తేజస్సు, జలము, అన్నము(పృథివి)లను ఉత్పత్తిచేసినట్లుగను, తరువాత చేతనాచేతనరూపవిభాగమును చేసినట్లును చెప్పబడియున్నది. ప్రజాయేయ అనుటచే మొదటి అవస్థయు, "బహుస్యామ్" అనుటచే రెండవ అవస్థయు గ్రహింపబడు చున్నవి.

వియదాది భూతాని సృష్ట్వా – (ఆకాశము మొదలైనవాటిని సృష్టించి). ఉపనిషత్తులో తేజస్, అప్, అన్నమ్ మాత్రము ప్రస్తావించబడినవి. కాని అవి ఆకాశము మొదలైనవాటినికూడ సూచించినవి. శ్రీభాష్యమందు మహత్తత్త్వము మొదలైనవికూడ గ్రహింపబడుచున్నవి అనివివరించబడినది. అందుచే ఈ సమష్టి సృష్టిలో అచేతనతత్త్వములన్నియు సృష్టించబడినవి అని చెప్పబడినవి.

సైవ పరా దేవతా – (ఆ పరదేవతయే)సత్ అను పదముచేత చెప్పబడు బ్రహ్మము నిర్విశేషముకాదు, సవిశేషమే అనుటను వివరించుచున్నది దేవతా అను శబ్దము.

హన్తాహం... వ్యాకరవాణి – ఇది ఉపనిషద్వాక్యము. (అహో! నేను ఈ మూడుదేవతలలోను జీవాత్మలద్వారా అనుప్రవేశించి వాటికి నామరూపములను కలుగజేతును) ఇది రెండవ అవస్థయైన వ్యష్టిసృష్టిని చేయుటకు చేసిన సంకల్పము. ఒక్కొక్కదానియందును అనుప్రవేశించి అన్నింటికిని నామ రూపములను కలిగింతును అనుటచే కుండకు కుండ అను పేరును, దాని రూపమును భగవానుని అనుప్రవేశముచే కలుగుచున్నవి అని చెప్పబడినది. కనుక అట్లు



**నామరూపే వ్యాకరవాణి" ఇతి। "అనేన జీవేన ఆత్మనా" ఇతి జీవస్య బ్రహ్మాత్మకత్వం ప్రతి పాద్య, బ్రహ్మాత్మకజీవానాం ప్రవేశాదేవ**

---

మొదలైనభూతములను సృష్టించుట తరువాత. ఆ సత్ అను శబ్దమునకు వాచ్యముగా నుండు ఆ పరదేవతయే "హన్తాహ మిమాస్తిస్రో దేవతా అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి అని సంకల్పించినది.

అనేన జీవేనాత్మనేతి...దర్శయతి - అనేన జీవేనాత్మనా అని

---

ఏర్పడు నామరూపములు ఆయా పదార్థములను సూచించుచున్నవి అనిమాత్రమే కాదు. దానితోబాటుఆ పదార్థములో అనుప్రవేశించియుండు భగవానునివరకును ఆ నామరూపములు పోవుచున్నవని మనము తెలుసుకొనవలెను. ఎందులకనగా, వెనుక బహుస్యామ్ (నేను అనేకములుగా అగుదునుగాక) అని సంకల్పించినది గదా! భగవానుడే కుండగానైనచో కుండ అను పదము ఆభగవానుని చెప్పవలెను గదా!

అనేన జీవేనాత్మనా –(జీవుని శరీరముగా కలిగిన నాచే) ఈ అనుప్రవేశమందు ఒకవిశేషమున్నది. అదియేమనగా– భగవానుడు జీవునికి ఆత్మగానుండుచు, ఆ జీవుడను తనయొక్క శరీరముతో పదార్థములలో అనుప్రవేశించుచున్నాడు అనియే. దీనిచే చేతనవస్తువులలో మాత్రమేకాక, అచేతనవస్తువులలో ఒకజీవుని తోటే బ్రహ్మము ప్రవేశించుచున్నాడు అనిచెప్పినట్లు అయినది. ఇట్లు చేతనాచేతన వస్తువులన్నియు జీవునితోకూడియున్నను, చైతన్యము స్వల్పముగానున్నచో వాటిని అప్రాణులనియు, చైతన్యము స్వల్పముగానిచో వాటిని ప్రాణులనియు మనము వ్యవహరించుచున్నాము. ఈ ప్రకరణములోనే, "బ్రహ్మాత్మకజీవానుప్రవేశాదేవ కృత్స్నస్యాచిద్వస్తునః పదార్థత్వమ్" (బ్రహ్మమును ఆత్మగాగల జీవుని అనుప్రవేశముచే సకలమైన అచేతనవస్తువులకును పదార్థత్వము కలుగుచున్నది) అని చెప్పబడియున్నది.

"తతో హి శైలాబ్ధి ధరాదిభేదాన్ జానీహి విజ్ఞానవిజృంభితాని"
(పర్వతము, సముద్రము, భూమి మొదలగు సకలపదార్థములును విజ్ఞానము యొక్క విజృంభితములని తెలుసుకొనుము)

కృత్స్నుచిద్వస్తునః పదార్థత్వమ్ ఏవం భూతస్యైవ సర్వస్య వస్తునో

---

ఆరంభించు ఉపనిషద్వాక్యముయొక్క భావమేమనగా -జీవుడు బ్రహ్మమును ఆత్మగా గలవాడు అనుదానిని మొదట ప్రతిపాదించి తరువాత అట్టి బ్రహ్మాత్మకజీవానుప్రవేశముచేతనే సకల అచేతనవస్తువువస్తువులకును

---

భూతానాం ప్రాణినః శ్రేష్ఠాః – శరీరముతోనున్న జీవులలో ప్రాణులు శ్రేష్ఠములు. అనిచెప్పినందున, రాయి, పుట్ట మొదలైనవియు జీవులచే అధిష్ఠితములుగాయున్నవి అనునది వ్యక్తముగా తెలియుచున్నది. బ్రహ్మాత్మక జీవానుప్రవేశము లేనిచో ఒక పదార్థమునకును నామరూపములు సిద్ధించసాధ్యముకాదుగదా! ఇది సంబద్ధముగా ఒక స్వారస్యము గమనించతగినది. ఒక ప్రాణివద్ద ఆ ప్రాణిగానుండు అవస్థకు అధిష్ఠాతగానున్న జీవుడు దానిని త్యజించిపోయిన తరువాత ఆ ప్రాణియొక్క శరీరమునకు నామరూపములు ఉన్నవిగనుక, అది మృతమైనను ఆ మృతశరీరావస్థకు అధిష్ఠాతగానున్న మరియొక అల్పచైతన్యముగల జీవుడు అందున్నాడనియే మనము తెలుసుకొనవలెను. మామిడి చెట్టుగా ఉన్నపుడు ఒక జీవుడు ఉండును. అది నరికివేయబడగా కాష్ఠమైన తరువాతకూడ అందులో వేరొక జీవుడు ఉన్నాడు అని చెప్పినట్లైనది. ఇది ఒక ఆశ్చర్యమే.

కాని ఈ బ్రహ్మాత్మకజీవానుప్రవేశం వ్యష్టిసృష్టిలో మాత్రమే ఉంటుంది. సమష్టిసృష్టిలో సృష్టించబడిన తేజస్, అప్, అన్న ఆకాశ మహత్తత్త్వము మొదలైన వాటిలో కేవలము పరమాత్మప్రవేశంమాత్రమే ఉంటుంది అనే కారణంచేత తేజస్ మొదలైనవాటికి నామరూపాలు ఏర్పడటం అద్వారకమనిన్నీ ప్రపంచంలోనున్న చేతనాచేతనవస్తువులకు అవి ఏర్పడటం సద్వారకమని చెప్పేవారు జీవుడిని ద్వారముగాచెప్పి, భగవానుడు పదార్థములకు ఆధారమైనట్లుగా అద్వారకముగను అతడు వాటికి ఆధారముగను ఉండవచ్చును అని కొంతమంది ఆచార్యుల నిర్వాహం.

ఈ అనేన జీవేనాత్మనానుప్రవిశ్య అనే వాక్యమందు వ్యాకరణసంబద్ధమైన ఒక విశేషమున్నది. అదేమంటే, ఇక్కడుండే తృతీయావిభక్తిచేత కర్త చెప్పబడుతున్నాడు అనే. “సింహేన భూత్వా బహవో మయాత్తాః” – సింహముగా నుండిన నాచే ఎన్నో ప్రాణులు తినబడినవి అనే లౌకికవాక్యాన్ని ఇటువంటి ప్రయోగసాధుత్వాన్ని



నామరూపభాక్త్వం’ ఇతి దర్శయతి।

ఏతదుక్తం భవతి–జీవాత్మాతు బ్రహ్మణః శరీరతయా ప్రకారత్వాత్ బ్రహ్మాత్మకః. “యస్యాత్మా శరీరం” ఇతి శ్రుత్యన్తరాత్ ఏవం భూతస్య జీవస్య శరీరతయా ప్రకారభూతాని దేవమనుష్యాది

---

పదార్థముగానుండు లక్షణము సిద్ధించును అనియు, అట్లున్న వస్తువుకే

---

నిరూపించటం నిదర్శనంగా వ్యాఖ్యాత చెప్పియున్నారు.

పదార్థత్వమ్– పదార్థములు నిరాకారములు కావు. ఒక్కొక్క అసాధారణ ఆకారం ఒక్కొక్క పదార్థమునకును ఉండును. ఆవిధమైన ఆకారవైశిష్ట్యం బ్రహ్మాత్మక జీవానుప్రవేశము లేకపోయినచో సిద్ధించుటకు సాధ్యము కాదని తాత్పర్యము.

ఏతదుక్తం భవతి – దీని తాత్పర్యము– జీవాత్మ బ్రహ్మమునకు శరీరము. ఆ జీవాత్మకు ఈ ప్రపంచమునందు కనబడు సమస్తపదార్థములును శరీరములు. కనుక ఈ పదార్థములన్నియును జీవద్వారా బ్రహ్మమునకు శరీరములు. కనుక ఈ పదార్థములను చెప్పు నామములన్నియు ఆ పదార్థములకు అధిష్ఠాతగానున్న ఆత్మను చెప్పుచు, ఆ మార్గములో ఆ ఆత్మకును ఆత్మగానున్న బ్రహ్మమును చెప్పుచున్నవి అనియే.

శరీరతయా ప్రకారత్వాత్ – ప్రకార అనుదానికి విశేషణము అని అర్థము. ప్రకారి అనగా విశేష్యము అని అర్థము. ఈ విశేషణము రెండువిధములు. శరీరమైయుండుటచే విశేషణముగానున్నది ఒకటి. శరీరముగా కాక విశేషణముగానుండుట రెండవది. కుండలము ధరించినవానికి ఆ కుండలము ఒక విశేషణము కాని అది వానికి శరీరము కాదు. వానికి వానియొక్క దేహముకూడ ఒక విశేషణమే. అది వానికి శరీరము. ఎక్కడ ఒకటి వేరొకదానికి శరీరముగానుండుచు విశేషణముగానున్నదో అచ్చట మాత్రము ఒకదానిని శరీరమనియు, మరియొకదానిని దానికి ఆత్మ అనియు చెప్పవచ్చును. ప్రకృతమున బ్రహ్మమునకు జీవాత్మ శరీరముగనుక విశేషణముగా ఉన్నది గనుక బ్రహ్మమును జీవాత్మకు ఆత్మగా చెప్పుచున్నాము. అట్లే దేవమనుష్యాదుల ఏర్పాటు జీవాత్మకు

సంస్థానాని వస్తూనీతి బ్రహ్మాత్మకాని తాని సర్వాణి; అతో దేవో మనుష్యో యక్షో, రాక్షసః పశు ర్మృగః పక్షీ వృక్షో లతా కాష్ఠం శిలా తృణం ఘటః పట ఇత్యాదయః సర్వే ప్రకృతిప్రత్యయయోగేనాభిధాయకతయా ప్రసిద్ధాః

నామరూపములు. వీటినిగలది అను లక్షణము ఉండును.

ఏ తదుక్తం భవతి.... వాచకా ఇతి - దీనివలన ఏమి చెప్పబడినది అనగా జీవాత్మ అనునది బ్రహ్మమునకు శరీరముగా నుండి. విశేషణముగా నుండుటచేత అది బ్రహ్మమును ఆత్మగాగలదైయున్నది. దీనికి ప్రమాణము 'యస్యాత్మా శరీరం' అను వేరొక శ్రుతివాక్యము. ఇట్లుండు జీవాత్మకు శరీరముగానుండు దేవుడు,మనుష్యుడు ఇత్యాదిసంస్థానములుగల

శరీరముగానుండుట విశేషణములుగా ఉండుటచే వాటికి జీవాత్మను ఆత్మ అని చెప్పుచున్నాము. శరీరమనగా ఏమి? అనుదానికి 68వ పుటను చూడుడు.

ప్రకృతి ప్రత్యయయోగేనాభిధాయకతయా - అన్నిశబ్దములును ప్రకృతి అను ఒక భాగమును ప్రత్యయము అను మరియొక భాగమును కలిగియుండును. ఈ రెండునుకలసిననే శబ్దములు వాచకములగుచున్నవి. రామః (ఒక రాముడు) రామౌ(ఇద్దరు రాములు), రామాః (ముగ్గురుగాని అంతకంటె ఎక్కువమంది రాములు) అను శబ్దములు ఒకే ప్రకృతిని గలవి. కాని వేరువేరు ప్రత్యయములనుగలవి. ఈ విధముగనే దేవః(దేవుడు) మనుష్యః(మనుష్యుడు) అను శబ్దములకు ప్రకృతి వేరు, ప్రత్యయము ఒకటి.

తత్తద్వాచ్యతయా ప్రతీయమాన తత్త త్సంస్థానవస్తుముఖేన - ఆయా పదములకు వాచ్యములని తోచు ఆయా రూపములను గల వస్తువులద్వారా. అనగా ఘటః అను పదమునకు వాచ్యము కుండ అని అర్థము, దానికి ఒకవిధమైన రూపముండును. ఆవిధమైన రూపము లేక సంస్థానము గల ఆపదార్థమును ఆ పదము మొదట చెప్పును. దానిద్వారా దానిని అధిష్ఠించి ఉండు జీవుని, ఆజీవునికి అన్తర్యామిగానుండు పరమాత్మను సూచించు(చెప్పు)చున్నది అని చెప్పుటయినది. దీనికి ఒక ఆక్షేపమున్నది. అది ఏమనగా - దేవత్వము(దేవతల సహజలక్షణము), మనుష్యత్వము(మనుష్యులకుండు సహజలక్షణము) మొదలైన ప్రకృతియొక్క అర్థము,



శబ్దా లోకే తత్తద్వాచ్యతయా ప్రతీయమాన తత్తత్సంస్థాన వస్తుముఖేన తదభిమాని జీవతదన్తర్యామి పరమాత్మపర్యన్తస్య సంఘాతస్యైవ వాచకా ఇతి।

ఏవం సమస్తచిదచిదాత్మకప్రపంచస్య సదుపాదానతా

వస్తువులన్నియు జీవాత్మకు విశేషణములుగనుండుటచే అవియన్నియు బ్రహ్మమును ఆత్మగా కలిగియున్నవి. కనుక,'దేవమనుష్యయక్షరాక్షసపశు మృగపక్షీవృక్షలతాకాష్ఠశిలాతృణఘటపటాది అని ప్రకృతివికృతి సంబద్ధము లైన పదార్థముల నామములు లోకమున వ్యవహరింపబడు శబ్దము లన్నియు, వాటిచే సూచింపబడుచున్నవని తోచును. ఆయా సంస్థానములు

దేవౌ(ఇద్దరు దేవతలు) మొదలైన ప్రత్యయముయొక్క అర్థము, ఆ శబ్దము పరమాత్మను చెప్పునపుడు ఎట్లు అన్వయించును? అనునదియే. దీనికి సమాధానమును వస్తుముఖేన అను పదము చెప్పుచున్నది. అనగా - ఆ అర్థములు పరమాత్మయందు సాక్షాత్తుగ అన్వయించలేవు అనునది యథార్థమే, కాని అవి సద్వారకముగా(ఆయా వస్తువులద్వారా) అన్వయించవచ్చునుగనుక ఆక్షేపమునకు అవకాశము లేదు అనియే.

ఏవమ్ - ఉపనిషత్తులోనున్న సన్మూలాః అను శబ్దము సదుపాదానతా సన్నిమిత్ _తా (సత్తను ఉపాదానకారణముగా కలిగియుండుట, సత్తనే నిమిత్తకారణముగ కలిగియుండుట) అను శబ్దములచే వ్యాఖ్యానించబడినది. సదాధారతా(సత్తయే ఆధారముగా గలదు) అను శబ్దముచే సదాయతన అను శబ్దముయొక్క అర్థము చెప్పబడినది. ఇట్లు ప్రపంచమునకు సత్ అనునది ధారకముగనుక, ధారకత్వమందున్న సన్నియామ్యతా (సత్ అనుదానిచేతనే నియమింపబడుట) అను స్వభావమును, ఈ స్వభావములచే ఆవిధముగానుండు 'సచ్ఛేషతా'(సత్‌కే శేషముగానుండు స్వభావము)అను గుణము వెనుక చెప్పబడిన వాటితోచేర్చి చెప్పబడుచున్నది. సత్ప్రతిష్ఠాః- ప్రతిష్ఠ అనగా లయము, కనుక ప్రపంచమంతయు, బ్రహ్మాధీనమైన లయమునుగలది అనునది 'సత్ప్రతిష్ఠాః'

**సన్నిమిత్తతా సదాధారతా సన్నియామ్యతా సచ్ఛేషతాదిసర్వం చ "సన్మూలాః సౌమ్యేమాః ప్రజాస్సదాయతనా స్సత్ప్రతిష్ఠాః" ఇత్యాదినా విస్తరేణ ప్రతిపాద్య, కార్యకారణభావాదిముఖేన "ఐతదాత్మ్యమిదం సర్వం తత్సత్యం" ఇతి కృత్స్నస్య జగతః బ్రహ్మాత్మకత్వమేవ సత్యమితి**

---

గల వస్తువులద్వారా ఆవస్తువుల అభిమాని గానున్న జీవుడును, ఆ జీవునకు అంతర్యామిగానున్న పరమాత్మయు చెప్పబడుచున్నారు.

ఏవం సమస్త...ఉపసంహృతమ్ - ఇట్లు సమస్త చేతనాచేతన ప్రపంచము సత్ అని చెప్పబడు బ్రహ్మమునే ఉపాదానకారణముగాగలది. దానినే నిమిత్తకారణముగా గలది, దానినే ఆధారముగాగలది, దానిచేతనే నియమింపబడుచున్నది, దానికే శేషముగానున్నదను ఇటువంటి సకలార్థమును "సన్మూలాః సోమ్యేమాః ప్రజా స్సదాయతనా స్సత్ప్రతిష్ఠాః" ఇత్యాది వాక్యముచేత విస్తారముగా నిరూపించి కార్యకారణసంబంధము

---

**అనుదానికి అర్థము. ఇవియన్నిటిచేతను 'జగత్తు బ్రహ్మమునకు శరీరము' అని చెప్పబడినది.**

**కార్యకారణభావాదిముఖేన– (ప్రపంచము కార్యము, బ్రహ్మము కారణము మొదలైన హేతువులచేతను). ఆది శబ్దముచే వెనుకచెప్పబడిన సదాధారత్వం మొదలైనవి గ్రహింపబడుచున్నవి.**

**'ఐతదాత్మ్యమిదం సర్వం తత్సత్యం స ఆత్మా' –ఏషః ఆత్మా యస్య( దేనికి సత్ అని చెప్పబడు వస్తువు ఆత్మయో) అది సదాత్మకము. ఆ అర్థమే ఐతదాత్మ్యం అనుపదముచేతకూడ చెప్పబడుచున్నది. తత్సత్యం– అదియే ప్రామాణికము. స ఆత్మా – అదియే దీనికి ఆత్మ. జగత్తంతయు బ్రహ్మమునే ఆత్మగా గలది అని చెప్పుటచే జగత్తు బ్రహ్మమునకు శరీరము అని చెప్పబడినది. కనుక ఐతదాత్మ్యం అని చెప్పినచో చాలునే స ఆత్మా అని తిరిగి చెప్పుట ఎందులకు? అను ప్రశ్నకు శ్రీమద్రామాయణములో మహాకవి వాల్మీకి రామానుజం లక్ష్మణపూర్వజం చ అని ప్రయోగించినట్లే అని సమాధానము.**



**ప్రతిపాద్య, కృత్స్నస్య జగతః "స ఏవ ఆత్మా" కృత్స్నం జగత్ తస్య శరీరం, తస్మాత్త్వం శబ్దవాచ్యమపి జీవప్రకారం బ్రహ్మైవ ఇతి సర్వస్య బ్రహ్మాత్మకత్వం ప్రతిజ్ఞాతం "తత్త్వమసి" ఇతి జీవవిశేష ఉపసంహృతమ్।**

**ఏతదుక్తం భవతి– "ఐతదాత్మ్యమిదం సర్వం" ఇతి చేతనాచేతన ప్రపంచం 'ఇదం సర్వం' ఇతి నిర్దిశ్య, తస్య ప్రపంచస్యైష ఆత్మా' ఇతి**

---

మొదలైనవాటితో "ఐతదాత్మ్యమిదం సర్వం తత్సత్యమ్" అనువాక్యముచే 'సకలజగత్తుకు బ్రహ్మమే ఆత్మగా నున్నది' అనియే సత్యమని ప్రతిపాదించి, 'సకలజగత్తుకు ఆ బ్రహ్మమే ఆత్మ, సకలజగత్తునుఆ బ్రహ్మమునకే శరీరము, కనుక నీవు అను శబ్దమునకు వాచ్యమైన వస్తువుకూడ జీవుని విశేషణముగాగల బ్రహ్మమే" అని పూర్వమే ఏ అర్థము ప్రతిజ్ఞచేయబడినదో అట్టి "సకలమును బ్రహ్మమును ఆత్మగా గలది' అను అర్థము తత్త్వమసి అను వాక్యముచే ఒక జీవవిశేషమందు ఉపసంహరింపబడినది.

ఏతదుక్తం ... ప్రతిపాదితమిత్యర్థః- దీనిచే చెప్పబడినది- 'ఐతదాత్మ్యమిదం సర్వం' అను వాక్యమందు 'ఇదం సర్వం' అనుటచే

---

**జీవవిశేషే ఉపసంహృతమ్– ఐతదాత్మ్యమిదం సర్వం అని సామాన్యముగ చెప్పబడిన బ్రహ్మాత్మకత్వము ఒక జీవవిశేషమందు ఉపసంహరింపబడుట అపేక్షితముగనుక ఇచ్చట ఈవిధముగా ఉపసంహారము చేయబడుచున్నది.**

**ఏతదుక్తం భవతి    కొందరు ఈ ఉపనిషద్వాక్యమునకు వేరువిధముగ నిర్వాహమును చెప్పుదురు. అది ఏమనగా – ఆత్మా అను శబ్దము మృదాత్మకో ఘటః అనుటవలె స్వరూపైక్యమును చెప్పవచ్చునుగనుక ఐతదాత్మ్యమిదం సర్వమ్ అనుటచే ఆవిధముగా స్వరూపైక్యమే చెప్పబడుచున్నది, ఐతదాత్మ్యం అను పదముచే అచిద్వస్తువునకును బ్రహ్మమునకును ఉన్న స్వరూపైక్యమును, తత్త్వమసి అనుట చే జీవునికిని బ్రహ్మమునకును ఉన్న ప్వరూపైక్యమును చెప్పబడుచున్నది అనియే. ఈ నిర్వాహము అసంగతము. ఎందువలననగా – 'ఇదం సర్వమ్' అనువాక్యములోనున్న సర్వం అను శబ్దమును అచిద్వస్తువునకు మాత్రము**

**ప్రతిపాదితమ్। ప్రపంచోద్దేశేన బ్రహ్మాత్మకత్వం ప్రతిపాదితమిత్యర్థః॥**

**తదిదం బ్రహ్మాత్మకత్వం కిం ఆత్మశరీరభావేన, ఉత స్వరూపేణ? ఇతి వివేచనీయమ్। స్వరూపేణ ఇతిచేత్, బ్రహ్మణః సత్యసంకల్పత్వా**

---

చేతనాచేతనములతోనున్న ఈ ప్రపంచము చెప్పబడుచున్నది. ఐతదాత్మ్యం అనుటచే అట్టి ప్రపంచమునకు ఇతడే ఆత్మ అని ప్రతిపాదింపబడుచున్నది. అనగా ప్రపంచము ఉద్దేశ్యము, బ్రహ్మాత్మకత్వము (బ్రహ్మమును ఆత్మగా కలిగినదైయుండుట) ఉపాదేయము అని చెప్పబడినది.

తదిదం...అబాధితమ్ -'ఐతదాత్మ్యం' అనుటచేప్రతిపాదించబడు బ్రహ్మాత్మకత్వం శరీరాత్మభావముచేతనా? లేక స్వరూపైక్యముచేతనా?

---

**సంకుచించుటకు కారణము లేదు. అట్లు సంకోచించుటచే సర్వ అను శబ్దముయొక్క స్వారస్యము భంగమగును, అంతేకాక, వేరొక శ్రుతిలో 'ఇదం సర్వమసృజత' (వీటినన్నిటిని సృష్టించెను) అని 'ఇదం సర్వం అను ఈ శబ్దములే ప్రయోగించబడి, తరువాత "సచ్చ త్యచ్చా భవత్ విజ్ఞానం చావిజ్ఞానంచ" అని 'అట్లు సృష్టించబడినవి చేతనములుగను, అచేతనములుగను అయినవి' అని వివరింపబడినది. అట్లే ఇచ్చట కూడ సర్వం అనుటచే చేతనాచేతనప్రపంచమే గ్రహింపబడవలెను.**

**ప్రపంచోద్దేశేన– చేతనాచేతనప్రపంచమును ఉద్దేశించి బ్రహ్మాత్మకత్వము ప్రతిపాదించబడినదే తప్ప అచేతనమునుమాత్రము ఉద్దేశించికాదు అని ఈ పదముయొక్క భావము.**

**సత్యసంకల్పత్వాదయః – ఆత్మా అను శబ్దము స్వరూపైక్యమును చెప్పును అనుట నిజమే అయినను, ఇచ్చట అర్థము అదికాదు. ఎందుకనగా – అచేతనముతో బ్రహ్మమునకు స్వరూపైక్యము చెప్పినచో బ్రహ్మమునకును అచేతనత్వము ప్రసంగించునుగనుక సత్యసంకల్పత్వము మొదలైనవి బాధితములగును. జీవునితో స్వరూపైక్యమును చెప్పినను, కర్మవశ్యత్వము ప్రసంగించును కనుక, ఆ సత్యసంకల్పత్వము మొదలైనవి బాధింపబడునని తాత్పర్యము.**

**ఈ కారణమాత్రముచేతనే స్వరూపైక్యము అసంగతమనికూడ కాదు. ఇతరశ్రుతులకును ఆ అర్థము విరుద్ధము అని రెండుశ్రుతివాక్యములను ఉదా**



**దయః "తదైక్షత బహుస్యాం ప్రజాయేయ' ఇత్యుపక్రమావగతా బాధితా భవంతి। శరీరాత్మభావేన చ తదాత్మకత్వం శ్రుత్యన్తరా ద్విశేషతోవగతమ్। "అన్తః ప్రవిష్టః శాస్తా జనానాం సర్వాత్మా" ఇతి ప్రశాసితృత్వరూపాత్మత్వేన సర్వేషాం జనానామన్తః ప్రవిష్టః, అతః సర్వాత్మా, సర్వేషాం జనానా మాత్మా సర్వం చాస్య శరీరమితి విశేషతో జ్ఞాయతే । 'య ఆత్మని తిష్ఠన్నాత్మనోన్తరో య మాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మాన మన్తరోయమయతి, సత ఆత్మాన్తర్యామ్యమృతః" ఇతి చ। అత్రాపి "అనేన**

---

అనునది వివేచనీయము. స్వరూపైక్యముచేతను అని చెప్పు పక్షమున 'తదైక్షత బహుస్యాం ప్రజాయేయ' అని ఆరంభముననే తెలుపబడిన బ్రహ్మముయొక్క సత్యసంకల్పత్వము మొదలైనవి బాధితములగును. ఆ బ్రహ్మాత్మకత్వము శరీరాత్మభావముచేతనే అనునది వేరు శ్రుతులనుండి విశేషముగా తెలియుచున్నది. "అన్తః ప్రవిష్ఠః శాస్తా జనానాం సర్వాత్మా" అను శ్రుతిలో భగవానుడు అందరు జనములలోను నియమించువానిగ నుండి, వారియందు ప్రవేశించుచున్నాడు. కనుక, ఆయన సర్వాత్మ (అందరు

---

**హరించు చున్నారు– 'అన్తః ప్రవిష్టః' అని యొకటి, 'య ఆత్మని' అనునది మరి యొకటి. ఈ రెండింటిలోను బ్రహ్మము నియమించు వస్తువు అనియును, బ్రహ్మమునకు ప్రపంచము శరీరము అనునదియు చెప్పబడుచున్నవి. కాని మొదటి శ్రుతిలో మొదటి అర్థము కంఠోక్తముగను, రెండవ అర్థము గమ్యముగను ఉన్నవి. రెండవ శ్రుతిలో రెండర్థములును కంఠోక్తములుగనున్నవి. ఇందులకే రెండు శ్రు తులు చెప్పబడినవి.**

**శ్రుత్యన్తరాద్విశేషతోవగతమ్ అను వాక్యము పూర్తియైనది. కథం విశేషతోవగతమ్? (అది ఎట్లు తెలియుచున్నది?) అని ప్రశ్నించగా "అన్తః ప్రవిష్ఠ...ఇతి విశేషతో జ్ఞాయతే" అని అన్వయించవలెను.**

**విశేషతో జ్ఞాయతే– బ్రహ్మము ప్రపంచమునకు ఆత్మ అని మాత్రము చెప్పక ప్రశాసితృత్వేన చ (నియమించువానిగను) బ్రహ్మము ఉన్నదని చెప్పుట**

జీవేనాత్మనా” ఇతీహ ఇదమేవ జ్ఞాయతే ఇతి పూర్వమేవోక్తమ్। అతః సర్వస్యచిదచిద్వస్తునో బ్రహ్మశరీరత్వాత్సర్వశరీరం సర్వప్రకారం సర్వశబ్దై ర్బ్రహ్మైవాభిధీయత ఇతి ‘తత్ త్వమ్’ ఇతి సామానాధికరణ్యేన జీవశరీరతయా జీవప్రకారం బ్రహ్మైవాభిహితం । ఏవమభిహితే సతి, అయమర్థో జ్ఞాయతే – త్వమ్ ఇతి యః పూర్వం దేహాధిష్ఠాతృతయా ప్రతీత, స పరమాత్మశరీరతయా పరమాత్మప్రకారభూతః పరమాత్మ–పర్యన్తః పృథక్స్థితిప్రవృత్త్యనర్హః, అతః త్వమ్ ఇతి త్వత్ప్రకారవిశిష్టం త్వదన్తర్యామిణ మేవాచష్ట ఇతి – అనేన జీవేనాత్మనానుప్రవిశ్య

జనములకును ఆత్మ). అంతయు ఆయనయొక్క శరీరము’ అనుటచే అది విశేషముగ తెలియబడినది. “ యఆత్మని తిష్ఠన్ ఆత్మనోన్తరో యమాత్మా

విశేషము.

అన్తః ప్రవిష్టః శాస్తా – ఒకటి మరొకదానికి ఆత్మగా ఉండుటకు అన్త ప్రవేశః(లోపలప్రవేశించియుండునది) శాసితృత్వం (నియమించుస్వభావము) రెండును అపేక్షితములు. ఆకాశమునకు అంతఃప్రవేశమున్నను, నియమించు స్వభావము లేనందున, రాజుకు నియమించు స్వభావమున్నను, అన్తఃప్రవేశము లేనందున వారు ఆత్మలు కాలేరు. ఇవియే ఈపదముల ప్రయోజనములు.

అత్రాపి– ఈ అర్థము వేరుశ్రుతులలో చెప్పబడియున్నను ఇచ్చట స్వరూపైక్యార్థముచెప్పినచోనేమి అనగా, ఇచ్చటకూడ “అనేన జీవేన” ఇత్యాదిచే శరీరాత్మభావమే చెప్పబడియున్నది అనుచున్నారు. అతః – ఇట్లు శరీరాత్మభావము చెప్పుటచే సామానాధికరణ్యము సిద్ధించుచున్నదనుచున్నారు.

‘సర్వశరీరం సర్వప్రకారం’ అనియు, జీవశరీరతయా జీవప్రకారమ్’ అనియు చెప్పుటకు ప్రయోజనము ‘కేవలము విశేషణముగ నుండుటమాత్రమేకాక శరీరముగనుండి, విశేషణముగనుండుటవలననే ఒకదానిని శరీరమనియు మరియొకదానిని ఆత్మయనియువ్యవహరించవచ్చునని చూపుటయే.

ఏవమభిహితే సతి– అట్లుసిద్ధించు సామానాధికరణ్యముచే ఏమి ప్రయో జనమనగా ‘సామానాధికరణ్యము సిద్ధించకపోయినచో త్వమ్ అను పదమునకు



నామరూపే వ్యాకరవాణి’ఇతి బ్రహ్మాత్మకతయైవ జీవస్య శరీరిణఃస్వనామ భాక్త్వాత్ । తత్ త్వమ్ ఇతి సామానాధికరణ్యప్రవృత్తయోర్ద్వయోరపి .. పదయో ర్బ్రహ్మైవ వాచ్యమ్। తత్ర ‘తత్’ పదం జగత్కారణభూతం సకల కల్యాణగుణాకరం నిరవద్యం నిర్వికారం బ్రహ్మాచష్టే; త్వమ్ ఇతి చ తదేవ బ్రహ్మ జీవాన్తర్యామిరూపేణ స్వశరీర జీవప్రకారవిశిష్టమాచష్టే। తమేవం ప్రవృత్తినిమిత్తభేదేన ఏకస్మిన్బ్రహ్మణ్యేవ “తత్ త్వమ్” ఇతి

న వేద, యస్యాత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి

స త ఆత్మాన్తర్యామ్యమృతః’ అను శ్రుతిలోకూడ అదియే చెప్పబడియున్నది. ప్రకృతమైన ఈ శ్రుతిలోకూడ “అనేన జీవేనాత్మనా” అనుటచే ఇదియే తెలి య బడుచున్నది అని పూర్వమే వివరించబడినది. ఇట్లు సకలచేతనాచేతన వస్తువులునుబ్రహ్మమునకు శరీరముగా నుండుటచే సమస్తమును శరీరము గను విశేషణముగను గలబ్రహ్మమే సమస్తశబ్దములచేతను చెప్పబడుచున్నది. కనుక తత్ త్వమ్ అనునప్పుడుకూడ జీవుని శరీరముగను అట్లే అతనిని

బ్రహ్మపర్యన్తము పోవుగుణము లభించదు. బ్రహ్మపర్యన్తగుణము జ్ఞాపనమే ప్రయోజనము అని చెప్పుచున్నారు.

కొంతమంది ఈవాక్యమును ఏవమభిహితేసతి అని ఆరంభించి ఆచష్ట ఇతి అని పూర్తిచేసి, అనేన...స్వనామభాక్త్వాత్” అనుటను తరువాతి తత్త్వమితి అను వాక్యములో చేర్చిరి. అట్లు చేర్చుటచే “అనేన... స్వనామభాక్త్వాత్” అనునది ఎట్లు అన్వయించునో ‘స్వనామభాక్త్వాత్’ అనునది దేనికి హేతువైనది అనియును తెలియలేదు. క్రిందివిధముగ అన్వయము చేసిననే అర్థము సంగతమగును. “త్వమ్ ఇతి యఃపూర్వం దేహాధిష్ఠాతృతయా ప్రతీతః, స పరమాత్మశరీరతయా పరమాత్మప్రకారభూతః పరమాత్మపర్యన్తః పృథక్స్థితి ప్రవృత్త్యనర్హః, అతః త్వమ్ ఇతి (అయం శబ్దః) “అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి”ఇతి బ్రహ్మాత్మకతయైవ జీవస్య శరీరిణః స్వనామభాక్త్వాత్, త్వత్ప్రకారవిశిష్టం త్వదంతర్యామిణ మేవాచష్ట ఇత్యయమర్థఃఏవమభిహితేసతి జ్ఞాయతే।

ద్వయోః పదయోః వృత్తిరుక్తా ।బ్రహ్మణో నిరవద్యత్వం నిర్వికారత్వం సర్వకల్యాణగుణాకరత్వం జగత్కారణత్వం చ అబాధితః। అశ్రుతవేదాన్తాః పురుషాః సర్వే పదార్థాః సర్వే జీవాత్మానశ్చ బ్రహ్మాత్మకా ఇతి న పశ్యన్తి; సర్వశబ్దానాం చ కేవలేషు తత్తత్పదార్థేషు వాచ్యైకదేశేషు వాచ్య పర్యవ సానం మన్యన్తే। శ్రుతవేదాన్తాస్తు వేదాన్తవాక్యశ్రవణేన

---

శరీరముగ ఆతడిని విశేషణముగను గల బ్రహ్మమే చెప్పబడుచున్నది. అనగా అచ్చట సామానాధికరణ్యము సిద్ధించుచున్నది. ఇట్లు చెప్పుటచే ఏమి ప్రయోజనమనగా త్వమ్ అను శబ్దము పరమాత్మపర్యన్తము చెప్పుచున్నది అనితెలియచేయుటయే. అనగా త్వమ్ అనుపదము దేహమునకు అధిష్ఠాత గానుండు జీవుని చెప్పుచున్నదని మొదట తెలిసినది. ఇప్పుడు ఆ జీవుడు పరమాత్మకు శరీరముగను, అట్లు శరీరమై ఆయనకు విశేషణముగను, ఆయనవలననే ధరించియున్నవాడును కనుక వేరుగా ఉండుటకు, ప్రవర్తించుట కుదరనివాడని తెలియుచుండుటచే ఆ త్వమ్ అనుశబ్దము ఆ జీవుని విశేషణముగగల వానికంతర్యామిని చెప్పుచున్నది. మరియొక శరీరమునకు ఆత్మగా నుండు ఈ జీవుడు 'అనేనజీవేనాత్మనానుప్రవిశ్య నామరూపె వ్యాకరవాణి'' అనినట్లుగ బ్రహ్మమును ఆత్మగాగలిగియుండు విధముచేతనే

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

తత్, త్వం ఇతి – స్వరూపైక్యతను అర్థముగా చెప్పక శరీరాత్మభావమునర్థముగాచెప్పుపక్షమున ఎట్టి దూషణమునకు అవకాశములేకుండ నున్నదని వివరించుటకు మొదట తత్, త్వమ్ అను ఈరెండు పదములకును ప్రవృత్తినిమిత్తములు వేరువేరనియు, రెండుపదములును ఒకేవస్తువును అవగాహించుచున్నవనియు వివరించి, తరువాత అందుచే సామానాధికరణ్యము సిద్ధించుచున్నదని చెప్పుచున్నారు. రెండు పదములును బ్రహ్మమునే అవగాహించుచున్నవి, తత్ అనునది జగత్కారణమైన బ్రహ్మమును, త్వమ్ అనుపదము ఆ బ్రహ్మమునే జీవుని శరీరముగాగలవానిగ చెప్పును. కనుక ప్రవృత్తినిమిత్తములు వేర్వేరు. అందువలన రెండుపదములకును సామానాధికరణ్యసిద్ధి. స్వరూపైక్యత చెప్పవలెనన్నచో ప్రవృత్తినిమిత్తములు వేవేరుకావలెనుగనుక సామానాధికరణ్యము



బ్రహ్మ కార్యతయా తదన్తర్యామితయా చ సర్వస్య బ్రహ్మాత్మకత్వం సర్వశబ్దానాం తత్తత్ప్రకార సంస్థితబ్రహ్మవాచిత్వం చ జానన్తి । నను ఏవం గవాదిశబ్దానాం తత్త త్పదార్థవాచితయా వ్యుత్పత్తి ర్బాధితా జ్యాత్; నైవం సర్వేశబ్దాః అచిజ్జీవవిశిష్టస్య పరమాత్మనో వాచకా ఇత్యుక్తం 'నామరూపే వ్యాకరవాణి ఇత్యత్ర। తత్ర లౌకికాస్తు పురుషాఃశబ్దం వ్యాహరన్తో శబ్దవాచ్యే ప్రధానాంశస్య పరమాత్మనః

---

నామముగలవానిగ అగుచున్నాడుగదా' అని చెప్పబడినది.(57)

ఇట్లు సామానాధికరణ్యములో ప్రవర్తించు తత్, త్వమ్ అను రెండు పదములకును బ్రహ్మమే అర్థము. వాటిలో తత్ అను పదమ్ జగత్తుక్కు అంతటికిని కారణముగను, సకలకల్యాణగుణగణములకును స్థానమై ఎట్టి దోషమును వికారమును లేని బ్రహ్మమును చెప్పుచున్నది, త్వమ్ అను పదమును ఆ బ్రహ్మమునే జీవునికి అంతర్యామిగానుండి తనశరీరమైన జీవుడను విశేషణముతోకూడియున్నవానిగా చెప్పుచున్నది. కనుక తత్ త్వమ్ అను రెండు పదములును వేరువేరు ప్రవృత్తినిమిత్తములను గలవిగానుండి ఒకేవస్తువైన బ్రహ్మమును తెలియజెప్పుచున్నవని చెప్పబడెను. ఇట్లు చెప్పుటచే బ్రహ్మముయొక్క దోషరాహిత్యము, వికారరాహిత్యము కల్యాణగుణైకతానత్వము జగత్కారణత్వము -ఇవి యేవియును బాధింపబడలేదు.

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

సిద్ధించదని తాత్పర్యము. నిరవద్యత్వమ్– అట్లు సామానాధికరణ్యముసిద్ధించనిచో అవిద్యకు ఆశ్రయత్వము బ్రహ్మమునకు కల్పించబడును. అది ఇతరశ్రుతులు చెప్పు సర్వజ్ఞత్వాదులకు అత్యన్తము విరుద్ధము. అట్టి దోషములేవియును తమ మతమున ప్రసంగించవనుచున్నారు. అశ్రుతవేదాన్తా ఇతి – లోకమందు ఘటము అను వస్తువునే గ్రహించుచున్నామేతప్ప, ఘటమునకు ఆత్మగాయున్న బ్రహ్మమును గ్రహించుటలేదు. ఒక్కొక్క పదార్థమును దానియొక్క అర్థమునే చూపుచున్నదితప్ప బ్రహ్మపర్యన్తముగా తోపించుటయే లేదు. ఇట్లు శబ్దమొకటియు బ్రహ్మపర్యన్తము వ్యుత్పత్తిని పొందుటలేదుగనుక బ్రహ్మపర్యన్తముతోచుటలేదుగనుకను వెనుక చెప్పబడిన కల్పన అసంగతము అని ఒక పూర్వపక్షమును ఆశంకించి, దానికి

**ప్రత్యక్షాద్యపరిచ్ఛేద్యత్వా ద్వాచ్యైక దేశభూతే వాచ్య సమాప్తిం మన్యన్తే। వేదాన్తశ్రవణేన చ వ్యుత్పత్తిః పూర్యతే। ఏవమేవ వైదికాస్సర్వే శబ్దాః పరమాత్మపర్యన్తాన్ స్వార్థాన్ బోధయన్తి। వైదికా ఏవ సర్వేశబ్దాః వేదాదేవోద్ధృత్యోద్ధృత్యపరేణైవ బ్రహ్మణా సర్వపదార్థాన్ పూర్వవత్సృష్ట్వా**

---

అశ్రుతవేదాన్తాః...సత్యత్వమ్ - వేదాన్తశాస్త్రమును నేర్వనివారు సకల పదార్థములును సకలజీవాత్మలును బ్రహ్మమును ఆత్మగాగలవి అని తెలియనివారు, అన్నిశబ్దములును వాటివాటి అర్థములో ఏకదేశమ్మైయున్న

---

సమాధానము చెప్పుచున్నారు. -మనము పదార్థములను బ్రహ్మపర్యన్తము గ్రహించ కుండుట పదములకు బ్రహ్మపర్యన్తము అర్థము లేకగాదు. కాని అది మనవద్ద వేదాన్తశ్రవణమను సామగ్రి లేకపోవుటచేతనే. కంటితో చూచుటచే చందనపుకఱ్ఱ యొక్క వాసనను తెలియకనే ఉండిన ఆ కఱ్ఱకు వాసన లేదనుటను చూపునా? వాసనను గ్రహించగల ఇంద్రియసామగ్రి లేదనియే చూపుచున్నదిగదా! అట్లే ఇచ్చటను అనియే.

సర్వేపదార్థాః సర్వే జీవాత్మనశ్చ – అన్ని పదార్థములయందును జీవాత్మ ఒకటి ఉన్నదిగనుక ఇచ్చట 'అన్ని జీవాత్మలును బ్రహ్మాత్మకములు' అన్నట్లైతే సరిపోవును. అన్ని పదార్థములు అని ఇక్కడ చేర్చటం అద్వారకముగను, బ్రహ్మము వస్తువులకు ఆధారముగా ఉన్నది అనే పక్షాన్ని అవలంబించినదే.

కేవలేషు తత్తత్పదార్థేషు – బ్రహ్మమువరకును అర్థముచెప్పకుండా, కేవలము ఆయా వస్తువుల అర్థంమాత్రము చెప్తారు. ఇది వాచ్యముయొక్క ఒక అంశమేగదా! బ్రహ్మమైన మరొక అంశముతోనే వాచ్యము సంపూర్ణమగును.

సర్వస్య బ్రహ్మాత్మకత్వమ్– ఇక్కడ సర్వస్య అనుటకు (సర్వపదార్థానాం) అన్ని పదార్థములకును అని అర్థము. బ్రహ్మము అనుప్రవేశించి అన్తర్యామిగా నుండుటచే అన్నిపదార్థములకును శరీరాత్మభావముచే విశేషణాంశమునందు స్వరూపతః బ్రహ్మాత్మకత్వమును తగును అని సూచితము.

అన్నిశబ్దములును బ్రహ్మపర్యన్తమే చెప్పునన్నచో, వాటి వ్యుత్పత్తికూడ బ్రహ్మమువరకును వెళ్ళవలెనుగదా! అట్లు వ్యుత్పత్తిని చెప్పక లోకంలో ఒక్కొక్క



**తేషు పరమాత్మ పర్యన్తేషు పూర్వవన్నామతయా ప్రయుక్తాః తథాహ మనుః–**

---

ఆయా పదార్థములను గురించి అచ్చటనే ఉంటున్నవిఅని భావిస్తున్నారు. వేదాన్త వాక్యములను వినినవారుగదా అనినచో 'సకలపదార్థములును బ్రహ్మముచే సృష్టింపబడినవే, బ్రహ్మమునే అన్తర్యామిగాగలవి, గనుక వాటికి బ్రహ్మాత్మకత్వమున్నది, వాటినిచెప్పు శబ్దములన్నింటికిని ఆయావిశేషములతో కూడిన బ్రహ్మమును చెప్పు శక్తి ఉండును అని తెలుసుకొనుచున్నారు.

---

శబ్దమునకును ఆయా పదార్థములవరకే వ్యుత్పత్తి చెప్పుదురే! అది బాధితము కాదా? అను శంకకు నైవమ్ అని సమాధానము చెప్పుచున్నారు. అన్నిపదార్థముల కును బ్రహ్మమొక్కటే వాచ్యమని సమాధానము చెప్పితేగదా ఈ ఆక్షేపమునకు అవకాశము! అది మనసిద్ధాంతముగాదు. మనసిద్ధాంతమేమనగా ప్రతిశబ్దమున కును వాచ్యమందు అనేకఅంశములుండును. ప్రసిద్ధముగా ఆయా శబ్దములచేత తెలియబడు అర్థము వాటిలో ఒకఅంశము ఆయా అర్థములలోనుండును. ఆట్టి జీవుడు ఒక అంశము. ఆయాజీవులలో అనుప్రవేశించి అందుండు బ్రహ్మమును ఒక అంశమే. 'తత్తత్సంస్థానవస్తుముఖేన తదభిమానిజీవతదంతర్యామి పరమాత్మ పర్యన్తస్య సంఘాతస్యైవ వాచకాః' అని వెనుక చెప్పబడియున్నది. కనుక ప్రతి శబ్దమునకును ఆయా ప్రసిద్ధమైన అర్థములను చెప్పు వ్యుత్పత్తి బాధితముకాదు. కాని ఇది ఏకదేశవ్యుత్పత్తి. ఈ వ్యుత్పత్తితో వేదాన్తశ్రవణం చేయనారంభిస్తే ఆ వేదాన్తశ్రవణంచేత వ్యుత్పత్తి పూర్ణమౌతుంది. ఇదే వస్తుసత్తి.

శబ్దములను లౌకికములనియు, వైదికములనియు రెండువిధములుగా విభజించి, వాటిలో లౌకికశబ్దములన్నింటికిని ఆయా వస్తువులలోమాత్రమును, వైదికశబ్దములకు బ్రహ్మమువరకును వ్యుత్పత్తి చెప్పినచో' అనిన, అట్టి విభాగమునకు శాస్త్రము సమ్మతించదనిచెప్పి అన్ని శబ్దములకును వెనుకచెప్పినట్లు బ్రహ్మపర్యన్తము పూర్ణవ్యుత్పత్తిని గ్రహించుటయే అన్నివిధములుగను సంగతమగుని "వైదికా ఏవ సర్వే శబ్దాః" అనుటచే చెప్పుచున్నారు. అన్ని శబ్దములును వైదికములే వేదమునుండి రాని శబ్దమే లోకములో లేదని భావము.

**సర్వేషాం తు స నామాని కర్మాణి వివిధాని చ।**

**వేదశబ్దేభ్య ఏవాదౌ పృథక్సంస్థాశ్చ నిర్మమే"**

**ఇతి। సంస్థాః సంస్థానాని రూపాణీతి యావత్। ఆహ చ భగవాన్ పరాశరః-**

---

ఇట్లైనచో గోవు మొదలైన పదములకు ఆయా పదార్థములను చెప్పు శక్తిగలదని లోకమందు చెయ్యబడు వ్యుత్పత్తి బాధింపబడదా? అన్నచో, అట్లుకాదు. ఎందువలన అనగా - నామరూపే వ్యాకరవాణి అనుచోట అన్నిశబ్దములును అచేతనవస్తువులును, జీవులును వీటితోనున్న కలసియున్న పరమాత్మనే చెప్పుచున్నవి అని చెప్పబడియున్నదిగదా! వాటిలో ప్రధానాంశమైన బ్రహ్మము, ప్రత్యక్షము మొదలైన ప్రమాణములచే తెలియని దగుటచే లౌకికులందరును శబ్దమును ప్రయోగించునపుడు, ఆ శబ్దముచే చెప్పబడు అర్థములలో ఏకదేశమైన(అప్రధానమైన)వస్తువునందే (అచేతన వస్తువులు, జీవులు వీటిలోనే) ఆ శబ్దము పర్యాప్తమగుచున్నదని భావించు

---

**ప్రత్యక్షాద్యపరిచ్ఛేద్యత్వాత్- పరమాత్మ శాస్త్రమైన ఒక ప్రమాణముచేతనే తెలియబడువాడుగనుక ప్రత్యక్షము మొదలైన సామాన్యప్రమాణములనవలంబించి యుండు లౌకికులు ఆ బ్రహ్మపర్యన్తవ్యుత్పత్తిని తెలియలేరు.**

**పూర్వవత్సృష్ట్వా పూర్వవన్నామ చకార - వేదము అనాది. అనగా వైదికశబ్దములు అనాదియైనవి. ఒక్కొక్కసృష్టికాలమందును దానికి పూర్వసృష్టిలో ఉన్నవిధముగనే పదార్థములను భగవానుడు సృష్టించునని, ఆ పదార్థములకు పూర్వమున్నట్లే వేదశబ్దములనే నామములుగా ఏర్పరచుననియుమన సిద్ధాన్తము.**

**తదాహ మనుః- దీనికి ప్రమాణము చెప్పుచున్నారు. సృష్టికాలమందు వేదశబ్దేభ్య ఏవ నామాని నిర్మమే - వేదశబ్దములనుండే నామములను గ్రహించిరి. దీనిచే వేదము అనాది అనునది మనువుయొక్క అభిప్రాయమని తెలియుచున్నది. పృథక్సంస్థాశ్చ నిర్మమే- అని అన్వయము. సంస్థలను అనగా సంస్థానములను- రూపములను. శ్రీ పరాశరులును ఇట్లే చెప్పితిరి. శ్రుతిలోను దీనిని సమర్థించు ప్రమాణమున్నది. 'యథాపూర్వ మకల్పయత్'- పూర్వమువలెనే సృష్టించిరి'అని**



**'నామరూపం చ భూతానాం కృత్యానాం చ ప్రపంచితమ్ ।**

**వేదశబ్దేభ్య ఏవాదౌ దేవాదీనాం యకార సః॥**

**ఇతి। శ్రుతిశ్చ -**

**సూర్యా చన్ద్రమసౌ ధాతా యథాపూర్వమకల్పయత్॥ ఇతి సూర్యాదీన్ పూర్వవత్ పరికల్ప్య నామాని చ పూర్వవచ్చకారేత్యర్థః। సర్వం జగద్బ్రహ్మణోరనన్యత్వం ప్రపంచితమ్; తేనైకేన జ్ఞాతేన సర్వస్య జ్ఞాతతా ఉపపాదితా । భవతిసర్వస్య బ్రహ్మకార్యత్వ ప్రతిపాదనేన తదాత్మకతయైవ సత్యత్వం నాన్యథా ఇతి తత్సత్యం ఇత్యుక్తం, యథా**

---

చున్నారు. వ్యుత్పత్తియొక్క పూర్తి వేదాన్తశాస్త్రమును అభ్యసించినందునే లభించునుగదా! ఇట్లే వేదములో కనబడు శబ్దములన్నియు వాటియొక్క అర్థములను పరమాత్మపర్యన్తముగా తెలుపుచున్నవి. అన్ని శబ్దములును వైదికశబ్దములే. పరబ్రహ్మము సకలపదార్థములను పూర్వమువలెనే సృష్టించినతరువాత, వేదమునుండి ఆయాశబ్దములను తీసి పరమాత్మ పర్యన్తమైన ఆయా పదార్థములకు వాటివాటి నామములుగా పూర్వమువలె ఉంచెను. మనుస్మృతిలో అట్లే చెప్పబడినది. ''పరమాత్మ మొదట అన్నివస్తువుల నామములను అనేక కర్మలను వేర్వేరు రూపములను వేదశబ్దములనుండే నిర్మించెను''. ఇచ్చట సంస్థాః అనగా సంస్థానములు -రూపములు అని అర్థము. అట్లే పరాశరులును దేవతలు మొదలైనసమస్తప్రాణులకును

---

**మాత్రము అర్థము. కాని సూర్యుడని, చంద్రుడని ఆ వాక్యములోనే నిర్దేశించుట చేత పేరుకూడా కల్పించినట్లే అని అర్థమువచ్చినదని నామాని చ పూర్వవచ్చకార అని వివరించిరి.ఏవమ్- ప్రకృతనిగమనం - 'బ్రహ్మమును, జగత్తును వేరువేరుకావు, కనుక ఒకదానిని తెలసినచో, మరియొకటికూడ తెలసినదే అగును. (కవిజ్ఞానేన సర్వవిజ్ఞానం) అనిగదా మొదట ప్రతిజ్ఞచేయ్యబడినది! అది ఉపపాదింపబడినది అని ఈవిషయము ముగించబడినది.**

**సర్వస్య బ్రహ్మకార్యత్వప్రతిపాదనేన "తత్సత్యమ్' అనువాక్యమునకుఒక విశేషార్థమును చెప్పుచున్నారు. "వెనుక ఉపపాదింపబడినట్లు ప్రపంచమంతయు**

దృష్టాన్తే సర్వస్య మృద్వికారస్య మృదాత్మనైవ సత్యత్వమ్ ॥

శోధకవాక్యాన్యపి నిరవద్యం సర్వకల్యాణగుణాకరం పరం బ్రహ్మ శోధయన్తి। సర్వప్రత్యనీకాకారతాబోధనేపి తత్తత్ప్రత్యనీకాకారతయా భేదస్యావర్జనీయత్వాన్న నిర్విశేష వస్తుసిద్ధిః।

నను చ జ్ఞానమాత్రం బ్రహ్మేతి ప్రతిపాదితే నిర్విశేషజ్ఞానమాత్రం బ్రహ్మేతి నిశ్చీయతే । నైవమ్ । స్వరూపనిరూపణధర్మశబ్దా ధర్మముఖేన హి స్వరూపమపి ప్రతిపాదయన్తి, గవాది శబ్దవత్. తథాహ సూత్రకారః– "తద్గుణసారత్వా త్తద్వ్యపదేశః; ప్రాజ్ఞవత్" ఇతి। జ్ఞానగుణసారత్వా

- - - - - - - - - - - - - - - - - - - - - - - -

సమస్తకర్మలకును నామరూపములను పరమాత్మ మొదట వేదశబ్దముల నుండే ప్రపంచితా''. శ్రుతిలోకూడా పరమాత్మ సూర్యచంద్రాదులని పూర్వము వలెనే సృష్టించెను అని చెప్పబడింది.అనగా 'పరమాత్మ సూర్యుడు మొదలైన వాటిని పూర్వమువలెనే సృష్టించి నామములనుకూడ ఎప్పటివలెనే ఇచ్చెను.

ఈవిధముగా జగత్తుకును బ్రహ్మమునకునున్న అభేదము ఉపపాదింపబడినది. దీనివలన ఒకదానిని తెలసికొన్నచలితరమైవన్నియును తెలిసినవే యగును అని ఉపపాదింపబడినది. అంతయు బ్రహ్మముయొక్క కార్యము అనునది ప్రతిపాదింపబడినచో అంతయు బ్రహ్మమును ఆత్మగా

- - - - - - - - - - - - - - - - - - - - - - - -

బ్రహ్మకార్యముగా నుండి దానివలననే బ్రహ్మాత్మకముగ నుండుటచే ప్రపంచము బ్రహ్మమువలె సత్యమనియే చెప్పవలెను. ప్రపంచమును సత్యమని చెప్పుట ఈ కారణమువలననే తప్ప వేరు కారణములచేగాదు' అనియే దాని అర్థము. అనగా తత్సత్యమ్ అనగా జగత్తు సత్యము అని అర్థమని చెప్పబడినది.

యథా దృష్టాన్తే– దార్ష్టాన్తికమంతయు దృష్టాంతమునకు అనుగుణముగ నుండవలెనుగదా! ఇచ్చట 'మట్టి', ఘటము వీటిని దృష్టాంతముగ చెప్పినందున తత్సత్యం అనుటకు దృష్టాంతమందు ఘటాదులు సత్యములైయుండవలెను అని భావము.



దాత్మనో జ్ఞానమితి వ్యపదేశః; యథా 'ప్రాజ్ఞేన' 'బ్రహ్మణా విపశ్చితా'

- - - - - - - - - - - - - - - - - - - - - - - -

గలది అని చెప్పినట్లేగదా! అట్లు అంతయు బ్రహ్మమును ఆత్మగా కలిగి యున్నప్పుడే అన్నింటికిని సత్యమని చెప్పవచ్చును గదా! ఇదియే తత్సత్యం అనుటలోనున్న అర్థము. దృష్టాంతమునందును, మట్టియొక్క వికారమైన

- - - - - - - - - - - - - - - - - - - - - - - -

ఇట్లు సద్విద్యకు సవిశేషపరత్వము నిరూపితము. ఈ నిరూపణమును కొంచెము గమనించుదము. తత్ త్వమసి అను వాక్యమునకు 'నీవు అదియే' అనియర్థము, అనగా రెండును ఒకటే అనిచెప్పుట. ఎట్లు ఒకటి? అనగాబ్రహ్మము నిర్విశేషముగనుక స్వరూపముచేతనేరెండును ఒకటే అనిచెప్పుట కుదరదు అని శ్రీభాష్యకారుల నిరూపణము. నిర్విశేషత్వమునకుతగినట్లు స్వరూపైక్యమునుచెప్పు పక్షమున తత్, త్వమ్ అను పదములకు వేరువేరు ప్రవృత్తినిమిత్తములు సంభవించ లేవు గనుక, సామానాధికరణ్యమే సిద్ధించదనటం ఒక అసాంగత్యం. మరియొక అసాంగత్యమేమనగా, ఉపక్రమమున నిమిత్తకారణముగనుండుట ఉపాదాన కారణముగానుండుట. ఆయాస్వభావములకు ఉపయోగిగుణములుగనుండు సావజ్ఞత్వాదిగుణములు, ఇవియన్నిటిని బ్రహ్మమునకు ప్రతిపాదించు వాక్యము లున్నవిగనుక, ఈవాక్యముననున్న తత్ శబ్దము అట్టి బ్రహ్మమునే పరామర్శించ వలెను. అట్లైనచో బ్రహ్మము సవిశేషమగునేతప్ప నిర్విశేషము కాదని చెప్పవలసి వచ్చుటయే ఈ అసాంగత్యము. అంతేకాక, సర్వజ్ఞత్వాదిగుణములకు విరుద్ధమైన అవిద్యాశ్రయత్వము కల్పించవలసివచ్చును. కనుక బ్రహ్మము నిర్విశేషమనిచెప్పి ఈవాక్యమునకు స్వరూపైక్యమును అర్థముగా చెప్పుట సరికాదని సిద్ధించినది. కాని ఎట్టి ఐక్యమును చెప్పవలెనన్నచో, బ్రహ్మము సవిశేషమని అంగీకరించి, త్వమ్ తత్ అను పదములు రెండును బ్రహ్మమునే అవగాహించుచున్నవనియు, కాని తత్ అనుపదము జగత్కారణమైన నిరవద్యమైన బ్రహ్మమును చెప్పుటయు, త్వమ్ అనునది జీవాన్తర్యామిగనుండు బ్రహ్మమును చెప్పుననియు చెప్పినచో, ఐక్యము ఉపపన్నమగుచున్నదిగదా! ప్రవృత్తినిమిత్తములు వేరువేరుగా నుండుటచే సామానాధికరణ్యము స్వరసముగానుండును. సర్వజ్ఞత్వాదిగుణములును అబాధితములు. వాటికివిరుద్ధమైన ఎట్టి కల్పనయు అవసరమేలేదు. కాని త్వమ్

అనుపదమునకు జీవాన్తర్యామియైన బ్రహ్మమును ఎట్లు అర్థముగా చెప్పవచ్చునని ఆక్షేపము! "అనేన జీవేనానుప్రవిశ్య"అను వాక్యముచే ప్రపంచమంతటికిని బ్రహ్మాత్మకత్వము వ్యక్తముగాచెప్పబడినదని సమాధానము. ఆకారణముచేతనేఅన్ని శబ్దములును అచిజ్జీవులతోకూడిన పరమాత్మనే చెప్పుచున్నవి. కనుక, ఈ అర్థమే సంగతమని నిరూపించబడినది. మరియు, బ్రహ్మముకారణము, ప్రపంచముకార్య మనితెలియక, ఎట్లు ఒకదానినితెలిసి కొనినచో, అన్నియు తెలిసినట్లగునని సందేహముతోనున్న శ్వేతకేతువునకు ఆతని తండ్రి పరబ్రహ్మమే తనవిశేషణాం శముచే ప్రపంచముగానున్నదనిచెప్పి, దృష్టాంతముతో కార్యకారణములకు అభేదమునుపపాదించి ఉపాదాన,నిమిత్తకారణములు రెండును ఆ బ్రహ్మమే ననియు ప్రపంచమంతకును ఆధారమును, నియమించువాడును శేషియును అతడేనని నిరూపించి ఉపసంహారమందు ఇటువంటి అభేదమును ఉపదేశిం చుటయే సంగతమగును. ఇట్టి ఉపదేశముకూడ ఇచ్చట కనబడుచున్నదిగనుక ఈ సద్విద్యను సవిశేషపరమనియే చెప్పవలెను. వేదవాక్యముల తాత్పర్యమును నిర్ణయించుటలో

"ఉపక్రమోపసంహారావభ్యాసోపూర్వతా ఫలమ్।
అర్థవాదోపపత్తి చ లింగం తాత్పర్యనిర్ణయే॥" అని చెప్పిన ప్రకారము ఉ పక్రమ, ఉపసంహారములు అభ్యాసము, అపూర్వత, ఫలము, అర్థవాదము, ఉ పపత్తి – ఇవి లింగములు కావలెను. ఇచ్చట ఉపక్రమమందును (అనగా ఆరంభమునందు) ఉపసంహారమునందును(అనగా ముగింపులో) విషయము సవిశేషమేతప్ప నిర్విశేషముకాదు అని వెనుక వివరించబడినందున తెలియు చున్నది. అట్లే తత్త్వమసి అను వాక్యము ఆవృత్తి చేయ్యబడినందువలన అభ్యాసము, ఇందు చెప్పబడిన విషయము వేరు ప్రమాణములచే ప్రతిపన్నములు కావుగనుక, అపూర్వత, ఈ విద్యయందు చెప్పబడినట్లుగ ఉపాసించువానికి మోక్షము ఫలమనియు "తస్య తావదేవచిరమ్'' అని చివరను చెప్పబడినందున ఫలమును, పితాపుత్రసంవాదరూపముగా నుండుటచే అర్థవాదమును, మృత్పిండము మొదలగు దృష్టాన్తముండుటచే ఉపపత్తియు. ఇట్లు ఆరువిధములైన లింగములును ఇచ్చట యున్నవని గమనించవలెను.



**యః సర్వజ్ఞః సర్వవిత్ ఇతి సర్వజ్ఞ ఏవ జ్ఞానగుణ సారత్వాత్ "సత్యంజ్ఞానమ్" ఇతి వ్యపదిశ్యతే। "యావదాత్మభావిత్వాచ్చ న దోషః"**

ఘటము మొదలగు సమస్తమైన వస్తువులకును అవి అన్నియు మట్టిని స్వరూపముగా గలవేగనుక సత్యత్వము కలుగుచున్నది.

శోధక... శోధయన్తి - శోధకవాక్యములును ఎట్టి హేయగుణములు

శోధకవాక్యాన్యపి – ఇంతవరకును కారణవాక్యములతో బ్రహ్మము సవిశేషమే అని స్థాపించేరు. ఇప్పుడు శోధకవాక్యములుకూడ బ్రహ్మము సవిశేషమే అని ప్రతిపాదించుచున్నవని చెప్పుచున్నారు. (కారణవాక్యము, శోధకవాక్యము అను వివరణము ఇదివరకే **29**వ పుటలో చెప్పబడినది)సత్యం జ్ఞానం అనంతం బ్రహ్మ, నిర్గుణం, సత్యకామః అపహతపాప్మా ఇత్యాదివాక్యములన్నియు శోధక వాక్యములు. నిరవద్యం – ఈ శోధకవాక్యములలో కొన్ని బ్రహ్మము గుణములు లేనిది అనియు, మరికొన్ని అది గుణములతోనున్నదని చెప్పుటచే ఇవి ఎట్లు బ్రహ్మమును సవిశేషమని ప్రతిపాదించుచున్నవనగా –మీమాంసా న్యాయములతో ఆ వాక్యములకు అర్థమును నిర్ణయించునపుడు అట్లు తాత్పర్యము వచ్చుచున్నదని చెప్పుచున్నారు. నిర్గుణమ్ అని శ్రుతిలో సామాన్యముగా గుణమే నిషేధింప బడినను, అపహతపాప్మా ఇత్యాది వాక్యములచే హేయగుణములు నిషేధింపబడి యుండుటచే ఆ గుణసామాన్యనిషేధము ఆ హేయగుణనిషధమందే పర్యవసించ వలెను. ఈ తాత్పర్యమును దృష్టిలోనుంచుకొని ఇచ్చట నిరవద్యం అనుపదమును ప్రయోగించిరి. ఈ పద్ధతికి హేయగుణములేకపోవుట అని అర్థము.

సర్వకల్యాణగుణాకరమ్ – శ్రుతులలో సత్యకామః సత్యసంకల్పః అని బ్రహ్మమునకు మంగళగుణములు విహితములుగ నుండుటచే నిర్గుణం అనిచెప్ప బడినప్పుడు గుణనిషేధము ఆ మంగళగుణములుతప్ప ఇతరహేయ గుణముల విషయములోనే అని అర్థము. దీనిని చెప్పుటకు సకలకల్యాణగుణాకరమ్ అను పదము ఇచ్చట ప్రయోగించబడినది. వీటినన్నింటిని ఆలోచించి చూచినపుడు శోధకవాక్యములు బ్రహ్మమును సవిశేషముగనే ప్రతిపాదించుచున్నవని చెప్పవలెను. ఇట్లు అన్నిశ్రుతివాక్యములును సవిశేషబ్రహ్మమునే ప్రతిపాదించు చున్నవని ఉ పపాదించి ఇక నిర్విశేషవస్తువు సిద్ధిని దూషించుచున్నారు.

**ఇతి చ సూత్రకారః । జ్ఞానేన ధర్మేణ స్వరూపమపి నిరూపితం నతు**

----------------------------------------

లేని, సమస్తకల్యాణగుణములకును స్థానముగానున్న పరబ్రహ్మమునే శోధించుచున్నవి.

సర్వ....సిద్ధిః- ఒక్కొక్కదానికి వ్యతిరేకమైనదిగానున్న ఆకారమును ఆయా పదములు బోధించుచున్నవని అంగీకరించినను ఆయా వ్యతిరే

----------------------------------------

సర్వప్రత్యనీకాకారతా బోధనేపి- ఈ పదము 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ' మొదలైన శ్రుతివాక్యములనుస్పృశించి చెప్పబడినది. ఈ శ్రుతులకు అద్వైతమతస్థులు ఒకవిధముగాను. విశిష్టాద్వైతులు వేరువిధముగాను అర్థ వివరణము చేసిరి. ఈ రెండుఅర్థములను మనము తెలుసుకొనిననే ఇచ్చట శ్రీభాష్యకారుల ఉపపాదనము వివరించుట కుదరదుగనుక ఇప్పుడు ఈ అర్థములను విచారించప్రాప్తమైనది.

మొదట "సత్యంజ్ఞానమనన్తం బ్రహ్మ" అను వాక్యమునకు విశిష్టాద్వైతి చెప్పు అర్థము- "యతో వా ఇమాని భూతాని జాయన్తే" వంటి కారణవాక్యములచే జగత్తుయొక్క ఉత్పత్తి మొదలైనవాటికి కారణముగా ప్రతిపాదింపబడిన బ్రహ్మముయొక్క స్వరూపము, ఇతరసర్వపదార్థముల స్వరూపముకంటె వేరైనది అని ఈ శ్రుతివాక్యముచే చెప్పబడుచున్నది అనియే. ఇందు సత్యం అను పదమునకు సత్త(ఉనికి)గలది అని అర్థము. అనగా - దాని సత్త వేరొకరితో సంబంధించినది కాదు, నిరుపాధికము వికారాస్పదము కానిది, వేరుపేరుతో పిలువబడుటకు యోగ్యమైన మరియొక అవస్థాయోగము దానికి లేదు అని చెప్పబడినది. అచేతనవస్తువులన్నియు భగవత్సంకల్పాధీనమైన సత్త మొదలైనవాటిని గలిగినవి. అవి వికారాస్పదములు. అచేతనముతో సంస్పృష్టమైన చేతనవస్తువులును అటువంటివే గనుక వాటన్నింటికంటెను బ్రహ్మము వేరైనది అని ఈ సత్యపదము చెప్పుచున్నది. జ్ఞానం ఈను పదమునకు జ్ఞానమును స్వరూపముగా గలదని అర్థము. జ్ఞానమును సారగుణముగా గలదనియు అర్థము. ఆత్మలన్నింటికిని జ్ఞానమే స్వరూపము. తెలుసుకొనుగుణంకూడా వాటికి ఉన్నది. ఇచ్చట అర్థమేమనగా- నిత్యము అసంకుచితమైయున్న జ్ఞానమొకటియే ఆధారము గను గుణముగను గలది అనియర్థము. అచేతనవస్తువులకు జ్ఞానాకారత్వములేదు అచేతనవస్తువులతో సంస్పృష్టమైయున్న చేతనవస్తువులకు అసంకుచితమైన జ్ఞానము



లేదు. అచేతనవస్తువులతో ఒకప్పుడు సంసర్గముండి పిదప మోక్షమును పొందిన ముక్తులకు నిత్యము అసంకుచితమైన జ్ఞానము లేదు. కనుక ముక్తులతోకూడనున్న వీరందరికంటెను వేరైనది బ్రహ్మము అనునది ఈ పదము చెప్పుచున్నది. అనంతమ్ అనుపదమునకు అంతులేని అని అర్థము. అనగా దేశకాలవస్తుపరిచ్ఛేదము లేదని అర్థము. ఇది ఇచ్చటనున్నది, వేరొకచోట లేదు అను పరిచ్ఛేదమునకు అశక్యమైయుండు గుణము దేశ-అపరిచ్ఛేదము. ఇది ఇప్పుడున్నది, వేరొకప్పుడు లేదు లేక ఉండదు అనిచెప్పుటకు సాధ్యము కాకపోవుట కాల-అపరిచ్ఛేదము. ఇది ఈవస్తువుకాదు అని పరిచ్ఛేదించుటకు అనర్హమైయుండు స్వభావము వస్తు-అపరిచ్ఛేదము. ఎప్పుడును అచేతనసంసర్గములేకుండ ఆకారణముచేతనే నిత్యము అసంకుచితజ్ఞానమే ఆకారముగాగల నిత్యులు, భగవత్సంకల్పాధీనులై ఈవిధముగానున్న దేశకాలవస్తువిషయమైన పరిచ్ఛేదముగలవారగుటచే బ్రహ్మముకంటెను వేరైనవారు అనగా ఆ నిత్యులకంటెను వేరైనది బ్రహ్మము అనిచెప్పబడినది. ఇదియే అనన్తం అనుపదమునకు భావము. కనుక ఈ శ్రుతిచే 'బ్రహ్మముయొక్క స్వరూపము ఇతరముల స్వరూపముకంటె వేరైనది (వ్యావృత్తము) అని తెలుచున్నది. ఇదియే విశిష్టాద్వైతుల అర్థము. సత్యం జ్ఞానం అనన్తం అనే ఈ మూడు విశేషణములున్ను ఇతరవస్తువులకును బ్రహ్మమునకును ఉన్న వ్యత్యాసమును ఎత్తి చూపుచున్నవని వీరిభావము. నిజముగనే విశేషణములన్నియు వ్యావర్తకములేగదా!

బ్రహ్మము అను వస్తువు నిర్విశేషము. అనగా ఎట్టి భేదమును లేనిది. అనగా బ్రహ్మముకంటే వేరైనవస్తువు ఏదియులేదు అనుసిద్ధాంతమును చెప్పు ఈ అద్వైతులు దీనికి అంగీకరించరు. అంగీకరించినచోభేదమునంగీకరించ వలసి వచ్చును. కనుక ఈ శ్రుతికి వారుచెప్పు అర్థము వేరుగానుండును. అనగా సత్యమ్ అనుపదము అసత్యముయొక్క అభావమును, జ్ఞానమ్ అనుపదము అజ్ఞానముయొక్క అభావమును, అనంతమ్ అను పదము పరిచ్ఛేదముయొక్క అభావమును చెప్పునని వారందురు. ఇట్లు ఈ మూడుపదములును తమతమ వ్యతిరేకలక్షణ ములను చెప్పుచు వాటి అభావమును చెప్పుటచే ఎట్టి భేదమును అంగీకరించవలసిన అవసరము లేకపోయెను. అభావములన్నియు ఒకటే అని శాస్త్రజ్ఞానములయొక్క సమయము. ఇదియే ఈ రెండు మతస్థుల అర్థములకు పరస్పరమున్న ముఖ్యమైన విశేషము.

జాగ్రత్తగ పరిశీలించిచూచినచో ఈ వ్యత్యాసము కేవలము శబ్దములో మాత్రము ఉన్నట్లు తోచును. ఉన్నను దీనికి మిక్కిలి ప్రాధాన్యమియ్యబడెను.

ఇచ్చట శ్రీభాష్యకారులచే చెయ్యబడిన విచారమెట్టిదనగా – సర్వప్రత్యనీకాకారతయా బోధనేపి – అన్నిపదములును తమతమ వ్యతిరేకాకారమును బోధించుచున్నదని మనము అంగీకరించినను తత్తత్ప్రత్యనీకాకారతయా భేదస్య అవర్జనీ–యత్వాత్ – ఆయా వ్యతిరేకాకారస్వభావమందున్న భేదమును అంగీకరించవలసిన ఆవశ్యకతచే ‘న నిర్విశేషవస్తుసిద్ధిః – భేదములేని వస్తువే సిద్ధించదు. అనగా – ఒక్కొక్కపదమును దానిదాని సహజమైన అర్థమును తెలుసుకొనవలెనే తప్ప వ్యతిరేకమైన అర్థమును తెలుసుకొనిదాని అభావమునుచెప్పుచున్నదని చెప్పుట న్యాయ విరుద్ధము. అట్లే దానినంగీకరించినను ప్రత్యనీకాకారస్వభావములో (వ్యతిరేకమైన ఆకారస్వభావములో)ఉన్న భేదమును ఎట్లు అపలపించవచ్చునని ప్రశ్నించినట్లైనది.

ఒక్కొక్క పదమును దానిదాని సహజమైన అర్థమును మాత్రము చెప్పును అను ఆక్షేపమునకు అద్వైతులు చెప్పు సమాధానమేమనగా – తెలుపు అని వ్యవహరింపబడునప్పుడు నలుపుతనములేనిది అనునది ఎట్లు తోచుచున్నదో అదే విధముగ సత్యమ్ అని చెప్పునపుడు అసత్యముకానిది అనునది తోచవచ్చుననియే దృష్టాంతమందు శబ్దవ్యవహారముచే వ్యతిరేకమైన అర్థము, దాని వ్యావృత్తియు కనబడుచున్నవి. ప్రకృతమునందుమాత్రము అట్టి శబ్దస్వారస్యము లేదు. అన్వయ రూపమైన అర్థమునుచెప్పుశబ్దము ఎట్లు వ్యతిరేకమార్గమున తన అర్థమును చూపుననునది ఇకపైన చేయబడు ఆక్షేపము. అంతేకాక, శుక్లత్వమనునది ఒక వస్తువుయొక్క ధర్మము. కనుక దానిస్వరూపమే వ్యావృత్తి కావచ్చును. బ్రహ్మము వేరొక పదార్థమునకు ధర్మముగాదు కనుక బ్రహ్మముయొక్క స్వరూపమే వ్యావృత్తి అని చెప్పసాధ్యముకాదు. స్వరూపముకంటె వ్యావృత్తి వేరు అనియే అంగీకరించవలెను.

అద్వైతులు వెనుక వివరించబడినవిధముగా అర్థమును చెప్పుటకు మరియొక కారణమున్నది. ఒకవాక్యమందు రెండుమూడు విశేషణములతో ఒక విశేష్యమున్నచో ఆవిశేషణములకు మనము భేదమునంగీకరించిన పక్షమున విశేష్యము కూడ భిన్నమని అంగీకరించవలసివచ్చును. ఖణ్డః ముణ్డః పూర్ణశృంగః గౌః (విరిగిన కొమ్ములు గల, కొమ్ములు లేని, విరగని కొమ్ములు గల గోవు) అనువాక్యములో



ఎట్లు విశేషణభేదముచేత విశేష్యముకూడ భేదించుచున్నదో, అట్లే ప్రకృతమందు విశేషణభేదముచేత వేరువేరు బ్రహ్మమును అంగీకరించవలసి వచ్చును. సత్యమ్ మొదలైన విశేషణములకు భేదమునంగీకరించకుండ వెనుక వివరించినట్లు వాటి వాటి ప్రత్యనీకాకారబోధనమును అంగీకరించిన విశేష్యభేదప్రసంగముండదు గనుక, ఆ విధముగ వారు అర్థమును చెప్పుచున్నారు. అంతేకాక, వారు సామానాధికరణ్యమనునది వస్తుమాత్రైక్యపరమని ఒప్పుకొనుచున్నారు. అనగా– విశేషణమునే పరిత్యజించి విశేష్యమునకు మాత్రమున్న ఐక్యమే సామానాధికరణ్యమునకు సరిపోవునని చెప్పినట్లయ్యెను. వెనుకచెప్పిన విధముగా అర్థమునుచెప్పిననేతప్ప ఆ సామానాధికరణ్యము వేరువిధముగా ఉపపన్నముకాదు గనుక, వారు ఈవిధముగా అర్థమునుచెప్పి, ఆ అర్థముతో నిర్విశేషవస్తువు ఉండును అనుదానిని సాధించుచున్నారు. ఈ అర్థమందు మనము గమనించవలసిన అంశములు రెండు. మొదట విశేషణభేదముచేత విశేష్యభేదమనునది పరస్పరవిరుద్ధములైన విశేషణము లున్నప్పుడు మాత్రమే సంభవించును. “విరిగినకొమ్ములు గలది, కొమ్ములు లేనిది, పూర్ణమైనకొమ్ములు గలది” అనునవి సరస్పరవిరుద్ధములైన విశేషణములు కనుక అచ్చట వస్తువుయొక్క భేదమును అంగీకరించవలసినదే. కాని ఆవిధముగా పరస్పర వైరుధ్యములేక “శ్యామో, యువా, లోహితాక్షో దేవదత్తః”(నల్లనివాడును, యువకుడును ఎర్రనికన్నులు గలవాడునగు దేవదత్తుడు)వంటి వాక్యములలో విశేషణభేదముచేత వస్తుభేదము ఏర్పడవలసిన అవసరము లేదు. సత్యమ్, జ్ఞానం, అనన్తమ్ అనే విశేషణములు పరస్పరవిరుద్ధములుగావు. కనుక విశేష్యభేదము సంభవిచునేమోనని భయపడుటకు కారణములేదు. ఇక రెండవది వస్త్వైక్యమును చెప్పు అన్నిసందర్భములలోను ఒకవస్తువును మొదట ఒకవిశేషణముతోకూడి యున్నదిగను, తరువాతగాని మరియొకచోటగాని వేరొక విశేషణముతో కూడినదిగా గ్రహించి ఆ తరువాత ఆ రెండును ఒకటే అని చెప్పుచున్నాము సోయం దేవదత్తః (ఆ దేవదత్తుడే ఇతను)అనిచెప్పునపుడు దేశాన్తరకాలాన్తర సంబంధిగానుండు దేవదత్తుడును, ఈదేశం, ఈ కాలసంబంధిగానుండు దేవదత్తుడును ఒకడే అనిగదా మనము వ్యవహరించున్నాము. అదేవిధంగా శబ్దముల ప్రవృత్తికి కారణముగా కొన్నివిశేషణములను మొదటగ్రహించి తరువాత వాటిని పరిత్యజించి సామానాధి

**జ్ఞానమాత్రం బ్రహ్మ। కథమిదమవగమ్యతే ఇతి చేత్ “యః సర్వజ్ఞః సర్వవిత్” ఇత్యాది జ్ఞాతృత్వశ్రుతేః। “పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ”, “విజ్ఞాతారమరే కేన విజానీయాత్”**

---

కాకారముల గుణములలోనున్న భేదము అవర్జనీయముగానుండుటచే నిర్విశేషవస్తు అనునది సిద్ధించదు.

నను...ప్రతిపాదయన్తి -బ్రహ్మము జ్ఞానమాత్రమే అని ప్రతిపాదించ బడినచో అది నిర్విశేషజ్ఞానమే అని నిశ్చయించబడవలెనుగదా! అనినచో, అట్లు నిశ్చయించవలెననిలేదు. ఒకవస్తువుయొక్క స్వరూపమును నిరూపించిచూపు ధర్మమును చెప్పు శబ్దములన్నియు ఆ ధర్మమును ప్రతి పాదించుచునే స్వరూపమును ప్రతిపాదించుచున్నవనియేగదా! గౌః మొదలైన

---

కరణ్యమును చెప్పుచున్నామనినచో సామానాధికరణ్యమునకు తాత్పర్యమే లేక పోవును. కనుక సామానాధికరణ్యమును వస్తుమాత్రైక్యపరమని చెప్పకుండ యథాభూతములైన భిన్నవిశేషణములతో కూడియుండు వస్తువుయొక్క ఐక్యపరమని మనముచెప్పవలెను. అటువంటి ఐక్యమును స్థాపించుటకు విశేషణభేదము బాధకముకాదు. ఇదియే విశిష్టాద్వైతులయొక్క సిద్ధాంతము. ఈ అర్థమును శ్రీభాష్యకారులే ఇచ్చటవిశదముగా ఉపపాదించుచున్నారు.

నను చ జ్ఞానమాత్రం – ఇప్పుడు వేరొక ఆక్షేపమును ప్రస్తావించు చున్నారు. ‘ఒకజ్ఞానము మరియొక జ్ఞానమునకు ఆశ్రయముకాదు. కనుక బ్రహ్మమును జ్ఞానస్వరూపమని ఒప్పుకొనునప్పుడు ఆ బ్రహ్మము జ్ఞానగుణకము అనునది నిషేధింపబడినది. అనగా బ్రహ్మము నిర్గుణము అని చెప్పబడినట్లే అని ఆక్షేపము.

నైవమ్– ఆ ఆక్షేపమునకు సమాధానము చెప్పుచున్నారు. ఒకజ్ఞానము మరియొక జ్ఞానమునకు ఆశ్రయము కాలేదనిచెప్పుటయేమి? అది అట్లగుననుట శ్రుతికిని, యుక్తికిని విరుద్ధము కాదు. శ్రుతి బ్రహ్మమును జ్ఞానస్వరూపమని కొన్ని చోట్లను, జ్ఞానగుణకమని మరికొన్నిచోట్లలోను చెప్పుచున్నది. ఇట్లు శ్రుతి చెప్పుటను మనముగమనించినచో శ్రుతి ఒకన్యాయమునవలంబించునదని మనకి తెలియును.



**ఇత్యాది శ్రుతిశతసమధిగతమిదమ్। జ్ఞానస్య ధర్మమాత్రత్వా ద్ధర్మ మాత్ర స్యైకస్య వస్తుత్వ ప్రతిపాదనానుపపత్తేశ్చ। అతః సత్యజ్ఞానాదిపదాని**

---

శబ్దములు అట్లే స్వరూపమును ప్రతిపాదించుచున్నవి. బ్రహ్మసూత్ర కారుడు

---

అనగా – ఒకవస్తువు ఒకగుణమును సారముగాగలదను పక్షమున ఆవస్తువును ఆగుణముతో మనము వ్యపదేశించవచ్చుననియే. ఆ న్యాయముతోనే శ్రుతి ఒకచోట బ్రహ్మము జ్ఞానమును గుణముగ గలదనియు, వేరొకచోట అది జ్ఞానస్వరూప మనియు చెప్పుచున్నది. కనుక ఒక జ్ఞానము మరి యొక జ్ఞానమునకు ఆశ్రయముగ నుండవచ్చుననుట శ్రుతికి సమ్మతమే. అది యుక్తికిని తగినదే. ఎందువలననగా – జ్ఞానమనునది ఒక వస్తువునకు ధర్మమని అందరును అంగీకరించినదే. అట్లు ధర్మముగానుండునది ఎట్టి వస్తువునైనను ప్రతిపాదించలేదుగదా! కనుక ఆ ధర్మము మాత్రము ఉన్నదని చెప్పుట ఏవస్తువును లేదనిచెప్పినట్లేయగును. అది అందరకును అనిష్టమే. కనుక ఆ జ్ఞానము వేరొకదానిని ఆశ్రయించియే ఉండవలెను. ఆ ఆశ్ర యము జ్ఞానస్వరూపమని శ్రుతిచెప్పుటచే మనమందరము బ్రహ్మము జ్ఞానమును స్వరూపముగాగలిగినదియేగాక, గుణమైన జ్ఞానమునుకూడ గలదని సిద్ధాంతముగా గ్రహించుచున్నాము. బ్రహ్మము జ్ఞానస్వరూపమనిచెప్పు శ్రుతిబలముతో ఆ జ్ఞాన మనుధర్మము ఏవస్తువును ఆశ్రయించకనున్నదని చెప్పకూడదా? అనినచో మరి కొన్నిచోట్ల బ్రహ్మముజ్ఞానముగలదని చెప్పు శ్రుతిబలముతో ఆ జ్ఞానము బ్రహ్మమను వస్తువును ఆశ్రయించియేయున్నదని ఎందుకు చెప్పకూడదు? అని తిరిగిప్రశ్నించ వచ్చును. యథార్థముగనే జ్ఞాతృత్వమును చెప్పు శ్రుతికి అనుగుణముగనే జ్ఞాన స్వరూపత్వమునుచెప్పు శ్రుతినంగీకరించవలెను. జ్ఞాతృత్వశ్రుతులనేకములు కనబడు చున్నవి. “భూయసాం స్యాద్బలీయస్త్వమ్ (ఏవి అధికముగా కనబడుచున్నవో వాటికే బలాధిక్యత)అనునది మీమాంసకుల నిర్ణయముగదా!

తద్గుణసారత్వాత్ – ఇది వ్యాససూత్రము. ఇది రెండవ అధ్యాయమున మూడవపాదమున 29వ సూత్రము. దీని అర్థము– “జీవే విజ్ఞానగుణస్యైవ సారభూతగుణత్వాత్ విజ్ఞానమితి జీవో వ్యపదిశ్యతే” (జీవునియందు విజ్ఞానమను గుణమే శ్లాఘ్యమైన గుణముగా నున్నందున ఆ జీవుడు విజ్ఞానమనియే పిలువబడు చున్నాడు), ప్రాజ్ఞవత్ – ప్రాజ్ఞునివలె అనునది దృష్టాన్తము. అనగా “ప్రాజ్ఞుడైన

**స్వార్థభూతజ్ఞానాదివిశిష్టమేవ బ్రహ్మ ప్రతిపాదయన్తి।**

**తత్త్వమ్ ఇతి ద్వయోరపి పదయోః స్వార్థప్రహాణేన నిర్విశేష వస్తు స్వరూపోపస్థాపనపరత్వే ముఖ్యార్థపరిత్యాగశ్చ। ఐక్యే తాత్పర్య**

కూడ అట్లే చెప్పియున్నారు. ''తద్గుణసారత్వాత్ తద్వ్యపదేశః ప్రాజ్ఞవత్'' - ఆత్మ అనునది జ్ఞానమను గుణమును సారముగాగలదగుటచే ఆత్మకు జ్ఞానమ్ అనియే వ్యపదేశము కలుగుచున్నది. శ్రుతిలో ఆత్మకు ప్రాజ్ఞః అనియు, విపశ్చిత్తైన బ్రహ్మము అనియు సర్వజ్ఞుడనియు సర్వవిత్ అనియు చెప్పబడియున్నది గదా! సర్వజ్ఞునిగా ఉన్నవానికే జ్ఞానము అను గుణమును సారముగా గలదను స్వభావము సంభవించునుగనుక, అట్లు సర్వజ్ఞునిగా నుండు ఆ ఆత్మ ''జ్ఞానమ్'' అనియు, సత్యమ్ అనియు వ్యపదేశింపబడ తగినది. ఇట్లు వ్యపదేశించుటలో లక్షణ అను దోషము రాదని సూత్రకారుడు

**బ్రహ్మము ఆనందగుణమును సారమైన గుణముగా గలదగుటచే ఎట్లు ఆనంద మనియే వ్యపదేశింపబడుచున్నదో, అట్లే' అని చెప్పబడినది.**

**యావదాత్మభావిత్వాత్ - ఒకసారి లోకమందు ధర్మమును చెప్పు శబ్దములకు ఆయా ధర్మముగల వస్తుపర్యన్తము లక్షణచే ఎట్లు తాత్పర్యము చెప్పుచున్నామో, అట్లే ఇచ్చటగూడ లక్షణ ఏర్పడుచున్నదని శంకించి, "అట్లు లక్షణ లేదు, ఇది శక్యార్థమనియే చెప్పవలెను' అని వివరించుటకు "యావదాత్మభావిత్వాచ్చ న దోషః" అను మరియొక వ్యాససూత్రమును (2-3-30) ఉదాహరించుచున్నారు. సూత్రార్థము- 'యథా గోత్వాదీనాం యావద్గోవ్యక్తిభావిత్వా ద్గోత్వవాచిభిః గవాది శబ్దైర్వ్యక్తి నిర్దేశో దృశ్యతే, ఏవమేవ జ్ఞానరూపధర్మస్య యావదాత్మభావిత్వాత్ తద్వాచక శబ్దేన ధర్మిణో వ్యపదేశో న దోషాయ" (గోవులో గోత్వము అనునది గోవు ఉన్నంతవరకును ఉంటున్నది. ఆ కారణముచేతనే గోవును గోవు అను శబ్దముచే నిర్దేశించుచున్నాము. అట్లే, ఆత్మవిషయమున జ్ఞానము అను ధర్మము ఆత్మ యున్నంతవరకును ఉండుటచే ఆత్మను జ్ఞానము అను శబ్దముచే నిర్దేశించవచ్చును. అట్లు నిర్దేశించుట లక్షణకాదు.) ఒక్కొక్క పదములకును స్వాభావికమైన అర్థమొకటి ఉండును. ఆ అర్థముతో సంబంధముగల మరియొకదానినికూడ ఆశబ్దమునకు అర్థముగా చెప్పుట ఉన్నది. గంగ అను**



**నిశ్చయాత్ లక్షణాదోషః, సోయం దేవదత్త ఇతివత్;యథా సోయమిత్యత్ర తచ్ఛబ్దేన దేశాన్తర కాలాన్తరసంబంధిపురుషః ప్రతీయతే, ఇదం శబ్దేన చ సన్నిహితదేశ వర్తమానకాలసంబంధీ. తయోస్సామానాధికరణ్యేన చైక్యం, తత్రచైకస్య యుగపద్విరుద్ధదేశకాలసంబంధితయా ప్రతీతా ర్న**

''యావదాత్మభావిత్వాచ్చ న దోషః'' అను సూత్రమునందు ఉపపాదించి యున్నారు. కనుక బ్రహ్మము జ్ఞానమని చెప్పునపుడు జ్ఞానమను శబ్దము జ్ఞానమను ధర్మముతో స్వరూపమును నిరూపించుచున్నదే తప్ప కేవలము జ్ఞానమైన బ్రహ్మస్వరూపమునుమాత్రము నిరూపించుచున్నదనికాదు. ఇది ఎట్లు తెలియుననగా ఆత్మకు జ్ఞాతృత్వమును చెప్పు ''యఃస్సర్వజ్ఞ

**పదమునకు గంగానది అనునది సహజమైన అర్థము. నదితో సంబంధమున్న ఒడ్డునుకూడ ఆ శబ్దమునకు అర్థముగా చెప్పవచ్చును. గంగాయాం ఘోషః (గంగా తీరమున ఉన్న గొల్లపల్లె) అని ప్రయోగించుట ఉన్నది కదా! ఈ అర్థములలో సహజమైన అర్థమును శక్యార్థమనియు, దానితో సంబంధముకలిగిన అర్థమును లక్షణ అనియును చెప్పుదురు. (76వ పుట చూడుడు) వీటియందు శక్యార్థమే ముఖ్యము. లక్షణ అనునది శక్యార్థము తాత్పర్యమునకు విరుద్ధముగా ఉన్నప్పుడే అంగీకరింపబడును. కనుక లక్షణకు ఒక దోషమున్నది. ఆదోషము ప్రకృతమున ప్రసంగించునా అని శంకించి "యావదాత్మభావిత్వాత్" అను సూత్రమును ఉదాహరించి, సూత్రకారులు దానిని లక్షణగా చెప్పలేదని చూపి ఆ శంకను పరిహరించుచున్నారు.**

**పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే, స్వాభావికీ జ్ఞానబలక్రియా చ" - బ్రహ్మముయొక్క శక్తి అన్నింటికంటెను ఉత్కృష్టమైనది, అనేకవిధములుగనుండును, దాని జ్ఞానము, బలము క్రియ అన్నియు దానికి సహజమైనవియే. ఇది నిషేధ వాక్యము. జ్ఞానత్వశ్రుతికంటెను జ్ఞాతృత్వశ్రుతి ఎక్కువబలమైనది అనుటకు ఈ వాక్యము ప్రమాణము. ఇంకను బ్రహ్మమునకు చెప్పబడు జ్ఞాతృత్వము(తెలివి గలదైయుండుట) అవిద్యాసంబంధముచేత కలిగినది అని అద్వైతులు చెప్పు వాదమును శ్రుతివిరుద్ధమని చూపుటకు "స్వాభావికీ" అను పదముతోనున్న ఈ శ్రుతివాక్యము ఇచ్చట ఉదహరించబడినది.**

**ఘటత ఇతి ద్వయోరపి పదయోః స్వరూపమాత్రోపస్థాపనపరత్వం స్వరూపస్య చైక్యం ప్రతిపాద్యతే ఇతి చే న్నైతదేవమ్ । సోయం దేవదత్త ఇత్యత్రాపి లక్షణాగంధో నవిద్యతే, విరోధాభావాత్। ఏకస్యభూతవర్తమాన**

---

స్సర్వవిత్'' ఇత్యాది శ్రుతులనుండే వ్యక్తముగా తెలియును. ''పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే, స్వాభావికీ జ్ఞానబలక్రియా చ'', ''విజ్ఞాతారమరే కేన విజానీయాత్'' ఇత్యాద్యనేక శ్రుతులనుండి ఇది బాగుగా తెలియుచున్నది. అంతేకాక, జ్ఞానమనునది కేవలముధర్మము, అట్లు కేవలధర్మముగానుండు అది ఆశ్రయించకనే ఒక వస్తువును ప్రతిపాదించుచున్నదనుట అనుపపన్నమే గదా! కనుక, సత్యమ్, జ్ఞానమ్ మొదలైన పదములు వాటివాటి అర్థములై

---

**తత్త్వమితి– నిర్విశేషవస్తుసిద్ధిని నిరసించనారంభించి సత్యంజ్ఞానమనన్తం బ్రహ్మ అను వాక్యమునందు సత్యముజ్ఞానము మొదలైన పదములు వాటి అర్థమై యున్న జ్ఞానము మొదలైన విశేషణములతోకూడిన బ్రహ్మమునే ప్రతిపాదించు చున్నవనియు, ఎట్టివిశేషణములేని బ్రహ్మమును అవి ప్రతిపాదించలేదనియు స్థాపించిరి. ఇప్పుడు తత్త్వమసి అను వాక్యమును ఎత్తుకొని మరియొక నిరసనమును చెప్పుచున్నారు. ఆ నిరసనమేదనగా ఈ వాక్యమునకు అద్వైతులు చెప్పునట్లు అర్థమును చెప్పినచో తత్, త్వమ్ – ఈ రెండు పదములకును ఏది ముఖ్యమైన అర్థమో ఆ అర్థమునకు పరిత్యాగము ఏర్పడుననియే. తత్ అనుపదమునకు అది, అనగా జగత్కారణభూతమైన బ్రహ్మము అనునది ముఖ్యార్థము, త్వమ్ అనుపద మునకు నీవు అనగా జీవునిలో అంతర్యామిరూపమైయుండు బ్రహ్మము అనునది ముఖ్యార్థము. ఈ ముఖ్యార్థములను త్యజించి, ఈరెండు పదములును కేవలము బ్రహ్మస్వరూపమునుమాత్రము చెప్పుచున్నవనియు, ఆ స్వరూపమునకే ఐక్యము ప్రతిపాదింపబడుచున్నదనియుగదా అద్వైతులు వివరించుదురు? అంతేకాక, రెండుపదములకును స్వరూపమునుమాత్రము చెప్పుచున్నవని చెప్పు పక్షమున, రెండుపదములకును ప్రవృత్తినిమిత్తములు ఒకటిగనే ఉండుటచే సామానాధికరణ్య లక్షణమునకు హానికూడ సంభవించును. ఇచ్చట ఈ రెండుదోషములను ఎత్తిచెప్పి నిర్విశేషవస్తుసిద్ధిని నిరసించుచున్నారు.**

**ముఖ్యార్థే పరిత్యాగః– ఒక్కొక్కపదమునకును ముఖ్యార్థమని యొకటి**



**క్రియాద్వయసంబంధో న విరుద్ధః। దేశాన్తరస్థితిర్భూతా, సన్నిహితదేశస్థితి**

---

యున్న జ్ఞానము మొదలైనవాటితో కూడియున్న బ్రహ్మమునే ప్రతిపాదించుచున్నవి. అంతేకాక 'తత్త్వమసి' అను వాక్యమందు తత్(అది) త్వమ్(నీవు)- ఈరెండుపదములకును వాటి ముఖ్యార్థములను చెప్పక నిర్విశేషవస్తుస్వరూపమునుమాత్రము చెప్పుచున్నవి అని చెప్పు పక్షమున పదముల ముఖ్యమైన అర్థమును త్యజించుట అను దోషము వచ్చును.

---

**యుండును. ఆ అర్థమునకును దానిని చెప్పు శబ్దమునకునున్న సంబంధమును శక్తి అని చెప్పుదురు. ఈ ముఖ్యార్థమునకు ఎప్పుడు విరోధమువచ్చునట్లున్నచో ఆ అర్థమును త్యజించి ఆ ముఖ్యార్థసంబంధమైన ఇతరార్థమును చెప్పవచ్చును. అట్లు ఎట్టి విరోధమును రానప్పుడు ముఖ్యార్థమును త్యజించుట దోషమే అగును. 'గంగాయాం ఘోషః' (గంగయందు గొల్లపల్లె) అను వాక్యమునందు నదిలో గొల్లపల్లె ఉండుట అసంగతముగనుక ముఖ్యార్థమైన నది అనుదానికి విరోధము కలుగును. ఆ విరోధమును పరిహరించుటకు గంగ అను పదమునందున్న నది అను ముఖ్యార్థమును త్యజించి, ఆ నదితో సంబంధమున్న తీరమును అది చెప్పుచున్నదని చెప్పుచున్నాము. విరోధము రానిచో ఆ ముఖ్యార్థమును విడచుట దోషమేయగును. ప్రకృతమున ముఖ్యార్థమునకు ఎట్టిదోషమును లేదుగనుక దానిని త్యజించుట దోషమని శ్రీభాష్యకారుల తాత్పర్యము. ఈ ముఖ్యార్థపరిత్యాగమును లక్షణ అని చెప్పుదురు.**

**ఐక్యే తాత్పర్యనిశ్చయా స్తు లక్షణాదోషః – ముఖ్యార్థమునకు విరోధము రాకుండ యున్నచో లక్షణ చెప్పుట దోషమే అనునది అద్వైతులును ఒప్పుకొనినదే. కాని ప్రకృతమున విరోధము వచ్చుచున్నది అనునదే వారియొక్క అభిప్రాయము. ఎట్లనగా– "జగత్తుకు కారణముగానుండుట ఒక ధర్మము, జీవునికి అన్తర్యామిగా నుండుట మరియొక ధర్మము. మొదటి ధర్మముతోకూడిన ధర్మి రెండవ ధర్మముతో నున్న ధర్మియేయని వేరువేరు విశేషణములతోనున్న ఆధర్మివస్తువులు రెండింటికిని ఐక్యమును చెప్పుట కుదరదుగదా! ధర్మిఒకటిగా ఉన్నను, వేరువేరు ధర్మములతో కూడినదిగా దానిని మనము గ్రహించుటచే అవి వేరువేరుగా తోచవలెనుయకనుక ఐక్యము చెప్పు తాత్పర్యమునకు అది విరోధించుననియే వారి వాదము. తత్త్వమసి**

**ర్వర్తతే అతో భూతవర్తమాన క్రియాద్వయసంబంధితయా ఐక్యప్రతిపాదన మవిరుద్ధమ్। దేశద్వయక్రియాద్వయకాలభేదేనపరిహృతః లక్షణాయామపి న ద్వయోరపి పదయో ర్లక్షణాసమాశ్రయణమ్, ఏకేనైవ లక్షితేన విరోధపరిహారాత్। లక్షణాభావ ఏవోక్తః, దేశాన్తరసంబంధితయా**

---

రెండును ఒకటే అని చెప్పుటయే వాక్యమునకు భావముగనుక ముఖ్యార్థమును విడచుటఅను లక్షణ ఇచ్చట దోషము కాదు. ఎట్లనగా - సోయం దేవదత్తః(ఆదేవదత్తుడే ఇతడు) అనునప్పుడు అది దోషము కాదు గదా! ఇందు తత్(అ) అనుశబ్దముచే మరియొకస్థలము మరియొక కాలము వీటితో సంబంధముకలిగియున్న మనుష్యుడు చెప్పబడును. ఇదమ్ (ఈ) అను శబ్దముచేత దగ్గరలోనున్నస్థలము వర్తమానకాలము వీటితో సంబంధ మున్న మనుష్యుడు చెప్పబడును. ఆ శబ్దములు రెండింటికిని సామానాధి కరణ్యము చెప్పబడియుండుటచే ఆమనుష్యులకు ఐక్యము చెప్పబడినది.

---

అనువాక్యము ఐక్యమునుచెప్పుట తాత్పర్యముగా గ్రహించుటచేత ఆ తాత్పర్యమునకు తగిన అర్థమునే తత్ త్వమ్ అను పదములకు మనము గ్రహించవలెననియు, ఎట్టి విశేషణములును లేకనే బ్రహ్మము స్వరూపమునుమాత్రమే అవి చెప్పుచున్నవని చెప్పుటయే దానికి తగిన అర్థమనియు వారు చెప్పుదురు.

సోయం దేవదత్త ఇతి వత్- దానికి దృష్టాంతముగ సోయం దేవదత్తః అను వాక్యమును వారు ఉదహరించుదురు. ఆదేవదత్తుడే ఇతడు అని చెప్పునపుడు దేవదత్తుని స్వరూపమునకు మాత్రము ఐక్యమును చెప్పవచ్చునుగాని "పూర్వమొకచోట కనబడినాడు" అను విశేషణముతోనుండు దేవదత్తునికి "ఇప్పుడు ఇచ్చట కనబడుచున్నాడు" అను విశేషణముతోకూడిన దేవదత్తునికిని ఐక్యమును చెప్పుట సాధ్యము కాదు. కనుక అతడు, ఇతడు అను పదములకు లక్షణచెప్పి, అవి దేవదత్తుని స్వరూపమునుమాత్రము చెప్పుచున్నవని యనవలెను. ఇట్లే ప్రకృత మునను. ఇదియే అద్వైతులమతము.

నైతదేవమ్- ఈవాదమునకు శ్రీభాష్యకారులు పరిహారమును చెప్పు చున్నారు. దృష్టాంతమునందును లక్షణచెప్పనవసరములేదు. ఏవిరోధము వచ్చునని



**భూతస్యైవ అన్యదేశసంబంధితయావర్తమానత్వావిరోధాత్। ఏవమత్రాపి జగత్కారణభూతస్యైవ పరస్య బ్రహ్మణో జీవాన్తర్యామితయా జీవాత్మత్వమ్ విరుద్ధమితిప్రతిపాదితమ్। యథా భూతయోరేవ హి ద్వయోరైక్యం సామానాధికరణ్యేన ప్రతీయతే; తత్పరిత్యాగేన స్వరూపమాత్రైక్యం న**

---

కాని ఒకే కాలమందు ఒకనికే వేరువేరు స్థలములతో, వేర్వేరు కాలములతో సంబంధమును చెప్పుట అసంగతముగనుక రెండు పదములును ఆయా దేశకాలసంబంధమును త్యజించి వస్తుస్వరూపమునుమాత్రము చెప్పుననియు ఆ స్వరూపమునకే ఐక్యముచెప్పబడుచున్నదని మనము గ్రహించవలెను. అట్లే తత్త్వమసి అను వాక్యమునందును అని చెప్పవచ్చునా

---

అతిశంకచేయబడుచున్నదో, అది కాలభేదముచేత పరిహరించబడుచున్నది. ఒకే వస్తువునకు రెండుదేశములతోసంబంధము కాలభేదముచే విరుద్ధముకాదని స్పష్టము. అట్లే రెండుకాలముల సంబంధమును విరుద్ధముకాలేదు. వస్తువునకు క్షణికత్వమును మనమంగీకరించలేదు. ఈక్షణముననుండు వస్తువు తరువాతి క్షణమునలేదు అనిభావించువారుగదా ఒకేవస్తువునకు రెండుకాలముల సంబంధ ము విరుద్ధమనువారు! మనమెవ్వరమును అట్టిసిద్ధాంతమునుపాటించము గదా!

లక్షణాగంధో న విద్యతే- లక్షణయొక్క గంధముకూడ లేదు. అనగా రెండుపదములలో ఒకదానికి కూడ లక్షణచెప్పదలసిన అవసరమేలేదని భావము.

క్రియాద్వయ సంబంధో న విరుద్ధః- రెండు క్రియల సంబంధమును విరుద్ధము గాదు.క్రియల సంబంధమనగా స్థలమందుండుట ఒక క్రియ. ఒకవస్తువు పూర్వము ఒకచోటనుండి, తరువాత వేరొకస్థలమున ఉన్నది అనునప్పుడు ఆ వస్తువునకు రెండు క్రియలసంబంధము చెప్పబడుచున్నది. ఇట్లు చెప్పుటలో ఏమి విరోధమువచ్చును? రెండుక్రియల సంబంధము వేరువేరుకాలములగురించినది గనుక విరోధమునకవకాశమే లేదు.

లక్షణాయామపి- లక్షణచెప్పుట మాకు అనభిమతము. అట్లు లక్షణ చెప్పినను, రెండుపదములకు లక్షణచెప్పుటపెద్దదోషమనుటయే ఈవాక్యభావము.

ఏవమత్రాపి- దృష్టాంతమందు లక్షణచెప్పువరకు ముఖ్యార్థమునకు ఎట్టి

**సామానాధికరణ్యార్థః। భిన్నప్రవృత్తినిమిత్తానాం శబ్దానా మేకస్మిన్నర్థే వృత్తి స్సామానాధికరణ్యమితి హి తద్విదః। తథా భూతయోరేవైక్యం సంపాదిత మస్మాభిః। ఉపక్రమవిరోధ్యుపసంహారవాక్యతాత్పర్యనిశ్చయశ్చ న ఘటతే। ఉపక్రమే హి "తదైక్షత బహుస్యాం" ఇత్యాదినా సత్యసంకల్పత్వం జగదేక కారణమప్యుక్తమ్; తద్విరోధి చ అవిద్యాశ్రయత్వాది బ్రహ్మణః।**

**అపి చ అర్థభేద తత్సంసర్గవిశేషబోధనకృతపదవాక్యస్వరూపతా**

అన్నచో అది యుక్తముకాదు. సోయం దేవదత్తః అనుచోట లక్షణలేనేలేదు. ముఖ్యార్థములకు విరోధమేలేదుగనుక ఒకేవస్తువునకు భూతవర్తమానకాల ము లనుభేదముతో రెండు క్రియలతోసంబంధముండుట విరుద్ధముకాదే! దృష్టాంతమునందు మరియొక స్థలమందు ఉన్నది అనుట ఒక క్రియ, సమీపస్థలములోనుండుట మరియొక క్రియ. కాని వీటిలో మొదటిక్రియ భూతకాలక్రియ, రెండవది వర్తమానక్రియ. కనుక ఈ రెండుక్రియలతో సంబం ధముగలదిగా చెప్పి వస్తువులకు ఐక్యమును ప్రతిపాదించుటలో ఎట్టి విరోధ మును లేదు. రెండుస్థలముల సంబంధముచే ప్రసంగించు విరోధము వేరు వేరు కాలములలో ఆ సంబంధముకలిగెననుటచే పరహరింపబడినది. కనుక ఇచ్చట లక్షణయే లేదు. అట్లు లక్షణ చెప్పబడినను రెండు పదములకును లక్షణ చెప్పనవసరములేదు. ఒకపదమునకు లక్షణచెప్పుటతో విరోధము పరిహరించబడును. లక్షణయే లేదనునదియే మాచే చెప్పబడినది. భూతకాలమందు కలిగిన ఒకదేశసంబంధమునకు, వర్తమానమందు ఏర్పడు

**విరోధమునురాలేదని నిరూపించి, ప్రకృతముకూడ విరోధమునకు అవకాశములేదని నిరూపించుచున్నారు. తత్ (అది)అనుదానికి జగత్కారణమైన బ్రహ్మము ముఖ్యార్థమనుటకు ఎట్టి ఆక్షేపమును లేదు. కాని త్వమ్(నీవు) అనుటకు జీవాంతర్యామియైన బ్రహ్మము ఎట్లు ముఖ్యార్థమగును? అని ఒకశంకరావచ్చును. శరీరశరీరిభావముచేత దానిని ముఖ్యార్థముగా తీసుకొనవచ్చునని దానికి సమాధానము. ఈముఖ్యార్థమునకు ఎట్టి విరోధమును లేదు. జగత్కారణభూతమైన బ్రహ్మమునకును, జీవునకును ఐక్యము చెప్పుటలో తాత్పర్యముకూడ ఇదియే. ఈఅర్థమే**



**లబ్ధప్రమాణభావస్య శబ్దస్య నిర్విశేషవస్తుబోధనా సామర్థ్యాత్ నిర్విశేష వస్తుని శబ్దః ప్రమాణమ్। నిర్విశేష ఇత్యాదిశబ్దాస్తు కేన చిద్విశేషేణ విశిష్టతయా అవగతస్య వస్తునోవస్త్వన్తరావగత విశేషనిషేధకతయా**

మరియొకదేశసంబంధమునకును విరోధములేదుగదా! ఇట్లు ప్రకృతమునందును, జగత్కారణమైన పరబ్రహ్మమునకే, ఆబ్రహ్మము జీవునికి అంతర్యామిగా ఉన్నచో జీవాత్మత్వము చెప్పుట విరుద్ధముకాదని మాచే ప్రతిపాదింపబడుచున్నది. యథాభూతవిశేషణములతోనున్న రెండువస్తువుల ఐక్యమును సామానాధికరణ్యము చెప్పునేతప్ప ఆ విశేషణములనన్నింటిని

**"జీవాన్తర్యామితయా జీవాత్మత్వమవిరుద్ధమ్" అని శ్రీభాష్యకారులు ఇచ్చట వివరించినారు.**

**యథా భూతయోరేవ హి- అంతేకాక, తత్, త్వమ్ -ఈ రెండుపదముల చేతను కేవలము బ్రహ్మస్వరూపముమాత్రము గ్రహించబడుతోందని చెప్పితే రెండును పర్యాయపదములగునుగదా! అప్పుడు వాటిచే చెప్పబడు ఒకే వస్తువునకు ఐక్యము చెప్పటం వ్యర్థమే. ఐక్యము చెప్పుట ఎప్పుడు కుదురుననగానొక వస్తువుకు విశేషణాంశమందు భేదము వచ్చిఆ భేదముతో వస్తువుకూడ భిన్నమేమోనను శంక వచ్చినపుడు విశేషణాంశమున భేదమున్నను, విశేష్యములో ఎట్టి భేదమును లేదని ఐక్యముచెప్పుట కుదురును. అనగా వేరుగానుండుప్రవృత్తి నిమిత్తములను త్యజించి ఐక్యమునుచెప్పు ప్రయత్నము వ్యర్థమనితేలెను. ఇదియే సామానాధి కరణ్య లక్షణహానిరూపమైన దోషమని ఇచ్చట చెప్పుచున్నారు. యథాభూతయోః అన్నదానికి ఏ విశేషణములతో కూడిన అని అర్థము. తత్పరిత్యాగేన అనుదానికి ఆ విశేషణము లను పరిత్యజించి అని అర్థము. ప్రకృతమున విశేష్యమైన బ్రహ్మమునకు జగత్కారణ మగుట ఒక విశేషణము, జీవాన్తర్యామిగానుండుట మరియొక విశేషణము. ఈ విశేషణములు రెండును వేరువేరే. అట్లు వేర్వేరు విశేషణములతోన్న బ్రహ్మము ఒకటే అను ఐక్యమే ఇచ్చట చెప్పబడుచున్నది. ఇట్లు చెప్పుటయే సామానాధికరణ్య లక్షణమునకు తగియుండునని భావము.**

**భిన్నప్రవృత్తినిమిత్తానాం- ఈవాక్యము సామానాధికరణ్యలక్షణమును చెప్పుచున్నది. ఒకశబ్దము ఒకవస్తువును చెప్పుట ఈశబ్దమునకు ప్రవృత్తి అనిచెప్ప**

**బోధకాః, ఇతరథా తేషా మనవబోధకత్వమేవ, ప్రకృతిప్రత్యయరూపేణ పదస్యైవానేక విశేషగర్భితత్వాత్, అనేకపదార్థసంసర్గబోధకత్వాచ్చ**

---

త్యజించివస్తఉస్వరూపమునకు మాత్రము ఐక్యమును బోధించుట సామానాధికరణ్యమును చెప్పదు. సామానాధికరణ్యమునకు అర్థమును వేరువేరు ప్రవృత్తినిమిత్తములుగల శబ్దములకుగదా ఒకే వస్తువును చెప్పునపుడు సామానాధికరణ్యమును చెప్పుదురు! అట్టి సామానాధికరణ్యమే మాచే ఇచ్చట ప్రతిపాదింపబడుచున్నది.

ఉపక్రమ...బ్రహ్మణః- అంతేకాక ఆరంభమందు చెప్పబడిన

---

బడును అట్లు చెప్పుటకు ఈ శబ్దముచే చెప్పబడు వస్తువుయొక్క అసాధారణధర్మము కారణము. అది ప్రవృత్తినిమిత్తమని చెప్పబడును. ఆ కారణములు వేరువేరుగ నున్నచో ఆ శబ్దములు 'భిన్నప్రవృత్తినిమిత్తములు' అని చెప్పబడును. అట్టి రెండు శబ్దములు ఒకేవస్తువును అవగాహించియుండినచో ఆ శబ్దములకు సామానాధి కరణ్యము ఏర్పడునని లక్షణవాక్యమునకర్థము. నీలో ఘటః అనుచోట నీల అను శబ్దమునకు నీలరూపము ప్రవృత్తినిమిత్తము. ఘటః అనుశబ్దమునకు ఘటత్వము ప్రవృత్తినిమిత్తము. ఈనిమిత్తములురెండును భిన్నములు. అట్టి భిన్నములైన ప్రవృత్తి- నిమిత్తములతో ఆ శబ్దములు రెండును కుండ అను ఒకేవస్తువును చెప్పుచున్నందున ఆ శబ్దములకు సామానాధికరణ్యము చెప్పుచున్నాము. అట్లే తత్త్వమ్ అనుచోటకూడ.

ఉపక్రమ- ఇంతవరకును సామానాధికరణ్యలక్షణహాని సంభవించు చున్నదను దూషణముచెప్పబడినది. ఇప్పుడు, వేరొక దూషణమును సంగ్రహముగ ప్రస్తావించుచున్నారు. అది ఏమనగా- ఈ సద్విద్య ఉపక్రమములో బ్రహ్మమును సత్యసంకల్పత్వాది విశేషణములతోనున్నదిగా చెప్పి, ఉపసంహారములో ఆబ్రహ్మము అవిద్యకు ఆశ్రయమగుచున్నదని చెప్పుచున్నదని వివరణము చేసినచో అది ఆద్యంతములకు విరోధమగుననియే.

తదైక్షత- ఆ బ్రహ్మము సంకల్పించినది, దీనిచే దాని సత్యసంకల్పత్వము ప్రకటితమైనది. బహుస్యాం- అనేకములుగ అగుదును. దీనిచే జగదేకకారణత్వము చెప్పబడుచున్నది. అట్టి బ్రహ్మము నిర్విశేషచిన్మాత్రముగ నుండి సదసదని- ర్వచనీయముగా అనాద్యవిద్యచే కప్పబడి స్వరూపమునుగలదిగా భ్రమించి తనవిషయమున నానాత్వమును సంకల్పించుచున్నదని చెప్పుట సంగతమా?



**వాక్యస్య।**

**అథ స్యాత్, "నాస్మాభి ర్నిర్విశేష స్వయంప్రకాశే వస్తుని శబ్దః ప్రమాణమిత్యుచ్యతే, స్వతః సిద్ధస్య ప్రమాణానపేక్షత్వాత్; సర్వైః శబ్దై**

---

అర్థమునకు విరుద్ధముగా చివరను వచ్చు వాక్యములకు తాత్పర్యనిశ్చయము చేయుట కుదరదు. మొదట తదైక్షత బహుస్యాం'(అది సంకల్పించి 'నేను అనేకముగ అగుదునుగాక) మొదలైన వాక్యములచేబ్రహ్మమునకు సత్యసంకల్పత్వమును జగదేకకారణత్వమును చెప్పబడియున్నవి. "బ్రహ్మము అవిద్యకు ఆశ్రయముగనున్నది' అని చెప్పుట దానికి విరుద్ధమేగదా!

---

అసంగతముగనుక అట్లు అర్థముచెప్పుట దోషము అనియే ప్రకృతదూషణము.

ఇట్లు నిర్విశేషవస్తుసిద్ధికి నాలుగు దూషణములు చెప్పబడినవి. 1. ప్రకృతమును పరామర్శించు తత్ అను శబ్దముచే తెలియబడు గుణగణములు బాధింపబడుచున్నవి. 2. రెండుపదములకును లక్షణచెప్పు దోషము. 3. సామానా- ధికరణ్యలక్షణహాని, 4. ఉపక్రమవిరోధము.

అపిచ- ఇక నిర్విశేషముగ ఒక వస్తువున్నది అనుటకు ప్రమాణములేదు అని నిరూపించబడుచున్నది. ప్రమాణములలో ప్రత్యక్షము శబ్దము ప్రధానములు. అద్వైతులు నిర్విశేషవస్తుసిద్ధికి ప్రమాణమును నిరూపించుటలో ప్రత్యక్షప్రమాణము కంటె శబ్దప్రమాణమునకు ప్రాబల్యము చెప్పుదురు. ఆ కారణముచే ఆ శబ్దప్రమాణమును శ్రీభాష్యకారులు ఇచ్చట ముఖ్యంగా ప్రస్తావించుచున్నారు. అంతేకాక, శబ్దప్రమాణము బ్రహ్మమును సవిశేషముగనే అతిశయముతో బోధించుచున్నదని శ్రీభాష్యకారుల అభిప్రాయము.

ఇచ్చట చెయ్యబడు నిరూపణము ఈ క్రిందివిధముగానున్నది. శబ్దము అనునది పదరూపముగను, వాక్యరూపముగను నున్నది. పదత్వమనబడునది ప్రకృతిప్రత్యయముల చేరికచే ఏర్పడుచున్నది. ప్రకృతిప్రత్యయములకు అర్థభేద మున్నది గనుక వాటి యోగముచే ఏర్పడు పదము విశేషణములతోకూడిన అర్థమునే ప్రతిపాదించవలెను. ఇట్లు పదములే సవిశేషపదములైనచో అట్టి పదములచేరిక యైన వాక్యమునకు సవిశేషపరత్వమే ఉండునని చెప్పవలెనా? కనుక, పదవాక్యరూపమైయున్న శబ్దము నిర్విశేషవస్తువును సాధించుటలో ప్రమాణము కాలేదు.

**స్తదుపరాగవిశేషాః జ్ఞాతృత్వాదయః సర్వే నిరస్యన్తే, సర్వేషు విశేషేషు నివృత్తేషు వస్తుమాత్ర మనవచ్ఛిన్నమ్ స్వయంప్రకాశం స్వతేవావతిష్ఠతే" ఇతి। నైతదేవమ్। కేన శబ్దేన తద్వస్తునిర్దిశ్య తద్గతావిశేషా నిరస్యన్తే?**

అపి చ.. వాక్యస్య- పైగా, 'ఎట్టి విశేషమును లేక ఒక వస్తువున్నది' అని చెప్పుటకు శబ్దము ప్రమాణకానేరదు. ఎందువలననగా- శబ్దము అనునది పదము వాక్యము-వీటి స్వరూపముచే ప్రమాణమగుచున్నది. పదముల స్వరూపము(ప్రకృతిప్రత్యయములద్వారా)వేరువేరు అర్థములను బోధించి నందున ఏర్పడుచున్నది. వాక్యములస్వరూపము అట్టి అనేకపదముల అర్థములను ఒకటిగాచేరు విశేషమును బోధించుటచే కలుగుచున్నది. ఇటువంటి పదవాక్యస్వరూపముచే ప్రమాణమును పొందిన శబ్దము ఏవిధముగను నిర్విశేషమైనవస్తువును బోధించలేదుగనుక నిర్విశేషవస్తువును

**ప్రత్యుతః సవిశేషవస్తువునే సాతిశయముగా సాధించును.**

**అర్థభేదతత్సంసర్గవిశేషబోధనకృత పదవాక్యస్వరూపతాలబ్ధప్రమాణభావస్య - దీనిని ఈ క్రిందివిధముగ పదచ్ఛేదము చేయవలెను- అర్థభేదబోధనకృత పదస్వరూపతా లబ్ధప్రమాణభావస్య. అర్థసంసర్గవిశేషబోధనకృతవాక్యస్వరూపతా లబ్ధప్రమాణభావస్య. అర్థభేదబోధనవలన కలుగునది పదస్వరూపము. ఆ అర్థసంసర్గవిశేషబోధనచేత కలుగునది వాక్యస్వరూపము. ఆ విధమైన పదవాక్య రూపములచేతనే శబ్దమునకు బోధకత్వము కలుగుచున్నది. 'ప్రమాణభావః' అనగా బోధకత్వము.**

**సవిశేషము, నిర్విశేషము అనేవాటిలోనున్న విశేషశబ్దముయొక్క అర్థమును ఇచ్చట కొంత విచారిస్తే, నిర్విశేషమైన వస్తువు ప్రమాణశూన్యమని తెలుస్తుంది. తెల్లగానున్న వస్త్రము అన్నవాక్యంలో తెల్లదనము అనునది ధర్మము, వస్త్రము అనేది ధర్మి. ఇచ్చట తెల్లదనమనగా నలుపువస్త్రమునుండి ఈ వస్త్రమునకు వ్యావృత్తి చెప్పినందున అదివ్యావర్తకమైనది. అనగా, అదిఒకవిశేషమని చెప్పబడినది. ధర్మ ముచేత ధర్మిసవిశేషమగుటకు ఇది ఉదాహరణము. ధర్మిచే ధర్మమును సవిశేషమే అగును. వస్త్రమను ధర్మి, తననాశ్రయించియుండు శుక్లత్వమను ధర్మమును వేరొక వస్తువైన కాకితము మొదలైనవాటిని ఆశ్రయించియుండు శుక్లత్వమునుండి వ్యావృత్త**



**జ్ఞప్తిమాత్రశబ్దేన ఇతి చేన్న; సోపి సవిశేషమేవ వస్త్వవలంబతే,**

సాధించుటకు శబ్దము ప్రమాణమనిచెప్పుట సాధ్యముకాదు. నిర్విశేషము మొదలైన శబ్దములు కొన్ని విశేషములతోకూడియున్నదిగా చెప్పబడు ఒక వస్తువునకు మరియొకవస్తువులో కనబడు వేరు విశేషములు లేవు అనునది మాత్రము బోధించుచున్నవి. లేనిచో, వాటికి బోధకత్వమే సంభవించకపోవును.

---

**మగుటచే ఆ ధర్మియు వ్యావర్తక(అనగా విశేషము)మైనది. ఇట్లు ధర్మముచేత ధర్మి సవిశేషముగను, ధర్మిచేత ధర్మము సవిశేషముగను ఉన్నవి. ఒక్కొక్క పదార్థ మును మరియొకదానికి ధర్మముగానగుటయు ధర్మిగానగుటయు ఉండవలెనుగనుక సవిశేషముకాని వస్తువు(అనగా నిర్విశేషవస్తువు) ప్రమాణశూన్యమే అగును కదా!**

**నిర్విశేష ఇత్యాది శబ్దాస్తు- నిర్విశేషముగా ఒక వస్తువున్నది అనుటకు శబ్దము ప్రమాణముకాలేదు అని చెప్పవచ్చునా? 'నిర్విశేషమ్' అను శబ్దమే దానికి ప్రమాణముకాదా? అంటే, అది ప్రమాణంకాలేదనుచున్నారు. నిర్విశేషమ్ అంటే కొన్ని విశేషములులేనిది అని అర్థంచెప్పుటమే న్యాయం. ఎందుకనగా- నిర్విశేషమ్ అనుశబ్దము ఒకప్రత్యయముతోకూడినదిగను, వేరొకపదముతో చేరి యున్నదనిగదా చెప్పబడుతోంది? కనుక ఆ ప్రత్యయము ఆ వేరొకపదముతో చేరుటచేత ఏర్పడే విశేషములతో కూడినదనే దానికి అర్థంగాఉంటుందేతప్ప ఏవిధమైన విశేషము లేనిది అనేది దానిఅర్థంగా ఉండలేదు. కనుక నిర్విశేషము మొదలైన శబ్దములు కొన్ని విశేషములను మాత్రము నిషేధిస్తున్నది, సకలవిశేషములను నిషేధించ సాధ్యముగాదు అనియే మనము గ్రహించవలెను. అంతేకాక, వెనుక చెప్పినట్లు ధర్మము, ధర్మి, అన్నీ వ్యావర్తకములుగనుండవచ్చును గనుక నిర్విశేషశబ్దము సమస్తవిశేషనిషేధపరము అనిచెప్పు పక్షమున ధర్మిగానుండు బ్రహ్మముకూడ నిషిద్ధమైపోవునుగదా! (అనగా - నిర్విశేషము అనునది సమస్తవిశేషములను నిషేధించుచున్నది అన్నచో, సమస్తవ్యావర్తకములను నిషేధించుచున్నదిఅని చెప్పినట్లయ్యెను. బ్రహ్మముకూడ స్వేతరసమస్తవిశేషములను వ్యావర్తముగా చెప్పవలెను గనుక అదియును నిషేధింపబడినదే అవవలెను)**

**ఇతరథా తేషామనవబోధకత్వమేవ- నిర్విశేషమను శబ్దమునకును అటువంటి**

**ప్రకృతిప్రత్యయరూపేణ విశేషగర్భితత్వాత్ । "జ్ఞా అవబోధనే" ఇతి సకర్మకః సకర్తృకః క్రియావిశేషః క్రియాన్తరవ్యావర్తక స్వభావ విశేషశ్య ప్రకృత్యా అవగమ్యతే; ప్రత్యయేన లింగసంఖ్యాదయః। స్వతః సిద్ధావప్యేత**

---

ఎందువలననగా - సమస్తపదములకును ప్రకృతి, ప్రత్యయము - వీటిద్వారా ఎన్నో విశేషములను తెలియచేయుగుణము సంభవించుచున్నది గదా! సమస్తవాక్యములకును అనేక పదముల అర్థముల చేరికద్వారానే బోధనాశక్తి సంభవించుచున్నది గదా!

---

ఇతరశబ్దములకును వెనుక చెప్పినట్లు కొన్ని విశేషనిషేధపరముగా అర్థము చెప్పక, "ఎట్టి విశేషములు లేనది"అని అర్థముచెప్పినప్పుడు వాటిలో ఏ ఒక్కదానినికూడా చెప్పక ఉండుటయే సంభవించును. ఎందుచేతననగా – ప్రకృతి ప్రత్యయములతో కూడినపదములకు వాటియొక్క అర్థభేదముచేత ఏర్పడు విశేషములను బోధించకుండుట సాధ్యముకాదుగదా!

పదస్యైవ – పదమే అనేకవిశేఫగర్భితముగనుండుటచే, ఆ పదముల సంగార్థముచేత కలుగు వాక్యము విశేషగర్భితముగానుండునని చెప్పవలెనా? అనినదియే ఏవ అను అవధారణయొక్క భావము.

అథ స్యాత్– ఈవిధముగా నిర్విశేషవస్తువుకు నిష్ప్రమాణత్వమును నిరూపించి, "స్వయంప్రకాశమైయున్న వస్తువునకు ప్రమాణము అనునదే అనపేక్షితము గదా! ఆకారణముచేత వెనుక చేసిన నిరూపణము వ్యర్థము అని శంకించుచున్నారు. ఇచ్చుట పూర్వపక్షి చెప్పునదేమనగా – బ్రహ్మము స్వతస్సిద్ధమైన వస్తువు. కనుక దానిని సాధించుటకు ప్రమాణమొకటి అవసరమే లేదు. అట్లు చెప్పినచో బ్రహ్మమును సాధించు వేదాన్తశాస్త్రము వ్యర్థమగునేమోయన్నచో, అది వ్యర్థముకాదు. ఎందువలననగా– వేదాన్తశబ్దములన్నియు ఆ బ్రహ్మమువిషయమున ఆరోపించబడు విశేషములను నిరసించుటకు ఉపయోగించినందున ఆ వేదాన్తశాస్త్ర ప్రయోజనము అట్లు విశేషములన్నియు నిరసించబడినచో కేవలము నిర్విశేషముగను స్వయంప్రకాశముగను బ్రహ్మము ఎట్టి ప్రమాణమును అపేక్షించదు అనునదియే.



**త్స్వభావవిశేష విరహే సిద్ధిరేవ న స్యాత్ । అన్యసాధనస్వభావతయా హి జ్ఞప్తేః స్వతః సిద్ధిరుచ్యతే।**

---

అథ స్యాత్ ... ఉచ్యతే- నిర్విశేషమైన ఒక స్వయంప్రకాశవస్తువు ఉన్నది అనుటకు శబ్దము ప్రమాణమని మేము చెప్పుటలేదు. ఎందువలననగా- స్వయముగనే ప్రకాశించు ఒక వస్తువునకు ఎటువంటి ప్రమాణమును అపేక్షితము కాదు. అన్ని శబ్దములును నిర్దేశించబడు వస్తువుపై వాటిచే ఆరోపింపబడుచున్న జ్ఞాతృత్వము మొదలైన విశేషములన్నింటిని

---

తదుపరాగ విశేషాః– అనగా దానియందు ఆరోపించబడు విశేషములు అని అర్థము.

అనవచ్ఛిన్నమ్– ఎటువంటి అవచ్ఛేదమును లేకుండ, అనగా నిర్విశేషమై.

నైతదేవమ్– ఇచ్చుటనుండి, వెనుక చెప్పబడిన పూర్వపక్షములకు సమాధానము చెప్పబడుచున్నది. సమాధానమేమనగా – వేదాన్తశబ్దములన్నియు బ్రహ్మముపై ఆరోపింపబడు విశేషమును నిరసించునప్పుడు బ్రహ్మమును ఒక శబ్దముచే నిర్దేశించియే విశేషములను నిరసించవలెను. అట్లు నిర్దేశించకుండ సామాన్యముగ విశేషములను నిరసించ ప్రవర్తించినచో బ్రహ్మమును వెనుక ఉపపాదించబడిన ప్రకారము కూడ ఒక విశేషమేయగుటచేత అదియును నిరసితమేయగును. అది అనిష్టము. 'ఒక శబ్దముచేత నిర్దేశించియే విశేషములు నిషేధింపబడుచున్నవి. అని చెప్పు పక్షమున ఏ శబ్దముచే బ్రహ్మము నిర్దేశింపబడుచున్నదో, ఆ శబ్దముచే చెప్పబడు విశేషములు నిషిద్ధములుకానివిగనే యుండును. కనుక, బ్రహ్మమును ఎట్టి విశేషమును లేనిది అని చెప్పుటకు సాధ్యము కాదు. అంతేకాక, బ్రహ్మమునకు స్వయంప్రకాశత్వము, అది సవిశేషముగ ఉం డుటచేతనే కలగవలసిన ఏ వస్తువైనను, తన ప్రకాశముచేత స్వేతర వస్తువులకు వ్యవహారయోగ్యతను ఇచ్చుచున్నదో అది స్వయంప్రకాశమని చెప్పబడును. అట్లు ఇతరవస్తువుల వ్యవహారయోగ్యతకు కారణమైన స్వయంప్రకాశత్వమును గలవస్తువు విశేషములతో కూడినదిగనే ఉండవలెనుగదా! కనుక నిర్విశేషత్వమునకు స్వయంప్రకాశత్వము ఉపపన్నముకాలేదు. సవిశేషత్వమునకే అది ఉపపన్న మగును.

**అపి చ బ్రహ్మస్వరూపం కృత్స్నం సర్వదా స్వయమేవ ప్రకాశతే చేత్, న తస్మిన్నన్యధర్మాధ్యాసః సంభవతి। న హి రజ్జుస్వరూపేవ భాసమానే సర్పత్వాది రధ్యస్యతే' అత ఏవ హి భవద్భి రాచ్ఛాదికా అవిద్యా**

---

అడ్డుకొను చున్నవి, సమస్తవిశేషములును ఈవిధముగా నివర్తింపబడినచో కేవలము ఒక వస్తువు మాత్రము ఎట్టి విశేషములచేతను తెలియజేయబడకుండను స్వయంప్రకాశముగను ఎట్టి ఇతరప్రమాణమును చేరియుండక ఉండును గదా! అని చెప్పవచ్చునా అనిన అదియును కుదరదు. ఒక వస్తువునుండి విశేషములను అడ్డుకొనవలెనా? ఆ వస్తువును ఒక శబ్దముచే

---

**ఇదియే సమాధానము.**

**జ్ఞప్తిమాత్రశబ్దేన– బ్రహ్మమే అనేకశబ్దములచే నిర్దేశింపబడియున్నది. వాటిలో ఒకటైన జ్ఞప్తి(అనగా జ్ఞానము) అను శబ్దమును ఎత్తుకొని ఇచ్చట విషయము ఉపపాదనము చేయబడుచున్నది. ఈ శబ్దముయొక్క ప్రకృతికి అవబోధనము - తెలుసుకొనుట అనునది అర్థమగును. ఆ తెలుసుకొన్నది అనునది ఒక కర్తను, కర్మను, స్పృశించియుండు ఒక క్రియావిశేషమును తెలియచేయు చున్నది. అంతేకాక మరియొక క్రియనుండి వ్యావర్తింపచేయు స్వభావవిశేషమును కలిగియుండును. కనుక, ప్రకృతికిసంబంధించినంతవరకు ఆ శబ్దముచే నిర్దేశింపబడు వస్తువు సవిశేషముగనే ఉండవలెను అనునది నిశ్చితము. ఇట్లే ప్రత్యయము సంబంధించినంతవరకును. ప్రత్యయము లింగమును తెలియచేయును. ఏకవచనమా లేక బహువచనమా అనుదానిని తెలియచేయును. అవియును విశేషములే.**

**ప్రత్యయేన లింగసంఖ్యాదయః– జ్ఞప్తి అనునది ఒక జడమైన క్రియను చెప్పుటచే దానితో చేర్చబడు ప్రత్యయము ఏవిధమైన లింగమును బోధించుచున్నది అని ఒక అనుమానము రావచ్చును. నిజముగా జడమైన క్రియకు లింగమును చెప్పుట కుదరదు. కాని ఇచ్చట ఎత్తుకొనబడిన జ్ఞప్తి అను శబ్దమువలె దేవుడు, ఈశ్వరుడు, పురుషోత్తముడు ఇత్యాది శబ్దములును బ్రహ్మమును నిర్దేశించు శబ్దములుగా ఎత్తుకొనబడదగినవిగనుక, ప్రత్యయము లింగమును బోధించుచున్నది అని చెప్పుట**



**అభ్యుపగమ్యతే। తతశ్చ శాస్త్రీయనివర్తకజ్ఞానస్య బ్రహ్మణి తిరోహి తాంశో విషయః అన్యథా తస్య నివర్తకత్వం చ న స్యాత్ । అధిష్ఠానాతిరేకి రజ్జుత్వప్రకాశనేన హి సర్పత్వం బాధ్యతే। ఏకశ్చేద్విశేషో జ్ఞానమాత్రవస్తుని శబ్దేనాభిధీయతే, స చ బ్రహ్మవిశేషణం భవతీతి, సర్వశ్రుతిప్రతిపాదిత సర్వవిశేషణవిశిష్టం బ్రహ్మభవతి। అతః**

---

నిర్దేశించియే ఆ విశేషములను అడ్డుకొనవలెనుగదా! ప్రకృతమున బ్రహ్మమైన వస్తువు ఏ శబ్దముచేత నిర్దేశించబడి దానిలోనున్న విశేషములను అడ్డుకొనుదురు? కేవలము జ్ఞప్తి(జ్ఞానము) అన శబ్దముచేత అది నిర్దేశింపబడుచున్నదని చెప్పిన, ఆ శబ్దమును (వెనుక చెప్పినట్లు) తన ప్రకృతి ప్రత్యయము వీటిద్వారా విశేషములను తెలియజేయుటచేత విశేషముతో

---

**అనుపపన్నము కాదు.**

**స్వతస్సిద్ధావపి– స్వతస్సిద్ధిని చెప్పు విషయమందును.**

**ఏతత్స్వభావ విశేషవిరహే– వెనుక చెప్పబడినసకర్మకత్వము సకర్తృకత్వములను త్యజించినచో.**

**అన్యసాధనస్వభావతయా– అన్య అనగా వేరొక అర్థము. దాని సాధన స్వభావః అంటే దానిని వ్యవహారయోగ్యముగా చేయు స్వభావము. అటువంటి స్వభావముతోటే జ్ఞప్తికి స్వతస్సిద్ధి చెప్పబడుచున్నది! "స్వసంబంధాత్ అర్థాన్తరే తద్వ్యవహారహేతుత్తవం హి స్వయం ప్రకాశత్వానుమానహేతుః"**

**బ్రహ్మస్వరూపం... ఇట్లు స్వయంప్రకాశముగానుండు ఒక వస్తువు నిర్విశేషముగా నుండసాధ్యము కాదు అనుదానిని ఉపపాదించి, ఇప్పుడు 'వస్తువుయొక్క స్వరూపమును కప్పివేయు గుణమునుగల అవిద్యానివృత్తి ఉపపన్నముకాదు' అని నిరూపించుచున్నారు. 'బ్రహ్మము అనునది కేవలము జ్ఞానస్వరూపము, స్వయంప్రకాశము, నిర్విశేషము, అదియొక్కటియే యథార్థమైయున్నది. అవిద్యఅనబడు ఒక వస్తువు దానిని కప్పివేయుచున్నది. అట్లు కప్పబడియున్నదై ఆ బ్రహ్మము జగత్తు మొదలైన అనేకవస్తువులను చూచునదిగా భ్రమించుచున్నది. శాస్త్రముతో**

**ప్రామాణికానాం న కేనాపి ప్రకారేణ నిర్విశేషవస్తుసిద్ధిః।**

**నిర్వికల్పకప్రత్యక్షేపి సవిశేషమేవ వస్తు ప్రతీయతే; అన్యథా సవికల్పకే 'సోయం'ఇతి పూర్వావగతప్రకారవిశిష్టప్రత్యయానుపపత్తేః।**

కూడిన వస్తువును అవలంబించియే ఉండు జ్ఞప్తి అను పదము జ్ఞా అను ధానువునుండి నిష్పన్నము. ఆ ధాతువునకు బోధించుట అని అర్థము. కనుక దాని ప్రకృతి యొక్క అర్థముద్వారా ఒక కర్తతో కూడి ఒక కర్మతో కూడిన ఒక క్రియావిశేషమును, వేరొకక్రియను వ్యావర్తించు స్వభావవిశేషమును దానివలన బోధింపబడుచున్నది. దానిప్రత్యయముతో దాని లింగమును, వచనభేదమును చెప్పబడుచున్నవి. స్వయంప్రకాశత్వసిద్ధియును వెనుక చెప్పబడిన స్వభావ విశేషరాహిత్యమునకు కారణము కాలేదు. ఎందువలననగా- జ్ఞప్తికి స్వభావ విశేషము అనునది వేరొక అర్థమునకు సాధనముగనుండు స్వభావముచే కలుగుచున్నది గదా!

బ్రహ్మస్వరూపం...వస్తుసిద్ధిః- అంతేకాక, బ్రహ్మస్వరూపము సంపూర్ణముగ సర్వదా స్వయముగనే ప్రకాశించునది అనగా - ఆ బ్రహ్మస్వరూపమందువేరొకవస్తుధర్మాధ్యాసము సంభవించదు. రజ్జువుయొక్క

యథార్థమైన జ్ఞానము సంపాదింప బడినచో ఆ అవిద్యచే కలిగిన ఆచ్ఛాదనము నివర్తింపబడుచున్నది' అని అద్వైతుల సిద్ధాంతము. అటువంటి ఆచ్ఛాదనయొక్క నివృత్తి బ్రహ్మము సవిశేషముగానున్నచో మాత్రమే సంభవించుననియే ఇచ్చట చెయ్యబడు నిరూపణము. ఈ నిరూపణ ప్రక్రియ ఈ క్రిందివిధంగా ఉండును- కనబడే రజ్జువును చూచి సర్పమని భ్రమించినట్లుగానే జగత్తులో కనబడే అనేకవిధములైన వస్తువులు తోచటం! బ్రహ్మము ఎల్లప్పుడును ప్రకాశిస్తూండే పక్షంలో అటువంటి బ్రహ్మమునకకే స్థానము లేదుగనుక, ఈ ప్రప్చంలో కనబడే భ్రమని తెలియచేయటానికి మీరు అవిద్యను అంగీకరిస్తున్నారు. ఆ అవిద్యచేత బ్రహ్మము కప్పబడినప్పుడు ఆ బ్రహ్మము పూర్తిగాకప్పబడుచున్నదా? లేక ఒక అంశంమాత్రమే కప్పబడినదా? ప్రకాశమును మాత్రమే స్వరూపముగాగల బ్రహ్మము పూర్ణముగా కప్పబడినప్పుడుతన ప్రకాశము పూర్తిగా పోగొట్టుకొనుచున్నదన్నచో, ఆ బ్రహ్మమే



లేకపోవలసివచ్చును. ఒక అంశంమాత్రమే కప్పబడిందన్నపుడు నిరంశంగానూ, నిర్విశేషంగాను ప్రకాశమాత్రంగానున్న వస్తువువిషయంలో రెండు ఆకారములు ఏర్పడసాధ్యము కకాదుగదా! కనుక అది అసంగతమే అగును. అటువంటి వస్తువులలో ఒక అంశంలో కప్పబడటం, ఒక అంశంలో ప్రకాశమూ కనబడుతున్నాయి అని చెప్పటం అసంగతముకాదా? అందుచేత బ్రహ్మము కావాలి అంటే, అవిద్యకావాలి అంటే, అవిద్యానివృత్తికూడా కావాలి అంటేనూబ్రహ్మమును నిర్విశేషమని ఒప్పుకొనకూడనే కూడదు.

అధ్యాసః- ఒక వస్తువు పేరుమీద మరియొక వస్తువుయొక్క ధర్మమును ఆరోపించుట అధ్యాసము అని చెప్పబడుతుంది. ఇదివరకే రజతాన్ని చూచినవాడు ముత్యపు చిప్పని చూచి వెండికి ముత్యపుచిప్పకీ ఉన్న కొన్నిసాదృశ్యాలని బట్టి ఇప్పుడు చూడబడిన ముత్యపుచిప్పమీద రజతలక్షణాలని ఆరోపించితే అప్పుడు అతడు రజతత్వమును ముత్యపుచిప్పపైఅధ్యసించుచున్నాడని చెప్పవచ్చును. శుక్తి (ముత్యపు చిప్ప) ఇక్కడ అధికరణము, రజతము అవభాసింపబడుచున్నది అని అర్థము. ఆ అర్థానికి ఆ అధికరణం అయోగ్యము, ఇటువంటి సందర్భములలో అధ్యాసము చేయబడుతోంది అని చెప్పుదురు.

న హి రజ్జుస్వరూపే.....- ఇటువంటి అధ్యాసములు ఏర్పడటానికి అధికరణముయొక్క పూర్ణప్రకాశము ఆటంకమగును. అధికరణము ఎక్కడ బాగుగా ప్రకాశించుటలేదో అక్కడనే అధ్యాసముండును. బ్రహ్మమను అధికరణమునందు మిథ్యారూపమైనప్రపంచముఅధ్యసించబడుచున్నది అనినచోబ్రహ్మము సంపూర్ణముగా ప్రకాశించుటలేదుఅని చెప్పినట్టైనది. ఇది రజ్జువు అని ఒకనికి బాగుగా ప్రకాశము కలిగినచోసర్పభావమును దానిపై అతడు అధ్యసించలేదుగదా!

అత ఏవ.... - ఆ కారణముచేతనే (అధ్యాసమును ఎధించుటకొరకు) అవిద్య అను ఒకటి ఉన్నదనియు, అది బ్రహ్మముయొక్క ప్రకాశమును కప్పివేయుచున్నదనియు అద్వైతులు చెప్పుచున్నారు.

అన్యథా తస్య నివర్తకత్వం న స్యాత్- ఆచ్ఛాదింపబడి అజ్ఞాతమై ఒకటి యున్నచోగదా! ఆచ్ఛాదనమునుతొలగించు శాస్త్రజన్యజ్ఞానమునకు నివర్తకత్వమును మనము చెప్పవచ్చును. ఆచ్ఛాధ్యమే లేనిచో నివర్తకత్వమెట్లు కలుగును?

**వస్తుసంస్థానవిశేషరూపత్వాత్ గోత్వాదేః, నిర్వికల్పకదశాయామపి ససంస్థానమేవ వస్తు "ఇత్థమ్" ఇతి ప్రతీయతే। ద్వితీయాది ప్రత్యయేషు తస్యైవ సంస్థానవిశేషస్య అనేకవస్తునిష్ఠతామాత్రం ప్రతీయతే; సంస్థాన**

స్వరూపము బాగుగాప్రకాశించుచుండగా సర్పముయొక్క ధర్మము మొదలైనవి అందు అధ్యసింపబడలేవుగదా!ఆకారణముచేనే మీరు వస్తుస్వరూపమును కప్పివేయు స్వభావముగల అవిద్య అను ఒక పదార్థమును ఒప్పుకొనుచున్నారు. కనుక, శాస్త్రముచే కలిగినదియు, వస్తుస్వరూపముయొక్క రూపముతో నివర్తించునదియునగు జ్ఞానమునకు ఏది విషయమగుచున్నదనగా, ఆ అవిద్యచే ఆచ్ఛాదితమైన బ్రహ్మముయొక్క అంశము ఆచ్ఛాదితమగుచున్నదనియు, ఒప్పుకొనకపోయినచో, శాస్త్రజన్యజ్ఞానమునకు ఆచ్ఛాదనము తొలగింపబడుటయే సంభవించక పోవును. అధిష్ఠానమైన రజ్జువులోనుండు రజ్జుత్వము ప్రకాశించినచోగదా సర్పమను భ్రమ తొలగును!

**అధిష్ఠానాతిరేకి రజ్జుత్వప్రకాశనేన**– అధిష్ఠానము ఇచ్చట రజ్జువు. దాని స్వభావమైన రజ్జుత్వము ప్రకాశించినచో సర్పత్వము బాధితమగును. సర్పత్వము బాధింపబడకుండనున్నచో రజ్జుత్వము ప్రకాశించలేదని అనుమానము. అట్లే, ప్రపంచత్వము బాధింపబడకున్నంతవరకు బ్రహ్మత్వము ఒకఅంశమందు ప్రకాశించకుండయుండవలెను.

**ఏకశ్చేద్విశేషః....**– అట్లు బ్రహ్మములోని ఒక అంశము ప్రకాశించకుండ ఉండునని ఒప్పుకొనినచో బ్రహ్మము అంశముతోకూడినది, అనగా సవిశేషము అని అంగీకరించుటయే. ఆవిశేషముయొక్క ప్రకాశముచే అధ్యాసము నివర్తింపబడి ఆ విశేషముకేవలము ఉపలక్షణముగమాత్రముకాక, విశేషణమనియే అంగీకరించబడినది.

**ప్రామాణికానాం**– ప్రమాణశరణులై యున్నచో బ్రహ్మమునకు నిర్విశేషత్వము చెప్పుట సాధ్యమేకాదు.

**నిర్వికల్పకప్రత్యక్షేపి**–నిర్విశేషవస్తువునకు ప్రమాణము లేదని నిరూపింపనారంభించి, శబ్దప్రమాణముయలేదని ఇంతవరకును నిరూపించి పూర్తిచేసిరి. ఇక



**రూపప్రకారాప్యస్య పదార్థస్య అనేకవస్తునిష్ఠతయా అనేకవస్తువిశేషణత్వం ద్వితీయాదిప్రత్యయావగమ్యమితి ద్వితీయాది ప్రత్యయాః సవికల్పకా ఇత్యుచ్యన్తే।**

**అత ఏవ ఏకస్య పదార్థస్య భిన్నాభిన్నరూపేణ ద్వ్యాత్మకత్వం**

కేవలము జ్ఞానముగానుండు బ్రహ్మయందు ఒక విశేషము శబ్దముచే చెప్పబడుచున్నది(అనగా ఆచ్ఛాదింపబడదగిన ఇక అంశమున్నది అని ఒప్పుకొనినచో అది బ్రహ్మమునకు ఒక విశేషణమగునుగనుక, బ్రహ్మము, అన్ని శ్రుతులచేతను ప్రతిపాదింపబడు సమస్తవిశేషణములతోనున్నదని

దానికి ప్రత్యక్షప్రమాణమును లేదని నిరూపింపనారంభించుచున్నారు. బౌద్ధులు మొదలైనకొంతమంది ప్రత్యక్షమందు నిర్వికల్పకప్రత్యక్షమని ఒకటి ఉన్నదనియు, అది ఏవిశేషమును లేకనే నుండు ఒకవస్తువును విషయముగా గలదని చెప్పుదురు. అది యథార్థమే అయినపక్షమున నిర్విశేషవస్తుసిద్ధి, దానివలన కలుగుననుటలో ఆక్షేపము లేదు కాని శ్రీభాష్యకారులు అది యథార్థముకాదు, యుక్తికిని విరుద్ధము అని ఉపపాదించి నిర్వికల్పకదశయందును సవిశేషముగనే వస్తువుండును అని ఇచ్చట నిరూపించుచున్నారు.

**ప్రత్యక్షమనగా**– దివ్యములుకాని కన్నుచెవి ముక్కు మొదలైన బాహ్యేంద్రియ వ్యాపారముచే కలుగు యథార్థజ్ఞానము. ఈ ప్రత్యక్షమును నిర్వికల్పకమనియు, సవికల్పకమనియు రెండువిధములుగా నుండును ఒక వస్తువును మనము మన ఇంద్రియములతో మొట్టమొదట గ్రహించుటలో మనకు ఎట్టి జ్ఞానము కలుగుచున్నదో దానిని నిర్వికల్పకమనియు, ఆవిధముగా ఒక వస్తువును గ్రహించినతరువాత మరల ఆ జాతికిచెందిన ఇతరవస్తువులను ఇదివరకే కలిగిన సంస్కారముచే గ్రహించునపుడు కలుగు జ్ఞానమును సవికల్పకమనియు చెప్పుదురు. మొట్టమొదట ఒకడు ఒక పశువును చూచినచో, అప్పుడు అతడికి ఆ పశువును గురించి కలిగిన జ్ఞానము నిర్వికల్పకము. తరువాత మరికొన్ని పశువులను చూచినప్పుడు అతడికి వాటిని గురించి కలుగు జ్ఞానము సవికల్పకము. మొదట 'పశువు ఒకవిధమైన ఏర్పాటును కలిగియున్నది' అను జ్ఞానము మాత్రము కలుగును. తరువాత వేరు పశువులను చూచినప్పుడు 'పూర్వము నేను చూచిన వస్తువులో ఎట్టి ఏర్పాటు కనబడినదో

అట్టి ఏర్పాటే వీటియందును కనబడుచున్నది.’ అను జ్ఞానమును కలుగుచున్నది. దీనినే అనువృత్తి అనుదురు. అనగా నిర్వికల్పక దశలో కలుగు జ్ఞానము సవికల్పకమందు ప్రతిసంధానము చెయ్యబడుచున్నదిఅని చెప్పుదురు. రెండుదశలయందును అసాధారణమైన ఒక ఏర్పాటుతోకూడినదిగా పశువు అను దానిగురించిన జ్ఞానమేర్పడుటయందును, సవికల్పకదశయందు అట్టి ఏర్పాటు వేరువస్తువులయందును అనువర్తించుచున్నది’ అను జ్ఞానము అధికముగా ఏర్పడుచున్నది. నిర్వికల్పకదశయందు ఆ అనువృత్తి లేదు అనియే దీని తాత్పర్యము. ఈ అర్థమును శ్రీభాష్యమందు ఇట్లు వివరించబడియున్నది – “నిర్వికల్పకం ఏక జాతీయద్రవ్యేషు ప్రథమపిణ్డగ్రహణమ్, ద్వితీయాది పిణ్డగ్రహణం, సవికల్పకమిత్యుచ్యతే। తత్ర ప్రథమపిణ్డగ్రహణే గోత్వాదే రనువృత్తాకారతా న ప్రతీయతే, ద్వితీయాది పిణ్డగ్రహణేష్వేవ అనువృత్తి ప్రతీతిః”

నిర్వికల్పమునకు సవికల్పకమునకు మధ్యనున్న వైషమ్యము ఇట్లుండగా, దీనిని తెలియకనే బౌద్ధులు మొదలైనవారు కొంతమంది నిర్వికల్పకమనునది మొట్టమొదట ఒక వస్తువును చూడగనే కలుగు జ్ఞానము గనుక, అది ఎట్టి విశేషమును లేనివస్తువును విషయముగా గలదనియు, సవికల్పకదశయందు కలుగు జ్ఞానము అనేకవస్తువులను చూచినతరువాత కలుగుటచేత అది ఆ వస్తువులకు గలవిశేషముతోనే స్ఫురించుచున్నదనియు భావించి “నిర్వికల్పక ప్రత్యక్షమందు నిర్విశేషవస్తుసిద్ధి కలుగుచున్నదని వాదించుదురు. ‘అది సరియైన వాదముకాదు, నిర్వికల్పకదశయందును విశేషములతోనే వస్తువులు కనబడును’ అనియే ఇచ్చట నిరూపించబడుచున్నది.

ఆ నిరూపణము ఏమనగా – ఒక వస్తువును చూచునప్పుడు, అట్లు చూచుట మొదటిసారిగనున్నను, ‘ఈవస్తువు ఇటువంటిది’ అనియే దాని ఆకారము తోచును. పశువును తరువాత ఎప్పుడు చూచినను అది సాస్న మొదలైనవాటితో నుండునది అనియే తోచునుగదా! అట్లు ఒక విశేషముతోనుండక తోచుటయే కలుగదుగనుక, అన్ని ప్రత్యక్షములును సవిశేషములే. అంతేకాక, మనము ఒక జాతికి చెందిన ఒక వ్యక్తిని ఒకప్పుడు చూచి, పిదప వేరొక కాలమున ఆజాతికి చెందినవేరొక వ్యక్తిని చూచినచో అప్పుడు ‘పూర్వము మనచే చూడబడిన వ్యక్తియొక్క



ఏర్పాటునకు సదృశమైన ఏర్పాటులోనున్నదిగా ఈ వ్యక్తి కనబడుచున్నాడు అని తోచుట అనుభవసిద్ధము. అది అట్లు విశదముగానున్నచో ఆ సన్నిధాన సాదృశ్యము ఇప్పుడు తోచుటకు ప్రథమదర్శనమందును ఆ సన్నిధానమే(ఏర్పాటే) తోచుటకు ప్రథమదర్శనమునందును ఆ ఏర్పాటే తోచవలెనుగదా! ఈకారణముచేతకూడ నిర్వికల్పకప్రత్యక్షముకూడ సవిశేషముగనే తోచవలెను. అట్లు రెండు దశలలోను సవిశేషముగనే తోచినపుడు రెండు దశలయందును వైషమ్యమేమి? అని ప్రశ్నించినచో విశేషముయొక్క అనువృత్తియొక్క ప్రతీతి సవికల్పకమునకున్నది, నిర్వికల్పమునకు ఆ అనువృత్తియొక్క ప్రతీతి లేదని దానికి సమాధానము. పశువును చూచునప్పుడు గోత్వము (పశువుయొక్క సన్నిధానము) అను విశేషముకూడ తోచును. కాని ప్రథమగోదర్శనమున ఆ గోత్వమునకు అనువృత్తి కనబడదుగదా! రెండవ గోదర్శనమందు ఆ అనువృత్తి తోచును అనియే వాటిలోనున్న పరస్పరవైషమ్యము. గోత్వమనగానేమి? జాతి. “సాస్నాదివస్తుసంస్థానరూపగోత్వాదే రనువృత్తిః న ప్రథమపిణ్డగ్రహణే గృహ్యత ఇతి ప్రథమపిణ్డగ్రహణస్య నిర్వికల్పకత్వం, న పునః సంస్థానరూప జాత్యాదే రగ్రహణాత్” అని శ్రీభాష్యపఙ్క్తి.

అంతేకాదు, ఒకనికి ఒకసారి పశువుయొక్క గ్రహణమేర్పడుటలోకూడ ఏదో ఒక కారణముచేత ఆ సంస్కారము మలినమై యుండునప్పుడు, మరియొక సారి అతడికి దాని గ్రహణమువచ్చినప్పుడు పూర్వము గ్రహించిన జాతియొక్క అనువృత్తి సంభవించదుగనుక, రెండవసారి కలుగు ప్రత్యక్షముకూడ అతడివిషయమున నిర్వికల్పముగనే ఉండును. అందుచే ప్రథమపిణ్డగ్రహణము నిర్వికల్పకము, ద్వితీయాది పిండగ్రహణము సవికల్పకము అని చెప్పుటకంటె, అనువృత్తిధర్మవిశిష్టముగానుండునది సవికల్పకమనియు, అది లేకుండనుండునది నిర్వికల్పకమనియు వాటికి వైషమ్యమునుచెప్పుట యుక్తముగానుండును. దీనినే శ్రీవేదాంతదేశికులుగూడ తమ న్యాయపరిశుద్ధియందు ‘‘నిర్వికల్పకమేకజాతీయ ద్రవ్యేషు ప్రథమపిణ్డగ్రహణమ్”ఇత్యాదిభాష్యస్తు ఉదాహరణపరంయోజ్యమ్”అని అనుగ్రహించి, “అతఏవ హి శ్రీవిష్ణుచిత్తైరుక్తం‘ సంస్కారోద్బోధసహకృతేంద్రియ జన్యం జ్ఞానం సవికల్పకమ్” అని పూర్వాచార్యులఅభిమతమును తెలిపిరి. నిర్వికల్ప క సవికల్పకములకు వైషమ్యము ఏదైనను రెండుచోట్లను సవిశేషముగనే గ్రహణము

**విరుద్ధం ప్రత్యక్తమ్। సంస్థానస్య సంస్థానినః ప్రకారతయా పదార్థా-న్తరత్వమ్; ప్రకారత్వాదేవ పృథక్సిద్ధ్యనర్హత్వం పృథగనుపలంభశ్చేతి న ద్వ్యాత్మకత్వసిద్ధిః।**

**అపి చ నిర్విశేషవస్తువాదినా స్వయంప్రకాశే వస్తుని తదుపరాగ విశేషాః శబ్దైః సర్వై ర్నిరస్యన్త ఇతి వదతా 'కే తే శబ్దా నిషేధకాః?' ఇతి**

తేలినది. కనుక, ప్రమాణమునకు కట్టుబడువారందరును 'నిర్విశేషవస్తువు ఏవిధముగను సాధింపబడదు అని అంగీకరించి తీరవలెను.

నిర్వికల్పక...ఉచ్యతే- నిర్వికల్పకప్రత్యక్షమందును ప్రతివస్తువును సవిశేషముగనే ఉన్నది. అట్లు ఉండకపోయినచో సవికల్పకప్రత్యక్షమందు 'అదియే ఇది' అని ఇతఃపూర్వమే మనకు తెలిసిన ఒకసంస్థానముతో నున్నదిగా తోచుట అనుపపన్నమగును. గోత్వము ఇత్యాదులు వస్తుసంస్థానరూపములే. ఇది ఇటువంటిది అని ఆయా సంస్థానములతోనున్నవిగా ప్రతివస్తువును నిర్వికల్పకదశలోకూడ కనబడుటచే ఆ దశలోకూడ గోత్వము మొదలైనవి

సంభవించునని సిద్ధమే గదా! కనుక, బౌద్ధులచెప్పు వాదమునకు స్థానమే లేదు.

గోత్వాదేః- గోత్వము(గోవుయొక్క సంస్థానము) అనునది జాతి. అది, గోవుయొక్క గ్రహణము సంభవించునపుడు కలుగుచున్నది. ఈ జాతి మొదటిపిండగ్రహణమందును కనబడును, రెండవ మొదలైన పిండగ్రహణముయందును కనబడును. కాని రెండవ గ్రహణమందు అనువృత్తియొక్క ప్రతీతి అధికమైన అంశము. దీనివలన జాతి వేరు, అనువృత్తి వేరు అని మనము తెలుసుకొనవలెను.

అనేకవస్తునిష్ఠతా - ఎన్నో వస్తువులలోనుండు స్వభావము. అనగా- ఆయావస్తువుల సంస్థానముతో సాదృశ్యమని చెప్పబడినది.

అత ఏవ- ప్రసక్తానుప్రసక్తముగ ప్రత్యక్షమగుటచేత భేదాభేదమతమును నిరసించుచున్నారు. నిర్వికల్పకదశయందును సవిశేషముగనేయుండుననియే ఆ భేదాభేదమతమునకును బాధకమగుచున్నదిగనుక, దానికి ఇచ్చట ప్రసక్తి వచ్చుచున్నది.

ఈ భేదాభేదమతము భాస్కర, యాదవప్రకాశమతస్థులవద్ద కనబదు చున్నది. అద్వైతులైన శంకరమతస్థుల మతము అభేదమతము. విశిష్టాద్వైతులైన శ్రీవైష్ణవుల



**వక్తవ్యమ్। " వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యమ్" ఇతి వికారనామధేయయో ర్వాచారంభణమాత్రత్వాత్ యత్త్ర**

కనబడుచున్నవి అనియేచెప్పవలెను. (కనుక నిర్వికల్పకమును సవిశేషమే అగును). రెండవదానితో మొదలగు ప్రత్యయములలో ఆసంస్థానసాదృశ్యము ఎన్నో వస్తువులయందు వరుసగా నుండుటమాత్రము తెలియవచ్చును, అట్లు ఆ సంస్థానము అనేకవస్తువులకు విశేషణముగానున్నదని రెండవదానితో

మతము భేదమతము. యాదవప్రకాశమతమునకును, భాస్కరమతమునకును వైషమ్యము ఏమనగా- భాస్కరీయులకు అచిద్వస్తువునకును బ్రహ్మమునకును భేదము, అభేదము రెండును ఉన్నవి. కాని అవి స్వాభావికములు. చిద్వస్తువునకును బ్రహ్మమునకును భేదము లభేదము రెండును ఉండుటలో అభేదముమాత్రము స్వాభావికము, భేదము స్వాభావికముకాదు. కేవలము ఔపాధికము. అని చెప్పబడుచున్నది. యాదవమతమేమనగా - అచిద్వస్తువునకును బ్రహ్మమునకును భేదము అభేదము రెండును స్వాభావికములే, ఔపాధికభేదమను నదియే లేదు అనియే. (20,21పుటలు చూడుదు). కనుక, ఈ రెండు మతస్థులును భేదాభేదమతస్థులు.

ఇచ్చట శ్రీభాష్యకారులు చేసిన ఉపపాదనమును అర్థము చేసికొనుటకు యాదవప్రకాశులంగీకరించిన ఈ భేదాభేదమతసిద్ధాంతజ్ఞానము చాల అవసరము. కనుక దానిని సంగ్రహముగ ఇచ్చట ప్రస్తావించుకొందము. లోకములో అన్ని వస్తువులును వాటివాటి ప్రతీతులకు అనుగుణముగనే వ్యవస్థను పొందుచున్నవి. కనుక, వస్తువులు భిన్నాభిన్నములుగ తెలియబడునన్నపుడు వాటికి భేదాభేద రూపమైన వ్యవస్థ ఉండుననియే అంగీకరించవలెను. వస్తువులు భిన్నములుగను, అభిన్నములుగను తెలియుచున్నవని అనుభవసిద్ధము. గోవులు, అశ్వములకంటె వేరైనవి. కాని గోవును అశ్వమును మృగజాతికి చెందినవే అను కారణముచేత అవి రెండును అభిన్నములని చెప్పవచ్చునుగనుక అశ్వమునకును గోవునకును భేదాభేదమున్నది. మృత్తు వేరు, దానితో చేయబడిన ఘటము వేరు. కాని ఘటమునకు కారణము మృత్తేగనుక కారణమును తలంచినపుడు ఆరెండును అభిన్నములనియే వ్యవహరించవచ్చును. ఇట్లు అన్నివస్తువులును కారణముచేతను, జాతిచేతను అభిన్నములుగను భిన్నములుగను మనకు తోచును. ఇట్లు భిన్నము, అభిన్నము,

ఈ రెండురూపములుగా కనబడని వస్తువే లోకములో లేదుగనుక అన్నివస్తువులును భిన్నాభిన్నములనియే చెప్పవలెను.

ఈ భేదరూపము అభేదరూపము రెండును పరస్పరము విరుద్ధములుగనుక వీటిని ఒకే వస్తువులో ఒకే కాలమందు ఎట్లు ఉండగలవు? అన్నచో, అట్లు రెండును ఉన్నట్లుగా మనకు కలుగు ప్రతీతియే దానికి ఆధారము. అట్లు విరుద్ధమైన ఆకారములు ఒకేవస్తువులో ఉండలేవు అనుటకు మన అనుభవమేగదా కారణమని చెప్పబడుచున్నది! అట్టి ప్రతీతియే అవి రెండును అట్లు పరస్పరవిరుద్ధములుగా కాక ఒకే వస్తువులో ఉండవచ్చును అనుటకు కారణమగుచున్నది.

ఇట్లు పిండములకును పరస్పరభేదాభేదములను ఉపపాదించి వారు జాతికి వ్యక్తికి కారణమునకు కార్యమునకు కూడ పరస్పరముభేదాభేదముండునని చెప్పుదురు. వీటికి పరస్పరము భేదము వ్యక్తము. కొంచెమాలోచించినచో అభేదము కూడ తెలియును. ఈ ఘటము మట్టి, ఈ కిరీటము స్వర్ణము, అనిగదా ప్రతీతి. మట్టి కుండ అనిగాని, బంగారపు కిరీటము అనిగాని ప్రతీతి కలుగలేదే. ఇట్లు జాతివ్యక్తులకు సామానాధికరణ్యము చెప్పుటయే జాతి వ్యక్తి రెండును అభిన్నము లనుటకు ఒక కారణము. జాతిని వదలి వ్యక్తియొక్క ఉపలంభము సంభవించదు. ఎల్లప్పుడును అవిరెండును కలసియే కనబడును. వాటి అభేదమునకు ఇదికూడ ఒక కారణము. ఇంకను వ్యక్తులలో ఎంతభేదమున్నను జాతిని చెప్పు ఒకే శబ్దముచేత అన్నివ్యక్తులును గ్రహింపబడుచున్నవి. గోవు అనుశబ్దముచేత కొమ్మువిరిగిన గోవు, కొమ్ములులేని గోవు, అని అన్నిగోవులును చెప్పబడుచున్నవిగదా!అట్లే ఈ ఒకే శబ్దముచే అనువిద్ధమైన ప్రత్యయము, జాతివ్యక్తుల ఐక్యము తెలియుచున్నవి. నాల్గవకారణమొకటియున్నది. ప్రథమపిణ్డగ్రహణమందు జాతివ్యక్తులు రెంటికిని ఎట్టిభేదమునుయలేకనే ప్రత్యయముకూడ కలుగుచున్నదిగదా! అవి అభిన్నములుగ లేనిచో అట్టి ప్రత్యయము సంభవించునా?కనుక, అవి అభిన్నములే అనుటకు ఇదికూడ ఒక హేతువు. ఇట్లే వైదికార్థములలోకూడ భేదాభేదములుండునని వారి మతము. అచిద్వస్తువులును బ్రహ్మమును; చిద్వస్తువులు, బ్రహ్మమును; పరస్పరము భిన్నాభిన్నములేయగును. దీనికి శ్రుతివాక్యములే ప్రమాణము. ప్రతీతి ఇచ్చట ప్రమాణము కాదు.



**కారణతయోపలక్ష్యతే వస్తుమాత్రం తదేవ సత్యమన్యదస్యమితీయం శ్రుతిర్వదతీతి చేన్నైతదుపపద్యతే । ఏకస్మిన్ విజ్ఞాతే సర్వం విజ్ఞాతం**

---

మొదలగుప్రత్యయములందుమాత్రము ఆసంస్థానపు అనువృత్తిచే తెలియుచుండుటచే ద్వితీయాదిప్రత్యయములను సవికల్పములని చెప్పుచున్నాము.

అత ఏవ... సిద్ధి- కొందరు భేదాభేదమని ఒక మతమును చెప్పుదురు.

---

ఇట్లు వీరు చేయు ఉపపాదనములన్నింటిని దృష్టిలోనుంచుకొనియే ఇచ్చట "అత ఏవ"ఇత్యాదివాక్యమును అనుగ్రహించిరి. అత ఏవ– ఈ కారణముచేతనే. వెనుక నిర్వికల్పకప్రత్యక్షమునందును సవిశేషమనియే గ్రహింపబడుచున్నదని నిరూపించబడినది. ఆకారణముచేతనే భేదాభేదమతము ప్రత్యక్షమగుచున్నది అని తాత్పర్యము. విశేషణవిశేష్యభావము ఎప్పుడును భేదకమే. ప్రథమపిండగ్రహణ మందును సంస్థానముతోనే ప్రతీతి కలుగుటచే ప్రకారము,ప్రకారియు భిన్నములుగ గ్రహింపబడినట్లుగనే, జాతివ్యక్తులుకూడ భిన్నములుగనే గ్రహింపబడుచున్నవేగాని అభిన్నములుగ గ్రహింపబడలేదని వ్యక్తము.

భిన్నాభిన్నరూపేణ ద్వ్యాత్మకత్వం విరుద్ధమ్ – ఒక పదార్థమునకు ద్విరూపత్వము ఎప్పుడును విరుద్ధముకాదు. భిన్నాభిన్నరూపముగనుండునపుడు మాత్రము అది విరుద్ధమగును.

సంస్థానస్య– సాస్న(గంగడోలు) మొదలైన ఏర్పాటుయొక్క విశేషము, గోవునకు సంస్థానము. గోవు సంస్థాని. కనుక అది సంస్థానికంటె వేరైన పదార్థమే.

ప్రకారతయా– ప్రకారముగానుండుటసంస్థానము సంస్థానికంటె వేరైన పదార్థమనుటకు కారణము.

ప్రకారత్వాదేవ పృథక్సిద్ధ్యనర్హత్వమ్ పృథగనుపలంభశ్చ– జాతివ్యక్తులకు పరస్పరము అభేదముఉండుననుటకు నాలుగు హేతువులు ఉపపాదింపబడినవి గదా! ఆ నాలుగుహేతువులను ఈవాక్యముచేత పరిహరించుచున్నారు. వాటియందు మొదటిది సామానాధికరణ్యము. ఈకుండ మట్టి అనునపుడు విశేషణవిశేష్యముల కు సామానాధికరణ్యము చెప్పుట వాటియొక్క ఐక్యముచేతకాదు. కాని ఆ విశేషణము అపృథక్సిద్ధవిశేషణముగనుండుటచేత. ఏ విశేషణము విశేష్యమును విడచి వేరుగా నుండలేనిదో, అది అపృథక్సిద్ధవిశేషణము. జాతివ్యక్తులకును అట్టిసంబంధమే.

**భవతి' ఇతి ప్రతిజ్ఞాతే అన్యజ్ఞానేనాన్యజ్ఞానాసంభవం మన్వానస్య, 'ఏకమేవ వస్తు వికారాద్యవస్థావిశేషేణ పారమార్థికేనైవ**

---

వారు చెప్పునదేమనగా- ప్రతిపదార్థమును యరొక పదార్థముకంటె వేరైనదిగ ఉండును, వేరుకానిదిగకూడ ఉండుననియే. అనగా, ఒకే పదార్థమందు పరస్పరమువిరుద్ధములైన భిన్నాభిన్నరూపములుగల రెండాకారములుండునని చెప్పబడినది. ఈవాదముకూడ వెనుక చెప్పబడిన కారణముచేతనే నిరస్తమైనది. సంస్థానమనునది, అట్టి ఏర్పాటుగల వస్తువునకు ఒక ప్రకారము. కనుక ఆ వస్తువుకంటెను అది వేరైనపదార్థమే. అట్లు అది ప్రకారముగానుండు కారణము చేతనే వేరుగానుండుటకును వేరుగా గ్రహింపబడుటకును

---

'ప్రకారత్వాదేవ పృథక్సిద్ధ్యనర్హత్వమ్' అనుటచే ఇది వచ్చుచున్నది. ప్రకారత్వాదేవ అనగా నియతప్రకారత్వాదేవ అని అర్థము. రెండవహేతువు ఎల్లప్పుడును జాతి వ్యక్తులు కలసియే గ్రహింపబడును అనునది. ఇది అభేదమునకు హేతువుకానేరదు. 'కలసియే గ్రహింపబడుచున్నవి' అన్నదే భేదమును చూపుచున్నదిగదా! వస్తువొకటి గానున్నచో, చేర్చియేగ్రహింపబడుచున్నవని ఎట్లు చెప్పగలము? కనుక ఇది అభేద మునకు హేతువుకాజాలదు. కాని ప్రకారిప్రకారములకు ఉన్న సంబంధనియ మమునే ఇదిచూపును. ఈ సమాధానము 'ప్రకారత్వాదేవ పృథగనుపలంభః' అనుట నుండి వచ్చుచున్నది. మూడవ హేతువు 'ఏకశబ్దానువిద్ధ ప్రత్యయః' అనునది. ఈ ప్రత్యయము రెంటికిని ధర్మి ఒకటిగనుండుటచే కలుగునుతప్ప ధర్మ్యైక్యముచే కాదు. పశువు అనుటచే కొమ్మువిరిగిన పశువు, కొమ్ములులేని పశువు –ఇవన్నియు ప్రతీతికిలోనివేయైనచో, అది అన్నిపశువులును ఒకటే అని ఎట్లుచూపును? కొమ్ము విరిగినది, కొమ్ములులేనిది మొదలైనధర్మములు వేరైనవైనను ధర్మియైనపశువు ఒకటే అనిగదా ఇదితెలుపుచున్నది! ఇదియును ప్రకారత్వాదేవ అనుటచేతనే కలుగు చున్నది. నాలుగవహేతువైన 'ప్రథమపిణ్డగ్రహణే జాతివ్యక్త్యోరభేదేన ప్రతీతిః అనునది ఐక్యమును చూపలేదు. విశేషణవిశేష్యభావము భేదకము. ప్రథమపిణ్డ గ్రహణమందు ఇది ఇటువంటిది అని ప్రతీతి కలుగుటచే విశేషణవిశేష్యభావ గ్రహణమున్నది. ఆ కారణముచే భేదము గ్రహింపబడునేతప్ప అభేదము గ్రహింపబడదు.

యాదవప్రకాశమతస్థులు చెప్పు ఇతరయుక్తులు ఇచ్చట నిరసింపబడలేదు.



**నానారూపమవస్థితం చేత్ తత్రైకస్మిన్ విజ్ఞాతే తస్మాద్విలక్షణసంస్థానాన్తరమపి తదేవ వస్తు' ఇతి తత్ర దృష్టాన్తోఽయం**

---

సాధ్యముకాకనే యుండును. కనుక భిన్న, అభిన్నరూపములైన రెండువిరుద్ధ ఆకారములు ఒకే వస్తువునకు సిద్ధించలేవు.

అపి చ...ప్రపంచిత- అద్వైతులు నిర్విశేషవస్తువును సాధించుటకొరకు 'స్వయంప్రకాశవస్తువిషయమందు, దానిమీద ఆరోపించబడు విశేషము

---

ప్రతీతిసిద్ధముగా నుండుటచే భేదాభేదములు పరస్పరము విరుద్ధములుకావని వారు చెప్పుట నిలువదు. 'ఒకదానికంటె మరియొకటి విలక్షణముగ ఉండుటయే వాటి భేదము. అట్లులేకుండ ఉండుట వాటియొక్క అభేదము అని తెలసినవాడు రెండింటికిని ఒకేచోట సంభవించుటను ఎప్పుడును చెప్పలేడు. ఇట్టివారి ఇతరవాదములును నిలువవు అని గమనించవలెను.

అపి చ– నిర్విశేషవస్తువునకు ప్రమాణము లేదు అని చెప్పిన ప్రకరణమున ఒకసారి నిర్వికల్పకప్రత్యక్షమునకు నిర్విశేషవిషయత్వము ఉండునా అని శంకించి ఆ శంకను పరిహరించిరి. ప్రసంగాత్ భేదాభేదనిరసనమును చేసిరి. ఇప్పుడు దానికిపూర్వము ప్రస్తుతమైన విషయమును ఎత్తుకొనుచున్నారు. అద్వైతులు నిర్విశేష వస్తుసిద్ధినిచెప్పునపుడు "నాసాభి నిర్విశేషస్వయంప్రకాశవస్తుని శబ్దాః ప్రమాణమిత్యుచ్యతే" అని ఆరంభించి "సర్వైః శబ్దైస్తదుపరాగవిశేషాః సర్వే నిరస్యన్తే" అని వేదాన్తవాక్యములకు భేద నిరాసపరత్వమును ప్రస్తావించి వాదము చేయుదురు. వేదాన్తవాక్యములకు భేదనిరాసపరత్వము శ్రీభాష్యకారుల అభిమతముకాదు. అట్లుండగా, దానిని అంగీకరించి అద్వైతులవాదమును ఖండించిరి. అట్లు దానిని ఖండించి, ఇప్పుడు వేదాన్తవాక్యములకు భేదనిరాసనపరత్వమే అనుపపన్నమని నిరూపించుచున్నారు.

కే తే శబ్దా నిషేధకా ఇతి వక్తవ్యమ్– అట్లు భేదమును నిషేధించుశబ్దము లేవి? అనిప్రశ్నవచ్చిన, దానికి వారు సమాధానముచెప్పవలెను. ఇచ్చట చెప్పవలెను అనుటలో అర్థము 'అది వారికి అశక్యము' అనియే.

వాచారమ్భణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యం– ఇందు వాచా

**నిదర్శితః, నాత్ర కస్యచిద్విశేషస్య నిషేధకః కోపి శబ్దో దృశ్యతే। వాచారంభణమితి – వాచా వ్యవహారేణ; ఆరభ్యతే ఇతి ఆరంభణమ్ । పిణ్డరూపేణావస్థితాయా మృత్తికాయా నామ చాన్యత్ వ్యవహారశ్చాన్యః; ఘటశరావాదిరూపేణావస్థితాయా స్తస్యా ఏవ మృత్తికాయా అన్యాని**

---

లన్నియు అన్ని శబ్దములచేతను నిషేధింపబడుచున్నవి' (85వ పుట) అని చెప్పుదురు. 'అట్లు విశేషములను నిషేధించుశబ్దములేవి?' అని ప్రశ్నించినచో దానికి ఉత్తరము చెప్పవలసినవారు, "వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యమ్' అను శ్రుతివాక్యము, అట్టి విశేషములను నిషేధించుచున్నదని శంకించవచ్చును. ఎట్లనగా -వేరు రూపము, వేరు పేరు- ఇవియన్నియు కేవలము వ్యవహారమునకేయున్నవి. అందుచే వాటిలో ఏది వస్తుమాత్రముగా నుండుచు కారణముగాకనబడుచున్నదో అదియే పరమార్థ

---

**రంభణం అనుదానికి అద్వైతులు వాచాలంబనమనగా వ్యావహారికము, అపర మార్థము అని అర్థమునుచెప్పుదురు. మృత్పిండము రూపముమారి, కుండ, పాలిక మొదలగువాటిగా వికారముచెంది, మట్టి అను పేరుమారి కుండమొదలైన పేర్లను పొందుటవంటివాటివలన అన్నియు అపారమార్థములు, అసత్యములనిచెప్పినట్లే కదా! ఈఅర్థము పూర్వోత్తరములతో అసంగతమే అగును. కనుక శ్రీభాష్యకారులు దీనికివేరుఅర్థమును చెప్పుచున్నారు. అది పూర్వోత్తరములకు తగినదియై, అద్వైతులు చెప్పుఅర్థము పూర్వోత్తరములకు అసంగతముగానుండుటయు మూలమందు చూడగలము.**

**వికారాద్యవస్థావిశేషేణ– వికారమ్ అనగా మార్పు. కార్యమైన వస్తువు కారణవస్తువుయొక్క మార్పే. కనుక కార్యవస్తువనియు, కారణవస్తువనియు రెండు అవస్థలున్నవి. ఇచ్చట ఆది అను పదముచే కారణావస్థ చెప్పబడుచున్నది.**

**వాచా– వ్యవహారేణ. ఇచ్చట తృతీయావిభక్తియొక్క భావము ప్రయోజనత్వమును చెప్పుటయే. అనగా– మాటతో వ్యవహారముచేయుటకు. వాక్ అనగా మాటచేత చేయబడు వ్యవహారము గ్రహించబడుచున్నది. వాక్యాన్వయము వికారశ్చ నామధేయం చ (మృద్ద్రవ్యేణ) వాచా ఆరంభణం; వాక్పూర్వక వ్యవహా**



**నామధేయాని వ్యవహారాశ్చాన్యాదృశాఔ। తథాపి సర్వత్ర మృత్తికాద్రవ్యమేకమేవ నానాసంస్థాన నానానామధేయాభ్యాం నానావ్యవహారేణారభ్యత ఇత్యేతదేవ సత్యమిత్యనేన అన్యజ్ఞానేనాన్య జ్ఞాన సంభవో నిదర్శితః । నాత్ర కిఞ్చిద్వస్తు నిషిధ్యత ఇతి పూర్వమేవాయమర్థః ప్రపంచితః।**

---

మైనది, ఇతరములన్నియు అపరమార్థములు' అనునదియే ఆ వాక్యమునకు తాత్పర్యమని చెప్పుట కుదరదు. అట్లు చెప్పినచో అది దృష్టాన్తవాక్యమునకు అనుగుణముకాలేదు. 'ఒకటి తెలియబడినచో అన్నియు తెలిసినవేయగును' అని ఉపదేశముచేయబడినవెంటనే అది ఎట్లు అనునది తెలియని శ్వేతకేతువుకొరకు ఈ దృష్టాంతమునిర్దేశింపబడినది. ఆదృష్టాంతభావమేమనగా ఒకే వస్తువు కారణముగను, కార్యముగను అనేకావస్థలలో పరమార్థమైయుండునప్పుడు ఒక అవస్థతోనున్న ఆవస్తువును తెలిసికొనినచో, దానికంటె వేరువిధమైన అవస్థలోనున్న ఆ వస్తువేయని తెలియును అన్నదే ఈ దృష్టాంతమందలి విశేషములను నిషేధించుశబ్దమేదియును కనబడదు. వాచారంభణం అనుదానికి వాచా-వ్యవహారమను ప్రయోజనముకొరకు, ఆరంభణం-

---

**రార్థం మృత్పిణ్డేన నామరూపే స్పృశ్యతే; మృత్పిణ్డ ఏవ నామరూపభాగ్భవతి ఇత్యర్థః। మాటచే వ్యవహరించుటకు మట్టిముద్ద పేరును, రూపమును కలిగియున్నది. అనగా మట్టిముద్దయే వేరునామరూపములను పొందుచున్నదని చెప్పబడినది. ఆరభ్యతే అనుటకు స్పృశ్యతే– స్పర్శించబడుచున్నది అని అర్థము.**

**పిణ్డరూపేణ – పేరును రూపమును మారినచో వేరొక ద్రవ్యము సృష్టింపబడినది అని వైశేషికులు చెప్పుదురు. అది సరికాదు. పేరును, రూపమును మారినప్పటికిని వస్తువు అదియే అని చెప్పుచున్నారు మన శ్రీభాష్యకారులు.**

**ఒకదానిజ్ఞానముచే వేరొకదానిజ్ఞానము కలుగుచున్నదను ప్రకరణము. కారణావస్థయు, కార్యావస్థయు వేరైనను, వస్తువొకటే అని చెప్పుటచే ఒక**

**అపి చ 'యేనాశ్రుతం శ్రుతం" ఇత్యాదినా బ్రహ్మవ్యతిరిక్తస్య సర్వస్య మిథ్యాత్వం ప్రతిజ్ఞాతం చేత్, 'యథా సోమ్యేకేన మృత్పిణ్డేన" ఇత్యాదిదృష్టాన్తః సాధ్యవికలః స్యాత్, రజ్జుసర్పాదివా మృత్తికావికారస్య ఘటశరావాదే రసత్యత్వం శ్వేతకేతోః శుశ్రూషోః ప్రమాణాన్తరేణ యుక్త్యాచాసిద్ధమితి । ఏతదపి సిషాధయిషితమితి చేత్ యథేతి**

---

అవలంబింపపబడుచున్నది అని అర్థము. మట్టి, పిండావస్థలోనున్నపుడు ఒక పేరును, ఒక రూపమును కలిగియుండును. ఆమట్టియే కుండగానో, పాలిక మొదలైన అవస్థలలోనుండునపుడు వేరు పేరులతో వేరు రూపములతో నుండును. అట్లుండుటలోకూడ అన్ని అవస్థలలోను మట్టి అను ఒకేద్రవ్యము ఎన్నోరూపములచేతను, నామములచేతను ఎన్నో వ్యవహారములకొరకు స్పృశింపబడుచున్నది అనియే పరమార్థము గనుక, ఒకదాని జ్ఞానముచేత

---

**అవస్థలోనున్న వస్తువుయొక్క జ్ఞానముచే మరియొక అవస్థలోనున్న అదే వస్తువు యొక్కజ్ఞానము కలుగుచున్నదని సిద్ధించుచున్నది. కనుక ఈ అర్థమే ప్రకరణమునకు తగినది. ఈ అర్థమందు భేదనిషేధమేదియు కలుగుటలేదుగనుక ఈవాక్యమునకు భేదనిరాసపరత్వము లేదని సిద్ధించుచున్నది.**

**అపి చ– భేదనిరాసపరత్వము లేదనుటకు ఇంకొకకారణము చెప్పు చున్నారు.**

**సదేవ– ఒకసారి ఈవాక్యము భేదమును నిరసించినదిగదా అని శంకించి పరిహరించుచున్నారు**

**అవధారణ– ఏవ అనగా అవధారణము అని పేరు.**

**'ఇదమ్','అగ్రే', 'సదేవ', 'ఆసీత్' ఈ శబ్దములలో ఒక్కొక్కటియు ఒక్కొక్క విశేషమును చెప్పుచున్నది అనుటను చూపుటకు ఇవి ఇచ్చట గ్రహింపబడుచున్నవి.**

**ఏతస్మిన్నుపపాదితే– ఒకే వస్తువే పూర్వమము అవిభక్తనామరూపములను గలదిగానున్నదనియు, తరువాత విభక్తనామరూపములను కలదిగానుండెననియు ఉపపాదింపబడినచో,**



**దృష్టాన్తతయా ఉపాదానం న ఘటతే।**

**"సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవాద్వితీయమ్"ఇత్యత్ర "సదేవ" "ఏకమేవ" ఇత్యవధారణద్వయేన "అద్వితీయం" ఇత్యనేన చ సన్మాత్రాతిరేకి సజాతీయ విజాతీయాస్సర్వే విశేషా నిషిద్ధా ఇతి ప్రతీయత ఇతి చే న్నైతదేవమ్। కార్యకారణభావావస్థాద్వయావస్థితస్య ఏకస్య వస్తునః ఏకావస్థావస్థితస్య జ్ఞానేనఅవస్థాన్తరావస్థితస్యాపి వస్త్వైక్యేన జ్ఞాతతాం దృష్టాన్తేన దర్శయిత్వా, శ్వేతకేతోరప్రజ్ఞాతం సర్వస్య బ్రహ్మకారణత్వం చ వక్తుం "సదేవ సోమ్యేదమ్" ఇత్యారబ్ధమ్। "ఇదమ్","అగ్రే", "సదేవ" "ఆసీత్" ఇతి । 'అగ్రే' ఇతి కాలవిశేషః। "ఇదం"శబ్దవాచ్యస్య ప్రపంచస్య సదాపత్తిరూపాం క్రియాం సద్ద్రవ్యతాం చ వదతి। 'ఏకమేవ'ఇతి చాస్య**

---

మరియొకదాని జ్ఞానము సంభవము ఉపపన్నమని నిరూపించబడినది. ఇచ్చట ఎట్టి విశేషమును నిషేధింపబడలేదు అను అర్థము పూర్వమే వివరముగాఉ పపాదింపబడినది.

అపి చ... ఘటతే- అంతేకాక, "యేనాశ్రుతం శ్రుతం" మొదలైన వాక్యములచేత 'బ్రహ్మముకంటె వేరైన ఇతరములన్నియు మిథ్య' అనునది ప్రతిజ్ఞ చేయబడియున్నది అన్నచో, "యథా సోమ్యేకేన మృత్పిణ్డేన" మొదలైన దృష్టాన్తములు నిష్ప్రయోజనములేయగును. ఎందువల్లననగా, ఉపదేశించ బడు శ్వేతకేతువునకు ప్రత్యక్షప్రమాణమువల్లను, యుక్తిచేతను మట్టియొక్క వికారమైన ఘటశరావాదులు రజ్జువుపైన భాసించు సర్పమువలె అసత్యములు అని ఎప్పుడును అనిపించలేదు. అట్లు కలుగుటయే ఇచ్చట చెయ్యబడు ఉ పదేశముయొక్క తాత్పర్యమనినచో "యథా" అని దృష్టాన్తముగా చూపుట కుదరదు.

---

**ఉపాదానతా– ఉపాదానకారణముగానుండు స్వభావము ఒకవస్తువునకు కొత్తదైన మరియొక అవస్థ సంభవింపబోవుచున్నదనుటలో, ఆ వస్తువునకుండు పూర్వావస్థయొక్క చేరికయే ఉపాదానకారణముగా ఉండుస్వభావమగును. మట్టికి**

**నానానామరూప వికారప్రమాణమ్। ఏతస్మిన్నుపపాదితే అస్యజగతః సదుపాదానతా ప్రతిపాదితా భవతి। అన్యత్రోపాదానకారణస్య స్వవ్యతిరిక్తాధిష్ఠాత్రవేషాదర్శనేపి సర్వవిలక్షణత్వాదస్య సర్వజ్ఞస్య బ్రహ్మణః సర్వశక్తియోగో న విరుద్ధ ఇతి అద్వితీయపదమధిష్ఠాత్రన్తరం వారయతి। సర్వశక్తియుక్తత్వాదేవ బ్రహ్మణః కాశ్చనశ్రుతయః ప్రథమముపాదానకారణత్వం ప్రతిపాద్య నిమిత్తకారణమపి తదేవేతి ప్రతిపాదయన్తి, యథేయం శ్రుతిః అన్యాశ్చ శ్రుతయో బ్రహ్మణో నిమిత్తకారణత్వమనుజ్ఞాయ అస్యైవ ఉ**

---

సదేవ...పరిహరన్తి- ఒకసారి "సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవా ద్వితీయమ్" అను వాక్యమందు కనబడు "సదేవ' 'ఏకమేవ' అను రెండు అవధారణములచేను, 'అద్వితీయమ్' అను పదముచేతను కేవలము సత్తాకమాత్రముగానుండు వస్తువులో సజాతీయవిజాతీయాది భేదము లన్నియు నిషేధింపబడినవిగా తెలియుచున్నది అనినచో, అదియును ఉపపన్నముకానేరదు. ఎందుకనగా- ఈవాక్యము ప్రపంచమునందు తెలియబడు సకలవస్తువులకును బ్రహ్మమే కారణమని తెలుపుటకుకదా ఆరంభింపబడినది! కార్యకారణావస్థలయందున్న ఒక వస్తువుయొక్క విషయమందు ఒక అవస్థయందుండుటను తెలసినచో, వస్తువు ఒకటిగానుండుటచే వేరు అవస్థలోనుండుటయు తెలియబడినదే అగుచున్నదని దృష్టాన్తముతో ఉపపాదించి, తరువాత శ్వేతకేతువునకు తెలియనిబ్రహ్మకారణత్వమును చెప్పుటకు తండ్రి ఆరంభించిరి. ఈవాక్యమందు కనబడు 'ఇదమ్', 'అగ్రే', 'సదేవ' 'ఆసీత్' అను పదములు గమనీయములు. అగ్రే అను పదముచేత కాలవిశేషము ఒకటి చెప్పబడుచున్నది. 'ఇదమ్' శబ్దముచే చెప్పబడు ప్రపంచమునకు సదాపత్తిరూపమైన ఒక క్రియావిశేషమును 'ఆసీత్' అను శబ్దము చెప్పుచున్నది.

---

**ముద్దగానుండు అవస్థ పూర్వావస్థ. కుండగా, పాలికగానుండు అవస్థలు ఉత్తరావస్థలు. కనుక కుండ, పాలిక మొదలైనవాటికి మట్టి ఉపాదానకారణము. "భావ్యవస్థావిశేషవతః ప్రాగవస్థాయోగ ఉపాదానత్వమ్"**

**సర్వవిలక్షణత్వాత్– ఘటమునకు మట్టి ఉపాదానకారణముగను, కుమ్మరి**



**పాదానతాది కథమితి పరిచోద్య సర్వశక్తియుక్తత్వాత్ ఉపాదానకారణం తదితరాశేషోపకరణం చ బ్రహ్మైవేతి పరిహరన్తి। "కిం స్వి ద్ధనం క ఉ స వృక్ష ఆసీద్యతో ద్యావా పృథివీనిష్టతక్షుః। మనీషిణో మనసా పృచ్ఛతేదుతద్యదధ్యతిష్ఠ ద్భువనాని ధారయన్ । బ్రహ్మవనం బ్రహ్మ స వృక్ష**

---

ఆ ప్రపంచము సత్తైన ద్రవ్యమే అనునది 'సదేవ' అనుపదము చెప్పుచున్నది. ఆ కాలవిశేషమందు ఈ ప్రపంచము పలువిధములైన నామరూపములులేకనే యుండెనని 'సదేవ'అనుదానిచే ఏర్పడుచున్నది. ఇట్లు అర్థము ప్రతిపాదితమైనచో 'ఈ జగత్తంతటికిని ఆ సత్తే ఉపాదానకారణము' అని తెలిపినట్లగును. 'అద్వితీయమ్' అనుశబ్దము 'ఈ జగత్తునకు ఆ సత్తయేతప్ప వేరు నిమిత్తకారణము లేదు' అని చెప్పుచున్నది. లోకమందు కనబడు కార్యములకు ఉపాదానకారణము ఒకటిగను, నిమిత్తకారణము మరియొకటిగను తెలియుచున్నను, సత్ అను సర్వజ్ఞమైన బ్రహ్మము ఇతరవస్తువులన్నిటికంటెను

---

**నిమిత్తకారణముగనున్నట్లు జగత్తునకును ఉపాదానకారణము ఒకటిగను, నిమిత్తకారణము వేరొకటిగను ఉండవలెనుకదా అన్నచో, అట్లుకాదని సమాధానము చెప్పుచున్నారు. జగత్కారణముగానుండు బ్రహ్మము, లోకమందు తెలియబడువస్తువులన్నిటికంటెను విలక్షణముగానున్నచోదాని ధర్మమును విలక్షణముగనే ఉండును. దానికి సర్వశక్తులును ఉపపన్నమే. కనుక అదియే తనసర్వశక్తులతో ఉపాదానకారణముగను, నిమిత్తకారణముగనుఉండవచ్చునుగదా! "విలక్షణధర్మిత్వా ద్విలక్షణధర్మయోగ ఉపపన్నః**

**అధిష్ఠాత్రన్తరం– వేరొక నిమిత్తకారణమును. 'అద్వితీయం' అనగా రెండవదిలేనిది అని అర్థము. అనగా వేరొక నిమిత్తకారణము లేదని అర్థము.**

**సర్వశక్తియుక్తత్వాదేవ– ఇచ్చుట మరియొకశంకను చెప్పి దానికి సమాధానమును చెప్పుచున్నారు. బ్రహ్మమనునది చేతనవస్తువుగనుక, అది ఒక కార్యమునకు కారణమనిచెప్పునపుడు మొదట దానినిమిత్తకారణత్వమునుచెప్పి తరువాత ఉపాదానకారణత్వమును చెప్పుటకదా పద్ధతి. ఇచ్చుట మొదట ఉపాదాన కారణత్వమును, తరువాత నిమిత్తకారణత్వమును ఈ శ్రుతివాక్యము చెప్పుచున్నదనినచో అది అయుక్త**

ఆసీద్యతో ద్యావా పృథివీ నిష్టతక్షుః। మనీషిణో మనసా విబ్రవీమి వో[బ్రహ్మాధ్యతిష్ఠద్భువనాని ధారయన్" ఇతి సామాన్యతో దృష్టేన

విలక్షణమైనధర్మిగానుండుటచే విలక్షణమైన ధర్మమైన సర్వశక్తియొక్క చేరిక దానికి విరుద్ధముకానేరదు గదా! అట్లు బ్రహ్మమునకు సర్వశక్తియోగమున్నది గనుకనేకొన్నిశ్రుతులు ఆబ్రహ్మము ఉపాదానకారణమని మొదట ప్రతిపాదించి తరువాత అదియే నిమిత్తకారణముగను ఉన్నదని ప్రతిపాదించుచున్నవి. ఈ

ముగనుక ఆ అర్థము ఈశ్రుతియొక్క అర్థము కాదు అనియే ఇచ్చట ఆక్షేపము.

దానికి సమాధానము ఏమనగా– బ్రహ్మము జగత్తునకు ఉపాదానకారణ మనునది మొదట ప్రస్తావించుటలో ఎట్టి దోషమునులేదనియే. బ్రహ్మమును ప్రతిపాదించుశ్రుతివాక్యములను పరిశీలించిచూచినచో, అవి జగత్తుతో బ్రహ్మమును ప్రతిపాదించుచున్నవనియు, బ్రహ్మముతనే బ్రహ్మమును ప్రతిపాదించుచున్నవనియు రెండువిధములగనున్నవని తెలియును. వీటిలో మొదటివర్గమునకు చెందినవి బ్రహ్మముయొక్క ఉపాదానకారణత్వమును మొదట ప్రస్తావించి, తరువాత నిమిత్తకారణత్వమును చెప్పును, రెండవవర్గము మొదట నిమిత్తకారణత్వమును చెప్పి పిదప ఉపాదానకారణత్వమును వివరించు "సదేవ సోమ్యేద మగ్ర ఆసీత్' ఇత్యాది సద్విద్యావాక్యము రెండవవర్గమునకు చెందినది. కింస్విద్ధనమ్ ఇత్యాదిగా తరువాత ఉదాహరించబడే వాక్యము మొదటి వర్గమునకు చెందినది. ఇట్లు రెండు విధములుగను శ్రుతివాక్యములు కనబడుచున్నందున ప్రకృతశ్రుతికి వెనుక వివరింపబడిన అర్థమును అనుపపన్నమని చెప్పుట యుక్తము కాదు.

"కిం స్విద్ధనమ్"ఇత్యాది వాక్యముల అర్థము ఏమియనగా "హే మనీషులారా! ద్యావా పృథివీలతోనున్న ఈ ప్రపంచమను కట్టడమును ఏవృక్షముతో ఈశ్వరుడు నిర్మించెను? ఏ అడవినుండి ఆ వృక్షము తీసుకొని రాబడినది? ఈ లోకములనన్నింటిని ధరించి ఆయన వాటికి అధిష్ఠాతగా ఉన్నాడు?" ఇట్టి ప్రశ్నలనుగదా మీరు అడుగుదురు! "ఈ ప్రపంచపు సృష్టికి బ్రహ్మమే వృక్షము. బ్రహ్మమను అడవియే ఆ వృక్షమునకు ఆధారము. ఇట్లే భువనములను ధరించి ఆ ఈశ్వరుడు వాటిని అధిష్ఠించియుండును" అని నేను మీకు సమాధానము చెప్పుచున్నాను.

ఇచ్చట "వృక్షః" అనునది ఉపాదానకారణమును సూచించును. ఎట్లు



విరోధమాశంక్య బ్రహ్మణః సర్వవిలక్షణత్వేన పరిహార ఉక్తః। అతః, "స దేవ సోమ్యేదమగ్ర ఆసీత్" ఇత్యత్రాపి 'అగ్రే' ఇత్యాద్యనేకవిశేషా బ్రహ్మణః ప్రతిపాదితాః । భవదభిమత విశేషనిషేధవాచీ కోపి శబ్దో న దృశ్యతే ప్రత్యుత జగద్బ్రహ్మణోః కార్యకారణభావజ్ఞాపనాయ, అగ్రే' ఇతి కాలవిశేష సద్భావః, 'ఆసీత్' ఇతి క్రియావిశేషః, జగదుపాదానతా జగన్నిమిత్తతా చ, నిమిత్తోపాదానయోర్భేదనిరసనేన తస్యైవ బ్రహ్మణ స్సర్వశక్తియోగశ్చ ఇత్యప్రజ్ఞాతా స్సహస్రశో విశేషా ఏవ ప్రతిపాదితాః। యతో వాస్తవకార్యకారణ భావాదిజ్ఞాపనే ప్రవృత్తమిదం. అత ఏవ 'అసదే వేదమగ్ర ఆసీత్ ఇత్యారభ్య అసత్కార్యవాదనిషేధశ్చ క్రియతే।

శ్రుతి వాటిలోనొకటి. ఇంకను మరికొన్ని శ్రుతులు బ్రహ్మము నిమిత్త కారణమని అంగీకరించి "దానికే ఉపాదానకారణత్వము ఎట్లు కుదురును? అని శంకించి 'సర్వశక్తిమంతుడుగనుక ఉపాదానకారణముగను, ఇతరోపకరణ ములన్నిటిగను ఆయనయే ఉండును' అని ఆశంకకు పరిహారము చెప్ప బడెను. "కింస్విద్ధనమ్" ఇత్యాది శ్రుతివాక్యము వీటికి ఉదాహరణము. సామాన్యముగా కనబడు విరోధమును శంకించుకొని బ్రహ్మము స్వేతరసమస్త వస్తువిలక్షణముగనుక అది విరోధముకానేరదని ఈ శ్రుతివాక్యములు ఆశంకను పరిహరించుచున్నవి. కనుక సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్" అను

చెట్టునుండి వచ్చిన కలపతో ఇంటిని కట్టుకొందురో అట్లే ఏ చెట్టుకలపను బ్రహ్మము జగత్తుగా చేసినది? అని ప్రశ్న. అట్లు ఉపాదానకారణముగా నుండు వృక్షమునకు ఆధారముగానుండునది వనము లేక అడవి. ఈ జగత్తుయొక్క సృష్టిలో ఆ ఆధారము ఏది అనునది ప్రశ్న. ఇవియన్నియును బ్రహ్మమే అని ప్రత్యుత్తరము. 'ద్యావాపృథివీ' అనునది జగత్తంతటిని చెప్పును. 'నిష్టతక్షుః' అనుటకు నిర్మించెను అని అర్థము. ఏకవచనప్రయోగము కాక బహువచనముగా ప్రయోగించుట వేదముయొక్క స్వాతంత్ర్యము ఇ జగత్సృష్టియందు, అధికరణము, ఉపాదానము ఇవియే కాక ఇతరమైన సమస్తము అయిన కారకవర్గములన్నియు బ్రహ్మమే అని చెప్పుట జరిగినది.

**"కుతస్తు ఖలు సోమ్యైవం స్యాత్" ఇతి। 'ప్రాగసత ఉత్పత్తి రహేతుకా' ఇత్యర్థః। తదేవోపపాదయతి "కథమసత సజ్జాయేత"ఇతి। అసత ఉత్పన్న మసదాత్మకమేవ భవతి' ఇత్యర్థః, యథా మృద ఉత్పన్నం ఘటాదికం మృదాత్మకం, సత ఉత్పత్తిర్నామ వ్యవహార విశేషణహేతుభూతో అవస్థావిశేషయోగః।**

---

వాక్యమునకు వెనుక చెప్పబడియున్నదే ఉపపన్నమైన అర్థము. 'అగ్రే'' మొదలైన ఎన్నో శబ్దములు బ్రహ్మమునకు ఎన్నో విశేషములను ప్రతిపాదించుచు కనబడుచున్నవి. 'సర్వశబ్దములును విశేషములను నిషేధించుచున్నవి' అని మీరు చెప్పినట్లు ఒక్క శబ్దమైనను కనబడలేదు. ప్రత్యుతః 'బ్రహ్మము అనునది కారణము జగత్తు దాని కార్యము'' అని తెలియచేయుటకు కాలవిశేషమును చెప్పు 'అగ్రే'(మొదట) అను శబ్దమును, క్రియావిశేషమును చెప్పు ఆసీత్ (ఉండెను) అను శబ్దమును కనబడుటతో బ్రహ్మము జగత్తునకు ఉపాదానకారణముగను. నిమిత్తకారణముగను ఉండు స్వభావమును, అట్లు ఒకే బ్రహ్మమే నిమిత్తోపాదానకారణములుగా నున్నది అని చూపించుటచే

---

**యతో వాస్తవకార్యకారణభావాదిజ్ఞాపనే– సద్విద్యాప్రకరణమందు శ్రుతి "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్" (పరమార్థముగానుండు ఇదియే పూర్వకాలమందు ఒంటరిగనే యుండెను) అని చెప్పి, తరువాత మాధ్యమికమతమును ప్రస్తావించి దానిని ప్రతిక్షేపించుచున్నారు – తద్ధైక ఆహుః "అసదేవేదమగ్ర ఆసీదేక మేవాద్వితీయమ్ తస్మాదసతః సజ్జాయత"। "కుతస్తు ఖలు సోమ్యైవం స్యాత్' ఇతి హోవాచ, 'కథమసతః సజ్జాయేత?'। సదేవ సోమ్యేద మగ్ర ఆసీత్। 'పూర్వకాలమందు ఇది అసత్తుగానే ఉండెను. దానినుండే సత్ సృష్టింపబడెను అని కొంతమంది చెప్పుదురు. అది ఎట్లు ఉపపన్నమగును?అపారమార్థికమైన ద్రవ్యమునుండి పారమార్థికమైన ద్రవ్యము ఎట్లు సృష్టింపబడును? అని దాని అర్థము. ఈ వాక్యములు ఇతఃపూర్వము వ్యాఖ్యానింపబడలేదు. కనుక ఇచ్చట శ్రీభాష్యకారులు వాటిని వివరించవలెనని తలంచి వ్యాఖ్యానించిరి.**

**ఇచ్చట చేయబడు ఉపపాదనమును బాగుగా తెలియుటకు ఆ ఉపపాదన**



**ఏతముక్తం భవతి– ఏకమేవ కారణభూతం ద్రవ్యమవస్థాన్తర**

---

కలుగు బ్రహ్మముయొక్క సర్వశక్తిత్వమును ఇంకను తెలియకనుండు

---

**సంబంధులైన కొన్ని అంశములను మనము తెలసికొనుట చాల ఆవశ్యకము. కార్యకారణవస్తువుల తత్త్వమును విచారించువారు సత్కార్యవాదులనియు, అసత్కార్యవాదులనియు రెండువిధములు. కారణవస్తువును సత్యమని(అనగా పరమార్థమని) అంగీకరించువారు సత్కార్యవాదులు. దానిని అసత్తనియు, సమస్తమైన కార్యవస్తువులును అంతకు ముందు లేకనే కొత్తగా ఉత్పత్తిని పొందుచున్నవనియు చెప్పువారు అసత్కార్యవాదులు. అద్వైతులును విశిష్టాద్వైతులును కారణవస్తువును పరమార్థమని ఒప్పుకొనుటచే వారిరువురును సత్కార్యవాదులు. కాని, విశిష్టాద్వైతులు కార్యవస్తువైన ప్రపంచముకూడ పరమార్థమే అని చెప్పుదురు. అద్వైతులు 'అది కేవలము భ్రమచే కలుగుచున్నది కనుక అది అపరమార్థమే' అని చెప్పుదురు. వీరిరువురికిని ఇట్టి వాదములను స్వీకరించుటకు ప్రమాణములు శ్రుతివాక్యములే. శ్రుతిప్రమాణమును అనాదరించి, కేవలము అనుమానమునే బలమైన ప్రమాణముగా తీసుకొని తత్త్వవాదమును చేయువారు కొందరు కలరు. సాంఖ్యులు, వైశేషికులు బౌద్ధులు మొదలైన తత్త్వవాదులు ఈ కోవకు చెందినవారు. వీరిలో సాంఖ్యులు 'అచేతనమైన ప్రధానము అని చెప్పబడు వస్తువే జగత్కారణము' అని చెప్పుదురు. ఈశ్వరుడు ఒకడుండునని వారు అంగీకరించరు. కాని, వారిచే అంగీకరింపబడు ప్రధానము అను కారణవస్తువును పరమార్థమనియే వారు చెప్పుటచేత వారును సత్కార్యవాదులని చెప్పవచ్చును. వైశేషికులు తర్కబలముచే ఈశ్వరుడని ఒకనిని అంగీకరించినను 'ప్రపంచమంతయు పూర్వము లేనందున తరువాత కొత్తగా ఉత్పన్నమైయున్నదని వాదించుటచేత వారు అసత్కార్యవాదులని చెప్పబడుదురు. బౌద్ధులును అట్లే కారణము అపరమార్థమని చెప్పుదురుగనుక అసత్కార్యవాదులే. కాని వీరు కార్యవస్తువును అపరమార్థమనియే వాదించుటచే వీరికిని వైశేషికులకును భేదమున్నది.**

**ఇచ్చట ప్రతిక్షేపించబడు మతము వైశేషికులదని శ్రీరామానుజులును బౌద్ధులలో సర్వశూన్యవాదులైన మాధ్యమికులని శ్రీశంకరాచార్యులును చెప్పుదురు. వైశేషికులు మాధ్యమికులు వీరి మతముల ఖండనమున అద్వైతులకును, విశిష్టాద్వైతులకును ఇష్టమే. కాని ఎవరి ఖండనము ప్రకరణానుగుణమో**

**యోగేన కార్యమిత్యుచ్యత ఇతి। ఏక విజ్ఞానేన సర్వవిజ్ఞానం ప్రతిపిపాద-యిషితం, తదసత్కార్యవాదే న సేత్స్యతి, తథా హి- నిమిత్త సమవాయ్య సమవాయి ప్రభృతిభిః కారణై రవయవ్యాఖ్యం కార్యం ద్రవ్యాన్తరమే**

---

వీటివంటి లెక్కకుమించిన ఇతరవిశేషములును ఈ శ్రుతిలో చెప్పబడినవి.

యతః...యోగః- ఈసద్విద్యాప్రకరణము జగత్తునకును బ్రహ్మమునకును ఉన్న కార్యకారణభావము మొదలైనవాటి పరమార్థతను జ్ఞాపనముచేయుటచే ఈ ప్రకరణములో కార్యకారణభావాసత్యత వివరించు అసత్కార్యవాదము, అసదేవేదమగ్ర ఆసీత్'' (ఇదియే పూర్వకాలమున అపరమార్థముగ నుండెను) అను వాక్యముచేత ప్రస్తావించబడి నిషేధింపబడు చున్నది. ''కుతస్తు ఖలు సోమ్యేదం స్యాత్'' (ఇది ఎట్లు), అనగా- పూర్వము అపారమార్థముగనున్నదానినుండి వేరొకటి ఉత్పన్నమగుచున్నదనినచో ఆ

---

**పరిశీలించినచో విశిష్టాద్వైతులు చెప్పునట్లు వైశేషికులఖండనమే సంగతమనియే ఇచ్చట చేయబడు ఉపపాదనము.**

**అత ఏవ- ఈ సద్విద్యలో సత్కార్యవాదమే ప్రసక్తమైయుండుటచేత అసత్కార్యవాదనిరసనము ఇట్లు చెయ్యబడవలెనని సూచన.**

**ఉత్పత్తిరహేతుకా- ఉత్పత్తి అనునది ఆశ్రయములేనిదగును. ఇచ్చట 'హేతు' అనుదానికి 'ఆశ్రయము' అని అర్థము. పరమార్థమైన ఒకద్రవ్యమునకు మరియొక అవస్థ కలుగుటయే ఉత్పత్తి అని చెప్పబడుటచే ఉత్పత్తి నిరాశ్రయమగుట అసంగతమగునని తాత్పర్యము.**

**కథమసత స్సజ్జాయేత? - అసత్తునుండి సత్ ఎట్లు ఉద్భవించును? అనగా, అసత్తు ఎట్లు సత్తుగా పరిణమించును?అని భావము. మట్టియే కుండగా మారుట 'మట్టినుండి కండ ఉత్పన్నమైనది' అని చెప్పుటవలె ఇచ్చట ప్రయోగము.**

**అసత ఉత్పన్నమసదాత్మకమేవ భవతి- కారణమందలి గుణమే కార్యమందును ఉండవలెను అని వైశేషికుల మతము. తంతువులోని శౌక్ల్యము పటములోకూడ నుండునట్లు అని భావము.**

**ఏక విజ్ఞానేన- ఇచ్చట ఏమి చెప్పబడుచున్నదనగా- ఒకదానిని**



**వోత్పాద్యత ఇతి కారణభూతా ద్వస్తునః కార్యస్య వస్త్వన్తరత్వాత్ తద్జ్ఞానేన అస్య జ్ఞాతతా కథమపి న సంభవతీతి । కథమవయవి ద్రవ్యాన్తరం నిరస్యతే? ఇతి చేత్, 'కారణగతావస్థాన్తర యోగస్య ద్రవ్యాన్తరోత్పత్తి-వాదినః సంప్రతిపన్న స్యైవ ఏకత్వనామాన్తర వ్యవహారాన్తరాదే రుప**

---

ఉత్పత్తి ఆశ్రయములేనిదనియేగదా చెప్పవచ్చును'' అని చెప్పినట్లైనది. ఈ అర్థమే ''కథమసతస్సజ్జాయతే'' (ఎట్లు అపరమార్థమైనదానినుండి ఉత్పన్నమైన పరమార్థమైన మరియొకటి సృష్టింపబడును?) అనుటచే ఉపపాదింపబడు చున్నది. అనగా- 'అపరమార్థమైయున్నదానినుండి ఉత్పన్నమగు వేరొకటి అపరమార్థముగనేకదా ఉండవలెను? మట్టినుండి ఉత్పన్నమగు కండ మొదలైనవి మట్టిగనే ఉండునట్లు' అని చెప్పబడినది. 'పరమార్థముగానుండు ఒకదానినుండి వేరొకటి ఉత్పన్నమగును అని వ్యవహరింపబడునపుడు చెప్ప బడు ఉత్పత్తి అనుదానికి 'వ్యవహారవిశేషమునకు కారణమైయుండు ఒక అవస్థావిశేషముయొక్క చేరిక' అని అర్థము.

ఏతత్...ఇత్యుక్తం- దీనిచే చెప్పబడునదేమనగా- 'ఒకేద్రవ్యము

---

**తెలుసుకొనినచో అన్నియును తెలిసినట్లే అగును అని సద్విద్యలో చెయ్యబడిన ప్రతిజ్ఞ. అది వైశేషికమతానికి అనుగుణమైనది కాదు. వారణవస్తువుకంటె కార్యవస్తువు వేరైనదనిగదా వారి వాదము. అప్పుడు కారణవస్తువును తెలిసికొనినచో కార్యవస్తువును దానివలననె తెలియబడునునది అనుపపన్నము కనుక, ప్రతిజ్ఞాత మైనఅర్థమునకు వైశేషికమతముయొక్క నిరాసముతప్పక అపేక్షింపబడును, అన్నదే.**

**నిమిత్తసమవాయ్యరసాది ప్రభృతిభిః - వైశేషికుల మతప్రకారము కారణములు మూడువిధములు. అవి నిమిత్తకారణము, సమవాయికారణము, అసమవాయికారణము. వీటిలక్షణములు ఇచ్చట కావలసినవికావు గనుక, వాటిని వివరించకనే వదిలెదము.**

**ఉపపాదకత్వాత్ ద్రవ్యాన్తరాదర్శనాచ్చ- ఈ రెండు పదముల తరువాత 'ద్రవ్యాన్తరం నిరస్యతే' (వేరైన ద్రవ్యమునునది నిరసింపబడుచున్నది) అనునది అన్వయముకొరకు చేర్చుకొనవలెను.**

**పాదకత్వాత్ ద్రవ్యాన్తరాదర్శనాచ్చ' ఇతి కారణమేవావస్థాన్తరాపన్నం కార్యమిత్యుచ్యత ఇత్యుక్తమ్।**

**నను 'నిరధిష్ఠానభ్రమాసంభవజ్ఞాపనాయ అసత్కార్యవాదనిరాసః క్రియతే; తథాహి– ఏకం చిద్రూపం సత్యమేవ అవిద్యాచ్ఛాదితం జగద్రూపేణ వివర్తత ఇతి అవిద్యాశ్రయత్వాయ, మూలకారణం సత్యమిత్యభ్యుపగన్తవ్యమ్ ఇత్యసత్కార్యవాదనిరాసః। నైతదేవమ్। ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞాన ప్రతిజ్ఞాదృష్టాన్తముఖేన సత్కార్యవాదస్యైవ**

---

మొదట కారణముగనుండి, పిదప వేరొక అవస్థతోనుండుటచే, అప్పుడు ఆ ద్రవ్యమే కార్యమని చెప్పబడును' అనియే. 'ఒకద్రవ్యజ్ఞానముచే ఇతరమైన అన్ని ద్రవ్యముల జ్ఞానమును కలుగుచున్నది' అని ఈ ప్రకరణమందు ప్రతిపాదింపబడు విషయము. అది అసత్కార్యవాదంలో సిద్ధించదు. ఎందువల్లనగా- 'నిమిత్తము, సమవాయి, అసమవాయి మొదలైనటువంటి కారణాల చేత అవయవి అనిచెప్పబడే కార్యము కారణమైయున్న ద్రవ్యముకంటె వేరైన మరియొక ద్రవ్యముగనే ఉత్పాదనం చెయ్యబడును' అన్నది అసత్కార్యవాదుల సిద్ధాంతము. కారణమైన వస్తువుకంటె కార్యమైనవస్తువు వేరని చెప్పు పక్షమున కారణజ్ఞానముచేత కార్యజ్ఞానము ఎప్పుడును సంభవించలేదుగదా!

---

**నను– 'అసద్వా ఇదమగ్ర ఆసీత్' ఇత్యాదిచే కార్యద్రవ్యములన్నియు అపరమార్థములనియు, కార్యద్రవ్యములు కారణద్రవ్యములకంటె వేరైనవి అనియు చెప్పు వైశేషికులమతము నిరసింపబడుచున్నదని శ్రీభాష్యకారులనిర్వాహము. సద్విద్యలో ఉపక్రమమందు కనబడు వాక్యములస్వారస్యానుగుణ్యము ఈ నిర్వాహమునకు ముఖ్యమైన కారణము, ప్రతిజ్ఞాతమైన 'ఒకదానిజ్ఞానముచేత అన్నింటియొక్క జ్ఞానము కలుగుచున్నది' అను అర్థముయొక్క ఉపపాదనమునకు అంతరంగముగ ఈ నిర్వాహమే అపేక్షితముగానున్నది. ఇట్లుండ శ్రీశంకరులు ఈ అసత్కార్యవాదముచే శూన్యవాదులగుమాధ్యమికులమతమే నిరసింపబడుచున్నదని వ్యాఖ్యానించిరి. ఆ వ్యాఖ్యానము అసంగతము అనియే శ్రీభాష్యకారులు ఉపపాదించుచున్నారు.**

**శ్రీశంకరుల వివరణమిట్లున్నది. 'చిద్రూపమైన వస్తువొక్కటే ఉన్నదనియు,**



**ప్రసక్తత్వాదిత్యుక్తమ్। భవత్పక్షే నిరధిష్ఠానభ్రమాసంభవస్య దురుపపాదత్వాచ్చ। యస్య హి చేతనగతదోషః పారమార్థికో దోషాశ్రయత్వం చ పారమార్థికం, తస్య పారమార్థికదోషేణ యుక్తస్య అపారమార్థికగంధర్వనగరాది దర్శన ముప పన్నమ్; యస్య తు**

---

కాని అవయవి అని చెప్పబడే కార్యవస్తువు దానికి కారణమైనవస్తువుకంటె వేరైన ద్రవ్యము' అని ఎట్లు కాదనగలము అన్నచో రెండుకారణములచేత ఖండించవచ్చునని మేము చెప్పుదుము. - 1) నీచే వేరొకద్రవ్యమని అంగీకరించబడు ద్రవ్యము కారణద్రవ్యమే. రెండును ఒకటి కారణద్రవ్యమే మరియొక అవస్థను పొంది మరియొక నామమును, వ్యవహారమును పొందుచున్నది'అని ఉపపాదించవచ్చును. 2) నీవు చెప్పునట్లు వేరొక ద్రవ్యము క్రొత్తగా గ్రహించబడలేదు కనుక కారణద్రవ్యమే మరియొక అవస్థతోనున్నదిగా కార్యద్రవ్యమని చెప్పబడుచున్నది- అనునదే సిద్ధాంతము.

నను...ఉక్తమ్- ఇచ్చట కొంతమంది ఒక ఆక్షేపమును చెప్పవచ్చును.

---

**ఆ వస్తువు అవిద్యచే కప్పబడి జగద్రూపముగా కనబడుచున్నదనియు, ఆ వస్తువు తప్ప ఇతరవస్తువులన్నియు లేనివేననుటయు శ్రుతియొక్క తాత్పర్యము. ఆ తాత్పర్యమునే ఈ సద్విద్యావాక్యములు ప్రకటించుచున్నవి. మాధ్యమికుల మతము కారణవస్తువునకు చెందినవన్నియు క్షణికములు గనుక ఆ మతమును శ్రుతివాక్యముఇచ్చట నిరసించుచున్నది. ఎట్లు నిరసించుచున్నదనగా– అవిద్య అనునది పరమార్థమైన ఒక వస్తువును ఆశ్రయించియే ప్రపంచమను ఈ భ్రమను కలిగించవలెను గనుక, అట్టి పరమార్థమైన ఏ వస్తువును అంగీకరించని మాధ్యమికులమతమందు కార్యవస్తువువంటి అధిష్ఠానమును అపరమార్థముగనే యున్నదిగనుక భ్రమము అనునదియే సంభవించలేదని చెప్పబడినది. ఇటువంటి నిరధిష్ఠానభ్రమా–సంభవత్వమును జ్ఞాపనముచేయుటకే ఈ అసత్కార్యవాదము ఇచ్చట ప్రస్తావించబడి నిరసించబడుచున్నది" ఇదియే శ్రీ శంకరుల వ్యాఖ్యానము.**

**నైతదేవమ్– మాధ్యమికమతనిరసనము శ్రీభాష్యకారులకు ఇష్టమైనను, అదిప్రకరణమునకు అసంగతమనివారి అభిప్రాయము. ఒకదానిని తెలుసుకొనినచో**

**దోషాశ్చాపారమార్థికో దోషాశ్రయత్వం చ పార మార్థికం, తస్య పారమార్థికదోషేణ యుక్తస్య అపారమార్థికగంధర్వ నగరాది**

---

అనగా అంతయు అపారమార్థికమని వాదించువారి మతమును ఖండించుటకే ఈ అసదేవ ఇత్యాది వాక్యములు ప్రవర్తించుచున్నవి. బ్రహ్మము అనునది అవిద్యచే కప్పబడి జగద్రూపముగా కనబడుచున్నదని చెప్పుట ఉపపన్నమగుటకు అవిద్యచే ఆశ్రయింపబడు మూలకారణము పరమార్థమైన వస్తువుగనే ఉండవలెను. అట్లుకానిచో నిరధిష్ఠానబ్రహ్మము సంభవించును. అది సంభవించకూడదుగదా! అంతయు అపారమార్థికమని చెప్పువారిమతములో

---

**అన్నియు తెలియబడినవే అగుననునది సద్విద్యలో ప్రతిజ్ఞాతమైన అర్థము. 'మొదట అసత్తుగానే ఈ ప్రపంచము ఉండెను. తరువాతనే ప్రపంచమునకు ఉత్పత్తికలిగెను' అనిచెప్పు వైశేషికులమతమున ఈ ప్రతిజ్ఞ అన్వయించదు గనుక ఈ ప్రతిజ్ఞయొక్క సమర్థనముకొరకు ఆ వైశేషికమతనిరాసము అవశ్యమనిభావించి ఆ మతమే ఈ ప్రకరణములో నిరసింపబడవలెను. మాధ్యమికులు మొదటనంతయు శూన్యము, తరువాతను అంతయును శూన్యమే' అని చెప్పుటచేత వారిమతములో ఈ ప్రతిజ్ఞ అన్వయించకపోదు. కనుక వారిమతనిరాసము ఈ ప్రతిజ్ఞాసమాధానమునకు అవసరములేదు. మాధ్యమికుల మతమే ఇచ్చట నిరసింపబడుచున్నది అని చెప్పు అద్వైతుల వ్యాఖ్యానము అసంగతమని చెప్పుటకు ఇది ముఖ్యహేతువు. ఇంకను మరియొక హేతువున్నది. సద్విద్యలో ఈ ప్రతిజ్ఞను ఉపపాదించుటకు ఉదాహరించబడిన 'యథా ఏకేన మృత్పిణ్డేన సర్వం మృణ్మయం విజ్ఞాతం స్యాత్" (మృత్పిణ్డమును తెలుసుకొనినచో కుండమొదలైనవి తెలియబడినట్లు) అను దృష్టాన్తము, కార్యము పరమార్థమైయుండుటతో కారణమును పరమార్థమేఅనుటను చెప్పుచున్న కార్యమును పరమార్థమని ఒప్పుకొని కారణమును అపరమార్థమని చెప్పు వైశేషికుల మతమునకు ఈ దృష్టాన్తము అనన్వితముగనుక, ఆ దృష్టాన్తసమా ధానమునకును వీరిమత నిరసనము తప్పక అవసరమైనది. 'కార్యము, కారణము ఈ రెండును అపరమార్థమ'ను మాధ్యమికులమతమునకు ఈ దృష్టాన్తము తగునా, తగదా అనివిచారించు ప్రసక్తియేలేదుగనుక వారిమతనిరసనము ఇచ్చట అనపేక్షమే. ఈ**



**దర్శనముపపన్నమ్; యస్య తు దోషశ్చాపారమార్థికో దోషా శ్రయత్వం చాపారమార్థికం, తస్యాపారమార్థికేనాప్యాశ్రయేణ తదుపపన్నమితి**

---

అది జరుగుచున్నదిగనుక, ఇచట ఆ అసత్కార్యవాదము నిరసింపబడు చున్నది. ఇదియే ఆక్షేపము. ఇది నిలబడదు. సావయవమును అపారమార్థిక మనియు వాదించువారికి ఇచ్చట ప్రసక్తియేలేదు. ఒకదానిని తెలియుటచే అన్నియు తెలియబడినవేఅగును అను ప్రతిజ్ఞయు మృత్పిండము మొదలైన

---

**రెండుహేతువులును "ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞా దృష్టాన్తముఖేన సత్కార్యవాదస్యైవ ప్రసక్తత్వాత్"అను వాక్యముచే చెప్పబడుచున్నవి.**

**భవత్పక్షే నిరధిష్ఠాన భ్రమాసంభవస్య దురుపపాదత్వాచ్చ– 'మాధ్యమిక మతనిరసనము చెయ్యబడుచున్నది' అనుటకు అద్వైతులచే చెప్పబడు హేతువు "భ్రమ కలుగుటకు అధిష్ఠానము పరమార్థముగా నుండవలెను, మాధ్యమికుల మతమున అధిష్ఠానము అపరమార్థముగనుక వారిమతప్రకారము నిరధిష్ఠానభ్రమ వచ్చుచున్నది అది అనిష్టము' అనిగదా! మొదట ఈ వాదము యుక్తియుక్తముగా ఉన్నదని అంగీకరించినను, అది ప్రకరణవిరుద్ధమనియే చెప్పవలెను. రెండవ 'ద్రష్టామిథ్యా దోషంమిథ్యా దర్శనంమిథ్యా సర్వం మిథ్యా" అనినను భ్రమ సంభవించ వచ్చునని అద్వైతులు ఒప్పుకొనుటలో ఆశ్రయముకూడ మిథ్యయైనచో భ్రమ సంభవించునా అని భయపడుటకు కారణము లేదు. భ్రమహేతుసామగ్రిలో కొన్ని మిథ్యకావచ్చు. అధిష్ఠానము మాత్రము సత్యమైయుండవలెను అని చెప్పుటకు <u>వినిగమము</u> ఏదియును లేదు. ఇదియే దురుపపాదత్వాత్ అనుటలో తాత్పర్యము. కనుక, మాధ్యమికుల మతమే ఇచ్చట నిరసింపబడుచున్నదనుటకు మీరు చెప్పునది హేతువుకానేరదు అనియే. ఈ అర్థమునే' యస్య హి ...నిరధిష్ఠానభ్రమా- సంభవః" అను వాక్యములచే ఉపపాదించుచున్నారు.**

**గంధర్వనగరమ్– అసద్వస్తువిషయకమైన భ్రమ. లేనివస్తువు ఉన్నట్లుగా తోచినచో అట్లు తోచుటను గంధర్వనగరమని చెప్పుదురు.**

**శోధకవాక్యేష్వపి– ఇట్లు సద్విద్యావాక్యములలో విశేషములను నిషేధించు శబ్దమొక్కటియైన కనబడలేదు అని నిరూపించి, ఇంకను వేరు శ్రుతివాక్యములను**

**భవత్పక్షే న నిరధిష్ఠానభ్రమాసంభవః । ఏతచ్ఛోధకవాక్యే ష్వపి 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ' 'ఆనన్దో బ్రహ్మ' ఇత్యాదిషు సామానాధికరణ్య వ్యుత్పత్తి సిద్ధానేకగుణవిశిష్టైకార్థావబోధనమవిరుద్ధ మితి**

---

దృష్టాంతములకు సత్కార్యవాదసంబంధముగా ప్రస్తుతమైనందున దానికి ఉపయోగించునట్లు వైశేషికుల అసత్కార్యవాదనిరసనము చెయ్యబడవలెనే చున్నది అని చెప్పుట ఉపపన్నముకాదు. (నిరధిష్ఠానబ్రహ్మము సంభవించలేదు అనుదానిని తెలియచేయుట ఇచ్చట అసంగతము) అంతేకాక, అధిష్ఠానము అపరమార్థముగా నున్నచో మీమతమునుబట్టి ఆ భ్రమాసంభవతను ఉప

---

విశేషనిషేధపరములని అద్వైతులు చెప్పుచున్నారో వాటికిని భేదనిషేధపరత్వము లేదనుటను ఉపపాదించుటకు శ్రుతిలోకనబడు శోధకవాక్యములనుగురించి
? ప్రస్తావించుచున్నారు. 'శోధకవాక్యమ్' అనుదాని అర్థమును **29, 66**వ పుటలలో చూడుడు.

సామానాధికరణ్యస్యుత్పత్తి...ఏకార్థావబోధనమ్- సామానాధికరణ్య మనగా ఏమనునది ....పుటలలో వివరింపబడినది.

సద్విద్యావాక్యములు మొదలైన కారణవాక్యములలోగాని, సత్యం జ్ఞానం మొదలైన శోధకవాక్యములలోగాని దేనియందును విశేషనిషేధపరమైన శబ్దములేవి యును కనబడవని నిరూపించినపిదప ఒకసారి అద్వైతులు "సద్విద్య మొదలైన వాటిలో భేదనిషేధపరత్వము వ్యక్తముగా తెలియలేదు. భేదనిషేధమును వ్యక్తముగ చెప్పు వేరు వాక్యములున్నవి" అని చెప్పుదురుకదా అని శంకించి, అట్లు భేదనిషేధమును వ్యక్తముగా చెప్పుటవలె కనబడు కొన్ని శ్రుతివాక్యములను ఎత్తి వాటి అర్థమును పరివోధించుచున్నారు. అట్లు రెండు వాక్యములే ఇచ్చట విచారింపబడుచున్నవి.

అథాత ఆదేశో నేతి నేతి- ఈవాక్యముబృహదారణ్యకోపనిషత్తులో నాలుగవ అధ్యాయమందు మైడవ బ్రాహ్మణమందు ఉన్నది దాని ప్రకరణమును మొదట తెలుసుకొనవలెను. అచ్చట శ్రుతి

"ద్వేవావ బ్రహ్మణో రూపే మూర్తం అమూర్తంచ" (బ్రహ్మమునకు రెండు శరీరములు, వాటిలో ఓకటి కఠినము, మరియొకటి కఠినము కానిది) అని



**సర్వగుణవిశిష్టం బ్రహ్మాభిధీయత ఇతి పూర్వమేవోక్తమ్॥**

**అథాత ఆదేశో నేతి నేతి" ఇతి బహుధా నిషేధో దృశ్యత ఇతి చేత్, కిమత్ర నిషిధ్యత ఇతి వక్తవ్యం । "ద్వే వావ బ్రహ్మణో రూపే**

---

పాదించుట శ్రమయే(అనగా ఆ భ్రమ సంభవించకనేపోవును)అనియును కాదు. ఎందుకనగా, ఎవరిమతమునందు చేతనునికి యుండు దోషసంబంధమును దోషము ఆశ్రయించియుండుటయు పారమార్థికమో, వానిమతమున పారమార్థికమైన దోషముతోనున్నవానికి అపాకమార్థికములైయున్న గంధర్వనగరము మొదలైన భ్రమల దర్శనము ఉపపన్నమగును. ఎవనిమతమున దోషసంబంధము అపారమార్థికమో దోషము ఆశ్రయించుట కూడ అపారమార్థికమో వాని మతమందును ఆశ్రయము అపారమార్థికమై

---

ఆరంభించెను. "తదేతన్మూర్తం" (కఠినమైన రూపము) అని మూర్తముయొక్క రూపలక్షణమును, "అథామూర్తం"(కఠినముకాని రూపము) అని అమూర్తముయొక్క లక్షణమును విస్తారముగా ఉపపాదించి, ఇంకను కొన్ని వాక్యములచే మూర్తామూర్త రసోపాసనచింతాప్రకారమునుగురించి చెప్పిన తరువాత, "అథాద ఆదేశో నేతి నేతి" అను వాక్యమును చెప్పుచున్నది.దీని అర్థము- ఇచ్చట చేయబడు ఉపదేశము ఏమనగా- ఇటువంటిదికిదు, ఇటువంటిది కాదు అనియే. అనగా - మూర్తామూర్త కమైన రెండు శరీరములు బ్రహ్మమునకు ఉండును అనియే. అనగా - మూర్తా-మూర్తాత్మకమైన రెండు శరీరములు బ్రహ్మమునకుండునని చెప్పుటచేత ఇంత అని ఒకపరిచ్ఛేదమును బ్రహ్మమునకు చెప్పబడినట్లైనది. అట్టి ఏవిధమైన పరిచ్ఛేదమును అది కలిగినది కాదు అని దాని తాత్పర్యము. ఈ అర్థమే ప్రకరణమునకు తగినది. అద్వైతులు చెప్పునట్లు 'నేతి నేతి' (ఇటువంటిది కాదు, ఇట్టిది కాదు) అనువాక్యమునకు ప్రపంచమే లేదు అని అర్థమును చెప్పుట ప్రకరణమునకు అనుగుణమైనది కాదు. అంతేకాక, ఈ వాక్యమునకు పిదప ఆ శ్రుతిలోనే

"న హ్యేతస్మాదితినేత్యన్యత్పరమస్తి" అను వాక్యమును కనబడుచున్నది. దీని అర్థము - ఇతి 'నేతి' (యద్బ్రహ్మ ప్రతిపాదితం, తస్మాత్)ఏతస్మాదన్యత్(వస్తు) పరం న హ్యస్తి- వెనుక చెప్పినట్లు ఇట్టిది కాదు అని ఏ బ్రహ్మము ప్రతిపాదింపబడి

మూర్తం అమూర్తం చ" ఇతిమూర్తామూర్తాత్మకః ప్రపంచః సర్వోపి నిషిధ్యత ఇతి చేత్ బ్రహ్మణో రూపతయా అప్రజ్ఞాతం సర్వం రూపత యోపదిశ్య పునస్తదేవ నిషేద్ధుమయుక్తమ్, 'ప్రక్షాళనాద్ధి పంకస్య దూరాదస్పర్శనం వరమ్" ఇతి న్యాయాత్. కస్తర్హి నిషేధవాక్యార్థః? సూత్రకారః

యున్నను అట్టి భ్రమదర్శనము ఉపపన్నమవకూడదుగనుక, మీమతము నందు నిరధిష్ఠానభ్రమ అసంభవము దురుపపాదమే. 'సత్యంజ్ఞానం' ఆనందో బ్రహ్మ'ఇత్యాది శోధకవాక్యములచేతను సమస్తకల్యాణగుణవిశిష్టముగనే

యున్నదో దానికంటె వేరొక ఉత్కృష్టమైన వస్తువు లేదు, అన్యత్ పరం నాస్తి' వేరొక ఉత్కృష్టమైన వస్తువు లేదు) అని చెప్పుటకు బదులుగా అన్యత్ నాస్తి (వేరొక వస్తువు లేదు) అని మాత్రము చెప్పియుండుపక్షమున బ్రహ్మముకంటె భిన్నమైన ఇతరపదార్థములన్నియు నిషేధించబడుచున్నవి అని చెప్పవచ్చును. అట్లు చెప్పలేదే! ఈవాక్యముతరువాత

"అథ నామధేయం సత్యస్య సత్యం - ప్రాణావై సత్యం, తేషామేష సత్యమ్" అని యొక వాక్యమును చెప్పుటతో ఆ ప్రకరణము ముగియుచున్నది. దీని అర్థము - ప్రాణా వై సత్యమ్- ప్రాణములుఅని చెప్పబడు జీవులు ప్రకృతివలె ఎట్టి స్వరూపవికారమును లేనివగుటచే సత్యములు, అని చెప్పబడుచున్నది. ఏష తేషామపి సత్యమ్ - పరమాత్మ, ఆ జీవులవలె జ్ఞానసంకోచరూపవికారము లేనివాడు గనుక ఆ వాటికంటెను సత్యమని చెప్పబడుచున్నది. అథ సత్యస్య సత్యమ్(ఇత్యస్య) నామధేయమ్ - కనుక ఈ పరమాత్మకు సత్యమునకు సత్యము అని పేరు చెప్పబడుచున్నది. ఈ వాక్యముచే బ్రహ్మమునకు సత్యత్వము మొదలైన గుణములును ప్రతిపాదింపబడుచున్నవి. ఇట్లుండుటలో "నేతి నేతి" అనుటచే సమస్తభేదములును నిషేధింపబడుచున్నవి అని ఎట్లు చెప్పగలము?

బ్రహ్మణో రూపతయా అప్రజ్ఞాతం సర్వం రూపతయా ఉపదిశ్య- ఈ శ్రుతి మొదట మూర్తామూర్తమైన ప్రపంచము బ్రహ్మమునకు శరీరము అని ఉప దేశించి, వెంటనే ఆ ప్రపంచమునే అది నిషేధించుచున్నది అని చెప్పుట యుక్తము కాదు. అట్లు నిషేధించినచో శ్రుతియొక్క మాటను నమ్మదగినదికాకపోవును.



స్వయమేవ వదతి-'ప్రకృతైతావత్త్వం హి ప్రతిషేధతి తతో బ్రవీతి చ భూయః" ఇతి. ఉత్తరత్ర "అథ నామధేయం సత్యస్య సత్యం ప్రాణావై సత్యం తేషామేష సత్యం" ఇతి సత్యాదిగుణగణస్యప్రతిపాదితత్వాత్ బ్రహ్మము ప్రతిపాదింపబడినది అని వెనుకనే వివరించియున్నాము. సామానాధి కరణ్యమునకు సరియైన అర్థమును తెలుసుకొనినచో ఒకే వస్తువునకు అనేక గుణములతోనుండుస్వభావము విరుద్ధముకాదనియు అచ్చట నిషేధింపబడుచున్నది.

"అథ... దృశ్యతే- "అథాత ఆదేశో నేతి నేతి" (ఉపదేశము చెయ్యబడుచున్నది. అది ఏమనగా, ఇట్లు లేదు, ఈ విధముగ లేదు అనియే) అను వాక్యమున అనేకములైన నిషేధములు కనబడుచున్నవిగదా అన్నచో, ఇచ్చట

నిషేధవాక్యముకూడ అప్రమాణమగును. అది కావలసినది కాదుగదా! ప్రపంచము అందరికిని తెలసిన వస్తువే అయినను 'ఆ ప్రపంచము బ్రహ్మమునకు శరీరము' అను విషయము అందరికిని తెలియదు. అట్లు తెలియకనేయుండు విషయమునే ఇచ్చట శ్రుతి ఉపదేశించుచున్నది అని 'అప్రజ్ఞాతమ్' అను శబ్దము చెప్పుచున్నది. అట్లు ఉపదేశించబడు విషయము నిషేధార్హముగనుండలేదు అని సూచన.

"ప్రక్షాళనాద్ధి పంకస్య..."- ఈవిధముగ మొదట ఉపదేశించి తరువాత నిషేధించుట అనుపపన్నమని చూపుటకు ఈ పురాణవచనము ఇచ్చట చెప్పబడుచున్నది. దీని అర్థమేమనగా - బురదను పులుముకొని కడుగుకొనుటకంటె బురదకు దూరమునుండుటయే మంచిదికదా" అని.

సూత్రకారః- బ్రహ్మసూత్రకారుడు. ప్రకృతైతావత్త్వం హి ప్రతిషిధ్యతి తతో బ్రవీతి చ భూయః" అనునది బ్రహ్మసూత్రములో 3వ అధ్యాయము, 2వపాదము లో 21వ సూత్రము. దీని యర్థమేమనగా - ప్రకృతైః- బ్రహ్మమునకు రెండు రూపములు' మొదలైనవాక్యముచేత ప్రతిపాదితములన రూపములచేత, ఏతావత్త్వం- ఏ పరిచ్ఛిన్నత్వలక్షణప్రకారము బ్రహ్మమునకు చెప్పబడుచున్నదో, ఆ ప్రకారమునుగదా, ప్రతిషేధతి హి- "ఇట్టిది కాదు ఇటువంటిది కాదు" అను వాక్యము నిషేధించుచున్నది! తతః- ఆకారణముచేతననే భూయోబ్రవీతి చ- అట్లు నిషేధించిన పిదపను మరల

**'పూర్వ ప్రకృతైతాన్మాత్రం న భవతి బ్రహ్మ' ఇతి బ్రహ్మణస్తావన్మాత్రతా ప్రతిషిధ్యత ఇతి సూత్రార్థః। "నేహనానాస్తి కించన" ఇత్యాదినా నానాత్వప్రతిషేధ ఏవ దృశ్యత ఇతి చేత్, అత్రాప్యుత్తరత్ర "సర్వస్య వశీ సర్వస్యేశానః" ఇతి సత్యసంకల్పత్వ సర్వేశ్వరత్వ ప్రతిపాదనాత్ చేతనాచేతనసర్వవస్తు శరీర...శ్వర ఇతి సర్వప్రకారసంస్థితః సర్వేశ్వరః**

---

ఏవి నిషేధింపబడునవో చెప్పవలెను. "ద్వేవావ బ్రహ్మణా రూపే మూర్తం చామూర్తం చ'' (బ్రహ్మమునకు రెండు శరీరములు ప్రసిద్ధములు. కఠినమైయుండునది యొకటి, కాఠిన్యము లేకుండ యుండునది యొకటి) అను వాక్యముచే, కఠినమైనది ఒకటి, కాఠిన్యములేనిది యొకటి అను వీటిని స్వరూపముగాగల ప్రపంచమంతయును నిషేధింపబడుచున్నదన్నచో, అది యుక్తము కాదే! ఎందువలననగా - ఇంతవరకును తెలియకనే యుండిన ప్రపంచమంతయు బ్రహ్మయొక్క రూపము' అను విషయమును మొదటలో ఉపదేశించి, తిరిగి దానిని నిషేధించుట అనునది ఎట్లు యుక్తమగును? బురదను తగిలించుకొని దానిని కడుగుకొనుట కంటె ఆ బురదకు దూరముగా పోవుటయే యుక్తము. అట్లే కొత్తగా ఒకదానిని ఉపదేశించి పిదప అది మిథ్య అని నిషేధించుటకంటె ఉపదేశమును చెయ్యకుండుటే శ్లాఘ్యముగదా! కాని ఇచ్చట తెలియబడు నిషేధవాక్యమునకు అర్థమేమి? అన్నచో, దానికి

---

**బ్రహ్మమునకు సత్యత్వము మొదలైనగుణమును చెప్పుచున్నది. కనుక 'నేతి నేతి' అనునది బ్రహ్మముయొక్క సవిశేషతను నిషేధించుట లేదు, ప్రస్తుతమైన పరిచ్ఛేదమునుమాత్రము నిషేధించుచున్నది అని చెప్పవలెను.**

**నేహ నానాస్తి కించన" - ఈవాక్యమును బృహదారణ్యకోపనిషత్తులో 6వ అధ్యాయములోనిది. దీని అర్థము- ఇహ- ఈ బ్రహ్మమందు (అనగా మనసై-వానుద్రష్టవ్యః అని సాక్షాద్దర్శనసమానమైన ధ్యానముచేత దర్శింపబడవలసిన వస్తువు అని నిర్దేశింపబడిన బ్రహ్మమువద్ద) కించన నానా- స్వల్పమైన నానాత్వము కూడ (నానాత్వము అనగా భేదము అని అర్థము) నాస్తి- లేదు. ఈవాక్యముచే భేదము నిషేధింపబడుచున్నదా అని శంకించుచున్నారు.**

**అత్రాప్యుత్తరత్ర- నేతి నేతి" అనువిషయమువలె ఇచ్చటను దీనికి తరువాత**



**స ఏక ఏవేతి తత్రప్రత్యనీకాబ్రహ్మాత్మనానాత్వం ప్రతిషిద్ధం, న భవదభిమతమ్। సర్వా స్వేవంప్రకారాసు శ్రుతిషు ఇయమేవ స్థితిరితి న క్వచిదపి బ్రహ్మణః సవిశేషత్వనిషేధకః కోపిశబ్దో దృశ్యతే'**

**ఇతి బ్రహ్మాజ్ఞానపక్షస్యశ్రుత్యపేతమ్**

---

సమాధానమును సూత్రకారుడే "ప్రకృతైతావత్త్వం హి ప్రతిషేధతి తతో బ్రవీతి చ భూయః'' (బ్రహ్మము వెనుక చెప్పబడిన పరిమితులు లేనిది అని ఆ పరిమితిని మాత్రము శ్రుతి నిషేధించుచున్నది) అని చెప్పియున్నారు. ఎందు కనగా ఇట్లు నిషేధించినపిదప శ్రుతి అథ నామధేయమ్ ఇత్యాదివాక్యముచే బ్రహ్మమునకు సత్యత్వము మొదలైన అనేకగుణగణములను చెప్పుచున్నదిగదా! "నేహ నానాస్తి కిఞ్చన'' మొదటుగాగల వాక్యముచేత బ్రహ్మమునకు నానాత్వము నిషేధించబడుచున్నదే అన్నచో, ఇచ్చటకూడ-

---

**వచ్చు వాక్యము ఈవాక్యముచే ఏమి నిషేధింపబడుచున్నది అనునది చెప్పుచున్నది. తరువాతి వాక్యమేమనగా "సర్వస్య వశీ సర్వస్యేశానః సర్వస్యాధిపతిః" అనునదియే. ఈ వాక్యము ముముక్షువుచే ఉపాసింపదగిన బ్రహ్మమును చెప్పుచున్నది. దీని అర్థము- సర్వస్య వశీ- స్వేతరమైనదంతయు తన వశములోగలవాడు. (సర్వో యస్య వశే వర్తతే స వశీ) సర్వస్యేశానః- అందరను నియమించువాడు, సర్వస్యాధిపతిః - అందరికిని శేషిగానున్నవాడు. ఇట్లు చెప్పుట, సత్యకామత్వము మొదలైన అపహతపాప్మత్వపర్యన్తమైన సకలసద్గుణములకును ఉపలక్షణము. ఇట్లు బ్రహ్మమునకు సర్వేశ్వరత్వము చెప్పబడుటచే 'ఈశ్వరుడు చేతనాచేతనరూపసర్వ వస్తువులను శరీరముగా గలవాడు బ్రహ్మమును ఆత్మగా లేని వస్తువే లేదు.'అని చెప్పబడెను. కనుక 'నేహనానాస్తి కించన' అనుటచే నిషేధింపబడు నానాత్వము బ్రహ్మాత్మకముగాని నానాత్వమే అని చెప్పబడుచున్నదని ఈ ప్రకరణతాత్పర్యముని నిశ్చయించవలెను. అద్వైతులు చెప్పు విశేషనిషేధమును అర్థముగా చెప్పుట తరువాతి వాక్యమైన సర్వస్య వశీ ఇత్యాదివాక్యమునకు అనుగుణముకాదు.**

**అపి చ- గ్రన్థారంభమందు 'పరం బ్రహ్మైవాజ్ఞం' అను శ్లోకమందు 'శ్రుతిన్యాయాపేతమ్' అనుపదముచే పరపక్షములన్నియు శ్రుతులకును**

శ్రీః

## బ్రహ్మాజ్ఞానపక్షస్య న్యాయాపేతత్వమ్

**అపి చ 'నిర్విశేషజ్ఞానమాత్రం బ్రహ్మ, తచ్చ అవిద్యాతిరోహితస్వ స్వరూపం స్వగతనానాత్వం పశ్యతి' ఇత్యయమర్థో న ఘటతే। తిరోధానం నామ ప్రకాశనివారణమ్। స్వరూపాతిరేకిప్రకాశధర్మానభ్యుపగమేన ప్రకాశస్యైవ స్వరూపత్వాత్ స్వరూపనాశ ఏవ స్యాత్। 'ప్రకాశపర్యాయం**

---

ఆ నిషేధము మీకు అభిమతమైనదికాదు ఎందుకనగా తరువాత నున్న 'సర్వస్య వశీ' ఇత్యాది వాక్యమందు బ్రహ్మము సత్యసంకల్పమైన వస్తువు, అది సర్వేశ్వరత్వము గలది అని చెప్పబడియున్నదిగదా! అనగా - చేతనాచేతన వస్తువులన్నిటిని ఆ ఈశ్వరుడొక్కడే శాసించుచు ధరించుచు నియమించుచు సర్వప్రకారములుగను వాటిని తనశరీరముగా కలిగియున్నవాడు అని చెప్పబడినది. కనుక ఇచ్చట నిషేధింపబడు విషయము బ్రహ్మమునకు శరీరముగా కాకపోవుట నానాత్వమే(అనగా ఏవస్తువును బ్రహ్మమును ఆత్మగాలేనిది లేదని చెప్పబడెను.) ఇట్టిశ్రుతులన్నిటిలోను ఈ అర్థమే చెప్పబడుచున్నదేతప్ప ఎక్కడను బ్రహ్మము విశేషములతోకూడినది అనుటను నిషేధించు శబ్దమొ

---

న్యాయములకును విరుద్ధములే అని సూచింపబడినది. అట్లే అచ్చట సూచించి శ్రీభాష్యకారులు మొదట ఆ పరపక్షములలో శాంకరపక్షమును ఎత్తుకొని దానిశ్రుత్యభేదత్వమును "తత్ర ప్రథమపక్షస్య' అనుదగ్గరనుండి "శబ్దో దృశ్యతే" అనువరకు గ్రంథముచేత నిరూపించిరి. ఇక, ఆ పక్షముయొక్క న్యాయాపేతత్వమును నిరూపింప ఆరంభించుచున్నారు.

ఇచ్చట చెప్పబడు విరోధమేమనగా– ఆ శాంకరపక్షమందు వ్యాహతార్థము చెప్పబడుచున్నదనియే. అనగా– ఆరంభమునుండి చివరివరకును విరోధమే కనబడుచున్నదని చెప్పబడినదన్నమాట. బ్రహ్మమును జ్ఞానస్వరూపమనియు, ఆ జానము స్వయంప్రకాశమనియు, అది నిత్యమనియు మొదట చెప్పి, తనువాత తానికి అవిద్యచే తిరోధానము కలుగుచున్నదనియు వారు చెప్పుదురు. ప్రకాశమునకు తిరోధానమేర్పడినచో అది అట్టి తిరోధానమును పొందునపుడు స్వయంప్రకా



**జ్ఞానం నిత్యమ్ స చ ప్రకాశోవిద్యానివారితః'ఇతి బాలిశభాషితమిదమ్। అవిద్యయా ప్రకాశస్తిరోహిత ఇతి ప్రకాశోత్పత్తిప్రతిబంధో వా విద్యమానస్య వినాశోవా। ప్రకాశస్యానుత్పాత్యత్వాద్వినాశ ఏవ స్యాత్। ప్రకాశో**

---

క్కటియైనను కానరాదు. బ్రహ్మాజ్ఞానపక్షమున శ్రుతివిరోధదర్శనము ముగిసెను.

---

శత్వము లేకపోవునుగనుక దానిని ఎప్పుడును స్వయంప్రకాశమని చెప్పుట అసత్యమే యగును. కనుక, వారుచెప్పునది వ్యాహతార్థమగుచున్నది. "విజ్ఞానఘనః, నిత్యం విభుమ్' ఇత్యాది శ్రుతివాక్యములు బ్రహ్మమును జ్ఞానస్వరూపమనియు, నిత్యమైన వస్తువనియు, చెప్పుచున్నవి 'అనృతేన హి ప్రత్యూఢాః' ఇత్యాది వాక్యములుదానికి తిరోధానమును చెప్పుచున్నవి; రెండును శ్రుతిలోనే చెప్పబడియుండుటచే, అది వ్యాహతి కానేరదు. అనినచో శ్రుతిగా యున్నను వ్యాహతార్థమును చెప్పుటకు అది అనర్హమే. శ్రుతి ఎప్పుడును వ్యాహతార్థమును బోధింపజాలదు. అట్లు వ్యాహతార్థమును అది చెప్పు పక్షమున అది అప్రమాణమేకావలెను' అని ఆక్షేపించ వచ్చును. 'న హి వచనవిరోధో న్యాయః ప్రవర్తతే"(శ్రుతివచనము స్పష్టముగానుండు పక్షమున ఇచ్చట న్యాయము ప్రవర్తించలేదు) అన్నచో, శ్రుతికి విరోధమైన న్యాయము అవ్యాహతమనుట నిజమే కాని అది వచనాన్తరవిరోధమురాకుండ యున్నపుడుమాత్రమే అంగీకరించతగినది. వచనాంతరవిరోధము వచ్చినచో అవ్యాహతము కాలేదు. ప్రకృతమున అనృతేన హి ప్రత్యూఢాః అనువాక్యబలముతో బ్రహ్మమునకు తిరోధానమును చెప్పు పక్షమున నిత్యం విభుమ్ అను స్వయంప్రకాశమైన బ్రహ్మమునకు నిత్యత్వమును చెప్పు వచనానంతరములు బాధింపబడునుగనుక, వెనుక చెప్పబడిన వ్యాహతి అను దోషము అవశ్యము వచ్చుచున్నది' అని ప్రతివచనము చెప్పబడుచున్నది. 'మీరును ఆ శ్రుతివాక్యముల న్నింటిని అంగీకరించుటచేత మీ పక్షమునను ఆ దోషమువచ్చునుగదా! అని ప్రశింనంచినచో 'మాసిద్ధాంతము వేరు, ఆ శ్రుతివాక్యములకు మేము చెప్పు అర్థమును వేరు, కనుక ఆదోషము మాపక్షమున రాదు' అని సమాధానము. మా పక్షమున బ్రహ్మము వేరు జీవాత్మ వేరు, బ్రహ్మము అనునది హేయగుణరహితము, కల్యాణగుణపూర్ణము కంటికి కనబడు ఈ ప్రపంచమంతయు

**నిత్యో నిర్వికార స్తిష్ఠతీతి చేత్, సత్యామప్యవిద్యాయం బ్రహ్మణి న కించి త్తిరోహితమితి నానాత్వం పశ్యతీతి భవతామయం వ్యవహారః**

---

అపిచ....అనిర్వచనీయ ఏవ- 'బ్రహ్మము ఎట్టి విశేషములేని కేవలము జ్ఞానమాత్రము, అది అవిద్యచే తిరోధానించబడిన స్వరూపమును గలదై, తనవద్దనే ఎన్నోవిధములైన వస్తువులను చూచుచున్నది' అని చెప్పుట న్యాయమునకును తగినదికాదు. 'తిరోధానముచేయుట' అనగా 'ప్రకాశమును

---

పరమార్థమైన వస్తువు, ఆయన విభూతి, ఈ బ్రహ్మమునకు మేము ఎట్టి తిరోధానమును అంగీకరించకనే జీవాత్మలకు మాత్రము దానిని చెప్పుచున్నాముగనుక, వ్యాహతి అనునది మాపక్షమున జీవాత్మవిషయము. జీవాత్మను పరమాత్మభిన్నముగా మీరు అంగీకరించలేదుగనుక మీ పక్షమందు అది పరమాత్మవిషయము యగుచున్నది. కనుక వ్యాహతియు దర్శనమగుచున్నది అని ఇచ్చట చెప్పబడు విషయము.

స్వరూపాతిరేకిప్రకాశధర్మానభ్యుపగమేన- బ్రహ్మస్వరూపముకంటె ప్రకాశమనునది వేరైనది గనుక, ఆ ప్రకాశమునకు తిరోధానము వచ్చునప్పుడు స్వరూపమునకు ఎట్టి హానియు రాలేదు" అని మీరు చెప్పినచో అప్పుడు ఈ దోష ప్రసంగమేరాదు. అట్లు మీరు చెప్పలేదుగదా! అని తాత్పర్యము.

బాలిశభాషితమ్- నిరూపణాశక్తులు చెప్పుమాట. అనగా వ్యాహతార్థమని చెప్పబడెను.

దేవాదిస్వరూపాత్మాభిమానే- దేవ,మనుష్య,తిర్యక్,స్థావరములు అను విభాగమంతయు దేహములనుబట్టియేగాని ఆత్మనుబట్టి వచ్చినది కాదు. కాని మేము అనాది కర్మార్థమైన ప్రకృతిసంబంధముచే విపరీతజ్ఞానమునకు పాత్రమై "నేను దేవుడను, నేను మనుష్యుడను" ఇత్యాదిభ్రమను పొందుచున్నాము. ఈ భ్రమము మనకు సహజముగానున్న జ్ఞానముయొక్క తిరోధానముచేత కలుగుటచేత మనము తిరోధానమును అంగీకరించవలెనని అట్లు అంగీకరించినచో జ్ఞాన స్వరూపమైన ఈజీవులకు స్వరూపనాశము వచ్చునుగనుక మాపక్షమందును వ్యాహతార్థరూపమైనదోషము తుల్యమే అని వారు ప్రతిబందీరూపమున చెప్పుదురు. ఈ ఆక్షేపమునకు మేము ఎట్టి పరిహారమును చెప్పుదుమో ఆ పరిహారము వారికిని



**సత్స్వనిర్వచనీయ ఏవ।**

**నను చ భవతాపి విజ్ఞానస్వరూప ఆత్మాభ్యుపగన్తవ్యః, స చ స్వయం ప్రకాశః। తస్య చ దేవాదిస్వరూపాత్మాభిమానే స్వరూపప్రకాశ తిరోధాన మవశ్యమాశ్రయణీయమ్, స్వరూపప్రకాశే సతి స్వాత్మన్యాకారా న్తరాధ్యాసాయోగాత్। అతో భవతశ్చాయం సమానో దోషః। కించాస్మా**

---

కప్పివేయుట' అని అర్థము. మీరు 'బ్రహ్మముయొక్క స్వరూపమొకటి, దాని ప్రకాశమనునది ఆ స్వరూపముకంటెవేరైన ఒకధర్మమ'ని అంగీకరించలేదు గనుక ప్రకాశమేస్వరూపమని చెప్పుచున్నారు. అట్టి ప్రకాశమునకు అడ్డు వచ్చినచో బ్రహ్మస్వరూపమే నష్టమగునుగదా! 'ప్రకాశమని మేముచెప్పు వస్తువు నిత్యమైన జ్ఞానమే, ఆప్రకాశము అవిద్యచే నివారింపబడుచున్నదని మాత్రము మేము చెప్పుచున్నాము' అన్నచో అది అజ్ఞానులుచెప్పువాదమే యగును. 'ప్రకాశము అవిద్యచే కప్పబడుచున్నది' అనుటకు ప్రకాశము ఉత్పత్తిని పొందక అడ్డుకొనబడుచున్నది అనుట పూర్వమే యున్న ప్రకాశము వినాశమును పొందుచున్నది అని అర్థముచెప్పవలెను. ప్రకాశమును ఉత్పత్తిచెయ్యగల

---

సరిసమానమే అనియే వారి తాత్పర్యము. ఒకడు మనను దొంగ అని చెప్పినచో నీవును దొంగవే అని వానినిచూచి చెప్పునపుడు అన్నింటియందును పరిహార తుల్యత్వమే తాత్పర్యమని పెద్దలు ఒప్పుకొనినారు. అట్లే శాంకరులు ఇచ్చట ప్రతిబందిని చెప్పుదురని తెలియును.

కించ- శాంకరులు, 'మీకును ఆదోషము వచ్చునే' అని చెప్పునపుడు మాపక్షమున దోషాధిక్యము వచ్చునని చెప్పుదురు. వారు ఒకే ఆత్మను ఒప్పుకొనుటచే వారి పక్షమున ఒక వ్యవస్థాభంగము మాత్రమే వచ్చుననియు మేము అనేకాత్మలను అంగీకరించుటచేత మాపక్షమందు అనేకవ్యవస్థాభంగములు వచ్చునని వారు అభిప్రాయపడి దోషాధిక్యతను చెప్పుదురు.

స్వభావతః- ఇచ్చట శ్రీభాష్యకారులు తామంగీకరించిన సిద్ధాంతవిషయములను, వాటి శ్రుతిస్మృత్యాది ప్రమాణములను చెప్పుచున్నారు. 'స్వభావతః' నుండి

**దేకస్మిన్నేవాత్మని భవదుదీరితం దుర్ఘటత్వమ్, భవతామాత్మానన్త్యాభ్యుప గమాత్ సర్వేష్వయం దోషః పరిహరణీయః'।**

**అత్రోచ్యతే। స్వభావతో మలప్రత్యనీకానన్తజ్ఞానానందైకస్వరూపం స్వాభావికానవధికాతిశయాపరిమితోదారగుణసాగరం నిమేషకాష్ఠాకలా ముహూర్తాది పరార్థపర్యన్తాపరిమితవ్యవచ్ఛేదస్వరూప సర్వోత్పత్తిస్థితి వినాశాది సర్వపరిణామనిమిత్తభూతకాలకృతపరిణామాస్పృష్టానన్తమహా**

---

వస్తువు కాదుగనుక మొదటి అర్థము అనుపపన్నమే అగును. అది వినాశమును పొందుచున్నది అను రెండవ అర్థమే ఉపపన్నమవవలెను. ఈ అర్థము 'ప్రకాశము నిత్యముగను, నిర్వికారముగను ఉన్నది'' అని చెప్పినచో అవిద్యచే కప్పివేయబడుచున్నదిఅని చెప్పుట దానిని బాధించినట్లేగదా! కనుక 'ప్రకాశము నిత్యము, అది అవిద్యచే కప్పబడుచున్నది కూడ' అను అర్థము విద్వత్సన్నిధిలో చెప్పతగినదే కాదు.

నను చ...భూతసంఘాతాః- మీరును ఆత్మ జ్ఞానస్వరూపమనియు ఆ జ్ఞానము స్వయంప్రకాశమనియు, ఒప్పుకొనుచున్నారు. అట్టి ఆత్మకు తాను దేవ,మనుష్యాది అభిమానము కలుగునప్పుడు, ఆతడి స్వయంప్రకాశమైన స్వరూపమునకు తిరోధానముకలుగుచున్నదని మీరును ఒప్పుకొనవలెను.

---

**కింన సేత్స్యతి' వరకునున్న వాక్యముచేత సిద్ధాంతము చెప్పబడుచున్నది. మేము అంగీకరించు ప్రమేయవస్తువు పరమార్థము, ప్రమాణమును పరమార్థమే' అనునది ముఖ్యవిషయము. "హేయగుణరహితము, కల్యాణగుణాకరమునగు బ్రహ్మమే ప్రమేయము, దానిని తెలుసుకొనుటకు అనాదినిధనమై, అపౌరుషేయమైన వేదమే ప్రమాణము' అని దానిని వివరించుచున్నారు. వాక్యాన్వయము- ఏవం విధం పరంబ్రహ్మవేద్యమేవం విధంవేదం చాభ్యుపగచ్ఛతాం కిన్నసేత్స్యతి?' (ఇట్టి బ్రహ్మమును తెలియబడవలసిన వస్తువుగను, ఇట్టివేదమును దానికి ప్రమాణము గను అంగీకరించు మాకు అవ్యాహతమైన అర్థము ఎట్లుసిద్ధించదు?) అనియే. ఇచ్చట బ్రహ్మమునుగూర్చి నాలుగువిషయములు చెప్పబడుచున్నవి - 1) బ్రహ్మము హేయగుణరహితము, 2) బ్రహ్మము కల్యాణగుణాకరము, 3) అది నిత్యవిభూతి విశిష్టము, 4) అది**



**విభూతి, స్వలీలాపరికరస్వాంశభూతానన్తబద్ధముక్తనానావిధచేతన తద్భోగ్యభూతానన్త వివిధపరిణామాస్పదచేతనేతర వస్తుజాతాన్తర్యామిత్వ కృత సర్వశరీరత్వ సర్వప్రకారావస్థితం పరంబ్రహ్మ చ వేద్యమ్, తత్సాక్షాత్ కారక్షమ భగవద్ద్వైపాయన పరాశర వాల్మీకి మనుయాజ్ఞవల్క్యగౌత**

---

ఎందుకనగా, స్వరూపప్రకాశము కప్పబడకనుండు పక్షమున దేవమనుష్యాది విపరీతాభిమానము వానికి జనించదుగదా! కనుక మాకు ఎట్టి వ్యాహతిరూప మైన దోషమును చెప్పుచున్నారో అది మీకును సమానమే. అంతేకాక మేము ఒకే ఆత్మను ఒప్పుకొనుటచే మీరు చెప్పు దోషము ఆ ఒక్కఆత్మకు

---

**లీలావిభూతివిశిష్టము.**

**మలప్రత్యనీకానన్తజ్ఞానానందైకస్వరూపమ్- మలప్రత్యనీకమ్ అనగా మలవిరోధి అని అర్థము అనగా బ్రహ్మము హేయములు లేనిది అని మాత్రమేకాక, హేయములను పోగొట్టుస్వభావముగలది అనియును దీనిచే సిద్ధించుచున్నది. 'అనన్తమ్' అనగా అపరిచ్ఛిన్నము అని అర్థము.**

**స్వాభావికానవధికాతిశయాపరిమితోదారగుణసాగరమ్- స్వాభావికశ్చ అనవధికాతిశయశ్చ అపరిమితశ్చ గుణసాగరో యస్య అని విగ్రహవాక్యము. 'స్వాభావికీ జ్ఞానబలక్రియా చ" అనువాక్యముచే పరమాత్మయొక్క గుణములు స్వభావసిద్ధములని వ్యక్తము. 'నిరవధికాతిశయః' అనుదానికి లెక్కకు మించిన అని అర్థము. ఇట్టి గుణగణములచే పూర్ణునిగానున్న ఆయన భ్రమకు ఆస్పదము కానేరదని సూచన.**

**నిమేష....అవస్థితమ్- వెనుక బ్రహ్మమునకు భ్రమాశ్రయత్వము అనుపపన్నము అని వివరించబడినది ఇప్పుడు ఆ బ్రహ్మముయొక్క విభూతులకు భ్రమవిషయత్వము అనుపపన్నమనునది వివరింపబడుచున్నది. శ్రీభగవానుని విభూతులు నిత్యవిభూతి అనియు, లీలావిభూతియనియు రెండువిధములైనవి. నిత్యవిభూతి అనునది ఒక స్థానవిశేషము. ఈ లోకములన్నియు ప్రకృతియొక్క వికారములు. ఆ నిత్యవిభూతి అనునది అప్రాకృతము కనుక అచ్చట ఉత్పత్తి, వినాశము మొదలైన వికారములు లేవు. ఈ లోకములలో కనబడు ఏ వికారమును అక్కడ లేదు. కర్మబంధము తొలగి భగవత్ప్రాప్తి పొందినవారు అచ్చటనుందురు.**

**మాపస్తమ్బప్రభృతి మునిగణప్రణీత విధ్యర్థవాద మన్త్రరూపవేదమూలే తిహాసపురాణ ధర్మశాస్త్రోపబృంహణపరమార్థభూతానాదినిధనావిచ్ఛిన్న**

సంబంధించినంతవరకే కలుగును. మీరు అనంతములైన ఆత్మలను చెప్పుదురుకదా! అన్ని ఆత్మల విషయముననను ఈదోషమును మీరు పరిహరించవలెను' అన్నచో దానికి సమాధానము చెప్పబడుచున్నది. మేము అంగీకరించిన బ్రహ్మము స్వభావముచేతనేసమస్తమైన హేయములకును ఎదిరియైన వస్తువు. అపరిచ్ఛిన్నమైన జ్ఞానము ఆనందము వీటినే ధర్మి స్వరూపముగా గలది, స్వాభావికములు అవధిలేని మహిమగలవియును లెక్కకుమించిన ఉదారగుణములన్నిటికిని బ్రహ్మము స్థానము, ఆ బ్రహ్మమునకు నిత్యవిభూతియనియు లీలావిభూతియనియు

**లీలావిభూతి అనునది ఈ ప్రపంచము. ఇది కర్మకారణముగా ప్రకృతిసంబంధమును పొందిన చేతనాచేతనములతోనున్నది. సర్వమునకును భగవానుడు అంతర్యామిగ నుండుటచే అంతయు ఆయనకు శరీరమగుచున్నది. కనుక అంతయు ఆయనకు విశేషణమైన అంశములగుచున్నవి. ఈ రెండు విభూతులును పరమార్థములు ఏదియును భ్రమచే ఏర్పడినది కాదు. ఇదియే ఇచ్చట చెప్పబడుచున్నది.**

**నిమేషము కాష్ఠ, కల, ముహూర్తము అని ఆరంభించి పరార్థము అను దానివరకును ఎన్నో విధములుగ కాలము అనునది విభజించబడినది. ఇట్లు అనేకవిధములుగా పరిణమించు స్వరూపమునుగలది కాలము అనునది "నిమేష... స్వరూప" అనుటచే చెప్పబడినది.'సర్వోత్పత్తి...నిమిత్తభూత" అనుటచే ప్రాకృతవస్తువులలో కనబడు ఉత్పత్తివినాశాది పరిణామములకు ఆ కాలమే కారణమనునది చెప్పబడుచున్నది. ఇట్లు స్వయముగ పరిణామియై ప్రకృతియొక్క పరిణామమునకు హేతువైయుండు కాలముచే నిత్యవిభూతి అనునది కొంచెముకూడ స్పర్శించబడదు అని "కాలకృత.... మహావిభూతి" అను వాక్యముచే తెలియుచున్నది. "నిమేష" అని ఆరంభించి "విభూతి" అనునంతవరకు ఒక పదము. ఈ పదము "బ్రహ్మ" అనుపదమునకు విశేషణము. కాలకృతపరిణామాస్పృష్టా అనన్తమహావిభూతిః యస్య తత్ అనునది విగ్రహము.**



**పాఠసంప్రదాయ ఋగ్యజుస్సామాథర్వరూపానన్తశాఖం వేదం చాభ్యుప గచ్ఛతా మస్మాకం కింన సేత్స్యతి? యథోక్తం భగవతా బోధాయనేన**

రెండువిభూతులు గలవు. వీటియందు నిత్యవిభూతియనునది అనంతము, అది లీలావిభూతికంటెను చాల పెద్దది. ఆవిభూతికి నిమేషము, కాష్ఠ,కల ముహూర్తాది పరార్థపర్యన్తమున్న లెక్కకుమించిన పరిణామములను గల, సకలప్రాకృతవస్తువుల ఉత్పత్తిస్థితివినాశము మొదలైన సకలవిధ పరిణామ ములకును నిమిత్తముగనుండు కాలము ఎట్టి పరిణామమును కలిగించగలది కాదు. లీలావిభూతియనునది బ్రహ్మముయొక్క అంశమైయున్న లెక్కలేని బద్ధులు ముక్తులు మొదలైన అనేకవిధచేతనవర్గములను అందరికిని భోగ్యము లుగను లెక్కలేనన్ని విచిత్రపరిణామాదులకాస్పదమైన అచేతనవర్గములను

**"విభూతి" అనుదానికి ఐశ్వర్యము అని అర్థము. ఈశ్వరుడు నియమించు వాడు. నియమించబడు వస్తువులన్నియు ఆయనయొక్క విభూతులు అని చెప్పబడు సర్వేశ్వరుని విషయములో ఆయనతప్ప ఇతరమైన సమస్తపదార్థములును ఆయనకు విభూతులేయగును.**

**"కలా ముహూర్తాదిమయశ్చ కాలో। నయన్తి భూతేః పరిణామహేతుః॥" అనుదాని అర్థము ఇచ్చట వివరించబడుచున్నది.**

**స్వలీలాపరికర...అవస్థితమ్- దీనిచే ఆ బ్రహ్మము లీలావిభూతివిశిష్ట మనునది చెప్పబడుచున్నది. చేతనాచేతనములతోనున్న ఈ జగత్తుయొక్క సృష్టి అంతయు భగవానుని లీల అని పెద్దలు చెప్పియుండుటచేత, ఈ జగత్తును లీలావిభూతి అని మనము చెప్పుచున్నాము. అవాప్తసమస్తకామునిగనుండు భగవానునికి ఈ లీల ఏవిధముగ ఉపయోగించును అనునది ఒక శంక పుట్టవచ్చును. అవాప్తసమస్తకాముడు అనగా ఎప్పుడు కావలెనని కోరుకొనునో దానిని ఆ క్షణమే పొందుటకు సామర్థ్యమును గలవాడు.అని మాత్రము దానికి అర్థము. కనుక 'లీల అను ఒక ప్రయోజనమునుగలది ఈ జగత్సృష్టి' అని చెప్పుటలో ఎట్టి అనుపపత్తియు లేదు.**

"క్రీడా హరేరిదం సర్వం క్షరమిత్యుపధార్యతామ్।
క్రీడతో బాలకస్యేవ చేష్టాస్తస్య నిశామయ॥"

**మహాభారతే- "యో మామజమనాదిం చ వేత్తి లోకమహేశ్వరం"**

**"ద్వావిమౌ పురుషౌ లోకే క్షరశ్చాక్షర ఏవచ।**

---

కలిగియున్నది. వీటినన్నింటిని ఆ బ్రహ్మము తన లీలాపరికరములుగ కలిగి యుండుటతోబాటు వీటన్నిటియందును తాను అంతర్యామిగా ప్రవేశించి

---

అనునది శ్రీ పరాశరభగవానుని వాక్యము. ఈ జగత్తులో కనబడు వైషమ్యము అంతయు పూర్వకర్మలనే కారణముగా గలదిగనుక విషమసృష్టి కారణముగా ఈశ్వరునివద్ద ఏవిధమైన దోషమును ప్రసంగించలేదు. ఈశ్వరుడు కేవలము నిమిత్తమాత్రుడు కర్మములే ప్రధానకారణము.

"నిమిత్తమాత్రమేవాసౌ సృజ్యానాం సర్గకర్మణి।

ప్రధానకారణీభూతా యతో వై సృజ్యశక్తయః॥" అని శ్రీ పరాశరులే అనుగ్రహించిరి.

స్వాంశభూత- భగవానుడు అంతర్యామిగను, చేతనాచేతనములు ఆయనయొక్క శరీరముగను ఉండుటచే అవియన్నియు ఆయనకు విశేషణమైన అంశములు.

అనన్తబద్ధముక్త- "బద్ధులు భగవానుని లీలలోని వారగుట ఉపపన్నము, ముక్తులను ఆయనయొక్క లీలాన్తర్గతులే అని ఎట్లు చెప్పగలము" అనినచో, భగవానుని మోచనమను లీలయందు వారు అంతర్భూతులైయుండుటచే వారినికూడ లీలాపరికరములలో చేర్చుటలో అనుపపత్తి లేదు.

చేతనేతరవస్తుజాత- అచేతనములైన వస్తువర్గమునకు ఈ వర్గమందు ప్రధానము అవ్యక్తము కాలము మొదలైనవన్నియు చేరియున్నవి. "స్వలీలాపరికర మై, స్వాంశమై యుండు చేతనాచేతనేతరవస్తుజాతము"అని అన్వయము. "తస్య వస్తుజాతస్య యత్ అన్తర్యామిత్వం, తేన కృతం సర్వశరీరత్వేన అవస్థితం ఇత్యర్థః" 'అవస్థితం' అనుదానికి విశిష్టం అని అర్థము. అంతయు ఇట్లు భగవద్విభూతి యగుటచే అవి ఏవిధముగను భ్రమవిషయములగు ప్రసక్తియే లేదని సూచితము.

తత్సాక్షాత్కారక్షమ- అట్టి బ్రహ్మమును సాక్షాత్కరింపయోగ్యులైన. ఇది వారి వాక్యములు ప్రమాణము' అని చూపుచున్నది. వారివాక్యమైన ఇతిహాసము,



**క్షరస్సర్వాణి భూతాని కూటస్థోక్షర ఉచ్యతే॥**

**ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః।**

**యో లోకత్రయమావిశ్య బిభర్త్యవ్యయం శాశ్వతః॥**

---

ఆ కారణముచే వాటినన్నింటిని తన శరీరముగను ప్రకారముగను గలది బ్రహ్మమే తెలుసుకొనవలసినవస్తువు. దానిని తెలుసుకొనుటకు, దానిని సాక్షాత్కరించుకొనుటకు యోగ్యమైన భగవాన్ ద్వైపాయన పరాశర వాల్మీకి మను యాజ్ఞవల్క్య, గౌతమ, ఆపస్తంబులు మొదలైన మహర్షికూటములచే

---

పురాణము ధర్మశాస్త్రములు అన్నియు వేదభాగములైన విధి, అర్థవాదము, మంత్రము ఇవన్నియు మూలముగా గలవిగనుక అవి ప్రమాణములని చెప్పబడు చున్నవి. ఈ ఇతిహాసాదులు వేదమునకు ఉపబృంహణములని చెప్పుదురు. అనగా ఇతిహాసములు మొదలైనవి, వేదముల అర్థములను వివరించునవియని తాత్పర్యము.

ఋగ్యజుస్సామాథర్వరూపానన్తశాఖం- వేదములు నాలుగేకనుక అనన్తశాఖములని ఎట్లు చెప్పగలరనినచో ఆ నాలుగు వేదములకును శాఖాభేదముచే అనంతములని సమాధానము చెప్పబడుచున్నది.

యథోక్తమ్- వెనుక చెప్పబడిన అర్థములకు ప్రమాణముగ మహర్షి వచనములు ఉదాహరింపబడుచున్నవి.

యో మామ్- ఇది భగవద్గీతలోని 10వ అధ్యాయములో 3వ శ్లోకము, అజమ్-జన్మములేనివానిన. జన్మాంతరకర్మచే బద్ధచేతనులకు కలుగు అచిత్సం సర్గముచేతగదా జన్మవచ్చుట. అట్టి జన్మము భగవానునికి లేదుగదా! అనాదిం- ఆదిలేనివానిని. అనగా జన్మలేకనే యున్నవానికి ఆదియు లేదు అని భావము. ముక్తజీవునికి కర్మకృతజన్మలేకపోవుట ఆదితోకూడినది. ఎట్లనగా- అది వారికి మోక్షమునందినపిదపనే సంభవించుచున్నది. భగవానునికి ఎప్పుడును అట్టి జన్మము లేదు. లోకమహేశ్వరం- లోకేశ్వరులకందరకును ఈశ్వరుడగువానిని. అనగా నిత్యులకంటెను వ్యావృత్తినిగలవాడని భావము.

ద్వావిమౌ- శ్రీగీతయందు 15వ అధ్యాయము 16, 17వ శ్లోకములు "శ్రీభగవానుడు ఇతరచేతనాచేతనవస్తువులకంటె విలక్షణుడు' అనుటకు ఇవి

**"కాలం స పచతే తత్ర న కాల స్తత్రవై ప్రభుః। (శాన్తి-196-9)**

**ఏతే వై నిరయాస్తాత స్థానస్య పరమాత్మనః। (శాన్తి-198-6)**

**"అవ్యక్తాది విశేషాన్తం పరిణామర్ధిసంయుతం।**

**క్రీడా హరేరిదం సర్వం క్షరమిత్యవధార్యతామ్॥ (శాన్తి-206-58)**

---

అనుగ్రహింపబడిన విధి, అర్థవాదము అని వ్యవహరింపబడు వేదభాగములను మూలముగాగల ఇతిహాసపురాణధర్మశాస్త్రములను ఉపబృంహణములుగా పరమార్థములైన ఋగ్యజుస్సామ అధర్వరూపములైన అనన్తశాఖలతోనున్న వేదమే మాకు ప్రమాణము. దాని పాఠసంప్రదాయమును అనాదిగా అనన్తముగా అవిఛ్చిన్నముగా వచ్చుచున్నదిగదా! ఇటువంటి ప్రమేయమును ప్రమాణమును ఆశ్రయించియుండు మాకు ఏమి సిద్ధించదు? భగవాన్ ద్వైపాయనుడు మహాభారతమందు 'ఎవడు నన్ను జన్మములు లేని వాడనియు, అనాదియైనవాడనియు, లోకములోనున్న ప్రభువుల కందరకును

---

**ప్రమాణము. క్షర- నశించునవియగు అచేతనముతోకూడియున్న బద్ధచేతనులు. కూటస్థః- అచిత్సంసర్గము తొలగిన ముక్తులు. ఆ రెండువిధములైన జీవులకంటెను విలక్షణుడైన పురుషోత్తముడు. ఆయన అచేతనవస్తువులు వాటి సంసర్గము పొందియుండు బద్ధజీవులు ముక్తులు ఈ మూడువర్గములకును అంతరాత్మగా ప్రవేశించియున్నాడను అర్థము 'యో లోకత్రయమావిశ్య' అనుటచే చెప్పబడినది. లోకః అనుదానికి లోక్యత ఇతి లోకః అని వ్యుత్పత్తి చేసి ప్రమాణముచే తెలియబడునది' అని అర్థమునుచెప్పవలెను. ప్రత్యక్షప్రమాణముచే అచేతనమును తెలుసకొనుచున్నాము. శబ్దప్రమాణముచే బద్ధముక్తజీవులను తెలుసుకొనుచున్నాము. ఇట్లు అర్థమును చెప్పిననే ఆయన క్షరము, అక్షరము వీటికంటే వేరైనవాడు అను అర్థము వచ్చును "ఉత్తమః పురుషస్త్వన్యః" అనుటచే ఆ అర్థమే ఇచ్చట వివక్షితమనియు స్పష్టము. ఈ శ్లోకములచే ఈశ్వరుని వ్యాపనముభరణము స్వామ్యము వివరింపబడుచున్నవి.**

కాలం స పచతే తత్ర- ఈ వాక్యము నిత్యవిభూతిని చూపువాక్యము స్వయముగా పరిణామిగను ప్రకృతియొక్క పరిణామమునకు హేతువుగను నున్న కాలముచే ఆ విభూతియనునది అస్పృష్టమని యర్థము.



**"కృష్ణ ఏవ హి లోకానా ముత్పత్తిరపిచాప్యయః।**

**కృష్ణస్య హి కృతే భూతమిదం విశ్వం చరాచరమ్॥ ఇతి। "కృష్ణస్య హి కృతే" ఇతి కృష్ణస్య శేషభూతం సర్వమిత్యర్థః।**

**భగవతా పరాశరేణాప్యుక్తం-**

**"శుద్ధే మహావిభూత్యాఖ్యే పరే బ్రహ్మణి శబ్ద్యతే।**

---

మహేశ్వరుడనియు తెలుసుకొనుచున్నాడో, వాడు సర్వపాపములచేతను విడువబడుచున్నాడు అనియు క్షరుడనియు, అక్షరుడనియు ఇద్దరు పురుషులు ప్రమాణప్రసిద్ధులు. క్షరుడనగా అచిత్సంస్పృష్టములైన భూతవర్గము లన్నియు. అక్షరుడనగా అచిత్సంసర్గమునుండివియుక్తుడై ముక్తాత్మ. ఉత్తమ పురుషుడనబడువాడు ఈ ఇద్దరికంటె వేరైన పరమాత్మయని శ్రుతులలో చెప్ప బడుచున్నాడు. ఆతడు అచేతనవస్తు, ఆవస్తువుచే సంస్పృష్టమైయున్న బద్ధ జీవులు, ముక్తులు అను ఈ మూడింటియందును అంతర్యామిగా ప్రవేశించి వాటిని వ్యాపించియున్నవాడు. ఆయన వాటివలె వ్యయస్వభావుడుకాడు. వాటన్నిటికిని నియామకుడు అనియు ఆ నిత్యవిభూతియందు కాలతత్త్వము

---

**అవ్యక్తాది- ఇది లీలావిభూతిని చెప్పుచున్నది. ఈ విభూతియంతకును కాలకృతపరిణామములుండును.**

**శుద్ధే- ఈ నాలుగుశ్లోకములును భగవాన్ అను శబ్దమునకు వ్యుత్పత్తిని చెప్పును. భగవాన్ అనుశబ్దము జ్ఞానముమొదలైన షాడ్గుణ్యమును ప్రవృత్తినిమిత్తముగా కలిగియుండుటచే ఆ షాడ్గుణ్యము ఎవనిలో నిరంకుశముగా నిండియుండునో ఆతడే ఆశబ్దమునకు ముఖ్యార్థమగును. ఇతరముక్తాత్మాదులకు ఆ శబ్దమును ప్రయోగించుట వారియందు ఆగుణములు లేశమాత్రముగ కనబడుట చేతనే. కనుక వారు దానికి ముఖ్యార్థముగ చెప్పబడరు అని దీని భావము.**

**మహావిభూత్యాఖ్యే- మహావిభూతి అనునది కేవలము విభూతినే చెప్పదు గనుక ఉభయవిభూతులకు శేషినే చెప్పునని పెద్దలు వివరింతురు.**

**పూజ్యపదార్థోక్తిః- పూజ్యానామవయవార్థానాముక్తిః (అవయవార్థము లను చెప్పును)**

**మైత్రేయ భగవచ్ఛబ్దః సర్వకారణకారణే॥" (వి.పు.6-5-72)**
**జ్ఞానశక్తిబలైశ్వర్యవీర్యతేజాంస్యశేషతః।**
**భగవచ్ఛబ్దవాచ్యాని**
**వినా హేయైర్గుణాదిభిః॥"(వి.పు.(6-5-79)**
**ఏవమేషమహాశబ్దో మైత్రేయ భగవానితి।**
**పరమబ్రహ్మభూతస్య వాసుదేవస్య నాన్యగః॥**
**తత్ర పూజ్యపదార్థోక్తిపరిభాషాసమన్వితః।**
**శబ్దోయం నోపచారేణ త్వన్యత్ర హ్యుపచారతః॥(6-5-76,77)**

---

**ఏవం ప్రకారమమలం నిత్యం వ్యాకమక్షయమ్।**

కేవలముండుటయేతప్ప ఎట్టి శక్తియు లేనిది అనియు, పరమాత్మయొక్క స్థానమైన నిత్యవిభూతిని చూచినచో ఇవియన్నియు నరకప్రాయములనియే చెప్పవలెననియు పరిణమించు స్వభావముగల అవ్యక్తము మొదలైన సమస్తప్రాకృతవస్తువులును భగవానునిలీలకొరకేయని తెలుసుకొనవలెను' అనియు, 'ఈలోకములన్నియు భగవదధీనమైన ఉత్పత్తిస్థితిలయములు గలవి, జంగమస్థావరములతోనున్న ఈ విశ్వమంతయు ఆ భగవానునికే శేష

---

**పరిభాషా- అనగా రూఢి అని అర్థము. అవయవార్థములను ఆలోచించకనే కేవలము పరిభాషామాత్రముగా ఒకశబ్దమును ఒకవస్తువునకు ప్రయోగించినపుడు ఆ ప్రయోగమునకు రూఢి అనుపేరుచెప్పబడును. "బురదలో పుట్టినది" అను అవయవార్థమును గమనించకనే పంకజశబ్దమునకు తామరపువ్వుఅనియే ప్రయోగము చేసినట్లు అవయవార్థమును గల రూఢిగను భగవాన్ అనుశబ్దము వాసుదేవునికొక్కనికే తగియుండునని ఈ పదమునకు అర్థము. అనగా, అతడొక్కనికే ప్రవృత్తినిమిత్తపౌష్కల్యమున్నదని చెప్పబడినది. అట్లు ప్రవృత్తినిమిత్త పౌష్కల్యమున్నచోటనే ముఖ్యార్థముగకావలెనుగదా! అద్వైతులు సర్వశబ్దములకును వస్తుమాత్రమే ఉపలక్ష్యమనియు, ముఖ్యార్థమైన బ్రహ్మము ఉపలక్ష్యముకాదనియు చెప్పుదురు. ఆ వాదమును పరిహరించుటకు, మాయొక్క బ్రహ్మము కేవలము నిర్విశేషముగకాక ఉభయవిభూతివిశిష్టముగను కల్యాణగుణపరిపూర్ణునిగను ఉ**



**సమస్తహేయరహితం విష్ణ్వాఖ్యం పరమంపదమ్॥ (1-22-53)**
**కలాముహూర్తాదిమయశ్చ కాలో న యద్విభూతేః పరిణామహేతుః॥**
**క్రీడతో బాలకస్యైవ చేష్టాస్తస్యనిశామయ"(1-2-18) ఇత్యాది**
**మనునాపి "ప్రశాసితారం సర్వేషామణీయాంసమణీయసామ్"**

---

భూతము' అనియు చెప్పియున్నారు. 'కృష్ణస్య హి కృతే' అనగా భగవానునికి శేషభూతమని అర్థము. పరాశరభగవానుడును "ఓ మైత్రేయా! నిత్యశుద్ధమును రెండువిభూతులకును శేషియును సమస్తకారణములకును కారణమైన వాడునగు పరమాత్మకే భగవాన్ అను శబ్దము ప్రయోగించబడును. జ్ఞానము శక్తి, బలము, ఐశ్వర్యము, వీర్యము, తేజస్సు అను ఈ ఆరుగుణములును ఎట్టి హేయగుణసంబంధములేనివిగ భగవాన్ అను శబ్దమునకు ప్రవృత్తి నిమిత్తములగుచున్నవి. ఓ మైత్రేయ కనుక, ఈ గొప్పఅర్థమునుగల భగవాన్

---

**ండునని వివరించుటకు ఈ నాలుగు శ్లోకములును ఇచ్చట ఎత్తుకొనబడినవి.**

**ఏవం ప్రకారం- వెనుక చెప్పబడిన ప్రకారములుగల శ్రీవిష్ణు పురాణములో ఈ శ్లోకముక్రింద ముక్తాత్మను గురించి కొన్ని ప్రకారములు చెప్పబడినవి. అట్టి ప్రకారములను పరమాత్మకు ఈ శ్లోకము అతిదేశించుచున్నది.**

**అమలమ్- హేయప్రతిభటునిగను, సోపాధికహేయవిరోధియని చెప్పబడెను. నిత్యమ్- అట్లు (హేయప్రత్యనీకతచే)నిత్యునిగను, వ్యాపకమ్- స్వరూపముచే వ్యాపకుడును, అక్షయం- స్వత ఏవ ధర్మతోపి వికారరహితమ్- (ఎట్టి వికారమును లేనివాడును) ముక్తునికి, మోక్షమునకు పూర్వము జ్ఞానసంకోచ వికాసరూపమైన" వికారమును, నిత్యసిద్ధులకు అట్టి వికారము లేకపోయినను పరమాత్మాధీనమగుటచే వారికంటెను పరమాత్మ విలక్షణుడను అర్థమును ఈ పదము చెప్పుచున్నది. సమస్త హేయరహితమ్- వెనుక అమలమ్ అను శబ్దముచే హేయవిరోధిత్వము చెప్పబడినది. ఈ పదముచే హేయరాహిత్యము చెప్పబడినది. విష్ణ్వాఖ్యం పరమం పదమ్- విష్ణువని చెప్పబడు దివ్యాత్మస్వరూపము ఏదో అది. అమలమ్ మొదలైన ఈ ఆరుపదములును ముక్తాత్మకంటెను పరమాత్మకు అధికమైన గుణములను చెప్పుచున్నవి.**

ఇత్యాదినోక్తః।

యాజ్ఞవల్క్యేనాపి 'క్షేత్రజ్ఞస్యేశ్వరజ్ఞానాద్విశుద్ధిః పరమా మతా" ఇతి।

ఆపస్తంబేనాపి' పూః ప్రాణినః సర్వేగుహాశయస్య" ఇతి। సర్వే ప్రాణినో గుహాశయస్య పరమాత్మనః పూః పురం శరీర ఇత్యర్థః ప్రాణిన ఇతి జీవాత్మకభూతసంఘాతాః। నను చ కిమనేనాడంబరేణ? చోద్యన్తు న

---

అనుశబ్దము పరమాత్మయైన వాసుదేవునినే చెప్పునుతప్ప వేరెవరిని చెప్పదు. ఆ వాసుదేవునికొక్కనికే ఈ భగవాన్ అను శబ్దముఅవయవార్థములతోబాటు రూఢిగను ఉన్నది. ఇతరులకు ఈ శబ్దప్రయోగము ఉన్నచో అది కేవలము ఔపచారికమేనని తెలుసుకొనుము' అని 'విష్ణువను పరమమైన పదము ఈ విధముగ ప్రకారములతో కూడియున్నది. అది సమస్తమలవిరోధి, నిత్య వస్తువు, అన్నింటిని వ్యాపించియున్నది, నాశము లేనిది, ఎట్టి హేయగుణము లేనిది' అని కలా ముహూర్తము మొదలైన పరిణామములుగల కాలమను

---

కలా– కలా, ముహూర్తము మొదలైన పరిణామములనుగల కాలము అనబడు వస్తువు భగవానుని నిత్యవిభూతిలో ఎట్టి వికారమును కలుగచేయలేదు అను అర్థమును ఈ వాక్యము చెప్పుచున్నది.

ప్రశాసితారమ్– భగవానునకున్న సర్వనియంతృత్వము మొదలైన గుణ యోగ్యతను చూపుటకు ఈవాక్యము గ్రహింపబడినది.

క్షేత్రజ్ఞస్య– ఇది యాజ్ఞవల్క్యులవాక్యము. వారిచ్చట జీవాత్మలకు ఈశ్వరునిగురించిన సవిశేషజ్ఞానముచే ఉత్తమమైన విశుద్ధిని చెప్పిరేగాని నిర్విశేష జ్ఞానముచే అట్టి విశుద్ధిసంభవించునని చెప్పలేదు.

పురః– పట్టణము, అనగా శరీరము. పరమాత్మకు జీవాత్మభూతసంఘా తములన్నియు శరీరమని చెప్పబడినది.

నను– వెనుక 'వేద్యంచ వేదం చ అభ్యుపగచ్ఛతా మస్మాకం కిన్న సేత్స్యతి?' (ఇట్లు పరబ్రహ్మమను ప్రమేయవస్తువును, వేదమనుప్రమాణమును పరమార్థములుగ అంగీకరించు మాకేది సిద్ధించదు?)అని తమ అభిప్రాయమును



పరిహృతమ్। ఉచ్యతే ఏవమభ్యుపగచ్ఛతామస్మాకం ఆత్మధర్మభూతస్య చైతన్యస్య స్వాభావికస్యాపి కర్మణా పారమార్థికం సంకోచం వికాసం చ బ్రువతాం సర్వమిదం పరిహృతమ్। భవతస్తు ప్రకావ ఏవ స్వరూపమితి ప్రకాశో న ధర్మభూతః తస్య సంకోచ వికాసౌ వా నాభ్యుప గమ్యేతే। ప్రకాశప్రసరానుత్పత్తిమేవ తిరోధానభూతాః కర్మాదయః కుర్వన్తి। అవిద్యాచేత్తిరోధానం తిరోధానభూతయా తయా స్వరూపభూతప్రకాశ నాశ ఇతి పూర్వమేవోక్తః। అస్మాకం అవిద్యారూపేణ కర్మణా స్వరూప

---

వస్తువు, ఆ పరబ్రహ్మముయొక్క నిత్యవిభూతిని పరిణమింపచేయుటకు కారణము కాలేదు' అనియు బాలునివలె క్రీడించు ఆయనచేష్టలను చూడుము" అను ఇత్యాదిగా చెప్పియున్నారు. మనువును "సకలవస్తువులను నియమించువాడు ఆ భగవానుడు. అతిమాత్రము అణువుగా నుండువాట కంటె అతడు అణుతరమైనవాడు అని చెప్పుచున్నారు.యాజ్ఞవల్క్యులును ఈశ్వరజ్ఞానముచే ఆత్మకు కలుగు పరిశుద్ధియే శ్లాఘ్యమైన పరిశుద్ధి.'అని చెప్పిరి. ఆపస్తంబులును 'సకలప్రాణులును గుహలో నుండువాని శరీరముగ

---

చెప్పిన శ్రీభాష్యకారుల పరిహారమును తెలియని అద్వైతి, 'శ్రీభాష్యకారులు చెప్పునదంతయు అసంగతము' అను భావముతో పరిహసించుచున్నట్లు తిరిగి ఆక్షేపించుచున్నాడు.

ఏవ మభ్యుపగచ్ఛతామ్ – ఈ విధముగా అంగీకరించు మాకు. అనగా, 'ప్రమాణము ప్రమేయము, ఈ రెండింటిని పరమార్థములని అంగీకరించు మాకు' అని చెప్పుట. విశిష్టాద్వైతుల మతమందును తిరోధానము (కప్పబడుట) అనునది ప్రకాశనివృత్తియే. కాని అట్లు నివర్తింపబడు ప్రకాశము స్వరూపమైన జ్ఞానము కాదు. అది ధర్మమను వేరొక జ్ఞానమే. ఆ ధర్మమైన జ్ఞానము జన్మాన్తరకర్మముచే సంకోచవికాసములను పొందుచున్నది గనుక, ధర్మిస్వరూపమైన జ్ఞానమునకు నాశప్రసక్తియే లేదు. ధర్మభూతజ్ఞానప్రసారమే ప్రకాశము, జన్మాంతరకర్మములు ఆ ప్రసారమును అడ్డుకొనునపుడు దానికి తిరోధానము సంభవించుటం ఉప పన్నము. అద్వైతులమతమందు ధర్మస్వరూపముకంటె భిన్నమైన ధర్మభూతజ్ఞాన మని ఒకటి

నిత్యధర్మభూతజ్ఞానప్రకాశః సంకుచితః। తేన దేవాదిస్వరూపాత్మాభిమానో భవతీతి విశేషః। యథోక్తమ్–

అవిద్యాకర్మ సంజ్ఞాన్యా తృతీయా శక్తిరిష్యతే॥
యయా క్షేత్రజ్ఞశక్తిః సా వేష్టితా నృప సర్వగా।
సంసారతాపానఖిలా నవాప్నోత్యతిసన్తతాన్॥
తయాతిరోహితత్వాచ్చ శక్తిః క్షేత్రజ్ఞ సంజ్ఞితా॥

---

నున్నవి' అని చెప్పిరి.(గుహలోనుండువాడు పరమాత్మ. పురమనగా శరీరము ప్రాణులనగా జీవాత్మకభూతసంఘాతములని అర్థము.

నను చ...దర్శయతి- ఇది ఏమి ఆడంబరము? దీనిచే ఏమి ప్రయోజనము? చేయబడిన ఆక్షేపమునకు సమాధానము చెప్పబడలేదే! అన్నచో ఆక్షేపమునకు సమాధానమే చెప్పబడుచున్నది, మా సిద్ధాంతములు ఇట్టివే, జీవాత్మల జ్ఞానము వాటికి స్వాభావికమైన ధర్మమైనను, కర్మవశముచే ఆ జ్ఞానమునకుఒక లోటు ఉద్ధర్షము కలుగుచున్నవనిఒప్పుకొనుచున్నాము. అట్లు ఒప్పుకొనుటచే మాపై మీ ఆక్షేపములుండవు. మీకు ప్రకావము అనునది బ్రహ్మముయొక్క స్వరూపమే కనుక అది దాని ధర్మముకాలేదు. దానికి సంకోచవికాసములును మీరంగీకరించలేదు. ప్రకాశమును కప్పివేయు వస్తువు

---

లేదుగనుక, తిరోధానమేర్పడునప్పుడు స్వరూపనాశమే ప్రసంగించును. సంకోచవికాసములు అంగీకరించినను, వారు వాటిని అపరమార్థములని చెప్పుదురుగనుక ఆ సంకోచవికాసరూపమైన భ్రమకు హేతువుగా తిరిగి మరియొక తిరోధానము అంగీకరింపబడవలెను. అట్లు అంగీకరించుట ఆ అవస్థకు అవకాశమును కలిగించుటయే కదా! కనుక 'స్వరూపనాశము మొదలైన ఏ దూషణము అద్వైతిమతమందు చెప్పబడినదో, అది విశిష్టాద్వైతమతమందును తుల్యమే' అని చెప్పుట అనుపపన్నము. జగత్తును మిథ్య అనియును, బ్రహ్మమును జీవుడును ఒకటే అనియు విశేషమనునదియే లేదనియు చెప్పుటచేగదా ఈ దూషణములకు అవకాశము వచ్చుచున్నది!

ఆత్మధర్మభూతస్య– స్వరూపజ్ఞానము కాదు, ధర్మభూతజ్ఞానమే' అని దీనిచే



సర్వభూతేషు భూపాల తారతమ్యేన వర్తతే॥" (వి.పు.(6-7-61,62)

ఇతి క్షేత్రజ్ఞానం స్వధర్మభూతస్య కర్మసంజ్ఞయా అవిద్యయా సంకోచం, వికాసం చ దర్శయతి।

అపి చాచ్ఛాదికా అవిద్యా, శ్రుతిభిశ్చైక్యోపదేశబలాచ్చ బ్రహ్మ స్వరూప తిరోధాన హేతుదోషరూపా – ఆశ్రీయతే। తస్యాశ్చమిథ్యా

---

జన్మాన్తరకర్మ మొదలైనది, అది ప్రకాశప్రసరణమును అడ్డుకొనును. మీచే అంగీకరింపబడిన అవిద్య బ్రహ్మస్వరూపమునే కప్పివేసినందున అది స్వరూపముగానున్న ప్రకాశమును నశింపజేయుచున్నది గదా! దీనిని మేము పూర్వమే నిరూపించియున్నాము మాకు అవిద్య జన్మాన్తరకర్మమే, అది నిత్యమైన ధర్మిస్వరూప జ్ఞానమును కప్పలేదు. కాని ఆ ధర్మివస్తువైన జీవాత్మయొక్క ధర్మముగానుండు జ్ఞానమును ప్రకాశించనీయక నిరోధించు చున్నది. ఆకారణముచేతనే జీవాత్మలకు'దేవతలము, మనుష్యులము' మొదలైన అభిమానము కలుగుచున్నది. ఇదియే మీకును మాకును ఉన్న విశేషము. ఈఅర్థము శ్రీవిష్ణుపురాణములో "జన్మాన్తరకర్మమను అవిద్య మూడవశక్తిగా చెప్పబడుచున్నది. అన్నిదేహములయందు వ్యాపించియుండు జీవాత్మలుదానిచే ఆక్రమింపబడి సంసారతాపములనన్నింటిని పొందుచున్నవి.

---

చెప్పబడుచున్నది.

స్వరూపనిత్యధర్మభూతజ్ఞానప్రకాశః సంకుచితః– 'ధర్మిస్వరూపమను జ్ఞానము నిత్యము, దానిధర్మభూతజ్ఞానమను ప్రకాశమునకే సంకోచమనునది ఉన్నది' అని తాత్పర్యము.

యథోక్తమ్– తమచే ఇచ్చట ఉపపాదింపబడిన తర్కము ప్రమాణమును అనుసరించియున్నది అనుదానిని చూపించుటకు శ్రీ విష్ణుపురాణవాక్యము గ్రహింపబడుచున్నది.

తారతమ్యేన వర్తతే – జ్ఞానమునకు తారతమ్యము చెప్పబడుటచే దానికి సంకోచవికాసములే చెప్పబడినవి. ధర్మిస్వరూపమైన జ్ఞానము అణుమాత్ర ముగనుక ఆ తారతమ్యము స్వరూపమును గురించినదికాదనియు, ధర్మభూత

**రూపత్వేన ప్రపంచవత్ స్వదర్శనమూలదోషాపేక్షత్వాత్ న సా మిథ్యా దర్శనమూలదోషః స్యాదితి బ్రహ్మైవ మిథ్యాదర్శనమూలం స్యాత్। తస్యా**

---

ఇట్లు విచిత్రమైన కర్మముచే జీవాత్మల జ్ఞానము కప్పబడియుండుటచే అన్ని ప్రాణులయందును కనబడుచున్నది" అని వివరించబడియున్నది. అనగా

---

జ్ఞానముద్వారానే ఆ తారతమ్యములు సంభవించుననియు తెలియుచున్నది. చోద్యస్తు న పరిహృతమ్(ఆక్షేపమునకు సమాధానము చెప్పబడలేదు) అని ఆక్షేపమునకు ఇంతవరకునున్న గ్రంథముచే సమాధానము చెప్పిరి తిరోధానానుపపత్తి పూర్తి అయినది.

శ్రీభాష్యకారులు శ్రీభాష్యంలో ఏడువిధములైన అనుపపత్తులను చెప్పి అవిద్యను దూషించిరి. వాటియందు తిరోధానానుపపత్తి అనునది ఒకటి. ఆ అనుపపత్తియే ఇచ్చుట "అపి చ నిర్విశేషజ్ఞానమాత్రం" అని ఆరంభించి, 'వికాసం చ దర్శయతి" అని పూర్తియగు గ్రంథముచే చెప్పబడినది. ప్రకాశైకస్వరూపమైన బ్రహ్మము తిరోహితమైనచో బ్రహ్మమునకు స్వరూపనాశమే ప్రసంగించుననియే ఈ తిరోధానానుపపత్తియొక్క ముఖ్యవిషయము. "క్షేత్రజ్ఞులకు దేహాత్మభ్రమము సంభవించుచున్నది అనునదియే మీరు అంగీకరించుచున్నారు. ఆ భ్రమము ఒకవిధమైన తిరోధానముచేతనే కలుగవలెను. అప్పుడు ఆ క్షేత్రజ్ఞులకు స్వరూపనాశము కలుగునే! కనుక ఆ అనుపపత్తి మీకును తుల్యమే" అని ఒ& చోద్యమును శంకించి, దానికి  సమాధానముకూడ ఇచ్చుట చెప్పుచున్నారు. క్షేత్రజ్ఞస్వరూపమునకు తిరోధానమును మేము ఒప్పుకొనలేదు. దాని స్ఫురణమెప్పుడును ఉండును. అది స్ఫురించుటమాత్రముచేతనే దేహాత్మభ్రమము  ఏర్పడదు అని చెప్పసాధ్యము కాదు. క్షేత్రజ్ఞుల నిత్యత్వము, అణుత్వము, నిరవయవత్వము మొదలైన ధర్మముల జ్ఞానము భ్రమను విరోధించునేతప్ప స్వరూపస్ఫురణము భ్రమను విరోధించలేదు. ధర్మభూతమైయున్న అట్టి జ్ఞానమునకు తిరోధానమును ఒప్పుకొనుటచే నిత్యమైన జ్ఞానమునకు నాశము ప్రసంగించదు. జ్ఞానమనునది ద్రవ్యము. దాని స్వరూపముకంటెను అతిరిక్తముగా సంకోచవికాసములని రెండు అవస్థలను మేము ఒప్పుకొందుము. కర్మచే ఆ జ్ఞానమునకు కలుగు సంకోచము



**శ్చానాదిత్వేపి మిథ్యారూపత్వాదేవ బ్రహ్మదృశ్యత్వేనైవానాదిత్వాత్ తద్దర్శన మూలపరమార్థ దోషానభ్యుపగమాచ్చ బ్రహ్మైవ తద్దర్శనమూలం స్యాత్। తస్య చ నిత్యత్వాదనిర్మోక్ష ఏవ ప్రసజ్యేత।**

---

'జీవాత్మల జ్ఞానసంకోచవికాసములన్నియు వాటి ధర్మభూత జ్ఞానమును గురించినవి ఆయాజీవాత్మల కర్మానుగుణముగనే సంభవించుచున్నవి అని చెప్పబడినది.

---

దాని తిరోధానము. ఆ సంకోచముయొక్క నివృత్తియే దాని వికాసము.  ఇట్లు ఈ రెండుఅవస్థలునువచ్చిపోవునవిగనుక  జ్ఞానమనబడు ద్రవ్యము నిత్యముగనేఉ ండవలెను. మాచే అంగీకరింపబడిన అవస్థలస్థానమున మీ పక్షములో స్వరూపమను స్వప్రకాశమున్నది. కనుక దాని తిరోధానమును వీరు చెప్పునపుడు స్వరూపనాశముచే చెప్పినట్లయినదిగదా! అనియే ఇచ్చుట చెప్పబడిన సమాధానముయొక్క సంగ్రహము.

అపిచ- అవిద్యావిషయముగా తిరోధానానుపపత్తిని ఉపపాదించి ఇప్పుడు స్వరూపానుపపత్తిని "అపి చ" మొదలుకొని "అనిర్మోక్ష ఏవ ప్రసజ్యేత" అనునంతవరకున్న గ్రంథముచే ఉపపాదించుచున్నారు. ఈవిషయమేమనగా- ఐక్యోపదేశము మొదలైన బలముతో ఈ ప్రపంచమంతయు అపరమార్థము అని ఉపపాదించుటకు మీరు అవిద్య అను ఒకదోషమును అంగీకరించుచున్నారు ఆ అవిద్య పరమార్థమా? లేక అపరమార్థమా? పరమార్థమేనన్నచో మీ అద్వైత మతమునకు హాని, అపరమార్థమన్నచో అనవస్థాదోషము ప్రసంగించును. కనుక అవిద్యయొక్క స్వరూపమే అనుపపన్నమగుచున్నది' అనియే.  అవిద్య పరమార్థము అనినచో, బ్రహ్మముకంటె భిన్నమైన మరియొక పరమార్థవస్తువు ఒప్పుకొనబడి ఐక్యోపదేశమునుచేయు అద్వైతమతమునకు హాని ప్రసంగించునని స్పష్టము అవిద్య అపరమార్థమనిచెప్పినచో అనవస్థ ఎట్లు ప్రసంగించునో వివరింతుము. ప్రపంచమంతయు అపరమార్థముఅని ఉపపాదించుటకు మీరే అవిద్యను ఒప్పు కొనుచున్నారు.  అనగా ఒక వస్తువుయొక్క అపరమార్థతను ఉపపాదించుటకు అవిద్యవంటి ఒక దోషమును అంగీకరించవలెను అని చెప్పబడినదిగదా! అప్పుడు మీరంగీకరించిన అవిద్య అపరమార్థమైనపక్షమున దాని అపరమార్థతను ఉప

**అత ఏవేదమపి నిరస్తమ్, 'ఏకమేవ శరీరం జీవవత్ నిర్జీవా**

---

అపిచ...ప్రసజ్యేత- అంతేకాక, మీరు సాక్షాత్ శ్రుతివాక్యబలముతో శ్రుతిలో చెప్పబడిన ఐక్యోపదేశబలముచేతను ఆచ్ఛాదించు స్వభావముగల

---

పాదించుటకు మరియొక దోషమును అంగీకరించవలెను. పిదప దాని అపరమార్థతను ఉపపాదించుటకు మరియొక దోషమునంగీకరించవలసి వచ్చును. దీనికి అంతెక్కడ? ఇట్లు ఎక్కడను ఏర్పడలేదుగనుక అనవస్థ అను దోషము ప్రసంగించును. ఇట్లు రెండువిధములుగను అనిష్టము కనబడు చుండుటచే అవిద్యాస్వరూపమే అనుపపన్నమగుచున్నది.

ఇట్లు ప్రసంగించు అద్వైతహాని, అనవస్థాదోషము ఈ రెండు అనిష్టములను పరిహరించుటకు ఒకసారి అద్వైతులు "మేము బ్రహ్మస్వరూపమే ఆ అవిద్యయను దోషము అని చెప్పుచున్నాము" అని చెప్పుదురా? అని శంకించి దానికి ఇచ్చుట సమాధానమును చెప్పుచున్నారు. బ్రహ్మస్వరూపమునే దోషముగా చెప్పు పక్షమున అద్వైతహాని అనవస్థ ఈ రెండు అనిష్టములును ప్రసంగించవనుట నిజమే. కాని బ్రహ్మస్వరూపము నిత్యముగనుక అవిద్యయు నిత్యమవవలెనుగదా! అనగా ఎప్పుడును ఆ అవిద్య నివృత్తమగుటయే జరుగదు అని చెప్పబడినది. అది తత్త్వజ్ఞానము కలిగినచో భ్రమము తొలగుచున్నది' అని చెప్పు మీకు బాధకమే అగునుగదా! కనుక బ్రహ్మస్వరూపమే అవిద్య అని చెప్పుట సాధ్యముకాదు.

శ్రుతిభిశ్చ- శ్రుతివాక్యబలముచేతను. 'అనృతేన హి ప్రత్యూఢాః" మొదలైన శ్రుతివాక్యములు అవిద్య అని ఒకటి ఉన్నదని బోధించుట అనునది అద్వైతుల వాదము.

ఐక్యోపదేశబలాచ్చ- ఐక్యోపదేశబలముచేత. 'తత్త్వమసి' అను వాక్యోప దేశము ఇచ్చుట వివక్షితము. ఇదియును శ్రుతిలోనే చెప్పబడుచున్నది. కాని ఈ ఐక్యోపదేశమునుండి అవిద్యను కల్పించవలెను. "అనృతేన" ఇత్యాదివాక్యమందు సాక్షాత్తుగఅది చెప్పబడియున్నది. కనుకనే ఇచ్చుట శ్రుతిభిశ్చ అను 'ఐక్యోపదేశబలాచ్చ' అని వేరువేరుగా చెప్పబడినది.

తస్యాశ్చ మిథ్యారూపత్వేన - అవిద్యను అపరమార్థమని చెప్పక



**నీతరాణి శరీరాణి స్వప్నదృష్టనానావిధ శరీరాణాం యథా నిర్జీవత్వమ్। తత్ర స్వప్నే ద్రష్టుః శరీరమేకమేవ జీవవత్; తస్య స్వప్నవేళాయాం**

---

అవిద్య ఒకటి, బ్రహ్మముయొక్క స్వరూపమును ఆచ్ఛాదించుటకు కారణమైన ఒక దోషముగా అంగీకరించుచున్నారు. ఆ అవిద్యను మీరు అపరమార్థ

---

పరమార్థమని చెప్పు పక్షమున అద్వైతహాని వచ్చునని తాత్పర్యము.

ప్రపంచవత్- ప్రపంచమువలె. ప్రపంచము అపరమార్థమని నిరూపిం చుటకు అవిద్య అనుఒక దోషము ఎట్లు అపేక్షింపబడుచున్నదో, అట్లే ఆ అవిద్య అపరమార్థమనునది నిరూపించుటకు మరియొక దోషము అపేక్షితము.

తస్యాశ్చానాదిత్వేపి- ఆ అవిద్య అనాదిగా నున్నను, ఒకసారి అద్వైతులు 'అవిద్య అనాది, కనుక దాని అపరమార్థతను ఉపపాదించుటకు మరియొక దోషము అనపేక్షితము, కనుక అనవస్థ అనునది ప్రసంగించదు అని వాదించిరిగదా అని శంకించి, దానికి సమాధానము చెప్పుచున్నారు. అవిద్యను మీరు అపరమార్థమైన వస్తువనియే చెప్పుచున్నారు. కనుక దానికి అనాదిత్వము చెప్పవలసి వచ్చినచో దానిని బ్రహ్మముగనే చెప్పవలెను. అట్లు చెప్పినచోదాని అపరమార్థదర్శనమునకును ఆ బ్రహ్మమే మూలమవవలెను. అట్లైనచో, బ్రహ్మము నిత్యము గనుక, ఆ అపరమార్థభేదదర్శనము నిత్యమగును. అనగా అనిర్మోక్ష మనియేగదా! అనిర్మోక్షమనిష్టముగదా! అవిద్య అనాది అను కారణముచే అనవస్థాదోషపరిహారమును వెతుకుట వ్యర్థమే. ఇదియే ఇచ్చుట చెప్పబడు సమాధానము. అవిద్య అనాది, కనుక దోషాన్తరాపేక్ష లేదు అని వాదించు ప్రయత్నము చేయు వీరికి ఒక ప్రతిబందినికూడ చెప్పవచ్చును. 'జీవభేదమునకు స్వరూపానదిత్వమును మీరు చెప్పుచున్నారు అది అట్లు అనాదిగనున్నను దాని అపరమార్థత్వమును నిరూపించుటకు దోషమును ఎందుకు మీరాశ్రయించు చున్నారు" అని ప్రతిబంది. దీని భావము అవిద్యకు స్వరూపానాదిత్వము చెప్పుటయే అనుపపన్నము అనియే.

అనిర్మోక్ష ఏవ ప్రసజ్యతే- బ్రహ్మము నిత్యమైనవస్తువుగనుక, దానివలన కలిగిన అపరమార్థదర్శనము నిత్యమైయుండవలెనని ప్రసంగించును అని తాత్పర్యము. అనగా అవిద్య అపరమార్థమనియు ఆ అపరమార్థదర్శనమునకు

దృశ్యభూతనానావిధానన్తశరీరాణాం నిర్జీవత్వమేవ, అనేనైకేనైవ పరికల్పితత్వా జ్జీవామిథ్యాభూతాః' ఇతి। బ్రహ్మణా స్వస్వరూపవ్యతిరిక్తస్య

మనియే చెప్పవలెను గనుక అపరమార్థమైన ప్రపంచవిషయమునవలె ఈ అవిద్యవిషయమందును దాని అపరమార్థదర్శనమునకు మూలముగా మరి యొక దోషమును మీరంగీకరించవలసియుండును. అట్లు అంగీకరించబడు దోషము అపరమార్థముకాకూడదుగనుక 'బ్రహ్మమే అట్టి అపరమార్థదర్శనము నకు మూలము' అని చెప్పవలెను. ఒకసారి మీరు ఈ అవిద్య అనాది అని

బ్రహ్మము మూలమని చెప్పుపక్షమున బ్రహ్మముండునంతవరకును ఆ అపరమార్థ దర్శనమును ఉండుననియే చెప్పవలెను. అపరమార్థదర్శనము నశించవలెన నినచో బ్రహ్మముకూడ నశించవలెను. రెండును అనిష్టములేగనుక అవిద్యయొక్క అపరమార్థదర్శనమునకు బ్రహ్మమును మూలముగా చెప్పుట సాధ్యము కాదు అని చెప్పబడినది. అట్లు బ్రహ్మమూలముగా అంగీకరించని పక్షమున వెనుకచెప్ప బడిన అద్వైతహాని', 'అనవస్థ' – ఈ రెండును ప్రసంగించును. అనగా అవిద్యను పరమార్థమని చెప్పుట సాధ్యముకాదు, అపరమార్థమని చెప్పుటయు సాధ్యము కాదని చెప్పినట్టైనది.

అత ఏవ– ఇచ్చట అద్వైతులు చేయు ఏకజీవవాదము ప్రసక్తమగుటచే దానిని ఉపపాదించి నిరసించుచున్నారు. అత ఏవ– ఈ కారణముచేతనే. 'బ్రహ్మము ఒకటి తప్ప ఇతరములన్నియు అసత్యమైనవి అని మీరు చెప్పుటచే 'ఈ ప్రపంచమందు కనబడు శరీరములలో ఒక శరీరమే జీవునితోకూడినది ఇతరములన్నియు నిర్జీవములే'అని వారుచేయు వాదము. స్వప్నలోకమందు స్వప్నమును చూచుచున్నవాని శరీరమొక్కదానికి జీవుడుండును. ఇతరములైన వాటికి జీవులులేరు. ఈ లోకమును స్వప్నలోకమువలె అపరమార్థమేగనుక ఆ స్వప్నలోకములోవలె ఇచ్చటకూడ చూచువానిశరీరము మాత్రము జీవునితో కూడినదిగా చూడబడు శరీరములన్నియు నిర్జీవములుగనుండవలెను' అని వారి ఉపపాదనము. ఈ ఉ పపాదనము నిలువదు ఎందచేతననగా– అద్వైతుల మతప్రకారము బ్రహ్మమొక్కటితప్ప ఇతరములన్నియు మిథ్యయే గనుక స్వప్నమందు కనబడు శరీరము, వేరు శరీరము, స్వప్నమందు కనబడు శరీరమందు జీవుడుండుట వేరు



జీవభావస్య సర్వశరీరాణాం చ కల్పితత్వాత్ ఏతస్మిన్నపి శరీరే శరీరవజ్జీవ సద్భావస్య చ మిథ్యారూపత్వాత్ సర్వాణి శరీరాణి మిథ్యారూపాణి, తత్ర జీవభావశ్చ మిథ్యారూప ఇత్యేకస్య శరీరస్య తత్ర జీవసద్భావస్య చ న కశ్చిద్విశేషః। అస్మాకన్తు స్వప్నే దృష్టాః స్వశరీరస్యతస్మిన్నాత్మ సద్భావస్య చ ప్రబోధవేలాయామబాధిత్వాత్ అన్యేషాం శరీరాణాం

చెప్పవచ్చును. కాని అది అపరమార్థముగనుక దానికి చెప్పబడు అనాదిత్వము "అది బ్రహ్మముకంటె భిన్నముకాదు, అది బ్రహ్మమే' అని భావించుటచేతనే అది సంభవించును. అప్పుడు మీరు ఈ అవిద్యయొక్క అపరమార్థదర్శనము నకు మూలముగా వేరొక పరమార్థదోషమునుకూడ అంగీకరించలేదు గనుక బ్రహ్మమునే ఆ అపరమార్థదర్శనమునకు మూలముగా ఒప్పుకొనవలసి వచ్చును. అట్లు అంగీకరించినచో, ఆ బ్రహ్మము నిత్యమైన వస్తువుగనుక, అనిర్మోక్షము ప్రసంగించును.

అత ఏవ... విశేషః- ఈ కారణముచేతనే ముందు చెప్పబడు ఏకజీవ వాదముకూడ ఖండింపబడినదగును. ఏకజీవవాదమనగా- 'ఒకే శరీరమే జీవుని తోకూడినది. ఇతరశరీరములన్నియు స్వప్నమందు కనబడు అనేక శరీరముల వలె నిర్జీవములే. స్వప్నమందు స్వప్నమును చూచువాని శరీరముమాత్రమే జీవునితో కలిసియున్నది. వాని స్వప్నమును చూచుసమయముల వానిచే చూడబడు ఇతరశరీరములన్నియు వానిచేతనే పరికల్పించబడినవి గనుక

శరీరములో జీవుడుండుట అన్నియు మిథ్యయే కావలెను. అట్లు సమస్తము మిథ్యయైనచో ఒక శరీరము మాత్రము జీవునితో కూడినది అని చెప్పుట ఎట్లు సాధ్యమగును? 'పారమార్థికమైన జీవైకత్వమును మేము చెప్పలేదు, పారమార్థికమువలె తోచు జీవైక్యత్వమునుబట్టియే మేము చెప్పుచున్నాము' అన్నచో ఆదర్శనము 'జీవుడు ఒక్కడే' అనియే కనబడుచున్నదని చెప్పుట అనుభవ విరుద్ధమే అగును. కనుక ఈ ఏకజీవవాదము నిలువదు. అస్మాకన్తు– ప్రపంచమును సత్యమని అంగీకరించు మాకు అనగా– సత్యముగనే స్వప్నదృష్టాన్తముతో ప్రబోధకాలమందు జనించు జ్ఞానములకు అపరమార్థత్వము చెప్పుట యుక్తముకానేరదు. స్వప్నజ్ఞానములన్నియు

తద్గతజీవానాం చ బాధితత్వాత్ తే సర్వే మిథ్యాభూతాః స్వశరీరమేకం తస్మిన్ జీవభావశ్చ పరమార్థ ఇతి విశేషః।

అపి చ, కేన వా అవిద్యానివృత్తిః? సా చ కీదృశీ? ఇతి వివేచనీయమ్। ఐక్యజ్ఞానం నివర్తకం, నివృత్తిశ్చానిర్వచనీయ

అవి నిర్జీవములే, వాటిలో ఉన్నవాటివలె కనబడు జీవులందరును అసత్యమే.' ఇదియే ఏకజీవవాదము. ఇది ఎట్లు ఖండించబడుచున్నదగా బ్రహ్మ స్వరూపము ఒక్కటి లేనిచో ఇతరసమస్తజీవులయొక్క జీవత్వము, సకల శరీరములు ఇవియన్నియు బ్రహ్మముచేతనే పరికల్పితములుగనుక ఒక్కొక్క శరీరములోను శరీరమువలె అందు జీవునివలె అంతయు మిథ్యయే కనుక అన్నిశరీరములును మిథ్యయే వాటిలో ఉండు జీవులును మిథ్యయే కనుక స్వప్నమందు కనబడు శరీరములో జీవుడు ఉండుటకును ఇతరశరీరములలో జీవుడు ఉండుటకును ఏవిశేషమును లేదు. మా మతమందు అట్లు కాదు. స్వప్నము చూచువాని శరీరము, అందులో జీవుడు

నిద్ర మొదలైన దోషముచే దుష్టములైయున్న కరణములచే ఏర్పడును. అవి తెలివి వచ్చినంతనే బాధితము లగును. ప్రబోధజ్ఞానములు అట్టివి కావు. కనుక ఆ దృష్టాన్తము యుక్తముకాదు. ఈ అర్థము "వైధర్మ్యాచ్చ న స్వప్నాదివత్"(2-2-8) అను బ్రహ్మసూత్రమందు వ్యక్తముగా చెప్పబడియున్నది.

అపిచ - ఇంతవరకును అవిద్యయొక్క స్వరూపానుపపత్తి నిరూపించ బడినది. ప్రసంగాత్ - ఏకజీవవాదముకూడ నిరసింపబడినది. ఇప్పుడు అవిద్యయొక్క నివృత్తి అనుపపత్తియు నివర్తకానుపపత్తియు ఉపపాదింపబడు చున్నవి. "అంతయు బ్రహ్మమే అను జ్ఞానముచే అవిద్యయొక్క నివృత్తి కలుగుచున్నది' అని అద్వైతులచే చెప్పబడు అవిద్యానివృత్తి ఎట్టిది అనునది న్యాయమునుబట్టి నిరూపించసాధ్యముకాదనియే నివృత్త్యనుపపత్తి. ఆ అవిద్యను నివర్తింపచేయుటకు చెప్పబడు జ్ఞానము ఎట్టిదనియు అదియును న్యాయములతో నిరూపించుట సాధ్యము కాదని నిరూపించుటయే నివర్తకానుపపత్తి.

నివృత్తిశ్చ అనిర్వచనీయ ప్రత్యనీకాకారా- అద్వైతులు అవిద్యను అనిర్వచనీయము(ఇట్టిది అని చెప్పసాధ్యముకానిది) అనిగదా చెప్పుదురు. వారు



ప్రత్యనీకాకారా' ఇతి చేత్, అనిర్వచనీయప్రత్యనీకం నిర్వచనీయమ్; తచ్చ సద్వా అసద్వా ద్విరూపంవా; కల్పాన్తరం నవిద్యతే। బ్రహ్మవ్యతిరేకేణ ఏతదభ్యుపగమే పునరవిద్యా న నివృత్తా స్యాత్; బ్రహ్మైవ చేన్నివృత్తిః, తత్ప్రాగప్యవిశిష్టమితి వేదాన్తజ్ఞానాత్పూర్వమేవ నివృత్తిః స్యాత్। ఐక్యజ్ఞానం నివర్తకం తదభావా త్సంసారః ఇతి భవద్దర్శనం విహన్యేత।

ఉండుటయు ఇవి రెండును స్వప్నమునుండి తెలివివచ్చినతరువాత అబాధితములుగా నుండుటచే అవి మిథ్యయే కనుక మామమతమందు

అవిద్యయొక్క నివృత్తిని ఇట్టిదని చెప్పసాధ్యముగానిదిగనున్నది అనుదానిని వ్యతిరేకమైన స్థితి' అని చెప్పుట వారు అవిద్యకు చెప్పు వివరణమును అనుసరించినదే.

అనిర్వచనీయ ప్రత్యనీకం నిర్వచనీయమ్- ఇందు నివృత్త్యనుపపత్తి నిరూపింపబడుచున్నది. అద్వైతులు అవిద్య అనుదానిని సదసదనిర్వచనీయమ్ (సత్ అనిగాని, అసత్ అనిగాని రెండును అనిగాని నిర్వచించబడలేనిది) అని చెప్పుదురు. కనుక ఆ అవిద్యయొక్క నివృత్తిని సదసదనిర్వనీయతకు ప్రత్యనీకమైన ఆకారముతో నున్నదని చెప్పవలెను. అనగా అవిద్యయొక్క నివృత్తి అనునది సతనునది అసత్ అనునది రెండును అనియు చెప్పతగినది అని చెప్పినట్లైనదిగదా! సత్ అనుదానికి పరమార్థమని అర్థము. అవిద్యయొక్క నివృత్తిని పరమార్థమని చెప్పుపక్షమున అది బ్రహ్మముకంటె వేరైనదా? లేనిచో బ్రహ్మమేనా? అని ప్రశ్నించ వచ్చును. 'బ్రహ్మముకంటె వేరైన ఒక పరమార్థవస్తువని ఒప్పుకొనిన అది అద్వైత మతహాని యగును. "బ్రహ్మమే' అని చెప్పినచోబ్రహ్మము ఎప్పుడును ఉండు వస్తువగుటచే ఈ నివృత్తి ఎప్పుడును కలుగునదే అనియగును అనగా వేదాన్త జ్ఞానము కలుగుటకు పూర్వముకూడ నివృత్తి కలగవచ్చును అని చెప్పినట్లగును. అది "ఐక్యజ్ఞానము కలిగినతరువాతనే మోక్షము, దానకి పూర్వము సంసారమే' అని అద్వైతులు చెప్పు మతమునకు విరుద్ధమగును. కనుక అవిద్యయొక్క నివృత్తిని ఈ రెండు విధములలో ఏవిధముగను చెప్పసాధ్యముగాదు.

అవిద్యయొక్క నివృత్తి అనునది పరమార్థము కాదు, అపరమార్థమే

**కించ, నివర్తకజ్ఞానస్యాప్యవిద్యారూపత్వాత్ తన్నివర్తనం కేన? ఇతి వక్తవ్యమ్। నివర్తకజ్ఞానం స్వేతరసమస్తభేదం నివర్త్య క్షణికత్వాదేవ స్వయమేవ వినశ్యతి, దావానలవిషనాశనవిషాన్తరవత్' ఇతి చేన్న।**

విశేషమున్నది.

అపి చ..విహన్యేత-అంతేకాక, ఈ అవిద్య దేనిచే నివృత్తమగుచున్నది? దాని నివృత్తి అనునది ఎట్టిది? అనునది విచారించవలసినది. ''అంతయు బ్రహ్మమే అను జ్ఞానము అవిద్యను పోగొట్టుచున్నది, అ

అను పక్షమందును సంకటమే సంభవించుచున్నది. పూర్వమువలెనే 'అది బ్రహ్మముకంటె వేరైనదా? లేక బ్రహ్మమేనా?" అను ప్రశ్న ఉదయించును. ఇది అపరమార్థపక్షముగనుక ఇది బ్రహ్మమే అని చెప్పసాధ్యముగాదు. బ్రహ్మముకంటె వేరైనదనియే చెప్పవలెను. అట్లు చెప్పినచో ఇది అపరమార్థముగనుక దానికి మరియొక అవిద్య కారణము కావలెను. ఆ అవిద్యయొక్క నివృత్తిని పరామర్శించునపుడు ఇదేవిధముగ అదియును అపరమార్థమనియే చెప్పవలసి దానికి మరియొక అవిద్యను కారణముగ చెప్పవలెను ఈవిధముగా విచారించుటకు అంతమేలేదుగనుక అనవస్థాదోషము ప్రసంగించి "అవిద్యకు నివృత్తి లేదు" అనియే చెప్పవలసివచ్చును ఇట్లు అపరమార్థపక్షమునను నివృత్తికి ఉపపత్తి కలుగనేరదు.

ఈనివృత్తి పరమార్థము అపరమార్థము రెండును'అను ఒక పక్షమున్నది. అందు పరమార్థాంశముండుటచే పరమార్థపక్షమందుచెప్పబడిన దూషణలును, అపరమార్థాంశమును ఉండుటచే ఆపక్షమందువచ్చు దూషణములును అన్వయించును అందుచే ఈపక్షమందును ఉపపత్తి కుదరదు. ఇదియే నివృత్త్యనుపపత్తి.

కించ- ఇందు నివర్తకానుపపత్తి నిరూపించబడుచున్నది. వెనుక నిరూపించబడిన నివృత్త్యనుపపత్తిచే నివర్తకానుపపత్తి నిరూపించబడినను, మరియొక విధముగా ఈ అనుపపత్తిని నిరూపించవచ్చునను అభిప్రాయముతో ప్రకృతనిరాసము చెయ్యబడుచున్నది. అది ఏమనగా- జ్ఞానమనునది స్వరూపభూతజ్ఞానమనియు ప్రమాణజన్యజ్ఞానమనియు రెండువిధములు. 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ' అనిచెప్పినట్లు బ్రహ్మస్వరూపమే స్వరూపభూతజ్ఞానమని చెప్పబడును. అది పరమార్థమైనది. ఎల్లప్పుడును ఉండునదియే. ప్రమాణముచే ఉండునది



**నివర్తకజ్ఞానస్య బ్రహ్మవ్యతిరిక్తత్వేన తత్స్వరూపతదుత్పత్తివినాశానాం మిథ్యారూపత్వాత్ తద్వినాశరూపావిద్యా తిష్ఠత్యేవేతి తద్వినాశదర్శనస్య నివర్తకం మన్తవ్యమేవ. దావాగ్న్యాదీనామపి పూర్వావస్థావిరోధిపరిణామ పరంపరా అవర్జనీయైవ।**

**అపి చ చిన్మాత్రబ్రహ్మవ్యతిరిక్తకృత్స్ననిషేధవిషయజ్ఞానస్య**

అవిద్యానివృత్తియు అనిర్వచనీయముగ నుండుటకు ప్రత్యనీకాకారముగలదైయుండును'' అన్నచో అదిఉపపన్నముకాదు. అనిర్వచనీయప్రత్యనీకమనగా నిర్వచనీయ ముగ నుండుటయే. అట్లు అది నిర్వనీయమైనచో అది సత్‌గాని, అసత్‌గాని లేదా సదసత్‌గాగాని ఉండవలెను. వేరువిధముగానుండసాధ్యముకాదు. అది బ్రహ్మముకంటె వేరైనదని చెప్పినచో అవిద్యనివర్తించకనేపోవును అది బ్రహ్మమేనని చెప్పినచో ఆబ్రహ్మమంతకు

కాదు. వేదాన్తశాస్త్రము చదువుకొని దానివలనకలుగు జ్ఞానమును ప్రమాణజన్య జ్ఞానమని చెప్పుదురు. అద్వైతమతానుసారము బ్రహ్మముతప్ప ఇతరములన్నియు అవిద్యయేగనుక ఈ ప్రమాణజన్యజ్ఞానమును వారు అవిద్యారూపమనియే చెప్ప వలెను. 'ఈరెండువిధములైన జ్ఞానములలో దేనికి అవిద్యను నివర్తింప యోగ్యత యుండును?' అని ప్రశ్నించినచో ప్రమాణజన్యజ్ఞానమునకే అవిద్యానివర్తకత్వము ఉండునుగాని స్వరూపభూతజ్ఞానమునకు అట్టిస్వభావములేదు స్వరూపభూత జ్ఞానము అవిద్యానివర్తకత్వముండునన్నచో అది ఎప్పుడును ఉండునదగుటచే అవిద్యానివృత్తియు ఎల్లప్పుడును ఉండనని చెప్పవలసివచ్చును. అనగా సంసారమే ఉండలేదు. కనుక దానికి అవిద్యానివర్తకత్వము అంగీకరించబడలేదు. అవిద్యారూపమైన ఈ ప్రమాణజన్యజ్ఞానము ప్రమాణముచే కలిగి తనకంటె ఇతరమైన సకలభేదజ్ఞానమును నశింపచేయుచున్నదనియు, అట్లు వాటిని నశింప చేసినపిదప తానును నశించుచున్నదనియే అద్వైతులు చెప్పుదురు. ఈ ప్రమాణజన్యజ్ఞానము అవిద్యారూపముగనుక అది నాశమును పొందనప్పుడు ఇతరభేదజ్ఞానములన్నియు నశించినను అవిద్య ఆత్యన్తికముగ నాశమును పొందదుగనుక అద్వైతులు ఈ జ్ఞానమును స్వయముగనే నశించిపోవునని అంగీకరింతురు. దీనికి దృష్టాంతముగా దావానలమును విషనివృత్తికని ఇచ్చబడు విషమును చెప్పుచున్నారు. దావానలము

**కోయం జ్ఞాతా? అధ్యాసరూప ఇతి చేన్న, తస్య నిషేధ్యతయా నివర్తకజ్ఞాన కర్మత్వాత్, తత్కర్తృత్వానుపపత్తేః। బ్రహ్మస్వరూపమేవేతి చేత్ బ్రహ్మణో నివర్తకజ్ఞానం ప్రతి జ్ఞాతృత్వం కిం స్వరూపమ్? ఉత అధ్యస్తమ్? అధ్యస్తం**

---

ముందు అవిశిష్టముగా ఉండు టచే ఐక్యజ్ఞానముకలుగుటకు ముందే అవిద్యానివృత్తి కలిగినదని చెప్పవలెను. 'ఐక్యజ్ఞానమే అవిద్యను నివర్తింపగలదు, ఐక్యజ్ఞానములేనిచో సంసారస్థితియే యుండును అని మీ సిద్ధాంతమునకు ఇది అత్యన్తవిరుద్ధముగదా!

కించ...అవర్జనీయైవ- పైగా, నివర్తకజ్ఞానమును అవిద్యగానుండుటచే అది దేనిచే నివర్తించబడుచున్నదిఅని వివరించవలసియున్నది. 'ఆ నివర్తక జ్ఞానము స్వేతరసమస్తభేదములను

---

అంతటిని కాల్చివేసి తరువాత కాల్చుటకు పదార్థము లేక దానంతట అదియే చల్లారిపోవును. ఒకవిషప్రభావమును పోగొట్టుటకు మరియొక విషమును విరుగుడుగా ఇచ్చిఇనపుడు ఈ మొదటివిషప్రభావమును నశింపచేసి రెండవవిషము తన ప్రభావమును పోగొట్టు కొనును. ఇట్లే అవిద్యారూపమైన ప్రమాణజన్యజ్ఞానము ఇతర అవిద్యలనన్నింటిని నివర్తింపజేసి తరువాత తానును క్షణికముగనుక నశించిపోవునని వారి వాదము. ఇది ఉపపన్నము కాలేదని విశిష్టాద్వైతుల ఆక్షేపము. ఈ నివర్తకజ్ఞానము బ్రహ్మముకంటె వేరైనది గనుక అది మిథ్య. ఆ మిథ్యాజ్ఞానమును ఏది నివర్తింప జేయును అని చెప్పసాధ్యము గాదు. దావానలము మొదలైనవాటివలె అది స్వయముగనే నశించిపోవునని చెప్పుటయు సాధ్యము కాదు. ఎందుకనగా, అదియును, దానివినాశమును బ్రహ్మముకంటెను వేరైనపక్షమున దాని ఉత్పత్తి స్థితులవలె దాని స్వరూపవినాశముకూడ స్వప్నమందు కనబడు పదార్థముల వినాశమువలె కాల్పనికములుగనుండవలెను గనుక, వాటికి సంబంధించిన అవిద్యను ఏదినివర్తింపచేయుచున్నది అనివెతుకవలసియుండును. 'ఆ వినాశము బ్రహ్మముకంటె వేరైనదికాదు అదిబ్రహ్మమే'అనిచెప్పు పక్షమున వినాశము ఎప్పుడు నుండవలెనుగనుక దాని ఉత్పత్తిసంభవమనునదియే సాధ్యముకాదు. అనగా నివర్తకజ్ఞానోత్పత్తియేలేకపోవును. అదిఅనర్థముగదా! అంతేకాక అద్వైతులచే చెప్పబడు దృష్టాంతములు వారికే అనర్థావహములు. నాశమనునది పూర్వమున్న



**చేత్ అయమధ్యాసస్తన్మూలావిద్యాన్తరం చ నివర్తకజ్ఞానావిషయతయా**

---

నివర్తింపచేసి అది క్షణికమగుటచే తనంతట తానే దావానలము విషమును పోగొట్టు మరియొక విషము వీటివలె నశించిపోవుచున్నది' అని చెప్పుట ఇచ్చట కుదరదు. నివర్తకజ్ఞానమనునది బ్రహ్మముకంటె వేరైనది. కనుక దాని స్వరూపము, ఉత్పత్తి వినాశములన్నియు మిథ్యయే. వినాశము మిథ్యయైనచో ఆ వినాశరూపమైన అవిద్య ఉన్నది అని చెప్పుటయే. అప్పుడు ఆ

---

అవస్థకు విరుద్ధమైన మరియొక కొత్త అవస్థాప్రాప్తియే. కార్చిచ్చు విషయమందు వలె అవిద్యవిషయమందును అద్వైతులు అవస్థాపరిణామపరంపరను అంగీకరించుపక్షమున అవిద్యకు నివృత్తియే సంభవించసాధ్యముకాదను విషయమును అంగీకరించినదే అగును కనుక ఏవిధముగను నివర్తకజ్ఞానము అనుదానికి ఉత్పత్తియే కలుగలేదు. ఇదియే నివర్తకానుపపత్తి.

అపి చ- ఇట్లు నివృత్తి,నివర్తకానుపపత్తులను నిరూపించి, ఇప్పుడు జ్ఞాతయొక్క అనుపపత్తిని నిరూపించుచున్నారు. సర్వమును బ్రహ్మమేనను జ్ఞానము కలగగనే అవిద్యానివృత్తియగుచున్నదనిగదా అద్వైతులు చెప్పుదురు! ఆ జ్ఞానమెవరికి కలుగుచున్నదను అంశమును పరిశీలించబోయినచో ఫలానివారికి కలుగుచున్నదనిచెప్పుట సాధ్యముకాదనుచున్నారు. అనగా ఆ జ్ఞానము కలుగుచున్నవానిని(జ్ఞాతను) బ్రహ్మమేననిచెప్పుట సాధ్యముకాదు. బ్రహ్మముకంటె వేరైన వాడనికూడ చెప్పుటకు సాధ్యముకాదని చెప్పబడినది. అద్వైతులమతమున బ్రహ్మముకంటే వేరైన పరమర్థవస్తువే లేదుగనుక ఈ జ్ఞాతను బ్రహ్మభిన్నుడు అని అంగీకరించుపక్షమున వాడు అవిద్యచే ఏర్పడిన అధ్యస్తచేతనుడనియే చెప్పవలసివచ్చును.వాని జ్ఞానముచేతనే అవిద్యానివృత్తి జరుగవలెనుగనుక ఆతడు అట్టి అధ్యస్తచేతనునితనుండుట న్యాయవిరుద్ధము. ఒకే వస్తువు ఒక క్రియకు కర్మగను, కర్తగను ఉండుట సాధ్యము కాదుగదా! కనుక ఆతడు బ్రహ్మమే అని చెప్పవలసి వచ్చును. అనగా బ్రహ్మ స్వరూపముచే జ్ఞానముగానుండుటతోబాటు ఈ అవిద్యానివర్తకజ్ఞానమునుకూడ గలవాడని చెప్పబడినది. ఇట్లు బ్రహ్మమునకు చెప్పబడు అవిద్యానివర్తకజ్ఞానప్రయుక్త జ్ఞాతృత్వము బ్రహ్మస్వరూపమేనా? లేక

**తిష్ఠత్యేవ। తన్నివర్తకాతరాభ్యుపగమే తస్యాపి త్రిరూపత్వాదనవస్థైవ। సర్వస్య హి జ్ఞానస్య త్రిరూపత్వవిరహే జ్ఞానత్వమేవ హీయతే; కస్యచిత్ కంచనార్థవిశేషం ప్రతి సిద్ధిరూపత్వాత్ జ్ఞానస్యత్రిరూపత్వవిరహే భవతాం స్వరూపభూతజ్ఞానవ న్నివర్తకజ్ఞానమపి అనివర్తకం జ్యాత్।**

---

వినాశదర్శనమునకు నివర్తకమేదియునుండదు. అంతేకాదు, కార్చిచ్చు మొదలైనవాటి విషయమందు వినాశమనునది పూర్వావస్థను విరోధించు వేరొక అవస్థాప్రాప్తియే. వాటికి ఈ అవస్థయొక్క పరిణామపరంపర ఎప్పుడును అడ్డుకొనుటయే కుదరదు.

అపి చ...ఉపహాస్యః- పైగా, “చిన్మాత్రమైన బ్రహ్మముకంటె వేరేదియు లేదు’ అను జ్ఞానము ఎవరికి కలుగుచున్నది? అధ్యాసరూపమైన ఆత్మకు అని చెప్పుట ఉపపన్నమేకాదు. అధ్యాసమనునది నివర్తింపబడవలసినది గనుక అది నివర్తించు జ్ఞానమునకు కర్మయగును. దానికి కర్తృత్వము చెప్పుట

---

**అధ్యస్తమా? అనిప్రశ్నించవచ్చును. బ్రహ్మస్వరూపమేనన్నచో, అది మన సిద్ధాంతముగనుక అది మనకు ఇష్టమే. “బ్రహ్మము జ్ఞానస్వరూపము, జ్ఞాతృత్వముకూడ దానికి ఉన్నది’ అని మన సిద్ధాంతముగదా! కాని అది అద్వైతులకు అపసిద్ధాంతముగునుగనుక దానినివారంగీకరించలేరు. ఆ జ్ఞాతృత్వమధ్యస్తమని అంగీకరించుట వారికి విరుద్ధమేయగును. ఎందుకనగా ఆ అధ్యస్తమును దానికి మూలమైన అవిద్యయు మరియొక నివర్తకజ్ఞానముచేతనే నివర్తింపబడవలెను. ఆ నివర్తక జ్ఞానముకూడ ఒక జ్ఞాతని ఆశ్రయించియే ఉండవలెను గనుక ఆ జ్ఞాతయొక్క జ్ఞాతృత్వమునుబట్టి విచారించబోయిన ఇదేవిధమైన సంకటము సంభవించుచు అనవస్థారూపదోషము వచ్చును. కనుక ప్రకృతజ్ఞాత ఎట్టివాడని ఉపపాదించుట సాధ్యముకాకపోయినది.**

**అధ్యాసరూపః– దీని అర్థము తరువాత (ఇక పైన) చూడుడు.**

**నిషేధ్యతయా – నివర్త్యతయా। తత్కర్తృత్వానుపపత్తేః– అధ్యాసమనగా నివర్తకజ్ఞానముచే నివర్తింపబడవలసినది. ఆ నివర్తక జ్ఞానముగల జ్ఞాత అధ్యాసరూపుడని చెప్పుట ఎట్లు న్యాయమునకు తగియుండును? “కాంతిచే చీకటి నివృత్తమగుచున్నది” అనువాక్యమందు నివృత్తిరూపమైన క్రియకు ప్రకాశము కర్త,**



**బ్రహ్మస్వరూ పస్యైవ జ్ఞాతృత్వాభ్యుపగమే అస్మదీయ ఏవ పక్షః పరిగృహీతః స్యాత్। నివర్తకజ్ఞానస్వరూపజ్ఞాతృత్వంచ స్వనివర్త్యాన్తర్గతమితి వచనం, ‘భూతల వ్యతిరిక్తం కృత్స్నం చిహ్నం దేవదత్తేన’ ఇత్యస్యామేవ ఛేదనక్రియాయా మస్యా శ్ఛేదనక్రియాయాశ్ఛేతృత్వస్య చ**

---

(అదియే అధ్యాసమును నివర్తించుచున్నదని చెప్పుట). న్యాయమునకు కుదరనిది. ఆ జ్ఞాత అధ్యాసరూపుడుకాడు, బ్రహ్మరూపమే అనుపక్షమున

---

**చీకటి కర్మ. నివర్తింపజేయుచున్నది ప్రకాశము నివర్తింపబడుచున్న చీకటిగా ఉండగలదా? కర్మత్వము ఉన్నచోట కర్తృత్వము అనుపపన్నము.**

**తస్యాపి త్రిరూపత్వాత్– నివర్తకజ్ఞానము జ్ఞాత, జ్ఞేయము అని అంశములు మూడు. సమస్తప్రమాణ ఐక్యజ్ఞానమునకును ఈ మూడు అంశములను అద్వైతులును ఒప్పుకొందురు. బ్రహ్మస్వరూపభూతమైన జ్ఞానమునకు మాత్రము వారు ఒకే అంశమును చెప్పుదురు.**

**సర్వస్య హి జ్ఞానస్య– ప్రమాణైక్యమైన జ్ఞానమంతటికిని అని తాత్పర్యము ఈ వాక్యము మొదటినుండి “అనివర్తకం స్యాత్’ అనువరకును జ్ఞానముయొక్క త్రిరూపత్వము వివరింపబడుచున్నది.**

**జ్ఞానత్వమేవ హీయేత– ఈ మూడు అంశములను ఒప్పుకొననిపక్షమున జ్ఞానమునకు జ్ఞానత్వమే నష్టమగును.**

**సిద్ధిరూపత్వాత్– ప్రకాశరూపత్వాత్। జ్ఞానమనునది ప్రకాశరూపము. అనగా ఒకనికి ఒక అర్థవిశేషమును ప్రకాశింపచేయుటయే జ్ఞానము. కనుక మూడు అంశములును అందు గలవు.**

**త్రిరూపత్వవిరహే– ఆ మూడు అంశములు లేనిచో స్వరూపభూత జ్ఞానమునకు మూడు అంశములులేవు గనుక దానికి అవిద్యను నివర్తింపచేయు యోగ్యతలేదని మీరు చెప్పుటవలె ప్రమాణజన్యజ్ఞానమునకుకూడ ముడు అంశములు లేవని చెప్పినపక్షమున అవిద్యను నివర్తింపచేయుయోగ్యత దానికి కూడ లేకపోవును. అది అనిష్టముగనుక ప్రమాణజన్యజ్ఞానములన్నిటికిని త్రిరూపత్వముండునని సిద్ధించినది.**

**అస్మదీయపక్షః – మాపక్షము. బ్రహ్మస్వరూపమునకే జ్ఞాతృత్వమును**

**ఛేద్యాన్తర్భావవచనవదుపహాస్యమ్**

**అపి చ నిఖిలభేదనివర్తకమిదమైక్యజ్ఞానం కేన జాతమ్? ఇతి వివేచనీయమ్। 'శ్రుత్యైవ' ఇతి చేన్న। తస్యా బ్రహ్మవ్యతిరిక్తాయా అవిద్యాపరికల్పితత్వాత్ ప్రపంచబాధకజ్ఞానోత్పాతకత్వం న సంభవతి।**

'ఆ బ్రహ్మముయొక్క నివర్తకజ్ఞానమునుగురించి కలుగు జ్ఞాతృత్వము బ్రహ్మ స్వరూపమా? లేక అధ్యస్తమా?' అని ప్రశ్నించవచ్చు. అధ్యస్తమని చెప్పు పక్షమున ఆ అధ్యాసమును దానికి మూలముగానుండు మరియొక అవిద్యయు నివర్తకజ్ఞానమునకు విషయముకానందున అవి నివృత్తికాకనే యుండును. దానికి వేరొక నివర్తకజ్ఞానమును అంగీకరించినచో అదియును మూడు అంశములనుగలదిగానుండవలెనుగనుక అనవస్థయే వచ్చును. (ప్రమాణజన్య) జ్ఞానమంతయు మూడు అంశములనుగలదికానప్పుడు వాటికి జ్ఞానత్వమే లేకపోవును జ్ఞానమనునది ఒకనికి ఒక అర్థవిశేషమును ప్రకాశించు నుగదా! దానికి మూడు అంశములు లేకపోయినచో, మీ సిద్ధాంతమందు బ్రహ్మస్వరూపజ్ఞానము అవిద్యానివృత్తికి యోగ్యతలేనిది అని అంగీకరించుట

**ఉండునని విశిష్టాద్వైతుల మతము.**

**స్వనివర్త్యాన్తర్గతమ్– తనచే నివర్తింపచేయతగినవాటిలో ఈ జ్ఞాతృత్వము కూడ ఉన్నది. అనగా– అవిద్య మొదలైనవి ఆ నివర్తకజ్ఞానముచే నివర్తింపబడుట వలె నివర్తకజ్ఞానమునుగురించి కలుగు జ్ఞాతృత్వముకూడ ఆ నివర్తకజ్ఞానముచేతనే నివర్తింపబడుచున్నది అనిచెప్పినట్లైనది.**

**భూతలవ్యతిరిక్తం– భూప్రదేశముతప్ప ఇతరమైన సకలమును ఛేదింప బడినది' అని చెప్పునపుడు "ఇతరమైన సమస్తము" అనుటచే ఇతరమైన సకలమైన ఛేదింపబడతగిన పదార్థములనిగదా గ్రహించవలెను! అట్లు గ్రహించక 'సకలమును' అను శబ్దబలముచే దేవదత్త వ్యతిరిక్తమైన ఛేతృత్వము ఛేదనకార్యము వీటినికూడ గ్రహించుట ఉపహాస్యము కాదా? అట్లే నివర్తకజ్ఞానమందు నివర్తకత్వమున్నది అనుబలముచే ఆ నివర్తకజ్ఞానస్వరూపజ్ఞాతృత్వముకూడ ఆ జ్ఞానముచేతనే నివర్తింపబడుచున్నది అని చెప్పుట ఉపహాస్యమేనని తాత్పర్యము.**

**అపి చ– ఇంతవరకును జ్ఞాత్రనుపపత్తి నిరూపించబడినది. ఇకపైన**



**తథా హి దుష్టకారణజన్యమపి రజ్జుసర్పజ్ఞానం న దుష్టకారణజన్యేన 'రజ్జురియం న సర్పః' ఇతి జ్ఞానేన బాధ్యతే, రజ్జుసర్పజ్ఞానభయే వర్తమానే కేనచిద్భ్రాన్తేన పురుషేణ "రజ్జురియం, న సర్పః" ఇత్యుక్తేపి "అయం**

వలె ఈ జ్ఞానముకూడ నివర్తకముగా అనర్హమే అని చెప్పవలసివచ్చును. బ్రహ్మస్వరూపమునకే జ్ఞాతృత్వమును అంగీకరించుచున్నాము" అని చెప్పు పక్షమున మాపక్షమును మీరంగీకరించినట్లగును. నివర్తకజ్ఞానమును గురించి కలిగిన జ్ఞాతృత్వము, ఆ నివర్తకజ్ఞానముచేతనే నివర్తింపబడు పదార్థములలో అంతర్భూతమ'ని చెప్పుట 'భూతలముతప్ప ఇతరసమస్తపదార్థములును దేవదత్తునిచేత ఛేదించబడినవి' అని చెప్పునపుడు ఛేదనవ్యాపారమును,

**సామగ్ర్యనుపపత్తి అను అనుపపత్తిని నిరూపించుచున్నారు.**

**'అంతయు ఒకటే మనము చూచుచున్న భేదమంతయు మిథ్యయే' అనిగదా అద్వైతుల ముఖ్యసిద్ధాంతము. 'ఈ జ్ఞానము దేనివలన కలుగుచున్నది?' అని విచారించనారంభించినచో, 'దీనివలన ఏర్పడుచున్నది' అని చెప్పుట సాధ్యముకాదు అనియే ఇచ్చట చెప్పబడు సామగ్ర్యనుపపత్తి. ఈజ్ఞానము దేనిచే కలుగుచున్నదో అది ఆ జ్ఞానమునకు సామగ్రి అగుటచే దీనిని సామగ్రి అనుపపత్తి అని వ్యవహరింతురు. "తత్త్వమసి" వంటి శ్రుతివాక్యములు ఈ జ్ఞానమును కలిగించుచున్నవి, ఈ జ్ఞానము భేదజ్ఞానమును పోగొట్టుచున్నది అని అద్వైతుల వాదము. ఆ శ్రుతివాక్యములు అవిద్యాపరికల్పితములు గనుక వాటిచే కలుగు జ్ఞానము ప్రమాణముకాలేదు, దానికి మరియొక మిథ్యాభూతజ్ఞానమును పోగొట్టు యోగ్యత లేదు అననది ఇచ్చట చెయ్యబడు ఆక్షేపము.**

**నిఖిలభేదనివర్తకమైక్యజ్ఞానమ్– "అన్నియు ఒక్కటే, అన్నియు బ్రహ్మమే" అను జ్ఞానము కలిగినచో ప్రపంచమందు వేరువేరుగా తెలియబడు పదార్థముల భేదజ్ఞానము నశించును. కనుక ఐక్యజ్ఞానము భేదమును (అనగా భేదజ్ఞానమును) నివర్తింపచేయుచున్నది అని చెప్పబడుచున్నది. నివర్తింపజేయునది నివర్తకము అనియు, నివృతమగునది నివర్త్యము అనియు వ్యవహరింపబడును. వీటిని బాధకము, బాధ్యము అనియు వ్యవహరించుటగలదు.**

**బ్రహ్మవ్యతిరిక్తాయా అవిద్యాపరికల్పితత్వాత్– అద్వైతులు చెప్పునట్లు**

'బ్రహ్మము ఒకటియే ఉండును బ్రహ్మముకంటెను వేరైనవాటివలె తోచునవియన్నియు అవిద్యాకల్పితములు కనుక అవి అపరమార్థములు' అనునది యథార్థమైనచో శ్రుతి బ్రహ్మముకంటెను వేరైనది గనుక అది అపరమార్థమే యగును. అట్లు స్వయమే అపరమార్థమైనది మరియొక భ్రమను ఎట్లు నివర్తింప జేయును? అనియే ఇచ్చట ప్రశ్న.

దుష్టకారణజన్యం– దోషముచే కలుగు జ్ఞానమును దుష్టజన్యజ్ఞానమని చెప్పుదురు. కామిలరోగికి వస్తువులు పచ్చనివర్ణముగలవిగా తెలియునప్పుడు "వస్తువులు పచ్చగనున్నవి' అని కామెరలవానికి కలుగు జ్ఞానము దుష్టకారణ జన్యము.అవిద్యచే మనకు ప్రపంచమందు భేదము తెలియుటచే ఆ భేదజ్ఞానము దుష్టకారణజన్యము. ఇట్లు దుష్టకారణజన్యమైయుండు జ్ఞానము అట్లు దుష్టకారణ జన్యముకాని జ్ఞానముచే బాధింపబడునేతప్ప వేరొక దుష్టకారణజన్యజ్ఞానముచే బాధింపబడలేదుగదా!

ప్రయోజకజ్ఞానవతః– 'ఈ వస్తువు బ్రహ్మముకంటె వేరైనది? కనుక ఇది మిథ్య' అనునప్పుడు 'ఇది మిథ్య' అనుటకు బ్రహ్మముకంటె వేరైనదిగానుండు స్వభావము ప్రయోజకమగుచున్నది. అట్లు "దానికి ఇది ప్రయోజనము" అను జ్ఞానము ఒకనికి ఉన్నచో, ఆతడు బ్రహ్మముకంటె వేరైన శ్రుతి చెప్పుదానిని నమ్మజాలడు. వాని విషయమున శ్రుతిబోధించు ఐక్యజ్ఞానము ఎట్లు ప్రపంచము భిన్నము అను జ్ఞానమును బాధించును?

శాస్త్రస్య యది బాధ్యకముచ్యతే– అద్వైతులు ప్రపంచమును బాధ్యమను శాస్త్రమునే బాధకమని చెప్పుచున్నారు. అట్లు శాస్త్రమునకు బాధకత్వము చెప్పుట అనుపపన్నము అని ఇంతవరకును నిరూపించబడింది. ఇప్పుడు ఒకసారి శాస్త్రమునకు బాధ్యత్వమును అద్వైతులుచెప్పుదురని శంకించి అట్లు వారు చెప్పినచో వారికి పెద్ద అనిష్టము ఎదురగునని చెప్పుచున్నారు. 'ప్రపంచము మిథ్య' అని శాస్త్రము చెప్పుచున్నదిగనుక ఆ శాస్త్రము బాధ్యమగు పక్షమున 'ప్రపంచము మిథ్య' అనునది అయథార్థమే అగును అనగా ప్రపంచము సత్యము అని చెప్పినట్లగును అది అద్వైతులకు అనిష్టమే. పితృమరణము, పిత జీవించియుండుట రెండును పరస్పరము విరుద్ధమైనవి పితృమరణం స్వప్నజ్ఞానమై ఆ కారణముచే బాధ్యమైనచో



**భ్రాన్తః" ఇతి జ్ఞాతే సతి తద్వచనం రజ్జుసర్పజ్ఞానస్య బాధకం న భవతి, భయం చ న నివర్తతే। ప్రయోజనజ్ఞానవతః శ్రవణవేళాయామేవ హి బ్రహ్మవ్యతిరిక్తత్వేన శ్రుతేరపి భ్రాన్తిమూలకం జ్ఞాతమితి। నివర్తకజ్ఞానస్య జ్ఞాతుస్తత్సామగ్రీభూతశాస్త్రస్య చ బ్రహ్మవ్యతిరిక్తతయా యది బాధ్యత్వ ముచ్యతే, హన్త! తర్హి ప్రపంచనివృత్తే ర్మిథ్యాత్వమాపతతీతి ప్రపంచస్య సత్యతా స్యాత్; స్వప్నదృష్టపురుషవాక్యావగత పిత్రాదిమరణస్య**

---

ఛేదించువాని ఛేదనమును ఛేదనమునకు తగిన ఇతరపదార్థములవలె ఛేదనవ్యాపారమందు అంతర్భూతములే' అని చెప్పినట్లు ఉపహాస్యములే.

అపి చ...వాక్యవత్- సకలభేదములను పోగొట్టగల "అన్నియు ఒకటే' అనుజ్ఞానము దేనిచే కలుగుచున్నది? అనుదానిని విచారింపబడవలెను. 'వేదముచేతనే ఆ జ్ఞానము కలుగుచున్నది' అని చెప్పుట కుదరనిది. వేదము అనునది బ్రహ్మముకంటె వేరైన వస్తువు. కనుక అవిద్యచే అది కల్పితము ఆకారణముచేతనే అది ప్రపంచము సత్యము అను భ్రమను నివర్తింపదగిన ఒక జ్ఞానవిశేషమును కలిగించుటకు అర్హముకాదు. అట్లే దృష్టాంతమందును నిరూపించవచ్చును. ఏదో ఒకదోషదుష్టకారణము కారణముగా ఒకనికి ఒక

---

తండ్రి జీవించియున్నాడను జ్ఞానము కలుగుచున్నది గదా! ఇది ఇచ్చట దృష్టాంతము.

పిత్రాది సత్యతావత్– తండ్రి మరణించినారు అనునది స్వప్నములో కలిగిన జ్ఞానమైయున్నచో అది బాధ్యమగును. అట్లది బాధ్యమని తెలిసిన వెంటనే తండ్రి మరణించలేదు, అనగా బ్రతికియే యున్నారు' అను జ్ఞానము సంభవించునేతప్ప తండ్రి సత్యము అను జ్ఞానమెట్లు ఏర్పడును తండ్రి మొదలైనవారి సత్యత్వమువలె అని ఎట్లు ఇచ్చట చెప్పబడినది? ఈ విధముగ ఇచ్చట ఒక చోద్యము చెప్పకూడదును. తండ్రి బ్రతికి ఉన్నాడు అను జ్ఞానము వేరొకదానిచే బాధింపబడకుండ ఉ ఒడునంతవరకును తండ్రి సత్యము అని చెప్పుటకు ఆక్షేపమేమి? అనియే సమాధానము.

నను– భ్రాన్తిమూలముగ కలుగు జ్ఞానమును కొన్నిచోట్ల నివర్తకమగుట మనము చూచుచున్నాము కదా! అని దృష్టాన్తముతో ఒక ఆక్షేపము ఇచ్చట

**మిథ్యాత్వేన పిత్రాదిసత్యతావత్. తత్త్వమస్యాదివాక్యం న ప్రపంచస్య బాధకం, భ్రాన్తిమూలత్వాత్, భ్రాన్తప్రయుక్త రజ్జుసర్పబాధకవాక్యవత్.**

**నను చ స్వప్నే కస్మింశ్చిద్భయే వర్తమానే స్వప్నదశాయామేవ "అయం స్వప్నః" ఇతి జ్ఞాతే సతి పూర్వభయనివృత్తిః దృష్టా, తద్వదత్రాపి సంభవతీతి. నైవమ్ । స్వప్నవేలాయామేవ 'సోపి స్వప్నః' ఇతి జ్ఞాతే సతి పునర్భయానివృత్తిరేవ దృష్టేతి న కశ్చిద్విశేషః । శ్రవణవేళాయామేవ "సోపి స్వప్నః" ఇతి జ్ఞాతమేవేద్యుక్తమ్.**

---

రజ్జువునందు 'ఇది పాము' అను భ్రమము కలిగినచో, అట్టి దోషదుష్టకారణ మూలముగనే 'ఇది పాముకాదు, రజ్జువే' అను ఒక భావము తరువాత వానికి ఏర్పడినను, ఈ భావముచే మొదటి భ్రమ నివర్తించదుగదా! త్రాటిని చూచి పామని భ్రమించి భయపడువానికి 'ఇది పాముకాదు త్రాడే' అని మరియొకడు బోధించినను 'వాడును భ్రమచేతనే ఆవిధముగా చెప్పుచున్నాడు' అను భావమే వానికి ఉండునప్పుడు ఆ బోధనము వాని భ్రమనుకూడ నివర్తింపజాలదు, భయమును పోగొట్టజాలదు. అట్లే ప్రకృతమందును. వేదము బోధించుదానిని మనము వినునప్పుడే 'వేదము బ్రహ్మముకంటే వేరైనది. కనుక అవిద్యచే కల్పితము, మిథ్యయే' అను జ్ఞానము ఉండుటచే వేదము బోధించునది మన భ్రమను నివర్తింపజేయలేదు. ఒకసారి 'వేదము, దానివల్ల కలుగు జ్ఞానము, అజ్ఞానమును పొందినవాడు ఇవియన్నియు బ్రహ్మముకంటె వేరైనవి' అను కారణముతో 'అవి ప్రమాణములుకావు, వేరొక దానిచే బాధించతగినవే' అని మీరు చెప్పుపక్షమున అప్పుడు ప్రపంచ నివృత్తియే మిథ్యయగునుగనుక, ప్రపంచము సత్యమే' అని ఒప్పుకొనవలసివచ్చును. స్వప్నమందు తనతండ్రి మరణించినట్లు వినిన ఒకనికి తరువాత 'నేను చూచినది స్వప్నము, కనుక అది సత్యము కాదు' 1ను జ్ఞానము కలిగినచో, దానివలన వానికి 'తండ్రి సత్యముగనే యున్నాడు' అను నిశ్చయము కలుగు చున్నది గదా! కనుక

---

**చేయబడుచున్నది. ఒకడు స్వప్నములో ఒక భయహేతువును చూచెను. ఆ స్వప్నమందే నేను చూచునది స్వప్నము అని వానికి జ్ఞానము కలిగినచో ఆ**



**యదపి చేదముక్తమ్ "భ్రాన్తి పరికల్పితత్వేన మిథ్యారూపమపి శాస్త్రం సదద్వితీయం బ్రహ్మేతి బోధయతి; తస్య సతో బ్రహ్మణో విషయస్య పశ్చాత్తనబాధాదర్శనాద్బ్రహ్మ సుస్థితమేవ" ఇతి తదయుక్తమ్. "శూన్యమేవ తత్త్వమ్' ఇతి వాక్యేన తస్యాపి బాధితత్వాత్'. 'ఇదం**

---

తత్త్వమసి (నీవు అదియే) మొదలైన శ్రుతివాక్యములు 'ప్రపంచము సత్యము' అను విషయమును బాధించలేవు. శ్రుతివాక్యములు భ్రాన్తిమూలములుకావుగదా! 'ఇది పాముకాదు, త్రాడే' అను భ్రాన్తపురుషుని వాక్యము దీనికి నిదర్శనము.

నను చ .... ఉక్తమ్- భ్రాన్తిమూలమైయున్నను, కొన్ని జ్ఞానములు

---

**భయము నివర్తించుట మనకు తెలియును. మొదటి స్వప్నమునకు రెండవ స్వప్నము బాధకమేయున్నది. ఇట్లు రెండవ స్వప్నము స్వప్నముగానుండుటలోను అనగా భ్రాన్తిమూలముగా యుండుటలోను దానికి నివర్తకత్వము కలుగునట్లే శ్రుతి భ్రాన్తిమూలముగా నుండుటచేతను దానికి ప్రపంచభేదనివర్తకత్వము కలగవచ్చును అనియే ఆక్షేపము. దానికి కలుగు నివర్తకత్వము సరియైన నివర్తకత్వముకాదు. ఎందుచేతననగా అదియును నివర్త్యమగును అనునది దానికి చెప్పబడు సమాధానము. ఎట్లనగా– అదే స్వప్నమందు ఇది స్వప్నము అని వానిచే చూడబడిన రెండవ స్వప్నముకూడ స్వప్నమే అను జ్ఞానము కలుగుపక్షమున పూర్వము నివర్తకమైన రెండవ స్వప్నము ఇప్పుడు నివర్త్యమై మూడవ స్వప్నము దానికి నివర్తకమగునుగదా! కనుక ఇచ్చట చెప్పబడు నివర్త్యము నివర్తకము (అనగా బాధ్యము బాధకము). ఈ రెండింటికిని ఎట్టి వ్యత్యాసమును లేదు. 'న కశ్చిద్విశేషః'**

**శూన్యమేవ తత్త్వమ్– 'అంతయు శూన్యము' అని చెప్పువారు బౌద్ధులు. 'బ్రహ్మముతప్ప ఇతరమంతయును మిథ్య' అని చెప్పువారు అద్వైతులు. "బ్రహ్మముకంటె వేరైన శ్రుతి మిథ్య అను అంశమందు ఇద్దరికిని విశేషములేదు.**

**స్వపక్షసాధనప్రమాణపారమార్థ్యానభ్యుపగమేన– ఈ ఇద్దరును వారివారి కక్షిని సాధించుటకు శ్రుతినే ప్రమాణముగా కోరుకొందురు. ఆ శ్రుతిని పరమార్థము కాదనియు చెప్పుదురు. అపరమార్థమైనదానిని ప్రమాణముగ**

**భ్రాన్తిమూలవాక్యమ్'ఇతి చేన్న 'సదద్వితీయం బ్రహ్మ'ఇతి వాక్యమపి భ్రాన్తిమూలమితి త్వయైవోక్తమ్। పశ్చాత్తనబాధాదర్శనంతు సర్వశూన్య వాక్య స్యైవేతి విశేషః। సర్వశూన్యవాదినో బ్రహ్మవ్యతిరిక్తవస్తు మిథ్యాత్వ వాదినశ్చ స్వపక్షసాధనప్రమాణపారమార్థ్యానభ్యుపగమేన అభియుక్తై**

---

పూర్వము సంభవించియున్న భ్రమను నివర్తించుచున్నవి. స్వప్నమందు ఒకడేదైనను భయహేతువును చూచి భయపడినప్పుడు ఆ స్వప్నకాలమందే "ఇది స్వప్నము" అను జ్ఞానము వానికి కలుగుపక్షమున పూర్వము వచ్చిన భయము నివర్తించుట మనము చూచుచున్నాము. అదేవిధముగ భ్రాన్తిమూలముగనుండు శ్రుతివలన కలుగు జ్ఞానమును "ప్రపంచము సత్యము అను భ్రమమును పోగొట్టగలదు" అన్నచోఅది యుక్తికి నిలబడదు. ఆ స్వప్నకాలమందే "ఇదియును స్వప్నము" అని పిదప తెలియుపక్షమున

---

**తీసికొని తమకక్షిని స్థాపించప్రయత్నించువారి వాదము నిష్ప్రయోజనమే.**

**అభియుక్తైః- పూర్వాచార్యులు ఇట్లు చెప్పియున్నారు.**

**సర్వదా - ఈ కారికయొక్క అర్థము- సదుపాయానాం- పరమార్థమైన ప్రమాణమును గలవారికే, సర్వదా వాదమార్గః ప్రవర్తతే- ఎల్లప్పుడును వాదించుటకు అధికారమున్నది. శూన్యవాదినః- 'సర్వము శూన్యము' అని చెప్పువారికైతే, అనుపాయత్వాత్- ప్రమాణము అపరమార్థముగనుక, న వాదేధికారః- వాదమునందు అధికారము లేదు. అనగా వారివాదము నిష్ప్రయోజనమని చెప్పబడినది. ఇచ్చుట 'శూన్యవాదినః' అని సర్వశూన్య వాదులను ప్రస్తావించినను 'బ్రహ్మముతప్ప ఇతరములన్నియు మిథ్య' అని చెప్పు అద్వైతులును గ్రహింపబడుచున్నారు. న్యాయము ఇద్దరికిని తుల్యమైనదే. (160)**

**పశ్చాత్తన బాధాదర్శనంతు సర్వశూన్య వాక్యస్యైవ- ఇచ్చుట పశ్చాత్తన అనుపదములకు తరువాత వచ్చు అని అర్థము కాదు. తరువాత కనబడు అనియే భావము ఒక వస్తువును 'ఇది ఇట్టిది' అని తెలిసినతరువాతనేకదా 'అది లేదు' అను జ్ఞానము కలుగును. దీనిని అభావజ్ఞానమును గురించి ప్రతియోగిజ్ఞానము కారణము" అని పెద్దలు వ్యవహరించుదురు. దీనివలన లేదని చెప్పు నిషేధవాక్యమే**



**ర్వాదానధికార ఏవ ప్రతిపాదితః।**

**"సర్వదా సదుపాయానాం వాదమార్గః ప్రవర్తతే।**
**అధికారోనుపాయత్వా న్న వాదే శూన్యవాదినః।। ఇతి।**

**అపి చ ప్రత్యక్షదృష్టప్రపంచస్య మిథ్యాత్వం కేన ప్రమాణేన సాధ్యతే? ప్రత్యక్షస్య దోషమూలత్వేనాన్యథా సిద్ధి సంభవాన్నిర్దోషం**

---

మరల భయము తిరిగి వచ్చుటయు మనము చూచుచున్నాము గదా! కనుక, బాధించు స్వప్నమునకును బాధింపబడు స్వప్నమునకును ఏ తేడాయును లేదు. ప్రకృతమందును శ్రుతివాక్యములను వినుసమయమందే 'అవి స్వప్నములవలె భ్రాన్తిమూలకములు' అని తెలియబడినదనియే చెప్పబడినది.

యదపి... శూన్యవాదిన ఇతి-- 'శ్రుతియను శాస్త్రము భ్రాంతిచే కలిగి ఆ కారణముచే అది మిథ్యయేనని చెప్పదగినదిగానున్నను, 'అది బోధించు బ్రహ్మము నిర్విశేషవస్తువు' అను విషయము నిశ్చయమే అని చెప్పవచ్చును, ఎందువల్లననగా అట్లు అదిబోధించు విషయము పిదప దేనిచేతను బాధింప బడలేదుగదా! కనుక బ్రహ్మము సత్ అనియు, అది నిర్విశేషమనియు శ్రుతి చెప్పుట నమ్మతగినదే' అని వాదించుటయు అయుక్తమేయగును. "తత్త్వము శూన్యమే" అను సర్వశూన్యవాదుల వాక్యము దానిని బాధించుచున్నది గదా! 'అది భ్రాన్తిమూలమైన వాక్యము' అన్నచో 'బ్రహ్మము సత్ అది నిర్విశేషము' అను వాక్యమును భ్రాన్తిమూలమని నీచేతనే చెప్పబడుచున్నది. పిదప దేనిచేతను బాధింపబడకుండనున్నది సర్వము శూన్యము అనిచెప్పు వాక్య మునకు మాత్రము అనునదియే రెండువాక్యములకునున్న వాసి. సర్వము శూన్యమని వాదించువారు, బ్రహ్మముతప్ప ఇతరవస్తువులన్నియు మిథ్యయే

---

**ప్రబలమని చెప్పినట్లైనది. ఈ న్యాయప్రకారము 'ఏదియు లేదు' అను సర్వశూన్యవాదము అన్నిటికంటెను తరువాతది (పశ్చాత్తన). అనగా ప్రబలము అని చెప్పబడుచున్నది. ఇట్లు అన్నింటికంటెను తరువాతదై ప్రబలమైనదియు మరియొకటి లేదుగనుక దానికి మరియొకదానిచే బాధము సంభవించసాధ్యము గాదనిగదా! అందుచేతనే 'పశ్చాత్తన బాధాదర్శనమ్' అనుదానికి ఇదియే అర్థము.**

**శాస్త్రమనన్యధాసిద్ధం ప్రత్యక్షస్యబాధకమ్' ఇతి చేత్ 'కేనదోషేణ జాతం ప్రత్యక్ష మనన్తభేదవిషయమ్?' ఇతి వక్తవ్యమ్। 'అనాదిభేదవాసనా ఖ్యదోషజాతం ప్రత్యక్షం' ఇతి చేత్ 'హన్త! తర్హ్యనేనైవ దోషేణ జాతం శాస్త్ర మపి' ఇత్యేకదోషమూలత్వాత్ ప్రత్యక్షశాస్త్రయోర్న బాధ్యబాధకభావ సిద్ధిః। ఆకాశవాయ్వాదిభూత తదారబ్ధస్పర్శాదియుక్తమనుష్యత్వాది సంస్థాన సంస్థితపదార్థగ్రాహి ప్రత్యక్షమ్; శాస్త్రన్తు ప్రత్యక్షాద్యపరిచ్ఛేద్య**

నని వాదించువారును, ఈ ఇద్దరువాదులును 'వారివాదమును సాధించు ప్రమాణము పరమార్థము కాదు, అది మిథ్యయే' అని అంగీకరించిరి. అట్లు తమ అభిమతార్థమును సాధించు ప్రమాణము అపరమార్థికమని అంగీకరిం చువారిచే చేయబడు వాదము నిష్ప్రయోజనమేనని పెద్దలు అనుగ్రహించిరి. "ప్రమాణమును పరమార్థమని అంగీకరించువారే వాదమునకు అధికారులు, ప్రమాణమును అపరమార్థమనిచెప్పువారికి ఎప్పుడును వాదించుటయు

---

**ఈ అర్థమును శ్రీభాష్యమందు భగవద్రామానుజులు 'సర్వశూన్యత్వాతిరేకి నిషేధాసంభవాత్ తస్యైవ పశ్చాత్తన బాధాదర్శనాత్' అని ఆరంభణాధికరణమందు అనుగ్రహించియున్నారు.**

**అపి చ– 'అద్వైతులు ప్రత్యక్షమును దురష్టులముగను శాస్త్రమును బలీయమైనదిగను చెప్పుచున్నారు అది యేమి?' అని విచారించి, అట్లు వాటికి దౌర్బల్యప్రాబల్యములు లేవు' అని నిరూపించుచున్నారు. (161)**

**ఆకాశవాయ్వాది – ఈ విధముగా ప్రత్యక్షశాస్త్రములకు పరస్పరము బాధ్యబాధకభావము లేదని నిరూపించి, ఆ రెంటికిని విషయములు వేర్వేరుగావున వాటికి పరస్పరవిరోధమే లేదని చెప్పుచున్నారు. విరోధముఉన్నచో గదా వాటికి పరస్పరబాధ్యబాధకభావసిద్ధి. (162)**

**ద్వితీయే పక్షే– రెండవదియైన భాస్కరమతమందు "పరంబ్రహ్మైవాజ్ఞమ్" ఇత్యాదియైన శ్లోకమందు మొదట అద్వైతుల మతమును తరువాత భాస్కర– మతమును గురించి ప్రస్తావించియుండుటచే ఇంతవరకును అద్వైతమతమును ఖండించి, ఇప్పుడు భాస్కరమతమును రెండవపక్షమని వ్యవహరించుచు ఖండించుటకు ఉ**



**సర్వాత్మరాత్మత్వసత్యత్వాద్యనన్తవిశేషణ విశిష్టబ్రహ్మస్వరూపతదుపాసనా ద్యారాధన ప్రకార తత్ప్రాప్తిపూర్వక తత్ప్రసాదలభ్య ఫలవిశేష తదనిష్ట కరణమూలనిగ్రహవిశేషవిషయమ్" ఇతి శాస్త్రప్రత్యక్షయో ర్న విరోధః। అనాదినిధనావిచ్ఛిన్నపాఠసంప్రదాయతాద్యనేకగుణవిశిష్టస్య శాస్త్రస్య బలీయస్త్వం వదతా ప్రత్యక్షపారమార్థ్యమవశ్యమభ్యుపగన్తవ్యమ్। ఇత్యల**

---

అధికారము లేదు"

అపి చ... ఉపరమ్యతే- అంతేకాక ప్రత్యక్షముగా మనచే చూడబడు ప్రపంచము మిథ్యయని చెప్పుటకు ప్రమాణమేమి? 'ప్రత్యక్షము అనునది దోషముచే వచ్చుచున్నది, దానికి వేరువిధముగా సిద్ధినిచెప్పవచ్చును గనుక ఎట్టి దోషసంబంధములేనిదియు మరియొక విధముగా వాదించకూడనిదైన శాస్త్రము ఆ ప్రత్యక్షమును బాధించును' అనినచో 'ఆ దోషమేది' ఏ దోషముచే ఆక్రమింపబడినదై ఈ ప్రత్యక్షము ఇట్లు లెక్కలేని భేదములను చూపుచున్నది? అనుటకు సమాధానము చెప్పవలెను. 'అనాదిగా మనకుండు భేదవాసనయే దోషము, ఆ దోషముచేతనే ప్రత్యక్షము ఈవిధముగా కనబడుచున్నది' అని చెప్పు పక్షమున ఆదోషము శాస్త్రమునకుకూడ ఉండును కదా! ఇట్లు ప్రత్యక్షము శాస్త్రము ఒకే దోషముచేత కల్పింపబడినవిగనుక దేనిని బాధించ తగినదని (దుర్లభమని), మరికొకదానిని బాధించుగలదనియు (ప్రబల మనియు) ఎట్లు మనముచెప్పుదుము? అంతేకాక, ప్రత్యక్షమునకు విషయము

---

**పక్రమించుచున్నారు.**

**ఉపాధిబ్రహ్మ– ఉపాధితో సంబంధము పొందియున్న బ్రహ్మము. బ్రహ్మమే దేహము మొదలైన ఉపాధులసంబంధమును పొంది జీవుడు మొదలైన రూపములను పొందుచున్నదని భాస్కరమతస్థుల సిద్ధాంతము. అద్వైతమతములో వలెనే మిథ్య అను వాదముచే కలుగు అనుపపత్తులు భాస్కరమతమున కలుగక పోయినను 'జీవునికిని బ్రహ్మమునకును స్వరూపమొక్కటే' అని చెప్పుటచే కలుగు దోషములున్నవని నిరూపించుచున్నారు(163)**

**ఔపాధికాః సర్వే దోషాః– ఉపాధిచే వచ్చు దోషములన్నియు.**

**మనేన శ్రుతిశతవితతివాదవేగపరాహతకుదృష్టిదృష్టయుక్తి జాలతూల నిరసనేనేత్యుపగమ్యతే।**

----

**ద్వితీయే తు పక్షే ఉపాధిబ్రహ్మవ్యతిరిక్తవస్త్వన్తరానభ్యుపగమాత్ బ్రహ్మణ్యేవోపాధిసంసర్గాదౌపాధికాః సర్వే దోషా బ్రహ్మణ్యేవ భవేయుః।**

---

వేరు, శాస్త్రమునకు విషయమువేరు. ప్రత్యక్షమనునది, ఆకాశవాయ్వాది పంచ భూతములను ఆ భూతములచేరికచే కలిగిన శబ్దస్పర్శాదిగుణములతోనున్న మనుష్యత్వాది సంస్థానములతో కనబడు పదార్థములనే గ్రహించును. కాని శాస్త్రము ప్రత్యక్షాది ప్రమాణములకు అందనిది, సర్వాన్తరాత్మయు, సత్యత్వాది అసంఖ్యేయవిశేషణములుగల బ్రహ్మస్వరూపమును, ఆ బ్రహ్మోపాసన మొదలైన ఆరాధనప్రకారములను ఆ బ్రహ్మానుగ్రహముచే పొందగల బ్రహ్మ ప్రాప్తి మొదలైన అనేక విశేషములను, ఆ బ్రహ్మయొక్క ఆజ్ఞాతిలంఘనముచే సంభవించు అశుభములను గురించియే చెప్పుచున్నది. కనుక శాస్త్రమునకును ప్రత్యక్షములనకును విరోధమనునదియే సంభవించజాలదు. పైగా,

---

**యథా ఘటాకాశాదేః– భాస్కరమతస్థులు ఆకాశమను దృష్టాంతమును అవలంబించి తమవాదమును క్రిందివిధముగా నిరూపింతురు. ఆకాశము అను పదార్థమొక్కటే. అది సర్వవ్యాపి. అట్లున్నను, అది ఘటాదులలో వాటిపరిమాణ, ఆకారములతో కూడినదిగనే కనబడుచున్నది. ఒకదానిని ఘటాకాశమనియు, మరొకదానిని కలశాకాశమనియు ఇట్లు పరస్పరభిన్నములుగను మహాకాశము నుండి వేరైనవిగనే మనము వాటిని వ్యవహరించుచున్నాము. వీటియందు మనము చూచు చిన్న ఆకారము లేక పెద్ద ఆకారము మొదలైన గుణదోషములు మహాకాశముతో ఎట్టి సంబంధము లేనివిగనే యున్నవిగదా! ఈ మహాకాశము వలెనే బ్రహ్మముకూడ. ఎట్లనగా ఈ ఆకాశము, ఘటసంబంధమును పొంది ఘటాకాశమనియు, కలశముతో సంబంధమునుపొంది కలశాకాశమనియు మార్పుచెందినప్పుడు ఆ ఘటకలశముల గుణదోషములసంబంధములేకనే యున్నవిధముగా బ్రహ్మముకూడ దేహము మొదలైన ఉపాధులసంబంధమును**



**తతశ్చాపహతపాప్మత్వాదినిర్దోషత్వ శ్రుతయః సర్వా విహన్యన్తే। యథా ఘటాకాశాదేః పరిచ్ఛిన్నతయా మహాకాశాద్వైలక్షణ్యం పరస్పరభేదశ్చ దృశ్యతే, తత్రస్థాగుణా వా దోషా వా అనవచ్ఛిన్నే మహాకాశే న సంబధ్యన్తే, ఏవముపాధికృతభేదవ్యవస్థితజీవగతా దోషా అనుపహితే పరే బ్రహ్మణి న సంబధ్యన్తే' ఇతి చేన్నైతదుపపద్యతే।**

~~**నిరవయవస్యాకాశస్యానవచ్ఛేద్యస్య ఘటాదిభిశ్ఛేదాసంభవాత్తేనైవాకాశేన**~~

శాస్త్రమునకు ప్రాబల్యము చెప్పు నీవు, 'ప్రత్యక్షము పరమార్థమనే అవశ్యము అంగీకరించవలెను. శాస్త్రము ప్రత్యక్షమునే ఆధారముగా గలిగియుండును గదా! ఆరంభము చివర ఏదియును లేకనే అవిచ్ఛిన్నమైన పాఠసంప్రదాయము మొదలైన అనేకగుణములు శాస్త్రమునకు ఉన్నవని మీరే ఒప్పుకొనియున్నారు గదా! కుదృష్టులు చెప్పు వేరుయుక్తులును ఈవిధమైన దోషదుష్టములే ఎన్నో వాక్యపరంపరలను గలిగియున్న అనేకశాఖలుగల లెక్కలేనన్ని శ్రుతులను ప్రబలమైన పెనుగాలులముందు ఇట్టి కుతర్కజాలములన్నియు నిప్పులోని దూదిపింజలవలె ఎగిరిపోయినవని మనము ఇంతవరకు తెలుసుకొనినాము.

-----

ద్వితీయే..పరిహసన్తి- రెండవపక్షమునను ఉపాధిబ్రహ్మముకంటెను

---

**పొందునపుడు జీవులుగా మారినను, ఆ జీవులయొక్క గుణదోషములచే సంబంధములేకనే యున్నది. ఇదియే వారు చెప్పు దృష్టాన్తము. ఈ దృష్టాంతములో వారిచే చెప్పబడు విషయమేలేదు అని దీనికి చెప్పబడు సమాధానము. ఆకాశమను వస్తువు అవయవములతో కూడినదిగను భాగములుగ విడదీయగల పక్షమున భాస్కరులు చెప్పినట్లు ఘటముతో సంబంధము పొందియుండు భాగము ఘటముయొక్క గుణదోషములచే దుష్టమగుచున్నదనియు, మహాకాశము అట్లు దుష్టముకాకనే యుండుననియు ఒక వ్యవస్థను చెప్పవచ్చును. అట్లు భాగములుగా ఆకాశము విడదీయబడునది గనుక ఎచ్చట దోషస్పర్శము కలిగినను ఆ దోషము ఎట్టి అవస్థయు లేకనే ఆకాశమంతటను వ్యాపించియున్నదనియే చెప్పవలెనుగదా! కనుక మహాకాశము ఎప్పుడును దోషదుష్టముకాదని చెప్పుట ఉపపన్నము కానేరదు. అట్లే ఉపాధిబ్రహ్మమునకు దోషస్పర్శము కలుగుటలో ఉపాధిసం బంధము పొందని**

**ఘటాదయః సంయుక్తా ఇతి బ్రహ్మణోవ్యచ్ఛేద్యత్వా ద్బ్రహ్మైవోపాధిసంయుక్తం స్యాత్ ఘటసంయుక్తాకాశప్రదేశోన్యస్మా దాకాశప్రదేశాద్విద్యతే' ఇతి చేన్న, ఆకాశస్యైకస్యైవ ప్రదేశభేదేన ఘటాదిసంయోగాద్ఘటాదౌ గచ్ఛతి తస్య చ ప్రదేశస్య అనియమ ఇతి,**

---

వేరైన ఒక వస్తువు ఒప్పుకొనబడలేదుగనుక ఉపాధిసంసర్గము బ్రహ్మమునకు కలుగుచున్నదని చెప్పవలెను. అప్పుడు ఉపాధిసంబంధములైన సకలదోషములును బ్రహ్మకు కలుగును. అట్లేర్పడినచో "బ్రహ్మము ఎట్టిదోషములును లేనిది, అది అపహతపాప్మ" అని చెప్పు శ్రుతులన్నియు బాధితములగును. 'అట్లు బాధాప్రసంగము రానేరదు. ఎట్లు ఘటాకాశము, మొదలైనవి, ఆకాశమందు

---

**పరబ్రహ్మముకూడ దోషదుష్టమగుచున్నదనియే చెప్పవలెను.**

**ఉపాధికృతభేదవ్యవస్థితజీవగతా దోషాః– జీవులలో ఉపాధిసంబంధముచేవచ్చు పరస్పరభేదము. ఆ భేదముచేతనే జీవులకు గుణదోషములు వ్యవస్థితములగుచున్నవి. అట్టి జీవులలోనుండు దోషములని ఈపదమునకర్థము.**

**అనుపహితే పరేబ్రహ్మణి–ఉపాధిసంబంధములేని పరబ్రహ్మవద్ద. (165)**

**ఘటసంయుక్తాకాశప్రదేశః– తిరిగి భాస్కరమతస్థులుమరియొక కారణమునుచెప్పి గుణదోషముల వ్యవస్థను చెప్పుచున్నారు. ఘటముతోనున్న ఆకాశ ప్రదేశ మొకటి, దానితోచేరకున్న ప్రదేశము వేరొకటి. ఇట్లు ప్రదేశము వేరైనందున ఒకప్రదేశమందు ఒకఘటముయొక్క సంబంధముచే కలుగుదోషము అక్కడనే వ్యవస్థితమైయుండవలెనేతప్ప వేరుప్రదేశములకు పోనేరదు. ఇదియే వారుచెప్పు వ్యవస్థ. ఈ వ్యవస్థకూడ స్థిరమైనదికాదు. ఎందుకనగా ఉపాధులు ఒకే ప్రదేశమందు నిలచియుండునవి కావుగదా! ఘటమనునది ఒకచోటును వదలి వేరొక చోటుకు పోదనునియమమున్నచో వారు చెప్పువ్యవస్థ సంభవించవచ్చును. అట్టి నియమములేదు. ఒకకుండను ఒకచోటునుండి వేరొక చోటుకు తీసుకొనిపోబడునప్పుడు ఆ కుండతోపాటు సంబంధించినప్రదేశముకూడ మారుచున్నది. ఆ కారణముచేతనే ఘటముయొక్క సంబంధముచే కలుగుదోషము ఒక వ్యవస్థలేక ఆకాశమంతటికిని కలుగుచున్నది అని చెప్పవలెను. అంతేకాక, ఆకాశమనునది**



**తద్వద్బ్రహ్మణ్యేవ ప్రదేశభేదానియమేన ఉపాధిసంసర్గా దుపాధౌ గచ్ఛతి సంయుక్తవియుక్తబ్రహ్మ ప్రదేశభేదాచ్చ బ్రహ్మణ్యేవోపాధి సంసర్గః, క్షణే క్షణే బంధమోక్షౌ చ స్యాతామితి సన్తః పరిహసన్తి।**

**నిరవయవస్యైవాకాశస్య శ్రోత్రేన్ద్రియత్వేపి ఇన్ద్రియవ్యవస్థావత్ బ్రహ్మణ్యపి వ్యవస్థోపపద్యతే' ఇతి చేన్న।వాయువిశేషసంస్కృత కర్ణప్రదేశ**

---

భాగములుగనే యుండి మహాకాశముకంటెను విలక్షణములు గను పరస్పరమువేరైనవిగను కనబడుచున్నవో, వాటిలో కనబడు గుణదోష ములు ఏమాత్రమును దానికి చెందని మహాకాశ ముతో సంబంధములేనివో, అట్లే ఉపాధిచే వచ్చు పరస్పరభేదముచే వచ్చు గుణదోషవ్యవస్థతోనుండు జీవులదోషములు పరబ్రహ్మమునకు సంభవించవు' అనినచో ఇది ఉపపన్నముకానేరదు. ఆకాశము అవయవములు లేనిది. కనుక ఛేదించరానిది. ఘటము మొదలైనవి దానిని ఛేదించలేనివి గనుక అవి ఆ ఆకాశముతో సంబంధించియే ఉండును. అదేవిధముగా బ్రహ్మమును ఛేదించవీలుకానిది గనుక ఉపాధులు బ్రహ్మముతో సంబంధించియే ఉండును అని చెప్పవలెను. 'ఘటములోనున్న ఆకాశప్రదేశము ఇతరాకాశప్రదేశములకంటె వేరైనదే' అన్నచో

---

**ఒకేవస్తువు. అనేకవ్యక్తులను కలిగియున్నదికాదు. కనుక 'దీనికిమాత్రము దోషస్పర్శముండును, వేరొకదానికిలేదు' అనిచెప్పుట సాధ్యముకాదు. (166)**

**తద్వద్బ్రహ్మణ్యేవ– అట్లే బ్రహ్మవిషయమందును. బ్రహ్మమనునది ఒకటియే, దేహాది ఉపాధులు ఒకేచోటనున్నవి అను నియమములేదుగనుక ఉపాధిసంసర్గమునకు వ్యవస్థను చెప్పుట సాధ్యముకాదు. పరబ్రహ్మమునకే ఉపాధిసంసర్గము చెప్పబడవలెను.**

**"ప్రదేశభేదానియమేనోపాధిసంసర్గాత్"అను హేతువునకు "బ్రహ్మణ్యేవోపాధిసంసర్గః" అనునది సాధ్యము, "ఉపాధౌ గచ్ఛతి సంయుక్త వియుక్త బ్రహ్మప్రదేశభేదాత్" అను హేతువునకు "క్షణేక్షణే బంధమోక్షౌ స్యాతామ్" అనునది సాధ్యము. అనగా ఒకప్పుడు ఒకబ్రహ్మప్రదేశమునకు ఉపాధిసంబంధము కలిగినచో, అప్పుడు అది జీవునిగా మారి దానికిని బంధము సంభవించుచున్నది. తరువాతి**

**సంయుక్తస్యైవ ఆకాశప్రదేశస్య శ్రోత్రేంద్రియత్వాత్ తస్య చ ప్రదేశాన్తరా ద్భేదానియమేపి ఇంద్రియవ్యవస్థోపపద్యతే; ఆకాశస్య తు సర్వేషాం శరీరేషు గచ్ఛత్సు అనియమేన సర్వప్రదేశసంయోగ ఇతి బ్రహ్మణ్యపి**

అందును ఎట్టి నియమమును లేదు. ఆకాశము అనునది ఒకే వస్తువు. దానికి ప్రదేశభేదముచే ఘటాదులతోకూడియుండుట కలుగుచున్నది. కనుక ఒక కుండ, ఒక ప్రదేశముకాక వేరొకప్రదేశమునకు చేరుటలో ఆ ప్రదేశమునకు ఎట్టి వ్యవస్థయు లేదు. అట్లే బ్రహ్మమువిషయములోకూడ ప్రదేశభేదమునకు అవ్యవస్త సంభవించుటచే బ్రహ్మమునకు ఉపాధిసంసర్గము తప్పక ప్రసంగిం చును. అంతేకాక, ఉపాధిఒకస్థలమును వదలి వేరొకప్రదేశముకు పోవుటలో ఉపాధితో చేరియున్న బ్రహ్మ ప్రదేశమొకటి, వేరైన బ్రహ్మప్రదేశము మరి

క్షణమందు ఆ ఉపాధి చలించి మరియొక బ్రహ్మప్రదేశమందు అది సంబంధించినచో పూర్వము బంధము ఏర్పడిన బ్రహ్మప్రదేశమునకు మోక్షమును, పూర్వము బంధములేని మరియొక బ్రహ్మప్రదేశమునకు బంధమును ప్రసంగిం చునుగదా! దీనిని అభిజ్ఞులు అంగీకరింతురా?

నిరవయువస్యైవాకాశస్య శ్రోత్రేన్ద్రియత్వేపి- మరల వేరొక దృష్టాంతమును అవలంబించి భాస్కరమతస్థులు ఈ దోషసంబంధమునకు ఒక వ్యవస్థను చెప్పుచున్నారు. కుండయొక్క ఆకాశము అను దృష్టాంతమును అట్లుండనిమ్ము, శ్రోత్రేంద్రియము అనునది ఆకాశమే, ఆ ఆకాశము దేహమందు ఇతరభాగములతో సంబంధించినను, ఒకవిధమైన ఉపాధిసంబంధముచే శ్రోత్రమునకు మాత్రము ఒకరకమైన ఇంద్రియవ్యవస్థకలిగినదిగదా! అట్లే జీవత్వము ఎందుకు వ్యవస్థితము కాకూడదు? అనియే వారివాదము. దీనికి సమాధానము ఇంద్రియవ్యవస్థ ఏర్పడినను, ఉపాధికి సంబంధించు ప్రదేశమునకు ఎట్టివ్యవస్థయు లేదనియే. ఒకప్రదేశమునకు ఉపాధిసంబంధించినచో ఆసంబంధము అవ్యవస్థితముగ ప్రదేశాంతరములకును కలుగుచున్నదనియే మన ఆక్షేపము. ఆ ఆక్షేపము నివృత్తికాకనే యున్నది. దృష్టాంతమందు ఆకాశము అందరిశరీరములలోను ఎట్టి నియమమును లేకయే సర్వప్రదేశములలోను సంబంధించుచున్నది అని ఒప్పుకొనిననే ఉపాధి సంయోగించుప్రదేశముయొక్క అనియమము



**ఉపాధిసంయోగ ప్రదేశానియమ ఏవ। ఆకాశస్యస్వరూపేణైవ శ్రోత్రేం- ద్రియత్వ మభ్యుపగమ్యాపీంద్రియవ్యవస్థా ఉక్తా;పరమార్థతస్తు ఆకాశో న శ్రోత్రేంద్రియం, వైకారికాదహంకారాదేకాదశేంద్రియాణి జాయన్త**

'యొకటి. ఇట్లు రెండు బ్రహ్మప్రదేశములకును పరస్పరభేదము కలుగు చున్నం దున ఒక క్షణమందు బ్రహ్మమునకు బంధము, మరొకక్షణమందు దానికి మోక్షము సంభవించుచున్నవని చెప్పవలసివచ్చును. అట్లు చెప్పుటను అభిజ్ఞులు పరిహసింతురుగదా!

'నిరవయవస్య... న బహుమన్యన్తే'- ఎట్టైనను నిరవయవమై, ఆ కారణముచే భిన్నభిన్నభాగములుగ విడదీయసాధ్యముకాకుండు ఆకాశమే

ఒప్పుకొన్నదగుచున్నది. అట్లే ఒక బ్రహ్మప్రదేశమునకు ఉపాధి సంబంధము వచ్చునపుడు పరబ్రహ్మము అంతయు ఉపాధిచే సంబంధించినదగు చున్నది అని అంగీకరించినచో అప్పుడు ఉపాధితో సంబంధించు బ్రహ్మప్రదేశము నకు అనియమమేర్పడును బ్రహ్మమునకు దోషరాహిత్యమును చెప్పు శ్రుతి వాక్యములును బాధితములై యుండును గదా! దృష్టాన్తమందు ఇంద్రియవ్యవస్థ ఏర్పడుచున్నదని మేము అంగీకరింతుము. అదియు సమస్తాకాశమునకు లేదు, మేము ఒక ప్రయత్నము చేసి దానివలన ఒకవిధమైన వాయువును సృష్టించి ఆ వాయుసంయోగముచే చెవిలోయుండు భాగమునకు ఒకరకమైనసంస్కారము కలిగి, అట్లు సంస్కరింపబడిన ఆ చెవిభాగముతో ఆకాశము సంబంధించబడినచో ఆ ఆకాశమునకు మాత్రము ఇంద్రియవ్యవస్థ ఏర్పడును. ఇది ఉపాధిసంయోగ ప్రదేశ వ్యవస్థను అపేక్షించలేదుగనుక ఇది కార్యకరము కాదు. **(168)**

ఆకాశస్య స్వరూపూణైవ శ్రోత్రేంద్రియ మభ్యుపగమ్యాపీంద్రియ వ్యవస్థోక్తా- ఇంద్రియము అనునది కేవలాకాశము కాదు. అట్లు దానిని ఆకాశమని ఒప్పుకొని ఇప్పుడు మేము సమాధానము చెప్పితిమి. యథార్థమును విచారించినచో ఇంద్రియము ఆకాశము కాదు అని తెలియును. అపుడు భాస్కరీయులచే చెప్పబడు దృష్టాన్తము సర్వదానుపపన్నమే అగును.

వైకారికాదహంకారాదేకాదశేంద్రియాణి - వైదికప్రక్రియ ఈ క్రింది విధముగానున్నది- ప్రకృతి మహత్తు మొదలైన తత్త్వములలో అహంకారము

**ఇతి హి వైదికాః। యథోక్తం భగవతా పరాశరేణ,**

**"తైజసానీంద్రియాణ్యాహుర్దేవా వైకారికా దశ।**
**ఏకాదశం మనశ్చాత్ర దేవా వైకారికాఃస్మృతాః॥**

---

శ్రోత్రేంద్రియమగుటచే "ఇది శ్రోత్రేంద్రియము వేరు ఇంద్రియము కాదు" అని ఎట్లువ్యవస్థ ఏర్పడుచున్నదో, అట్లే బ్రహ్మవిషయములోకూడ వ్యవస్థ ఉపపన్నముకావచ్చును' అనినచో అట్లు ఉపపత్తి సంభవించలేదు అని మేము చెప్పుదుము. కేవలము ఆకాశమే శ్రోత్రేంద్రియము కాదు. ఒక విధమైన గాలిచే సంస్కారమును పొందు శ్రోత్రప్రదేశముతోకూడియుండు ఆకాశమే ఆ ఇంద్రియము. ఆ ప్రదేశమునకును ఇతరప్రదేశములకునుఎట్టి భేదవ్యవస్థయు లేకపోయినను, ఇంద్రియవ్యవస్థ ఉపపన్నమగును. కేవలాకాశమునకుమాత్రము అది అందరిశరీరములును ఒకచోటవదలి, మరియొకచోటకు పోవునపుడు ఎట్టి నియమము లేకనే సమస్తప్రదేశముల

---

**అనుపేరుగల తత్త్వమొకటి. అది సాత్వికము, రాజసము, తామసము అని మూడువిధములుగ నుండును. సాత్వికాహంకారమును వైకారికమనియు రాజసాహంకారమును తైజసమనియు, తామసాహంకారమును భూతాది యనియు చెప్పుదురు. పృథివి, అప్, తేజస్, వాయు, ఆకాశములని ఐదు, కర్మేంద్రియములు అయిదు, మనస్సు ఒకటి, ఇట్లు పదకొండు ఇంద్రియములును సాత్వికాహంకారమునుండి వచ్చినవి. ఇది వైదికులమతము. ఇట్లుండగా, శ్రోత్రేంద్రియమును ఆకాశమని ఎట్లు చెప్పసాధ్యము?**

**తైజసానీంద్రియాణ్యాహుః- ఇంద్రియములను తైజసములని చెప్పుచున్నారు. ఇది పరాశరమహర్షియొక్క వాక్యము- ఇంద్రియములు తైజసములైనచో అవి రాజసాహంకారమునుండి పుట్టినవి అవవలెను. అది తమమతముకాదని "ఆహుః" అనుపదముచే సూచించిరి.**

**"దేవా వైకారికాః స్మృతాః"- ఇంద్రియములన్నియు వైకారికములని స్మృతులలో చెప్పబడినందున ఇట్లు చెప్పుట తమమతమని సూచితమగుచున్నది.**

**"దేవాః-ఇంద్రియాణి"- దేవాః అనుపదమునకు ఇంద్రియములు అని**



**ఇతి । అయమర్థః- "వైకారికస్తైజసో భూతాదిరితి త్రివిధోహంకారః । స చ క్రమాత్సాత్వికో రాజసస్తామసశ్చ । తత్ర తామసాద్భూతాదేరాకాశాదీని భూతాది జాయన్త ఇతి సృష్టిక్రమముక్త్వా తైజసాద్రాజసాదహంకారా దేకాదశేన్ద్రియాణి జాయన్త ఇతి పరమతముపన్యస్య, సాత్వికాహంకారాద్వైకారికాణీంద్రియాణి జాయన్త ఇతి స్వమతం సూచ్యతే। "దేవా వైకారికాస్మృతాః"ఇతి దేవాః - ఇంద్రియాణి। ఏవమింద్రియాణామాహంకారికాణాం భూతైశ్చాప్యాయనం మహాభారత ఉచ్యతే। భౌతికత్వేపీంద్రియాణామాకాశాది భూతవికారత్వాదేవాకాశాది భూతపరిణామ విశేషాః**

---

తోను సంబంధమును పొందుచున్నది. అట్లే బ్రహ్మము విషయమున ప్రదేశభేదమునకు అనియమముండుటచే ఉపాధిసంయోగము ఆ బ్రహ్మమునకుతప్పక సంభవించవలెను. అంతేకాక పంచభూతములలోను ఒకటైన ఆకాశమునే చెవి అను ఇంద్రియముగా మీరు చెప్పుచున్నారు అది శాస్త్రవిరుద్ధము.మీరు చెప్పునది ఒప్పుకొనియే మేమును ఇంతవరకును సమాధానము చెప్పితిమి ఇప్పుడు దానియథార్థమును చెప్పుచున్నాము. ఆకాశము శ్రోత్రేంద్రియము గానేరదు. వేదవేత్తలు పదకొండు ఇంద్రియములును వైకారికమను అహంకారమునుండి పుట్టినవని చెప్పుదురు. పరాశరభగవానుడు ఈ క్రిందివిధముగా చెప్పియున్నారు-

---

**అర్థము. ఇంద్రియములను దేవాః అనిచెప్పుట వేదప్రయోగమునసరించినదే. "న చక్షుషాగృహ్యన్తే నాపి వాచా నాన్యైర్దేవైః" అని వేదప్రయోగము.**

**ఏవం- మొదట 'అయిదు విధములైన భూతములే ఇంద్రియములు' అని భాస్కరీయులు చెప్పుటనుబట్టి ఖండనము చేయబడినది. తరువాత 'భూతములు ఇంద్రియములు కావు' అని నిరూపించబడినది. ఇప్పుడు భూతములన వికారములే ఇంద్రియములు అను మతము ఖండింపబడుచున్నది.**

**భూతైశ్చాప్యాయనమ్-భూతములచే పోషణము. అనగా ఇంద్రియములు భూతములు కావు, కాని ఈ అయిదుభూతములచే వాటికి ఒకవిధమైన**

**శరీరవద్వ్యవస్థితా ఏవ పురుషాణామింద్రియాణి భవన్తీతి బ్రహ్మణ్యచ్ఛేద్యే నిరివయవే నిర్వికారే అనియమేనానన్తహేయోపాధి సంసర్గదోషో దుష్పరిహరఏవేతి శ్రద్ధధానానామేవాయం పక్షః' ఇతి శాస్త్రవిదో న బహుమన్యన్తే।**

**స్వరూపపరిణామాభ్యుపగమాదవికారత్వశ్రుతి ర్బాధ్యతే। 'నిరవద్యతా చ బ్రహ్మణః శక్తిపరిణామ'ఇతిచేత్, కేయం శక్తిరుచ్యతే?**

---

"ఇంద్రియములను తైజములని కొందరు చెప్పుదురు. కాని మనము వాటిని వైకారికములనియే చెప్పుదుము.'' దీని అర్థమేమనగా- వైకారికమనియు, తైజసమనియు భూతాది అనియు అహంకారతత్త్వములు మూడువిధములు. వాటిలో వైకారికమనునది సాత్వికాహంకారము, తైజసమనునది రాజసము, భూతిది అనునది తామసము. వీటిలో మూడవదైన తామసహూతాదినుండి ఆకాశము మొదలైన పంచభూతములును సృష్టించబడినవని మొదట సృష్టిక్రమమును చెప్పి, తరువాత రాజసతైజసముల నుండి పదకొండు ఇంద్రియములు సృష్టించబడినవని కొందరిమతమని చెప్పి

---

**పోషణము కలుగుచున్నది' అని చెప్పబడినది. దీనిని ఇచ్చట ఎందుకు చెప్పుట అనగా, కొన్ని గ్రంథములలో ఇంద్రియములను భౌతికములని గ్రంథకర్తలు చెప్పియున్నారు, అట్లు చెప్పినచోట్లన్నింటిలోను 'ఇంద్రియములు భూతములచే పోషణము చేయబడుచున్నవి' అని మాత్రమేఅర్థము చెప్పుకొనవలెనేతప్ప 'ఇంద్రియములు భూతముల పరిణామములు' అని అర్థము చెప్పుకొనరాదని వివరించుటకే.**

**భౌతికత్వేపీంద్రియాణామ్– ఇంద్రియములను భూతముల పరిణామములని చెప్పుట సాధ్యముగాదు, కనుక వెనుకచెప్పబడిన అనియమమున్నదేగాని తొలగ లేదు. ఉపాధిచేరికచే పరబ్రహ్మమునకు ఎట్టి దోషమును సంభంవించదని భాస్కరీయులవాదము. దానికివారుచెప్పుహేతువు "ఉపాధితోచేరు బ్రహ్మము వ్యవస్థితముగానున్నదిగనుక దానితోచేరని శుద్ధబ్రహ్మము శుద్ధమే"ననియే. 'అట్టి వ్యవస్థయున్నచో మీరుచెప్పునది ఉపపన్నమగును, కాని అట్టినియమమేదియును లేద'నియే మా ఆక్షేపము.**



**కిం బ్రహ్మపరిణామరూపా? ఉత బ్రహ్మణోనన్యా కాపి? ఉభయపక్షేపి స్వరూపపరిణామోవర్జనీయ ఏవ।(173)**

---

ఆతరువాత "దేవా వైకారికాః స్మృతాః" అనుటచే సాత్విక వైకారికములనుండే ఇంద్రియములు సృష్టింపబడినవని తమమతమును పరాశరులు సూచించుచున్నారు. "దేవాః" అనుదానికి "ఇంద్రియములు" అని అర్థము. ఇట్లు వైకారికములైనింద్రియములకు ఆకాశాది భూతములచే పోషణము లభించుచున్నదని మహాభారతములో చెప్పబడియున్నది. "ఇంద్రియములు భూతముల పరిణామములు"అనిచెప్పు పక్షమున అప్పుడును మేము చెప్పు

---

**శరీరవత్– శరీరమువలె. శరీరము భూతవికారము. ఆకారణముచే దానికి శరీరత్వము వ్యవస్థితము. జీవుడు బ్రహ్మవికారముకాదుగనుక దానికి వ్యవస్థ లేదు. జీవుని బ్రహ్మపరిణామమని చెప్పినచో 'జీవుడు నిత్యుడు జన్మలేని వాడు' 'బ్రహ్మము నిర్వికారము' అని చెప్పు శ్రుతివాక్యములకు విరోధమువచ్చును.**

**శ్రద్ధధానానాం– ఉపదేశమాత్రముచే తృప్తిచెందువారి మతము. న్యాయ విచారముచే నిర్ణయించువారు ఇట్టి మతమునవలంబించరని సూచితము.**

**స్వరూపపరిణామ–ఇంతవరకు 'జీవుడును బ్రహ్మమును ఒకటే'అని చెప్పుట "బ్రహ్మము దోషరహితము' అని చెప్పుశ్రుతివాక్యవిరుద్ధమని ఉపపాదింపబడినది. ఇప్పుడు 'బ్రహ్మమే అచేతనవస్తువులుగా పరిణమించుచున్నది'అను వాదము అనుపపన్నమని చెప్పుచున్నారు.**

**ఉభయపక్షేపి– రెండుపక్షములలోను. 'శక్తి అనునది బ్రహ్మముయొక్క పరిణామము' అన్నచో బ్రహ్మము పరిణమించుచున్నదని అంగీకరించవలెను.'శక్తి బ్రహ్మముయొక్క పరిణామము కాదు, అది బ్రహ్మమే' అన్నచో, అప్పుడుకూడ శక్తి పరిణమించుచున్నది' అని చెప్పుటయే గనుక బ్రహ్మమే పరిణమించుచున్నది అని చెప్పుటయే. (173)**

----

**తృతీయేపి పక్షే– ఇంతవరకును భాస్కరమతము ఖండింపబడినది. ఇక యాదవప్రకాశమతము ఖండింపబడుచున్నది. ఇచ్చట ఈ రెండుమతస్థుల వాదములను కొంచెము పరామర్శించెదము. వీరు ఇద్దరును ప్రపంచము పరమార్థ**

----

**తృతీయేపి పక్షే జీవబ్రహ్మణో ర్భేదవదభేదస్య చాభ్యుపగమాత్, తస్య చ తద్భావాత్, సౌభరి భేదవచ్చ స్వావతారభేదవచ్చ సర్వస్యేశ్వరభేద**

---

అవ్యవస్థ ప్రసంగించును. ఆకాశాదిభూతముల పరిణామములన్నియు ఆకాశాదిభూతవికారములను కారణముచేతనే శరీరమువలె ఒక వ్యవస్థతో కూడినవని జంతువులకు ఇంద్రియములైనవి. బ్రహ్మము అవయవ రహితము, వికారరహితము- ఈకారణములచే అచ్ఛేద్యము. కనుక జీవుని బ్రహ్మపరిణామమని చెప్పసాధ్యముగాదు. కనుక 'ఇది ఉపాధితో సంబంధమును పొందిన బ్రహ్మము, ఇది అట్లు సంబంధించతగనిది' అని ఒక వ్యవస్థ అనుపపన్నము. అందుచే ఉపాధిచే జీవునికి సంభవించు సమస్తదోషములును బ్రహ్మమునకును ప్రసంగించుననుట పరిహరణీయమే. కనుక ఈపక్షీయులు కేవలము ఉపదేశమాత్రముచే తృప్తి చెందువారనియే చెప్పవలెను. అట్లు తృప్తిచెందినవారు శాస్త్రవేత్తలని ఆదరించబడరు.

స్వరూప...అవర్జనీయ ఏవ- అంతేకాక, బ్రహ్మస్వరూపమే అచేతన వస్తువులుగా పరిణమించుచున్నదని మీరు చెప్పుటయు అనుపపన్నమే. అట్లు

---

**మని ఒప్పుకొన్నవారే. శంకరులమతమున ప్రపంచమనునదిమిథ్య. వీరి మతమున అట్లు గాదు. వీరు ఇట్లు ఒప్పుకొనుటకు కారణమేమనగా- వారికి అభిమతమైన అర్థమును సాధించు శ్రుతిప్రమాణము సిద్ధించవలెననియు, బంధమోక్షములకు వ్యవస్థ సిద్ధించవలెననియే. వీరిలో భాస్కరీయులు మోక్షమువచ్చినపిదప జీవుడును బ్రహ్మమును ఒకటేననిచెప్పు శ్రుతివాక్యబలముచే 'జీవునికిని బ్రహ్మమునకును స్వాభావికభేదములేదు, కాని ఉపాధిసంబంధముచే కలుగు ఔపాధికభేదముమాత్ర మున్నదనియు, 'అచిద్వస్తువునకును బ్రహ్మమునకును భేదము స్వాభావికము అభేదముకూడ స్వాభావికమే'నని చెప్పుదురు. ఇట్లు అచిత్తుకును బ్రహ్మమునకును భేదాభేదములను రెండింటిని స్వాభావికములని చెప్పుటకు కారణము సమస్త పదార్థములును బ్రహ్మమును ఆత్మగా గలవనియును బ్రహ్మము ఎట్టి మలమును**



**త్వాత్, సర్వే జీవగతా దోషాస్తస్యైవ స్యుః। ఏతదుక్తం భవతి- "ఈశ్వరః స్వరూపేణైవ సురనరతిర్యక్స్థావరాదిభేదేన అవస్థితః ఇతి హి తదాత్మకత్వ వర్ణనం క్రియతే। తథా సత్యేకమృత్పిణ్డారబ్ధఘటశరావాదిగతాని ఉదకా- హరణాదీని సర్వకార్యాణి యథా తస్యైవ భవన్తి, ఏవం సర్వజీవగత**

---

స్వరూపపరిణామమును ఒప్పుకొన్నచో "బ్రహ్మము ఎట్టివికారములు లేనిది" అని చెప్పు శ్రుతివాక్యమునకు విరోధమేగదా! 'స్వరూపము పరిణమించుచున్నదని మేము చెప్పుటలేదు, కాని బ్రహ్మముయొక్క శక్తియే అట్లు పరిణమించుచున్నది అనిమాత్రము చెప్పుచున్నాము, కనుక బ్రహ్మస్వరూపమునకు ఎట్టి దోషమును ప్రసంగించదు' అన్నచో శక్తి అని మీరు చెప్పునదేది? అది బ్రహ్మయొక్క పరిణామమా? లేనిచో అది బ్రహ్మమేనా? రెండు పక్షములలోను బ్రహ్మము పరిణమించుచున్నదనియే మీరు అంగీకరించ

---

**లేనిదనియు చెప్పు శ్రుతివాక్యబలమే. యాదవప్రకాశమతస్థులు 'మోక్షమువచ్చిన పిదపగూడ జీవుడును బ్రహ్మమును వేరువేరు' అని చెప్పు శ్రుతివాక్యబలమునను సరించి 'జీవునికిని బ్రహ్మమునకును ఉన్న భేదము అభేదము రెండును, అచిత్తుకును బ్రహ్మమునకును ఉన్న భేదాభేదములవలె స్వాభావికములు' అని చెప్పుదురు. ఇదియే వీరికున్న వ్యత్యాసము. వీటినిగురించిన ఇతరాంశములు అచ్చటచ్చట ఉపపాదింపబడును.**

**తస్య చ తద్భావాత్- బ్రహ్మమునకు జీవత్వము కలుగుటచే. మొదటి 'తచ్ఛబ్దము బ్రహ్మమును, రెండవ తచ్ఛబ్దము జీవుని చెప్పుచున్నవి.**

**సౌభరిభేదవత్- సౌభరి అనువారు ఏకకాలమందు అనేకశరీరములను ధరించినట్లు పురాణగాథ చెప్పుచున్నది. అట్లు శరీరభేదమున్నను, ఆయా శరీరములలో నున్న జీవుడు ఒకటిగనే యుండెనని ఇచ్చట విషయము.**

**స్వావతారభేదవత్- భగవానుడు అనేకావతారముల నెత్తినను, అన్ని అవతారములకును ఈశ్వరత్వమున్నది అని విషయము.**

**ఈశ్వర స్వరూపేణైవ ఏవమవస్థిత ఇతి తదాత్మకత్వ వర్ణనమ్- యాదవ ప్రకాశమతస్థులు మనవలె జగత్తునకు బ్రహ్మాత్మకత్వమును అంగీకరింతురు.**

**సుఖదుఃఖాది సర్వమీశ్వరగతమేవ స్యాత్'ఇతి। 'ఘటశరావాదిసంస్థానా నుపయుక్త మృద్ద్రవ్యం యథా కార్యాన్తరానన్వితమ్, ఏవమేవ సుర(175)**

---

వలెను. దానినుండి తప్పించుకొనుమార్గమే మీకు లేదు.(173)

-----

తృతీయేపి...ముఖ్యవృత్తమ్- మూడవపక్షమందును జీవునికిని బ్రహ్మమునకును భేదము ఒప్పుకొనబడినట్లే అభేదముకూడ ఒప్పుకొనబడుటచే బ్రహ్మమునకే జీవత్వము చెప్పబడుటచే, సౌభరిమహర్షి విషయమున నున్న

---

కాని మనము 'ప్రపంచము శరీరము, బ్రహ్మము దానికి ఆత్మ' అని ప్రపంచమునకు బ్రహ్మాత్మకత్వము చెప్పుదుము. వారు 'బ్రహ్మమే ప్రపంచముగా నున్నది' అని బ్రహ్మాత్మకత్వమును చెప్పుదురు. ఇట్లు బ్రహ్మాత్మకత్వము చెప్పుటయే 'స్వరూపేణ అను శబ్దము చెప్పుచున్నది.

ఘటశరావాదిసంస్థానానుపయుక్త మృద్ద్రవ్యమ్- 'బ్రహ్మమందు ఒక అంశమే జీవుడగుచున్నది, అట్లు జీవుడైన అంశమునకు జీవులలోనుండు దోషములు ప్రసంగించినను జీవుడుకాని వేరొక అంశమునకు అవి ప్రసంగించవు' అను సమాధానమును దూషించుచున్నారు. అంశములు రెండైనను, అంశి ఒకటియే అనియే దూషణము.**(175)**

చందనపంకానులేపః- అనునది ఐహికమైన అల్పసుఖమునకు దృష్టాంతము; కేయూరాద్యలంకారాః- అనునది మోక్షసుఖమునకు దృష్టాంతము. ఇట్లే ముద్గరాభిఘాతః అనునది ఐహికాల్పదుఃఖమును కాలానలజ్వాలాప్రవేశః అనుటచే నరకసంబంధమును అనంతమైన దుఃఖమును చెప్పుచున్నవి.

నిఖిలచేతననియమనాదిః- ఇచ్చటనున్న ఆదిశబ్దముచే ధారకత్వము, శేషిత్వము సంగ్రహింపబడుచున్నవి. ఆధేయత్వము, నియామ్యత్వము శేషత్వము ఇవి ఎచ్చట నియతముగానుండునో అదిశరీరము; ధారకత్వము, నియంతృత్వము శేషిత్వము -ఇవి ఎచ్చట నియతముగానున్నవో అదిశరీరి అని మావ్యవస్థ **(177)**

అపి చ - ఇంతవరకును జీవునకు, బ్రహ్మమునకు చెప్పబడు భేదాభేదములు శ్రుతిబలముతో దూషింపబడినవి. ఇకపై సామాన్యముగా



**పశు మనుజాదిజీవత్వానుపయుక్తేశ్వరః సర్వజ్ఞత్వ సత్యసంకల్పత్వాది కల్యాణగుణాకరః' ఇతి చేత్ సత్యమ్। 'స ఏవేశ్వర ఏకేనాంశేన కల్యాణ గుణాకరః, స ఏవాన్యేనాంశేన హేయగుణాకరః' ఇత్యుక్తం, ద్వయో రంశయోరీశ్వరత్వావిశేషాత్ । 'ద్వావంశౌ వ్యవస్థితౌ' ఇతిచేన్న, కస్తేన లాభః? ఏకస్యైవైకేనాంశేన నిత్యదుఃఖిత్వాత్ అంశాన్తరేణ సుఖిత్వమపి నేశ్వరత్వాయ కల్పతే। యథా దేవదత్తస్యైకస్మిన్ హస్తే చందనపంకాను**

---

భేదమువలెను ఈశ్వరుని అవతారవిషయములలోనుండు భేదమువలెను, అన్నింటియందును ఈశ్వరునికికూడనున్న భేదము ఉండుటచేతను, జీవునిలో కనబడు దోషములన్నియు బ్రహ్మమునకును ప్రసంగించును. ఎట్లనగా- జగత్తు ఈశ్వరుని ఆత్మగాకలిగియున్నది అని వారు చెప్పుట యథార్థమే అయినను ఈశ్వరుడు తనస్వరూపముచేతనే దేవునిగను, మనుష్యునిగను తిర్యక్కులుగను, స్థావరములుగను భిన్నభిన్నముగానుండుననియే వారు అట్లు చెప్పుటలోని భావము! అట్లు ఈశ్వరస్వరూపమే ఈవిధముగా నున్నదని చెప్పుపక్షమున సకలజీవులచేతను అనుభవింపబడు సుఖదుఃఖములన్నియు ఈశ్వరునిచే అనుభవింపబడునని చెప్పవలసివచ్చును. కుండ, పాలిక మొదలైనవి ఏమట్టి ముద్దయొక్క స్వరూపావస్థితియో ఆమట్టిముద్దకే ఆ కుండ పాలిక మొదలైన వాటితో చేయబడు జలాహరణాదికార్యములు అన్వయించుట మనము

---

సకలవస్తువులకును చెప్పబడు భేదాభేదములు నిరసింపబడుచున్నవి.

ఉక్తమ్- వెనుక నిర్విశేషవస్తువును నిరసనము చేయునపుడు ఈ భేదాభేదమతము ప్రసక్తానుప్రసక్తముగా ఖండింపబడినది. (...వ పేజీ చూడుడు) కాని అచ్చట అట్లు ఒకే వస్తువు భిన్నముగను, అభిన్నముగను ఉండుట సాధ్యము కాదు అని సిద్ధించినట్లు చెప్పి అసంభావ్యత చెప్పబడినది. ఇచ్చట అది ఉపపాదింపబడుచున్నది.

జాత్యాత్మనా- ఆకారభేదముచే అవిరోధమును శంకించుచున్నారు. జాతి అనియు, వ్యక్తి అనియు రెండున్నవి. అశ్వము, గోవు, మొదలైనవన్నియు మృగములుగనుక మృగత్వమును జాతియనియు, దానిని ప్రకారముగాగల

**లేపః కేయూరకటకాంగులీయాలంకారః తస్యైవాన్యస్మిన్ హస్తే ముద్గరాదిఘాతః కాలానలజ్వాలానుప్రవేశశ్చ, తద్వదేవేశ్వరస్య స్యా(176 దితి బ్రహ్మాజ్ఞానపక్షాదపిపాపీయానయం భేదాభేదపక్షః, అపరిమిత దుఃఖస్య పారమార్థికత్వాత్ సంసారిణామనన్తత్వేన దుస్తరత్వాచ్చ । 'తస్మాద్విలక్షణోయం జీవాంశః'ఇతి చేత్, ఆగతోసి తర్హి మదీయం పంథానమ్। ఈశ్వరస్వరూపేణ తాదాత్మ్యవర్ణనే స్యాదయం దోషః,**

చూచుచున్నాము గదా! అట్లే జీవునితోనుండు దోషములన్నియు బ్రహ్మమునకే అన్వయించవద్దా? ఘటశరావాదులచే చేయబడని మృత్పిండమునకు కార్యమేదియు ఎట్లు అన్వయించలేదో, అట్లే దేవునిగను,మనుష్యునిగను పశువుగను స్థావరముగను కాకుండనుండు ఈశ్వరాంశకు ఏదోషమును అన్వయించదు. ఆ ఈశ్వరాంశ సర్వజ్ఞత్వము, సత్యసంకల్పత్వము మొదలగు కల్యాణగుణములన్నిటికి స్థానముగనుండును' అన్నచో, అది నిజమే. ఇట్లు చెప్పుటలో అర్థమేమనగా- ఒకే ఈశ్వరుడు ఒక అంశమందు కల్యాణ గుణాకరుడు, ఇంకొక అంశమందు హేయగుణాకరుడు' అనియే. రెండంశములకును ఈశ్వరత్వము ఉన్నదిగదా! 'అట్లుగాదు, రెండంశములును వేరువేరుగనే వ్యవస్థలను కలిగియున్నవి' అన్నచో, అట్టి వ్యవస్థచే లాభమేమి? ఎట్టి వ్యవస్థయున్నను ఒకనికే ఒకప్రక్క ఎప్పుడును దుఃఖానుభవము, మరియొకప్రక్కన ఎల్లప్పుడును సుఖానుభవమును ఉన్నచో, వానిని ఈశ్వరుడు అని ఎట్లు చెప్పగలము? ఇది ఒకనికి ఒకచేతికి ఉత్తమమైన

**అశ్వము,గోవు మొదలైనవాటిని వ్యక్తులనియు చెప్పుదురు. అశ్వము, గోవు రెంటిని మృగములుగా గమనించునప్పుడు వాటికి అభేదము కనబడుననియు, వాటిని వ్యక్తులుగా గమనించినపుడు భేదముతోచుననియు ఇచ్చట చేయబడు శంక.**

**జాతేర్వ్యక్త్యా- ఈ శంకకు సమాధానమును మూడుభాగములుగా విడదీసి చెప్పుచున్నారు. జాతియు, వ్యక్తియు ఒకటా, వేర్వేరా? లేక ఒకటిగను, వేర్వేరుగను ఉన్నవా? అని విడదీయబడినవి.**

**జాతియు, వ్యక్తియు ఒకటే అను మొదటిపక్షమున వచ్చు దోషము-**



**ఆత్మశరీరభావేన తు తాదాత్మ్యప్రతిపాదనే నకశ్చిద్దోషః। ప్రత్యుత నిఖిలచేతననియమనాదిర్మహానయం గుణగణః ప్రతిపాదితో భవతి। సామానాధికరణ్యం చ ముఖ్యవృత్తమ్।(177)**

**అపి చ, ఏకస్య వస్తునో హి భిన్నాభిన్నత్వం విరుద్ధత్వాన్న సంభవతీత్యుక్తమ్। ఘటస్య పటాద్భిన్నత్వే సతి, తస్య తస్మిన్నభావః, అభిన్నత్వే సతి తస్య చ భావ ఇతి। ఏకస్మిన్ కాలే చైకస్మిన్ దేశే చ ఏకస్య హి పదార్థస్య యుగపత్సద్భావోసద్భావశ్చ విరుద్ధః । 'జాత్యాత్మనా భావో**

చందనమును పూసి, భుజకీర్తులు, కంకణములు, ఉంగరములు మొదలైన ఆభరణములచే అలంకారమును, మరియొక చేతిలో గదచేత కొట్టబడి పెద్ద అగ్నిజ్వాలయందు ప్రవేశింపచేయుట వంటిదేగదా! 'బ్రహ్మమునకు అజ్ఞానము కలిగినది' అని చెప్పు వాదముకంటె ఇట్లు భేదాభేదమును చెప్పు పక్షము మిక్కిలి ఘోరమైనది. జీవునికి సంభవించు దుఃఖములే అపరిమితములు, అన్నియు పరమార్థములు, అవి అనంతములు అందుచే సంసారులచేశ్రమ లేకనే దాటసాధ్యముకానివి. అటువంటి దుఃఖములు ఈశ్వరునికి ఒక అంశములో ప్రసంగించుచున్నవని చెప్పుట మహాపాపమే. ఇది మా అభిప్రాయముకాదు. జీవుడని చెప్పబడు ఈశ్వరాంశము బ్రహ్మముకంటె విలక్షణమనియే మా అభిప్రాయము' అన్నచో, మామార్గమునకే మీరు వచ్చిరి. మేము ఉపపాదించిన దోషములన్నియు 'ఈశ్వరుడు స్వరూపముచేతనే చేతనాచేతన పదార్థములుగా యున్నాడ'ను అభేదపక్షమగునేతప్ప 'ఈశ్వరుడు అన్నింటికిని అంతరాత్మ, అన్నియు ఆతడిశరీరము' అను వైలక్షణ్యమును అంగీకరించి శరీరశరీరిభావముచే ఐక్యమును చెప్పుపక్షము కానేరదు. అంతేకాక, దోషము

**ఖండపశువు (కొమ్ములు విరిగిన గోవు), ముండపశువు(కొమ్ములు లేని గోవు) ఇవి రెండును వ్యక్తులు. వీటిజాతి గోత్వము. (గోవుగా ఉండే సంస్థానము) ఈ జాతికి, ఆ వ్యక్తులకి భేదము లేదు అన్నచో ఆ రెండువ్యక్తులకును పరస్పరభేదము లేదు అనిచెప్పుట. కొమ్ము విరిగిన గోవుకు, కొమ్ములు లేని గోవుకు భేదము లేదు అని చెప్పుట దృష్టాంతముకాదా?**

**వ్యక్త్యాత్మనా చాభావః' ఇతి చేత్, జాతేర్వ్యక్త్యా అభేదే సతి ఖణ్డే ముణ్డస్య సద్భావప్రసఙ్గః, భిన్నాభిన్నత్వే సతి, అభిన్నత్వే అసద్భావః, భిన్నత్వే చ సద్భావః అశ్వే మహిషత్వస్యేవేతి విరోధో దుష్పరిహర ఏవ।**

**జాత్యాదే ర్వస్తుసంస్థానతయా వస్తునః ప్రకారత్వాత్ ప్రకార ప్రకారిణోశ్చ పదార్థాన్తరత్వమ్। ప్రకారస్య పృక్సిద్ధ్యనర్హత్వమ్, పృథగనుప లంభశ్చ. తస్య చ సంస్థానస్య అనేకవస్తుషు ప్రకారతయావస్థితిశ్చేత్యాది**

---

లతనికి అంటవు అనుటయేకాక సకలచేతనవర్గమును నియమించుట మొదలగు మహాగుణగణములన్నియు ఈ పక్షమున చెప్పబడినవగుచున్నవి. ఈశ్వరునికిని ఇతరవస్తువులకును చెప్పబడు సామానాధికరణ్యముకూడ యథార్థముగా ముఖ్యముగనే అన్వయించును(177)

అపి చ...ఏవ- అంతేకాక వేరుగను, వేరుకాక నుండు లక్షనములు పరస్పరము విరుద్ధములగనుక అవి ఒకే వస్తువునకు సంభవించులేవని వెనుక చెప్పబడియున్నది. ఘటము, పటముకంటేవేరైనదయినచో ఘటమునందు

---

**జాతి, వ్యక్తి వేరువేరు అనే రెండవ పక్షమందు ప్రసంగించు దోషము - మీరు రెండు వ్యక్తులకును పరస్పరము జాత్యాకారముచే అభేదమును, వ్యక్త్యాకారముచే భేదమును ఒప్పుకొనినందున ఖండగోవు ముండగోవుకంటే భేదమని, అభేదమని ఒప్పుకొనవలసివచ్చును. అట్లు ఒకే వస్తువునకు పరస్పరవిరుద్ధములైన రెండు ఆకారములు ఏకకాలమున ఉండునని చెప్పుటయు దోషదుష్టమే? (ఈ దూషణము మూలమందు చెప్పబడలేదు)**

**జాతియు వ్యక్తియు భిన్నాభిన్నములను మూడవపక్షమందు ప్రసంగించు దోషము- అవి భిన్నములని చెప్పుటచే ఖండగోవునకు జాతిరూపత్వము లేదనియు, అవి అభిన్నమని చెప్పుటచే ఆ ఖండగోవుకే జాతిరూపత్వమున్న దనియు, ఇట్లు ఒకే సమయమున ఒకే వస్తువులో జాతిభావము, అభావము రెండును ఉ ండునని చెప్పవలసి వచ్చును. అట్లు చెప్పుటయు దోషమే.**

**జాత్యాదేః- ఈ వాక్యమందు చెప్పబడిన విషయములు పూర్వమే నిర్వికల్పకప్రత్యక్షమునకు, నిర్విశేషవిషత్వమును శంకించి దానికి సమాధానము చెప్పినపుడు విస్తారముగా ఉపపాదించబడినవి(.....పేజీలు చూడుడు)**



**పూర్వమేవోక్తమ్। 'సోయమ్' ఇతి బుద్ధిః ప్రకారైక్యాత్ 'అయమపి దణ్డీ' ఇతి బుద్ధివత్। అయమేవ చ జాత్యాదిఃప్రకారో వస్తునో భేద ఇత్యుచ్యతే, తద్యోగ ఏవ వస్తునో భిన్నమితి వ్యవహారహేతురిత్యర్థః। స చ వస్తునః**

---

వస్త్రములేదు అని చెప్పబడినది. వేరుకాదుఅని చెప్పినచో, ఘటమునందు వస్త్రమున్నదని చెప్పుటయే. ఒకే కాలములో ఒకే దేశమందు ఒకే పదార్థమునకు ఉండుట, ఉండకపోవుట విరుద్ధముగాదా? "జాత్యాకారముచే అస్తిత్వము, వ్యక్త్యాకారముచే లేకపోవుట సంభవించవచ్చును అన్నచో, జాతియు, వ్యక్తియు అభిన్నములని చెప్పు పక్షమున ఖండమైయున్న ఒక వ్యక్తియు, ముండమై యుండు ఒకవ్యక్తియు వాటిజాతినిబట్టి అవి అభిన్నములగును గనుక ఖండవ్యక్తికి ముండత్వము ప్రసంగించదుగదా! జాతికిని, వ్యక్తికిని భేదము అభేదము రెండును ఉండును అని చెప్పినచో, అభేదము చెప్పునపుడు అసద్భావమును, భేదముచెప్పునపుడు సద్భావమును ప్రసంగించును.

---

**ప్రకారైక్యాత్- ప్రకారము ఒకటిగానుండుటచే- అనగా తుల్యమైన ప్రకారము గలవిగనుక అని భావము.**

**స చ స్వయమ్- వ్యక్తులవిషయభేదవ్యవహారమునకు జాతియోగము అపేక్షింపబడినట్లు, జాతివిషయభేదవ్యవహారమునకు వేరుకారణమపేక్షితమా అని శంకించుకొని 'అట్లు వేరుహేతువు అపేక్షితముకాదు ఎందుకనగా, జాత్యాదులు సంవేదనమువలె స్వపరనిర్వాహములు అని సమాధానము చెప్పిరి.**

**స్వరూపపరిణామదోషశ్చ- ఇంతవరకును 'జీవస్వరూపము, బ్రహ్మ స్వరూపము ఒకటే' అని చెప్పుటచే కలుగు శ్రుతివిరోధము ఉపపాదింపబడినది. ఇక 'స్వరూప'ఇత్యాది వాక్యముచే'అచేతనవస్తుస్వరూపమును బ్రహ్మస్వరూపమును ఒకటే' అని చెప్పుటచే వచ్చు దోషము పూర్వమే భాస్కరమతనిరాసమును చేయునప్పుడు విస్తారముగా ప్రస్తావింపబడియున్నది.**

**పరపక్షనిరాసము సంపూర్ణము.**

**గ్రంథారంభమున మంగళరూపముగా చేయబడిన 'పరం బ్రహ్మైవాజ్ఞం' ఇత్యాదియైన రెండవ శ్లోకమునందు తాము ప్రస్తావించిన పరపక్షనిరాసమును**

**భేదవ్యవహారహేతుః స్వయం చ సంవేదనవత్ । యథా సంవేదనం వస్తునో వ్యవహారహేతుః స్వస్య వ్యవహారహేతుశ్చ భవతి। అత ఏవ చ 'సన్మాత్రగ్రాహి ప్రత్యక్షం న భేదగ్రాహి' ఇత్యాది వాదా నిరస్తాః, జాత్యాది సంస్థానసంస్థితస్యైవ వస్తునః ప్రత్యక్షేణగృహీతత్వాత్ తస్యైవ సంస్థాన రూపజాత్యాదేః ప్రతియోగ్యపేక్షయా భేదవ్యవహారహేతుత్వాచ్చ స్వరూప-**

---

అశ్వమునందు మహిషముయొక్క గోత్వముచెప్పునట్లు ఈ విరోధము పరిహరింప సాధ్యముగానిదే.

జాత్యాదేః భేదవ్యవహారహేతుత్వాచ్చ- జాతి మొదలైనవి వస్తువుల సంస్థానము గనుక, అవి వస్తువులకు ప్రకారములగుచున్నవి. అట్లు అవి ప్రకారములగుటచే ప్రకారము, ప్రకారి ఈరెండును వేర్వేరనియు, ప్రకారము ప్రకారినివదలి వేరుగా నుండలేదనియు, అది వేరుగా గ్రహించతగనిదనియు ఆ ఏర్పాటు ఎన్నో వస్తువులలో ప్రకారముగానున్నదనియు ఇవియన్నియు పూర్వమే వివరింపబడినవి. 'ఇప్పుడు నేనుచూచు వస్తువు పూర్వమే నేను చూచిన వస్తుజాతికి చెందినదే' అని మనకు జ్ఞానము కలుగుట అవిరెండును తుల్యమైన ప్రకారమునుగలవియగుటచేతనే, పూర్వము ఒకదండమును చేతిలో పట్టుకొన్నవానిని చూచి, తరువాత అట్టి మరియొకనినే చూచినచో 'వీడును దండియే' (దండమును చేతిలోగలవాడు) అను జ్ఞానము మనకు కలుగుటవంటిదే ఈ జ్ఞానముకూడ. ఈ జాతి మొదలైన ప్రకారమే వస్తువుల

---

**ఇంతవరకును విస్తరించి చెప్పిరి. ఇక 'అశేషచిదచిత్' ఇత్యాదియైన మొదటి శ్లోకమందు ప్రస్తావించిన స్వపక్షస్థాపనమును వివరించనారంభించుచున్నారు.**

**యః పృథివ్యాం - మొదట 'తత్త్వమసి' మొదలైన అభేదశ్రుతివాక్యములలో చెప్పబడిన సామానాధికరణ్యమునకు భేదశ్రుతివాక్యములకును అభేదశ్రుతివాక్యములకును విరోధము రాకుండ అర్థమును చెప్పదలచి, అట్లు అర్థమును చెప్పుటకు ఉపయోగించు ఘటకశ్రుతివాక్యములలో కొన్నింటిని భేదశ్రుతి వాక్యములలో కొన్నింటిని ఇచ్చట ఉదాహరించుచున్నారు. బ్రహ్మమును, చేతనాచేతనవస్తువులును ఒక్కటే అని చెప్పు వాక్యములను అభేదశ్రుతులనియు, అవి రెండును వేర్వేరని చెప్పు వాక్యములను భేదశ్రుతులనియు బ్రహ్మము జీవునికిని,**



**పరిణామదోషశ్చ పూర్వమేవోక్తః।**

**ఇతి పరపక్షనిరాసవిస్తారః**

**శ్రీః**

**॥ అథ స్వపక్షస్థాపనవిస్తారః ॥**

**"యః పృథివ్యాం తిష్ఠన్ పృథివ్యా అన్తరో య పృథివీ న వేద యస్య పృథివీ శరీరం యః పృథివీమన్తరో యమయతి ఏష త**

---

భేదమని చెప్పబడుచున్నది. అనగా, అది ఆవస్తువుకంటె వేరైనదని వ్యవహరించుటకు ఆ వస్తువుతో అది సంబంధించుటయే కారణమని చెప్పుట. అట్లు అది వ్యవహారకారణముగా నుండుట వేరుకారణముచే కలుగలేదు. ఎట్లనగా వస్తువును తెలుసుకొనుట ఆ వస్తువుయొక్క వ్యవహారమునకు కారణముగా నుండి తన వ్యవహారమునకును కారణమగుచున్నదో, అట్లే ఈ జాతి మొదలైన ప్రకారమును, ఇతరవస్తువుల వ్యవహారమునకు కారణముగానుండి తన వ్యవహారమునకును కారణమగుచున్నది. ఇటువంటి యుక్తుల ఆధార ముగనే మనము 'ప్రత్యక్షమను ప్రమాణము ఎట్టి భేదమును గ్రహింపకనే కేవలము వస్తువుయొక్క అస్తిత్వమునుమాత్రము గ్రహించవచ్చును' వంటి వాదములను నిరసించుచున్నాము. ప్రత్యక్షమను ప్రమాణము జాత్యాది సంస్థానముగల వస్తువునే చూపునుగదా! ఆ సంస్థానరూపమను జాతి మొదలైన ప్రతియోగిని తోపించి వస్తువుయొక్క భేదవ్యవహారమునకు కారణమగుచున్నది గదా!

---

**అచేతనవస్తువులకును ఆత్మగా ఉన్నదని చెప్పు వాక్యములను ఘటక శ్రుతులనియు వ్యవహరింపబడును. ఇచ్చట ఉదాహరింపబడిన వాక్యములలో 'యః పృథివ్యాం'మొదలు 'అనేన జీవేనాత్మనా"అన్నంతవరకును ఉన్నవాక్యములు ఘటకశ్రుతివాక్యములు. ఆ తరువాతవచ్చు వాక్యములన్నియు భేదశ్రుతి వాక్యములు.**

**'యః పృథివ్యాం' అనుటచే బ్రహ్మము అచేతనమునకు అంతర్యామిగా నున్నదనియు, 'య ఆత్మని'అనుటచే బ్రహ్మచేతనమునకు అన్తర్యామిగా నున్న దనియు చెప్పబడుచున్నది. "యః పృథివీం" ఇత్యాదిచే అట్లు అంతర్యామిగానున్న బ్రహ్మము నారాయణుడు అని చెప్పు దేవతయే అని తెలుపబడుచున్నది.**

**అమృతః, అపహతపాప్మా అను శబ్దములు ఆ బ్రహ్మము అట్లు**

**ఆత్మాన్తర్యామ్యమృతః" (బృహదారణ్య కాణ్వపాఠః)**

**"య ఆత్మని తిష్ఠన్నాత్మనోన్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి స త ఆత్మాన్తర్యామ్యమృతః" (బృహదారణ్య మాధ్యందిన పాఠః)**

**"యః పృథివీమన్తరే సంచరన్ యస్య పృథివీ శరీరం యం పృథివీ న వేద" ఇత్యాది "యోక్షరమన్తరే సంచరన్ యస్యాక్షరం శరీరం యమక్షరం న వేద", "యోమృత్యుమన్తరే సంచరన్ యస్య మృత్యు శ్శరీరం యం మృత్యుర్న వేద. ఏష సర్వభూతాన్తరాత్మాపహతపాప్మా**

---

స్వరూప... ఉక్తః- బ్రహ్మస్వరూపమే అచేతనవస్తువులుగా పరిణమించుచున్నదని చెప్పుటయు దోషదుష్టమని భాస్కరమతమును నిరసించునప్పుడు వివరించబడినది.

(పరపక్షనిరాసము ముగిసెను)

శ్రీః

స్వపక్షస్థాపన విస్తారము.

యః పృథివ్యాం...అభిధీయతే- 'ఎవడు పృథివిలోనుండి దానిలో ప్రవేశించినవాడై దానిచే తెలియబడనివాడై దానిని శరీరముగా గలవాడై, దాని ప్రవృత్తి నివృత్తుల లక్షణమైన నియమనములను చేయుచున్నాడో, అతడు నీకు అంతర్యామి, అతనిని ఆ పృథివిలోనున్న దోషములు స్పర్శించలేవు"

---

**అంతర్యామిగా నుండునప్పుడును ఆయా వస్తువుల హేయగుణములచే ఎట్టి వికారమును పొందక నిర్మలముగనే ఉండును అని చెప్పుచున్నవి.**

**'ద్వా సుపర్ణా' ఇత్యాదివాక్యము భేదశ్రుతిగానున్నను ఇచ్చట ఇది ఆ అర్థమును చెప్పుటకు ఉదాహరింపబడలేదు. ఎందుకనగా, భేదశ్రుతుల తరువాత ఉదాహరింపబడుచున్నవి. కాని 'ఆ బ్రహ్మము అంతర్యామిగానుండికూడ నిర్వికారముగానున్నద'ని వివరించుటకొరకే అది ఉదాహరింపబడినదని తెలియవలెను. ఈ వాక్యములోచెప్పబడిన రెండుపక్షులును జీవాత్మయు, పరమాత్మయు. వృక్షమనగా శరీరము, ఫలమనగా కర్మఫలమని సూచింపబడుచున్నది. ఫలమును**



**దివ్యో దేవ ఏకో నారాయణః(సుబా-7)(183)**

**"ద్వా సుపర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిషస్వజాతే తయోరన్యః పిప్పలం స్వాద్వత్త్య నశ్నన్నన్యోభిచాకశీతి" (ముం.)**

**"అన్తః ప్రవిష్టః శాస్తా జనానాం సర్వాత్మా", "తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్, తదనుప్రవిశ్య సచ్చ త్యచ్చాభవత్" ఇత్యాది। 'యత్సత్యం**

---

"ఎవడు ఆత్మతోనుండి దానిలోప్రవేశించినవాడై దానిచే తెలియబడనివాడై దానిని శరీరముగాగలవాడై దాని ప్రవృత్తినివృత్తుల లక్షణమైన నియమనములను చేయుచున్నాడో, అతడు నీకు అంతర్యామి, అతనిని ఆ ఆత్మగతములైన దోషములు స్పర్శించలేవు"

ఎవడు పృథివియందు సంచరించుచు దానిని శరీరముగాగలవాడై దానిచే తెలియబడనివాడై" ఇత్యాదియు.

"ఎవడు అక్షరమని చెప్పబడు ఆత్మలో సంచరించుచు దానిని శరీర

---

**తినుట అనుటచే కర్మఫలానుభవము చెప్పబడుచున్నది. పరమాత్మ ఆ ఫలములను భుజించక ప్రకాశించుచున్నది అనుటలోనున్న అర్థము 'ఈ శరీరములోనే తానును ఉన్నను తాను కర్మఫలభోక్తగాడు' అనియే. (184)**

**"సత్యం చానృతంచ"అను వాక్యము బ్రహ్మము అనుప్రవేశించియున్నను అది దోషములచే అస్పృష్టముగనే యున్నది అని వ్యక్తముగా చెప్పుచున్నది.**

**'తతః అమృతత్వమేతి' జీవాత్మయు, పరమాత్మయు వేరువేరని తెలసినచో భ్రమము తొలగి మోక్షము లభించుచున్నది అని ఈ వాక్యము చెప్పుచున్నది.**

**"భోక్తా" అను శబ్దము, 'భోక్తారం' అను ద్వితీయావిభక్త్యర్థముగలది**

**'నిత్యో నిత్యానాం' ఈ శ్రుతి ఆత్మవస్తువులు నిత్యములనియు అవి లెక్కకు మించినవనియు చెప్పబడుచున్నది.**

**ఈశనీశౌ- ఈశుడు అనీశుడు అనగా నియమించువాడు నియమింపబడువాడు. ఇచ్చట 'ఈశానీశౌ' అని యుండవలసిన శబ్దము 'ఈశనీశౌ' అనియుండుట ఛాందసము.**

**వసుధాతలం తే స్థైర్యమ్- ఆత్మతయా అవస్థితః ఇత్యర్థః - ఆత్మ ఎట్లు శరీరమునకునియమేన ఆధారమై, నియంతయై, శేషియై యున్నదో, అట్లే నేనుకూడ**

**చానృతం చ సత్యమభవత్"(తై.ఉ)**

**"అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి"(ఛాం)**

**"పృథగాత్మానం ప్రేరితారం చ మత్వా జుష్టస్తత స్తేనామృతత్వ మేతి", "భోక్తా భోగ్యం ప్రేరితారంచ మత్వా సర్వం ప్రోక్తం త్రివిధం బ్రహ్మఏతత్(మన్త్రికోపనిషత్)**

---

ముగా గలవాడై దానిచే తెలియబడనివాడై" "ఎవడు మృత్యువులో సంచరించుచు దానిని శరీరముగా గలవాడై దానిచే తెలియబడనివాడై యున్నాడో, అతడు సర్వభూతములకును అంతరాత్మ; అతనిని వాటివాటికున్న దోషములు స్పర్శించలేవో, అతడు అద్వితీయుడైన భగవానుడగు నారాయణుడే"

'సమానగుణములతోనున్నవియు పరస్పరము సమానముగా నుండు రెండుపక్షులు ఒకే వృక్షమును చేరినవి. వాటిలో నొకటి పక్వమైన ఫలములను భుజించుచున్నది, మరియొకటి ఆ ఫలములను భుజించకనే ప్రకాశించుచున్నది"

'సమస్తజనములలోను అతడు ప్రవేశించియున్నాడు; అతడు వారిని నియమించుచున్నాడు; అతను అంతర్యామిగానుండి అందరికిని ఆత్మ

---

**సర్వభూతములలోనుండి ఆధారమై శేషియైయుండుటయేకాక ప్రవర్తనరూపమైన నియమనమునుకూడ చేయుదును' అని సూచన.**

**సర్వస్యచాహం- ఈవాక్యమునకు వెనుకచెప్పిన అర్థమే. సన్నివిష్టః అనగా ఆత్మతయా సన్నివిష్టః అని అర్థము. అనగా- 'కేవలము ఆకాశమువలె ప్రవేశించియుండుటకాదు, ఆత్మగా ప్రవేశించి నాయొక్క సంకల్పముచేతనే సమస్తమును నియమించుచున్నాను' అని చెప్పబడినది. హృది అనుపదమునకు తలంపు అని అర్థము. పూర్వమనుభవింపబడిన విషయసంబద్ధముగా తరువాత దాని జ్ఞానము ప్రత్యక్షము లేకనే కేవలము అనుభవసంస్కారముచేమాత్రము కలుగుపక్షమున ఆ జ్ఞానమును స్మృతిఅని చెప్పుదురు. జ్ఞానమ్ అనగా తెలివి. ఇచ్చట ఇంద్రియము మొదలైనవాటిచేకలుగు వస్తునిశ్చయరూపమైన జ్ఞానమే చెప్పబడుచున్నది. 'అపోహనం' అనుపదమునకు 'నివృత్తి' అని అర్థము. ఇచ్చట**



**"నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానామేకో బహూనాం యో విదధాతి కామాన్"(కఠోపనిషత్)**

**"ప్రధానక్షేత్రపతిర్గుణేశః"(185)**

**"జ్ఞాజ్ఞౌ ద్వావజావీశనీశౌ"(మాన్త్రికోపనిషత్) ఇత్యాది శ్రుతిశతైః తదుపబృంహణైః**

**"జగత్సర్వం శరీరంతే స్థైర్యం తే వసుధాతలమ్।"**

**"యత్కించి త్సృజ్యతే యేన సత్త్వజాతేన వై ద్విజ। తస్య సృజ్యస్య**

---

యగుచున్నది "

దానిని సృష్టించెను, దాని లోపల అనుప్రవేశించెను దానిని అనుప్రవేశించి అతడే నిర్వికారుడై ఎల్లప్పుడును ఒకే రూపముతోనున్నవానిగనున్న చేతనునిగను, వికారాస్పదమైన అచేతనముగను ఆయెను' ఇత్యాదియు,

"ఇట్లు నిర్వికారుడైన చేతనునిగను, వికారాస్పదమైన అచేతనముగను అతడయినను, అతడు తనకుగల సహజమైన నిర్వికారత్వలక్షణమును వదలకనేయున్నాడు"

"ఈ జీవునిలో ఆత్మగా అనుప్రవేశించి దేవాది విచిత్రసృష్టిని, వాటికి పేర్లనుచేసెను", "సంసారమను చక్రమందు తననుతిప్పుచున్నవాడు పరమాత్మయనియు, అట్లు తిప్పబడుచున్నవాడు అతనికంటెను వేరైనవాడనియు ఎరింగి ఆ జ్ఞానముచే ప్రీతిచెందినపరమాత్మకు ప్రీతిపాత్రుడై జీవుడు ముక్తినిపొందును.

"అనుభవించుచున్నవాడు, అనుభవింపబడునది, ప్రేరణచేయు

---

**అది జ్ఞాననివృత్తిని చెప్పుచున్నది. ఈ పదమునకు తర్కించి దానివలన కలుగు జ్ఞానమునుకూడ అర్థముగా చెప్పవచ్చును. సర్వము భగవానుని నియమనముచేతనే కలుగుచున్నదని భావము.**

**వచోభిశ్చ- మాటలచేతకూడ. వెనుక చెప్పబడిన శ్రుతులచేతను, ఈ మహర్షివాక్యములచేతను, 'బ్రహ్మము అన్నిటికిని ఆత్మ', 'అన్నియు బ్రహ్మమునకు శరీరము' అని తెలియుచున్నది. "ఇత్యాది శ్రుతిశతైః ఇత్యాది వచోభిశ్చ అవగమాత్" అని అన్వయము, ఇది 'బ్రహ్మైవాభిధీయతే' అనుటకు హేతువు. శ్రుతులను ఋషివాక్యములును ఇట్లు చెప్పుటచే 'సామానాధికరణ్యము చెప్పబడు**

**సంభూతౌ తత్సర్వం వై హరేస్తనుః(విష్ణుపురాణమ్)**

**'అహమాత్మాగుడాకేశ సర్వభూతాశయస్థితః', సర్వస్య చాహం హృదిసన్నివిష్టో మత్తః స్మృతిర్జ్ఞానమపోహనం చ।(భగవద్గీత)**

**ఇత్యాది వేదవిదగ్రేసరవాల్మీకిపరాశరద్వైపాయనవచోభిశ్చ పరస్య బ్రహ్మణఃసర్వస్యాత్మత్వావగమాత్, చిదచిదాత్మకస్య వస్తునస్తతచ్ఛరీరత్వావ గమాచ్చ, శరీరస్య శరీరిణం ప్రతి ప్రకారతయైవ తత్పదార్థత్వాత్ శరీరశరీరిణోశ్చ ధర్మభేదేపి తయోరసంకరాత్**

---

వాడు- వీరిని యథాతథముగా తెలుసుకొని", "ఈ మూడువిధములైన వస్తువులన్నియు నాచే నీకు చెప్పబడినవి"

"ఎంతోమంది నిత్యులైన చేతనుల ఇష్టములను ఏ నిత్యచేతనుడు పూర్తిచేసియున్నాడో"

"ప్రకృతితత్త్వమునకు, జీవతత్త్వమునకు పతిగను గుణములకు ఈశ్వరునిగను"

"రెండు ఆత్మలును జన్మలేనివి. కాని ఒకటి అసంకుచితజ్ఞానము గలది, వేరొకదానిజ్ఞానము సంకుచితము. ఒకటి నియమించునది, వేరొకటి నియమింపబడునది."

ఇట్టి లెక్కలేనన్నిశ్రుతివాక్యములచేతను, వీటికి ఉపబృంహణములైన

"జగత్తంతయు నీయొక్క శరీరమే, భూమియొక్క స్థిరత్వము నీయధీనమే"

---

**స్థలములన్నింటను సమస్తచేతనాచేతనములను ప్రకారముగగల బ్రహ్మమే చెప్పబడుచున్నది' అని వ్యక్తమగుచున్నది.**

**ఈ వాక్యములన్నియు బ్రహ్మమునకు, ఇతరములకునున్న శరీరాత్మభావమును మాత్రమే చెప్పుచున్నవి. అందుచే సామానాధికరణ్యము చెప్పవచ్చునా? శరీరమును చెప్పు శబ్దముచే ఆత్మను చెప్పవచ్చునా? అను శంకను 'శరీరస్య శరీరిణం ప్రతి' ఇత్యాదివాక్యముచే పరిహించుచున్నారు. ప్రకారమైన శరీరమును చెప్పు శబ్దములన్నియు ప్రకారియైన ఆత్మను చెప్పవచ్చునుగనుక సామానాధికరణ్యము ఉపపన్నమేనని సమాధానము.**



**సర్వశరీరం బ్రహ్మేతి బ్రహ్మణో వైభవం ప్రతిపాదయద్భిః సామానాధికరణ్యాదిభి ర్ముఖ్యవృత్తైః సర్వచేతనాచేతనప్రకారం**

---

"ఏయే వస్తువు సృష్టింపబడుచున్నదో ఆయా వస్తువుకంతకును భగవానుడేకారణము, అట్లుసృష్టింపబడు వస్తువంతయు భగవానుని శరీరమే."

"హే అర్జున! నేను సర్వభూతములకు ఆత్మను, అన్నిభూతముల హృదయములలోను నేనున్నాను"

"అందరి హృదయములలోను నేను ఆత్మగానున్నాను. నానుండే సమస్తజీవులకును జ్ఞానము మొదలైనవి కలుగుచున్నవి" ఇట్టి వేదార్థముల నెరింగినవారిలో అగ్రేసరులైన వాల్మీకిపరాశరవ్యాసాదులసూక్తులచేతను 'పరబ్రహ్మము అన్నిటికిని ఆత్మ, సకలచేతనాచేతనరూపములైన వస్తువులును పరబ్రహ్మముయొక్క శరీరము' అని మనము తెలుసుకొనుచున్నాము.

---

**వైభవం ప్రతివాదయన్తి- ఇట్లు బ్రహ్మము, ఇతరవస్తువులును ఆత్మగను, శరీరముగను కలసియుండుటలోను ఇతరవస్తువుల లక్షణము బ్రహ్మమునకు చేరకపోవుటయే బ్రహ్మముయొక్క మహత్త్వము. ఆ మహత్త్వమును వ్యక్తీకరించుచున్నది ఈ సామానాధికరణ్యము.**

**ధర్మభేదేపి-బ్రహ్మమునకు ఇతరవస్తువులకును వేర్వేరు ధర్మములున్నను అవి రెండును అసంకీర్ణములుగనే యున్నవి. లోకమందు వేర్వేరు ధర్మములుగల వస్తువులకే పరస్పరసంబంధముచే సాంకర్యముండుట మనము చూచుచున్నాము. ఒకకట్టెను ఉప్పుమడిలో కొద్దికాలముంచినచో ఆ కట్టెపై ఉప్పుపూతను చూచుచున్నాము. అట్లే వేర్వేరు ధర్మములుగల బ్రహ్మమునకును ఇతరవస్తువుల కును పరస్పరసంపర్కముచే లక్షణసాంకర్యము ఎందువలనలేదు అని ప్రశ్నించుకొనిన, అట్లు ధర్మభేదమున్నను, అది చేరకపోవుటయే బ్రహ్మముయొక్క మహత్త్వమని దీని తాత్పర్యము.**

**సామానాధికరణ్యం హి- ఇట్లు సామానాధికరణ్యము చెప్పవచ్చునన్నను, దానికి ముఖ్యవృత్తత్వము ఎట్లు సంభవించునని విచారించుచున్నారు. ఇచ్చట పూర్వమే సామానాధికరణ్యమునకు "భిన్నప్రవృత్తినిమిత్తానాం శబ్దానాం ఏకస్మిన్నర్థే వృత్తిస్సామానాధికరణ్యమితి హి తద్విదః"(...వ పేజీ చూడుదు) అని చెప్పబడియున్న**

బ్రహ్మైవాభిధీయతే।

సామానాధికరణ్యం హి ద్వయోః పదయోః ప్రకారద్వయముఖేన ఏకార్థనిష్ఠత్వమ్। తస్య చైతస్మిన్ పక్షే ముఖ్యతా। తథాహి, 'తత్త్వమ్' ఇతి సామానాధికరణ్యే 'తత్' ఇత్యనేన జగత్కారణం సర్వకల్యాణగుణాకరం

---

శరీరము ఆత్మను వదలి వేరుగా నుండలేదుగనుక అది ఆత్మకు ప్రకారమే అనియును, ఆకారణముచేతనే ఆ శరీరమును చెప్పు శబ్దములన్నియు దానిలో నుండు ఆత్మను చెప్పునని వ్యక్తము. శరీరమునకు దానియందుండు ఆత్మకును ధర్మభేదమున్నను, ఒకదాని లక్షణము మరియొకదానికి లేకుండ

---

లక్షణము అనుసంధేయము.

తథా హి- సామానాధికరణ్యముయొక్క ముఖ్యవృత్తత్వము ఉపపాదింపబడుచున్నది. ఈ ఉపపాదనము...వపేజీలో విస్తారముగ చేయబడుటచే ఇచ్చట దాని సంగ్రహమే చెప్పబడుచున్నది.

ఇతరేషు పక్షేషు- ఇతర శాంకర,యాదవ,భాస్కరపక్షములలో. ఆ పక్షములలో ఎట్లుసామానాధికరణ్యలక్షణహానియు, బ్రహ్మమునకు దోషమును కలుగుచున్నవని ఆయాపక్షములను ఖండించునప్పుడు చెయ్యబడిన ఉపపాదనములను చూడుడు.

ఏతదుక్తం భవతి- ఈ శరీరశరీరిభావమంతయు సృష్టికి తరువాతనే ఉపపన్నమగును. సృష్టికి పూర్వము బ్రహ్మమొక్కటే యున్నందున అప్పుడు దేనికిని బ్రహ్మమునకును శరీరశరీరిభావము చెప్పుటసాధ్యము?అని శంకించుకొని దానికి సమాధానమును చెప్పుచున్నారు. 'సృష్టితరువాత ఈ చేతనాచేతనాత్మకమైన ప్రపంచము స్థూలావస్థలోనున్నది. సృష్టికి పూర్వము అది సూక్ష్మావస్థలోనున్నది, ఇదియే విశేషము. సృష్టికిపూర్వము చేతనాచేతనవస్తువులేవని చెప్పుట దోషము' అనియే సమాధానము. కనుక ఎల్లపుడును శరీరశరీరిభావము చెప్పవచ్చును అని తాత్పర్యము.

'బ్రహ్మైవ ఏవమవస్థితమ్'(బ్రహ్మము ఈవిధముగ నున్నది)అని శ్రుతి స్మృతులు చెప్పుచున్నవి. 'సర్వం ఖల్విదం బ్రహ్మ', 'జ్యోతీంషి విష్ణుః' ఇత్యాది వాక్యములు వివక్షితములు. ఈ వాక్యములలో బ్రహ్మము ఎట్లున్నదని చెప్పబడుచున్నదో ఆయా విధములను చెప్పు విశేషములనుగలదిగనే బ్రహ్మము



నిరవద్యం బ్రహ్మోచ్యతే; 'త్వమ్' ఇతి చ తచ్ఛబ్ద సామానాధికరణ్యవృత్తేన పదేన జీవాన్తర్యామిరూపి తచ్ఛరీరం తదాత్మతయావస్థితం తత్ప్రకారం బ్రహ్మోచ్యతే। ఇతరేషు పక్షేషు సామానాధికరణ్యహానిః బ్రహ్మణః సదోషతా చ స్యాత్।

ఏతదుక్తం భవతి। 'బ్రహ్మైవైవమవస్థితమ్' ఇత్యత్ర 'ఏవమ్' శబ్దార్థ భూత ప్రకారతయైవ విచిత్ర చేతనాచేతనాత్మక ప్రపంచస్య స్థూలస్య సూక్ష్మస్య చ సద్భావః। తథా చ "బహుస్యాం ప్రజాయేయ"

---

అవి అసంకీర్ణములుగనున్నవి. ఇట్లన్ని వస్తుస్థితులుండుటచే 'బ్రహ్మము న్నింటిని శరీరముగాగలదైయున్నది' అని బ్రహ్మముయొక్క మహత్త్వమును చెప్పు ముఖ్యవృత్తములుగా నుండు సామానాధికరణ్యములన్నియు సమస్త చేతనా చేతనవస్తువులను ప్రకారముగా గలదిగానుండు బ్రహ్మమును చెప్పుచున్నవి.

రెండు పదములు రెండు ప్రకారములద్వారా ఒకే అర్థమును చెప్పుట కదా సామానాధికరణ్యమని చెప్పబడును! అట్టి సామానాధికరణ్యము మన సిద్ధాంతమందు మాత్రము ముఖ్యముగానుండు 'తత్త్వమసి' (నీవు అదిగా యున్నావు) అను వాక్యమే వివరించును. ఈ వాక్యమందు 'తత్'(అది) అను పదము జగత్తంతటికిని కారణముగను, సకలకల్యాణగుణాకరముగను హేయగుణరహితముగను ఉండు బ్రహ్మమును చెప్పుచున్నది. ఆ 'తత్' అను శబ్దముతో సమానాధికరణముగా చెప్పబడిన 'త్వమ్'(నీవు) అను పదము

---

అన్నియవస్థలలోను ఉన్నదని మనము తెలుసుకొనియున్నాము. కనుక సృష్టికి పూర్వము, సృష్టికి తరువాతను రెండు అవస్థలలోను బ్రహ్మముయొక్క విశేషణముగానుండు ఈ చేతనాచేతనాత్మకమైన ప్రపంచము ఉండవలెను. కనుక సర్వావస్థలలోను శరీరశరీరిభావము చెప్పుటలో ఎట్టి అనుపపత్తియు లేదు.

'బహుస్యాం ప్రజాయేయ' ఇత్యయమర్థః సంపన్నో భవతి- ఇట్లు సృష్టికి పూర్వకాలమందును చేతనాచేతనవస్తువులున్ననే "నేను అనేకములుగ అగుదును' అని బ్రహ్మము సంకల్పించుటకు ఉపపత్తి యుండును. అట్లు అవి లేకనే బ్రహ్మము అనేకముగ అగుటకు సంకల్పించినచో బ్రహ్మమే పరిణమించవలసి వచ్చును. అట్లు అది పరిణమించుచున్నదనిచెప్పుట 'బ్రహ్మము వికారములులేనిది' అని

**ఇత్యయమర్థః సంపన్నో భవతి । తస్యైవేశ్వరస్య కార్యతయా కారణతయా చ నానా సంస్థానసంస్థితస్య సంస్థానతయా చిదచిద్వస్తుజాతమవస్థితమితి।**

జీవునికి అంతర్యామిగా, ఆ జీవుని శరీరముగాగలది, ఆజీవుడను శరీరమునకు ఆత్మగాను, ఆ శరీరమును ప్రకారముగాగలదిగ నున్న బ్రహ్మమును చెప్పు చున్నది. ఇతరసిద్ధాంతమెందును ఇట్టి సామానాధికరణ్యము లభించదు. బ్రహ్మమునకు దోషావిష్టలక్షణమే ప్రసంగించును.

ఏతదుక్తం భవతి...అవస్థితమితి- దీని తాత్పర్యము- శ్రుతులలోను, పురాణములలోను 'బ్రహ్మము ఇట్లు ఉన్నది' అని చెప్పబడియున్నది. ఇందు

చెప్పుశ్రుతివాక్యమునకు విరుద్ధము. అంతేకాక, బ్రహ్మము చేతనాచేతనవస్తువులను కొత్తగా సృష్టించి ఆవిధముగా అది అనేకములుగ అగుచున్నది అని చెప్పు పక్షమున అది 'చేతనుడైన జీవుడును, అచేతనమైన ప్రకృతియు రెండును ఉ త్పత్తిలేనివి అని చెప్పు శ్రుతివాక్యమునకు విరుద్ధము. సృష్టికి పూర్వము, ఇవి యున్నవని చెప్పుపక్షమున ఇట్టి విరోధము సంభవించదని తాత్పర్యము.

సంస్థానతయా అవస్థితమ్ – అపృథక్సిద్ధధర్మముగా నున్నది. అనగా బ్రహ్మమును విడచి వేరుగా స్వతంత్రముగా ఉండలేనిదిగా ఉన్నదని తాత్పర్యము.

జాతిగుణయోరేవ దృష్టమ్– 'గోవు' అనునది వ్యక్తి. 'గోత్వము' అనునది జాతి. తెలుపు అనునది గుణము. "తెల్లదనమును గల వస్తువు" అనునది గుణి. వీటికే వేరుగా నుండలేకపోవుట లోకమందు కనబడుచున్నది. ఒక ద్రవ్యమునకును, మరియొక ద్రవ్యమునకును అట్టి స్థితి కనబడదుగదా! ఇది ఇచ్చట చేయబడు ఆక్షేపము.

మత్వర్థత్వప్రత్యయో దృష్టః– 'దణ్డీ' (దండము గలవాడు) అను శబ్దమందు 'దండము అనునది ప్రకృతి, దానిపైనుండు ప్రత్యయము విభక్త్యంతము దానిని 'మత్వర్థీయప్రత్యయః' అని చెప్పుదురు. ఆ విభక్త్యంతము 'దానిని గలవాడు' అనుటను చెప్పును. దండము వంటి ఒక ద్రవ్యమునుగల పురుషుడువంటి మరియొకద్రవ్యమునకు విశేషణమైనచో అపుడిట్లు ప్రత్యయమురావలెనేతప్ప సామానాధికరణ్యముచెప్పకూడదని ఆక్షేపము.

లోకవేదయోః– ఇచ్చట 'లోకః' అనుపదమునకు 'స్మృతి' అని అర్థము



**నను సంస్థానరూపేణ ప్రకారతయా 'ఏవమ్' శబ్దార్థత్వం జాతిగుణయోరేవ దృష్టం న ద్రవ్యస్య; స్వతన్త్రసిద్ధియోగస్య పదార్థస్య 'ఏవమ్' శబ్దార్థతయా ఈశ్వరస్య ప్రకారమాత్రత్వమయుక్తమ్। ఉచ్యతే। ద్రవ్యస్యాపి దణ్డకుణ్డలాదేః ద్రవ్యాన్తరప్రకారత్వం దృష్టమేవ। నను చ, దణ్డాదేః స్వతంత్రస్య ద్రవ్యాన్తరప్రకారత్వే మత్వర్థీయప్రత్యయో దృష్టః,**

'ఇట్లు' అని ఏప్రకారము నిర్దేశింపబడుచున్నదో ఆ ప్రకారముతోనున్నదిగనే సకలావస్థలలోను ఆ బ్రహ్మముండుటచే ఆ అవస్థలన్నిటిలోను చేతనాచేతనములతోనున్న ప్రపంచము స్థూలముగను, సూక్ష్మముగను ఉన్నదని సిద్ధము. అట్లు ఉండిననే ''బహుస్యాం ప్రజాయేయ' (నేను అనేకముగ అగుదును) అను బహుభవనమును ఉపపన్నమగును. కనుక చేతనాచేతనవస్తువులన్నియు కార్యవస్తువుగను కారణవస్తువుగను ఇట్లు అనేకసంస్థానములతో నుండు బ్రహ్మముతోనే ఎల్లప్పుడును చేరియే ఆ బ్రహ్మమునకు విశేషణములుగా నుండుట ఏర్పడుచున్నది.

చెప్పుట ఉచితము. సామానాధికరణ్యప్రతిపాదనమునకు ప్రమాణము చెప్పునపుడు లౌకికవాక్యమును ప్రమాణముగా చెప్పుటకంటె, స్మృతివాక్యమును ప్రమాణముగ చెప్పుట ఉపపన్నముగదా! అంతేకాక, అది వేదముతోకూడిచెప్పబడుచున్నది.

'అతోస్మి లోకే వేదే చ ప్రథితః పురుషోత్తమః" అను భగవద్గీతావాక్యము యొక్క భాష్యమందు "వేదార్థావలోకనా ల్లోక ఇతి స్మృతిరుచ్యతే" (వేదార్థమును వివరించుటచే స్మృతిని లోకము అని చెప్పవచ్చును) అను వాక్యమును చూడ వచ్చును. లోక్యతే అనేన వేదార్థః' అనునది దానికి వ్యుత్పత్తి. **(193)**

నామరూపవ్యాకరణశ్రుతివివరణే– వెనుక సద్విద్యావివరణోపసంహార ప్రకరణములో దీనిని చూడవలెను.

ప్రకృతి– తత్త్వములు ఇరువదియైదు. అవి ఏవనగా – జీవుడు ఒకటి, ప్రకృతి మహత్తు అహంకారము ఇవి మూడు, తన్మాత్రలు అయిదు, భూతములు అయిదు, ఇంద్రియములు పదకొండు. ఈ ఇరువదయైదు తత్త్వములనుండియే ప్రపంచముయొక్క ఉత్పత్తి జరుగుచున్నది అని మన సిద్ధాంతము.

కార్యకారణభావాదిముఖేన– 'ప్రపంచము బ్రహ్మమే' అని మేము చెప్పు

**యథా దణ్డీ కుణ్డలీతి; అతో గోత్వాది తుల్యతయా చేతనాచేతనస్య ద్రవ్యభూతస్య వస్తున ఈశ్వరప్రకారతయా సామానాధికరణ్యేన ప్రతిపాదనం న యుజ్యతే। అత్రోచ్యతే । గౌః, అశ్వః మనుష్యః దేవ ఇత్యాది భూతసంఘాతరూపాణాం ద్రవ్యాణామేవ 'దేవదత్తో మనుష్యో జాతః పుణ్యవిశేషేణ' 'యజ్ఞదత్తో గౌర్జాతః పాపేన కర్మణా' అన్యశ్చేతనః పుణ్యాతిరేకేణ దేవో జాతః' ఇత్యాది మనుష్యాది శరీరాణాం చేతనప్రకారతయా లోకవేదయోః సామానాధికరణ్యేన ప్రతిపాదనం**

---

నను చ...ప్రపంచితమ్- 'అట్లు, ఒక పదార్థముతో ఎల్లప్పుడును చేరియే దానికి విశేషణముగానుండు స్వభావమును జాతి,గుణము- వీటి విషయమున మాత్రము కనబడుచున్నదే తప్ప ద్రవ్యవిషయమందు కనబడ లేదు. మరియొకద్రవ్యముతో కలసియే ఉండవలెనను నియమములేకనే వేరుగానుండుటకు యోగ్యమైన ద్రవ్యమునకు ఆ మరియొకద్రవ్యముతో సామానాధికరణ్యము చెప్పదగినట్లు ప్రకారత్వమును ప్రతిపాదించుట యుక్తమగునా? అని ప్రశ్నించవచ్చును. 'యుక్తమగును' అనునదే మా ప్రత్యుత్తరము. దండము, కుండలము మొదలగు ద్రవ్యములకు అట్టి ప్రకారత్వమునుమనము చూచుటలేదా? కాని 'దండముమొదలైన స్వతంత్రద్రవ్యములు వేరుద్రవ్యమునకు ప్రకారములుగానుండునప్పుడంతయును 'దండముమొదలైనవాటితో చేరియున్న ఆ మరియొక ద్రవ్యము' అని మనము వ్యవహరించుచున్నామే తప్ప ఆ ద్రవ్యము దండమేనని సామానాధికరణ్యము మేము చెప్పలేదు. కనుక, ద్రవ్యమైయుండు చేతనాచేతనవస్తువులను ద్రవ్యముకాని జాతిగానుండు గోత్వమునకు సమానముగా భావించి వాటికి ఈశ్వరునితో సామానాధికరణ్యమునుచెప్పుటవంటి ప్రకారత్వమును ప్రతిపాదించుట యుక్తముకాదు' అని ఒక ఆక్షేపము చెయ్యవచ్చు. దీనికి సమాధానము చెప్పుదుము. స్మృతిలోను వేదమందును ఇట్టి సామానాధికరణ్యప్రతిపాదనమును చూచుచున్నాము. 'దేవదత్తుడు ఒక పుణ్యవిశేషముచే మనుష్యుడైనాడు' అనియు, 'యజ్ఞదత్తుడు ఒక పాపవిశేషముచే గోవైనాడు' అనియు, 'వేరొకడు ఒక గొప్పపుణ్యముచే దేవుడైనాడ' ను ప్రయోగములున్నవిగదా! 'మనుష్యుడు', గోవు, దేవుడు అను పదములు అచేతనద్రవ్యములుగానుండు ఆయా శరీరములనుచెప్పును. 'దేవదత్తుడు', 'యజ్ఞదత్తుడు', 'వేరొకడు' అను పదములు చేతనద్రవ్యములుగానుండు జీవులను చెప్పును. ఇట్లు కేవలము పంచభూతసంఘాతములైన ద్రవ్యములకు వేరుద్రవ్యములగు చేతనులతో సామానాధికరణ్యమును ప్రతిసారిని, మేము ఆ రెంటికిని శరీరశరీరిభావముచే కలుగు ఐక్యమును చెప్పుచున్నామేతప్ప 'అవి రెండును ఒకటే' అను స్వరూపైక్యమును చెప్పలేదు.

---

**ప్రతిసారిని, మేము ఆ రెంటికిని శరీరశరీరిభావముచే కలుగు ఐక్యమును చెప్పుచున్నామేతప్ప 'అవి రెండును ఒకటే' అను స్వరూపైక్యమును చెప్పలేదు. ఆ ఐక్యతకూడ రెండువిధములుగ కలుగును. ఒకటి కార్యము, మరియొకటి కారణము అనుటచే కలుగుట ఒకవిధము. ఒకటి ప్రకారము, మరియొకటి ప్రకారి(అనగా విశేషణవిశేష్యములు) అనుటచే కలుగుట మరియొకవిధము. వీటిలో కార్యకారణభావమును చెప్పినచో 'ప్రకారప్రకారిసంబంధము సిద్ధించు చున్నది. కనుకనే ఇచ్చట 'కార్యకారణభావాదిముఖేన చిదచిద్వస్తునః పరబ్రహ్మ ప్రకారతయా తదాత్మకత్వముక్తమ్' అని చెప్పబడినది.**



**దృష్టమ్। అయమర్థః- జాతిర్వా గుణో వా ద్రవ్యం వా న తత్రాదరః; కంచన ద్రవ్యవిశేషంప్రతి విశేషణతయైవ యస్య సద్భావః తస్య తదపృథక్సిద్ధే స్తత్ప్రకారతయా తత్సామానాధికరణ్యేన ప్రతిపాదనం యుక్తమ్? యస్య పునర్ద్రవ్యస్య పృథక్సిద్ధస్యైవ కదాచిత్క్వచిత్ ద్రవ్యాన్తరప్రకారత్వమిష్యతే, తత్రమత్వర్థీయప్రత్యయ ఇతి విశేషః। ఏవమేవ స్థావరజంగమాత్మకస్య సర్వస్య వస్తున ఈశ్వరశరీరత్వేన తత్ప్రకారత యైవ స్వరూపసద్భావ ఇతి తత్ప్రకారీ ఈశ్వర ఏవ**

**నను చ– వెనుక ప్రతిపాదింపబడిన సామానాధికరణ్యముచే బ్రహ్మము జగత్తునకు ఉపాదానకారణముగనున్నదనికూడ చెప్పబడినది. అట్లు అది ఉపాదానకారణమని అంగీకరించినచో అది బ్రహ్మమునకు ఎట్టి వికారమునులేదని చెప్పు శ్రుతివాక్యమునకు విరోధించును గనుక బ్రహ్మమునకు ఉపాదానకారణత్వమెట్లు పొసగును?అనియే ఇచ్చట చేయబడు ఆక్షేపము.**

**"ప్రకృతిశ్చ ప్రతిజ్ఞాదృష్టాన్తానుపరోధాత్" – ఇది బ్రహ్మసూత్రము. దీని**

**తత్తచ్ఛబ్దేనాభిధీయత ఇతి తత్సామానాధికరణ్యేన ప్రతిపాదనం యుక్తమ్। తదేతత్సర్వం పూర్వ మేవ నామరూపవ్యాకరణశ్రుతివివరణే ప్రపంచితమ్।**

**అతః ప్రకృతిపురుషమహదహంకారతన్మాత్రభూతేంద్రియ తదారబ్ధచతుర్ముఖభువనాత్మక బ్రహ్మాణ్డతదన్తర్వర్తిదేవతిర్యఙ్మనుష్య**

---

కరణ్యమును చెప్పుచున్నాముకదా! యథార్థమేమనగా సామానాధికరణ్యము ప్రతిపాదించుటకు ఒకటి ద్రవ్యముగను మరి యొకటి దాని జాతి,గుణము లలో ఒకటిగను ఉండవలెనను నియమము లేదు. ఒకద్రవ్యమును చెప్పి, మరియొకటి జాతి,గుణద్రవ్యములలో ఏదియైనను, అది వేరుగా ఉండలేనిదై నంతవరకు విశేషణముగానుండు పక్షమున, దానికి అట్లు వేరుగానుండలేని స్వభావమే ఆధారముగా ఆద్రవ్యముతో సామానాధికరణ్యమును చెప్ప వచ్చును. వేరొకదానికి విశేషణముగా లేక స్వతంత్రముగానుండగల ఒక ద్రవ్యము, ఎప్పుడు ఎచ్చట వేరొక ద్రవ్యమునకు ప్రకారముగా నుండునో, అప్పుడు దానికి సామానాధికరణ్యము చెప్పరాదు, అప్పుడే 'ఆ ద్రవ్యముతో కూడియున్నది ఆ మరియొక ద్రవ్యము' అని వ్యవహరించవలెను. ఇదియే యథార్థము. ప్రకృతమందు స్థావరములుగను, జంగమములుగను వస్తువు లన్నియుఎల్లప్పుడును ఈశ్వరునికి శరీరముగనే యున్నవి. అవి ఎప్పుడును స్వతంత్రములుగా ఉండలేనివి, వాటికి స్వరూపము లభించుట పూర్తిగా సర్వేశ్వరునికవి ప్రకారములుగానుండుటచేతనే. కనుక వాటికి ఆ ఈశ్వరునితో సామానాధికరణ్యమును చెప్పుట యుక్తమే. అనగా వాటిని చెప్పు శబ్దముల న్నింటిచేతను ఈశ్వరుడే చెప్పబడుచున్నాడు అని సిద్ధించినది. ఈ విషయ

---

**అర్థము- ప్రకృతిశ్చ- జగత్తునకు ఉపాదానకారణమును బ్రహ్మమే. (ప్రకృతి అను శబ్దమునకు ఇచ్చట ఉపాదానకారణము అని అర్థము) ప్రతిజ్ఞాదృష్టాన్తానుప రోధాత్-అట్లు ఒప్పుకొనిననే ప్రతిజ్ఞయు దృష్టాన్తమును విరోధించవు- ఛాందోగ్య మందు సద్విద్యాప్రకరణమందు మొదట 'దేనిని తెలుసుకొనిన, అన్నియు తెలిసినట్లే అగునో'యని ప్రతిజ్ఞ చేయబడినది. మధ్యను 'ఎట్లు మృత్పిండమును తెలుసుకొనిన ఆ మట్టితో చేయబడిన సమస్తపదార్థములును తెలియబడినవగును' అని దృష్టాన్తము**



**స్థావరాదిసర్వప్రకారసంస్థానసంస్థితం కార్యమపిసర్వం బ్రహ్మైవేతి కారణ భూత బ్రహ్మవిజ్ఞానాదేవ సర్వం విజ్ఞాతం భవతీత్యేకవిజ్ఞానేన సర్వ విజ్ఞాన ముపపన్నతరమ్। తదేవం కార్యకారణభావాదిముఖేన కృత్స్నస్య చిదచి ద్వస్తునః పరబ్రహ్మప్రకారతయా తదాత్మకత్వముక్తమ్।**

**నను చ పరస్యబ్రహ్మణః స్వరూపేణ పరిణామాస్పదత్వం నిర్వికా రత్వనిరవద్యత్వ శ్రుతివాక్యోపప్రసంగేన నివారితమ్। 'ప్రకృతిశ్చ**

---

మంతయు పూర్వమే నామరూపవ్యాకరణశ్రుతివాక్యములను వివరించు ప్రకరణమందు విస్తారముగా చెప్పబడియున్నది.

కనుక చేతనతత్త్వమైన జీవుడు, అచేతనములైన ప్రకృతి, మహత్, అహంకారము, తన్మాత్రలు, భూతములు, ఇంద్రియములు, వీటితో పరస్పరచేరికచే ఉద్భవించు పదునాలుగు భువనములతోనున్న బ్రహ్మాండము, ఆ బ్రహ్మాండములోనుండు అపృథక్సిద్ధవిశేషణమైన సురనరతిర్యక్స్థావరాత్మక ప్రపంచము, ఇవియన్నిటితో విశిష్టమైయుండు కార్యవస్తువంతయు పూర్తిగా బ్రహ్మమే. కనుక కారణభూతమైన బ్రహ్మమును తెలిసికొన్నచో సమస్తమును తెలియబడినదే యగును. కనుక 'ఒకదానిని తెలిసికొనినచో అంతయు తెలియబడినదేయగును' అను ప్రతిజ్ఞావాక్యము పూర్ణముగా ఉపపన్నమైనది. ఇట్లు బ్రహ్మమే కార్యవస్తువుగను, కారణవస్తువుగను ఉండుటచే పరబ్రహ్మము నకు ప్రకారముగానున్న సమస్త చేతనాచేతనవస్తువులును భగవానుని ఆత్మగా

---

**చెప్పబడినది. బ్రహ్మమునకు ఉపాదానకారణత్వము ఒప్పు కొనిననే ఈ రెండును ఉపపన్నములగును.**

**సర్వవిజ్ఞానప్రతిజ్ఞామృత్తత్కార్యదృష్టాన్తాభ్యామ్- సర్వవిజ్ఞానప్రతిజ్ఞచేతను, మృత్తిక, దాని కార్యమైన ఘటాది దృష్టాంతముచేతను ప్రతిజ్ఞా చ దృష్టాన్తశ్చ ప్రతిజ్ఞాదృష్టాన్తౌ, తాభ్యాం అని విడదీసుకొనవలెను.**

**అత్రోచ్యతే- ఉపాదానకారణత్వమనగా- చేతనాచేతనములను విశేషణముగాగల ఈశ్వరుని గురించినదనియు, వికారములేనిదియును, విశేష్యాంశమైన పరమాత్మను మాత్రముగురించినదనియు, కనుక శంకించబడు విరోధములేనిదనియు సమాధానము చెప్పబడుచున్నది. ఈ సమాధానమునను**

**ప్రతిజ్ఞాదృష్టా న్తానుపరోధాత్"**(బ్ర.సూ. 1.4.23) **ఇత్యేకవిజ్ఞానేన సర్వవిజ్ఞాన ప్రతిజ్ఞామృత్త త్కార్యదృష్టాన్తాభ్యాం పరమపురుషస్య జగదుపాదానకారణత్వం చ ప్రతిపాదితమ్। ఉపాదానకారణత్వం చ పరిణామాస్పదత్వమేవ। కథమిదముపపద్యతే? అత్రోచ్యతే। న జీవస్య ప్రపంచస్యావిశేషేణ కారణత్వముక్తమ్। తత్ర ఈశ్వరస్య**

---

గలవని చెప్పబడుచున్నది.

నను చ... సత్యసంకల్ప ఏవ- "పరబ్రహ్మము వికారములేనిది, దోషములు లేనిది అని శ్రుతులు చెప్పుచున్నవను కారణముతో మీరు పరబ్రహ్మమునకు స్వరూపపరిణామము లేదని చెప్పుచున్నారు. 'ప్రకృతిశ్చ' అని ఆరంభమగుసూత్రమును వ్యాఖ్యానించునపుడు ఆ సూత్రము ఒకదానిని తెలిసికొనినంతనే సమస్తము తెలిసినదేయగునను ప్రతిజ్ఞాబలముచేతను, మృత్తిక, దానికార్యమైన ఘటము వంటి దృష్టాంతబలముచేతను పరబ్రహ్మము

---

**సరించి చెప్పబోవువారై మొదట 'ఈశ్వరస్య జీవరూప... ఇత్యాదికా' అను గ్రంథముచే 'ఈశ్వరుడే జీవరూపముగను అచేతనరూపముగను పరిణమించు చున్నాడు, కనుక ఉపాదానకారణమగుచున్నాగు' అని చెప్పుటచే సంభవించు దూషణములను చెప్పి, తరువాత 'ఏవం చ.. .. సత్యసంకల్ప ఏవ' అనుటచే తమ సమాధానమును చెప్పుచున్నారు.**

**"నాత్మాశ్రుతేర్నిత్యత్వాచ్చ తాభ్యః"- ఇదియు బ్రహ్మసూత్రమే. దీని అర్థము - ఆత్మా న- ఆత్మ సృష్టింపబడుటలేదు. శ్రుతేః- శ్రుతిలో దాని ఉత్పత్తి నిషేధింపబడియున్నందున, తాభ్యో నిత్యత్వాచ్చ-ఆ శ్రుతులనుండియే దాని నిత్యత్వము తెలియుచుండుటచేతను.**

**వైషమ్యనైర్ఘృణ్య పరిహారః- ఒక సుఖిగాను మరియొకడు దుఃఖిగను సృష్టింపబడుటను చూచి, ఇట్లు సృష్టించు ఈశ్వరుడు పక్షపాతమున్నవానిగను, దయలేనివానిగను యుండియుండునని శంకించినవారికి సమాధానము చెప్పునపుడు 'జీవులు అనాదియైనవారు, వారికి దేహము మొదలైనవాటిని ఇచ్చి వాటిని సృష్టించునపుడు సర్వేశ్వరుడువాటివాటి పూర్వకర్మలకు తగినవిధముగనే సృష్టించుచున్నాడు' అని జీవుని అనాదియని చెప్పియే సమాధానము చెప్పబడు**



**జీవరూపపరిణామాభ్యుపగమేన**

**"నాత్మా శ్రుతేర్నిత్యత్వాచ్చ తాభ్యః"**(బ్ర.సూ. 2.3.18) **ఇతి విరుధ్యతే। వైషమ్యనైర్ఘృణ్యపరిహారశ్చ "వైషమ్యనైర్ఘృణ్యేన సాపేక్షత్వాత్" ఇతి జీవానా మనాదిత్వాభ్యుపగమేన తత్తత్కర్మనిమిత్తతయా ప్రతిపాదితః।**

---

జగత్తునకు ఉపాదానకారణమని ప్రతిపాదించుచున్నదనియు చెప్పుచున్నారు, ఏదేది ఉపాదానకారణమో, అదియంతయు పరిణమించవలెనుగదా! అందుచే మీరు చెప్పునది ఎట్లు ఉపపన్నమగును?' అన్నచో, దానికి సమాధానమును చెప్పుచున్నాము- జీవునితోకూడిన ప్రపంచమంతటికిని(196) బ్రహ్మ కారణమనిగదా శ్రుతి చెప్పుచున్నది! అందు జీవునికి అది ఎట్లు

---

**చున్నదని ఇచ్చట విషయము. "వైషమ్యనైర్ఘృణ్యే న, సాపేక్షత్వాత్' అనునదియు బ్రహ్మసూత్రము. దీని యర్థము-వైషమ్యనైర్ఘృణ్యే న- పక్షపాతము, దయారహిత త్వము ప్రసంగించవు, సాపేక్షత్వాత్- పలువిధములుగానుండు ఈ సృష్టి ఆయా జీవుల కర్మమునకు తగినట్లేయుండుటచే.**

**"న కర్మావిభాగాత్ ఇతి చేన్న, అనాదిత్వాదుపపద్యతే చాప్యుపలభ్యతే చ" ఇదియు బ్రహ్మసూత్రమే. 'సృష్టికి పూర్వము జీవులున్నచోగదా, వాటికి పూర్వకర్మముండుట' అని శంకించుకొని, దానికి సమాధానము చెప్పునపుడు 'జీవులు అనాది, వాటియొక్క కర్మప్రవాహమును అనాది' అనుదానిననుసరించియే సమాధానము చెప్పబడుచున్నది. సూత్రార్థము- అవిభాగాత్-(మొదట ఈశ్వరుడు ఒక్కడే యుండెను' అను శ్రుతివాక్యములు ఒంటరితనమును నిర్ధారించుటచే తెలియవచ్చు)విభజనములేకుండుటచే కర్మ న- పూర్వకర్మమనునదే లేదు, ఇతి చేత్- అని ఆక్షేపించినచో, న- ఆ ఆక్షేపము నిలువదు, అనాదిత్వాత్- (జీవులును వాటి కర్మప్రవాహమును)అనాదియైనవిగనుక, ఉపపద్యతే చ-(అట్లు అవి అనాదిగాయుండుటయు, వెనుకచెప్పబడిన ఒంటరితనము) ఉపపన్నమగును, ఉపలభ్యతే చ- (వాటి అనాదిత్వమును శ్రుతులయందు) చెప్పబడుచున్నది.**

**అకృతాభ్యాగమకృతవిప్రణాశప్రసంగశ్చ- 'అకృతాభ్యాగమ' అనుదానికి 'చేయబడనిది వచ్చుట' అనియర్థము. అనగా, 'హేతువులేకనే ఫలప్రాప్తి'. 'కృత విప్రణాశ' అనగా 'చేయబడినదాని నాశము' అనియర్థము. అనగా చేయబడిన**

**"న కర్మావిభాగాత్, ఇతి చేన్న, అనాదిత్వాత్, ఉపపద్యతే చాప్యుపలభ్యతే చ"( బ్ర.సూ. 2.1.35) ఇతి అకృతాభ్యాగమకృదవిప్రణాశ ప్రసంగశ్చ అనిత్యత్వేభిహితః। తథా ప్రకృతేరపి అనాదితా శ్రుతిభిః ప్రతిపాదితా।**

---

కారణమగుచున్నది? అనుటను ఉపపాదించునపుడు మీరు 'పరబ్రహ్మమే జీవునిగా పరిణమించుచున్నది; కనుకఅది దానికి కారణమైనది' అని చెప్పుచున్నారు. అట్లు చెప్పినచో 'నాత్మా' అనిఆరంభించు సూత్రమునకు విరుద్ధముగదా! "వైషమ్యనైర్ఘృణ్యే" అని ఆరంభమగు సూత్రమందును జీవుడనాదియైనవాడని చెప్పి, పూర్వకర్మానుగుణముగ ఈశ్వరుడు సృష్టి

---

కర్మల ఫలము నశించుట. జన్మాన్తరకర్మమునంగీకరించకపోయినచో ఈ రెండు దోషములును ప్రసంగించునని స్పష్టము.

ఈశ్వరునివద్ద వైషమ్యనైర్ఘృణ్యములు లేవనియు, 'మనకు లభించు ఫలములన్నింటికిని హేతువులున్నవి, మనచే చేయబడు కర్మమొక్కటియు నిష్ఫలముకాదు' అనియు చెప్పుటకు 'జీవులు అనాది, వాటి కర్మప్రవాహమును అనాదియే' అని అంగీకరించవలెను. అట్లు జీవులను అనాదియని ఒప్పుకొనినచో ఈశ్వరుడే జీవునిగా పరిణమించునని చెప్పుట సాధ్యముగాదు.

తథా ప్రకృతేరపి- ఈశ్వరుడు అచేతనముగా పరిణమించుచున్నాడని చెప్పినచో కలుగు దోషమును చెప్పుచున్నారు.

అజామేకాం...- ఈశ్రుతివాక్యము చిదచిద్వివేకమును చెప్పుచున్నది. అచేతనవస్తువును, చేతనవస్తువువలె అనాదియేనని ప్రకృతవిషయము. వాక్యార్థము- లోహిత శుక్లకృష్ణామ్- ఎరుపు, తెలుపు, నలుపుగానుండు (తేజస్, జలము, పృథివి ఈరంగులను కలిగియుండును). సరూపా బహ్వీః ప్రజాః సృజమానామ్- తనకు సమానమైనరూపమునుగల అనేకవిధభౌతికవస్తువులను సృష్టించు, అజామేకామ్- జన్మలేనిదొకదానిని, ఏకః అజః- జన్మలేని ఒక అజ్ఞాని, జుషమాణః- అదియే నేను అనుబుద్ధితో అనుభవించుచు, అనుశేతే- దానిని అనుసరించుచున్నాడు. అన్యః అజః-పుట్టుక లేని మరియొకజ్ఞాని, భుక్తభోగామేనాం జహాతి- స్వల్పకాలమనుభవించి తరువాత వైరాగ్యముగలవాడై దానిని



**"అజామేకాం లోహితశుక్లకృష్ణాం**
**బహ్వీః ప్రజాః సృజమానాం సరూపాః।**
**అజో హ్యేకో జుషమాణోనుశేతే।**

---

చేయుటచే, ఆతడు వీనియందు పక్షపాతము, దయావిహీనతలను చెప్పుట ఉపపన్నముకానేరదని నిర్ధారించబడుచున్నది. "న కర్మ' అని ఆరంభించు సూత్రమందును జీవుడు నిత్యుడుకాని పక్షమున వాడు తాను చేయు కార్యముల ఫలమును అనుభవించకనేపోవుటకును, తనచే చెయ్యబడని కార్యములఫలము ననుభవించుటయు ప్రసంగించునుగనుక, వానిని నిత్యుడనియే ఒప్పుకొనవలెనని ప్రతిపాదింపబడుచున్నది. ఇవియన్నియు,

---

త్యజించుచున్నాడు.

'అస్మాన్మాయీ...' ఈవాక్యము ప్రకృతియే మార్పుచెందునని చూపించుచున్నది. మాయీ- ప్రకృతిని ప్రేరేపించు పరమాత్మ, అస్మాన్ఏతద్విశ్వం సృజతే- ఆ ప్రకృతి సాధనముగా ప్రపంచమును సృష్టించుచున్నాడు. అన్యః- ఆ ఈశ్వరుని కంటె వేరైన జీవుడు, తస్మిన్ మాయయా సన్నిరుద్ధః- ఆ ప్రకృతిచేతనే బంధింపబడియున్నాడు(దానిచే మోహమును పొందుచున్నాడు.)

"మాయాం.." వెనుక చెప్పబడిన వాక్యమందుండు 'మాయా'శబ్దముచే ఏది చెప్పబడుచున్నది? దానిని ప్రేరేపించువాడెవడు? అనుదానిని ఈ వాక్యము వివరించుచున్నది. ప్రకృతిం- సత్వరజస్తమోగుణములుగల ప్రకృతితత్త్వమును మాయాం విద్యాత్- విచిత్రమైన సృష్టికి హేతువైనందున మాయ అని తెలుసుకొనుము. మాయినం- ఆ ప్రకృతిని ప్రేరేపించువానిని, మహేశ్వరం విద్యాత్- పరమాత్మయని తెలుసుకొనుము.

'గౌః....' అనాద్యన్తవతీ- ఆదియు అంతమును లేని(నిత్యమైన) గౌః - ప్రకృతి, జనిత్రీం- మొదట తేజస్, జలము, పృథివి రూపమైన సమష్టిసృష్టిని చేసి, భూతభావినీ- ప్రపంచరూపమైన వ్యష్టిసృష్టికి హేతువైనది. ఈవాక్యమందును ప్రకృతియే పరిణమించుచున్నదని చెప్పబడుచున్నది.

'ప్రకృతిం పురుషం...' ప్రకృతియు ఆత్మయు అనాదికాలముగా కలసియే యున్నవి'అని ఈవాక్యము చెప్పుచున్నది. ప్రకృతింపురుషం చ ఉభావపి- ఒకదాని

జహాత్యేనాం భుక్తభోగామజోన్యః॥" (శ్వే)

ఇతి ప్రకృతిపురుషయోరజత్వం దర్శితమ్।

"అస్మాన్మాయీ సృజతే విశ్వమేతత్
తస్మింశ్చాన్యో మాయయా సన్నిరుద్ధః।
మాయాం తు ప్రకృతిం విద్యాన్మాయినం తు మహేశ్వరమ్(శ్వే)

ఇతి ప్రకృతిరేవ స్వరూపేణ వికారాస్పదమితి చ దర్శయతి।

"గౌరనాద్యన్తవతీ సాజనిత్రీభూతభావినీ"(మన్త్రిక) ఇతి చ।

స్మృతిశ్చ భవతి;

'ప్రకృతిం పురుషంచైవ విద్ధ్యనాది ఉభావపి।

---

బ్రహ్మమే(జీవునిగా పరిణమించుచున్నదని మీరు చెప్పుట ఎట్లు కుదురును? అంతేకాక, మీరు పరబ్రహ్మమే ప్రకృతిగా పరిణమించుచున్నదని, కనుకనే అది దానికి కారణమగుచున్నదని చెప్పుచున్నారు. అదియును శ్రుతిస్మృతులకు

---

తోనొకటిచేరిన ప్రకృతిపురుషులిరువురిని, అనాది విద్ధి-అనాదియైనవని తెలుసుకొనుము. వికారాన్- సంసారబంధమునకు కారణమగు ఇచ్ఛ, ద్వేషము మొదలైన వికారములును, గుణాంశ్చ- మోక్షమునకు కారణమగు అమానిత్వము, మొదలైన గుణములును, ప్రకృతిసంభవాన్ విద్ధి-ప్రకృతినుండి పుట్టినవేనని తెలుసుకొనుము.

'భూమిః..' భూమి, జలము, అగ్ని. వాయువు, ఆకాశము అను పంచ భూతములుగను, మనస్సు మొదలైన ఇంద్రియములుగను, మహత్తుగను, అహంకారముగను ఇట్లు ఎనిమిదివిధములుగానున్న ప్రకృతి నన్నుచేరియున్నదని తెలుసుకొనుము. దీనిచే, 'అచేతనవస్తువైన ప్రకృతికంటె పరమాత్మ విలక్షణుడు' అని చెప్పబడుచున్నది.

'అపరేయం...' ఇయం మమాపరా ప్రకృతిః- వెనుక చెప్పబడిన ప్రకృతి నాయొక్క అప్రధానమైన అంశము. ఇతస్త్వన్యామ్-దీనికంటె విలక్షణమైన, జీవభూతామ్- జీవరూపమై, పరామ్- ప్రధానమైయుండు ప్రకృతిం- ప్రకృతిని, మే విద్ధి- నాదేనని తెలుసుకొనుము. యయా- ఈ జీవునిచే, ఇదం జగత్- ఈ అచేతనప్రకృతియంతయు, ధార్యతే- ధరింపబడుచున్నది.

(జీవభూతాం ప్రకృతిం' అని జీవుని, ప్రకృతియని వ్యవహరించుట ఉ



వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతిసంభవాన్॥ (భ.గీ. 13.19)

భూమిరాపోనలో వాయుం ఖం మనోబుద్ధిరేవచ।
అహంకారితీయం మేభిన్నా ప్రకృతిరష్టధా॥
అపరేయమిదస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్।
జీవభూతాం మహాబాహో యయేదం ధార్యతే జగత్(గీ. 7.4,5)

"ప్రకృతిం స్వామవష్టభ్య విసృజామి పునఃపునః"(గీ. 9-8)

---

విరుద్ధమే. శ్రుతిస్మృతులన్నియు ప్రకృతి అనాదియనిచెప్పుచున్నవి. 'అజామేకాం' ఇత్యాది శ్రుతి ప్రకృతి జీవుడు ఇవి రెండును పుట్టుక లేనివని చెప్పును.

---

చతమేనా? అని శంకించవచ్చును. ఇచ్చట ప్రకృతి అను పదమునకు విభూతి అని అర్థము చెప్పుకొనవలెను. ప్రకృతి పురుషుడు వీరి చేర్తిచే కలుగు ప్రపంచమంతయు భగవానుని విభూతులేగదా!)

"ప్రకృతిం స్వాం.." స్వామ్-నాదైన, ప్రకృతిం-విచిత్రపరిణామాస్పద ప్రకృతిని, అవష్టభ్య- ఎనిమిదివిధములుగా పరిణమింపించి, పునఃపునః విసృజామి- ఆయా కాలములందు సృష్టించుదును.

"మయా.." అధ్యక్షేణ- సత్యసంకల్పుడనైన నాచే సంకల్పించబడి ప్రకృతిః- ఈ ప్రకృతి, సచరాచరం సూయతే- చరాచరములతోనున్నఈ జగత్తును సృష్టించుచున్నది.

ఈశ్లోకములో మొదటిశ్లోకము ప్రకృతిపురుషుల అనాదిత్వమును, మిగిలినశ్లోకములు ప్రకృతికి పరిణామశీలతను చెప్పునని తెలుసుకొనవలెను.

ఏవం చ- ఇట్లు బ్రహ్మమే జీవునిగను, ప్రకృతిగను పరిణమించున'ను పక్షమును దూషించి, ఇక తన సమాధానమును చెప్పుచున్నారు. 'ప్రకృతి', జీవుడు, ఈ శబ్దములచే వాటికి ఆత్మగానుండు పరమాత్మయే చెప్పబడుటచే, ప్రకృతిపురుషులను జగత్తనిచెప్పుటలో ఈశ్వరునికే ఉపాదానకారణత్వము చెప్పబడినదని తాత్పర్యము.

తద్వికారాణామపి- ప్రకృతి పురుషుడు ఈ ఇద్దరికిమాత్రము ఈశ్వరుడు ఆత్మ అని కాదు. వీరివికారమైన జగత్తంతటికిని అతడు ఆత్మయే. కనుక కార్యమైన జగత్తు ఆతడే అని చెప్పబడినది.

"వ్యక్తం..."- కారణతత్త్వము పరమాత్మ, కార్యమంతయు పరమాత్మయేనని ఈ వాక్యము వివరించుచున్నది.

**"మయాధ్యక్షేణ ప్రకృతిః సూయతే స చరాచరమ్"(గీ.9-10)**

**ఇత్యాదికా। ఏవం చ ప్రకృతేరపి ఈశ్వరశరీరత్వాత్ ప్రకృతిశబ్దస్తదాత్మభూత స్యేశ్వరస్య తత్ప్రకారసంస్థితస్య వాచకః, పురుషశబ్దోఽపి తదాత్మభూతస్యేశ్వరస్య తత్ప్రకారసంస్థితస్య వాచకః। అతస్తద్వికారాణామపి తథైవేశ్వర ఆత్మా; తదాహ**

**" వ్యక్తం విష్ణుస్తథావ్యక్తం పురుషః కాల ఏవ చ।**

'అస్మాత్' ఇత్యాది శ్రుతియు 'మాయాం' ఇత్యాదిశ్రుతియు ప్రకృతిమాత్రమే స్వరూపపరిణామము పొందగలదని వివరించుచున్నది. 'గౌః' ఇత్యాదిశ్రుతి యును అట్లే. ప్రకృతింపురుషం అనియు భూమిఅనియు 'ప్రకృతిం స్వాం' అనియు 'మయా'అనియు ఆరంభించు భగవద్గీతావాక్యములు కూడ దానినే బలపరుచుచున్నవి. (మేము చెప్పినదానిలో ఇట్టి అనుపపత్తి ఏదియు లేదు)

**అతః-** ఇట్లు చెప్పుపక్షమునెట్టి విరోధమును లేదని చెప్పుచున్నారు. 'బ్రహ్మము దోషములు లేనిది, దానికి వికారము లేదు,అదియే జదుపాదాన కారణము' అని చెప్పు శ్రుతివాక్యములన్నియు ఒకదానితో నొకటి విరోధించక సమన్వితములైనవని చెప్పుచున్నారు.

**కారణావస్థఈశ్వరః, కార్యావస్థోఽపి న ఏవ-** చిదచిద్విశిష్టుడైన ఈశ్వరుడు కారణము, అట్లు విశిష్టునిగానుండు ఈశ్వరుడు కారణము, అట్లు విశిష్టునిగానుండు ఈశ్వరుడే కార్యమ'న్నచో, కార్యము కారణము రెండును వేర్వేరని చెప్పబడినదిగదా! అదియే ఇచ్చట వివక్షితము.

**సర్వశ్రుత్యవిరోధః-** ఈశ్వరుడు జగత్తుకు ఉపాదానకారణమని అంగీకరించిననే 'ఈశ్వరుడు నిర్వికారుడు' అని చెప్పు శ్రుతులు విరోధించునని పించును. ఈశ్వరుడు నిర్వికారుడు అనిచెప్పు శ్రుతిని అంగీకరించినచో , అతడు ఉపాదానకారణము అనిచెప్పు శ్రుతి విరోధించినట్లు తోచును. ఇప్పుడు, ఉపా దానత్వశ్రుతి విశిష్టబ్రహ్మవిషయము నిర్వికారత్వశ్రుతి విశేష్యాంశమాత్రవిషయము అని వెనుకవివరించినట్లు మేము ఒప్పుకొనుపక్షమున ఎట్టి విరోధమును రానేరదని స్పష్టము.

**తదేవమ్-** ఇచ్చట మరియొక శంకానివృత్తి చేయబడుచున్నది. అదేమ నగా - చిదచిద్విశిష్టమైన బ్రహ్మము నిత్యముగనుక దానికి సృష్టిప్రళయములు

---



**స ఏవ క్షోభకో బ్రహ్మన్ క్షోభ్యశ్చ పరమేశ్వరః॥"(వి.పు.)**

**ఇతి। అతః ప్రకృతిప్రకారసంస్థితే పరమాత్మని ప్రకారభూతప్రకృత్యంశే వికారః ప్రకార్యంశే చావికారః। ఏవమేవ జీవప్రకారసంస్థితే పరమాత్మని ప్రకారభూత జీవాంశే సర్వే చాపురుషార్థాః, ప్రకార్యంశో, నియంతా నిరవద్యః సకల కల్యాణ గుణాకరః సత్యసంకల్ప ఏవ।**

**తథా చ సతి, 'కారణావస్థ ఈశ్వర ఏవ, తదుపాదానక జగత్ కార్యావస్థోఽపి స ఏవ ఇతి కార్యకారణయోరనన్యత్వం, సర్వశ్రుత్యవిరోధశ్చ**

ఎందుకనగా, ఈశ్వరునికి ప్రకృతియు శరీరము, జీవుడును శరీరమేగనుక ప్రకృతిశబ్దము, జీవశబ్దము ఇవిరెండును ఆ ప్రకృతి, జీవుడు ఈరెంటిని ప్రకారముగా గలదై వాటివాటికి ఆత్మగానుండు ఈశ్వరునే చెప్పును. కనుక 'వ్యక్తమ్' ఇత్యాది పురాణ వాక్యములు చెప్పినట్లే ఆ ప్రకృతియు, జీవుడును కలసి ఏర్పడు ప్రపంచమునకును ఆ ఈశ్వరుడే ఆత్మ. కనుక, ప్రకృతిని ప్రకారముగాగల పరమాత్మకు ప్రకారమైయుండు ప్రకృతిమాత్రము మార్పును పొందుచున్నది. ప్రకారిగానున్న పరమాత్మ ఎట్టిమార్పును పొందదు. అట్లే జీవుని ప్రకారముగాగల పరమాత్మకు ప్రకారమైయున్న జీవునికి మాత్రము

ఎట్లు సంభవించుననియే. ద్రవ్యము నిత్యముగానున్నను, అవస్థాభేదముచే సృష్టిప్రళయములు ఉపపన్నములగును అని సమాధానము,

**సూక్ష్మదశా-** చేతనవస్తువులు, అచేతనవస్తువులు అను ఈ రెండును సృష్టికి పూర్వము నామరూపములు లేనివైయుండును. అప్పుడు చేతనవస్తువు లన్నియు అచేతనవస్తుప్రాయములుగనే తోచును. అట్లుండు అవస్థను సూక్ష్మావస్థ అని చెప్పుదురు. **తదాపత్తిః- తస్యా ఆపత్తిః-** అనగా ఆ సూక్ష్మదశయొక్క ఆపత్తి అని చెప్పబడెను.

**ప్రధానపుంసోః-** ఈ శ్లోకము వస్తుస్వరూపము నిత్యముగానున్నను, అవస్థాభేదముచే వాటికి కారణత్వము, కార్యత్వము ఉపపన్నమగుననుటకు ప్రమాణముగా నిచ్చట చెప్పబడుచున్న 'అజయోః'(జన్మలేనివి) అనుటచే వాటి నిత్యత్వము తెలియుచున్నది. 'కార్యభూతయోః' అనుటచే అవస్థాభేదముండునని చెప్పబడుచున్నది.

**తస్మాత్-** ఇట్లు, కారణము, కార్యము రెండునువేరుకాదనినచో, అప్పుడు

**భవతి। తదేవం నామరూపవిభాగానర్హసూక్ష్మదశాపన్నప్రకృతిపురుషశరీరం బ్రహ్మ కారణావస్థం, జగతస్తదాపత్తిరేవ చ ప్రలయః; నామరూపవిభాగవిభక్త స్థూలచిదచిద్వస్తుశరీరం బ్రహ్మ కార్యావస్థమ్, బ్రహ్మణస్తథావిధస్థూలభావ ఏవ జగతః సృష్టిరిత్యుచ్యతే। యథోక్తం భగవతా పరాశరేణ–**

---

అపురుషార్థసంబంధ మేర్పడుచున్నది. ప్రకారిగానుండు పరమాత్మ సకలవస్తువులను నియమించుచు స్వయముగ ఎట్టి దోషములేనివాడై, సకల కల్యాణగుణములకును స్థానమై సత్యసంకల్పుడై యుండును.

తథా చ సతి... ఇత్యుక్తం భవతి- ఇట్లు ప్రకృతిని, జీవుని, ప్రకారముగా గల ఈశ్వరుడు జగత్తుకు కారణముగను, ఆ ఈశ్వరుడే వాటిని ప్రకారముగా గలిగి జగత్తనెడి కార్యమైయున్నాడని ఒప్పుకొనిననే కారణము, కార్యము ఒకటే అని చెప్పుట ఉపపన్నమగును, శ్రుతివిరోధములును ఉండవు. (జగత్తు యొక్కసృష్టిప్రళయములును ఉపపన్నములగును). 'ప్రకృతి

---

**కార్యమునుచెప్పు శబ్దములన్నియు ఆకార్యముద్వారా కారణమునే ముఖ్యముగా చెప్పవలెనుగదా! ఒకశబ్దము ఏ అర్థములో ముగియుచున్నదో దానిని ముఖ్యార్థమని చెప్పుదురు. అన్ని శబ్దములును భగవానునియందే ముగుయును గనుక అతడే వాటికి ముఖ్యార్థమగుచున్నాడు. (205)**

**ఆత్మశరీరభావః– 'ఈశ్వరుడే ఆత్మ, ఇతరచేతనాచేతనములన్నియు ఆయనకు శరీరము' అని మా అసాధారణమైన సిద్ధాంతము. "లోకమున శరీర మని చెప్పబడు పదార్థము ఇంద్రియములకు స్థానముగను, చలనాదిచేష్టలకు ఆశ్రయముగను కనబడుచున్నది. అట్లు ఈ చేతనాచేతనములు ఈశ్వరునికి ఇంద్రియాశ్రయముగను, చేష్టాశ్రయముగను ఉన్నచోగదా మనము వాటిని ఈశ్వరుని శరీరమని చెప్పవచ్చును! అవియట్లు లేకపోయినచో వాటిని శరీరమనిఎట్లు చెప్పగలము?" అని ఒక ఆక్షేపమును శంకించుకొని దానికి సమాధానమును చెప్పుచున్నారు. 'చేష్టలు, ఇంద్రియములు– వీటికి ఆశ్రయమై యుండునది శరీరము' అని శరీరలక్షణము చెప్పుట దోషదుష్టము. 'ఏద్రవ్యము తనసత్తయున్నంతకాలమును వేరొకదానిచే ధరింపబడుచు, నియమింపబడుచు, శేషమైయుండునో ఆద్రవ్యమే శరీరము, రెండవది దానికి ఆత్మ' అను లక్షణమే నిర్దుష్టమైనదని మన ఆచార్యులు నిర్వహించుచున్నారు. అంతేకాక, ఇట్టి లక్షణమును అంగీకరించనిచో, "యస్యాత్మా**



**"ప్రధానపుంసో రజయోః కారణం కార్యభూతయోః" ఇతి। తస్మాదీశ్వరప్రకారభూతసర్వావస్థప్రకృతిపురుషవాచిన శ్శబ్దాః తత్ప్రకారవిశిష్టతయావస్థితే పరమాత్మని ముఖ్యతయా వర్తన్తే, జీవాత్మవాచిదేవమనుష్యాదిప్రకృతి పరిణామవిశేషాణాం జీవాత్మప్రకారతయైవ పదార్థత్వాత్ ప్రకారిణి జీవాత్మని ముఖ్యతయా వర్తన్తే। తస్మాత్ సర్వస్య చిదచిద్వస్తునః పరమాత్మశరీరతయా**

---

జీవుడు ఈరెండిం టికిని ఇది ఈ వస్తువుకుపేరు, ఇది ఈవస్తువునకురూపము అని విశేషించి చెప్పసాధ్యముకాని సూక్ష్మదశయు, ఇది దీనికి పేరు, ఇది దీనిరూపము అని వివేచనముచేసి చెప్పగలిగిన ఒక స్థూలదశయు, ఇట్లు రెండు దశలుండును అవి మొదటిదశలో ఈశ్వరునికి శరీరమగునపుడు ఈశ్వరుని కారణావస్థలో నుండు బ్రహ్మమనియు, రెండవ దశలో ఈశ్వరునికి శరీరమైనపుడు కార్యావస్థ లోని బ్రహ్మమనియు చెప్పుచున్నాము.అవి సూక్ష్మదశను పొందుటయే జగత్తు యొక్క ప్రళయము,అవి స్థూలదశను పొందినచో జగత్సృష్టి' అనియే ఉప పత్తి. పరాశరమహర్షియు ఇట్లే చెప్పియున్నారు. (ప్రధానము, పురుషుడు రెండును జన్మలేనివే. అవియే కార్యావస్థలోనుండు (ప్రధానపురుషులకు కారణములు) కనుక, ప్రకృతిపురుషులను చెప్పు శబ్దములన్నియు ఆ ప్రకృతి పురుషులు ఏ అవస్థలోనున్నను, పరమాత్మనే ముఖ్యముగా చెప్పును. ప్రకారమై యున్న వాటినిచెప్పు శబ్దములన్నియు ఆ ప్రకారముతోనుండు ప్రకారినే ముఖ్యముగా

---

**శరీరం", 'యస్య పృథివీ శరీరమ్' ఇత్యాదిశ్రుతివాక్యములలో కనబడు శరీరశబ్దమునకు ముఖ్యార్థమును పరిత్యజించి లక్షణను కల్పించవలసివచ్చును. అది స్వరసముకాదుగదా!**

**పృథక్సిద్ధ్యనర్హా– ఆత్మ శరీరమునకు ధారణ నియమనాదులను ఆ శరీర మున్నంతకాలము చేయునని ఈ పదము చూపుచున్నది. కనుక స్వల్పకాలము మాత్రము ఆధేయమై, నియామ్యమై శేషమైయుండు గృహక్షేత్రాదులు యజమానికి శరీరముకాలేవు. ఆత్మశరీరమును ధరించుచున్నపుడు చెప్పబడుధారణము, గిన్నె నేతిని ధరించుటవంటిదికాదు, ఒక వ్యాప్యవస్తువులో ఒక వ్యాపకవస్తువు ప్రవేశించి అట్టి వ్యాప్తిచే కలుగు ధారణమునే చెప్పుచున్నది.**

**శేషశేషిభావః– ఏవస్తువుయొక్క సత్తాస్థితిప్రవృత్తులన్నియు వేరొక**

**తత్ప్రకారత్వాత్ పరమాత్మని ముఖ్యతయా వర్తన్తే సర్వేతద్వాచకాః శబ్దాః। అయమేవ చాత్మశరీరభావః-పృథక్సిద్ధ్యనర్హాధారాధేయభావో నియన్తృ నియామ్యభావః శేషశేషిభావశ్చ। సర్వాత్మనా, ఆధారతయా నియన్తృతయా శేషితయా చ ఆప్నోతీతి 'ఆత్మా', సర్వాత్మనా ఆధేయతయా, నియామ్య-**

చెప్పుచున్నవిగదా! ఈ నియమమును మనము జీవాత్మవిషయ మందు చూడవచ్చు. జీవాత్మలను చెప్పు వాటి శరీరములైన దేవ,మనుష్య,రూప ప్రకృతిపరిణామములన్నియు ప్రకారములు, జీవాత్మ ప్రకారి. ఈకారణముచేత ప్రకారముగానుండు దేవమనుష్యరూపములను చెప్పు శబ్దములన్నియు ప్రకారిగానుండు జీవాత్మనే ముఖ్యముగా చెప్పును. అట్లే సకలచేతనాచేతన

వస్త్వతిశయమునకే యున్నవో, ఆ వస్తువును శేషమనియు, రెండవవస్తువును శేషియనియు చెప్పుదురు. వస్త్రభూషణాదులు మన దేహమునకు శేషభూతములు. రథపు ఇరుసు రథమునకు శేషభూతము. ఇట్లే చేతనాచేతనవస్తువులన్నియు ఈశ్వరునికి శేషభూతములని ఇచ్చట చెప్పబడుచున్నది. అచేతనములు మాత్రమే ఇట్లు శేషములుగానుండదగినవి అను నియమము లేదు. అచేతనములవలెనే చేతనములుకూడ, పరార్థములేనని భావము. మనము ఉండుట, అనుభవించుట మనయొక్క అతిశయము కొరకేగదా! అని ఒక శంకరావచ్చును. "లేదు, మన అతిశయము దాని ఆశయముకాదు, ఈశ్వరుని తృప్తియే అన్నింటికిని పర్యవసానము. దీనినిగురించి ముందు ముందు వివరించబడును.

సర్వాత్మనా- దీనికి ఈద్రవ్యముఉండు కాలమంతయు' అనియర్థము.

ఆప్నోతీతి ఆత్మా- ఈ అవయవార్థము వెనుక చెప్పబడిన శరీరశరీరి లక్షణమును చూపుచున్నది.

ఆకారః శరీర ఇతి చ- గోవుకు గోత్వమను జాతియు, జలమునకు శైత్యమను గుణమును అపృథక్సిద్ధప్రకారములుగనుక 'ఆకారములు' అని చెప్పబడును. అదే విధముగ, శరీరమును శరీరికి ఆకారమని చెప్పవచ్చును. కాని, ఈశరీరము అపృథక్సిద్ధ ప్రకారమైయుండుటతో జాతి గుణములు లేకనే ద్రవ్యముగానుండుటచే దీనికి శరీరమనియు వ్యవహారము కలుగుచున్నది.అనగా ఏది అపృథక్సిద్ధప్రకారముగను, ద్రవ్యముగనున్నదో అది శరీరమని చెప్పబడినది.

ఏవమేవ హి- వెనుక చెప్పబడిన శరీరలక్షణమునకు ఈ వాక్యమందు



**తయా, శేషతయా చ అపృథక్సిద్ధప్రకారత్వాత్ 'ఆకారః' 'శరీరమ్'। ఏవమేవ హి జీవాత్మనః స్వశరీరసంబంధః। ఏవమేవ పరమాత్మనః సర్వశరీరత్వేన**

వస్తువులును పరమాత్మకు శరీరమైయుండి ప్రకారములైనందున ఆ చేతనా చేతనవస్తువులను చెప్పు శబ్దములన్నియు పరమాత్మయందే ముఖ్యముగా వర్తించుచున్నవి. ఇదియే శరీరాత్మభావము. ఒకద్రవ్యము మరొకద్రవ్యముచే ఎప్పుడును ధరింపబడినదై ఎల్లప్పుడును నియమింపబడుచు, ఆ వేరు ద్రవ్యమునకు శేషముగానుండునో, ఆద్రవ్యమును శరీరమనియు, వేరొక దానిని ఆత్మయనియు చెప్పుదురు. ఆత్మశబ్దముయొక్క వ్యుత్పత్త్యర్థము దీనినే చెప్పుచున్నది. పొందుచున్నది (ఆప్నోతి) గనుక ఆత్మ. అనగా ఆ ద్రవ్యము ఉ

వ్యాప్తి కనబడుచున్నది.

ఏవమేవ- ఇట్లు జగత్తుకును బ్రహ్మమునకును శరీరశరీరిభావముం డుటచే జగత్తులోనున్న వస్తువులను చెప్పు సమస్తశబ్దములును బ్రహ్మపర్యన్తము ముఖ్యమైన అర్థమున్నవిగా యగుచున్నవి. ఇంతవరకును బ్రహ్మమునకు సర్వశబ్ద వాచ్యత్వము స్థాపించబడినది. ఇక దీనికి శ్రుతిస్మృతిప్రమాణములను చెప్పుచున్నారు.

"సర్వే వేదా యత్పదమామనన్తి" - అన్ని వేదములును ఏ ప్రాప్య వస్తువును ప్రతిపాదించుచున్నవో, 'పద్యత ఇతి పదమ్' అను వ్యుత్పత్తిచే 'ప్రాప్యమ్' (అనగా, మనచే పొందదగిన వస్తువు) అను అర్థము లభించుచున్నది. 'సర్వే వేదా యత్రైకం భవన్తి" - అన్ని వేదములచేతను, బ్రహ్మమొక్కటియే ప్రధానముగా ప్రతిపాదింపబడుటచేత అన్నివేదములును ఒకేవాక్యమగుచున్నవని చెప్పవచ్చును. (అనగా ఒకే అర్థమును చెప్పుచున్నవని చెప్పవచ్చును)

"ఏకో దేవః..." ఈ శ్రుతివాక్యము 'బ్రహ్మము సర్వశబ్దవాచ్యము' అనుటకు కావలసిన హేతువును ప్రతిపాదించుచున్నది. దీని యర్థము 'ఒకే ఈశ్వరుడు అనేకవిధమైన దేవమనుష్యాదులకు అంతర్యామిగానుండి వాటన్నిటికిని ఆత్మగానున్నాడు. అట్లు ఉన్నవానిని ఆ దేవమనుష్యాదుల ఇంద్రియములు తెలుసుకొనుట లేదు" అని.

"నతాః స్మ..." 'ఏ వస్తువులో సమస్తశబ్దములు శాశ్వతమైన స్థానమును పొందుచున్నవో, ఆ వస్తువునకు ప్రణామమును చేయుచున్నాము" 'ప్రతిష్ఠ'

సర్వశబ్దవాచ్యత్వమ్। తదాహ శ్రుతిగణః-

"సర్వే వేదా యత్పదమామనన్తి। సర్వే వేదాయత్రైకం భవన్తి"

ఇతి । తస్యైకస్య వాచ్యత్వాదేకార్థవాచినో భవన్తీత్యర్థః।

"ఏకో దేవో బహుధా సన్నివిష్టః"

---

న్నంతవరకును దానిని ఇది ఆధారముగను, నియంతగను, శేషిగను పొందుచుండుటచే ఇది ఆత్మయగుచున్నది. అట్లే ఆ ద్రవ్యమును తానున్నంత వరకును వేరొకదానిచే ధరింపబడునదియు, నియమింపబడునదియు, ఆ వేరుద్రవ్యమునకు శేషముగను ఉండుచు ఆ వేరుద్రవ్యమును వదలి వేరుగాఉండలేని ప్రకారమై ఉండుటచే అది ఆకారమనియు శరీరమనియు చెప్పబడుచున్నది. జీవాత్మకును తన శరీరమునకును ఉన్న సంబంధము ఇటువంటిదే. సమస్తవస్తువులను శరీరముగా గల పరమాత్మకును సమస్త

---

అనుపదమునకు పర్యవసానము, చివర అని అర్థము. ఎవడు సర్వశబ్దవాచ్యుడో అతనిని నమస్కరించుచున్నాము అని తాత్పర్యము.

"కార్యాణాం..."- 'జగత్తులో తెలియబడు సమస్తకార్యములైన వస్తువులకును కారణమైయుండి ఏది సర్వశబ్దములకును ప్రధానమైన వాచ్యమగుచున్నదో'. కార్యములన్నిటికిని కారణమైయున్నది, సమస్తశబ్దములకును వాచ్యమగుటకు హేతువు.

"వేదైశ్చ సర్వైరహమేవ వేద్యః"- అన్ని వేదములచేతను తెలియబడదగినవాడిని నేనే'. అన్ని వేదములును ఈశ్వరునే ప్రతిపాదించుచున్నవని తాత్పర్యము.

ఈ శ్రుతివాక్యములన్నియు ఈశ్వరుడు శరీరములతోకలసియుండు ఆత్మలను తన శరీరముగా కలిగి, వాటన్నింటికిని అన్తర్యామిగా ఉన్నాడు అను అర్థమును చెప్పుచున్నవి. అట్లు జీవశరీరకునిగానే ఈశ్వరుడు అన్నింటియందును అంతర్యామిగా అనుప్రవేశించుచున్నాడనుటకు ప్రమాణము "హన్తాహమ్" ఇత్యాది శ్రుతివాక్యము.

అనేన జీవేనాత్మనా అనగా జీవుని శరీరముగాగల నాచే అని అర్థము.

"ప్రశాసితారం..." ఇచ్చట ప్రశాసితా అను పదమునకు సమస్తములోను అంతర్యామిగా ప్రవేశించి నియమనము చేయుచున్న అని అర్థము. ఈ అర్థము



"సహైవ సన్తం న విజానన్తి దేవాః"

ఇత్యాది। దేవాః- ఇంద్రియాణి । దేవమనుష్యాదీనామన్తర్యామితయా ఆత్మత్వేన నివిశ్య సహైవ సన్తం తేషామింద్రియాణి మనఃపర్యన్తాని న విజానన్తీత్యర్థః । తథా చ పౌరాణికాని వచాంసి,

నతాః స్మః సర్వవచసాం ప్రతిష్ఠా యత్ర శాశ్వతీ"

చాఖ్యే హి వచసః ప్రతిష్ఠా ।

"కార్యాణాం కారణం పూర్వం వచసాం వాచ్యముక్తమ్"

---

శబ్దములచేతను ముఖ్యముగా చెప్పబడు స్వభావము ఇట్లే సంబంధించుచున్నది. దీనినే అనేకశ్రుతులు చెప్పుచున్నవి. మొదట సర్వే వేదాః' ఇత్యాది శ్రుతివాక్యము దీనికి ప్రమాణము. ఈవాక్యములోనున్న "సర్వే వేదా యత్రైకం భవంతి" అనుదాని యర్థము ఏమనగా- చెప్పదగిన వస్తువు ఒక్కటిగనేయుండుటచే అన్ని వేదములును ఒకే అర్థమును చెప్పుచున్నవి' అనియే. "ఏకో దేవః" ఇత్యాది శ్రుతియు, 'సర్వ శబ్దములచేతను ఈశ్వరుడు ఒక్కడే చెప్పబడుచున్నాడు' అనుటకు కారణమును ప్రతిపాదించుచున్నది. ఇందు 'దేవాః' అను పదములనకు ఇంద్రియములు' అని యర్థము. అంతటికిని అంతర్యామిగా నుండి, సర్వమును ప్రకారముగాగలదియు వాటితోకలసియుండు ఈశ్వరుని, ఆ సర్వవస్తువులయొక్క ఇంద్రియము

---

ఎట్లు వచ్చినదనగా, మరియొక శ్రుతిలో "అన్తః ప్రవిష్టః శాస్తా జనానాం' అని ఈశ్వరుని ప్రశాసనమంతయులోపల ప్రవేశించిచేయబడుచున్నదని చెప్పబడినదిగదా! 'అణీయసామణీయాంసమ్' 'సూక్ష్మమైయుండు ఆత్మలకంటెను ఈశ్వరుడు ఇంకను సూక్ష్మమైనవాడు'. ఇది ఆయన లోపలప్రవేశించి ప్రశాసనము చేయుటకు హేతువు. ఈ శ్లోకముచేత ఈశ్వరుని సర్వశబ్దవాచ్యత్వమునకు హేతువు చెప్పబడినది.

ఈ శ్లోకములో కనబడు 'రుక్మాభం' అనుదానికి 'సూర్యునితో సమానమైనవర్ణముగలవాడ'ని వ్యాఖ్యానించబడినది. ఇది "యదా పశ్యః పశ్యతే రుక్మవర్ణమాదిత్యవర్ణంతమసఃపరస్తాత్'అనుశ్రుతిలో చెప్పబడిన దానిననుసరించి

**"వేదైశ్య సర్వైరహమేవ వేద్యః"**

**ఇత్యాదీని సర్వాణి హి వచాంసి శరీరాత్మవిశిష్టమన్తర్యామిణమేవాచక్షతే; 'హన్తాహం తిస్రో దేవతా అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి" ఇతి హి శ్రుతిః। తథా చ మానవం వచః,**

**"ప్రశాసితారం సర్వేషామణీయాంసమణీయసామ్।**
**రుక్మాభం స్వప్నధీగమ్యం విద్యాత్తు పురుషం పరమ్॥"**

---

లన్నియు మనస్సుతోకూడ తెలుసుకొనుట లేదు' అని ఈ శ్రుతివాక్యమునకు అర్థము. పురాణవచనములును అట్లే చెప్పుచున్నవి. "నతాః స్మ" ఇత్యాది వాక్యము వాటిలో నొకటి. (సకలవాక్యములకును ఎందులో ప్రతిష్ఠయో అనగా సకలవాక్యములచేతను ఏది చెప్పబడుచున్నదో అని యర్థము) వాక్యము లన్నియు వాచ్యమైన అర్థమునే ప్రతిష్ఠగా గలవిగదా! ఇట్లే "కార్యాణామ్" ఇత్యాదివాక్యమును వేదైశ్చ" ఇత్యాది వాక్యమును ఇంకను ఇటువంటి ఇతర వాక్యములును, శరీరములతోనున్న ఆత్మలను ప్రకారముగాగల

---

**యున్నది. 'య ఏషోన్తరాదిత్యే హిరణ్మయః పురుషో దృశ్యతే"అను శ్రుతిలో సూర్యమండలములో స్వర్ణమయునిగా ఈశ్వరుడు కనబడుచున్నాడు అని చెప్పబడి యున్నది. ఈ రెండుశ్రుతులనుగమనించినచో ఈశ్వరుడు దురాధర్షమైన ఔజ్జ్వల్య ముతోనుండి స్వర్ణమువలె అతిభోగ్యమైన వర్ణముతోనున్నాడని తెలియుచున్నది. కాని ఈశ్వరునికి వర్షాకాలపు కారుమేఘముతో సామ్యము చెప్పబడుచున్నదే! అది ఎట్లు' అని ప్రశ్నించవచ్చును. 'ఆ నీలమేఘవర్ణమునకే ఒక కారణవిశేషముచే స్వర్ణవర్ణత్వము ఉపపన్నమవవచ్చును' అని పెద్దలనిర్వాహము. అట్లుండుటచే భగవానుని విగ్రహము లేతసూర్యకాంతిచే ఆవరింపబడినమరకతపర్వతమువలె ఉన్నదని ఆ పెద్దలు వర్ణించియున్నారు. శ్రీమద్రామాయణమందు 'కచ్చిన్న తద్ధేమసమానవర్ణం తస్యాననమ్' అని నీలమేఘశ్యామలుడైన శ్రీరామునితిరుమేని స్వర్ణసమానవర్ణమని చెప్పబడినది. (212)**

**"ఏనమేకే.." 'కొన్ని వేదములు ఈశ్వరుని శాశ్వతబ్రహ్మమని చెప్పునట్లు మరికొన్ని వేదములు ఇతనిని అగ్ని అనియు, మరికొన్ని మరుత్తులనియు, మరికొన్ని బ్రహ్మయనియు, ఇంకొన్ని ఇంద్రుడనియు ప్రాణమనియుచెప్పును. ఈశ్వరుడు**



**ప్రశాసితారం- అన్తఃప్రవిశ్య అన్తర్యామితయా సర్వేషాం నియన్తారమ్। అణీయాంసః- ఆత్మానః, కృత్స్నస్య అచేతనస్య వ్యాపకతయా సూక్ష్మభూతాస్తే; తేషామపి వ్యాపకత్వాత్తేభ్యోపి సూక్ష్మతర ఇత్యర్థః। రుక్మాభః- ఆదిత్యవర్ణః। స్వప్నధీగమ్యః- స్వప్నకల్పబుద్ధిప్రాప్యః; విశదతమప్రత్యక్షతాపన్నానుధ్యానైక**

---

అంతర్యామినే చెప్పుచున్నవి. "హన్తాహమ్' ఇత్యాదిశ్రుతి, బ్రహ్మము జీవశరీరకముగనే అనుప్రవేశమునకు దేవాది విచిత్రసృష్టిని, వాటి నామధేయములను చేయుచున్నదని చెప్పుచున్నది గదా!

మనుస్మృతియు, "ప్రశాసితారం" ఇత్యాదిశ్లోకముచే బ్రహ్మమునకు సర్వశబ్దవాచ్యత్వమును సాధించు హేతువునే చెప్పుచున్నది. 'ప్రశాసితారం' అనగా- 'లోపల ప్రవేశించి అంతర్యామిగానుండి సమస్తమును నియమించు వాడు' అని అర్థము. 'అణీయసామ్' అను పదములోనున్న అణీయస్ శబ్దము చేత ఆత్మలు చెప్పబడుచున్నవి. ఆత్మలు సమస్యమైన అచేతనవస్తువులను

---

**సర్వశబ్దవాచ్యుడుగనుక అగ్న్యాదిశబ్దములును శాశ్వతబ్రహ్మశబ్దము వలె ఆ ఈశ్వరునే చెప్పుచున్నవని ఈ శ్లోకమునకు భావము. కనుక ఈ శ్లోకమును సర్వశబ్దవాచ్యత్వమునే వివరించుచున్నది. ఇందులోనున్న ఏకే అను పదమునకు కొన్ని వేదములు అని అర్థము చెప్పవలెను.**

**"యే యజన్తి..." ఇది దక్షవచనము. ఇదియు సర్వశబ్దవాచ్యపరమైన శ్లోకము.వెనుకటి శ్లోకమున అగ్న్యాదిశబ్దములవలె ఈ శ్లోకమున పితృ,దేవ, శబ్దములు ఈశ్వరునే చెప్పుచున్నవి. శబ్దములలో కొన్ని బ్రహ్మము మొదలైన శబ్దమువలె నిరతిశయమహత్త్వము మొదలైన గుణములనుగల ఈశ్వరుని అద్వారకముగానే చెప్పుచున్నవి. అగ్ని. పితృ వంటి ఇతరశబ్దములు ఆ బ్రహ్మమునే సద్వారకముగా చెప్పుచున్నవి. ఈ కారణముచేత సకలశబ్దములును ఈశ్వరునే చెప్పుచున్నవియని వేదాంతులు నిర్వహించుచున్నారు.**

**పూర్వము సంగ్రహముగా చెప్పబడిన స్వపక్షమును ఇప్పుడు విస్తరించి చెప్పనారంభించి, ఇంతవరకును భేదశ్రుతి, అభేదశ్రుతి, ఘటకశ్రుతి వీటి అర్థమును ఉపపాదించిరి. ఇక భగవానుని పొందుటకు కావలసిన ఉపాయమును చెప్పు శ్రుతివాక్యములు మొదలైనవాటిని నిరూపించబోవుచు మొదట ఆ ఉపాయపరవాక్యముల తాత్పర్యమును వివరించుచున్నారు. ఇచ్చట మిథ్యావాదులు ఒక ఆక్షేపమును**

**లభ్య ఇత్యర్థః।**

**"ఏనమేకే వదన్త్యగ్నిం మరుతోऽన్యే ప్రజాపతిమ్।**
**ఇంద్రమేకే పరే ప్రాణమపరే బ్రహ్మ శాశ్వతః॥"**

**ఇతి। ఏకే- ఏకే వేదా ఇత్యర్థః। ఉక్తరీత్యా పరస్యైవ బ్రహ్మణః సర్వస్య ప్రశాసితృత్వేన సర్వాన్తరాత్మతయా ప్రవిశ్యావస్థితత్వాత్ అగ్న్యాదయః శబ్దా అపి శాశ్వతబ్రహ్మశబ్దమత్ తస్యైవ వాచకా భవన్తీత్యర్థః। తథా చ స్మృత్యన్తరమ్।**

**"యే యజన్తి పితౄన్ దేవాన్ బ్రాహ్మణాన్ సహుతాశనాన్'।**

---

వ్యాపించియుండుటచే వాటిని అచేతనవస్తువులకంటె చాల సూక్ష్మములు. కనుక, వాటిని అణీయాంసః అని చెప్పబడుచున్నవి. 'అణీయసామణీయాంసమ్' అనగా 'అట్లు సూక్ష్మములైయుండుఆత్మలనుకూడ వ్యాపించుటచేత వాటికంటెను ఇంకను ఎక్కువసూక్ష్మమైఉండుట' అని తాత్పర్యము. 'రుక్మాభం' అనగా 'సూర్యునివర్ణమువంటి వర్ణమున్నవాడు' అని అర్థము. 'స్వప్నధీగమ్యః' అనగా స్వప్నమువంటి బుద్ధిచే తెలియదగు' అని అర్థము. అనగా స్వచ్ఛమైన ప్రత్యక్షదశను పొందిన అనుధ్యానముచేతనే తెలియబడును.

ఏనమేకే" ఇత్యాదిశ్లోకమును వెనుక చెప్పబడిన బ్రహ్మముయొక్క

---

**చేయుచున్నారు. అదేమనగా- 'బ్రహ్మవిదాప్నోతి పరమ్' (బ్రహ్మమును తెలుసుకొనినవాడు మోక్షమును పొందుచున్నాడు)మొదలైన వాక్యముల జ్ఞానమేమోక్షమును పొందుటకు ఉపాయమని చెప్పబడినది, జ్ఞానమనునది అజ్ఞానముచే కలుగుభ్రమను మాత్రము నివర్తించగలది, కనుక అజ్ఞానముచేకలుగు భ్రమనివర్తనమే మోక్షముకావలెను. అనగా- బ్రహ్మేతర పదార్థసత్యత్వభ్రమ తొలగుటయేమోక్షమని చెప్పబడెను. కనుక బ్రహ్మేతరపదార్ధ ములన్నియు మిథ్యయనియే అట్టి శ్రుతివాక్యతాత్పర్యము" అనియే. దీనికి ఇట్టి శ్రుతులలో ప్రయోగించబడిన 'వేదనమ్'ఇత్యాది శబ్దములకు కేవలజ్ఞానమని అర్థముగాదు, ఉపాసనమనియే అర్థమని సమాధానము. ఈ సమాధానమును చెప్పబోవుచు, మొదట శాస్త్రములు ప్రతిపాదించిన అర్థమేది? అనుదానిని ఒకవిధ మైన అర్థక్రమముననుసరించి వివరించుచున్నారు.**



**సర్వభూతాన్తరాత్మానం విష్ణుమేవ యజన్తి తే ॥"**

**ఇతి। పితృదేవబ్రాహ్మణభూతాశనాదిశబ్దాస్తన్ముఖేన తదన్తరాత్మభూతస్య విష్ణోరేవ వాచకా ఇత్యుక్తం భవతి।**

**అత్రేదం సర్వశాస్త్రహృదయమ్- జీవాత్మానఃస్వయమసంకుచిత అపరిచ్ఛిన్న నిర్మలజ్ఞానస్వరూపాః సన్తః కర్మరూపావిద్యావేష్టితా స్తత్తత్కర్మానురూపజ్ఞానసంకోచమాపన్నాః బ్రహ్మాదిస్తమ్బపర్యన్తవివిధవిచిత్ర దేహేషు**

---

సర్వశబ్దవాచ్యతనే ప్రకటించుచున్నది. "ఏకే" అనగా-కొన్ని వేదములు అన్న మాట. వెనుకటి శ్లోకములో చెప్పబడినట్లు బ్రహ్మము సకలవస్తువులలో అనుప్రవేశించి వాటిని నియమించుచు ఆకారణముచే అన్నింటికిని ఆత్మగానుండి ఈ శ్లోకములో ఉదాహరించబడిన అగ్న్యాదిశబ్దములును శాశ్వతబ్రహ్మశబ్దము వలె బ్రహ్మమునే చెప్పుననియే ఈ శ్లోకభావము.

వేరొక స్మృతియును"యే యజన్తి"ఇత్యాది శ్లోకముతో ఇదే అర్థమును

---

**సర్వశాస్త్రహృదయమ్-సకలశ్రుతివాక్యముల గుహ్యమైన అభిప్రాయము. అనగా భేదమును చెప్పువాక్యములు, భేదమును నిషేధించువాక్యములు ఉపాయమునుచెప్పు వాక్యములు నివర్తింపబడవలసినది ఏదోచెప్పు నివర్త్యపరవాక్యములు, వీటినన్నింటిని పర్యాలోచించినపుడు మేముచెప్పు అర్థమేవచ్చుచున్నదని చెప్పబడినది. కొన్నివాక్యములను మాత్రము ఆధారముగా చేసికొని ఇట్టి విషయములలో తాత్పర్యమును నిష్కర్షించుట శ్లాఘ్యముగాదని సూచింపబడినది.**

**'స్వయమసంకుచిత' అనగా 'స్వభావముచే ఏలోటునులేనిది' అనియర్థము. అపరిచ్ఛిన్న అనగా 'ఎట్టిపరిమితులులేని' అనియర్థము. అనగా ఈశ్వరునికి ఈ జ్ఞానము విభువైనట్లే జీవునికిని సహజముగానిది విభువేనని చెప్పబడినది. ఇది ఈశ్వరునికి, నిత్యులకును ఎప్పుడును విభువైయుండును. ఇతరులకు సంసారావస్థలో కర్మానురూపమైన బహువిధసంకోచవికాసములు గలదియై ముక్తావస్థలో ఏకస్వరూపవికాసముచే తరువాతికాలమంతయు విభువైయుండును. ఇట్టితారతమ్యమునకు కర్మమే నిబంధనము.**

**నిర్మల- మలములు లేనిది. జ్ఞానమునకు మలమనగా, రాగద్వేషాదులు కనుక అవిలేనిది అని యర్థము. సమస్తవస్తువులలో భగవానుడు ఆత్మగా నున్నాడనునదియే యథార్థజ్ఞానము. ఆ జ్ఞానమున్నపుడు రాగద్వేషములు కలుగవు.**

**ప్రవిష్టాస్తత్తద్దేహోచితలబ్ధజ్ఞానప్రసారస్తత్తద్దేహాత్మాభిమానినస్తదుచితకర్మాణి**

వివరించుచున్నది. ఈ శ్లోకములోనున్న 'పితృ', 'దేవ', 'బ్రాహ్మణ', 'హుతాశన' మొదలైన శబ్దములన్నియు, ఆ పితృలు, దేవతలు, బ్రాహ్మణులు అగ్ని వీరిద్వారా వాటియన్నిటికిని అంతరాత్మగానున్న విష్ణువునే చెప్పును.

---

అట్లు యథార్థముగాని గ్రహణమున్నపుడు మాత్రము ఇవి కలుగునుగనుక వీటిని జ్ఞానమునకు మలములు అని చెప్పబడుచున్నవి. కర్మబంధము తొలగిన జీవులవిషయమున ఈ జ్ఞానము నిర్మలమే.

'జ్ఞానస్వరూపాః' జ్ఞానమును ధర్మముగాగలవి. 'స్వరూపము' అనగా ఇచ్చట ధర్మము అనియర్థముచెప్పవలెను. జీవులయొక్క స్వరూపము జడపదార్థములైన దేహాదులస్వరూపమువలెకాక తనకుతానే ప్రకాశింపజేసుకొను యోగ్యత గలది. దీనినే స్వరూపమను జ్ఞానమని చెప్పుదురు. ఈ స్వరూపమైన జ్ఞానమునకు ఎప్పుడును సంకోచమనునది యుండదు. ఈశ్వరుని విషయమున ఈ స్వరూపజ్ఞానము విభువు. జీవులవిషయమున ఇది అణువు. ఈ స్వరూప జ్ఞానమును ఆధారముగా మరియొక జ్ఞానము జీవులనాశ్రయించియున్నది. స్వరూపమైన జ్ఞానముకంటె ఇట్లు అశ్రయించిన జ్ఞానమును వేరుగా చెప్పుటకు స్వరూపజ్ఞానమును ధర్మిజ్ఞానమనియు, మరియొకదానిని ధర్మభూతజ్ఞానమనియు వ్యవహరింతురు. ఈ ధర్మభూతజ్ఞానము స్వభావముచే విభువు. కాని కర్మపరవశమై సంసరించునపుడు దీనికి సంకోచవికాసములు కలుగుచుండును. ఈ ధర్మభూతజ్ఞానమే ఇచ్చట ప్రస్తావింపబడుచున్నది.

కర్మరూపావిద్యావేష్టితాః- కర్మయను అవిద్యచే పరివేష్టింపబడినవై కర్మముచేత "దేహమే ఆత్మ" ఇత్యాదిభ్రమలు జీవునికి కలుగును. ఈ భ్రమ అవిద్యయని చెప్పబడును. ఈభ్రమచే ఒకవాసన, ఆ వాసనచే రుచియు, దానిచే ప్రకృతిసంబంధమును, ఆ ప్రకృతిసంబంధముచే తిరిగి కర్మము, ఇట్లు అనాది చిత్రపరంపర గలదియైయున్నది సంసారమను చక్రము. అందు చిక్కుకొని యుండుటను 'కర్మానురూపావిద్యావేష్టితాః' అనుపదము చెప్పుచున్నది.

తత్తత్కర్మానురూప జ్ఞానసంకోచమాపన్నాః- జ్ఞానమనునది సంకోచమును పొందుటకు కర్మమే కారణమని ఇది తెలియజేయుచున్నది. ఆ



**కుర్వాణాస్తదనుగుణసుఖదుఃఖోపభోగరూపసంసారప్రవాహం ప్రతిపద్యన్తే;**

అత్రేదమ్... ఇదే విషయముగానున్న సమస్తశ్రుతివాక్యముల తాత్పర్యమేమనగా - 'జీవాత్మలన్నియు కేవలజ్ఞానమునే ధర్మముగా గలవి.

---

సంకోచమును ఆయా కర్మల తారతమ్యమునుబట్టియే యుండునుగనుక కర్మ బలముగానున్నచో అధికసంకోచమును, అంతబలముగాలేనిచో కొంతతక్కువగా ఇట్లు సంకోచతారతమ్యము నిరవధికముగా ప్రపంచములో కనబడును.

బ్రహ్మాదిస్తంబపర్యన్తవిచిత్రదేహేషు- చతుర్ముఖబ్రహ్మాయు, కర్మబంధ మునకులోనైనవారే. స్తంబమను పదము అత్యల్పమైన స్థావరవిశేషమును చెప్పును. వివిధ అనునది దేవమనుష్యతిర్యక్స్థావరాదిభేదములను చెప్పును. విచిత్ర అనుపదము ఒక్కొక్కదానిలో అవాంతరభేదములను చెప్పును. తత్తద్దేహోచితలబ్ధ జ్ఞానప్రసరాః- ఆయాదేహములకు తగిన జ్ఞానప్రసారమును పొందినవియై ప్రాణులుకాని స్థావరములలో ఈ జ్ఞానప్రసరము అత్యన్తస్వల్పమని తెలియవలెను.

సుఖదుఃఖోపభోగరూపసంసారప్రవాహం- సుఖదుఃఖములకు దేహాభిమానమే కారణము. ఏది ఆత్మాభిమానమునకు అనుకూలమో, అది సుఖము. ఏది దానికి ప్రతికూలమో అది దుఃఖము.

ఏతేషామ్- దీనివలన సంసారమోచనమునకు ఉపాయము చెప్పబడు చున్నది. ప్రపత్తియొక్కటియే దానికి ఉపాయము. మనయొక్క అనన్యగతిత్వమును అనన్యశరణత్వమును తెలుసుకొని భగవానునివద్ద పూర్ణవిశ్వాసముతో మనము మనలను, మనరక్షణభారమును అతనివద్ద సమర్పించుటను ప్రపత్తియని చెప్పబడును. ఇట్లు ప్రపత్తిచేసి మనము భక్తియోగనిష్పత్తిని వెదకికొని ఆమార్గమున మోక్షమును పొందవచ్చును. దీనిని సద్వారక ప్రపత్తియని చెప్పుదురు. ఈ మార్గమునను సరించువారు భక్తియోగనిష్ఠులు. ప్రపత్తియనునది సాక్షాత్తుగ మోక్షమును సాధించునని శాస్త్రములు చెప్పుచున్నవి. అట్లు మోక్షమును వెదకు వారు అద్వారకప్రపత్తినిష్ఠులు. ఈ రెండు మార్గములలోను ప్రపత్తి అవశ్య మపేక్షితముగనుక ప్రపన్నులుకానివారికి సంసారవిమోచనము సంభవించదని ఇచ్చట చెప్పబడినది.

ప్రథమమ్- దేహముకంటె ఆత్మ వేరైనది అను జ్ఞానముగలవారే

**ఏతేషాం సంసారమోచనం భగవత్ప్రపత్తిమన్తరేణ నోపపద్యత ఇతి తదర్థం ప్రథమమేషాం దేవాదిదేహరహితజ్ఞానైకాకారతయా సర్వేషాం సామ్యం**

---

ఆ జ్ఞానము స్వభావముచేతనే ఎట్టి సంకోచమును లేనిది. సకలచేతనులలోను, సర్వకారములయందును వ్యాపించగలిగినది, రాగద్వేషాది దోషములు లేనిది; కాని, ఆ జీవాత్మలు జన్మాంతరకర్మమను అవిద్యచే ఆక్రమింపబడినవై ఆయా కర్మల తారతమ్యమునకు అనుగుణమైన తమజ్ఞానమందు ఒకవిధమైన సంకోచమును పొందుచున్నవి. అవి చతుర్ముఖబ్రహ్మనుండి అత్యల్పమైన గడ్డిపోచ వరకునున్న పలువిధములైన దేహములను ప్రవేశించినవై ఆయా

---

మోక్షమును సాధించియిచ్చు ఉపాయమును వెదకుదురు. ఆ జ్ఞానములేనివారికి మోక్షోపాయాపేక్ష కలుగదు గదా! కనుక 'ఆత్మస్వరూపము దేహముకంటె వేరైనది, అది కేవలము జ్ఞానస్వరూపమే, ఆ కారణముచేతనే సకలాత్మలును సమమైనవి' అని మొదట తెలియవలెను. అట్లే 'భగవానునికే మనమెప్పుడును శేషభూతులము' అను రసము సిద్ధించిన తరువాతనే మోక్షమును పొందవలెనను ఇచ్ఛ కలుగును గనుక, ఆత్మకు సహజమైన శేషత్వజ్ఞానము మొదట కలుగవలెను. ఈఅర్థక్రమము ననుసరించియే ఇచ్చట శాస్త్రములు ప్రతిపాదించువిషయములను ఒకదాని తరువాత మరియొకటిగా చెప్పుచున్నారు.

ఏషాం– మొదట, జీవాత్మస్వరూపము ప్రస్తావింపబడినది. శరీరముల యందు కనబడు భేదము ఆత్మలకు లేదు, అన్ని ఆత్మలును జ్ఞానస్వరూపము గనుక, అన్నియు సమమే, అన్నియు భగవానునికి శేషభూతములు, కనుక అన్నియు భగవానునే ఆత్మగా గలవియైయున్నవి. ఇదియే ఇచ్చట చెప్పబడిన విషయము.

భగవత్స్వరూపమ్– తరువాత భగవానుని స్వరూపము ప్రస్తావింపబడు చున్నది. అది ఎట్టి హేయసంబంధమును లేని కేవల ఆనందస్వరూపము గనుక ఇతరములైన సమస్తవస్తువులకంటెను, అత్యన్తవిలక్షణము, లెక్కకు మించిన కల్యాణగుణములన్నిటికిని స్థానము, సమస్తచేతనాచేతనవస్తువులను తన సంకల్పముచేతనే నియమించుచుండునది గనుక అన్నింటికిని అది ఆత్మయైయున్నది.

తదుపాసనమ్– ఇట్లు జీవాత్మపరమాత్మల స్వరూపములను ప్రస్తావించి,



**ప్రతిపాద్య, తస్యాపి స్వరూపస్య భగవచ్ఛేషతైకరసతయా భగవదాత్మకతా మపి ప్రతిపాద్య భగవత్స్వరూపం చ హేయప్రత్యనీక కల్యాణైకతానతయా**

---

దేహములకు తగినట్లుగా స్వల్పాస్వల్పమైన జ్ఞానమును పొందుట, ఆయా దేహమే ఆత్మయని అభిమానించుచు దానికి తగిన వ్యాపారములను చేయుచు వాటివలన కలుగుసుఖదుఃఖములను అనుభవించుచు ఇట్లు వచ్చుచున్న సంసారమను ప్రవాహములో చిక్కుకొనియుండును. వీటికి ఈసంసార ప్రవాహమునుండి విమోచనము భగవానునివద్ద చేయబడు ప్రపత్తిచేతనే కలుగునుగనుక శాస్త్రములన్నియు మొదట దేవమనుష్యాదిరూపములైన

---

ఇప్పుడు జీవాత్మకు పరమాత్మప్రాప్తి యెట్లు కలుగునో దానిని ప్రస్తావించుచున్నారు. భగవానుని ఉపాసించుటయే దానికి ఉపాయము. వెనుక 'భగవత్ప్రపత్తి ఒక్కదాని చేతనే సంసారవిమోచనము సాధించతగిన'దని చెప్పి, ఇచ్చట భగవదుపాసన మును ఉపాయముగా చెప్పుటలోని భావము పరమాత్మప్రాప్తికి భగవదుపాసనము ఉపాయము, ఆ ఉపాసనమునకు ప్రపత్తి అంగము అనియే. 'బ్రహ్మవిదాప్నోతి పరమ్' అను వాక్యమందున్న వేదన శబ్దమునకు జ్ఞానమను అర్థమును తీసుకొని మిథ్యావాదులు చేయు శంకకు వేదనం అనగా ఉపాసనము అను అర్థమేతప్ప కేవలజ్ఞానము అర్థముకానేరదని సమర్థనము. అదియే ఇచ్చట సూచింపబడు చున్నది.

యథోక్తమ్– వెనుక చెప్పబడిన విషయములన్నింటికిని వరుసగా ప్రమాణములు చెప్పబడుచున్నవి. మొదట 'నిర్వాణమయ ఏవాయమ్' ఇత్యాది వాక్యము 'ఆత్మవస్తువులన్నియు, జ్ఞానమొక్కదానినే ఆధారముగా గలవి' అనుటకు ప్రమాణము.

విద్యావినయసంపన్నే'ఇత్యాదియైనది 'శరీరమందు భేదమున్నను ఉ పాధియుక్తములైన ఆత్మలకు పరస్పరము ఎట్టిభేదమును లేదనుటకు ప్రమాణము. "ఇహైవ తైర్జితః సర్గః" అనునది ఈ అర్థమునే స్పష్టముగా చెప్పుచున్నది. "దైవీ హ్యేషా" అనునది 'ప్రపత్తిలేక మోక్షము సిద్ధించదు' అనుటకు ప్రమాణము. 'మయా తతమ్' అనునది 'ప్రపంచమంతయు భగవానునిచేతనే నియమించబడుచున్నది' అని చెప్పుచున్నది. "న చ మత్స్థాని భూతాని" అను వాక్యముచే 'భగవానుని సర్వాత్మకత్వము మిథ్య' అని చెప్పబడుచున్నదా? అని కలుగు శంకయు ఈ

**సకలేతరవిసజాతీయం అనవధికాతిశయాసంఖ్యేయకల్యాణ గుణగణాలయం స్వసంకల్పప్రవృత్తసమస్తచిదచిద్వస్తుజాతతయా సర్వస్యాత్మభూతం ప్రతిపాద్య తదుపాసనం సాంగం తత్ప్రాపకం ప్రతిపాదయన్తి శాస్త్రాణీతి। యథోక్తమ్**

**నిర్వాణమయ ఏవాయమాత్మా జ్ఞానమయోఽమలః।**

భేదములన్నియు దేహములనుబట్టినవేయనియు, ఆయా దేహములలో నుండు ఆత్మలు జ్ఞానమొక్కటియే ఆకారముగా గలవిగనుక వాటికి పరస్పర భేదములు లేవనియు, ఆ ఆత్మలు సర్వదేశసర్వకాలములలోను భగవానునికే శేషములైనందున ఇవి ఎల్లప్పుడును భగవానునే ఆత్మగా గలవని ప్రతిపాదించి పిదప భగవానుని స్వరూపమును వివరించనారంభించి అది ఎట్టి హేయ సంబంధమును లేని శుద్ధరూపమనియు, ఆ కారణముచేతనే అది ఇతర

**సందర్భమున పరిహరింపబడుచున్నది.**

**'నిర్వాణమయః...'- దీని అర్థము 'ఆత్మవస్తువు కేవలము ఆనంద స్వరూపము, కేవలము జ్ఞానమే గనుక దానికి ఎట్టి మలమును లేదు; దుఃఖము, అజ్ఞానమను మలములనుగల ధర్మములు ప్రకృతిధర్మములేతప్ప ఆత్మకు చెందినవి గావు' అనియే. ఈ శ్లోకములో మలమ్ అను శబ్దము 'రాగద్వేషము'లను చెప్పును. వీటినే దుఃఖాజ్ఞానములని ఇచ్చట చెప్పుచున్నారు. ఈదుఃఖాజ్ఞానములు ఎట్లు అచేతనమైన ప్రకృతిధర్మములగును? చేతనవస్తువులకుగదా అవి ఉపపన్నములు" అని ఒక శంక రావచ్చును. అట్టి శంకను "ప్రకృతిసంసర్గ" ఇత్యాదివాక్యముచే పరిహరించుచున్నారు. 'ప్రకృతిసంబంధము ఎప్పుడు ఆత్మకు గలదో అప్పుడు మాత్రము ఈ దుఃఖాదులు ఆత్మకు కలుగును, ప్రకృతి సంబంధము తొలగినచో అవియును తొలగిపోవును' అనియే పరిహారము. అనగా, దుఃఖాదులు ఆత్మకే కలుగుట నిజమైనను, అవి ఆత్మస్వరూపప్రయుక్తములుకావని చెప్పబడెను. దుఃఖాదులు, ప్రకృతిధర్మములైనచో ఏమి ఫలముండునో, అదియే అవి ప్రకృతి ధర్మములుకానప్పుడుగూడ ఉండునుగనుక అవి ప్రకృతిధర్మములని చెప్పబడు చున్నవని అభిప్రాయము. ప్రాప్తాప్రాప్తవివేకేన- ప్రకృతిసంబంధమున్నచో దుఃఖాదులు ప్రాప్తములగుచున్నవి. ఆ సంబంధము లేనిచో ఇవి అప్రాప్తములే' అను వివేకముచే.**



**దుఃఖాజ్ఞానమలా ధర్మాః ప్రకృతేస్తే న చాత్మనః॥**

**ఇతి। ప్రకృతిసంసర్గకృతకర్మమూలత్వాన్నాత్మస్వరూపప్రయుక్తా ధర్మా ఇత్యర్థః। ప్రాప్తాప్రాప్తవివేకేన ప్రకృతేరేవ ధర్మా ఇత్యుక్తమ్।**

వస్తువులన్నింటికంటెను వేరైనదనియు, అది అనవధికమైన పరత్వముగలదని అసంఖ్యేయమైన కల్యాణగుణములకు స్థానమైనదనియు, తనసంకల్పమాత్రముచే చేతనాచేతనరూపములైన సమస్తవస్తువులను నడిపించుచుటచే, సమస్తవస్తువులకును ఆత్మగానున్నదనియు, చెప్పి, తరువాత సాంగభక్తిని ఆ భగవానునివిషయమందు చేయుటయే అతడిని పొందుటకు ఉపాయమని ప్రతిపాదించుచున్నవి. "నిర్వాణమయః" అని ఆరంభించు వాక్యము ఆత్మ

**'విద్యావినయ...' - దీనియర్థము- 'జ్ఞానము శమదమాదులుగల బ్రాహ్మణుడు, కేవలము జన్మచేతమాత్రము బ్రాహ్మణ్యముగల బ్రాహ్మణుడు వీరున్న చోట జ్ఞానప్రయుక్తమైన వైషమ్యమున్నను, ఆ వైషమ్యము కేవలము ఉపాధిచే కలిగినదేతప్ప అది యాత్మస్వరూపమును స్పర్శించలేదని ఆత్మస్వరూపయాథాత్మ్యమును తెలిసినవారు తెలుసుకొనెదరు. అదేవిధముగా గోవుకును, ఏనుగునకునున్న ఆహారప్రయుక్తవైషమ్యమును, శునకమునకును కుక్క మాంసమును తిను శ్వపచులకును ఉన్న వృత్తిప్రయుక్తవైషమ్యమును, ప్రకృతిసంబంధముచే కలుగుచున్నదని వారికి తెలియును.' దీనిచే ఉపాధివియుక్త ఆత్మస్వరూపము సమమేనని చెప్పబడినది. కొంతమంది, ఈ శ్లోకముచే శరీరగతమైన వైషమ్యమే నిషేధింపబడుచున్నదని అభిప్రాయపడుదురు. అది ప్రత్యక్షమునకు విరుద్ధము. శరీరగతమైనవైషమ్యమే ఇచ్చట ప్రతిపాదింపబడు చున్నది. కాని ఆ వైషమ్యము ఉపాధిచే వచ్చుచున్నదనియు, ఆ ఉపాధివియుక్త ఆత్మస్వరూపమును స్పర్శించదనియు ఇచ్చట వివక్షితము. ఇది ఇచ్చట చెయ్యబడిన 'పణ్డిత' సమతాశి' శబ్దముల వ్యాఖ్యానమునుండి తెలియును.**

**"ఇహైవ..."- వెనుక చెప్పబడిన "విద్యావినయ"ఇత్యాదిశ్లోకమునకు పిదపవచ్చు శ్లోకము. ఇది సమదర్శినః అనుటచే చెప్పబడు సామ్యము ఉపాధి వియుక్తమైన ఆత్మస్వరూపవిషయమేనను అర్థమును స్పష్టముగా చెప్పుచున్నది. దీని అర్థమేమనగా- ఏ ముముక్షువులు నిరుపాధిక ఆత్మస్వరూపము జ్ఞానైకాకారమైయుండుటచే ఎట్టి వైషమ్యములేనిదని బాగుగా తెలుసుకొనుచున్నారో వారు**

**విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని।**
**శునిచైవ శ్వపాకే చ పణ్డితా స్సమదర్శినః॥ (భ.గీ.5-18)**

**ఇతి। దేవతిర్యఙ్మనుష్యస్థావరరూపప్రకృతిసంసృష్టస్యాత్మనః స్వరూప**

యను వస్తువు కేవలము జ్ఞానమయము, నిర్మలము అనియు, దుఃఖము, అజ్ఞానము మలము వీటినన్నింటిని ప్రకృతియొక్క ధర్మములేతప్ప ఆత్మయొక్క ధర్మములనియు, చెప్పుచున్నది. అనగా, దుఃఖము మొదలైనవి ప్రకృతిసంబంధముచే కలుగు ధర్మములను కారణముగా గలవిగనుక అవి ఆత్మస్వరూపమునకు చెందినవి కావని చెప్పబడినది. ప్రకృతి సంబంధము ఏర్పడినచో దుఃఖాదులు కలుగును, అది లేనిచో ఇవియునుండవు గనుక వీటిని ప్రకృతిధర్మములని చెప్పబడుచున్నది.

---

**ఇంకను మోక్షమును పొందకపోయినను ముక్తప్రాయులేనని చెప్పబడవలెను. ప్రకృతిసంసర్గమను దోషముచేవిముక్తులైన ఆత్మవస్తువు ఎట్టి వైషమ్యమును లేనిది గనుక అది బ్రహ్మమనియే చెప్పబడవచ్చును. అట్టి బ్రహ్మమునందు వారున్నారు. కనుక వారు ముక్తప్రాయులే. 'ప్రకృతివికారమైనదేహాదులతో సంబంధముండుట దోషము. ఆ దోషము లేని ఆత్మలన్నియు సమానమైనవే' అను అర్థము 'నిర్దోషం హి సమమ్" అనుటచే ఈ శ్లోకమందు చెప్పబడుటచేతను, ఇది ప్రకృతవిషయము నకు స్పష్టమైనప్రమాణముగా ఇచ్చట చెప్పబడుచున్నది. మోక్షమును పొందక ముముక్షుదశలోనే యుండువాడు ఎట్లు సంసారమును జయించెనో (సర్గో జితః) అనిచెప్పగలము? అన్నచో అట్లుచెప్పుటలో తాత్పర్యము "ఆతడు ముక్తప్రాయుడు" అనియే. వాడు ముక్తుడే అనిగాదు అని సమాధానము చెప్పవలెను. వెనుకటి శ్లోకములో ప్రస్తావించబడిన సమదర్శుల ప్రశంసయే ఈ శ్లోకముయొక్క తాత్పర్యము.**

**తస్యైవంభూతస్య- ఇంతవరకును ఆత్మ జ్ఞానైకాకారమనుటకును దాని ఉపాధివియుక్తస్వరూపము అన్ని ఆత్మలకును సమమే అనుటకును ప్రమాణములు చెప్పబడినవి. ఇప్పుడు వరుసగా ఆత్మలన్నియు భగవానుని అంతరాత్మగా కలిగి యున్నవని చెప్పుటకు ప్రమాణము ఉపపాదింపబడవలెను. ఈ ఉపపాదనము పూర్వమే చేయబడియున్నందున ఇచ్చట అది చెప్పబడలేదు. (సద్విద్యయొక్క సవిశేషపరత్వమును చెప్పి చివరన అన్నియును బ్రహ్మాత్మకముని వివరించబడినది.**



**వివేచని బుద్ధిర్యేషాం తే పణ్డితాః। తత్తత్ప్రకృతివిశేషవియుక్తాత్మయాథాత్మ్య జ్ఞానవన్తః తత్రతత్ర అత్యన్తవిషమాకారే వర్తమానమాత్మానం పశ్యన్తీతి 'సమదర్శినః ఇత్యుక్తమ్। తదిదమాహ**

**ఇహైవ తైర్జితః సర్గో యేషాం సామ్యే స్థితం మనః।**
**నిర్దోషం హి సమం బ్రహ్మ తస్మాద్బ్రహ్మణి దే స్థితాః॥ (గీ.5.19)**

**ఇతి। 'నిర్దోషం'- దేవాదిప్రకృతివిశేషసంసర్గరూపదోషరహితమ్; స్వరూపే ణావస్థితం సర్వమాత్మవస్తు నిర్వాణరూప జ్ఞానైకాకారతయా**

---

'విద్యావినయసంపన్నే' ఇత్యాదివాక్యము, "ఉపాధిసంబంధము లేని ఆత్మయొక్క శుద్ధస్వరూపమనునది సకలాత్మవస్తువులకును సమమే"నని చెప్పును. దేవమనుష్యతిర్యక్స్థావరరూపములుగనుండు ప్రకృతితో కలసి యుండు ఆత్మయొక్క శుద్ధస్వరూపమును వివేచించి తెలుసుకొనగల బుద్ధిని గలవారే ఇచ్చట పండితులు అని చెప్పబడుచున్నారు. అట్లు ఆయా ప్రకృతి విశేషముకంటె విలక్షణమైన ఆత్మస్వరూపమును యథాతథముగా తెలిసిన

---

**(53--65వ పేజీలు చూడుడు)**

**"దైవీహ్యేషా..." దీని యర్థము 'సత్వరజస్తమోమయమైయుండు ఈ ప్రకృతి సృష్టిమొదలైన లీలలో ప్రవృత్తమగు నాచేతనే నిర్మితమైయుండుటచే అది అనీశ్వరులుగానుండు వారిచే దాటలేనిది. నన్ను శరణుపొందినవారు మాత్రము దానిని దాటశక్తిగలవారు' ప్రకృతియనునది అచేతనవస్తు, అది నిత్యమైనది. జీవుల కర్మానుగుణముగ ఈ ప్రకృతి విచిత్రమైన దేహాదులుగా పరిణమింపబడి, వాటి సంబంధము ఆ జీవులకు సంభవించునట్లు చేయబడు చున్నది. ఇదియే 'భగవానుడు ప్రకృతిని నిర్మించుచున్నాడు' అనుదానికి తాత్పర్యము. అట్లు దేహాదులుగా నిర్మింపబడిన ప్రకృతి, భగవత్స్వరూపమును ఆ జీవులకు తెలియకనే అడ్డుకొనుటయు, తనస్వరూపములో భోగ్యతాబుద్ధిని కలిగించుటయు తనకార్యముగా కలిగియున్నది. ఈ మోహము నివర్తింపవలె నన్నచో భగవానునే శరణు పొందవలెను. ఈశ్లోకములోనున్న 'మాయ' అను శబ్దమునకు ప్రకృతి అని అర్థము. ప్రకృతి, సత్వరజస్తమోగుణమయమైనది గనుక అది గుణమయీ అని చెప్పబడుచున్నది. 'మాయాం తరన్తి' (మాయను దాటుచున్నారు) అన్నపదమునకు ప్రకృతిసంబంధముచే వచ్చు మోహమునుండి విడిపించబడినవారు భగవానుని ఉపాసించుచున్నారు'**

**సమమిత్యర్థః। తస్యైవంభూతస్యాత్మనో భగవచ్ఛేషతైకరసతా తన్నియామ్యతా తదే- కాధారతా చ తత్తచ్ఛరీర తత్తనుప్రభృతిభిః శబ్దైస్తత్సామానాధికరణ్యేన చ శ్రుతిస్మృతీతిహాసపురాణేషు ప్రతిపాద్యత ఇతి పూర్వమేవోక్తమ్।**

---

వారు 'ఆత్మవస్తువులు అతిమాత్రవిషమమైన ఆకారమునుగల ప్రకృతి విశేషముతో కలసియున్నను, అవియన్నియు ఒకేవిధమైన ఆకారమును గలవే' నని బాగుగా తెలిసినవారుగదా! ఈ అర్థమునే ఇచ్చటనున్న'సమదర్శినః' అను పదము చెప్పుచున్నది. 'ఇహైవ తైర్జితః' ఇత్యాదివాక్యముదీనిని స్పష్టముగా చెప్పుచున్నది. 'నిర్దోషమ్'అనుటకు 'దేవ'రూపము మొదలైన ప్రకృతివిశేషముతో కలసియున్నదను దోషము లేకుండనుండునని అర్థము. "శుద్ధ స్వరూపముతో నుండు ఆత్మవస్తువులన్నియు(అనగా ప్రకృతిసంబంధములేకనుండు ఆత్మ వస్తువులన్నియు) ఆనందరూపమైన ఒకే ఆకారమునుగలవి. కనుక అవి యన్నియు సమమేనని సూచింపబడెను. అంతేకాక, శ్రుతి, స్మృతి, ఇతిహాసము, పురాణములన్నియు భగవానునికిని, అతడి శరీరమైయున్న

---

**అని తాత్పర్యము. భగవద్గీతలో ఈ శ్లోకము వచ్చు స్థలము ఉపాసనా ప్రకరణము గనుక ఇచ్చట చెప్పబడు ప్రపత్తి ఉపాసనకు అంగమైఉన్న ప్రపత్తిని చెప్పుదురని తెలియవలెను.**

**"నాన్యః పన్థా...."- భగవత్ప్రాప్తికి వేరు మార్గము లేదు. దీనికి ముందరి వాక్యము "తమేవం విద్వానమృత ఇహ భవతి"(అతనిని తెలుసుకొనినవాడే మోక్షమును పొందును) అని యుండుటచే ఇచ్చట "వేరు మార్గము" అనగా 'అతనిని తెలుసుకొనుటతప్ప వేరు మార్గము" అనుదానిని చెప్పుచున్నది. ఈ శ్రుతివాక్యములలో చెప్పబడు 'వేదనమ్' (తెలుసుకొనుట) అనునది ఉపాసనమును చెప్పుచున్నది, ఆ ఉపాసత్తియొక్క నిష్పత్తి ప్రపత్తిని అపేక్షించుటచే "ప్రపత్తిలేక మోక్షము సిద్ధించలేదు" అనుటకు ఈ వాక్యము ప్రమాణము.**

**'మయా తతమిదమ్...'- జగత్తంతయు అన్తర్యామిగానుండు భగవానునిచే ధరింపబడుచు, నియమించబడుచు ఉన్నది అనుటకు ఈ వాక్యము ప్రమాణము. దీనికి ప్రమాణము ఇతఃపూర్వమేచెప్పబడియుండుటచే ఇచ్చట దానిని ఉ**



**దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా।**
**మామేవ యే ప్రపద్యన్తే మాయామేతాం తరన్తి తే॥ (గీ.7.14)**

**ఇతి। తస్యైతస్య ఆత్మనః కర్మకృతవిచిత్రగుణమయప్రకృతిసంసర్గరూపాత్ సంసారాన్మోక్షో భగవత్ప్రపత్తిమన్తరేణ నోపపద్యత ఇత్యుక్తం భవతి,**

---

ఇతరపదార్థములకును ఉన్న సామానాధికరణ్యము ఆధారముగా వానిని ఆ పదార్థములను చెప్పు శబ్దములచేతనే వ్యవహరించుచున్నవనియు, అట్లు అవి వ్యవహరించుటయే, ఆ ఆత్మవస్తువులన్నియు భగవానునికి శేషమై యుండుటయే రసముగాగలవైయున్నవి. భగవానునిచేతనే నియమింపబడు చున్నవి; ఆయననే ఆధారముగా గలిగియున్నవ'ని బాగుగా వివరించబడిన

---

**పపాదించబోము అని చెప్పి, ఇప్పుడు దానిని ఉపపాదించుటకు ప్రయత్నించుటకు కారణము, ఈ శ్లోకముచే ప్రకృతమైన అర్థము ఉపపాదింప బడుచున్నదనుటతోబాటు ఈసంబంధముగా అద్వైతులచే శంకించబడు శంకయు, అది పరిహరించబడుచున్నదనియు చెప్పుటకే. శ్లోకముయొక్క అర్థము- నేను నాస్వరూపమును ప్రకటించకనే జగత్తంతటిలోను అంతర్యామిగా నుండుచు, దానిని ధరించుటకును నియమించుటకును శేషిగావ్యాపించి యున్నాను. కనుక సమస్తభూతముల సత్తయు, అంతర్యామిగానుండు నన్ను ఆధారముగా గలిగియున్నది. నాసత్త ఏమాత్రము వాటిని ఆశ్రయించి యుండదు. అవి నన్ను ఆశ్రయించి వాటి సత్తను కలిగియున్నవి. ఘటము జలమును ధరించి యుండునట్లే వాటిని నేను ధరించియున్నాను. సంయోగముచేకాక కేవలము నాసంకల్పమాత్రముచేతనే అవి ధరింపబడుచున్నవి. నేను నా ఇచ్ఛచే వాటిని ధరించియున్నానుగాని పరతంత్రునిగా ధరించుట లేదు. ఇదియే నాయొక్క అసాధారణవైభవము'. దీనిచే 'భగవానుడు సర్వశక్తిమంతుడు, అతని ఈశ్వరత్వమును అసాధారణమే' అని వివరించబడినది. శ్రీశంకరులు చెప్పు అర్థము వేరు. "భగవానుడు మూర్తమైన వస్తువుకాదు. అతనికి మూర్తములైన వస్తువులతో సంసర్గము చెప్పుట ఉపపన్నము కాదు. అందుచే ఇచ్చట "మత్థాని సర్వభూతాని' సర్వభూతములును నాచే ధరింపబడియున్నవి) అని దేహాదిసంఘాతము విభజించి చెప్పబడియున్నదానిని లోకబుద్ధిని అనుసరించి**

“నాన్య పన్థా అయనాయ విద్యతే” ఇత్యాదిశ్రుతిభిశ్చ।
మయా తతమిదం సర్వం జగదవ్యక్తమూర్తినా।
మత్స్థాని సర్వభూతాని న చాహం మే యోగమైశ్వరమ్॥
ఇతి సర్వశక్తియోగాత్ స్వైశ్వర్యవైచిత్ర్యముక్తమ్। తదాహ

---

దని పూర్వమే చెప్పియున్నాము. ‘‘దైవీ హ్యేషా గుణమయీ’’ ఇత్యాది భగవద్గీతావాక్యమును ‘‘నాన్యః పన్థా’’ ఇత్యాది శ్రుతివాక్యములును కర్మచే

---

వ్యపదేశము చేయునట్లు స్వీకరించవలెను. న చ మత్స్థాని భూతాని (భూతములు నావద్ద లేవు)అనువాక్యముచే ఆ వ్యపదేశము నిషేధించబడుచున్నదిగదా!’ అనియే వారుచెప్పు అర్థము యుక్తియుక్తముకాలేదుగనుక ‘న చ మత్స్థాని భూతాని’ అనునది జగత్తునకును భగవానునకును ఉన్న ధార్యధారకభావము. లోకమందు మూర్తములైన వస్తువులలోకనబడు ధార్యధారకభావమువంటిదికాద’ను అర్థమునే చెప్పుచున్నదని వివరించుటయే సంగతమగునని శ్రీభాష్యకారుల అభిప్రాయము. ఇట్లు అర్థము చెప్పుపక్షమున తరువాత వచ్చు పశ్య మే యోగమైశ్వరమ్’(నాయొక్క అసాధారణమైన ఈశ్వరత్వమును చూడుము) అని చెప్పుటయు తగియుండును. ఎట్టి ఆయాసము లేకనే కేవలము సంకల్పమాత్రముతోగదా భగవానుడు ప్రపంచమును ధరించియున్నాడు! ఇది అతనికే అసాధారణము. ఈ అర్థమునకు ఇంకను ఒక స్పష్టమైన ప్రమాణము చెప్పుచున్నారు.

‘విష్టభ్యాహమ్’- దీని అర్థము- ఈ జగత్తంతయు నాసంకల్పమును అతిక్రమించి వర్తించకుండునట్లు నేను నామహిమలో ఒక లేశముచే దానిని వశీకరించుకొని అధిష్ఠించియున్నాను.’ ‘ఏకాంశేన’ అనుదానికి ఒక అంశముచేత’ అని అర్థముకాదు. భగవానుడు ఎచ్చటనైనను పరిపూర్ణుడుగనుక ‘అతనియొక్క నియమనసామర్థ్యములోని ఒక లేశముచేత’ అనియే అర్థము. ఇట్లు ‘న చ మత్స్థాని భూతాని’ అనువాక్యము మాయావాదుల పక్షమునకు ఒకవేళ అనుగుణమా? అను శంక పరిహరించబడినది.

జీవాత్మస్వరూపము, భగవత్స్వరూపము, భగవత్ప్రాప్తికి సాధనమైయున్న భక్తి, ఈ మూడు విషయములను ప్రస్తావించి, తరువాత వాటన్నింటికిని క్రమముగా శాస్త్రప్రమాణములు ఇంతవరకును చెప్పబడినవి. చివరగా చెప్పబడిన



విష్టభ్యాహమిదం కృత్స్నమేకాంశేన స్థితో జగత్”
ఇతి । అనన్తవిచిత్రమహాశ్చర్యరూపం జగన్మమాయుతాంశాంశే

---

ఏర్పడు విచిత్రమైన గుణమయప్రకృతి సంబంధమను సంసారమునుండి ఆత్మలు మోక్షమును పొందుట, ఆ భగవానుని ప్రపత్తి చేయుట తప్ప వేరొకదానిచే సంభవింపజాలదని చెప్పుచున్నవి. ‘‘మయా తతమిదం’ ఇత్యాది

---

ప్రమాణవాక్యమందు “న చ మత్స్థాని భూతాని పశ్య మే యోగమైవ్వరమ్” అను వాక్యమును వివరించునపుడు ‘భగవానుడు సర్వశక్తిమంతుడు గనుక ప్రపంచమంతటిని తన సంకల్పలేశమాత్రముచే నిలబెట్టుటకు అతడు శక్తుడు’ అను విషయము ప్రస్తుతమైనది. ‘అట్లు ఈతడు ఆశ్చర్యభూతుడు’ అనుటకు ఇచ్చట వేరుప్రమాణములను చెప్పుచున్నారు.

“ఏకత్వే....”- దీని యర్థము- ‘భగవానుడు ఒక్కడుగానుండుచు అనేకములుగానున్నాడు, అనేకములుగానుండుచు ఒక్కనిగానున్నాడు. అతని రూపము తలంపుకందనిది. దానిని యథాతథముగా తెలుసుకొనుటకు ఎవరికి శక్తి గలదు?” ఒకనిగను, అనేకములుగను ఉండుట విరుద్ధమైన ధర్మములుగదా! కనుక దాని యంతరార్థము బాహ్యముగాకనబడు అర్థము కానేరదు. “ప్రశాసితృత్వేన ఏక ఏవ సన్” అను గ్రంథవాక్యము, “ఏకత్వే సతి” అను మూలవాక్యమును ‘విచిత్ర...భజతే” అనునది “నానాత్వమ్” అనుదానిని, ఏవం స్వల్పాల్పాంశేన అవ స్థితోఽపి సన్” అనునది నానాత్వే సతి” అనుదానిని, “అనవధిక ...అవతిష్ఠతే” అనునదియు, “ఏకతా” అనునదియు బ్రహ్మవ్యతిరిక్తస్య న యుక్తేత్యర్థః అనునది, “అచింత్యం...అర్హతి” అనునదియు, తెలియజేయు చున్నవి. వీటి తాత్పర్యము ఏమనగా- సకలచేతనాచేతనములకును ఈశ్వరుడు నియమేన ధారకుడు, నియామకుడు, శేషి గనుక అతనిని ఆత్మయనియు చేతనాచేతనములను అతని శరీరమనియు చెప్పుదురు. ఇట్లు ఈశ్వరుడు ప్రకారిగను ప్రపంచము ప్రకారముగను ఉండుటచే ఈశ్వరుడు ఒక్కడే అని చెప్పునపుడు ‘ప్రకారములు అనేకములు’ అనునది చెప్పబడుచున్నదనియు మనము అర్థమును చెప్పుకొనవలెననియే. దీనిచే, “ఏకత్వే సతి నానాత్వమ్” (ఒకటిగానున్నపుడును అనేకములుగనున్నాడు) అనునది వ్యక్తము. నానాత్వే సతి చైకతా” (అనేకములుగానుండుచు ఒక్కనిగానే యున్నాడు)

**నాత్మతయా ప్రవిశ్య సర్వం మత్సంకల్పేన విష్టభ్యానేన రూపేణానన్తమహా విభూతిరపరిమితోదారగుణసాగరో నిరతిశయాశ్చర్యభూతః స్థితోఽహ మిత్యర్థః।**

**తదిదమాహ**

**"ఏకత్వే సతి నానాత్వం నానాత్వే సతి చైకతా।"**

---

వాక్యములు భగవానుడు సర్వశక్తుడుగనుక అతిమాత్రము ఆశ్చర్యమైన ఈశ్వరత్వమును గలవాడగుచున్నాడని తెలియజేయుచున్నవి. "విష్టభ్యాహమ్" ఇత్యాది వాక్యము ఈ అర్థమునే స్పష్టముగా చెప్పుచున్నది. ఈ వాక్యముయొక్క అర్థమేమనగా - "లెక్కలేనన్ని విచిత్రములను గలదిగానుండుటచే చాల ఆశ్చర్యకరమైన ఈ ప్రపంచమందంతటను నేను నా సంకల్పమాత్రముచే ధరించియుండి ఆ ప్రపంచముయొక్క రూపమైన నిరవధికమైన ఉత్కృష్టమైన

---

**అనుదానికి అదే భావమును చెప్పుపక్షమున ఈ రెండవ వాక్యమునకు ప్రయోజనములేక పోవునుగనుక వేరుభావమును చెప్పవలెను. అది ఏమనగా "మొదట లీలావిభూతిలో కనబడు వైచిత్ర్యమును ప్రస్తావించి ప్రకారముల నానాత్వము చెప్పబడినది. ఇక రెండవ వాక్యమందు లీలావిభూతిలో ప్రకారభేదములచే అతడు అనేకములుగా కనబడుటలో, అత్యాశ్చర్యకరమైన నిత్యవిభూతియోగము అతడికి యుండుటచే అతడు సాటిగాని, అధుకుడుగాని లేనివాడనియు, అందుచే అతడు ఒక్కడేననియు అర్థము చెప్పబడుచున్నదనియే. ఈ నిత్యవిభూతియోగమును చెప్పుటకే "అనవధికాతిశయ ... శ్రుతిసిద్ధః" అను విశేషణములు చెప్పబడినవి.**

**"అచిన్త్యం బ్రహ్మణో రూపమ్"– బ్రహ్మ ఇతరవస్తువులవలెకాదు, అది విసజాతీయమైనది, కనుక ఇతరవస్తువులకుండు ధర్మముల కంటె విజాతీయములుగనే ఆతడి ధర్మములుండవలెను. కనుక సకల శక్తులును, సకలస్వభావములును సకలరూపములును బ్రహ్మకు యుండును" అని మనము బ్రహ్మముయొక్క విషయమందు చింతించుటకూడ యుక్తము కానేరదు. ఇదియే 'అచిన్త్యమ్' అనుదాని భావము.**

**ప్రశాసితృత్వేనైకః - చేతనాచేతనవస్తువులకన్నింటికిని భగవానుడే నియామకుడు, అవియన్నియు భగవానునికి నియామ్యములు గనుక అవి అతనికి**



**అచిన్త్యం బ్రహ్మణోరూపం కస్తద్వేదితుమర్హతి?॥" ఇతి। ప్రశాసితృత్వేనైక ఏవసన్ విచిత్రచిదచిద్వస్తుష్వన్తరాత్మతయా ప్రవిశ్య**

---

విభూతులను గలవాడినై అపరిమితమైన ఉదారగుణవిశేషములచేతను, అందరికిని అంతులేని ఆశ్చర్యకరమైన వస్తువుగనున్నాను' అనియే.

---

**శరీరము, వాటికి అతడు శరీరి, అనగా అతడు ప్రకారి, ఇతరములన్నియు అతనికి ప్రకారములని చెప్పబడినది. కనుక ఆ ప్రకారి ఒక్కడే.**

**తత్తద్రూపేణ విచిత్రప్రకారః– ఆయావాటిని శరీరముగా గలవాడై యుండుటచే అతడు విచిత్రములైన ప్రకారములను గలవాడగుచున్నాడు. "విచిత్రం కర్మ కారయన్' అనుటచే అతడు నియంతయని చెప్పబడినది. అతనిచే నియమింపబడుటచే అవియన్నియు అతనికి శరీరమనునది ఉపపాదింపబడినది. నానారూపతామ్– విచిత్రములైన ప్రకారములనుగలవానిగానుండు స్వభావమే ఇచ్చట అతడు అనేకములుగా నున్నాడు' అనుటచే చెప్పబడుచున్నది.**

**"అనవధికాతిశయ... నిరతిశయాశ్చర్యభూతః"– ఇది అతని నిత్యవిభూతినాథుడుగనుక అతనికి సమానుడుగాని అతనికంటె అధికుడుగాని ఎవరును లేరు అనుటను చెప్పుచున్నది. "నీలతోయద'ఇత్యాదివాక్యము అతని దివ్యమంగళవిగ్రహమును జూచినను అతడు సాటిగాని అధికుడుగాని లేనివాడు' అనునది చెప్పుచున్నది.**

**పరమే వ్యోమ్ని– నిత్యవిభూతియోగమే 'అతడు తనతో సాటివాడుగాని, తనకంటె అధికుడుగాని లేనివాడు' అనుటకు కారణము శ్రుతివాక్యములలో కనబడును, పరమే వ్యోమన్ అనగా పరమే వ్యోమని అనబడు సప్తమీవిభక్తిని చెప్పుచున్నది.**

**సర్వవస్తువిసజాతీయతయా– లోకమున కనబడు వస్తువులకంటె భగవానుడు విసజాతీయుడు గనుక అతనిలో కనబడు ధర్మములును లోకవస్తువుల ధర్మములకంటెను విసజాతీయములుగ నుండును' అని భావము. విసజాతీయ ధర్మికి విసజాతీయధర్మములయోగము ఉపపన్నమేగదా!**

**అనన్తాపరిమితాశ్చర్యయోగేన– అన్నపదమునకు అనన్తోఽపరిమి తాశ్చర్యభూతపదార్థయోగేన' అనిఅర్థము చెప్పవలెనని భగవానుని దివ్యభూషణ ములు అనంతములు, అనవధికమైన ఆశ్చర్యమునకు స్థానములు వాటియోగమే**

**తత్తద్రూపేణ విచిత్రప్రకారో విచిత్రం కర్మకారయన్నానారూపతాం భజతే। ఏవం స్వల్పాల్పాంశేన తు సర్వాశ్చర్యమయం నానారూపం జగత్తదన్త రాత్మతయా ప్రవిశ్య విష్టభ్య నానాత్వేనా వస్థితోఽపి సన్ అనవధి కాతిశ యాసంఖ్యేయ కల్యాణగుణగణః సర్వేశ్వరేశ్వరః పరబ్రహ్మభూతః పురుషోత్తమో నారాయణో నిరతిశయాశ్చర్యభూతో**

తదిదమాహ- ఇట్లు సర్వశక్తియోగముచే తనసంకల్పైకదేశముచేతనే ప్రపంచమంతను ధరించగల ఆశ్చర్యకరమైన ఈశ్వరత్వము గలవాడు భగవానుడు' అను అర్థమునే 'ఏకత్వే సతి" ఇత్యాదివాక్యమును చెప్పుచున్నది. సకలచేతనాచేతనవస్తువులును భగవానునిచేతనే నియమింపబడి యుండుటచే అట్లు నియమించు శక్తిగల ప్రకారి ఒక్కడే ఉండుటయందును, విచిత్రములైన చేతనాచేతనములన్నింటియందును అతడు అన్తరాత్మగా ప్రవేశించి, ఆ చేతనాచేతనములను అనేకవిధములైన కార్యములలో

---

**'అతడు సాటియు, అధికుడును లేనివాడు' అనుటను చూపుచున్నదని సూచన. 'అట్లు సాటియు, ఆధిక్యమును లేనిచో అతనికి ఏకరూపత్వమే ఉండును, వెనుక చెప్పినవిధముగా, అతడి ప్రకారములు అనేకములు గనుక అతనికి నానారూపత్వ ముండుట అతని స్వభావమునకు విరోధించదు. 'ఇదియు వస్తువు, ఇతరములును వస్తువులు కనుక ఇతరవస్తువులవిషయమున ఏవి విరుద్ధధర్మములో అవి ఇతడి విషయమున విరుద్ధములుగనే ఉండవలెనుగదా! అనిచెప్పుట అయుక్తమని "వస్తుమాత్రసామ్యాద్విరోధచిన్తా న యుక్తా" అనుదానికి తాత్పర్యము.**

**యథోక్తమ్- విసజాతీయధర్మికి విసజాతీయధర్మములు ఉపపన్నమగును అనుటకు ప్రమాణమును చెప్పుచున్నారు. శ్లోకమునకు అర్థము - యతః సర్వ భావానాం శక్తయః అచిన్త్యజ్ఞానగోచరాః- అగ్ని, జలాదిసకలపదార్థములశక్తులును ఏకారణముచేఅత్యాశ్చర్యకరములుగాయున్నవో(ఒకదానిలోనిశక్తి మరొకదానిలో కూడ ఉండవలెనని భావించుట ఎట్లు యుక్తముకాదో, అనగా ఒకదానికుండుట కంటె మరొకదానికి వేరువిసజాతీయశక్తులెట్లు సంభవించుచున్నవో అన్నమాట). అతో బ్రహ్మణస్తాః సర్గాద్యా భావశక్తయః భవన్తి-ఆ కారణముచేతనే బ్రహ్మమునకు విలక్షణమైన సృష్టి మొదలగు విచిత్ర శక్తులు సంభవించు, హే తపతాం శ్రేష్ఠ-**



**నీలతోయదసంకాశః పుణ్డరీకదళామలాయతేక్షణః సహస్రాంశుః సహస్రకిరణః పరమే వ్యోమ్ని "యో వేదనిహితం గుహాయాం పరమే వ్యోమన్", "తదక్షరే పరమే వ్యోమన్" ఇత్యాది శ్రుతిసిద్ధే ఏక ఏవావతిష్ఠతే. బ్రహ్మవ్యతిరిక్తస్య కస్యచి దపి వస్తున ఏకస్వభావస్యైకకార్యశక్తియుక్తస్యైకరూపస్య రూపాన్తరయోగః స్వభావాన్తరయోగః శక్త్యన్తరయోగశ్చ న ఘటతే తస్యైతస్య పరబ్రహ్మణస్తు**

నియమించుచు వాటినన్నింటిని తన శరీరముగా గలిగియుండుటచే అతడు లెక్కకు మించిన ప్రకారములతోనున్నవాడైనాడు. కనుక అతడు అనేక రూపములను పొందుచున్నాడనియు చెప్పవచ్చును. ఇట్లు తన సంకల్పలేశము చేత సర్వాశ్చర్యమై, అతి విచిత్రమైయుండు ఈ లీలావిభూతి అంతటిలోను అంతరాత్మగా ప్రవేశించి ఆకారణముచే అనేకప్రకారములతోకూడినవానిగా ఉండునపుడును అతడు పరమమైన నిత్యవిభూతికంతకును నాథునిగను, అత్యాశ్చర్యకరమైన విగ్రహవిశిష్టుడుగను ఆకారణముచే సాటియైనవారుగాని అధికులైనవారుగాని లేనివానిగా అద్వితీయునిగాయున్నాడు. 'యో వేద నిహితం' 'తదక్షరే' ఇత్యాదిశ్రుతివాక్యములన్నియు అసంఖ్యేయమైన కల్యాణగుణవిశిష్టునిగను, సమస్తమైన ఈశ్వరులకును ఈశ్వరునిగను పరబ్రహ్మమనియు, పురుషోత్తముడైన నారాయణుడనియు, అందుచే అనంతమైన ఆశ్చర్యభూతుడనియు, వర్షుకవలాహకమువంటిదియు, తామర పుష్పముల రేకులవంటి నిర్మలమైన పొడవైన విశాలమైన నేత్రములు గలదియు కోటిసూర్యులప్రకాశముగల లెక్కకు మించిన కిరణములు గలదియు అగు దివ్యమంగళవిగ్రహము గలవాడనియు, పరమాకాశమని చెప్పబడు నిత్యవిభూతిలో వసించువాడనియు శ్రుతులు ప్రతిపాదించు

---

**ఓ తపస్విశ్రేష్ఠా!, పావకస్య ఉష్ణతో యథా- నిప్పుకు ఉష్ణతాగుణమువలె, నీటిలో కనబడని ఉష్ణత, నిప్పులో కనబడుటవలె సామాన్యవస్తువులలో కనబడని ఆశ్చర్య శక్తులు విసజాతీయుడైన భగవానునికి సంభవించవచ్చునని తాత్పర్యము.**

**తదాహ- బ్రహ్మము విచిత్రమైన, అనన్తమైన శక్తులతోనున్నదనుటకు ప్రమాణమును చెప్పుచున్నారు. అక్రూరుడు భగవానుని చూచి, చెప్పు వాక్యమిది. కృష్ణ- ఓ కృష్ణా! ఏతన్మహాశ్చర్యం జగత్ యస్య మహాత్మనో రూపమ్- ఈ**

**సర్వవస్తువిసజాతీయతయా సర్వస్వభావత్వం, సర్వశక్తియోగశ్చేత్యేకస్యైవ విచిత్రానన్తనానారూపతా చ పునరప్యినన్తాపరిమితాశ్చర్యయోగేనైక రూపతా చ న విరుద్ధేతి వస్తుమాత్రసామ్యాద్విరోధచిన్తా న యుక్యేత్యర్థః। యథోక్తం**

చున్నవిగదా! "విచిత్రమైనదియు, పరస్పరవిరుద్ధములవలె తోచుస్వభావము, శక్తి, రూపము - వీటితోకూడిన ఒక వస్తువు ఉండసాధ్యమా?" అని శంకించుట భగవానుని విషయమందు యుక్తముకానేరదు. భగవానుడు తప్ప ఇతర వస్తువులకు గదా తమకు సహజమైనస్వభావమును, శక్తిని, రూపమునుకంటె వేరైన స్వభావశక్తిరూపములు అమరియుండవని ఒక నియమమును చెప్పవచ్చును? సమస్తవస్తువులకంటెను విలక్షణుడైన భగవానుని విషయమున అన్నివైభవములును సకలశక్తులును చేరియుండుట ఉపపన్నమగుటచేత అతడికి ఆశ్చర్యకరమైన, అసంఖ్యేయమైన ప్రకారములనుగలిగియుండుట, అట్లే లెక్కకు మించినవియు, అనవధికమైనవియు ఆశ్చర్యకరమైనవియునగు దివ్యాయుధభూషణముల యోగముచేతను సరియైనవాడుగాని,

**అత్యాశ్చర్యకరమైన జగత్తు ఏ మహాత్ముని రూపమో, తేనాశ్చర్యవరేణ భవతా అహం సంగతః- అట్టి ఆశ్చర్యకరమైన నీతో నేను చెప్పుచున్నాను.**

**తదేతత్-** ఇంతవరకును అనేకవిషయములు వివరించబడినవి. అనేక అర్థములు నిష్కర్షింపబడినవి. ఇవియన్నియు, శ్రుతివాక్యములనే ఆధారముగా గలవి. కొన్ని శ్రుతులనుమాత్రముచూచి ఈ నిష్కర్షములు చేయబడలేదు. శ్రుతులలో ఆపాతత తోచిన అర్థములను మాత్రము చూచి, ఇవి చెయ్యబడలేదు. కాని సకలశ్రుతులను దీర్ఘముగా విచారించి, బాగుగా పర్యాలోచనమును చేసి ఈ నిర్ణయములు చేయబడియున్నవి' అనువిషయమును ఇచ్చట సూచించు చున్నారు. భేదశ్రుతులనుమాత్రము అనుసరించి, అభేదశ్రుతులను అనాదరించి గాని, అభేదశ్రుతులనుమాత్రము ఆదరించి భేదశ్రుతులను అనాదరించిగాని, ఈ నిర్ణయములు చేయబడినవిగాదు. కాని సర్వశ్రుతివాక్యములను ఆదరించి పూర్వమే శిష్టులచేగ్రహించబడినమార్గముననే అన్నింటికిని సమంజసమైన అర్థమే ఇచ్చట వివరింపబడినది అని తాత్పర్యము. దానిని చెప్పుటకొరకు ఇప్పుడు శ్రుతివాక్యములు ప్రకృతవిషయముగా ఎట్లు భేదించుచున్నవో చెప్పుచున్నారు. మొదట



**"శక్తయః సర్వభావానామచిన్త్యజ్ఞానగోచరాః।**
**యతోఽతోబ్రహ్మణస్తాస్తు సర్వాద్యాభావశక్తయః।**
**భవన్తి తపతాం శ్రేష్ఠపావకస్య యథోష్ణతా॥"**

**ఏతదుక్తం భవతి-"సర్వేషామగ్నిజలాదీనాం భావానామేకస్మిన్నపి భావే దృష్టైవ శక్తిస్తద్విసజాతీయపావకే భాస్వరతోష్ణతాదిశక్తిర్యథా దృశ్యతే, ఏవమేవ సర్వవస్తువిసజాతీయేబ్రహ్మణిసర్వసామ్యం నానుమాతుం**

అధికుడుగాని లేక ప్రకారిగానుండు స్వభావమును అతనివిషయమున విరుద్ధములు కానేరవు. కేవలము అతడును వస్తువు అనుకారణముచేతనే అతనివిషయమునను, ఇతరవస్తువులలోకనబడు విరోధచింతను చేయుట యుక్తముకాదు. ఇదియే 'ఏకత్వే సతి' ఇత్యాదిశ్లోకార్థము.

యథోక్తమ్- "శక్తయః సర్వభావానామ్"ఇత్యాదిశ్లోకము దీనికి ప్రమాణము. ఈ శ్లోకమునకు అర్థము- 'అగ్ని,జలాది పదార్థములలో ఒకదాని లోకనబడు శక్తియే దానికంటెను విలక్షణమైన వేరొక పదార్థమున కనబడవలె నని భావించుట యుక్తముగాదు. నీటిలోకనబడని ప్రకాశము ఉష్ణతాది శక్తులు నీటికంటె విలక్షణమైన అగ్నిలో కనబడుటలేదా? అట్లే ఇతర పదార్థములన్నిటి

**సృష్టిప్రళయవిషయమైన శ్రుతులు ఎట్లు భేదించుచున్నవి అనువిషయము సూచింపబడుచున్నది-**

**ప్రమాణాన్తరాపరిదృష్ట-** తత్త్వములు ఎన్ని అనియు, వాటి పరిణామక్రమమును శ్రుతులనుండియే తెలుసుకొనదగినవి. అతీంద్రియమైన విషయములలో శాస్త్రమొకటియే ప్రమాణమగును కదా!

**అనేకవిధాః శ్రుతయః-** కొన్ని శ్రుతులు తేజస్, అప్, అన్నము- వీటిని గురించి మాత్రము చెప్పుచున్నవి. మరికొన్ని అయిదువిధములైన భూతములను గురించి చెప్పుచున్నవి. ఇంకను మరికొన్ని మహదాదుల సృష్టిని గురించియును చెప్పుచున్నవి. ఇట్లు శ్రుతులు భిన్నములైయున్నవని లెక్కించి ఇచ్చట "శ్రుతులు అనేకవిధములు' అని చెప్పబడియున్నది.

**అపరిమితపరిణామ-** లెక్కలేనన్నిమార్పులుగల తత్త్వములు మూడు అని మనసిద్ధాంతము. అవి చేతనము, అచేతనము, ఈశ్వరుడు. వీటిలో చేతన

**యుక్తమ్"ఇతి। అతో విచిత్రానన్తశక్తియుక్తం బ్రహ్మైవేత్యర్థః। తథాహ**

**"జగదేతన్మహాశ్చర్యం రూపం యస్య మహాత్మనః।**

**తేనాశ్చర్యవరేణాహం భవతా కృష్ణసంగతః॥ ఇతి।**

**తదే తన్నానావిధానన్తశ్రుతినికరశిష్టపరిగృహీతతద్వ్యాఖ్యాన**

---

కంటె విలక్షణమైన భగవానునియందు ఏఇతరపదార్థములోకూడ కనబడని శక్తివిశేషము కనబడవచ్చును. ఆ భగవానుడు ఇతరవస్తువులవలె యుండవలె నని చెప్పుటయుక్తమైన అనుమానము కానేరదు.' కనుక బ్రహ్మము విచిత్రమైన అనన్తమైనశక్తితోనున్నదే అని సిద్ధించినది. ఈ అర్థమునే "జగదేదత్"ఇత్యాది శ్లోకము చెప్పుచున్నది.

తదేతత్-ఈవిషయములన్నియు అనేకార్థములనుగల అనంతము

---

తత్త్వమైనజీవునికి స్వరూపపరిణామములు లేవు. జ్ఞానసంకోచ వికాసరూపమైన పరిణామము మాత్రము ఉండును. ఈశ్వరతత్త్వమునకు ఎట్టి మార్పులును లేవు. అచేతనతత్త్వమనునది మూలప్రకృతియు దాని వికారములే. ఆ ప్రకృతి వికారము చెంది మహత్తు అను తత్త్వముగా మారుచున్నదనియు, ఆ మహత్తునుండి అహంకారమును పంచభూతములు మనస్సు అయిదు జ్ఞానేంద్రియములు, అయిదు కర్మేంద్రియములు అను యివి సృష్టింపబడుచున్నవనియు శాస్త్రములుచెప్పుచున్నవి. ఇవియే ఇచ్చట "లెక్కకు మించిన పరిణామములు" అనుటచే చెప్పబడుచున్నవి.

అనియతక్రమ- జగత్తుయొక్క సృష్టినిగురించి శ్రుతులు ఎన్నోస్థలములలో చెప్పుచున్నవి. కొన్నిచోట్ల తేజస్(అగ్ని), అప్(జలము), అన్నము(పృథివి)- వీటిసృష్టిమాత్రమును, మరికొన్నిస్థలములలో పంచభూతముల సృష్టినిమాత్రము, ఇంకనుకొన్ని చోట్ల మహత్తు మొదలైనవాటి సృష్టినియు, ఇట్లు అనియతముగనే శ్రుతులలో క్రమము కనబడుచున్నదిగనుక ఇచ్చట 'క్రమములు అనియతములు" అని చెప్పబడుచున్నది. మనసిద్ధాంతము ఈ సృష్టిప్రళయనిష్కర్షమును చేయునపుడు ఒక్కొక్క శ్రుతివాక్యమును మాత్రము అవలంబించిదానితో తృప్తి చెందక సమస్తవాక్యములను పర్యాలోచించి నిష్కర్షము చేయుచున్నదని భావము.

నిరవద్యమ్-బ్రహ్మము ఎట్టి దోషములు లేనిది, ఎట్టి గుణమును లేనిది



**పరిశ్రమాదవధారితమ్। తథాహి ప్రమాణాన్తరాపరిదృష్టాపరిమిత పరిణామానేకతత్వాని యతక్రమవిశిష్టౌ సృష్టిప్రళయౌ బ్రహ్మణోఽనేక**

---

లైన శ్రుతిగణములను పెద్దలచే అంగీకరింపబడిన ఆ శ్రుతివ్యాఖ్యానములను చక్కగా అర్థపురస్సరముగా అధ్యయనముచేసి తెలుసుకొనబడినవి. మొదట

---

అని చెప్పు నిర్గుణ శ్రుతులు ఇచ్చట ఉదాహరింపబడుచున్నవి.

నేహనానాస్తి- ఈ ప్రపంచములో కనబడు వస్తువులన్నియు అనేక విధములైనవిగా మనకుకనబడినను, ఈ భేదములన్నియు అపరమార్థములని భేదమును నిషేధించునట్లు కనబడు వాక్యములుదాహరింపబడినవి. వాక్యముల ఆపాతతతోచునట్టి అర్థము, ఇహ -ఈ పరమాత్మకు, నానా-భేదమనునది, కించననాస్తి- స్వల్పముకూడలేదు. యజన నానేవపశ్యతి- ఎవడు ఈపరమాత్మకు భేదమును చూచుచున్నాడో, యమృత్యో, ర్మృత్యుమాప్నోతి- అతడు సంసారము నుండి సంసారమునే పొందుచున్నాడు. యత్ర త్వస్య- అంతయు పరమాత్మగనే యున్నందున చూచువాడొకడు, తెలియునది వేరొకటి అని ఎట్లు చెప్పవచ్చును?

యః సర్వజ్ఞః- ఈ వాక్యములన్నియు 'బ్రహ్మమునకు గుణములున్నవి, అనిచెప్పునవి. సర్వజ్ఞః- సకలవిషయసంబద్ధమైన జ్ఞానము గలవాడు, సర్వవిత్- ఒక్కొక్క విషయమందును సమస్తప్రకారమైన జ్ఞానమును గలవాడని అర్థము చెప్పుటయు ఉన్నది. యస్య తపః జ్ఞానమయమ్- భగవానునికి జగత్సృష్టికి ఉపయోగించు కర్మలన్నియు కేవలము తనసంకల్పరూపమైన జ్ఞానమే. అనగా 'సంకల్పము తప్ప సృష్ట్యాదులకు ఉపకరించుటకు ఏకర్మమును అతనికి అవసరములేదు' అని అర్థము.

సర్వాణి రూపాణి- సకలవస్తువులకునునామరూపములను భగవానుడే కల్పించుచున్నాడు. ఒక్కోవస్తువును తనకర్మకు తగిన రూపములను పొందుట పూర్తిగా భగవత్సంకల్పముచేతనేనని తాత్పర్యము. విద్యుత్పురుషః- ఇది భగవానుని చెప్పును. అపహతపాప్మా- ఈ వాక్యములు భగవానుడు హేయగుణములు లేనివాడు, కల్యాణగుణపూర్ణుడు అని చెప్పుచున్నవి.

సర్వం ఖల్విదం - బ్రహ్మము ఒక్కటే పరమార్థమైన వస్తువు అని చెప్పు శ్రుతులు ఉదాహరింపబడుచున్నవి. వీటిలో సర్వం ఖలు ఇత్యాది వాక్యము

**విధాః శ్రుతయోవదన్తి। "నిరంజనం విజ్ఞాన మానందం నిర్వికారం నిష్కలం శాన్తం నిర్గుణం" ఇత్యాదికాః, నిర్గుణం, జ్ఞానస్వరూపం బ్రహ్మేతి కాశ్చనశ్రుతయోఽభిదధతి। "నేహ నానాస్తి కించన। మృత్యోః సమృత్యు మాప్నోతి య ఇహ నానేవపశ్యతి"**(క-4-10, బృ-6-4-14), **"యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్ తత్కేన కం పశ్యేత్ తత్కేన కం విజానీయాత్?"** (బృ4-4-14) **ఇత్యాదికా నానాత్వనిషేధవాదిన్యస్సన్తి కాశ్చనశ్రుతయః ।**

---

ప్రపంచముయొక్క సృష్టిప్రళయవిషయముగా సృష్టిప్రళయము రెండును తత్త్వముల పరిణామముచే కలుగుచున్నవి., తత్త్వములనేకములు, వాటి పరిణామములును లెక్కలేనివి. ఇవియన్నిటిని శ్రుతి ప్రమాణమును తప్ప ఇతరప్రమాణము దేనిచేతను తెలుసుకొనుట సాధ్యముకాదు. ఆ తత్త్వముల పరిణామక్రమమును ఆ శ్రుతిప్రమాణముచేతనే తెలుసుకొనదగినదిగా నున్నది. అట్టి సృష్టిప్రళయములను శ్రుతులు అనేకవిధములుగా వివరించినవి. రెండవది, బ్రహ్మమును వివరించునప్పుడు కొన్ని శ్రుతులు "అది నిరవద్యము, నిరంజనము, నిరంజనము, విజ్ఞానము, ఆనందము, నిర్వికారము,

---

**ప్రధానమైనది. దీని అర్థము- తజ్జలానితి- బ్రహ్మమునుండి పుట్టుటచేతను, బ్రహ్మమునందే లయించుటచేతను బ్రహ్మమువల్లనే అనుప్రవేశింపబడి జీవించి యుండుటచేతను, ఇదం సర్వం- ఈ ప్రపంచమంతయు. బ్రహ్మ ఖలు- బ్రహ్మమే గదా! జాయతే ఇతి జమ్- పుట్టుటచేత జమ్ అని చెప్పబడుచున్నది. లీయత ఇతి లమ్(లయించుటచేత లమ్), అనితీతి అన్ (జీవించియుండుటచేత అన్) తస్య జలాన్ తజ్జలాన్ అని విగ్రహము.**

**ఐతదాత్మ్యమిదం సర్వం- ఈ వాక్యమును వెనుకటి వాక్యములవలె 'బ్రహ్మము ఒక్కటే గలదు' అనుదానినే చెప్పుచున్నది.**

**పృథగాత్మానం- ఇవియన్నియు 'బ్రహ్మము వేరు, ప్రపంచము వేరని తెలియజేయు వాక్యములు. 'జీవాత్మయు, దానినినియమించు ఈశ్వరుడును వేరు వేరని తెలుసుకొనినవాడే భగవంతునికి ప్రీతిపాత్రుడగును' అని అర్థము. మొదటి రెండువాక్యముల అర్థము- ప్రజాపతిరకామయత ఇత్యాది వాక్యమును, భగవానునినుండి ప్రజాసృష్టిని బోధించుటచేత, ఆ రెండును వేరువేర'ని చెప్పు చున్నది. 'విశ్వస్య పతిమ్'- విశ్వమునకు నాథుడు అనియు, భేదమును సూచించు**



**"యఃసర్వజ్ఞః సర్వవిత్, యస్య జ్ఞానమయం తపః(ము-1-1-10), "సర్వాణిరూపాణి విచిత్యధీరో నామానికృత్వాభివదన్ యదాస్తే"**(త్తై.పు. సూ), **"సర్వే నిమేషా జజ్ఞిరే విద్యుతః పురుషాదధి"**(త్తై.నా.) **"అపహత పాప్మా విజరోవిమృత్యుర్విశోకో విజిఘత్సోఽపిపాసస్సత్యకామ స్సత్య సఙ్కల్పః"**(ఛాం.8-1-5) **ఇతి సర్వస్మిన్ జగతి హేయతయాఽవగతం సర్వగుణం ప్రతిషిధ్య। నిరతిశయకల్యాణగుణానన్త్యం సర్వజ్ఞతాం సర్వశక్తియోగం సర్వనామరూపవ్యాకరణం సర్వస్యాధారతాం చ కాశ్చన**

---

నిష్కలము, నిష్క్రియము, శాంతము, నిర్గుణము' అని బ్రహ్మమును కేవలము జ్ఞానస్వరూపముగను నిర్గుణముగను చెప్పుచున్నవి. మరికొన్ని "నేహ నానాస్తి", "యత్రత్వస్య" ఇత్యాదిశ్రుతులు ప్రపంచమందు కనబడు భేదములను నిషేధించునవిగా కనబడుచున్నవి. ఇంకను కొన్ని "య సర్వజ్ఞః", "సర్వాణి రూపాణి", "సర్వే నిమేషాః", "అపహతపాప్మా" ఇత్యాది శ్రుతులు జగత్తులో హేయముగాకనబడు గుణమొక్కటికూడ బ్రహ్మమునకు లేదనియు,

---

**చున్నది. ఇట్లే "ఈశ్వరాణాం మహేశ్వరమ్" ఇత్యాదివాక్యములును.**

**"అన్తః ప్రవిష్టః" ఇత్యాది వాక్యములు ప్రపంచమునకు బ్రహ్మమునకు నున్న శరీరాత్మభావమును వివరించుచున్నవి. "యస్య పృథివీ.."- ఈ వాక్యముల అర్థమును ...పేజీలలో చూడుడు.**

**ఇతినానారూపాణాం- ఇట్లు శ్రుతివాక్యములనేకవిధములుగనున్నవి. కేవలము అభేదము నవలంబించు శాంకరపక్షమునను భేదాభేదమునవలంబించు ఇతరపక్షములును, ఈ శ్రుతులును పరస్పరము విరోధించుచున్నవనునది స్పష్టము. "తత్ త్వమసి" ఇత్యాదివాక్యములను తమపక్షమునకు తగినట్లుగా అర్థమును చెప్పునపుడు ముఖ్యార్థత్యాగముచేసి లక్షణనే అవలంబించి అర్థమును చెప్పుట జరిగినది. విశిష్టాద్వైతపక్షమందు విరోధమును లేదు, ముఖ్యార్థపరిత్యాగ మును లేదు. అదెట్లనగా- "అవికారశ్రుతయః"ఇత్యాదివాక్యములచే తెలుపు చున్నారు.**

**అవికారశ్రుతయః- 'బ్రహ్మము ఎట్టిమార్పులులేనిది'అనిచెప్పు శ్రుతులు బ్రహ్మముయొక్క ధర్మిస్వరూపమునకు ఎప్పుడును ఎట్టి మార్పులును లేవు అనునదే మన సిద్ధాంతముగనుక 'అవికార'అనుటకు మేము ముఖ్యార్థమునే చెప్పుదుము.**

**ప్రాకృతహేయగుణనిషేధపరతయా- ఈ ప్రపంచమందు కనబడు**

శ్రుతయో బ్రువన్తి। "సర్వంఖల్విదం బ్రహ్మ తజ్జలానితి(ఛాం. 3-14-1) "ఐతదాత్మ్యమిదం సర్వం"(ఛాం.6-8-7) ఇత్యాదికా బ్రహ్మసృష్టం జగన్నానాకారం ప్రతిపాద్య తదైక్యం చ ప్రతిపాదయన్తి కాశ్చన శ్రుతయః। 'పృథగాత్మానం ప్రేరితారం చ మత్వా"(శ్వే.11) "భోక్తా భోగ్యం ప్రేరితారంచ మత్వా"(శ్వే.1) "ప్రజాపతిరకామయత ప్రజాః సృజేయేతి" "పతిం విశ్వస్యాత్మేశ్వరం శాశ్వతం శివమచ్యుతం"(తై.నా), "తమీశ్వరాణాం పరమం మహేశ్వరం తం దేవతానాం పరమంచ దైవతమ్"(శ్వే.6), "సర్వస్య వశీ సర్వస్యేశానః"(బృ.6-4-22) ఇత్యాదికాః బ్రహ్మణః సర్వస్మాదన్యత్వం, సర్వస్యేశితవ్యత్వం, ఈశ్వరత్వం చ బ్రహ్మణః, సర్వస్య శేషతాం, పతిత్వం చేశ్వరస్య కాశ్చన ప్రతిపాదయన్తి। "అన్తః ప్రవిష్టః శాస్తా జనానాం సర్వాత్మా"(యజురారణ్య.3-20), "ఏష

---

'బ్రహ్మము లెక్కకుమించిన విశేషమైన కల్యాణగుణములను గలదనియు, అది పూర్తిగా కేవలము జ్ఞానస్వరూపము, అది సకలశక్తులకు తగియున్నది, అది సకలపదార్థముల లోపల ప్రవేశించి వాటికి నామరూపములను ఇచ్చినది, అదిసమస్తమునకు ఆధారము" అనియు చెప్పుచున్నవి. ఇంకనుకొన్ని "సర్వం ఖలు", "ఐతదాత్మ్యమ్" ఇత్యాదిశ్రుతులు "బ్రహ్మముచే సృష్టింపబడిన జగత్తంతయు అనేకవిధములైనదిగానుండుటచేతను అంతయు బ్రహ్మమే"

---

పదార్థములన్నియు ప్రకృతి అను అచేతనవస్తువుయొక్క వికారములు. వాటి యందు కనబడు గుణములన్నియు హేయములు. అట్టిగుణమొక్కటియును భగవానునియందు లేదని మన సిద్ధాంతము. 'నిర్గుణం' అంటే "ఇటువంటి హేయగుణములేవియును లేనిది బ్రహ్మము' అనియే అర్థమును చెప్పుటచేత ముఖార్థపరిత్యాగప్రసంగము మన సిద్ధాంతమందు రానేరాదు.

నానాత్వనిషేధవాదాః- 'బ్రహ్మము అనునది ఆత్మ, చేతనాచేతనవస్తువులనునవి దానికి శరీరము' అనియేగదా మన సిద్ధాంతము! శరీరముగానుండు వస్తువులు అనేకవిధములైనవైనను, శరీరిగానుండు బ్రహ్మమునకు నానాత్వమును మనము అంగీకరించలేదుగనుక నానాత్వమును నిషేధించువాక్యములు మనపక్షమున ముఖ్యార్థమునుగలవియే.



ఆత్మాన్తర్యామ్య- మృతః(బృ.5-7), "యస్య పృథివీ శరీరం, యస్యాపః శరీరం, యస్య తేజః శరీరం, యస్యావ్యక్తం శరీరం, యస్యాక్షరం శరీరం, యస్య మృత్యుః శరీరం, యస్యాత్మా శరీరం(బృ.5-7) ఇతి బ్రహ్మవ్యతిరిక్తస్య సర్వస్య వస్తునో బ్రహ్మణశ్చ శరీరాత్మభావం దర్శయన్తి కాశ్చన।

ఇతి నానారూపాణాం వాక్యానామవిరోధో ముఖ్యార్థాపరిత్యాగశ్చ

---

అని చెప్పుచున్నవి.మరికొన్ని "పృథగాత్మానమ్", "భోక్తా", ప్రజాపతిః","పతిం విశ్వస్య", "తమీశ్వరాణాం", "సర్వస్య వశీ" ఇత్యాది శ్రుతులు, 'బ్రహ్మము ఇతరపదార్థములనన్నింటికంటెను విలక్షణము, ఇతరపదార్థములన్నియు దానికి శేషభూతములు. అది అన్నిటికిని శేషి' అని చెప్పుచున్నవి. ఇంకను మరికొన్ని "అన్తః ప్రవిష్టః", "ఏష ఆత్మా", "యస్యపృథివీ" ఇత్యాదిశ్రుతివాక్యములు 'బ్రహ్మేతరవస్తువులన్నియు బ్రహ్మమునకు శరీరము, బ్రహ్మము వాటికి ఆత్మ' అని ఆరెంటికిని ఉన్న శరీరాత్మసంబంధమును బోధించుచున్నవి.

ఇతి నానారూపాణామ్.. ఇట్లు పలువిధములుగా శ్రుతివాక్యము

---

సర్వవిలక్షణత్వ- ఇది "బ్రహ్మము వేరు, ఇతరములైనవి వేరు అని భేదమును చెప్పు వాక్యము మనపక్షమున 'అవి వేరు' అనియే. అందుచే దీనికి ముఖ్యార్థత్వము వ్యక్తము.

జ్ఞానానందమాత్రవాది- 'బ్రహ్మము కేవలము జ్ఞానమే' అని కొన్ని శ్రుతులు చెప్పుచున్నవి. దీనిని చూచి, 'దానికి ధర్మభూతముగా వేరు జ్ఞానమేదియు లేదు' అని నిర్విశేషవాదులు వాదింతురు. "బ్రహ్మము సర్వజ్ఞము" అని చెప్పు శ్రుతివాక్యములను వారు ఆదరించరు. మేము 'బ్రహ్మస్వరూపము కేవలము జ్ఞానము' అని మొదటి వాక్యములు చెప్పుచున్నవనియు, 'జ్ఞానస్వరూపమైన బ్రహ్మమునకు జ్ఞానమను ఒకధర్మమునున్నది' అనునది రెండవవాక్యములు చెప్పుచున్నవనియు అర్థమునుచెప్పుటచేత రెండువిధములైన వాక్యములును మన పక్షమున ఆదరించబడుచున్నవి. కాని 'ఎక్కడైనను జ్ఞానమునకు జ్ఞానము ధర్మముగా ఉండుటను చూచుచున్నామా? అందుచే మీరు చెప్పునది యుక్తికి విరుద్ధము'అని వారు ఆక్షేపించవచ్చును. శ్రుతిలో చెప్పబడియున్న విషయములలో మనము

**సంభవతి తథైవ వర్ణనీయం, వర్ణితం చ। అవికారశ్రుతయః స్వరూప పరిణామపరిహారాదేవముఖ్యార్థాః। నిర్గుణవాదాశ్చ ప్రాకృతహేయగుణ నిషేధపరతయా వ్యవస్థితాః। నానాత్వనిషేధవాదాశ్చ ఏకస్యైవ బ్రహ్మణః**

---

లన్నిటికిని పరస్పరవిరోధమెట్లురాదో, ఎట్లన్నిటికిని ముఖ్యార్థముననుసరించియే సమన్వయము చెయ్యబడవలెను, అట్లే సమన్వయించబడినది. 'బ్రహ్మమెట్టి మార్పులను పొందదు' అనిచెప్పు వాక్యములన్నియు, 'బ్రహ్మముయొక్క స్వరూపమునకు మార్పులేదు' అని వివరించుచున్నవని మేము చెప్పుటచే, వాటికి ముఖ్యార్థమే చెప్పబడినది. 'బ్రహ్మమునకు గుణములేదు' అని చెప్పు వాక్యములన్నియు 'ఈ ప్రాకృతలోకమందు కనబడు హేయ గుణములు ఏమియు బ్రహ్మమునకు లేవు' అనుఅర్థమును గలవగుటచే వాటికి ఎట్టిలోటును సంభవించలేదు. 'ప్రపంచము అనేకవిధములైనది' అను

---

**యుక్తివిచారము చేయకూడదనునది మా మొదటిసమాధానము. ఇక రెండవది– 'యుక్తి విరోధము లేదు' అనిచెప్పుదుము. లోకములో జ్ఞానమును జ్ఞానము ధర్మముగా ఆశ్రయించుటలేదు అన్నది యథార్థమే. అనగా 'మరియొక దానికి ధర్మముగా నుండు ధర్మభూతజ్ఞానమునకు వేరొకజ్ఞానము ధర్మముగానిలువ లేదు' అని చెప్పబడినది. అది యుక్తమే. ప్రకృతమున మరియొకదానికి ధర్మముగానుండు జ్ఞానమునకు జ్ఞానాశ్రయము చెప్పబడలేదు. బ్రమ్మముయొక్కస్వరూపమైన జ్ఞానము మరియొక ధర్మభూతము కాదు. కనుక దానిని జ్ఞానమను ఒకధర్మము ఆశ్రయించియుండునని చెప్పుటలో ఎట్టి అనుపపత్తియు ప్రసంగించదు. అంతేకాక, లోకములోకనబడు వ్యాప్తిబలము సరిపోవునది కాదు. 'లోకమందు జ్ఞానమనునది ఒక వస్తువుయొక్క ధర్మముగనే కనబడుటచే బ్రహ్మము యొక్క స్వరూపమైన జ్ఞానమును వేరొక వస్తువునకు ధర్మముగా ప్రసంగించునే' అని లోకవ్యాప్తిని అవలంబించి చేయబడు చోద్యమునకు వారును 'శ్రుతిబలముచే ఆ ప్రసక్తి అడ్డుకొనబడును' అనియే సమాధానము చెప్పవలెనుగనుక శ్రుతిబలమును లౌకికవ్యాప్తి బాధించదు అనియే ఒప్పుకొనవలెను. అటువంటి శ్రుతిబలమేప్రకృతమున మనకు అవలంబమని చూపుటకే, ఇచ్చట 'సర్వస్మాదన్యస్య' ఇత్యాదియైన అనేకవిశేషణములు ప్రయోగించబడినవి. బ్రహ్మముయొక్క సర్వవైలక్షణ్యము మొదలైనవాటిని మనము ఎట్లు శ్రుతిబలముచే**



**శరీరతయా ప్రకారభూతం సర్వం చేతనాచేతనం వస్త్వితి సర్వస్యాత్మతయా సర్వప్రకారం బ్రహ్మైవావస్థితమితి సురక్షితాః। సర్వవిలక్షణత్వపతి**

---

దానిని నిషేధించువాక్యములన్నియు 'బ్రహ్మమనునది ఒకటే, చేతనాచేతనములైన ఇతరవస్తువులన్నియు ఆ బ్రహ్మమునకు శరీరముగానుండి దానికి ప్రకారములుగానున్నవి. ఇట్లన్నిటికిని ఆత్మగాను కనుక ప్రకారిగాను బ్రహ్మము ఉండుటచే అదిఒక్కటే ఉన్నది' అను అర్థమును చెప్పుచున్నవియని మేముఒప్పుకొనుటచే వాటికిని హాని లేదు. 'బ్రహ్మము ఇతరములకంటెను విలక్షణము; ఇతరములన్నింటికిని శేషి; వాటన్నిటికిని నియన్త; సకలకల్యాణ

---

**అంగీకరించుచున్నామో, అట్లే స్వరూపమైయున్నజ్ఞానమునకు ఒక ధర్మభూత జ్ఞానముయొక్క ఆశ్రయమును మనము అంగీకరించవలెనని సూచన.**

**పరస్యబ్రహ్మణోమలప్రత్యనీకానందరూపజ్ఞానమేవ స్వరూపనిరూపక ధర్మః– నిర్మలమైన ఆనందరూపమైన జ్ఞానమే బ్రహ్మముయొక్క స్వరూపనిరూపక ధర్మము. ఏ ధర్మముతో మనము ఒక వస్తువుయొక్క స్వరూపమును తెలుసుకొను చున్నామో, ఆధర్మము ఆవస్తువునకు స్వరూపనిరూపకధర్మమగును.**

**ఐక్యపాదశ్చ– 'అంతయు బ్రహ్మమే' అని చెప్పు వాక్యములు మనము శరీరాత్మభావమునవలంబించి సామానాధికరణ్యముఖ్యార్థము చెప్పుటచే ఈ వాక్యములన్నియు మనచే ముఖ్యార్థము చెప్పబడినవగుచున్నవి. శరీరమును చెప్పు శబ్దములన్నియు శరీరిపర్యంతము ముఖ్యార్థమున్నవేనని మన సిద్ధాంతము.**

**ఏవం చ సతి– 'ఇట్లు అన్నిశ్రుతులను మీరు ఆదరించుపక్షమున మీరు భేదవాదులా? లేనిచో అభేదవాదులా లేక భేదాభేదవాదులా? అని ఒక చోద్యము చేయబడుచున్నది. సర్వస్యవేదవేద్యత్వాత్– 'మూడును వేదములచే తెలియబడవలసినవేగనుక మూడింటిని మేము సమర్థించుచున్నామ'ని సమాధానమని సర్వశరీరతయా ఇత్యాదివాక్యముచేత ఉపపాదించుచున్నారు.**

**నను చ–'ఇట్లుమూడును అంగీకరింపబడుచున్నవనిచెప్పుట అయుక్తము ఐక్యజ్ఞానమొక్కటే మోక్షమునకు సాధనమనిగదా శ్రుతులు చెప్పుచున్నవి' అనుఒక చోద్యమును శంకించుకొని దానికిసమాధానము చెప్పుచున్నారు. ఆ సమాధానరీతి క్రిందివిధముగానున్నది. 'కొన్నివాక్యములు ఐక్యజ్ఞానమును మోక్షసాధనమని చెప్పుట ఒప్పుకొన్నను, మరికొన్నివాక్యములు భేదజ్ఞానమునేమోక్షసాధనమనిచెప్పు**

**త్వేశ్వరత్వ సర్వకల్యాణగుణాకరత్వ సత్యకామత్వసత్యసంకల్పత్వాది వాక్యం తదభ్యుపగమాదేవ సురక్షితమ్। జ్ఞానానందమాత్రవాది చ, సర్వస్మాదన్యస్య సర్వకల్యాణగుణాశ్రయస్య సర్వేశ్వరస్య సర్వశేషిణః సర్వాధారస్య సర్వో త్పత్తిస్థితిప్రళయహేతుభూతస్య నిరవద్యస్య**

---

గుణములకు స్థానమైనవాడు.; అతడి సంకల్పము, కామము అంతయు సత్యమే' అనిచెప్పు వాక్యములన్నియు ఆగుణములన్నియు మనచే యథా తథముగా అంగీకరించబడుటచే అట్లే స్థిరమైనవి. 'బ్రహ్మము కేవలము జ్ఞానమే, కేవలము ఆనందమే' అని చెప్పు వాక్యములును ముఖ్యార్థములను గలవియే. ఎట్లనగా- బ్రహ్మముయొక్క స్వరూపమును తెలియచేయు ధర్మము నిర్దోషమైన, ఆనందరూపమైన జ్ఞానమనియే మన సిద్ధాంతము. ఆధర్మమును గల ధర్మియు స్వయంప్రకాశముగా నుండుటచే ఆ ధర్మిస్వరూపమును

---

**చున్నవే! వాటిగతి ఏమి? ఐక్యజ్ఞానమునుబోధించు వాక్యములకు అవి విరుద్ధ ములుగానున్నందున అవి అనాదరించతగినవనిచెప్పుట సమంజసముకాదు.'ఇవి అనాదరణీయములే' అని ఆక్షేపించినచో దానికి ప్రత్యుత్తరముచెప్పుట సాధ్యము కాదు, కనుక ఇట్టిపరస్పరవిరుద్ధమురాకుండ విషయవిభాగము చేయవలెను' ఇదియే సమాధానము. ఎట్లు విరోధమురాకుండ విషయవిభాగము చేయవలెనో చూపి ఇట్టి విభాగముచేయుట తాముచేయుకార్యముగాదని పూర్వాచార్యులు అట్లు చేసియున్నారనియు నిరూపించుచున్నారు.**

**గమ్యతే- 'ఐక్యజ్ఞానము మోక్షమునుసాధించియిచ్చున'ని స్పష్టముగాచెప్ప బడలేదని ఈ 'గమ్యతే'(ఊహింపబడుచున్నది)అనుపదము చూపుచున్నది. దీనికి ప్రతిగా 'సాక్షాదమృతత్వప్రాప్తిసాధనమ్' అనితరువాత చెప్పబడినది గమనీయము. నిజముగనే 'తత్త్వమసి ఇత్యాది ఐక్యశ్రుతివాక్యములలో మోక్షము సాధింపబడున'ని కంఠోక్తముగా చెప్పబడలేదు. 'పృథగాత్మానమి'త్యాది భేదవాక్యములలో 'అమృతత్వమేతి'(మోక్షమునుపొందున)నునది స్పష్టముగా చెప్పబడుచున్నది.**

**అన్తర్యామిరూపేణావస్థితస్య- ఐక్యజ్ఞానము మోక్షమును సాధించి యిచ్చునను శ్రుతివాక్యవిషయము ఈవాక్యముచేతను, పృథక్త్వజ్ఞానము మోక్షసాధనమని చెప్పు శ్రుతివిషయము, 'ఏవంభూతాత్'ఇత్యాదిచేతను**



**సర్వాత్మభూతస్య పరస్య బ్రహ్మణః స్వరూపనిరూపకధర్మోమల ప్రత్యనీకానందరూపజ్ఞానమేవేతి స్వప్రకాశతయా స్వరూపమపి జ్ఞానమేవేతి చ ప్రతిపాదనాదనుపాలితమ్। ఐక్యవాదాశ్చ శరీరాత్మభావేన సామానాధికరణ్యముఖ్యార్థతోప- పాదనాదేవ సుస్థితాః।**

**ఏవం చ సతి అభేదో వా భేదో వా ద్వ్యాత్మకతా వా వేదాన్తవేద్యః కోయమర్థఃసమర్థితో భవతి? సర్వస్య వేదవేద్యత్వాత్సర్వం సమర్థితమ్। సర్వశరీరతయా సర్వప్రకారం బ్రహ్మైవావస్థితమిత్యభేదసమర్థితః। ఏకమేవ బ్రహ్మ నానాభూతచిదచిద్వస్తుప్రకారం నానాత్వేనావస్థితమితి**

---

కేవలము జ్ఞానమనియేగదా ప్రతిపాదనము చెయ్యబడినది. అంతేకాకా పరబ్రహ్మము సమస్తకల్యాణగుణములకు స్థానమైయుండుటచే అది వేరు వస్తువులనన్నింటికంటెను విలక్షణము, అన్నింటికిని నియంత, శేషి, ఆధారము. అన్నింటియొక్క ఉత్పత్తి, స్థితిప్రళయములకు కారణము, దోషరహితము, వికారములు లేనిది, అన్నిటికి ఆత్మగానున్నది'అని శ్రుతి చెప్పుచున్నదిగదా! బ్రహ్మమే అని చెప్పువాక్యములును శరీరాత్మసంబంధమును ఆధారముగా ముఖ్యార్థమున్నవని ఉపపాదనము చేయబడుటచేసురక్షితములగుచున్నవి.

ఏవం చ సతి- ఇట్లు చెప్పుటచే భేదము, అభేదము భేదాభేదము అని మూడుసిద్ధాంతములలో ఏది వేదాన్తశాస్త్రముచే బోధింపబడునదిగా సమర్థింపబడినదని ప్రశ్నించుపక్షమున 'మూడును వేదముచే బోధింపబడుట చేత మూడును సమర్థింపబడుచున్నవని సమాధానముచెప్పుచున్నాము. 'సకల వస్తువులను శరీరముగాగలదిగనుక సకలమును ప్రకారముగా గల బ్రహ్మము ఒక్కటే' అని మామతముగనుక, అభేదము సమర్థితమైనది. ఒకే బ్రహ్మము అనేకవిధములైన చేతనాచేతనవస్తువులను ప్రకారముగా కలిగియుండి

---

**వివరింపబడును. ఈ వివరణములు పూర్వమే పలుస్థలములలో ఈగ్రంథములోనే చేయబడుటచేత ఇచ్చుట సంగ్రహముగా సూచింపబడుచున్నది.**

**భోక్తా భోగ్యం ప్రేరితారం చ మత్వేతి - ప్రకృతశ్రుతివాక్యములకు 'అభేదజ్ఞానము మోక్షసాధనమ'ని తాత్పర్యముకాదని పూర్వమే నిరూపింపబడినది. ఇప్పుడు ఆ వాక్యములకు భేదాభేదజ్ఞానము మోక్షసాధనము అనికూడ తాత్పర్యము కాదని నిరూపించబడుచున్నది. బ్రహ్మము అచేతనపదార్థములకు అన్తర్యామిగను**

**భేదాభేదౌ సమర్థితౌ। అచిద్వస్తునశ్చిద్వస్తునశ్చేశ్వరస్య చ స్వరూపస్వభావ వైలక్షణ్యాదసంకరాచ్చ భేదః సమర్థితః।**

**నను చ, 'తత్త్వమసి శ్వేతకేతో తస్య తావదేవ చిరమ్'(ఛాం. 6-8-7) ఇతి ఐక్యజ్ఞానమేవ పరమపురుషార్థలక్షణమోక్షసాధనమితి**

---

అనేకములుగనున్నదని మేము చెప్పుటచే భేదాభేదము సమర్థితమైనది; 'అచిద్వస్తువులును చిద్వస్తువులును స్వరూపస్వభావములనురెండంశములలోను ఈశ్వరునికంటె విలక్షణములు. వాటికిని ఈశ్వరునికిని సాంకర్యములేదు' అనియు మేము అంగీకరించుటచే భేదము సమర్థితమగుచున్నది.

నను చ 'తత్త్వమసి' ఇత్యాదివాక్యమును గమనించినపుడు పరమపురుషార్థమైన మోక్షమునకు ఐక్యజ్ఞానమే (అన్నియునొక్కటేనను జ్ఞానమే)

---

**చేతనులకు అంతర్యామిగను కేవలము తన స్వరూపముతోను ఇట్లు మూడు విధములైన అవస్థలలోనున్నది.' అనియే ఈ శ్రుతివాక్యములతాత్పర్యమని చెప్పబోవుచు మొదట అచేతనపదార్థములస్వభావములను, పిదప చేతనస్వభావములనుచెప్పుచున్నారు. ఈ అవస్థానములను సద్వారకావస్థలనియు అద్వారకావస్థలని చెప్పుటగలదు. చేతనాచేతనములకు అన్తర్యామిగానుండుట సద్వారకము. కేవలము స్వరూపముతోనుండుట అద్వారకము.**

**అచేతనత్వాత్, పరార్థత్వం సతతం వికారాస్పదత్వమ్- ఇవి భోగ్య వస్తువుల స్వభావములు. భోగ్యవస్తువులన్నియు అచేతనములు(అనగా వాటికి జైతన్యము లేదు) వాటిని పరార్థములు(ఇతరుల ప్రయోజనమునకేయున్నవి). అవి ఎప్పుడును మార్పు చెందుతునే యుండును(వాటి స్వరూపము సృష్టిదశలోను, ప్రళయదశలోను మార్పును పొందుచునే యుండును). ఈ అర్థమును**

**"అచేతనాపరార్థా చ నిత్యం సతతవిక్రియా"**

**అను శ్లోకము చెప్పుచున్నది.**

**నానావిధజ్ఞానసంకోచవికాసౌ అచిద్వస్తుసంసర్గః, ఉపాసనాన్మోక్షః- ఇవి భోక్తయైన జీవుని స్వభావములు. జీవునికి స్వరూపమార్పులు లేకపోయినను, ధర్మభూతజ్ఞానముయొక్క మార్పులు జన్మాంతరకర్మయొక్క కార్యము ఆ కర్మయొక్క ఫలముగనే జీవునికి అచేతనమైనదేహముయొక్క చేరుట కలుగుచున్నవి. భగవదుపాసత్తిచే ఆయాకర్మబంధములు తొలగి, జీవునికి మోక్షము జీవునికి**



**గమ్యతే। నైతదేవమ్। "పృథగాత్మానం ప్రేరితారంచ మత్వా జుష్టస్తతస్తేనా ఒమృతత్వమేతి(శ్వే-1) ఇతి ఆత్మానం ప్రేరితారం చాన్తర్యామిణం పృథఙ్మత్వా, "తతః'-పృథక్త్వజ్ఞానాద్ధేతోః, 'తేన'-పరమాత్మనా, జుష్టో ఒమృతత్వమేతీతి సాక్షాదమృతత్వప్రాప్తిసాధనమాత్మనో నియన్తుశ్చ పృథగ్భావజ్ఞానమేవేత్యవగమ్యతే। 'ఐక్యవాక్యవిరోధాదేతదపరమార్థ సగుణబ్రహ్మప్రాప్తివిషయమిత్యభ్యుపగన్తవ్యమ్' ఇతిచేత్, పృథక్త్వజ్ఞానస్యైవ సాక్షాదమృతత్వప్రాప్తిసాధనత్వశ్రవణాద్విపరీతం అస్మాన్న భవతి? ఏష ఉక్తం భవతి। ద్వయోస్తుల్యయోర్విరోధే సతి**

---

సాధనమ'నిచెప్పినట్లు తోచుచున్నద?'ని ఆక్షేపించవచ్చును.' అది అట్లుగాదు. పృథక్‌జ్ఞానమే (వస్తువులన్నియు వేరువేరను జ్ఞానమే) మోక్షమునకు సాధనమని పృథగాత్మానంఅనుశ్రుతి బోధించునుగదా! జీవాత్మయు, దానిని నియమించు అంతర్యామియు వేరువేరని తెలుసుకొని అజ్ఞానముకారణముగా ఆ పరమాత్మచే అనుగ్రహింపబడినవాడు అదేమార్గముగా అమృతత్వమను మోక్షమును పొందుచున్నాడ'ని దాని అర్థముగనుక జీవాత్మయొక్కయు, దాని నియన్తయైన పరమాత్మయొక్కయు పృథక్‌జ్ఞానమునే మోక్షసాధనముగా చెప్పుచున్నదే, దానిగతియేమి?'' అని మేము తిరిగి ప్రశి&ంచలేమా? 'ఐక్యజ్ఞానమును మోక్షసాధనముగా చెప్పు వాక్యమునకు ఇది విరోధించును గనుక ఈ వాక్యమపరమార్థమైన సగుణబ్రహ్మమును పొందించు ఉపాయమును చెప్పుచున్నదనియే మేము అంగీకరించవలెనన్నచో, 'పృథక్‌జ్ఞానమునే సాక్షాదమృతత్వ(మోక్ష)ప్రాప్తికి సాధనముగా ఈ శ్రుతిచెప్పుటచేతదీనికి అనుగుణముగనే ఐక్యజ్ఞానమును సాధనముగ చెప్పు శ్రుతిని అన్వయించవలెనని మేము ఏల ప్రతిప్రశ్నము వేయకూడదు? ఇవన్నియు యుక్తమైనవాదములు కానేరవు. యుక్తమైనది ఏదియన్నచో సమానబలముగల రెండు శ్రుతివాక్యములు పరస్పరమువిరోధించునపుడు దేనికిని విరోధములేకుండ తాత్పర్యమును చెప్పుటయే యుక్తము. ప్రకృతమున విరోధమురాకుండెట్లు అర్థము చెప్పవచ్చును? అని

---

**మోక్షము సిద్ధించుచున్నది. ఇవి జీవునియొక్క స్వభావములు. ఇట్లుఅత్యన్తము భిన్నమైన భోగ్యభోక్తలైన వస్తువులకు అభేదము ఎట్లు చెప్పసాధ్యము అని ప్రశ్న.**

**భోక్త ృభోగ్యయోరన్తర్యామిరూపేణావస్థానమ్- దీనిని భోక్తకు**

**అవిరోధేన తయోర్విషయో వివేచనీయ ఇతి। కథమవిరోధ ఇతిచేత్, అన్తర్యామిరూపేణావస్థితస్య పరస్య బ్రహ్మణః శరీరతయా ప్రకారత్వాజ్జీవాత్మనస్తత్ప్రకారం బ్రహ్మైవ త్వమితి శబ్దేనాభిధీయతే, తథైవ జ్ఞాతవ్యమితి తస్య వాక్యస్య విషయః। ఏవంభూతాజ్జీవాత్ తదాత్మతయాఽవస్థితస్య పరమాత్మనో నిఖిలదోష రహితతయా సత్యసంకల్పత్వాద్యనవధికాతిశయాసంఖ్యేయకల్యాణ గుణాకరత్వేన చ**

---

అడిగినచో క్రిందివిధముగా అర్థముచెప్పిన విరోధమురాదని మేము బదులు చెప్పెదము. -పరబ్రహ్మము అన్నింటిలోను అంతర్యామిగానున్నదిగనుక అన్ని వస్తువులకును బ్రహ్మమునకు శరీరము. కనుక అవి దానికి ప్రకారములగు చున్నవి. అట్టి పరబ్రహ్మమే తత్త్వమసి అనువాక్యములోనున్న త్వమ్(నీవు) అను శబ్దముచే చెప్పబడుచున్నది. అట్లే అనుసంధించవలెను' అనునదియే ఐక్యజ్ఞానమును మోక్షసాధనముగాచెప్పుశ్రుతికి తాత్పర్యము. పృథక్జ్ఞానమును సాధనముగా చెప్పు శ్రుతియొక్క తాత్పర్యమును, 'బ్రహ్మమునకు శరీరముగా నుండు జీవాత్మకంటెను ఆ జీవాత్మకు ఆత్మగానుండు బ్రహ్మము వేరు, ఆ బ్రహ్మము ఎట్టిదోషమును లేనిది సత్యసంకల్పాది అసంఖ్యేయ కల్యాణగుణ గణములకు స్థానము, ఇట్లుండుటయే ఆ భేదమునకు కారణము, ఇదియే

---

**అన్తర్యామిగా నుండుట భోగ్యమునకు అన్తర్యామిగానుండుట అని రెండుగా విభజించవలెను. పైన త్రివిధావస్థానామ్ అని చెప్పబడినది గదా! 'ఇట్లు బ్రహ్మము మూడువిధములైన అవస్థలుగలదను జ్ఞానమే మోక్షసాధనమనియే ఈ శ్రుతి వాక్యమెుయొక్క అర్థమని వివరింపబడినది.**

**తత్త్వమసీతి-(246)-** ఈ సద్విద్యావాక్యముపూర్వాచార్యులచే సగుణ పరముగనే వివరించబడినదని చెప్పుచున్నారు. **(పృథక్త్వజ్ఞానమును మోక్షపాయ జ్ఞానముగా చెప్పెడి 'భోక్తా భోగ్యమ్' ఇత్యాదిశ్రుతి, తత్త్వమసి అనే శ్రుతికి విరుద్ధము కాదు,అందుచేత దానికి అపరమార్థవిషయత్వము చెప్పవలసిన అవసరము లేదనియు చెప్పబడినది.)**

**"యుక్తం తద్గుణకోపాసనత్వాత్॥** ఇది వాక్యకారుల వాక్యము. **"సగుణమైన బ్రహ్మమును ఉపాసించుటచే సగుణమైన బ్రహ్మమే ప్రాప్యమగునని చెప్పుట యుక్తము" అనే అర్థము సద్విద్య చెప్పుచున్నట్లు బ్రహ్మమును ఉపాసిం**



**యః పృథగ్భావః సోఽనుసంధేయ ఇత్యస్య వాక్యస్య విషయ ఇత్యయమర్థః పూర్వమేవాసకృతుక్తః।**

**"భోక్తా భోగ్యం ప్రేరితారం చ మత్వా"ఇతి। భోగ్యరూపస్య వస్తునోఽచేతనత్వం పరార్థత్వం సతతం వికారాస్పదత్వమిత్యాదయః స్వభావాః, భోక్తృజీవాత్మనశ్చ అమలాపరిచ్ఛిన్నజ్ఞానానందస్వరూపస్యైవ**

---

అనుసంధించుకొనవలసినవిషయమ'నియే ఈ వాక్యములకు అర్థమని పూర్వమే అనేకస్థలములలో చెప్పియున్నాము.

"భోక్తా భోగ్యం ప్రేరితారం"- భోక్తాఇత్యాదివాక్యమందు చెప్పబడిన భోగ్యవస్తువునకు అజ్ఞానము, పరార్థత్వము ఎల్లప్పుడును మారుచుండుట వంటివే స్వభావములు. భోక్తయైన జీవాత్మకు నిర్మలమైన, అనంతమైన జ్ఞానము, ఆనందము - ఇవియే స్వరూపము. అనాదికర్మమను అవిద్యచే సంభవించు జ్ఞానసంకోచవికాసములు భోగ్యములైయున్న అచేతనవస్తువులతో

---

**చువాడు కల్యాణగుణములతోనున్న బ్రహ్మమునే ధ్యానించుచున్నాడని అందరిచేతను అంగీకరింపబడవలెను. కనుక ఉపాసకునికి ఆగుణములతోనున్న బ్రహ్మమే ప్రాప్యమగునని చెప్పుటయు యుక్తమే.**

**ఈ వాక్యమునకు ద్రమిడాచార్యుడు భాష్యమును చెప్పిరి – 'యద్యపి... ప్రాప్యతే' అనుటచే**

**విద్యావికల్పం వదతా– ఉపనిషత్తులలో బ్రహ్మమును ఉపాసించువానికి అనేకమైన మార్గములు చూపబడినవి. ఈమార్గములకు బ్రహ్మవిద్య అను పేరు ఒక్కొక్క విద్యయందును ఆయా ఉపాసకుల శక్తి మొదలైనవాటికి అనుగుణముగ బ్రహ్మముయొక్క కొన్నికొన్నిగుణములే అనుసంధింపతగినవని చెప్పబడియున్నది. అట్లు అనుసంధింపబడు గుణములు ఆవిద్యకు అసాధారణగుణములగును. ఇట్లు కొన్నికొన్నిగుణములే ఒక్కొక్క ఉపాసకునిచేతను అనుసంధింపబడినను చివరకు అందరు ఉపాసకులచేతను పొందబడువస్తువు పరిపూర్ణమైనబ్రహ్మమే. ఉపాసనకాలమందు కొన్నిగుణములతోనున్న బ్రహ్మమే ఉపాసింపబడుచున్న దనుట సత్యమే. కాని, ఉపాస్యబ్రహ్మము ఎల్లప్పుడును సకలకల్యాణగుణ విశిష్ట బ్రహ్మమే అందరు ఉపాసకులచేతను చివరగా పొందబడుచున్నదనుటలో ఎట్టి అనుపపత్తియులేదు. సద్విద్య అను విద్యకు నిఖిలజగత్కారణత్వాదులు అసాధారణ**

**అనాదికర్మరూపావిద్యాకృత నానావిధజ్ఞానసంకోచవికాసౌ భోగ్యభూతా ఉచిద్వస్తుసంసర్గశ్చ పరమాత్మోపాసనాన్మోక్షశ్చేత్యాదయః స్వభావాః, ఏవంభూతభోక్తృభోగ్యయోరన్తర్యామిరూపేణావస్థానం స్వరూపేణ చాపరిమితగుణాద్యాశ్రయత్వేనావస్థానమితి పరస్యబ్రహ్మణస్త్రివిధావస్థానం జ్ఞాతవ్యమిత్యర్థః।**

కలసియుండుటయు పరమాత్మయందుగల భక్తిచే మోక్షమును పొందుట, ఇంకను, ఇట్టిమరికొన్ని అంశములు దాని స్వభావములు. ఇట్టి భోక్తయైన జీవునియందు అంతర్యామిగ నుండు భోగ్యమనెడి అచేతనములలో అంతర్యామిగనుండుట అనంతమైన గుణములన్నిటికిని ఆశ్రయముగా కేవలము తన స్వరూపముతోనేయుండుట. ఇట్లు ఈ మూడును బ్రహ్మము యొక్క అవస్థానములు. ఇదియే తెలియవలసిన విషయము' అనియే ఈ

**గుణములు. వాటితోకూడినదిగనే సద్విద్యానిష్ఠుడు బ్రహ్మమును ఉపాసించుచున్నాడు. ఆ ఉపాసనముచే అతడుపొందు బ్రహ్మము సకలకల్యాణగుణవిశిష్ట పరిపూర్ణబ్రహ్మమే. దహరవిద్యానిష్ఠుడు ఉపాసనకాలమందు వేరుగుణములను కొన్నింటినిస్మరించి ఆ గుణవిశిష్టబ్రహ్మమునే ఉపాసించినను వానిచే పొందబడు బ్రహ్మముగూడ సకలకల్యాణగుణవిశిష్టమైన పరిపూర్ణబ్రహ్మమే. ఈ రెండు విద్యలలో దేనినవలంబించినను, ప్రాప్యమున తేడాలేనందున ఇవి వికల్పములు. ఈ వికల్పత్వమును ద్రమిడాచార్యుడు ఈ సందర్భమున నిరూపించుచున్నారు.**

**సచ్చిత్తః- సత్తును(అనగా బ్రహ్మమును) ధ్యానించువాడు సద్విద్యానిష్ఠుడని తాత్పర్యము. నిర్భుగ్నదైవతమ్- దైవతమునుండి విడదీయబడిన(అనగా కేవలగుణములను)**

**దేవతాస్వరూపానుబంధిత్వాత్సకలకల్యాణగుగణస్య- ఉపాసకునిచే ధ్యానింపబడునవి కొన్నికొన్ని గుణములేయైనను, ఉపాసింపబడు దైవతము ఎల్లప్పుడును సకలకల్యాణగుణవిశిష్టబ్రహ్మమే.**

**ఇతి సద్విద్యాదహరవిద్యయోర్వికల్పః- ఇట్లు రెండువిద్యలకును ప్రాప్యమైన వస్తువు సగుణబ్రహ్మమేగనుక, ఆరెండును వికల్పములని తేలుచున్నది. ఈ ద్రమిడభాష్యవాక్యమునుండి సద్విద్యానిష్ఠుడును సగుణబ్రహ్మమునే పొందునని**



**తత్త్వమసి ఇతివాక్యం సద్విద్యాయాముపాస్యం బ్రహ్మ సగుణం, సగుణబ్రహ్మప్రాప్తిశ్చ ఫలమిత్యభియుక్తైః పూర్వాచార్యైర్వ్యాఖ్యాతమ్। యథోక్తం వాక్యకారేణ "యుక్తం, తద్గుణకోపాసనాత్" ఇతి। వ్యాఖ్యాతం**

శ్రుతివాక్యముల తాత్పర్యము.

"తత్త్వమసి"- అంతేకాక, తత్త్వమసి ఇత్యాది శ్రుతి సద్విద్యచే ఉపాసింపబడు బ్రహ్మము సగుణమేననియు, అట్లుచేయబడు ఉపాసనఫలమును సగుణబ్రహ్మప్రాప్తియేననియు చెప్పుచున్నదనియే పూర్వాచార్యులు వ్యాఖ్యా

**స్పష్టమగుచున్నది. కనుక 'తత్త్వమసి' అనువాక్యము సగుణబ్రహ్మపరమే కావలెను. కనుక ఇది ఐక్యతను చెప్పదు. అందుచే "భోక్తా భోగ్యం ప్రేరితారం చ మత్వా' అనువాక్యము దీనికి విరుద్ధముకాదు గనుకనే దానికి అపరమార్థవిషయత్వము కల్పించనవసరములేదు. ఇదియే దీని తాత్పర్యము.**

**నను చ- ఈవిధముగ 'తాముచెప్పిన అర్థము పూర్వాచార్యులచే చెప్పబడినదే' అనినిరూపించి ఇప్పుడు వేరొకటిశంకించుకొని దానికిసమాధానము చెప్పుచున్నారు. 'పరమాత్మ సర్వనియన్తయని, జీవవర్గమంతయు అతడిచే నియామ్యమై, కార్యములలో ప్రవర్తించుట సత్యముగనుక శాస్త్రములలో చెప్పబడిన విధినిషేధములన్నియు అర్థములేకుండ పోవునుగదా!'అని శంక. ఇదిమాత్రము గాక 'సర్వనియన్త పరమాత్మ ఒకనిని సత్కార్యములలోను, వేరొకనిని అసత్కార్యమందును ప్రవర్తింపజేయునని చెప్పునపుడు ఆ పరమాత్మకు వైషమ్యము (పక్షపాతము) నైర్ఘృణ్యము(నిర్దయ) మొదలైన చెడ్డగుణములు ప్రసంగించును కదా! అని ఇచ్చట శంకించబడుచున్నది.**

**సర్వస్మిన్ ప్రవృత్తిజాతే సర్వస్యప్రేరకః పరమాత్మా కారయితా చ- లోకమందు రాజు నియామకునిగను ప్రజలు నియమింపబడువారుగను ఉన్నను, 'దీనిని చేయుము, దీనిని చేయవద్దు'అను రాజాజ్ఞసార్థకముగదా! అట్లే శాస్త్రవిధి నిషేధములు సార్థకములుగాకూడదా?అని సందేహము రావచ్చును. రాజునకు, ప్రజలకునున్న నియంతృనియామ్యభావమువంటిదికాదు పరమాత్మకును జీవులకునుండు భావము. ప్రజలు స్వాధీనులుగనే ప్రవర్తింతురు. అపరాధములను చేసినచో దాని ఫలమైనదుఃఖమును అనుభవించుటలోమాత్రము రాజనియామ్యత్వము వారికి కలుగును. జీవులవిషయములో సాధనమును**

**చ ద్రమిడాచార్యేణ విద్యావికల్పం వదతా "యద్యపి సచ్చిత్తో న నిర్భుగ్న దైవతం గుణగణంమనసాఽనుధావేత్ తథాప్యన్తర్గుణామేవ దేవతాం భజత ఇతి తత్రాపి సగుణైవ దేవతా ప్రాప్యతే" ఇతి। సచ్చిత్తః- సద్విద్యా నిష్ఠః యద్యపి న నిర్భుగ్నదైవతం గుణగణం మనసాఽనుధావేత్- అపహతపాపత్మత్వాదికల్యాణగుణగణం దైవతాద్విభక్తం యద్యపి దహరవిద్యానిష్ఠ ఇవ న స్మరేత్, తథాప్యన్తర్గుణామేవ దేవతాం భజతే- దేవతాస్వరూపానుబంధిత్వాత్, సకలకల్యాణగుణగణస్య కేనచిత్ పరదేవతాఽసాధారణేన నిఖిలజగత్కారణత్వాదినా గుణేనోపాస్యమానా**

---

నించిరి. వాక్యకారులును "యుక్తం, తద్గుణకోపాసనాత్" అని చెప్పి యున్నారు. ఇది దహరవిద్యకును సద్విద్యకును ఉన్న వికల్పమును చెప్పు నపుడు ద్రమిడాచార్యులచే "యద్యపి...ప్రాప్యత ఇతి" అని వ్యాఖ్యానించ బడియున్నది. ఈవ్యాఖ్యానమునకు అర్థమేమనగా సచ్చిత్తః- సద్విద్య ప్రకారము భగవదుపాసనము చేయువాడు, యద్యపి న నిర్భుగ్నదైవతం గుణగణంమనసాఽనుధావేత్- దేవతనుండి వేరుచేయబడిన అపహతపాప్మ త్వాది కల్యాణగుణగణములను దహరవిద్యానిష్ఠునివలె అనుసంధానము చేయకపోయినను, తథాపి అన్తర్గుణామేవ దేవతాం భజతే- సకలకల్యాణ గుణగణములును దేవతాస్వరూపమును అనుబంధించియే యుండుటచే, ఉపాసనకాలమందు జగత్కారణత్వాది గుణములలో ఏదో ఒకగుణముతో

---

**అనుష్ఠించునపుడును వారు పరమాత్మకు పరాధీనులుగనే యున్నారు. ఇట్లు అత్యన్తము అస్వాధీనముగానుండువారికి విధినిషేధయోగ్యత ఎట్లు కలుగును? ఇది 'సర్వస్మిన్ ప్రవృత్తిజాతే' ఇత్యాదిచే చెప్పబడు భావము.**

**ఏషహ్యేవ- యం- ఏజీవుని, ఏభ్యో లోకేభ్యః- ఈలోకములనుండి ఉన్నినీషతి- మీదికి తీసుకొనిపోవుటకు కోరుచున్నాడో, తమ్- వానిని, ఏషఏవ- ఈ పరమాత్మయే, సాధుకర్మ-మంచికర్మలను, కారయతి- చేయించును. యమధో నినీషతి- ఎవనిని క్రిందకు త్రోయుటకు తలంచునో, తమ్- వానిని, ఏషఏవ- ఈ పరమాత్మయే, అసాధుకర్మ కారయతి- చెడ్డకార్యములను చేయించును. ఈ శ్రుతివాక్యములు పరమాత్మకు వైషమ్యనైర్ఘృణ్యములను చెప్పు వాటివలె కనబడుచున్నవి.**

**అత్రోచ్యతే- ఈ శంకకు సమాధానము చెప్పుచున్నారు. జీవులు తమ**



**ఽపి దేవతా వస్తుతఃస్వరూపానుబంధిసర్వకల్యాణగుణవిశిష్టైవోపాస్యతే, అతః సగుణమేవ బ్రహ్మ తత్రాపి ప్రాప్యమితి సద్విద్యాదహరవిద్యయో ర్వికల్ప ఇత్యర్థః।**

**నను చ సర్వస్య జన్తోః పరమాత్మా అన్తర్యామీ, తన్నియామ్యం చ సర్వమేవేత్యుక్తమ్। ఏవం చ సతి, విధినిషేధశాస్త్రాణామధికారీ న**

---

విశిష్టమైన దేవతయే ఉపాసింపబడినను, యథార్థముగా ఆ దేవత తన స్వరూపమునకు సహజమైన సకలకల్యాణగుణవిశిష్టునిగనే ఉపాసింపబడిన దగును. ఇతి తత్రాఽపి సగుణైవ దేవతా ప్రాప్యతే- అందుచే సగుణమైన బ్రహ్మమే దీనికి ప్రాప్యవస్తు గనుకనే సద్విద్యకును దహరవిద్యకును వికల్పము' అనియే,

"నను చ.."-ఇచ్చట మరియొక ఆక్షేపము రావచ్చును. 'సకల జంతువులకును పరమాత్మ అన్తర్యామిగానున్నాడనియు, అతడిచేతనే సమస్తమును నియమింపబడియున్నదనియు చెప్పబడినదిగదా! ఇది వస్తు స్థితిగానున్నచో, 'దీనిని చేయుము, ఇది చెయ్యవద్ద' ని చెప్పు శాస్త్రములకు

---

**చైతన్యశక్తిని, ప్రవృత్తినివృత్తులకు అపేక్షితమైన శక్తిని, కరణకళేబరాదులను పరమాత్మనుండే పొందుటచే, వారు ఎప్పుడును పరమాత్మాధీనమైన ప్రవృత్తినేగల వారనుట సత్యమే. కాని, ఆ చైతన్యాదులతో వారు స్వతంత్రులుగనే ఆరంభించు చున్నారు. ఆ ప్రవృత్తి ఆరంభమునకు పరమాత్మయొక్క అపేక్షయే లేదు. అప్పు డతడు కేవలము ఉపేక్షించువానిగనే ఉండును. అట్లే పరమాత్మయొక్క అపేక్షలేకనే జీవులు ప్రవర్తించు శక్తిగలవారుగనుండుటలోను, వారెల్లపుడును నియమింపబడు అర్హతగలవారుగనుక పరమాత్మ ఎల్లపుడును నియమించు అర్హతగలవాడుగనుకను మనమెప్పుడును పరమాత్మ నియమించుచున్నాడనియే వ్యవహరింతుము. అంతేకాక ప్రతి ప్రవృత్తిలోను సుఖదుఃఖరూపములైన ఫలములను ఇచ్చువాడు పరమాత్మయే. ఏ దేహాదులతో మనము ప్రవర్తించుచున్నామో, అవియును అట్లు స్వతంత్రముగా ప్రవర్తించు శక్తియును అతనిచే ఇయ్యబడినవే, అతనిచేతనే అవి ధరింపబడుచున్నవి. అతడు శేషి, మనము శేషభూతులము గనుక భగవానుని నియంతృత్వమునకు ఏవిధమైన లోటునులేదు. ప్రథమప్రవృత్తిలో ఇట్లు ఉ**

**దృశ్యతే। యః స్వబుద్ధ్యైవ ప్రవృత్తినివృత్తిశక్తః, స ఏవ 'ఏవం కార్యాన్ కుర్యాత్'ఇతి విధినిషేధయోగ్యః। న చైష దృశ్యతే। సర్వస్మిన్ ప్రవృత్తిజాతే సర్వస్య ప్రేరకః పరమాత్మా కారయితేతి తస్య సర్వనియమనం ప్రతి పాదితమ్। తథా చ శ్రూయతే- ఏష హ్యేవ సాధుకర్మ కారయతి తవ,**

అధికారియే లేకపోవునే. ఎవడు తన బుద్ధితో కార్యమును ప్రవర్తించు లేక కార్యమునుండి నివర్తించు శక్తిగలవానిగానుండునో వాడొక్కడే 'దీనిని చేయుము, దీనిని చేయవద్దు'' అను విధినిషేధములకు యోగ్యుడగును. అట్లు స్వతంత్రుడు ఎవడును లేడే! అంతేగాక అందరికిని ప్రేరకునిగానుండు

పేక్షించువానిగనుండి వదలి, పిదప పరమాత్మ ఆ ప్రవృత్తికి అనుమతి ఇచ్చుచున్నాడని మనము చెప్పుదుము. కాని 'అనుమతించుచున్నాడు' అనుటకు 'ప్రవర్తించకనుండు ఒకనిని ప్రవర్తించునట్లు చేయున'ని అర్థముగాదు. ఆరంభింపబడిన ప్రవృత్తి ఫలవంతముగా పరిణమించుటకు ఆ అనుమతి హేతువగుచున్నది. ఇట్లు జీవులు తమ జ్ఞానము ఒక కార్యమును చేయవలెనను ఇచ్ఛ. దానికై చేయు ప్రయత్నము- ఈఅంశములన్నిటియందును స్వతంత్రునిగనే ఉండుటచే వారు 'దీనినిచేయుము, దీనిని చేయవద్దు' మొదలైన విధినిషేధములకు యోగ్యులగుచున్నారనుటకు ఆక్షేపము లేదు.

అకార్యమును చేయబోవు ఒక జీవుని పరమాత్మ ఉపేక్షకునిగా చూచి దానికి ఆతడు అనుమతించుచున్నాడన్నచో అది పరమాత్మకు దోషముకాలేదా? అని ఒక శంకరావచ్చును. ఈశంకకు అవకాశము లేదు. పరమాత్మ అట్లు అత్యన్తము ఉపేక్షించియుండలేదు. శాస్త్రప్రవర్తనాదులచే అతడు మొదటనే మనను అహితములైన కార్యములనుండి తప్పించుచున్నాడే! అట్టి హద్దును మీరి అహితములలో మనము ప్రవర్తింపనారంభించినచో అప్పుడు అతడు ఉపేక్షించుట దోషమెట్లగును? **(251)**

చిచ్ఛక్తియోగః- చైతన్యము అను శక్తిని భగవానుడే మనకు ఇచ్చెను. కాని అది అతని నిత్యేచ్ఛచే ఇయ్యబడుటచే, మనకు నిత్యముగానున్నది. కనుకనే జీవులను నిత్యులనియు, స్వతంత్రులనియు చెప్పుదుము.

సాధ్వసాధుకర్మకారయితృత్వమ్- పరమాత్మ కొందరిచే మంచికార్యము లను చేయించుననియు, మరికొందరిచే చెడుకార్యములనుచేయించునని శ్రుతి



**యమేభ్యో లోకేభ్య ఉన్నినీషతి, ఏష ఏవాసాధు కర్మ కారయతి తం యమధో నినీషతి(కౌషీ-3-9) ఇతి। సాధ్వసాధుకర్మకారయితృత్వా**

పరమాత్మయే సర్వప్రవృత్తికార్యములను చేయించువాడగునని పరమాత్మకు అందరిని నియమించు శక్తి ప్రతిపాదింపబడినది. ''ఏషహ్యేవ'' ఇత్యాది శ్రుతియు అట్లు చెప్పుచున్నది. ఇట్లు కొంతమందిచే మంచికార్యములను

స్మృతులు చెప్పుట సత్యమే. సమస్తజీవులను అతడు అట్లు ప్రవర్తింపజేయుటలో అతడికి పక్షపాతము నిర్దయత్వము మొదలైన దోషములు ప్రసంగించును. అట్లు అందరివిషయమందును అతడు ప్రవర్తించుటలేదు. ఎవడు అతిమాత్రము పరమ పురుషానుకూల్యతలో నిశ్చయముగలిగి పూర్వమే స్వయముగనే ప్రవర్తించు చున్నాడుగదా! అతడిని ప్రీతితో పరమాత్మ అనుగ్రహించి తననుపొందు ఉపా యములలో వానిని ప్రవర్తింపచేయును. ప్రాతికూల్యమందు ఎక్కువగా ప్రవర్తించువానిని నిగ్రహించిముందుముందుగా దుష్టకర్మలయందు వానిని ప్రవర్తింపచేయును. ఈ శిష్టానుగ్రహము, దుష్టనిగ్రహరూపమైన పరిపాలనము ఎట్లు దోషమగును?

తేషాం సతతయుక్తానాం- వెనుక చెప్పబడినవిషయము భగవద్గీతలో స్పష్టముగా వివరింపబడుటచే ఆ గీతావాక్యములను ఇచ్చట ఉదాహరించు చున్నారు. పదవ అధ్యాయములో భగవానుని గుణవిభూతుల జ్ఞానము, భక్తియొక్క ఉత్పత్తికిని, వృద్ధికిని కారణమైనదని చెప్పి, భగవానుడు అట్లుకలిగిన భక్తిగలవానికి తాను చేయు అనుగ్రహవిశేషమును ఇ శ్లోకముచే చెప్పుచున్నాడు. తేషాం సతతయుక్తానాం భజతాం-వెనుక చెప్పినట్లుభక్తి వివృద్ధమై దానిచే ఎల్లప్పుడును నాతో కలసియుండుటను కోరువారికి, తమేవ బుద్ధియోగం ప్రీతిపూర్వకం దదామి- నన్ను పొందుటకు అవశ్యాపేక్షితమును అతఃపూర్వభావియైన సాక్షాత్కార రూపబుద్ధియోగమును నేనే ప్రీతితో ఇత్తును. యేన తే మాముపయాన్తి- ఆ విశదతమమైన సాక్షాత్కారరూపబుద్ధియోగముచేతనే వారు నన్ను పొందుదురు. దీనిచే మొదట భగవద్గుణజ్ఞానముచే భక్తి కలుగుననియు, ఆతరువాత భగవత్ప్రాప్తికి కావలసిన విశదతమసాక్షాత్కారరూపావస్థావిశేషము మనచే సాధింపరానిదిగనుక దానిని ఆభగవానుడే మన ప్రయత్నముచే ప్రీతిచెందినవాడై మనకు ఇచ్చుననియు చెప్పబడెను. ఈవిషయమును శ్రుతి 'సాధుకర్మమును చేయుచున్నాడు' అని

నైర్ఘృణ్యం చ ప్రసజ్యతే।

అత్రోచ్యతే। సర్వేషామేవ చేతనానాం చిచ్ఛక్తియోగః ప్రవృత్తిశక్తియోగ ఇత్యాది సర్వం ప్రవృత్తినివృత్తిపరికరం సామాన్యేన సంవిధాయ, తన్నిర్వహణాయ తదాధారో భూత్వా, అన్తః ప్రవిశ్య అనుమన్తృతయా చ నియమనం కుర్వన్, శేషిత్వేనావస్థితః పరమాత్మా। జీవశ్చ

---

చేయించుటచేతను, మరికొందరిచే చెడ్డకార్యములను చేయించుటచేతను పరమాత్మ దయాహీనుడనియు, పక్షపాతియనియు చెప్పబడునుగదా!

అత్రోచ్యతే-ఈ శంకకు సమాధానము చెప్పబడుచున్నది- పరమాత్మయైన భగవానుడు సకలజీవులకును చైతన్యమను శక్తిని, కార్యములలో ప్రవర్తించుటకు శక్తిని, అట్లు ప్రవృత్తినివృత్తులకు కావలసిన కరణ కళేబరములను ఆయా జీవులకు స్వతంత్రులుగానుండునట్లు సామాన్యముగ మొదట ఇచ్చుచున్నాడు. అట్లు ఇయ్యబడినవాటి నిర్వహణకొరకు వాటికి తానే ఆధారముగనున్నాడు. ఆ కరణకళేబరములతో ఆజీవులచే చేయబడు వ్యాపారములు శిథిలములు కాకుండ ఫలముతో పూర్తియగుటకు ఆ జీవులలో తానే అనుప్రవేశించి,ఆ వ్యాపారములకు తన అనుమతిని ఇచ్చి వారిని నియమించుచున్నాడు. ఇట్లుండగా, అతడికిని జీవులకును ఉన్న ఆత్మ-శరీరభావము ఉండుటచే అతడి శేషిత్వమును నశించకుండనే

---

చెప్పుచున్నది.

"తేషామేవ..."- మన జన్మాంతర పాపములు అధికముగానుండుటచే అవి భగవత్ప్రాప్తికి పూర్వభావియైన ఆ బుద్ధియోగము కలుగకుండ అడ్డుకొనును. ఆ పాపములనన్నియు భగవానుని ప్రసాదముచేతనే నశించునుగనుక ఈ అంశమందు, ఆతడి అనుగ్రహము అవశ్యాపేక్షితమైనది. ఈ శ్లోకము "భగవానుడే ఆ ప్రాప్తిబంధకములన్నిటిని నశింపజేయును" అని చెప్పుచున్నది. తేషామేవానుకంపార్థం- అట్టి భగవానుని అనుగ్రహముకొరకే, అహమాత్మభావస్థః సన్- నేను వారి మనోవృత్తియందు నాయొక్క గుణగణములను ఆవిష్కరించి, భాస్వతా జ్ఞానదీపేన- నావిషయజ్ఞానమైన జ్వలించుచున్నదీపముచే, అజ్ఞానజం తమో నాశయామి-ఆ బుద్ధియోగమునకు విరోధులైన కర్మలనన్నింటిని నశింపజేతును.

"తానహం ద్విషతః.."-భగవానుడు సత్కర్మప్రవృత్తిచే అనుగ్రహించునని



ఏతదాహితశక్తిస్సన్ ప్రవృత్తినివృత్త్యాది స్వయమేవ కురుతే। ఏవం కుర్వాణ మీక్షమాణః పరమాత్మోదాసీన ఆస్తే। అతః సర్వముపపన్నమ్। సాధ్వసాధుకర్మ కారయితృత్వన్తు వ్యవస్థితవిషయం, న సర్వసాధారణమ్। యస్తు పూర్వం స్వయమేవాతిమాత్రమానుకూల్యే ప్రవృత్తః, తం ప్రతి ప్రీతః స్వయమేవ భగవాన్ కల్యాణబుద్ధియోగదానం కుర్వన్ కల్యాణే ప్రవర్తయతి। యః పునరతిమాత్రం ప్రాతికూల్యే ప్రవృత్తస్తస్య క్రూరాం

---

యున్నది. జీవుడు ఇట్లు భగవానునిచే నియ్యబడిన శక్తిగలవాడై ఒక కార్యమును చేయుట, మరియొక కార్యమును వదలుట మొదలైన వ్యాపారములను స్వయముగనే స్వతంత్రముగ చేయును. అపుడు పరమాత్మ కేవలము ఉపేక్షకునిగనే యుండుటచే జీవులకు చెప్పబడిన

---

వెనుక నిరూపింపబడినది, ఈశ్లోకముచే దుష్కర్మప్రవృత్తిచే అతడు నిగ్రహించుచున్నాడని చెప్పబడినది. పదహారవ అధ్యాయములో శాస్త్రమును అతిలంఘనము చేయు ఆసురసర్గమును చెప్పినపుడు తనను ద్వేషించుదష్కృతులను తానే నిగ్రహించునని భగవానునిచే చెప్పబడినది. ద్విషతస్తాన్ క్రూరాన్ నరాధమాన్ అశుభాన్ - శాస్త్రమునతిలంఘించి దుష్కర్మములనే చేయు పాపులను, అహమజస్రం సంసారేషు (తత్రాపి) ఆసురీష్వేవ యోనిషు క్షిపామి- జన్మమరణ రూపచక్రములో తిరుగు సంసారములలో, అందునను నా ఆనుకూల్యమునకు విరోధులుగానుండు జన్మములలోనే పడవేతును. ఇట్టివారికి పాపబుద్ధినిచ్చుట భగవత్కృపాకార్యమేతప్ప నైర్ఘృణ్యము కానురదు. ఇట్టి పాపకర్మలచే వారు తొందరగా శాస్త్రవిధినిషేధములకు అనర్హమైన జన్మములను పొంది తరువాత ఉజ్జీవనమును వెదకుదశను ఎక్కువ ఆలస్యములేక పొందుటకు తహతహలాడు దురో, పాపబుద్ధిని పొందక వారు శాస్త్రవిధినిషేధములకు అర్హమైన జన్మలనే బహుకాలము పొందినవారై ఆ జన్మలలోకూడ అధికమైన పాపమును సంపాదిం చుకొని ఉజ్జీవనోపాయమునకు చాలదూరముననున్నవారుగదా!

సోయం పరబ్రహ్మభూతః.-జీవాత్మలన్నియు పరమాత్మనియమనమునకు లోబడినవే యని చెప్పుటచే, వచ్చు శంకలు ఇంతవరకును పరిహరింపబడినవి. ఈ పరిహారమందు పరమాత్మప్రాప్తికి ఉపాయమైన భక్తి ప్రసక్తమగుటచే ఇప్పుడు ఆ ఉపాయమును స్పష్టపరచుటకు ప్రవృత్తులగుచున్నారు. ఇదివరకే

**బుద్ధిం దదన్ స్వయమేవ క్రూరేష్వవకర్మసు ప్రేరయతి భగవాన్. యథోక్తం భగవతా– తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్।**

---

విధినిషేధయోగ్యత్వమంతయు ఉపపన్నమే. మంచి పనులను, చెడ్డ పనులను పరమాత్మయే చేయించునని కొన్ని ప్రత్యేకప్రదేశములలోతప్ప సకలజంతువుల విషయమునను అని లేదు. ఎవడు పూర్వమే స్వయముగా భగవత్ప్రీత్యతిశయముతో కార్యములలో ప్రవర్తించునో, వానికి ఇంకను

---

'అత్రేదం సర్వశాస్త్రహృదయం" అని ఆరంభించి ఈ ఉపాయము సంగ్రహముగా విచారింపబడినది ఇచ్చట దానిని స్ఫుటముగా చెప్పుచున్నారు.

పరమపురుషచరణారవిందశరణాగతి– ఇది 'మామేవ యే ప్రపద్యన్తే మాయామేతాం తరన్తి తే" అని చెప్పబడు ప్రపత్తిని చెప్పుచున్నారు.

ఉపబృంహిత– పుష్కలముగా చేయబడిన సదాచార్యుల ఉపదేశ ముఖముగా పొందిన జ్ఞానమే స్పష్టమైన జ్ఞానమగునని సూచన.

తత్త్వయాథాత్మ్య–'తత్త్వమ్' అనునది ధర్మిని, యాథాత్మ్యమ్ అనునది దాని ప్రకారమును సూచించుచున్నవి.

శమ– అన్తఃకరణమును జయించుట, దమః– బాహ్యేన్ద్రియములను జయించుట, తపః– శరీరకృశ్నాదులచే కలుగు పరిశుద్ధి, క్షమా– దుఃఖమును సహించుట, భయస్థానవివేకః– భగవద్భాగవతాపచారాదులనుండి భయపడుట, అభయస్థానవివేకః– భగవానుడే రక్షకుడను దృఢనిశ్చయముచే కలుగు ధైర్యము, దయా– ఇతరుల దుఃఖమును సహించలేకుండుట, అహింసా– ఇతరులదుఃఖమునకుకారణము కాకుండుట.

పరమపురుషారాధనరూప– మనము నిత్యనైమిత్తికరూపములైన కర్మములను చేయునపుడెప్పుడును వాటిని భగవదారాధనరూపములుగనే చేయవలెను. ఉపసంహృతి– అనుష్ఠానము, నిషిద్ధపరిహార–శాస్త్రవిహితమైన కర్మలను చేయుటవలె శాస్త్రనిషిద్ధములైనవాటినన్నిటిని సావధానముగా పరిహరించుట కూడ ఆవశ్యకము.

న్యస్తాత్మాత్మీయస్య– ఇది భరసమర్పణమును చెప్పుచున్నది. భక్తికారిత– భగవానుని స్తోత్రముచేయుట మొదలైనవన్నియు అంతర్గతమైన భక్తిపరీవాహముగ ఉండవలెను. స్తుతిః– గుణములను చెప్పుట, యత్నమ్– భగవద్ధ్యానాదులను చేయుట,



**దదామి బుద్ధియోగం తం యేన మాముపయాన్తి తే॥**
**తేషామేవానుకమ్పార్థమహమజ్ఞానజం తమః।**
**నాశయామ్యాత్మభావస్థో జ్ఞానదీపేన భాస్వతా॥ (గీ. 10–10,11)**
**తానహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్।**
**క్షిపామ్యజస్ర మశుభానాసురీష్వేవ యోనిషు" ఇతి(భ.గీ)**
**సోఽయం పరబ్రహ్మభూతః పురుషోత్తమో నిరతిశయ పుణ్య–**

---

అధికమైన సద్బుద్ధినిచ్చి అట్లు సత్కర్మానుష్ఠానప్రవృత్తిని భగవానుడు అత్యన్త ప్రీతితో చేయించును. ఎవడు చాలదుష్కర్మలయందు పూర్వమే ప్రవర్తించుచున్నాడో, వానికి ఇతోధికమైన పాపబుద్ధినిచ్చి, అట్టి దుష్కర్మలయందే ఇంకను ప్రవర్తింపించును. ఈ అర్థమును శ్రీభగవానుడే, "తేషాం సతతయుక్తానాం, "తానహం ద్విషతః" ఇత్యాది తనవాక్యములచేతనే తెలుపును.

సోఽయంపరబ్రహ్మభూతః..- ఎవడు అనంతభాగ్యవిశేషముచే

---

కీర్తనమ్– నామోచ్చారణము, వచనమ్– ఇతరులకు భగవద్గుణములను చెప్పుట, ధ్యానమ్– ఇది అంయైన అవిచ్ఛిన్నస్మృతిసన్తతిరూపమైన అనుధ్యానము ను సూచించదు, కేవలము ఆరంభణసంశీలనమును మాత్రము చెప్పును. అర్చనప్రణామాది–కొన్నిచోట్ల అర్చనప్రణామాదులు అంగిగా చెప్పబడినను, అవి అంగములుగనే చెప్పబడవలెను. ధారణసిద్ధించువరకు చేయబడు అర్చనాదులు అంగము, పిదప అనుష్ఠించబడునవి అంగియనియు విభాగము. స్వాన్తధ్వాన్తమ్– పాపములను మూలముగాగల రజస్తమోగుణములు. ఇవి పరమపురుషుని అనుగ్రహముచేతనే తొలగవలెను. అనూద్యానరూపభక్త్యైకలభ్యః– అనన్యప్రయోజనమై, నిరతిశయప్రియము, అతిస్పష్టమైన ప్రత్యక్షతను పొందిన అవిచ్ఛిన్నస్మృతిసన్తతిరూపమైన అనుధ్యానమే భక్తి అని ఇచ్చట చెప్పబడుచున్నది. ఇదియే భగవదనుభవాభినివేశమను పరమభక్తి. దీనికి పూర్వభావియైన సాక్షాత్కారముచే పరజ్ఞానప్రాప్తి. దానికి పూర్వభావియైన సాక్షాత్కారాభినివేశమును పరభక్తియని చెప్పుదురు. "తేషాం సతతయుక్తానాం" అనునట్లు ఇవియన్నియు భగవానునివల్లనే ప్రీతిపూర్వకముగా ప్రసాదింపబడునవి. దానికి పాత్రముగా మనము మనలను చేసుకొనవలెను.

ఈ ప్రకరణములోనున్న వాక్యములను బాగుగా తెలుసుకొనుటకు,

**సంచయక్షీణాశేషజన్మోపచితపాపరాశేః పరమపురుషచరణారవింద శరణాగతిజనితతదాభిముఖ్యస్య సదాచార్యోపదేశోపబృంహిత శాస్త్రాధిగత తత్త్వయాథాత్మ్యావబోధపూర్వకాహరహరుపచీయమాన శమదమతపశ్శౌచ క్షమార్జవభయాభయస్థానవివేకదయా ఉహింసా**

నాశముచెందిన సకలజన్మాంతర పాపములను గలవాడును, పరమపురుష పాదారవిందములనే రక్షకముగా ఆశ్రయించి దానిచే ఆ భగవానుని ఆభిముఖ్యమును సంపాదించుకొని, శాస్త్రబోధితములైన తత్త్వముల యథార్థములను సదాచార్యోపదేశముచే తెలుసుకొని ఆజ్ఞానముచే ప్రతిదినమును వృద్ధిచెందుచున్న శమము, దమము తపస్సు శౌచము, క్షమము, ఆర్జవము భగవదపచారాదులనుండి భయము, భగవానుడు రక్షించునను విశ్వాసముచే కలుగు ధైర్యము, దయ, అహింస మొదలైన ఆత్మ గుణములనుగలవాడై తనవర్ణాశ్రమోచితమైన నిత్యనైమిత్తిక కర్మలను పరమ పురుషారాధనరూపముగా వదలకుండ చేయుటయందును నిషిద్ధకర్మలను

ఇదే విషయమైన మన సిద్ధాంతమేమి అనుదానిని మనము తెలుసుకొనవలెను. ఇచ్చట శ్రీభాష్యకారులు ఉపేయమైన బ్రహ్మముయొక్క స్వరూపమును వివరించినపిదప, ఆ బ్రహ్మమును పొందించు ఉపాయముయొక్క స్వరూపమును "సోయం పరబ్రహ్మభూతః..." ఇత్యాది వాక్యములచే విస్తారముగా విచారింపనారంభించిరి. లోకమందు మనమొక ఫలమును పొందుటకు కొన్ని సాధనముల ననుష్ఠింతుము. ఆ ఫలము ఉపేయమని, దానిని పొందుటకు చేయబడు సాధనములను ఉపాయములని వ్యవహరింతుము. అవి రెండును వేరువేరైనవి. అట్లే భగవత్ప్రాప్తిని ఉద్దేశించి భక్తి మొదలైన కొన్ని సాధనములను చేయునపుడు భగవానుని ఉపేయమనియు, ఆ సాధనములను ఉపాయములనియు చెప్పవచ్చును. కాని భగవానుని పొందుటకు చేయబడు వ్యాపారములన్నియు ఆ భగవదధీనములుగనే ఉండుటచే భగవానుని పొందు ప్రయత్నించువారి విషయమందు ఆ భగవానుడే ఉపాయముగను, ఉపేయముగను అగుచున్నాడని పెద్దలు నిర్వహింతురు. మనచే చేయబడు భక్త్యాదులన్నియు భగవానుని పొంద నీయక అడ్డుతగులుచుండు భగవన్నిగ్రహరూపమైన కాలుష్యమును నివర్తింపచేయుటలో మాత్రము ఉపాయములగునే తప్ప భగవత్ప్రాప్తికి భగవానుడే అవ్యవహితమైన ఉపాయమగును.



**ద్యాత్మ గుణోపేతస్య వర్ణాశ్రమోచితపరమపురుషారాధనవేష నిత్యనైమిత్తికకర్మోపసంహృతి నిషిద్ధపరిహార నిష్ఠస్య పరమపురుష**

పరిహరించుటయందును నిష్ఠుడై, తాను, తనకి చెందినవి- వీటినన్నిటిని పరమపురుషపాదారవిందములపై సమర్పించి వానిపైనున్న భక్తిని లోపల ఇముడ్చలేక ఎల్లపుడును వానిస్తోత్ర,స్మరణ,నమస్కార,వందనకైంకర్య ప్రయ

వ్యవహితోపాయములుగనుండు భక్త్యాదులే ఇచ్చట 'ఉపాయము' అను శబ్దముచే సూచింపబడుచున్నవి. అట్టి ఉపాయములు భక్తి ప్రపత్తియని రెండువిధములైనవి అని మన సిద్ధాంతము. ఇచ్చట భక్తియను ఉపాయమే ప్రస్తావింపబడుచున్నది.

ఈ భక్తియొక్క వివరము ఈ క్రిందివిధముగ శ్రీభగవద్గీత మొదలైన గ్రంథములలో వివరింపబడియున్నది ముముక్షువైనవాడు మొదట శాస్త్రములతో జీవుడు పరమాత్మ మొదలైనవాటి యథార్థజ్ఞానమును సంపాదించి, పిదప ఆ జ్ఞానముతో  ఫలాదులలోకాక కొన్ని నియమములతో కొన్ని కర్మవిశేషములను అవిచ్ఛిన్నముగా చేయుచుండవలెను. అట్లు చేసినచో వానికి అన్తఃకరణజయము కలుగును. శాస్త్రముచేకలిగిన జ్ఞానము దృఢమగును. ఈ కర్మవిశేషముల అనుష్ఠానమును కర్మయోగము అని చెప్పుదురు. పిదప ఆ అన్తఃకరణజయముతో తన ఆత్మస్వరూపమును, ప్రకృతి మొదలైనవాటికంటె వేరైనదిగను, ఈశ్వరునాశ్రయించిన శరీరత్వముచే ప్రకారమగు, నిరంతరచిన్తనము చేసినచో ఆ చిన్తనము అష్టాంగయోగముద్వారా ఆత్మావలోకనమును కలిగించును. ఇట్లు ఆత్మస్వరూపమును నిరంతరము తలంచుటను జ్ఞానయోగమని చెప్పుదురు. ఈ జ్ఞానయోగ విరహితమైన కర్మయోగమే సాక్షాత్తుగ ఆత్మావలోకనమును సాధించియిచ్చునను పక్షమొకటి యున్నది. ఈ వ్యాపారములు ఒక్కొక్కదానిలోను భగవానునిపై కలుగు ఒక ప్రీతివిశేషము అవశ్యాపేక్షితము. అతడి కటాక్షములేక శాస్త్రములచే కలుగు జ్ఞానముకూడ సరిగా కలుగదు. ఈ ప్రీతివిశేషమును సామాన్యముగ భక్తియని చెప్పుదురు. ఇది సాత్త్వికసంసర్గముచేతను, సాత్త్వికపరిశీలనాదులచేతను కలుగును. ఇట్లు ఆత్మావలోకనము లభించినపిదప ఆ ఆత్మకు అన్తర్యామిగా నుండు భగవానుని స్వరూపము మొదలైనవాటిని అంతులేని ప్రీతితో ధ్యానము చేసినచో అదిభగవానుని సాక్షాత్కరింపజేయుటకు తుల్యమైన ఒకస్పష్టతను కలిగించును. ఇట్లు భగవానుని ధ్యానముచేయుటను భక్తియోగమందురు. ఈ ధ్యానము

**చరణారవిన్దయుగళన్యస్తాత్మాత్మీయస్య తద్భక్తికారితానవరతస్తుతిస్మృతి**

త్నము, నామసంకీర్తన,గుణశ్రవణ,గుణవచనధ్యానార్చనప్రణామాదులను చేయుచు వాటిచే ప్రీతుడైన పరమకారుణికుడైన పరమపురుషుని ననుష్ఠించగా, దానిచేకలుగు స్పష్టత చాల ఎక్కువఅగును. ఈ జ్ఞాన వికాసమునకు సత్వగుణవృద్ధి ముఖ్యహేతువగుటచే ఆ సత్వగుణవృద్ధికి ప్రతిబంధకములైన పాపములను నశింపగలిగినవి వర్ణాశ్రమధర్మములు. వాటిని తప్పక అనుష్ఠించుట ఆవశ్యకము. ఇట్లుసత్వవృద్ధికలిగి, జ్ఞానమువికసించి సాక్షాత్కారమువంటి వైశద్య మేర్పడుటచే అపుడు భగవానుని సాక్షాత్కరించుకొనుటలో అభినివేశము ఉన్మ స్తకమై అదికేవలము ప్రీతికారణమై ఆ భగవానుని స్తుతి, నమస్కార,కీర్తనాదులలో ప్రవహించును. అపుడు భగవానుడు ఆ భక్తుని అనుగ్రహించి, ఆసమయమందు మాత్రముందునట్టి పరిపూర్ణసాక్షాత్కారమును కలిగించును. అట్టి సాక్షాత్కార మునకు పరజ్ఞానమని పేరు. ఇట్లు భగవత్స్వరూపమును సాక్షాత్కరించుకొనిన వెంటనే భగవానునియందు ప్రీతిపెరిగి అది పరమ ప్రీతి అనుదశను పొందును. అప్పుడు ఎట్టిలోటునులేని భగవానుని అనుభవించక ఆత్మధారణము సాధ్యముగాక పోవును. ఆదశలో సర్వేశ్వరునికి త్వరకలిగి శాశ్వతమైన పరిపూర్ణబ్రహ్మానుభవ మనుమోక్షమును ప్రసాదించును. ఈ పరమభక్తియను నది శాస్త్రజన్యతత్త్వజ్ఞానాది పరంపరచేతనే కలుగును. ఇదియే ఇచ్చట మోక్షోపాయమని చెప్పబడుచున్నది. ఇదితప్ప భగవానుని పొందుటకు వేరు ఉపాయములేదు.

"ఉభయపరికర్మితస్వాన్తస్య..." ఇది శ్రీ ఆళవందారుల దివ్యసూక్తి. 'కర్మ,జ్ఞానయోగములనబడువాటిచే సంస్కరింపబడిన అంతఃకరణుడే తన ఐకాన్తిక, ఆత్యన్తిక భక్తిచే భగవానుని పొందును' అని దీని అర్థము. దీనిచే ఉపాయమైన భక్తికి, కర్మయోగ, జ్ఞానయోగములు అంగములని వివరింపబడినది. కర్మయోగము. జ్ఞానయోగము ఇవి భగవత్ప్రాప్తికి ఉపాయములు' అని కొన్నిచోట్ల చెప్పబడినది. దానికి 'భక్తిద్వారా ఇవి ఉపాయములైనవి" అని అర్థము చెప్పవలెను. 'ఐకాన్తిక' అనుపదమునకు 'సర్వేశ్వరుడు తప్ప వేరుదేనియందును పోనట్టి' అని ఈఅర్థము 'ఆత్యన్తికమ్' అనగా 'ఎల్లప్పుడును ఉండునట్టి అని అర్థము.

"విద్యాంచ..."-భక్తికి కర్మానుష్ఠానము అవశ్యాపేక్షితము' అనుటకు ప్రమాణముగా ఇది ఇచ్చట చెప్పబడుచున్నది.'ఎవడు విద్య, అవిద్య ఈ రెంటిని



**నమస్కృతివందనయతనకీర్తనగుణశ్రవణ వచనధ్యానార్చనప్రణామాది ప్రీత పరమకారుణికపురుషోత్తమప్రసాద విధ్వస్తస్వాన్తధ్వాన్తస్య**

అనుగ్రహమును పొంది దానిచే ధ్వంసమగు ఆ కరణ, అన్తఃకరణములను గలవాడే వాని అనన్యప్రయోజనము ఎల్లప్పుడును అనుసరించి

తెలుసుకొనుచున్నాడో, వాడు అవిద్యచేమృత్యువను పాపమును దాటి విద్యచే మోక్షమును పొందును' అని ఈవాక్యమునకు అర్థము. ఇచ్చట విద్య అను శబ్దము భక్తిరూపమును పొందియున్న ధ్యానమును చెప్పుచున్నది. దానితోపాటుగా చెప్పబడిన అవిద్య అను శబ్దము 'అవిద్యకంటెను వేరైన' అనగా 'వర్ణాశ్రమోచిత మైన కర్మలు' అని చెప్పుచున్నది. ఇట్లు శబ్దప్రయోగము చేయుట సాధారణమే. 'గతాసూనగతాసూంశ్చ' అను భగవద్గీతావాక్యమందు 'గతాసూన్' అనగా 'దేహము' అను అర్థముండగా, అగతాసూన్ అనుదానికి దేహముకంటె వేరైన ఆత్మ' అని అర్థము గ్రహింపబడుచున్నది. ఇట్లు ఇంకను అనేకస్థలములలో చూడగలము.

ఇయాజసోపి బహూన్"- 'అవిద్యా' అను శబ్దము 'కర్మము' అను అర్థములో సాక్షాత్తుగా ప్రయోగించబడుట గలదు అనుటకు ఈ వాక్యము ప్రమాణముగా చెప్పబడుచున్నది. బ్రహ్మవిద్యామధిష్ఠాయ- వివేకముచే కలుగు జ్ఞానమును గలవాడై, అవిద్యయా మృత్యుం తర్తుమ్- కర్మలచే ప్రతిబంధములను తొలగించుకొనుటకు, స సుబహూన్ యజ్ఞాన్ ఇయాజ- అతడు అనేకయాగ ములను చేసెను' అని చెప్పుటచే 'అవిద్య' అనుశబ్దము యాగానుష్ఠానాది కర్మలను చెప్పుననుట వ్యక్తము.

"తమేవం.." - భక్తి అనునది వెనుక చెప్పిన ప్రకారము కర్మానుగృహీతముగా ఉండవలెను అని ఉపపాదించి, ఇప్పుడు 'అటువంటి భక్తి భగవత్ప్రాప్తికి ఉపాయము' అనుదానిని చెప్పుటకు ప్రారంభించిరి. మొదట భక్తిని ఉపాయముగా విధించు శ్రుతివాక్యములను ఎత్తుకొని వాటన్నింటికిని సామాన్యమైన అర్థమును వివరించుచున్నారు. ఆ వాక్యములకు అర్థము- 'ఆతనిని ఈవిధముగా ధ్యానము చేయువాడు మోక్షమును పొందుచున్నాడు.' 'మోక్షమునకు వేరు మార్గము లేదు', 'ఇట్లు ఎవరు ధ్యానించుచున్నారో వారు మోక్షమును పొందుచున్నారు', 'బ్రహ్మమును ధ్యానించువాడు బ్రహ్మమును పొందుచున్నాడు". ఈవాక్యములు అన్నింటిలోను 'వేదనమ్' అను శబ్దము

అనన్యప్రయోజనానవరతనిరతిశయ ప్రియవిశద తమ ప్రత్యక్షతాపన్నానుధ్యానరూప భక్త్యైకలభ్యః।

తదుక్తమ్ పరమగురుభిర్భగవద్యామునాచార్యపాదైః "ఉభయ పరికర్మితస్వాన్తస్య ఐకాన్తికాత్యన్తికభక్తియోగలభ్యః" ఇతి। ఉభయపరికర్మిత స్వాన్తస్య –జ్ఞానయోగ, కర్మయోగసంస్కృతాన్తఃకరణస్యేత్యర్థః। తథా చ శ్రుతిః

యుండుటయు, అంతులేని ప్రీతితోకూడి అతిస్పష్టమైనదియు గనుక సాక్షాత్కారత్వమును పొందుటయును అనుధ్యానమని చెప్పబడు భక్తి యొక్కదానికే ఆ పరమాత్మ లభ్యుడగును. భగవద్యామునాచార్యులు 'ఉభయ పరికర్మిత" ఇత్యాదివాక్యముచే ఈ అర్థమును సాయించిరి. ఈ వాక్యములోనున్న "ఉభయ పరికర్మితస్వాన్తస్య" అనుదానికి 'జ్ఞానయోగము

ప్రయోగించబడుచున్నది. ఆ శబ్దముచే ధ్యానమే చెప్పబడుచున్నది అనునది శ్రీభాష్యకారుల అభిప్రాయము. ఎందువలననగా, మరియొక శ్రుతిలో బ్రహ్మప్రాప్తికి ఉపాయమును చెప్పునపుడు 'నిదిధ్యాసితవ్యః' అని ధ్యానమును చెప్పు శబ్దమే ప్రయోగింపబడియున్నది. అని శ్రుతులకును ఐకకంఠ్యము చెప్పుట అవశ్యము గనుక, ఇచ్చుట ప్రయోగింపబడిన 'వేదన'శబ్దముకూడ ఆ అర్థమునే చెప్పవలెనన్నదే కారణము.

"నాయమాత్మా..." ఇట్లు వేదనశబ్దమునకు ధ్యానమే అర్థము అని ఒప్పుకొనినను, ఉపాయముగా చెప్పబడియుండుట ధ్యానమేతప్ప భక్తికాదే' అను శంకను "నాయమాత్మా.." అను వాక్యముతో చెప్పి పరిహరించుచున్నారు. 'నాయమాత్మా....' అను వాక్యార్థమును చూచినచో, "భక్తియే ఉపాయము" అనునది సిద్ధించును. ఈ వాక్యమునకు అర్థము– అయమాత్మా– ఈ పరమాత్మ, ప్రవచనేన న లభ్యః–మననము మాత్రముచే లభించువాడు కాడు, మేధయా న (లభ్యః)– ధ్యానముచే మాత్రము లభించడు, యమేవైష వృణుతే – ఎవనిని ఆ పరమాత్మయే వరించునో, తేన లభ్యః– వానిచేతనే పొందబడును, ఏష ఆత్మా స్వాం తనూం తస్య వివృణుతే– వానికే ఆ పరమాత్మ తన స్వరూపమును ప్రకాశింపచేయును. ఇందు భక్తి ఒక్కటే ఉపాయమని ఎట్లు వచ్చుచున్నది అనునది ఈ క్రిందివిధముగా ఉ



"విద్యాం చావిద్యాం చ యస్తద్వేదోభయం సహ।
అవిద్యయా మృత్యుం తీర్త్వా విద్యయామృతమశ్నుతే॥

ఇతి। అత్రావిద్యాశబ్దేన విద్యేతరద్వర్ణాశ్రమాచారాదిపూర్వకం కర్మోచ్యతే। విద్యాశబ్దేన చ భక్తిరూపాపన్నం ధ్యానముచ్యతే। యథోక్తమ్–

"ఇయాజసోఽపి సుబహూన్ యజ్ఞాన్ జ్ఞానవ్యపాశ్రయః।
బ్రహ్మవిద్యామధిష్ఠాయ తర్తుం మృత్యుమవిద్యయా।" ఇతి
"తమేవం విద్వానమృత ఇహ భవతి।

చేతను, కర్మయోగముచేతను సంస్కరింపబడిన అంతఃకరణముగలవానికి అని అర్థము. "విద్యాం చ" ఇత్యాది వేదవాక్యమును అట్లే చెప్పును. ఇచ్చట 'అవిద్యా' అను శబ్దము విద్యకంటెను వేరైన వర్ణాశ్రమాచారము మొదలైన కర్మమును చెప్పుచున్నది. 'విద్యా' అనునది 'భక్తి' అనుస్వభావమును పొందియున్న ధ్యానమును చెప్పుచున్నది.

పపాదింపబడుచున్నది. భగవానునిచే వరింపబడినవాడు భగవానునికి ప్రియతమత్వము భగవానునియందు ప్రీతియున్నవానికే కలుగును గనుక అట్టి ప్రీతిగలవాడే భగవానునిచే వరింపబడునని సిద్ధించుచున్నది.

ఏతదుక్తం భవతి... ఇతి శ్రుత్యర్థః– వెనుక చెప్పబడిన ఉపపాదనమే దీనిచే చెయ్యబడుచున్నది.

'పురుషః స పరః..'– ఈ గీతావాక్యములన్నియు వెనుక చెప్పబడిన అర్థమునకు ప్రమాణములుగ చెప్పబడినవి. ఈవాక్యమునకు అర్థము– స పరః పురుషః– ఆ పరమపురుషుడు, అనన్యయా భక్త్యా లభ్యః– ఐకాన్తికమైన భక్తిచేతనే పొందబడుచున్నాడు. మాం తత్వతో జ్ఞాతుం ద్రష్టుం ప్రవేష్టుం చ– యథార్థముగా నన్ను తెలుసుకొనుటకు, సాక్షాత్కరించుకొనుటకు, అనుభవించుటకు, అనన్యయా భక్త్యా శక్యః– అనన్యప్రయోజనమైన భక్తి ఒక్కదానిచేతనే సాధ్యము. యావాన్ యశ్చాస్మి– నాయొక్క గుణవిభూతులు ఎవి అనియు, నాయొక్క స్వరూపము ఎట్టిదనియు, భక్త్యా అభిజానాతి– పరభక్తితోనే తెలుసుకొనును, మాం తత్త్వతో జ్ఞాత్వా– నన్ను అట్లు యథాతథముగా తెలుసుకొని, తదనన్తరం తత ఏవ విశతే– ఆ తరువాత ఆ పరభక్తిచేతనే నన్ను అనుభవించును'

**నాన్యః నంథా అయనాయ విద్యతే।"**

**"య ఏనం విదురమృతాస్తే భవన్తి"**

**"బ్రహ్మవిదాప్నోతి పరమ్"**

**"బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి"**

**ఇత్యాది వాక్యేషు వేదనశబ్దేన ధ్యానమేవాభిహితమ్; 'నిదిధ్యాసితవ్యః' ఇత్యాదినైకార్థ్యాత్ । తదేవ ధ్యానం పునరపి విశినష్టి।**

**"నాయమాత్మా ప్రవచనేన లభ్యో న మేధయా న బహునా శ్రుతేన – యమేవైష వృణుతే తేన లభ్యస్తస్యైష ఆత్మా వివృణుతే తనూగ్ం స్వామ్॥ (కఠ. 1–2–23) ఇతి। భక్తిరూపాపన్నానుధ్యానేనైవ, లభ్యతే, న కేవలం వేదనమాత్రేణ; 'న మేధయా' ఇతి కేవలస్య నిషిద్ధత్వాత్।**

––––––––

"ఇయాజ" అను శ్లోకమున ఇట్లే 'అవిద్యా' అను శబ్దము కర్మను చెప్పునదిగాప్రయోగించబడినది. "తమేవం విద్వాన్..", "నాన్యః పంథా.." "య ఏనం విదుః...', "బ్రహ్మవిదాప్నోతి...", "బ్రహ్మవేద.." ఇత్యాది వాక్యములలో కనబడు 'వేదన'శబ్దముచే ధ్యానమే చెప్పబడుచున్నది. 'నిదిధ్యాసితవ్యః' ఇత్యాదిశబ్దములకును దీనికిని ఒకే అర్థము గదా? 'నాయమాత్మా.."ఇత్యాది వాక్యము ఆ ధ్యానము ఎటువంటిది అనుదానిని స్పష్టముగా చెప్పుచున్నది. 'భక్తిరూపమును పొందియున్న అనుధ్యానముచేతమాత్రమే (అతడు) పొందబడును. కేవలము వేదనముచే(అనగా ధ్యానముచేత) అతడు

––––––––

**భక్తిరపి...జ్ఞానవిశేష ఏవ– పరిపూర్ణసాక్షాత్కారమైన పరజ్ఞానము వచ్చిన పిదప కలుగు ప్రీత్యశయమను భక్తిచేతనే నన్ను అనుభవించును. తతో మాం విశతే'అని చెప్పు వాక్యములోనున్న భక్తి అను పదమునకు అర్థమును ఇచ్చట వివరించుచున్నారు. ఆ భక్తి 'పరమభక్తి'అని చెప్పబడు ప్రీత్యతిశయమే. నిరతిశయ ప్రియముగానున్నందున ఇది అనన్యప్రయోజనమగును. అట్లు నిరతిశయప్రీతి యగుటచే భగవత్ప్రాప్తియందుకూడ అపేక్షజనించదని 'సకలేతరవైతృష్ణ్యావహమ్' అను పదము చెప్పుచున్నదని చెప్పవలెను. అంతేకాక విశతే అను పదము ప్రకృతిబంధమునుండి విడిపించబడినవాని అనుభవమును సూచించును. అట్టి మోక్షమును పొందించు భక్తి పరమభక్తియే అగునుగదా!**



**ఏతదుక్తం భవతి – యోఽయం ముముక్షుర్వేదాన్తవిహితవేదనరూప ధ్యానాదివిశిష్టః, యదా తస్య తస్మిన్నేవానుధ్యానే నిరవధికాతిశయా ప్రీతిర్జాయతే తదైవ తేన లభ్యతే పరమపురుషః' ఇతి। యథోక్తం భగవతా–**

**"పురుషః స పరః పార్థ భక్త్యా లభ్యస్త్వనన్యయా"(గీ. 8.22)**

**"భక్త్యా త్వనన్యయా శక్యః అహమేవంవిధోఽర్జున।**

––––––––

పొందబడుటలేదు.' అని ఈవాక్యముయొక్క భావము. 'న మేధయా' అని కేవలమయిన మేధస్సుచే (అనగా ధ్యానము) నిషేధింపబడియున్నది కదా! ఇంతవరకును చెప్పబడినదాని తాత్పర్యము ఇట్టిది-'ఎవడు మోక్షమందు కోరిక గలవాడై వేదాన్తశాస్త్రమందు చెప్పబడిన వేదనము అను ధ్యానాదులతో నుండునో, వానికి ఆ ధ్యానము అంతులేని ప్రీతితో చేయబడినదైనపుడే పరమపురుషుడు లభించుచున్నాడు' అనియే. శ్రీభగవానుడుకూడ 'పురుషః

––––––––

**తద్యుక్త ఏవ తేన వరణీయో భవతి– అట్టి భక్తుని విషయముననే సర్వేశ్వరునికిత్వరాతిశయము కలుగుచున్నది, ఆ భక్తునికే స్వామి వెంటనే మోక్షమునిచ్చును.**

**ఏవంవిధపరభక్తిరూపజ్ఞానవిశేషస్య– ఇచ్చట ఈ భక్తి 'ప్రపత్తి' అని చెప్పబడినను, ఆ పరభక్తిఅను పదము పరమభక్తినే చెప్పుచున్నది.**

**పరభక్తేరుత్పాదకో భక్తియోగ ఏవ– 'భక్తియోగము' ఈ పరమభక్తిని కలిగించుననుటకు ప్రతిదినము భక్తియోగము అభ్యసింపబడుచుండగా అదియే పరమభక్తిదశను పొందించును' అని అర్థము.**

**ఇచ్చట ఉపపాదింపబడు విషయము ఉపాయస్వరూపము. అది 'కర్మయోగము, జ్ఞానయోగము అను రెంటివలనను కలుగు భక్తియోగమే' అని వెనుక చెప్పబడినది. దానిని ఇచ్చట 'కర్మానుగృహీతభక్తియోగః' అని దృఢీకరించు చున్నారు.**

**వర్ణాశ్రమాచారవతా– ఈ శ్లోకము 'ఆ భక్తి కర్మానుగృహీతముగా నుండవలెను' అనుటకు ప్రమాణముగా చెప్పబడుచున్నది. దీని అర్థము– తమతమ వర్ణ, ఆశ్రమములకు విహితములైన కర్మలను సరిగాచేయుటయే సర్వేశ్వరుడైన విష్ణువును ఆరాధించు మార్గము. వేరొక మార్గము అతడిప్రీతికి హేతువుకానేరదు.**

**జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప॥ (గీ. 11.54)**
**"భక్త్యా మామభిజానాతి యావాన్ యశ్చాస్మి తత్త్వతః।**
**తతో మాం తత్త్వతో జ్ఞాత్వా విశతే తదనన్తరమ్॥ (గీ. 18.55)**

**ఇతి। తదనంతరం మాం తత ఏవ భక్తితో విశత ఇత్యర్థః। భక్తిరపి నిరతిశయప్రియానన్యప్రయోజనసకలేతరవైతృష్ణ్యావహజ్ఞానవిశేష ఏవ। తద్యుక్త**

---

స పరః' 'భక్త్యా త్వనన్యయా...' భక్త్యా మామభిజానాతి...' ఇత్యాది వాక్యములచే అట్లే చెప్పుచున్నాడు. 'తదనన్తరం మాం తత ఏవ విశతే' అనుదానికి 'ఆతరువాత ఆ భక్తి అను ఉపాయముచేతనే నన్ను యథా తథముగా అనుభవించుచున్నాడు' అని అర్థము. ఇచ్చట అతిప్రీతితో ఎట్టి ఇతరప్రయోజనములేక, సమస్తేతరవస్తువైరాగ్యమును కలిగించు జ్ఞానవిశేషమే భక్తి అని చెప్పబడినది. అట్టి భక్తితోనున్నవాడే పరమాత్మచే

---

**అనగా- భగవత్ప్రీతికి హేతువైన జ్ఞానమునకు వర్ణాశ్రమధర్మానుష్ఠానములు అంగములని చెప్పబడినది.**

**నిఖిలజగదుద్ధారణ..- ఈ విషయమునకు ప్రమాణముగా భగవద్వచనమును చెప్పబోవుచు, ఆ వచనముయొక్క శ్రేష్ఠతను చెప్పుచున్నారు.**

**స్వకర్మనిరతః సిద్ధిం... దీని అర్థము- తమతమకర్మలలో నిరతులుగానున్నవాడు ఎట్లు పరమపదమును పొందును అనుదానిని చెప్పుచున్నాను వినుము. నాచే సృష్టింపబడినవారుగను, నాశరీరముగనుండు ఇంద్రాదులనుచెప్పు శబ్దములచే సర్వకారణభూతుడై సర్వాన్తర్యామిగనుండు నేనే చెప్పబడుచున్నాను. కనుక వర్ణాశ్రమధర్మములచే వారిని ఆరాధించుట నన్ను ఆరాధించుటయే. కనుక వర్ణాశ్రమధర్మానుష్ఠానములు పరమపదమునకు సాధనములే.**

**యథోదిత...'స్వకర్మణా సిద్ధిం విందతి (వారివారిచేఅనుష్ఠింపబడవలసిన కర్మానుష్ఠానముచే అందరును పరమపదమును పొందుచున్నారు) అని చెప్పుటను చూచినచో కర్మమే పరమపదప్రాప్తికి ఉపాయమనితెలియును. దీనిచే భక్తి ఉపాయమని ఎట్లుచెప్పబడినదగును?" అని కలుగుశంకకు ఈ వాక్యముచే సమాధానము చెప్పుచున్నారు. 'కర్మములను యథావిధిగా అనుష్ఠించుటచే సిద్ధించునదియు, దానిచేతనే వృద్ధిచెందు భక్తిఒక్కదానిచేతనే పరమాత్మ పొందబడును' అనియే "స్వకర్మణా సిద్ధిం విందతి" అనుదాని అర్థము. కనుక ఆ శంక అనవసరమే.**



**ఏవ తేన పరేణాత్మనా వరణీయో భవతీతి తేన లభ్యత ఇతి శ్రుత్యర్థః।**

**ఏవంవిధపరభక్తిరూపజ్ఞానవిశేషస్యోత్పాదకః పూర్వోక్తాహరహరుపచీయమానజ్ఞానపూర్వకర్మానుగృహీతభక్తియోగ ఏవ। యథోక్తం భగవతా పరాశరేణ,**

**"వర్ణాశ్రమాచారవతా పురుషేణ పరః పుమాన్।**

---

వరింపబడును గనుక 'తేన లభ్యః' (ఆ ఉపాసకునిచే భగవానుడు పొందబడును) అని చెప్పబడినది. ఇదియే శ్రుతియొక్క అర్థము.)

ఏవం విధ...పంథాః- ఇట్టి పరమభక్తియను జ్ఞానవిశేషమునకు వెనుక చెప్పబడియున్న ప్రకారము చేయబడు భక్తియోగమే కారణము.

---

**భగవద్బోధాయన... 'ఇచ్చట ఉపపాదింపబడిన ఉపాయము స్వరూప ప్రకారము పెద్దలుమూలముగా గలది' అని చెప్పుచున్నారు. అంతకుముందుగా ఉపేయస్వరూపమునునిష్కర్షించునపుడు 'నేను ఉపపాదించిన ప్రకారమంతయు శిష్టులచే అంగీకరింపబడిన వేదవేదాన్తవ్యాఖ్యానమూలకమే.' ("తదేతన్నానావిధానన్తశ్రుతినికరశిష్టపరిగృహీతతద్వ్యాఖ్యానపరిశ్రమాదవధారితమ్" 232వ పేజీ చూడుడు) అని చెప్పబడినట్లు ఇచ్చటకూడ చెప్పబడుచున్నది. అద్వైతి మొదలైన వారు వారిచే ఉపపాదింపబడిన విషయములకు వేదవేదాన్తములనే ప్రమాణముగా చెప్పుదురుకాని వారుచెప్పు అర్థము శిష్టపరిగృహీతముకాదు. భాష్యకారులచే చెప్పబడు అర్థము భగవద్బోధాయనాదులచే అంగీకరింపబడినద"ని తాత్పర్యము. ఈ మహాత్ముల వ్యాఖ్యానమునకు అర్థమును చెప్పునపుడు ఆ వేదవేదాన్తవాక్యముల అర్థము సువ్యక్తమగుచున్నదని ఇచ్చటి సువ్యక్త శబ్దమునకు అర్థము. టంకః అనగా బ్రహ్మనంది అనువారికి మరియొక పేరు.**

**ఇంతవరకును ఉపేయస్వరూపమును, ఉపాయస్వరూపమును వివరింపబడినవి. 'వీటిని వివరించుటలో కేవలము తర్కముకాక, తర్కమునకు ప్రమాణమైన వేదమును ప్రమాణముగా గ్రహించబడెను' అనియు సూచింపబడినది. ఇక వెనుక ఉపపాదనమునకు విరుద్ధముగ ఉపాయోపేయస్వరూపములను వర్ణించు మతములన్నియు తర్కానుగృహీతమైన వేదమును విరోధించుచున్నవను కారణముచే అప్రమాణములగుచున్నవి' అని చెప్పుచున్నారు.**

**అనేన- దీనిచే. అనగా తర్కానుగృహీతవేదమును విరోధించుటచేత.**

విష్ణురారాధ్యతే పంథా నాన్యస్తత్తోషకారకః॥"

**ఇతి। నిఖిలజగదుద్ధారణాయావనితలే౽వతీర్ణః పరబ్రహ్మభూత పురుషోత్తమః స్వయమేవైతదుక్తవాన్–**

**స్వకర్మనిరతః సిద్ధిం యథా విందతి తచ్ఛృణు।**
**యతః ప్రవృత్తిర్భూతానాం యేన సర్వమిదం తతమ్।**

అనగా, ఆత్మయాథాత్మ్యజ్ఞానముతో వర్ణాశ్రమధర్మములనన్నింటిని సరిగా అనుష్ఠించుటచే ముందుముందు వృద్ధిపొందు భక్తియోగమే ఈ పరమభక్తి కలుగుటకు కారణమగుచున్నది. 'వర్ణాశ్రమాచారవతా'' ఇత్యాది శ్లోకముచే పరాశరులు ఈ అర్థమును వివరించియున్నారు. జగత్తంతను కాపాడవలెనని ఈ భూలోకమున అవతరించిన పరబ్రహ్మమైన పురుషోత్తముడును ''స్వకర్మ నిరతస్సిద్ధిం..''ఇత్యాదివాక్యములచే ఇదే అర్థమును ప్రకాశింపచేసిరి. ఈ వాక్యములోనున్న స్వకర్మణా సిద్ధింవిందతి అనుదానికి శాస్త్రములలో చెప్ప

చార్వాక...–వేదప్రమాణమును అంగీకరించక కేవలము తర్కమునే ఆధారముగాగల చార్వాకాదులందరిని వేదబాహ్యులని చెప్పుదురు. కొందరు వేదప్రామాణ్యము నంగీకరించినను, దాని అర్థమును తెలియక వేదతాత్పర్య మునకు విరుద్ధముగా విషయగ్రహణమును చేయువారిని కుదృష్టులని చెప్పుదురు. నిర్విశేషాద్వైతవాదముచేయువారు ఇట్టి కుదృష్టులలోచేరుదురు. బాహ్యులమతము అప్రమాణమైనను వేదమును అవలంబించినవారిమతము అప్రమాణము కావచ్చునా? వేదమందు వారికి రుచియున్నదిగనుక వారిలో సత్త్వగుణము సూచితమేగదా! అట్లు వారిలో సత్త్వగుణోద్రేకమున్నపుడు వారిమతము అప్రమాణ మేమి? అని శంకించి దానికి సమాధానము చెప్పుచున్నారు– కేవలము సత్త్వగుణ ముండుట ప్రామాణ్యమునకు హేతువుకానేరదు. రజస్తమోసంబంధములేనిది, ఎల్లప్పుడును ఉండు సత్త్వగుణముండుటయే ప్రామాణ్యమునకు హేతువు. అదియే వేదమునకు సత్యార్థమును కలిగించును. కుదృష్టులకు అట్టి శుద్ధసత్త్వము లేదు గనుక వారిమతము అప్రమాణమగున'ని ఇచ్చట చెప్పబడు సమాధానము.

ఔలూక్యాః– కణాదమతమును అనుసరించువారు, అక్షపాద, పతంజలి మొదలైన కొందరిమతము వేదప్రామాణ్యమును ఒకవిధముగా అంగీకరించినను కుతర్కమూలమైన కొన్ని వేదవిరుద్ధమైనఅర్థములను వారి స్వీకరించుటచే,



**స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విందతి మానవః॥"(గీ.18.46)**

**ఇతి। యథోదితక్రమపరిణతభక్త్యైకలభ్య ఏవేత్యర్థః। భగవద్బోధాయన**

బడినట్లుగా, కర్మలను అనుష్ఠించుటచే సిద్ధించును. దానిచేతనే వృద్ధిచెందు భక్తిచేతనే సిద్ధిని పొందున'ని అర్థము. భగవద్బోధాయనులు, టంక ద్రమిడ, గుహదేవ, కపర్ది, భారుచి మొదలైన కీర్తిమంతులైన శిష్టులచే అంగీకరింప

వేదమనునది ఒక పురుషునిచే చెయ్యబడిన శాస్త్రమని వేదమునకు పౌరుషేయత్వ మును చెప్పుటచేతను వారును ఇచ్చట బాహ్యకోటిలో చేర్చబడినవారే.

"యా వేదబాహ్యాః..." ఇది మనువు వాక్యము. కుదృష్టుల మతము అప్రమాణమని చెప్పుచున్నది. దీని అర్థము– 'ఏయే స్మృతులు వేదబాహ్యములో, ఏవేవి కుదృష్టులో అవియన్నియు తమోగుణసంబంధమును పొందినవిగనుక అవి అదృష్టఫలమునకు సాధకములుకానేరవు. దృష్టఫలమునకవి సాధకములు కావచ్చును. కనుక వాటిని నిష్ఫలములని చెప్పక "ప్రేత్య నిష్ఫలాః" (దేహము పోయిన పిదప వాటికి ఫలములేదు) అని చెప్పబడియున్నది. "తమోనిష్ఠాః"– ఇచ్చట తమస్ అనునది రజోగుణమునుకూడ చెప్పునని 'రజస్తమోభ్యామ్' అను పదము తెలియచేయుచున్నది.

స్వాభావికో గుణః– సహజముగా ఏర్పడిన గుణము. అనగా ఎల్లప్పుడును స్థిరముగనుండునది. ఇట్లు స్థిరముగానుండు సత్త్వగుణమును గలవారికి ఎప్పుడును తప్పులు సంభవించవు అని ఈ "స్వాభావిక" అను పదము చూపుచున్నది.

'ఇటువంటి శుద్ధసత్త్వము ఏ గ్రంథములో లేదో అది ప్రమాణము కాజాలద'ని చూపుటకు "సంకీర్ణాః" ఇత్యాది మాత్స్యపురాణవచనము ఉదాహరిం పబడుచున్నది. ఈ వాక్యములోనున్న సంకీర్ణాః మొదలైన శబ్దములు కల్పములనుగురించి చెప్పబడుచున్నవి ఎందుకనగా తరువాత వచ్చు శ్లోకములో "యస్మిన్ కల్పే"అని చెప్పబడియున్నదిగదా! ఈవాక్యము కల్పములను సంకీర్ణ ములనియు, సాత్త్వికములనియు, రాజసములనియు, తామసికములనియు విభజించుచున్నదే తప్ప ఇవి ప్రమాణము, ఇవి అప్రమాణములు అని చెప్పలేదే' అని ఆక్షేపించవచ్చును. ప్రమాణాప్రమాణవిభాగము చెప్పక యున్నను, సాత్త్వికాది విభాగముచెప్పుటకు వేరొక ప్రయోజనములేదుగనుక ప్రామాణ్యాప్రామాణ్యముల నిర్ణయము చేయుటయే ఆ విభాగమునకు తాత్పర్యమని మనము తెలుసుకొన

**టంక ద్రమిడగుహదేవకపర్దిభారుచి ప్రభృత్యవిగీత శిష్టపరిగృహీత పురాతనవేద వేదాన్తవ్యాఖ్యానసువ్యక్తార్థ శ్రుతినికరనిదర్శితోయం పంథాః।**

**అనేన చార్వాకశాక్యౌలూక్యాక్షపాదక్షపణకకపిలపతంజలి**

---

బడు, పురాతనమైన వేదవేదాన్తవ్యాఖ్యానములచే స్పష్టముగా వ్యాఖ్యానించ బడిన అర్థముగల లెక్కలేనన్ని వేదవాక్యములే ఈమార్గమును చూపుచున్నవి.

అనేన...ఇత్యాది-చార్వాక, శాక్య, ఔలూక్య, ఆక్షపాద, క్షపణక, కాపిల, పాతంజలమతాదులననుసరించు వేదబాహ్యులును, వేదావలంబులైన కుదృష్టులును దీనివలననే నిరసింపబడినవారు. 'వేదమును

---

వలెను. ఇచ్చట కల్పములకు చెప్పబడు గుణప్రాచుర్యమంతయు ఆయా కల్పముల బ్రహ్మలకు కలుగు గుణప్రాచుర్యముచేతనే సంభవించుచున్నది. సంకీర్ణాః అనుదానికి "మూడు గుణములును కలసియుండు కల్పములు" అని అర్థము.

సత్వరజస్తమోమయానాం తత్వానామ్- ఇచ్చట తత్వ అను శబ్దమునకు దేవత అని అర్థము.

యస్మిన్ కల్పే... దీని అర్థము యస్మిన్ కల్పే- ఏ కల్పమందు, యత్పురాణం-ఏపురాణము, బ్రహ్మణా ప్రోక్తమ్- బ్రహ్మచే చెప్పబడియున్నదో, తస్మిన్ కల్పే తస్మిన్ పురాణే- ఆ కల్పమందు ఆ పురాణములో) తస్య తస్య- ఆయా గుణములచే నిండైన దేవతయొక్క, మాహాత్మ్యం తత్స్వరూపేణ వర్ణ్యతే- మహత్వము ఆయా కల్పస్వరూపమునకు తగినట్లు వర్ణింపబడుచున్నది. సాత్వికకల్పమందు బ్రహ్మకు సత్వగుణమే నిండుగానుండునుగనుక అప్పుడు చెప్పు పురాణము సాత్వికదేవతయొక్క మహిమనే వర్ణించును. ఇతరకల్పముల యందును ఇట్లే నని భావము.

విశేషతశ్చోక్తమ్- ఏ దేవత ఏగుణముతోనుండుననునది విశేషించి చెప్పబడుచున్నది.

తేష్వేవ యోగసంసిద్ధాః- 'ఆ సాత్వికకల్పములలో ఆకల్పముయొక్క సాత్వికపురాణములతో పరదేవతా పారమార్థ్యనిశ్చయమును చేసి, మోక్షమును ఇయ్యగల అనన్యయోగమను పరమైకాన్తిత్వమును సాధించుకొనినవారే' అని తాత్పర్యము.



**మతానుసారిణో వేదబాహ్యా, వేదావలంబికుదృష్టిభిః సహ నిరస్తాః। వేదావలంబినామపి యథావస్థితవస్తువిపర్యస్తదృశాం బాహ్యసామ్యం మనునైవోక్తమ్-**

**"యా వేదబాహ్యాః స్మృతయో యాశ్చకాశ్చ కుదృష్టయః।**
**సర్వాస్తానిష్ఫలాః ప్రేత్య తమోనిష్ఠా మి తాః స్మృతాః॥"**

**ఇతి రజస్తమోభ్యామస్పృష్టముత్తమం సత్వమేవ యేషాం స్వాభావికోగుణస్తేషామేవ వైదికీరుచిర్వేదార్థయాథాత్మ్యావబోధశ్చేత్యర్థః। యథోక్తం**

---

అవలంబించిన కుదృష్టులును వేదార్థయాథార్థ్యమును తెలుసుకొనుటకు అశక్తులై విపరీతముగా వస్తుగ్రహణము చేయుటచే, వారును వేదబాహ్యులే అని "యా వేదబాహ్యాః.."ఇత్యాదిచే మనువే వివరించియున్నారు 'ఎవరికి రజోగుణము, తమోగుణమువీటితోసంబంధములేక నుండు ఉత్తమమైన సత్త్వగుణమేస్వభావముచే ఏర్పడుచున్నదో వారికిమాత్రము వేదమందు రుచియు, వేదార్థముయొక్క యథార్థమైన జ్ఞానమును ఉండును' అని ఈ

---

ఏతదుక్తం భవతి- ఇచ్చట చేయబడు ఉపపాదనము - 'బ్రహ్మ ఒక జీవుడు గనుక ఆతడు గుణవశ్యుడు. కొన్ని కల్పములలో సత్వగుణము, కొన్ని కల్పములలో రజోగుణమును మరికొన్ని కల్పములలో తమోగుణమును ఇంకను మరికొన్ని కల్పములలో మూడు గుణములు కలసి ఆతనియందు ఉండును. అన్ని పురాణములకును అతడే కర్త. సత్వగుణము నిండుగానున్నపుడు చెప్పబడిన పురాణములే ప్రామాణికములు. అవి విష్ణువుయొక్క మహిమనే చెప్పును. కనుక విష్ణువుయొక్క మహిమను చెప్పు పురాణములనే మనము ప్రమాణములుగా అంగీకరించవలెను'అనియే.

"న తదస్తి..." ఇది గీతావాక్యము(18-40) దీనియర్థము- భూమియందు మనుష్యులలోను, దేవలోకమునందు దేవతలలోను బ్రహ్మాది స్థావరపర్యన్తములైన ప్రకృతిసంసృష్టసంసారులలో గుణత్రయమునకు వశ్యము కాని ప్రాణి ఏదియును లేదు. అనగా, అందరు సంసారులును గుణత్రయవశ్యులేనని చెప్పబడెను. "బ్రహ్మయు సంసారులలో ఒకరు గనుక వారును ఇతర సంసారులవలె గుణవశ్యులే' అనుటకు ఇది ప్రమాణము.

"యో బ్రహ్మాణం విదధాతి పూర్వం..." ఈ శ్రుతివాక్యము బ్రహ్మయు

**మాత్స్యే**

**"సంకీర్ణాః సాత్త్వికాశ్చైవ రాజసాస్తామసాస్తథా" ఇతి। కేచిద్బ్రహ్మ కల్పాః సంకీర్ణాః, కేచిత్సత్త్వప్రాయాః, కేచిద్రజఃప్రాయాః, కేచిత్తమః ప్రాయాః' ఇతి కల్పవిభాగముక్త్వా, 'సత్త్వరజస్తమోమయానాం తత్తత్కల్పానాం మాహాత్మ్యవర్ణనం చ తత్తత్కల్పోక్తపురాణేషు సత్త్వాది గుణమయేన బ్రహ్మణా క్రియతే' ఇతిచోక్తమ్।**

---

వాక్యమునకు తాత్పర్యము. మాత్స్యపురాణవచనమైన 'సంకీర్ణాః సాత్త్వికాః ఇత్యాదియు ఈ అర్థమునే చెప్పుచున్నది. 'కొన్ని బ్రహ్మకల్పములు సంకీర్ణములు, కొన్ని సత్త్వగుణప్రచురములు, కొన్ని రజోగుణప్రచురములు, కొన్ని తమోగుణప్రచురములు' అని ఈ వాక్యముచే కల్పములును విభజించి

---

**సంసారికోటికి చెందినవాడేననుటకు ప్రమాణము. "బ్రహ్మాణం విదధాతి" అనుటచే బ్రహ్మ సృష్టింపబడుప్రాణులలో ఒకరనియు "తస్మై వేదాంశ్చ ప్రహిణోతి" అనుటచే ఆ బ్రహ్మ శాస్త్రమునకు కట్టుబడియుండు వాడని చెప్పబడుచున్నది. శాస్త్రమునకు కట్టుబడియుండువారికే శాస్త్రమునిచ్చుదురుగదా!**

**పురాణనిర్ణయాయైవ- 'పురాణములన్నియు ఒకే దేవతయొక్క మామాత్మ్యమును గురించి చెప్పలేదుగదా! కొన్ని పురాణములు విష్ణువును మరికొన్ని వేరు దేవతలను కీర్తించుచున్నవిగదా! వీటిలో వేటిని అంగీకరించ వలెను? వేటిని త్యజించవలెను? అని ఒక శంక వచ్చినప్పుడు ఆ శంకకు పరిహారమును 'ఏ దేవతను అనేకములైన పురాణములు కీర్తించుచున్నవో ఆ దేవతను చెప్పు పురాణములే అంగీకరించతగినవి. ఇతరములు త్యాజ్యములు' (భూయసాం బలీయస్త్వమ్) అను న్యాయమును ఆధారముగా మనము నిశ్చయించవలెను అను ఒక భావము రావచ్చును. అది సరి కాదు. ఏవి సత్త్వనిష్ఠులైన బ్రహ్మచే చెప్పబడినవో అవియే పరిగ్రాహ్యములు. ఇతరములు త్యాజ్యములు' అని వక్తయొక్క గుణమునకు తగినట్లు ప్రామాణ్య, అప్రామాణ్యవిభాగము చేయబడవలెను అనియే ఇచ్చట చెప్పబడు విషయము.**

**సత్త్వాత్సంజాయతే...- దీని అర్థము- సత్త్వగుణము వృద్ధి చెందినచో, దానినుండి ఆత్మయాథాత్మ్య అపరోక్షజ్ఞానము జనించును. రజోవృద్ధి పొందినచో**



**యస్మిన్కల్పే తు యత్ప్రోక్తం పురాణం బ్రహ్మణా పురా।**
**తస్య తస్య తు మాహాత్మ్యం తత్స్వరూపేణ వర్ణ్యతే॥ ఇతి।**

**విశేషతస్త్వోక్తమ్**

**అగ్నేః శివస్య మాహాత్మ్యం తామసేషు ప్రకీర్త్యతే।**
**రాజసేషు చ మాహాత్మ్యమధికం బ్రహ్మణో విదుః॥**
**సాత్త్వికేషు చ కల్పేషు మాహాత్మ్యమధికం హరేః।**

---

తనువాత "యస్మిన్ కల్పేతు" అను శ్లోకముచే "ఒక్కొక్క కల్పమునందును బ్రహ్మకు ఒక్కొక్కగుణము తలయెత్తును. ఏకల్పమందు ఏగుణము అట్లు ప్రచురముగానుండునో ఆ కల్పమందు ఆ గుణము నిండుగానున్న దేవతల మహిమయే ఆ కల్పముయొక్క స్వరూపప్రకారము బ్రహ్మచే వర్ణింపబడు చున్నది' అని ఆ మాత్స్యపురాణమే వివరించుచున్నది. అదే పురాణములో తామసకల్పములలోఅగ్ని శివుడు వీరి మాహాత్మ్యమును, రాజసకల్పము లలో బ్రహ్మయొక్క మాహాత్మ్యమును సాత్త్వికకల్పములలో విష్ణు మాహాత్మ్య మును చెప్పబడుచున్నవనియు ఆ సాత్త్వికకల్పములలో సాత్త్వికపురాణ ములలోచెప్పబడినట్లు సాధించినయోగముగలవారే ఉత్తమగతిని పొందుదు రనియు, సంకీర్ణకల్పములలో సరస్వతి, పితృలు వీరియొక్క మాహాత్మ్యము చెప్పబడుచున్నవని "అగ్నేః శివస్య"ఇత్యాది వాక్యములచే చెప్పబడినది.

ఏతదుక్తం భవతి... ఇతి- దీనిచే కలిగినదేమనగా- 'బ్రహ్మ మొదట

---

**దానినుండి స్వర్గాది ఫలములయందు లోభము జనించును. తమోగుణవృద్ధి పొందినచో, దానినుండి, అసత్కర్మలయందు ప్రవృత్తియు, ఆ ప్రవృత్తినుండి విపరీతజ్ఞానము, ఆ విపరీతజ్ఞానమునుండి అధికతరమైన తమస్సు, ఆ తమస్సుచే జ్ఞానాభావము కలుగుచున్నవి. ఈ వాక్యమునుండి సాత్త్వికమొక్కటియే అంగీకరిం పతగినదని వ్యక్తమైనది.**

**ప్రవృత్తిం చ...- సంసారుల బుద్ధి, గుణములకు తగినట్లుగా మారు చున్నదని ఈ శ్లోకములు తెలుపుచున్నవి. ఈ శ్లోకముల అర్థము - "ఇవి మోక్షరూపమైన శ్రేయస్సును సాధించియిచ్చును. తామసములు ఇవి దానికంటెను వేరైన ఐహికమైన శ్రేష్ఠతను సాధించియిచ్చునవి' అని యథార్థముగా వాటిని**

తేష్వేవ యోగసంసిద్ధా గమిష్యన్తి పరాం గతిం।
సంకీర్ణేషు సరస్వత్యాః పితృణాం చ నిగద్యతే॥"

ఇత్యాది। ఏతదుక్తం భవతి, ఆదిక్షేత్రజ్ఞత్వాత్ బ్రహ్మణస్తస్యాపి కేషుచి దహస్సు సత్వముద్రిక్తం కేషుచిదద్రజః, కేషుచిత్తమః యథోక్తం భగవతా,

"న తదస్తి పృథివ్యాం వా దివి దేవేషు వా పునః।

---

సృష్టింపబడిన జీవుడు గనుక వారివిషయమునను కొన్ని కాలములలో సత్వగుణము ఎక్కువగను, కొన్నికాలములలో రజోగుణమెక్కువగను, కొన్నికాలములలో తమోగుణమెక్కువగను ఉండును. భగవానుడే "భూమిపై నుండు మనుష్యులు, దేవలోకములోనుండు దేవతలు, వీరిలో సత్వరజ-స్తమస్సులతో సంబంధములేని ప్రాణి ఏదియు లేదని' చెప్పియున్నారు. వేదము 'భగవానుడు మొదట బ్రహ్మను సృష్టించెను, అతనికి వేదములను

---

తెలియచేయు బుద్ధి, సాత్విక బుద్ధి. "ఇవి చేయవలసినవి, ఇవి చేయకూడనివి" అని తెలియచేయును. శాస్త్రమును ఉల్లంఘించుట భయహేతువనియు శాస్త్రమును అనుసరించి నడచుకొనుట అభయహేతువనియు, అట్లే సంసారముయొక్క యథార్థమును, మోక్షముయొక్క యథార్థమును అది తెలియచేయును. వెనుక చెప్పబడియున్న రెండువిధములైన ధర్మములను కార్యాకార్యములను ఏ బుద్ధి యథార్థముగా తెలియచేయలేదో అది రాజసము. ఏ బుద్ధి తమస్సుచే కప్పబడి ధర్మమును అధర్మమని, అధర్మమును ధర్మమనియు, ఇట్లు అన్నివిషయములను విపరీతముగా తోపించునదో అది తామసము.

సర్వాన్ పురాణార్థాన్ ...– 'సకల పురాణములకును బ్రహ్మయే కర్తగా చెప్పవచ్చునా? పరాశరులు మొదలైన మహర్షులను పురాణకర్తలుగా పెద్దలు చెప్పుదురే!' అను శంకకు పరిహారముగా వస్తుస్థితిని వివరించుచున్నారు. బ్రహ్మనుండియే పురాణవిషయములను తెలుసుకొని మహర్షులందరును తమతమ పురాణములను రచించిరనియే వస్తుసిద్ధి.

అపౌరుషేయేషు– ఇంతవరకును చెప్పినదేమనగా– 'తత్త్వనిర్ణయవిషయమందు చార్వాకాది వేదబాహ్యులవాక్యము ప్రమాణముకానేరదు, వేదావలంబులలో కొంతమంది వేదమునకు సరియైన అర్థమును తెలుసుకొనునట్లు శు



సత్వం ప్రకృతిజైర్ముక్తం యదేభిః స్యాత్త్రిభిర్గుణైః॥ ఇతి।

యో బ్రహ్మాణం విదధాతి పూర్వం, యో వై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై"

ఇతి శ్రుతే ర్బ్రహ్మణో౽పి సృజ్యత్వేన శాస్త్రవశ్యత్వేన చ క్షేత్రజ్ఞత్వం గమ్యతే। సత్వప్రాయేష్వహస్సు తదితరేషు చ యాని పురాణాని బ్రహ్మణా ప్రోక్తాని తేషాం పరస్పరవిరోధే సతి సాత్వికాహఃప్రోక్తం పురాణమేవ యథార్థమ్, తద్విరోధ్యన్యదయథార్థమితి పురాణనిర్ణయాయైవేదం సత్వనిష్ఠేన బ్రహ్మణా౽భిహితమితి విజ్ఞాయత ఇతి।

సత్వాదీనాం కార్యం చ భగవతైవోక్తమ్–

---

ఇచ్చెను' అని బ్రహ్మ సృష్టింపబడెననియు ఆతడు శాస్త్రవశ్యుడనియు చెప్పుటచే, ఆతడు ఒక క్షేత్రజ్ఞుడు అని తెలియుచున్నది. సాత్విక కల్పములలో చేయబడిన పురాణములును రాజసతామసకల్పములలో చెయ్యబడిన పురాణములును పరస్పరము విరోధించునపుడు సాత్వికకాల మందు

---

ద్ధసత్వనిష్ఠులుకాక కేవలము వేదమందు ఒకవిధమైన రుచిని కలిగించు స్వల్ప సత్వగుణము మాత్రము కలిగినవారగుటచే వారివాక్యమును ప్రమాణము కానేరదు. ఎవరు వేదమును ప్రమాణముగా అవలంబించి శుద్ధసత్వనిష్ఠులుగా నుందురో వారివాక్యమే ప్రమాణమగున'ని మొదట నిరూపించి , పిదప వేదమునే అవలంబించి దానిఅర్థమును ప్రకాశింపచేయుటకు దానికి ఉపబృంహణములైన పురాణములను రచించిన పురాణకర్తలలో ఎవరు శుద్ధసత్వనిష్ఠులు, ఎవరి పురాణములు మనకు ప్రమాణములని అంగీకరించవలెను?'అని వివరించనారంభించి 'అన్నిపురాణములకును బ్రహ్మ ఒక్కరే వక్తగానున్నను, వారు గుణత్రయవశ్యులైనందున వారికి రజస్తమోగుణావిష్టులైనపుడు వారినుండి వచ్చిన పురాణములను త్యజించి సత్వగుణము వారిని ఆవేశించినపుడు వారు చెప్పిన పురాణములను స్వీకరించవలెన'ని నిర్ధారణము చేసిరి. 'అదిఎట్లు తెలియును' అనుటను "ఏవియేవి విష్ణుమాహాత్మ్యమును కీర్తించుచున్నవో, అవి సత్వగుణావిష్ట బ్రహ్మచే చెప్పబడినవి' అను ప్రమాణవాక్యముచే తెలిపిరి. ఇదియే ఇంతవరకును చెప్పిన విషయము. ఇక పౌరుషేయపురాణముల ప్రామాణ్యాప్రామాణ్యతలను ఆయా పురాణవక్తలయొక్క గుణానుగుణముగా నిర్ధారణము ఉపపన్నమైనను, అపౌరుషేయవేదవాక్యములు

“సత్త్వాత్సంజాయతే జ్ఞానం, రజసో లోభ ఏవ చ।
ప్రమాదమోహౌ తమసో భవతోఽజ్ఞానమేవ చ॥ (గీ.14.1)
ప్రవృత్తించ నివృత్తిం చ కార్యాకార్యే భయాభయే।
బంధం మోక్షంచ యో వేత్తి బుద్ధిః సా పార్థ సాత్త్వికీ॥

---

చేయబడినవే యథార్థము, దానికి విరోధించు ఇతరములన్నియు అయథార్థముల'ని పురాణముల నిర్ణయమును చేయుటకు 'ఇది సత్వనిష్ఠులైన బ్రహ్మగారిచే చెప్పబడినదని అనుగ్రహింపబడినది.

---

పరస్పరవిరోధముచే అచ్చుట ఎట్లు నిర్వహింపబడ వలెన”ను విషయమును విచారించుచున్నారు.

తాత్పర్యనిశ్చయాదవిరోధః పూర్వమేవోక్తః- వెను అభేదశ్రుతులన్నిటికిని పూర్వాపరపర్యాలోచనాదులను చేసి దానిచే వాటి తాత్పర్యనిశ్చయము చేసిఎట్లు నిర్వహించితిమో, అట్లే ఇచ్చుట అవిరోధనిర్వహణమని చెప్పుచున్నారు. ఇచ్చుట శంకయేమనగా- 'కొన్నిశ్రుతివాక్యములు శివుని జగత్కారణవస్తువుగను, కనుక అతడే ధ్యానింపబడవలెనని చెప్పును. మరికొన్ని బ్రహ్మ,ఇంద్ర, ఇతర దేవతలను ధ్యేవస్తువులుగా కీర్తించుచున్నవి. కొన్నిశ్రుతులు విష్ణువు జగత్కారణమని చెప్పును. మరికొన్ని బ్రహ్మవిష్ణురుద్రులందరును సృష్టికారణములనియు వీరికంటె ఉత్కృష్టమైన మరియొక కారణమున్నదని చెప్పును. ఇట్లుండగా శ్రీమన్నారాయణుడే పరబ్రహ్మమనియు అతడే ధ్యేఉడనియు కొన్ని శ్రుతివాక్యములను మాత్రము అవలంబించి నిర్ధారణము చేయవచ్చునా? అనియే “ప్రాణం మనసి...” దీని అర్థము- సకలేంద్రియములను బాహ్యవిషములనుండి నిరోధించి వాటిని పరమాత్మయందు స్థిరముగా నిలిపి ఈశానుని ధ్యానించవలెను.

“బ్రహ్మవిష్ణు...” దీని అర్థము- బ్రహ్మ, విష్ణువు, రుద్రుడు, ఇంద్రుడు వీరందరును సృష్టింపబడినవారని జగత్కారణమొక్కటే సృష్టింపబడనిదని, అదయే ధ్యేయమని, సర్వైశ్వర్యసంపన్నునిగను, సర్వేశ్వరునిగను ఉన్న శంభువే ఆకాశమధ్యమున ధ్యానింపదగినవాడు.

యస్మాత్పర- దీనికి ఆపాతతః తోచు అర్థమేమనగా- 'ఏవనికంటె గొప్పదైన వస్తువుగాని సాటియైన వస్తువుగాని లేదో, ఎవడు వర్షమువలె ఆకాశమందు అద్వితీయునిగా యున్నాడో, అతడిచేతనే ఈవిశ్వమంతయు



యయా ధర్మమధర్మం చ కార్యం చాకార్యమేవ చ।
అయథావత్ప్రజానాతి బుద్ధిః సా పార్థ రాజసీ॥
అధర్మం ధర్మమితియా మన్యతే తమసాఽఽవృతా।

---

సత్త్వాదీనాం ...ఇతి - సత్త్వము, రాజసము, తామసము ఈ మూడు గుణములకార్యమును శ్రీ భగవానుడే శ్రీ భగవద్గీతలో 'సత్త్వాత్సంజాయతే...'

---

పూర్ణమైయున్నది. అంతకు మించి ఏదైనను ఉన్నచో, అది రూపములేనిది, దోషములేనిది. ఎవరు దానిని తెలుసుకొందురో వారే మోక్షమును పొందుదురు. ఆ వస్తువునకు అంతయు ముఖము,శిరస్సు,మెడ అది అన్ని ప్రాణులహృదయమందును వసించియున్నది. అది సర్వవ్యాపి, అది శివుడను భగవానుడే.

యదా తమః..-దీని అర్థము- ఈ జగత్తంతయు తమస్సను అవస్థలోనున్నపుడు పగలు, రాత్రి అను ఎట్టి కాలవిభాగమును లేదు, సతత్ అనునది లేదు, అసత్ అనునదియు లేదు కేవలము శివుడుమాత్రమే ఉండెను.

ఇత్యాది- ఇటువంటి ఇతరవాక్యములు. “హిరణ్యగర్భః సమవర్తతాగ్రే” ఇత్యాదివాక్యములు శివుని జగత్కారణముగ చెప్పినట్లు బ్రహ్మను, ఇతరదేవతలను జగత్కారణముగ కొన్ని వాక్యములు చెప్పుచున్నవి. అవి ఇచ్చుట వివక్షితములు. ఈ వాక్యములన్నియు ఉండగా, ఎట్లు 'నారాయణుడే జగత్కారణమ'ని నిర్ధారించ గలము? అనియే ఇచ్చుట చేయబడు శంక.

అత్యల్పమేతత్- ఈ శంక చాల అల్పమైనది. దీనిని పరిహరింపనారంభించినవారై మొదట తమపక్షమును చెప్పుచున్నారు “వేదవిత్”ఇత్యాది శ్లోకముచే, ఇచ్చుట వివరింపబడు స్వపక్షము ఎట్లున్నదనగా- శ్రుతివాక్యములలో జగత్సృష్టి ప్రళయప్రకరణములలో కనబడు వాక్యములనేకమున్నవి. వాటిలో ముఖ్యమైనవి 1. 'యదేవ సోమ్యేదమగ్ర ఆసీత్”, 2.బ్రహ్మ వా ఇదమేకమేవాగ్ర ఆసీత్, 3. ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్, 4. ఏకో హ వై నారాయణ ఆసీత్. ఇవన్నియు జగత్కారణమేది అను అర్థమునే ప్రకటించుచున్నవి. వీటి అర్థము- 1. సత్ అనబడు వస్తువొక్కటే మొదట ఉండెను, 2. బ్రహ్మమను వస్తువొక్కటే మొదట ఉండెను, 3. ఆత్మయను వస్తువొక్కటే మొదట ఉండెను, 4. నారాయణుడు ఒక్కడే మొదట ఉండెను. ఇచ్చుట సత్, బ్రహ్మము, ఆత్మ, నారాయణుడు అను శబ్దములు

సర్వార్థాన్విపరీతాంశ్చ బుద్ధిః సా పార్థ తామసీ॥"గీ.(18-30..2)

ఇతి। సర్వాన్ పురాణార్థాన్ బ్రహ్మణః సకాశాదధిగమ్యైవ సర్వాణి పురాణాని పురాణకారాశ్చక్రుః। యథోక్తమ్

కథయామి యథాపూర్వం దక్షాద్యైర్మునిసత్తమైః।
పృష్టః ప్రోవాచ భగవానబ్జయోనిః పితామహః। ఇతి।

అపౌరుషేయేషు వేదవాక్యేషు పరస్పరవిరుద్ధేషు కథమితి చేత్ తాత్పర్యనిశ్చయాదవిరోధః పూర్వమేవోక్తః। యదపి విరుద్ధవద్దృశ్యతే

"ప్రాణం మనసిసహ కరణైః పరమాత్మని సంప్రతిష్ఠాప్య ధ్యాయీతేశానమ్"

---

ఇత్యాది శ్లోకముచేతను, 'ప్రవృత్తించ...' ఇత్యాది శ్లోకములచేతను ప్రకటించు చున్నారు. అన్ని పురాణకారులును సమస్తపురాణార్థములను బ్రహ్మనుండి తెలుసుకొనియే అన్ని పురాణములను రచించిరనియు "కథయామి" ఇత్యాది శ్లోకముచేవ్యక్తము. అపౌరుషేయేషు నిశ్చీయతే- అపౌరుషేయము లైన వేదవాక్యములు పరస్పరము విరోధించినచో ఆ

---

వేర్వేరు వస్తువులను సూచించునని చెప్పు పక్షమున అప్పుడు ఈవాక్యములన్నియు పరస్పరవిరుద్ధములుగా చెప్పబడును. అది ఇష్టముకాదు. పరస్పరము విరుద్ధమువలె తోచు వాక్యములకు ఐకకంఠ్యము చెప్పుట న్యాయమునకు తగియుండుటచే అట్లు చెప్పుటయే ఉత్తమముగదా! ఇచ్చట మీమాంసాన్యాయములను అవలంబించి 'సత్, 'బ్రహ్మ', 'ఆత్మ' అను శబ్దములన్నియు నారాయణునియందే పర్యవసించునని నిరూపించుట సాధ్యము. ఎట్లనగా- సత్ అను శబ్దము సత్తతో కూడిన వస్తువులన్నింటిని సూచించును. అనగా బృహత్తుగా(పెద్దదిగా)ఉన్నవి, అబృహత్(మితములైన)గా ఉన్నవి. వీటన్నిటికిని అది వాచకము అని చెప్పినట్లేగదా! బ్రహ్మ అను శబ్దము బృహత్తుగా నున్నవాటిని మాత్రము సూచించుచున్నది. సత్ అనునది సామాన్య వాచకముగను, బ్రహ్మము అనునది విశేషవాచకముగను అగుచున్నవి. ఇట్లే 'బ్రహ్మ' అను శబ్దము జీవులైన చేతనవస్తువును, ప్రధానమను అచేతనవస్తువును సూచించుచున్నది. ఆత్మా అను శబ్దము చేతనవస్తువులను మాత్రము సూచించును. కనుక బ్రహ్మ అనునది సామాన్యవాచకము, ఆత్మా



బ్రహ్మవిష్ణురుద్రేంద్రాస్తే సర్వే సంప్రసూయన్తే న కారణం; కారణన్తు ధ్యేయః, సర్వైశ్వర్యసంపన్నః సర్వేశ్వరః శంభూరాకాశమధ్యే ధ్యేయః (అధర్వశిఖా)

---

విరోధమునకు ఎట్లు నిర్వాహము చెయ్యవచ్చును? అన్నచో, పూర్వాపరపర్యాలోచనము చేసి, దానిచే తాత్పర్యమును నిశ్చయించు

---

అనునది విశేషవాచకము. అట్లే ఆత్మా అను శబ్దము సర్వచేతనులను సూచించును. నారాయణ అనునది పరమాత్మ ఒక చేతనునిమాత్రము సూచించుచున్నది. కనుక ఆత్మ అనునది సామాన్యముగను, నారాయణ అనునది విశేషముగను ఉన్నవి. ఇట్లు పూర్వము సామాన్యశబ్దముగను, ఉత్తరోత్తరము విశేషశబ్దముగను ఒకచోట ప్రయోగము కనబడిన, అచ్చట ప్రయోగించబడిన సామాన్యశబ్దము లన్నియు వాటికి విశేషమైయుండు శబ్దములచే సూచింపబడు వస్తువునందు సర్యవసించుచున్నవని ఒక మీమాంసాన్యాయము. ఆ న్యాయముప్రకారము, ఇచ్చట 'సత్' అనునది సామాన్య శబ్దము, బ్రహ్మము అనుదానిచే సూచింపబడు విశేషమందు పర్యవసించుచున్నదనియు, బ్రహ్మము అను సామాన్యశబ్దము 'ఆత్మ'యనుదానిచే సూచింపబడు విశేషమందు పర్యవసించుచున్నదనియు, ఆత్మ అను సామాన్యశబ్దము "నారాయణ" అనుదానిచే సూచింపబడు విశేషమందు పర్యవసించుచున్నదనియు సిద్ధించుటచేత ఈ వాక్యములన్నియు నారాయణునే జగత్కారణముగా చెప్పుచున్నవనియు నిశ్చయించవచ్చును. ఈ అర్థమును మన పూర్వాచార్యుల దివ్యసూక్తులలో అనేకముగా దర్శించవచ్చు. క్రిందిశ్లోకము అట్టి ఒక శ్రీకూరేశుల శ్రీసూక్తి-

"యన్మూలకారణమబుధ్యత సృష్టివాక్యై
ర్బ్రహ్మేతి వా సదితి వాత్మగిరాథవా తత్।
నారాయణస్త్వితి మహోపనిషద్బ్రవీతి
ససుబాలికీప్రభృతయోప్యను జగ్మురేనామ్॥"

"జన్మాద్యస్య యతః" ఇది బ్రహ్మసూత్రములలో రెండవ సూత్రము. కారణవాక్యములను ఉదాహరించనారంభించినపుడు సూత్రముతో ప్రారంభించి లక్షణవాక్యమును చెప్పుచున్నారు. ఈ సూత్రముయొక్క అర్థము - అస్య- వివిధవిచిత్ర

**యస్మాత్పరం నాపరమస్తి కించిద్యస్మాన్నాణీయో న జ్యాయోస్తి కశ్చిత్। వృక్ష ఇవ స్తబ్ధో దివి తిష్ఠత్యేకస్తేనేదం పూర్ణం పురుషేణ సర్వమ్। (ముం)**

**"తతో యదుత్తరతరం తదరూపమనామయమ్, య ఏతద్విదురమృతాస్తే భవన్తి, అథేతరే దుఃఖమేవాపియన్తి- సర్వాననశిరోగ్రీవః సర్వభూత గుహాశయః- సర్వవ్యాపీచ భగవాన్ తస్మాత్ సర్వగతశ్శివః"**

---

పక్షమున ఆ విరోధమునకు నిర్వాహము వచ్చునని వెనుకచెప్పియున్నాము. ''ప్రాణంమనసి'', బ్రహ్మవిష్ణురుద్రేంద్రాః'', ''యస్మాత్పరమ్'', తతో యదుత్తరతరమ్'' ''యదాతమః'', ''తమక్షరమ్'' ఇత్యాది వాక్యములకును వెనుక ప్రతిపాదింపబడిన నారాయణుడే పర బ్రహ్మమనుటకు ఎట్లు

---

భోక్తృభోగ్యపూర్ణమైన ఈ జగత్తునకు, యతః-దేనినుండి, జన్మాది- ఉత్పత్తి మొదలైనవి కలుగుచున్నవో, తత్-అది, బ్రహ్మ-బ్రహ్మము. "యతో వా ఇమాని" ఇత్యాది శ్రుతివాక్యము జగజ్జన్మాదికారణరూపమైనలక్షణముతో బ్రహ్మమును ప్రతిపాదింపశక్యమగునా కాదా అని సంశయము రాగా, అట్లు ప్రతిపాదించుటకు అదిశక్యమని ఈ సూత్రము చెప్పుచున్నది. అట్లు ఆ శ్రుతి వాక్యము శక్తమేనని సూచించుటకే ఇచ్చట ఈ సూత్రము ఉదాహరింపబడినది.

"యతో వా..."- ఇది భృగువల్లి వాక్యము. దీని అర్థము- దేనినుండి ఈ భూతములన్నియు సృష్టింపబడినవో, దేనిని అంతరాత్మగాగలిగి అవి జీవించుచున్నవో, ఎందులో అవియన్నియులయమును పొందుచున్నవో, దానిని బ్రహ్మమని తెలుసుకొనుము.

తచ్చ- 'జగత్కారణమేదో అదిబ్రహ్మముగా నుండును. ఆ జగత్కారణ వస్తువేదో తెలియలేద'ని కలుగుశంకను పరిహరించుచున్నారు. దానిని తెలియ జేయుటకు జగత్సృష్టిప్రళయప్రకరణములలో నుండు వాక్యములనే చూడవలెనని ఆ వాక్యములను ఉదాహరించుచున్నారు. "సదేవ సోమ్య.."- ఇది ఛాందోగ్యము **6**వ అధ్యాయమందు కనబడుచున్నది. దీని అర్థము వెనుక చెప్పియున్నాము.

జగదుపాదానతా- జగత్తుకు ఉపాదానకారణము, నిమిత్తకారణము అన్నియు 'సత్' అని చెప్పబడు వస్తువే. అది జగత్తునకు అన్తర్యామిగానుండుచు పరమకారణముకూడ అగుచున్నదని ఈ శ్రుతివాక్యమునకు తాత్పర్యము. (ఉపాదాన కారణము, నిమిత్తకారణము- వీటి అర్థము వెనుక వివరింపబడెను.)



**యదా తమస్తన్న దివా న రాత్రిర్న సన్న చాసచ్ఛివ ఏవ కేవలః"(శ్వే.) ఇత్యాది; 'నారాయణః పరం బ్రహ్మ' ఇతి చ పూర్వమేవ ప్రతిపాదితమ్ తేనాస్య కథమవిరోధః? అత్యల్పమేతత్**

---

తాత్పర్యనిశ్చయముచే అవిరోధము చెప్పవచ్చును? అన్నచో ఇది చాలఅల్పమైన విషయమనియే మేము బదులుచెప్పుదుము. స్మృతి

---

ఇచ్చట మరికొన్ని శంకలుకూడ రావచ్చును. 'నసన్నచాసచ్ఛివ ఏవ కేవలః"(మొదట సత్తును లేదు, అసత్తును లేదు. శివుడు ఒక్కడే ఉండెను) అను వాక్యము శివునికి జగత్కారణత్వమును చెప్పుచున్నదే, దీనిని అనాదరించ వచ్చునా? అనునది ఒక శంక. దీనికి పరిహారము - ఇచ్చట శివుడు అను శబ్దము ఆ పేరున్న దేవతని సూచించుటలేదు.కాని దానికి "సుఖమును ఇచ్చువాడు" అని యర్థము. కనుక అది సుఖప్రదుడైన నారాయణునియందే చేరును' అని అర్థము. 'శివ' అను శబ్దము నారాయణశబ్దవాచ్యునకు విశేషణమై వాక్య యోజన చెయ్యకూడదా? అన్నచో, నారాయణశబ్దము యోగరూఢి(కారణ మును చెప్పు పేరని)గనుకనే అట్లు చేర్చకూడదని సమాధానము చెప్పుదురు. "రూఢిర్హి యోగమపహనతి' అని న్యాయము. 'శివ' అను శబ్దము యోగరూఢి కదా అన్నచో అది సాధారణయోగరూఢియనియు, నారాయణశబ్దము అసాధారణయోగరూఢి అనియు చెప్పుదురు. ఇంకను ఇటువంటి మరికొన్ని శంకలు ఉన్నవి వాటినన్నిటిని ప్రాప్తకాలములలో విచారించెదము.

"బ్రహ్మ వా ఇదమ్..." "ఆత్మావా....", "ఏకో హ వై నారాయణ..." ఇవి స్పష్టము.

"యమన్త.." వెనుక జగత్కారణమును సూచించు 'సత్', బ్రహ్మ, 'ఆత్మ' వంటి శబ్దములన్నియు నారాయణునే చెప్పుచున్నవని న్యాయమును పురస్కరించుకొని ఉపపాదింపబడినది. ఇప్పుడు ఆ ఉపపాదనమునకు మరియొక ప్రమాణమును చెప్పబడుచున్నది. "యమన్తః సముద్రే" ఇత్యాది వాక్యము తైత్తిరీయోపనిషత్తులో నున్నది. ఇది ఇచ్చట ప్రతిపాదింపబడు వస్తువు, ఇతర సమస్తవస్తువులకంటెను పరమైనదనియు, దీనికంటె పరమైన వస్తువు ఏదియు లేదనియు ప్రధానముగా చెప్పుచున్నది. ఆ వస్తువేది అని తెలుసుకొనుటకు కావలసిన చిహ్నములును ఈ వాక్యములలో తెలియచేయబడుచున్నవి. మొదట "యమన్తః

**వేదవిత్ప్రవరప్రోక్తవాక్యన్యాయోపబృంహితాః।**
**వేదాః సాంగాహరిం ప్రాహుర్జగజ్జన్మాదికారణమ్॥**
**"జన్మాద్యస్య యతః", "యతో వా ఇమాని భూతాని జాయన్తే,**

---

ఇతిహాసము పురాణము మీమాంస న్యాయములు- వీటిచే ఉపబృంహణము చేయబడు వేదములు, వాటియొక్క అంగములతో, విష్ణువునే జగత్తునకు జన్మస్థితి ప్రళయములకు కారణముగా చెప్పుచున్నవి. ఎట్లనగా- ''జన్మాద్యస్య యతః'' అను సూత్రము చెప్పినట్లు ''యతోవా''ఇత్యాది వాక్యములనుండిజగత్తుయొక్క జన్మ మొదలైనవాటికి కారణమైయుండు వస్తువు బ్రహ్మమనియే తెలియుచున్నది. అట్లు జగత్తునకు ఉపాదాన కారణముగను, నిమిత్తకారణముగను, అన్తర్యామిగను ఉండుటయు, శ్రు

---

**సముద్రే" (సముద్రమందుండు) అని సముద్రశాయిత్వమను లింగము, 'ఆ వస్తువు నారాయణుడే' అని సూచించుచున్నది. ఇక రెండవది ''విద్యుత పురుషాదధి(మెరుపువర్ణములోనున్న పురుషుడు) అనునదియు "ఆదిత్యవర్ణం తమసస్తు పారే" అను వాక్యమువలె ఆ నారాయణునే సూచించుచున్నదని వ్యక్తము. ఈ వాక్యమునకు నారాయణపరత్వము చెప్పుటకు ఇవియన్నియు లింగములు.**

**అంతేకాక, ఈ"యమన్త" ఇత్యాదివాక్యము దీనికి తరువాత వచ్చు ''అద్భ్యః సంభూతః'' ఇత్యాదివాక్యముతో ఒకే వాక్యమగుటచే దానికి సూచకముగానుండు నారాయణుడే దీనికిని సూచనగా ఉండవలెననియు ఇచ్చట చెప్పబడు హేతువులలో ఒకటి. ఈ రెండును ఒకే వాక్యమనునది ఇచ్చట చెప్పబడుక్రమముచే తెలియుచున్నది. ఆ క్రమమేమనగా –'యమన్త సముద్రే కవయో వయన్తి" అని ఆరంభించి "య ఏనం విదురమృతాస్తే భవన్తి" అని పూర్తిచేసి, వెంటనే "అద్భ్యః సంభూతో హిరణ్యగర్భఇత్యష్టౌ" అను వాక్యము చెప్పబడియున్నది. దీని అర్థము "హిరణ్యగర్భః అని ఆరంభించి ఎనిమిది ఋక్కులు ఇచ్చట 'యమన్తః' ఇత్యాదితో చేర్చి అనుసంధించవలెను" అనియే. అందుచే ఒకే వాక్యమైనదని స్పష్టము. అట్లు ఇవి ఒకే వాక్యమగుటచే వీటిచే నిర్దేశింపబడువస్తువును ఒకటిగనే యుండవలెను. హిరణ్యగర్భః ఇత్యాది**



**యేన జాతాని జీవన్తి, యత్ప్రయన్త్యభిసంవిశన్తి, తద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మ" ఇతి జగజ్జన్మాదికారణం బ్రహ్మేత్యవగమ్యతే। తచ్చ జగత్సృష్టిప్రళయప్రకరణేష్వేవావగన్తవ్యం, జగదుపాదానతాజగన్నిమిత్తతా జగదన్తర్యామితాదిముఖేన పరమ కారణం, "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్" ఇతి సచ్ఛబ్దేనాభిహితమేవేత్యవగమ్యతే। అయమేవార్థః "బ్రహ్మ వా ఇదమేకమేవాగ్ర ఆసీత్" ఇతి శాఖాన్తరే బ్రహ్మశబ్దేన ప్రతిపాదితః, తథాచ, ''ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్'',**

---

తివాక్యములలో జగత్సృష్టి,ప్రళయప్రకరణములలో కనబడు వాక్యముల నుండియే తెలియబడవలసిన ఆ జగత్కారణవస్తువు ''సదేవ'' ఇత్యాది వాక్యమందు 'సత్' అను శబ్దముచే చెప్పబడు వస్తువేనని ఆ ''సదేవ'' ఇత్యాది వాక్యమునుండి తెలియుచున్నది. మరియొక శాఖలో కనబడు ''బ్రహ్మ'' ఇత్యాదివాక్యముకూడ జగత్తునకు కారణమేదియను అర్థమునే వివరించినందున 'సత్'అను శబ్దముచేత చెప్పబడు ఆ కారణవస్తువు ఈ వాక్యములో బ్రహ్మ అను శబ్దముచే చెప్పబడు వస్తువే అని తెలియుచున్నది. ఇంకను ఒక శాఖలో కనబడు ''ఆత్మా వా'' ఇత్యాది వాక్యమును ఆ జగత్కారణార్థమునే వివరించుటచే 'సత్', 'బ్రహ్మ' అను శబ్దములచే చెప్పబడు ఆ కారణవస్తువు ఈ వాక్యములోని ఆత్మా' అను శబ్దముచే చెప్పబడు వస్తువేనని తెలియుచున్నది. ఇంకను మరియొక శాఖలో కనబడు ''ఏకో

---

**అనువాకము నారాయణపరమనుటకు అదులో నున్న హ్రీశ్చ తే లక్ష్మీశ్చ పత్న్యౌ అనునది సూచకమగుటచే "యమన్తః" ఇత్యాదియు నారాయణపరమేనని చెప్పుటలో సందేహము లేదు.**

**ఇట్లు "యమన్తః" ఇత్యాదివాక్యము సముద్రశాయిత్వము, విద్యుద్వర్ణ పురుషత్వము అను ఈ రెండు లింగములచేతను లక్ష్మీపతిత్వమును లింగముగా గల ఉత్తరానువాకముతో ఏకవాక్యమేగనుకను నారాయణునే జగత్కారణముగా ప్రతిపాదించుచున్నదనునది సిద్ధము. "హిరణ్యగర్భః" అను పదము "హిరణ్యగర్భో భూగర్భః" అనిచెప్పినట్లుగా నారాయణునికూడ సూచించును గనుక దానికి బ్రహ్మ అని అర్థముచెప్పుటకు నిర్బన్ధములేదు.**

**అయమర్థో నారాయణానువాకే ప్రపంచిత– ఇచ్చట "నారాయణానువాకమ"నుటచే "సహస్రశీర్షం దేవమ్"ఇత్యాది అనువాకము చెప్పబడుచున్నది.**

"అంభస్య పారే" అని ఆరంభించబడు ప్రశ్నమంతటికిని "నారాయణోపనిషత్త"ని పేరు. ఇందులో ముందునున్నదానిని పూర్వనారాయణోపనిషత్తనియు, తరువాత నున్నదానిని ఉత్తరనారాయణోపనిషత్తనియు చెప్పుదురు. ఈ ఉత్తర నారాయణోపనిషత్తు  ఈ ప్రశ్నమందలి **11**వ అనువాకము. **10**వ అనువాకము చివరన

"దహరం విపాప్మం పరవేశ్మభూతం యత్పుణ్డరీకం పురమధ్య సంస్థమ్ తత్రాపి దహరం గగనం విశోకస్తస్మిన్ యదన్తస్తదుపాసితవ్యమ్॥ యద్వేదాదౌ స్వరః ప్రోక్తో వేదాన్తే చ ప్రతిష్ఠితః తస్య ప్రకృతిలీనస్య యః పరస్స మహేశ్వరః" అనువాక్యములు కనబడుచున్నవి. దీనితరువాత **11**వ అనువాకము "సహస్ర శీర్షం దేవం" ఇత్యాదిగా ఆరంభమగుచున్నది. ఇచ్చట సంగతి ఏమనగా, '**10**వ అనువాకమందు "దహరవిద్య" అను ఒకబ్రహ్మవిద్యను చెప్పి, దానిచే ఉపాసింపబడు దేవత నారాయణుడేనని చెప్పినపిదప **11**వ అనువాకమున సామాన్యముగా పరవిద్యాప్రకరణములన్నిటియందును పరవస్తువును నిర్దేశించుట కనబడు "పరబ్రహ్మము, పరంజ్యోతిస్సు", "పరతత్త్వము", "పరమాత్మ", ఇత్యాది శబ్దములన్నియు నారాయణునే నిర్దేశించుచున్నవని చెప్పబడుచున్నదనియే.

దీనిని కొంచెము గమనింతము. ఉపనిషత్తులలో అనేకములైన బ్రహ్మవిద్యలు ఉపదేశింపబడుచున్నవి. వాటిలో కొన్నింటిలో ఉపాసింపబడు వస్తువు 'సత్' అనియు, మరికొన్నింటిలో 'పరబ్రహ్మము" అనియు, ఇంకను కొన్నింటిలో "పరమాత్మ" అనియు, ఇట్లు ఉపాసింపబడు వస్తువు పలు విధములుగా వ్యవహరింపబడుచున్నది. ఇట్లు ఎన్నోవిద్యలలో ఎన్నో పేర్లతో నిర్దేశింపబడు వస్తువు నారాయణుడు ఒక్కడే అనునది మన సిద్ధాంతము. ఈవిధముగా సిద్ధాంతీకరించుటకు అనేకములైన ప్రమాణములన్నవి. వాటిలో ఈ ఉత్తరనారాయణానువాకమును మనము ఒక పెద్దప్రమాణముగా గ్రహించి యున్నాము. అనగా సకలబ్రమ్మవిద్యలలోను ఉపాస్యముగా నిర్దేశింపబడిన వస్తువుయొక్క నిర్ధారణమును చేయుటకు ఈ అనువాకములో అనేకమైన లింగములు కనబడుటయే అట్లు గ్రహించుటకు ముఖ్యకారణము. ఇందు 'పరబ్రహ్మమును నారాయణుడే, పరతత్త్వమును నారాయణుడే పరంజ్యోతిస్సును నారాయణుడే, పరమాత్మయు నారాయణుడే' అని ఇట్లు పరవిద్యలలో శ్రుతములైన శబ్దములను అనువదించి ఆ శబ్దములన్నిటిచేతను నిర్దేశింపబడియున్న వస్తువు నారాయణుడే అని వేరు వేరుగా చెప్పబడియున్నది. బ్రహ్మసూత్రకారులైన భగవాన్ బాదరాయణులును ఇట్లే అభిప్రాయపడియున్నారని వారి బ్రహ్మసూత్రము **3**వ అధ్యాయము **3**వ పాదములో **43**వ సూత్రమైన "లిఙ్గభూయస్త్వాత్తద్ధి బలీయస్తదపి" అను సూత్రమునకు శ్రీభాష్యకారులు భాష్యమునను గ్రహించిరి ఆ అర్థమే ఇచ్చటను చెప్పబడుచున్నది.

ఈ అనువాకమునకు ఇట్లు సకలవిద్యోపాస్య నిశ్చాయకత్వమును ఒప్పుకొనుటలో కొన్ని ఆక్షేపములను కొందరు చేయుట గలదు. **(1)** ఈ అనువాకమునకు పూర్వము పదవ అనువాకము చివరన దహరవిద్య ప్రస్తుతమై యుండుటచే ఇదియును ఆ విద్యకే సంబంధించినదనియు, కనుక ఆ విద్యకు సంబంధించినంతవరకు మాత్రము ఈ అనువాకము ఉపాస్యనిశ్చయము చేయవచ్చునని మనము గ్రహించవలెనునది మొదటి ఆక్షేపము. ఈ అనువాకమందు కనబడు "పద్మకోశ ప్రతీకాశం" (తామరపుష్పమువంటి) అను వాక్యము దహరవిద్యయందు కనబడు "యత్పుణ్డరీకమ్" ఇత్యాది వాక్యముకూడ ప్రత్యభిజ్ఞ చేయుచున్నదనియు ఈ ఆక్షేపమునకు బలమునిచ్చుచున్నది. దీనికి సమాధానము శ్రీభాష్యకారులు క్రిందివిధముగా అనుగ్రహించుచున్నారు. దహర విద్యాప్రకరణమందు ఈ అనువాకము కనబడి, అందుచేత ఆ దహర విద్యతో ఇది ఏకవాక్యమగుట యుక్తమైనను అన్ని పరవిద్యలలోను శ్రుతములైన శబ్దములు ఇందు అనువదింపబడి "వాటిచే నిర్దేశింపబడిన వస్తువు నారాయణుడే" అని విధింపబడియుండుటచే దీనిని సకలవిద్యలకును సాధారణముగా ఎత్తుకొనబడినదనుట ఉచితమగును. ఈ దహరవిద్య ఒక్కదానికే సమాపకముగానుండు పక్షమున "పరబ్రహ్మమును నారాయణుడే" పరతత్త్వమును నారాయణుడే" ఇత్యాదిగా పరబ్రహ్మము, పరతత్త్వము మొదలైన శబ్దములను ప్రయోగించుటయు,



**ఇత్యాత్మశబ్దేనాభిహితః తథా చ సద్బ్రహ్మశబ్దా భ్యామాత్మైవాభిహిత ఇత్యవ గమ్యతే। శాఖాన్తరే చాయమేవార్థః "ఏకో హవై నారాయణ ఆసీత్ న బ్రహ్మా నేశానో నేమే ద్యావాపృథివీ న నక్షత్రాణి" ఇతి నారాయణశబ్దేనాభి**

హ వై నారాయణః" ఇత్యాది వాక్యమును వెనుక చెప్పబడియున్న అర్థమునే వివరించుటచే 'సత్', బ్రహ్మ, ' ఆత్మ' అను శబ్దములచే చెప్పబడు ఆ

**హితః, తథా చ సద్బ్రహ్మాత్మాదిపరమకారణవాదిభిః శబ్దై ర్నారాయణ ఏవాభిహిత ఇతి నిశ్చీయతే।**

---

కారణవస్తువు ఈ వాక్యములో 'నారాయణ' అను శబ్దముచే సూచించబడు వస్తువేనని నిశ్చయింపబడుచున్నది.

---

**నారాయణపదముయొక్క ఆవృత్తియు చేయవలసియుండకూడదు. వాక్యముల తాత్పర్యమును నిర్ణయించుటలో ఇట్టి లింగములు ప్రకరణముకంటె బలీయసములు అని మీమాంసకారులందరును అంగీకరించియున్నారు. "పద్మకోశ ప్రతీకాశం" ఇత్యాదియైన దహరవిద్యాప్రత్యభిజ్ఞాపకమైన శబ్దములు కనబడినను, అది "ఈ అనువాకమునకు సకలవిద్యోపాస్యనిశ్చాయకత్వము లేదు" అని సూచింపవలెనను నిర్బంధమేదియును లేదు. మొదట సామాన్యముగా నిర్దేశింపబడిన విషయము తరువాత దహరవిద్యయను విశేషమందు ఉపసంహారము చేయబడుచున్నదని తాత్పర్యము చెప్పవచ్చును. "ఐతదాత్మ్యమిదం సర్వమ్" అనునది "తత్త్వమసి" అనుదానిలో ఉపసంహరింపబడినట్లే ఇట్టి ఇతర ఆక్షేపములను వేరు ప్రకరణములలో గమనించవచ్చును.**

**"ప్రపంచితః"- వ్యక్తముగా చెప్పబడియున్నది. "యమన్తః సముద్ర" ఇత్యాదివాక్యమువలె కేవలము సముద్రశాయిత్వము మొదలైన లింగములచే చూడవలసినది లేదు, కంఠోక్తముగా కనబడుచున్నదని తాత్పర్యము. "సహస్ర శీర్షం" వంటి ద్వితీయావిభక్తిగల శబ్దములకు ఇచ్చట ప్రథమావిభక్త్యర్థమే చెప్పబడవలెను. "విశ్వమేవేదం పురుషః" అని, తరువాత ప్రథమావిభక్తియే కనబడుచున్నది ఇట్టి ప్రయోగము వేదమందున్నది. "యేనావృతం ఖంచ దివం చ మహీం చ" అను ప్రయోగము దీనికి ఒక నిదర్శనము. అంతేకాక, ద్వితీయా విభక్తియొక్క అర్థమునెత్తుకొనినచో "ఆయా దేవతను (ఉపాసించవలెను)" అని ఒక క్రియాపదము అధ్యాహారము చేసుకొనవలసివచ్చును. అది గౌరవమగును గనుక అధ్యాహారము చేయకుండ అన్వయించుటయే యుక్తమగును.**

**"విశ్వాక్షం" "సకలవిషయములను సాక్షాత్కరించుకొను స్వభావముగలవాడు" అని అర్థము. "విశ్వశంభువమ్"- సకలజగత్తునకును క్షేమమును చేయువాడు అని అర్థము.**



**"యమన్తః సముద్రే కవయో వయన్తి" ఇత్యారభ్య "నైనమూర్ధ్వం న తిర్యంచం న మధ్యే పరిజగ్రహన్ న తస్యేశే కశ్చన తస్య నామ మహద్యశః। న సందృశే తిష్ఠతి రూపమస్య న చక్షుషా పశ్యతి కశ్చనైనమ్।**

---

"యమన్తః...ద్యోతయతి" అంతేకాక, నారాయణోపనిషత్తులో "యమన్తః సముద్రే కవయో వయన్తి" అని ఆరంభించు వాక్యము "నైనమూర్ధ్వం" ఇత్యాది వాక్యములచే ఉపాస్యవస్తువు ఇతరములైన సమస్త వస్తువులకంటెను మీదిదని తెలిపి. "న తస్యేశే" ఇత్యాదిచే దాని కంటెను

---

**"విశ్వన్నారాయణమ్" - సకలజగత్తునకును ఆత్మగా నుండుటచే నారాయణుడు విశ్వమని చెప్పబడుచున్నాడు. స్వరూపముచేతనే విశ్వము నారాయణుడు అని అర్థముకాదు. ఈ అర్థము "విశ్వమేవేదం పురుషస్తద్విశ్వ ముపజీవతి" అను వాక్యముచే వివరింపబడుచున్నది.**

**"నారాయణపరంబ్రహ్మ" - ఇది "నారాయణః పరంబ్రహ్మ' అని ఎత్తుకొనబడవలెను. "పరంబ్రహ్మము నారాయణుడే" అని అర్థము. సమస్పదముగా ఎత్తుకొనబడి 'నారాయణాత్ పరం బ్రహ్మ (నారాయణునికంటె పరమైన బ్రహ్మ) అని అర్థమును చెప్పుట పూర్వాపరవిరుద్ధము.**

**'సముద్రేఽన్తమ్'- సముద్రే స్థానం యస్య (సముద్రమును స్థానముగా గల) అని అర్థము. 'అన్త' అనుపదమునకు స్థానము అని అర్థమున్నది. "అన్తః సమాప్తౌ స్థానేచ" అని నిఘంటువు.**

**"స బ్రహ్మ సశివస్సేంద్ర సోఽక్షర పరమ స్వరాట్"- "ఆ నారాయణుడే చతుర్ముఖబ్రహ్మ, అతడే శివుడు, అతడే ఇంద్రుడు, అతడే ముక్తజీవుడు" ఇట్లు చెప్పబడు సామానాధికరణ్యము "నారాయణునికి ఇతర చేతనాచేతనవస్తువులన్నియు విభూతులు" అనుదానిని ఆధారముగా గలది. ఇంద్రునివలె, బ్రహ్మయు, శివుడును అతడి విభూతులలోనివారేనని తాత్పర్యము. ఇట్లు శ్రుతి చెప్పుటలో బ్రహ్మ, శివుడు మొదలైనవారిని జగత్కారణమనియు, అందరికంటెను పరులనియు ఎట్లు చెప్పుటకుదురునని సూచన.**

**'అక్షర' అను పదము ముక్తుని సూచించును. 'స్వరాట్' అనగా 'కర్మబంధమునకు అతీతుడైన వాడు' అని అర్థము.**

**హృదా మనీషా మనసాభి క్లప్తోయ ఏనం విదురమృతాస్తే భవన్తి" ఇతీదం సర్వస్మాత్పరత్వమస్య ప్రతిపాద్య, తస్మాత్పరతరం కిమపి న విద్యత ఇతి చ ప్రతిషిధ్య, "అద్భ్యః సంభూతో హిరణ్యగర్భ ఇత్యష్టౌ" ఇతి**

పరమైన వస్తువు ఏమియు లేదని ప్రతిషేధించుచున్నది. ఆ తరువాత వచ్చు "అద్భ్యః సంభూతో హిరణ్యగర్భ ఇత్యష్టౌ" అను వాక్యము దీనితో ఆ

ఇదం చ వాక్యమ్– ఈ "సహస్రశీర్షం దేవమ్" ఇత్యాదివాక్యసూచనను వివరించుచున్నారు. "ఈవాక్యమునకు బ్రహ్మ, శివుడు మొదలైన దేవతలపరముగా అర్థమెందుకు చెప్పకూడదు?"ని శంకించుకొని 'ఈ వాక్యమందు దేవతోపాసన మునుగురించి ఏమియు చెప్పబడలేదు, ఏ వస్తువు సర్వకారణమో అది మాత్రము చెప్పబడుచున్నద'ని పరిహారమును చెప్పుచున్నారు. "పురుషసూక్తములో నిర్ణయిం చబడిన పురుషతత్త్వమే సర్వకారణము" అనియే ఈవాక్యముచే సూచితము.

అస్మిన్వాక్యే– ఈ వాక్యమందు నిర్ణయింపబడిన పరమకారణవస్తువును ఉపాసించుట "బ్రహ్మవిదాప్నోతి పరమ్" ఇత్యాదివాక్యములచే విధింపబడుచున్నది.

ఇంతవరకును తమ పక్షమునకు సాధకములైన ప్రమాణమును చెప్పనుపక్రమించి, మొదట కారణవాక్యములు తరువాత శ్రీపురుషసూక్తము, పిదప నారాయణానువాకవాక్యము అను క్రమములో ప్రమాణములు ఉదాహరింపబడినవి శ్రీ ఆళవందారును

"నావేక్షసే యది తతో భువనాన్యమూని
నాలం ప్రభో భవితుమేవ కుత ప్రవృత్తిః" అనుటచే కారణవాక్యములను,
పిదప "స్వాభావికానవధికాతిశయేశితృత్వం
నారాయణ! త్వయి నమృష్యతి వైదికః కః" అనుటచే శ్రీ పురుష సూక్తమును,
ఆ పిదప
"బ్రహ్మా శివశ్శతమఖః పరమస్స్వరాడితి" అనుటచే నారాయణాను వాకమును వివక్షించి స్వపక్షమును స్థాపించుచున్నారు 290.

అతః– ఈవిధముగా స్వపక్షమును వివరించి, వెనుక పూర్వపక్షిచే ఉదాహరింపబడిన శ్రుతివాక్యముల అర్థమును వివరించబోవుచున్నారు.



**తేనైకవాక్యతాం గమయతి। తచ్చ మహాపురుష ప్రకరణం "హ్రీశ్చ తే లక్ష్మీశ్చ పత్న్యౌ"ఇతి నారాయణస్యైవేతి ద్యోతయతి। అయమర్థో నారాయణానువాకే ప్రపంచితః "సహస్రశీర్షం దేవం విశ్వాక్షం విశ్వశంభువమ్– విశ్వన్నారాయణమ్ – విశ్వమేవేదం పురుషస్తద్విశ్వ ముపజీవతి– నారాయణపరంబ్రహ్మ తత్త్వం నారాయణః పరః– నారాయణపరోజ్యోతిరాత్మా నారాయణః పరః– అనన్తమవ్యయం కవిగ్ం సముద్రేన్తం విశ్వశంభువమ్– పద్మకోశప్రతీకాశమ్" ఇత్యారభ్య**

వాక్యము ఒకే వాక్యముగానున్నదని తెలియుచున్నది. ఆ "అద్భ్యః సంభూతః" ఇత్యాది మహాపురుషునిగురించి చెప్పు ఋక్కులు నారాయణునే ప్రతిపాదించుచున్నవనునది అచ్చట కనబడు "హ్రీశ్య తే లక్ష్మీశ్చ పత్న్యౌ" అను వాక్యముచే ద్యోతితమగుచున్నది. ఈ అర్థమునే నారాయణానువాకము కూడ తెలియచేయుచున్నది. "సహస్రశీర్షం దేవం" అని ప్రారంభించి "సోక్షర పరమ స్వరాట్" అనునంతవరకును కనబడు వాక్యములలో సకలశాఖల లోను పరతత్త్వమును నిర్దేశించుచున్న "అక్షర, శివ, శంభు, పరబ్రహ్మ, పరంజ్యోతి, పరతత్త్వ, పరాయణ, పరమాత్మ" మొదలైన శబ్దములన్నియు వాటివాటియందు సూచింపబడు గుణములద్వారా నారాయణుని ఉ

**(290–292పుటలను చూడుడు)**

అతః– కనుక. కారణవాక్యములచేతను శ్రీ పురుషసూక్తముచేతను, నారాయణానువాకాదులచేతను "నారాయణుడే పరమకారణవస్తువు" అని సిద్ధించుటచే ఇదిమాత్రమే కాదు, 'బ్రహ్మ, శివుడు మొదలైన ఇతరదేవతలు నారాయణునిచే సృష్టింపబడి అతనిచేతనే సంహరింపబడుచున్నారనియు సిద్ధించుటచేతను' అని సూచింపబడుచున్నది. "నారాయణుడే పరమకారణము, ఇతర బ్రహ్మాదిదేవతలు ఆతడి విభూతిలో అంతర్గతమైనవారే' అనునది సిద్ధించి నందున పూర్వపక్షిచే ఉదాహరింపబడిన శ్రుతివాక్యములకు అర్థము చెప్పుట అతి సుకరమని సూచన.

"ప్రాణం మనసి.." ఇది పూర్వపక్షిచేఉదాహరింపబడినవాటిలో మొదటి వాక్యము. ఇది "ఈశానం ధ్యాయీత" అనిపూర్తియగుచున్నది. ఇచ్చట 'ఈశాన'

**"సబ్రహ్మా స శివః సేంద్రః సోక్షరః పరమః స్వరాట్" ఇత్యన్తేన సర్వశాఖాసు పరతత్త్వప్రతిపాదనపరాన్ "అక్షర, శివ, శంభు, పరబ్రహ్మ, పరంజ్యోతి, పరతత్త్వ, పరాయణ, పరమాత్మా" ఇత్యాది సర్వశబ్దాన్ తత్తద్గుణయోగేన నారాయణ ఏవ ప్రయుజ్య తద్వ్యతిరిక్తస్య సమస్తస్య తదాయత్తతాం**

---

ద్దేశించియే ప్రయోగించబడినందున వాటిచే నిర్దేశింపబడు వస్తువు ఆ నారాయణుడేననియు, ఆతనికంటే వేరైన ఇతరవస్తువులన్నియు అతడి అధీనముగను, అతడికి వ్యాపకములుగను, అతడినే ఆధారముగాగలవిగ నుండుటను, అతడికి నియామ్యములుగను అతడికి శేషములుగను అతడినే ఆత్మగాగలవిగను యున్నవనియు, బ్రహ్మ, శివుడు వీరును ఇంద్రునివలె

---

**అను శబ్దము శివుని చెప్పుచున్నదా? అని శంక. దీనికి సమాధానము- ఈ వాక్యము ధ్యానమును విధించుచున్నది, ధ్యానింపబడవలసిన వస్తువు సర్వకారణ మైయున్న వస్తువు. ఆ వస్తువు నారాయణుడే అయియుండవలెను' అనియే. అంతేకాక, 'ఈశాన' అను శబ్దము నారాయణునే ముఖ్యముగా చెప్పుచున్నదని పరిహారము. దీనికి ప్రమాణము "పతిం విశ్వస్య" న తస్యేశే కశ్చన" అను వాక్యములు ఈ వాక్యములు నారాయణునే జగత్తుకంతకును పతియనియు, అతడికి మీదివాడెవడును లేడనియు చెప్పుచున్నవి.**

**అత ఏవ- "సర్వైశ్వర్యసంపన్నః సర్వేశ్వరః శంభురాకాశమధ్యే ధ్యేయః" అనునది రెండవ వాక్యము. వెనుక చెప్పబడిన కారణముచేతనే ఈ వాక్యమును నారాయణుని ధ్యానమునే విధించుచున్నదని తెలుసుకొనవలెను. శంభు అనునది శివుని పేరుగదా! అను శంకకు "విశ్వాఖ్యం విశ్వశంభువమ్" అని నారాయణునే సూచించుటచే శంభుశబ్దము ప్రయోగింపబడియున్నదని ఒక సమాధానము. అంతేకాక, ప్రకరణమును "ఈ వాక్యము నారాయణపరము" అనితెలియజేయు చున్నది. "కశ్చ ధ్యేయః?"(ఎవరు ధ్యానింపబడువాడు?) అను ప్రశ్నకు "కారణం తు ధ్యేయః" (సర్వకారణమే ధ్యానింపతగినద)ని ప్రతివచనము చెప్పియుండుటచే తరువాతవచ్చు ప్రకృతధ్యానవిధివాక్యములు సర్వకారణమును గురించియే ఉండవలెనుగదా! 'సర్వైశ్వర్య సంపన్నుడు' అనియు, 'సర్వేశ్వరుడు' అనియు సర్వకారణమును సూచించు అనువాదమును ఈ వాక్యమందు కనబడుచుండుటచే,**



**తద్వ్యాప్యతాం తదాధారతాం తన్నియామ్యతాం తచ్ఛేషతాం తదాత్మకతాం చ ప్రతిపాద్య బ్రహ్మశివయోరపి ఇన్ద్రాదిసమానాకారతయాతద్విభూతిత్వం చ ప్రతిపాదితమ్। ఇదం చ వాక్యం కేవలపరతత్త్వప్రతిపాదనైకపరమ్, అన్యత్ కించిదప్యత్ర న**

---

అతడి విభూతిలోనివారేననియు ప్రతిపాదింపబడినది. ఈ అనువాకమున కనబడు వాక్యము పరతత్త్వమును నిర్ణయించుటకొరకే వచ్చినది. కనుక దానినితప్ప ఇతరమును ఉపాసించుట మొదలైనవి ఏమియు విధింపబడ లేదు. ఇట్లు ఇతరమైన సమస్తముకంటెను పరమైనదని ఈ వాక్యమందు ప్రతిపాదింపబడు బ్రహ్మముయొక్క ఉపాసనాదులు, "బ్రహ్మవిదాప్నోతి పరమ్" అను వాక్యాంతరములలో విధింపబడుచున్నవి.

"అతః"-ఈవిధముగ నారాయణుడే పరమకారణమని ప్రతిపన్నము గనుక "ప్రాణం మనసి"ఇత్యాదివాక్యము పరబ్రహ్మమైన నారాయణుని

---

**ఏది సర్వకారణవస్తువని పూర్వము నిర్ధారింపబడియున్నదో అదియే ఇచ్చట ధ్యానింపబడవలసినదిగా చెప్పబడవలెననియు వ్యక్తము. దానికి విరుద్ధముగా వేరర్థము చెప్పుట యుక్తముకాదుగదా!**

**యదపి "తతో యదుత్తరతరమ్.." ఇది మూడవ వాక్యము. ఈ వాక్యమందు తోచు శంక ఏమనగా- ఈ వాక్యమునకు ఆపాతతః క్రిందివిధముగ అర్థము తోచును. తతః- దానికంటెను, యదుత్తరతరమ్-ఏది పరతరమైన వస్తువున్నదో అది అరూపము, అదియే అనామయము. ఈ అర్థమును చూచినచో పురుషసూక్తమందు ప్రతిపాదింపబడిన పురుషతత్త్వముకంటె గొప్పదైన వస్తువొకటి ఉన్నదని శ్రుతి చెప్పునట్లు తోచును. ఇట్లు తోచుట సరికాదనుటకు సమాధానమును చెప్పి, ఈవాక్యమునకు సరియైన అర్థమును వివరించుచున్నారు. మొదట ఆపాతతః తోచు అర్థము అసంబద్ధమైనదని ఈ తరువాతివాక్యముచే తెలియును- "యస్మాత్పరం నాపరమస్తి కించన" (దేనికంటె గొప్పవస్తువు వేరొకటి ఏదియు లేదుగదా!) అని పురుషతత్త్వముకంటె పరతరమైన వస్తువేదియు లేదని నిషేధించి, తరువాతి వాక్యమందు తతో యదుత్తరతరం (ఆ పురుషతత్త్వముకంటె ఏదైన పరతరమైన వస్తువుండునా?' ఈ విషయమును భగవద్విషయమున క్రిందివిధముగా చాల**

**విధీయతే। అస్మిన్వాక్యే ప్రతిపాదితస్య సర్వస్మాత్ పరత్వేనావస్థితస్య బ్రహ్మణ ఉపాసనాదితు "బ్రహ్మవిదాప్నోతి పరమ్" ఇత్యాదిషు వాక్యాన్తరేషు విధీయతే। (290)**

**అతః "ప్రాణం మనసి సహ కరణై" ఇత్యాదివాక్యం సర్వకారణే" ఇత్యాదివాక్యం సర్వకారణే పరమాత్మని కరణప్రాణాది సర్వం వికారజాతముపసంహృత్య తమేవ పరమాత్మానం సర్వస్యేశానం**

ధ్యానమునే విధించుచున్నదని చెప్పవలెను. ఎందుచేతననగా, ఆ వాక్యము "ఇంద్రియ, ప్రాణాది వికారవస్తువులను, వికారరహితమై సర్వకారణమైన పరమాత్మయందు ఉపసంహరించబడినవిగా అనుసంధానముచేసి, సర్వేశ్వరుడైన ఆ పరమాత్మనే ధ్యానించవలెను" అని గదా చెప్పబడినది?సర్వకారణమైన వస్తువు నారాయణుడే అని నిర్ణయింపబడుటచే ఈ వాక్యమునకు నారాయణుడే ఉద్దేశ్యమని వ్యక్తము. అంతటికిని ఈశానుడును నారాయణుడే అనునది, "పతిం విశ్వస్య", "న తస్యేశే కశ్చన" ఇత్యాది శ్రుతివాక్యములచే

**అందముగా వివరింపబడినది- "యస్మాత్పరతరం నాపర మస్తి కించన" అని చెప్పి, 'అతుక్కు మేలే ఒన్ఱు ఉణ్డుకాణ్- దానికంటె గొప్పదొకటి యున్నదేమో' అనునపుడు అజ్ఞుడై చెప్పుటయే. అది అసలేజ్ఞానములేనివాని మాటయే అగును- ఈడు-4-10వ తి.మొ.)**

**కస్తర్హి అస్య వాక్యసార్థః- వాక్యమునకు అసలైన అర్థమేమనగా తతః= వెనుక చెప్పబడిన కారణముచే, ఉత్తరతరం=సర్వోత్కృష్టమైన, యత్= వెనుక చెప్పబడిన ఏ పురుషతత్వమున్నదో, తత్= ఆ సర్వస్మాత్పరమైన పురుషతత్వము, అరూపం=కర్మకృతమైన ప్రాకృతరూపము లేనిది అనామయం= కర్మచే కలుగు సుఖదుఃఖాదులు లేనిది, య ఏతద్విదురమృతాస్తే భవన్తి= ఎవరు ఈ పురుష తత్త్వమును ఉత్తరతరమని తెలుసుకొందురో, వారే అమృతత్వమును పొందు చున్నారు. అథేతరే దుఃఖమేవాపియన్తి= అట్లు తెలుసుకొననివారు సంసారమునే పొందుదురు 'సర్వానన శిరోగ్రీవ" ఇత్యాదివాక్యమును "సహస్రశీర్షా పురుషః" ఇత్యాదివాక్యమును ఒకే అర్థముగలవిగనుక పరమపురుషుడైన నారాయణ విషయమే. ఈవాక్యమునకు ఇట్లు అర్థము చెప్పుటకును, ఆపాతతః తోచు అర్థమునకును భేదము, వాక్యారంభమునన్న తతః అనుశబ్దముయొక్క అర్థముతో కలసియున్నది. తతః**



**ధ్యాఈత ఇతి పరబ్రహ్మభూతనారాయణస్యైవ ధ్యానం విదధాతి "పతిం విశ్వస్య" ఇతి "న తస్యేశే కశ్చన" ఇతి చ తస్యైవ సర్వస్యేశానతా ప్రతిపాదితా।**

**అత ఏవ "సర్వైశ్వర్యసంపన్న సర్వేశ్వర శంభురాకాశమధ్యే ధ్యేయ" ఇతి నారాయణస్యైవ పరమకారణసంయ శంభుశబ్దవాచ్యస్య**

తెలియుచున్నది.

"అత ఏవ..."- ఈ కారణముచేతనే "సర్వైశ్వర్యసంపన్న" ఇత్యాది వాక్యమును నారాయణుని ధ్యానమునే విధించుచున్నది అని తెలియుచున్నది. నారాయణుడే పరమకారణముగదా! 'శంభు' అను శబ్దముచేత అతడే చెప్ప బడుచున్నాడుగదా! "కశ్చ ధ్యేయః? కారణం తు ధ్యేయః"ఇత్యాదిప్రశ్నప్రతి వచనములచే "కారణవస్తువే ధ్యానించతగినది, కార్యవస్తువు ధ్యానానర్హము' అనునది తేలుచున్నదిగనుక 'అట్టి పరమమైన కారణవస్తువు నారాయణుడే, శంభు అను శబ్దమునకు వాచ్యుడతడే' అని పరమకారణమునే ప్రతిపాదించు నారాయణానువాకమందు చెప్పబడియుండుట చేతను, వాటికి విరుద్ధముగా

**అనునది పూర్వోక్తపురుషతత్త్వమును పరామర్శిం చుచున్నదనియు, ఉత్తరతరం అనునది రుద్రపరమనియు పూర్వపక్షము. తతః అనునది హేతుపరమనియు, ఉత్తరతరం అనునది సర్వస్మాత్పరుడైన పురుషపర మని సిద్ధాంతము.**

**అన్యథా ఉపక్రమగతప్రతిజ్ఞాభ్యాం విరుధ్యతే- ఇట్లు సిద్ధాంతము చేయుటకు కారణమేమి? అన్నచో, 'ఇట్లు అర్థముచెప్పనిచో ఉపక్రమములో చేసిన ప్రతిజ్ఞలకు విరోధము వచ్చును' అనుచున్నారు.**

**ఈ ప్రకరణమెట్లున్నదనగా - మొదట**

**"తమేవ విదిత్వాతిమృత్యుమేతి, నాన్యః పన్థా అయనాయ విద్యతే" పిదప "యస్మాత్పరం నాపరమస్తి కించిత్... తేనేదం పూర్ణం పురుషేణ సర్వమ్"**

**చివరగా "తతో యదుత్తరతరం"**

**ఇది వాక్యముల వరుస. వీటిలో మొదటివాక్యమందు 'పురుషతత్త్వమును వేదనము చేయుట అమృతత్వమునకు హేతువు' అనియు, 'అదితప్ప వేరేదియు అమృతత్వ- మునకు మార్గము కానేరదు' అనియు రెండుప్రతిజ్ఞలు చేయబడుచున్నవి. మధ్యన**

**ధ్యానం విధీయతే। "కశ్చ ధ్యేయః?" ఇత్యారభ్య, "కారణం తు ధ్యేయః" ఇతి కార్యస్యాధ్యేయతాపూర్వక కారణైకధ్యేయతాపరత్వాద్వాక్యస్య, తస్యైవ నారాయణస్య పరమకారణతా శంభుశబ్దవాచ్యతా చ పరమకారణ ప్రతిపాదనైకపరే నారాయణానువాక ఏవ ప్రతిపన్నేతి తద్విరోధ్యర్థాన్తర పరికల్పనం కారణస్యైవ ధ్యేయత్వేన విధివాక్యే న యుజ్యతే।**

**యదపి "తతో యదుత్తరతరం" ఇత్యత్ర పురుషాదన్యస్య పర**

---

ఈ వాక్యమునకు వేరర్థమును కల్పించి కారణవస్తువుయొక్క ధ్యేయత్వమునే విధించు ఈ వాక్యమునకు యుక్తముకానేరదు.

యదపి..''-''తతో యదుత్తరతరం''ఇత్యాదివాక్యమందు 'నారాయణునికంటె పరతరమైన వస్తువొకటి యున్నది' అనితోచుచున్నదే అను శంకయు దీనివల్లనే పరిహరింపబడినది. ఎట్లనగా- నారాయణునికంటె పరతరమైన వస్తువొకటి ఉన్నదని చెప్పుట 'యస్మాత్పరతరం నాపరమస్తి కించన' ఇత్యాదివాక్యమునకు అత్యన్తము విరుద్ధమగును. 'యస్మాత్పరతరం' ఇత్యాదివాక్యమునకర్థము ఏమనగా- 'ఎవనికంటె ఇతరమైన ఏవస్తువును పరమైన వస్తువుకాదుగదా!' అనియే. అనగా-'ఈ పురుషునికంటె ఇతరమైన వస్తువునకు ఎట్టి పరత్వమునునదియు లేదు' అని చెప్పబడినది. అణీయః అనగా సూక్ష్మము అనియు, జ్యాయః అనగా సర్వేశ్వరుడు అనియు అర్థము. ఈ పురుషుడు సర్వమును వ్యాపించియున్నవాడుగను, సర్వమునకును ఈశ్వరునిగనుండుటచేతను ఇతనినితప్ప వేరొరు వస్తువునకు అణీయస్సుగా

---

**వచ్చు వాక్యమందు 'ఆ పురుషతత్త్వమే సర్వస్మాత్ పరమ్' అని చెప్పబడుచున్నది. చివరగా కనబడు వాక్యమందు 'తతో యదుత్తరతరం' అనునది అరూపము, అనామయము. దీనిని ఇట్లుతెలుసుకొనినవారే అమృతత్వమును పొందుచున్నారు. ఇతరులు అమృతత్వమును పొందరని చెప్పబడుచున్నది. దీనిని చూచినచో ఉపక్రమములో చెప్పబడినహేతువే చివరన హేతుపురస్సరముగా ఉపసంహరింపబడుచున్నదని వ్యక్తముకాలేదా? మొదటచెప్పబడిన అమృతత్వహేతువు పురుషతత్త్వవేదనము. కనుక చివరచెప్పబడు అమృతత్వహేతువుకూడ ఆ పురుషతత్త్వవేదనమే కావలెను. కనుక 'తతో యదుత్తరతరమ్' అనుదానికి సిద్ధాంతులు చెప్పునట్లు అర్థమును చెప్పుటయే సంగతమగును. మొదట పురుషతత్త్వ వేదనమును**



**తరత్వం ప్రతీయత ఇత్యభ్యధాయి, తదప్యనేన ప్రత్యుక్తమ్। తథా హి- "యస్మాత్పరం నాపరమస్తి, కించిద్యస్మాన్నాణీయో న జ్యాయోఽస్తి కశ్చిత్" ఇత్యత్ర "యస్మాదపరం కించిదపి పరం నాస్తి" ఇత్యస్య 'యస్మాదన్యస్య కేనాపి ప్రకారేణ పురుషవ్యతిరిక్తస్య పరత్వం నాస్తి' ఇత్యర్థః। అణీయస్త్వమ్ -సూక్ష్మత్వం, జ్యాయస్త్వం- సర్వేశ్వరత్వమ్, సర్వవ్యాపిత్వాత్ సర్వేశ్వరత్వా**

---

నుండుటయు, జ్యాయస్సుగనుండుటయు లేదని వ్యక్తము. ఇట్లు ఇతరవస్తువులన్నిటికిని అణీయస్త్వము, జ్యాయస్త్వము నిషేధింపబడుటచే ఈతనికంటె వేరొకనికి పరత్వమును చెప్పుట యుక్తమెట్లగును?

అట్లైనచో ప్రకృతవాక్యమునకు అర్థమేమి? అని ప్రశ్నించవచ్చును. వాక్యముయొక్క అర్థము - ఈ ప్రకరణారంభమున "తమేవం విదిత్వా ఽతిమృత్యుమేతి" ఇత్యాదిచే ఆ పురుషుని వేదనము చేయుటయే అమృతత్వ

---

**అమృతత్వహేతువనిచెప్పి, చివరను 'ఆ పురుషతత్త్వముకంటె పర మైన వస్తువొకటియున్నది, దానినితెలుసుకొనుటయే అమృతత్వహేతువు' అని చెప్పుట పూర్వాపరవిరుద్ధమేయగును. ఇదియే ఇచ్చుటచేయబడు ఉపపాదనము.**

**"యస్మాత్పరం నాపరమస్తి కించన" అను శ్రుతివాక్యమునకు శ్రీభాష్య-కారులుచేసిన అన్వయము గమనీయము. "యస్మాత్పరం కించిదపి పరం నాస్తి' అని అన్వయము. "యస్మాత్పరం కించిదపి అపరంనాస్తి"అని అన్వయముచేయు పక్షమున 'దేనికంటె ఉత్కృష్టతరముగా ఏ వస్తువునులేదే' అనిమాత్రము అర్థము వచ్చును. అట్లు అర్థముచెప్పినచో "ఉత్కృష్టతరమైనది ఏదియునులేద"ని అభ్యధిక నిషేధముమాత్రము చేయబడినది. 'అతడికి సమమైనది ఏదియునులేదు' అని సమనిషేధము చేయబడదు. శ్రీభాష్యకారులుచేసిన అన్వయములో "అతడికంటెను ఉత్కృష్టమైన వస్తువు లేదు, అతడికి సమమును లేదు' అని సమాభ్యధిక నిషేధము చేయబడుచున్నది. భగవానుడు నిస్సమాభ్యధికుడుగనుక ఉభయనిషేధమును చూపువిధముగా అర్థమునుచెప్పుటయే శ్లాఘ్యము.**

**'అణీయః' దీనికి సూక్ష్మముగానుండు లక్షణము అని అర్థము. అనగా, "అన్నింటియందును వ్యాపించియుండు లక్షణము' అని చెప్పినట్లు. సమస్తమైన**

**దస్య। ఏతద్వ్యతిరిక్తస్య కస్యాప్యణీయస్త్వం జ్యాయస్త్వం చ నాస్తీత్యర్థః। "యస్మాన్నాణీయో న జ్యాయోఽస్తి కశ్చిత్" ఇతి పురుషాదన్యస్య కస్యాపి జ్యాయస్త్వం నిషిద్ధమితి, తస్మాదన్యస్యపరత్వం న యుజ్యతే।**

**కస్తర్హి అస్య వాక్యస్యార్థ ఇతి చేదుచ్యతే। అస్య ప్రకరణస్యోపక్రమే,**

---

మునకు హేతువు, ఇతరమైనదేదియు ఆ అమృతత్వమునకు మార్గము కాదు" అని ప్రతిజ్ఞను చేసి పిదప "యస్మాత్పరం" ఇత్యాదివాక్యముచే "ఆ పురుషుడే అన్నిటికంటెను పరతరమైన వస్తువు" అని ప్రతిపాదింపబడినది. ఆతరువాత "తతో యదుత్తరతరం" అను ప్రకృతవాక్యము. తతః= ఇట్లు పురుషత్వమే

---

అచేతనతత్త్వమును వ్యాపించియున్నది జీవాత్మ. ఆ జీవాత్మనుకూడ ఈ పురుష తత్త్వము వ్యాపించియుండుటచే ఇది సూక్ష్మమే. "జ్యాయః"– దీనికి సర్వమునకు ఈశ్వరునిగానుండు లక్షణమ'ని అర్థము. ఇందు అణీయ, జ్యాయః అను రెండు శబ్దములును నపుంసకలింగశబ్దములు. కశ్చిత్ అనునది పుంలింగశబ్దము. ఇట్టి ప్రయోగము వేదమందున్నది.

పురుషస్యైవ– "సర్వానన శిరోగ్రీవ" ఇత్యాదివాక్యమందు తస్మాత్సర్వగతః శివ" అని "శివ"శబ్దము ప్రయోగించబడియున్నదే అన్నచో, ఆ శివశబ్దము శంభువునే సూచించవలెనను నిర్బంధములేదనుచున్నారు. 'శివ' అను శబ్దమునకు అశుద్ధిలేని', 'శుద్ధమైన'అను అర్థమున్నది. "శాశ్వతం శివమచ్యుతం"అను వాక్యమందు అట్టిప్రయోగము కనబడుచున్నది. "సర్వః శర్వః శివః స్థాణుః"అని శ్రీవిష్ణుసహస్రనామమందును ఈప్రయోగమును చూడవచ్చును. కనుక ఉపక్రమమందుకనబడు ప్రతిజ్ఞకుతగిన అర్థమునకు ఈ శివశబ్దప్రయోగము బాధకము కానేరదు.

పురుష ఏవ–అంతేకాక తరువాతవచ్చు వాక్యములో ఈ శివశబ్దము ప్రకృతపురుషతత్త్వమునే సూచించుచున్నదని వ్యక్తముగా చెప్పబడుచున్నది. "ఏష సత్వస్య ప్రవర్తకః" అనుదానిలోని "ఏష"(ఇతడు) అనుశబ్దము వెనుక ప్రయోగించబడిన 'శివ'శబ్దముచే చెప్పబడువానినే ప్రత్యభిజ్ఞాపనము చేయుచున్నదిగదా!

ఉక్తేనైవ న్యాయేన– "నసన్నచాసచ్ఛివ ఏవ కేవలః" అనునది పూర్వపక్షిచే చెప్పబడిన వాక్యములలో నాలుగవవాక్యము. ఈ వాక్యమందుకూడ 'శివ'శబ్దము



**"తమేవ విదిత్వాతిమృత్యుమేతి నాన్యః పంథా విద్యతేఽయనాయ" ఇతి పురుషవేదనస్యామృతత్వే హేతుతాం తద్వ్యతిరిక్తస్యాపథతాంచ**

---

పరతరమని వెనుక ప్రతిపాదింపబడియుండుటచే, 'యదుత్తరతరం'= అట్లు ఉత్తరతరమనిప్రతిపాదింపబడిన ఏ పురుషతత్త్వమున్నదో, తదేవారూపం= అదియే రూపము లేనిది, తదేవానమయమ్= అదియే ఆమయము లేనిది, య ఏతద్విదుః= దీనిని ఎవరు తెలుసుకొందురో, వారే అమృతత్వమును

---

కనబడుచున్నదే యన్నచో, 'వెనుక వివరింపబడిన న్యాయప్రకారము ఈ వాక్యముకూడ నారాయణపరమే'నని సమాధానము చెప్పబడుచున్నది. వెనుక వివరింపబడియున్న న్యాయములు (1) కారణవాక్యములన్నియు నారాయణునికే పరమకారణత్వమును ప్రతిపాదించుచున్నవి. (2) అనన్యపరములైన నారాయణ అనువాకాదులచే ఆ నారాయణునికే అన్నిటికంటెను పరత్వము నిశ్చయింపబడుచున్నది, (3) బ్రహ్మ, రుద్రుడు, మొదలైనవారు ఆ నారాయణునిచే సృష్టింపబడుచున్నారనియు, సంహరింపబడుచున్నారనియుశ్రుతులు చెప్పుచున్నవి. (4) "శివ", "మహేశ్వర" మొదలైనశబ్దములు రుద్రునిచెప్పక వేరు అర్థములో ప్రయోగించబడుటచే అవి ఇచ్చట సాధారణశబ్దములుగనే ఎత్తుకొనబడవలెను. ఇట్టి న్యాయములతో 'శివ' మొదలైన శబ్దములన్నియు 'సత్', 'బ్రహ్మము' మొదలైన శబ్దములవలె నారాయణునియందే పర్యవసించుచున్నవని నిర్ణయము.

కించ.– "యద్వేదాదౌ స్వరః ప్రోక్తః" అను వాక్యము నారాయణుని గురించి చెప్పుచున్నదేతప్ప అతడికంటె వేరైన ఏవస్తువునుగురించియు చెప్పలేదని ఈ వాక్యమునకు పూర్వాపరవాక్యపరిశీలనముచే తెలియుచున్న విషయము నిప్పుడు ఉపపాదించుచున్నారు. కొన్నిచోట్ల కొన్నివాక్యములకు నారాయణ పరత్వము వేరువిధముగా చెప్పబడినది. అట్టివాక్యములను మనము వెదుక నవసరములేదనియే శ్రీభాష్యకారుల అభిప్రాయము. మొదటి అనువాకములో నున్న "న తస్యేశే కశ్చన" అనువాక్యమును ఇచ్చట ఎత్తుకొనుటలోని ఉద్దేశ్యము, వెనుక ప్రతిపాదింపబడిన పురుషునికంటె వేరైన వస్తువు దేనికిని పరత్వమును చెప్పుట "న తస్యేశే కశ్చన"(అతనికి వేరు ఈశ్వరుడు ఎవరును లేరు)అను నిషేధమునకు విరుద్ధమని చూపుటకొరకే.

**ప్రతిజ్ఞాయ "యస్మాత్పరం నాపరమస్తి కించన"ఇత్యేతదన్తేన పురుషస్య సర్వస్మాత్పరత్వం ప్రతిపాదితమ్। యతః పురుషతత్త్వమేవోత్తరతరం,**

---

పొందుదురు, అథేతరే..= ఇతరులందరును దుఃఖమునే పొందుచున్నారు. ఇదియే వాక్యమునకర్థము. ఇట్లు అర్థము చెప్పిననే వెనుక ప్రతిజ్ఞాతములైన పురుషవేదనముయొక్క అమృతత్వహేతుత్వము వేరేదియు అమృతత్వమునకు మార్గముకాలేదను కారణపురస్సరముగ ఉపసంహారము చెయ్యబడినది. వేరువిధముగ అర్థమును చెప్పుపక్షమున ఆరంభమందు చెయ్యబడిన రెండు ప్రతిజ్ఞలును విరోధించబడును. ఈ పురుషతత్త్వమెప్పుడును ఎట్టి అశుద్ధత

---

**'వేదాద్యన్తరూపతయా'**- ఇచ్చట 'యద్వేదాదౌ' ఇత్యాదివాక్యమునకు అర్థము చెప్పబడుచున్నది. ఈ వాక్యములో 'స్వరః' అనగా ప్రణవమని అర్థము. వేదమునకు ప్రణవము ఉత్పాదకము, లయస్థానమును గనుక అది వేదమునకు మొదటను, చివరను ప్రతిష్ఠితముగా నున్నదని చెప్పబడుచున్నది. 'బ్రహ్మణః ప్రణవం కుర్యాదాదావన్తే చ సర్వదా' అనునది మనువాక్యముగనుక ప్రణవము వేదమునకు బీజము. ఆ ప్రణవమునకు 'అ' అను అక్షరము బీజము. అ అను నది సమస్తశబ్దములకు మూలముగదా! 'లీనమ్। అనగా ఆరూపమును పొందుచున్న అని అర్థము. ఆ 'అ' అనగా, యః పరః- ఆ 'అ' అను అక్షరముచే ఎవడు ప్రతిపాదింపబడుచున్నాడో అని అర్థము. "పరః" అనుదానికి ప్రతిపాదింపబడు అని అర్థము. దీనికి ఉత్కృష్టుడు అనికూడ అర్థముకలదు. కాని అది ఇచ్చట వివక్షితము కాదు. 'అ' అను అక్షరముచే ప్రతిపాదింపబడువాడు విష్ణువే అనునది "అకారేణోచ్యతే విష్ణుస్సర్వలోకేశ్వరో హరిః", "అకారో విష్ణువాచకః" అని శ్రుతిస్మృతులచే సమర్థితము.

**దహరపుణ్డరీక..**- "దహరం విపాప్మం" ఇత్యాదివాక్యము మొదటిది, దానితరువాత "యద్వేదాదౌ" ఇత్యాదివాక్యము. దహరపుండరీకమధ్యముననున్న ఆకాశములో ఉన్నదిగా ఉపాసింపబడవలెను అని మొదటివాక్యమునందు చెప్పబడుచున్నది. ఎవరు అట్లు ఉపాసింపబడదగినవాడు అనగా ఆతడు నారాయణుడైన మహేశ్వరుడే అని రెండవవాక్యము చెప్పుచున్నది.

**సర్వవాచక**- "యద్వేదాదౌ" అను వాక్యములో కనబడు వచనవ్యక్తి యొక్క



**తతో "యదుత్తరతరం పురుషతత్త్వం తదేవారూపమనామయమ్, య ఏతద్విదుస్తేఽమృతా భవన్తి, అథేతరేదుఃఖమేవాపియన్తి ఇతి పురుషవేదనస్యామృతత్వహేతుత్వం తదితరస్య చాపథత్వం ప్రతిజ్ఞాతం**

---

లేక పరిశుద్ధముగనున్న తత్త్వముగనుక ఇది "శివ" అనుశబ్దముచే వ్యవహరింపతగినది. "శాశ్వతం శివమచ్యుతం" అనుదానిలో ఈ వ్యవహారమును చూడవచ్చును అంతేకాకతరువాత వచ్చు వాక్యమైన "మహాన్ ప్రభుర్వై పురుషః సత్వస్యైష ప్రవర్తకః" అనుదానిలో ఈ పురుషుడే శివశబ్దముచే చెప్పబడుచున్నాడని వ్యక్తముగా తెలియుచున్నది.

ఉక్తేనైవ న్యాయేన- "న సన్న చాసచ్ఛివ ఏవ కేవలః" ఇత్యాది వాక్యములును వెనుక చెప్పబడియున్న న్యాయము ప్రకారము నారాయణపరములేనని అర్థమును చెప్పవలెను.

కిఞ్చ- అంతేకాక, ఇచ్చట మరియొక అంశము అవధేయము.

---

**అభిప్రాయము ప్రకటితమగుచున్నది. 'అ' అనగా ఎవడు వాచ్యుడో, అతడు మహేశ్వరుడు అని చెప్పినచో సరిపోయినను, తస్య ప్రకృతిలీనస్య యః పరః-ప్రణవముయొక్క ప్రకృత్యవస్థను పొందిన 'అ'కారమునకు వాచ్యుడెవరో, అని త్రిప్పి చెప్పుటయేల అనగా "నారాయణుడు, శబ్దములచే ప్రతిపాదింపబడు వస్తువులన్నిటికి మూలము. 'అ' అనునది శబ్దములన్నిటికిని మూలము, ఇట్లు శబ్దములన్నిటికిని మూలమైనందున ప్రతిపాదింపబడదగినవాడు అని జ్ఞాపనము చేయుటకే' అని స్పష్టము చేయుచున్నారు.**

**అహం కృత్స్నస్య- నారాయణుడు శబ్దములచే సూచింపబడు వస్తువులన్నిటికిని మూలభూతుడనియు, 'అ' అనునది శబ్దములన్నిటికిని బీజమనియు ఈ వాక్యము స్పష్టము చేయుచున్నది. 'అక్షరాణామకారోఽస్మి అనునది ఈ వాచ్యము, వాచకము రెంటికిని ఉన్న సంబంధమును విశదీకరించినది. వీటికి శ్రుతివాక్యములును ప్రమాణములుగ చెప్పబడుచున్నవి.**

**తస్యైవ - "యద్వేదాదౌ" అను వాక్యమందు కనబడు 'మహేశ్వర" శబ్దము సామాన్యశబ్దముగానున్నను, ప్రకరణదృష్ట్యా అది నారాయణపరమేనని స్పష్టముచేయబడుచున్నది. ఇప్పుడు తరువాతి అనువాకములో, ఈ నారాయణ-**

**సహేతుకముపసంహృతమ్। అన్యథోపక్రమగతప్రతిజ్ఞాభ్యాం విరుధ్యతే। పురుషస్యైవ శుద్ధిగుణయోగేన శివశబ్దాభిధేయత్వం "శాశ్వతం శివ మచ్యుతం" ఇత్యాదినా జ్ఞాతమేవ। పురుష ఏవశివశబ్దాభిధేయ ఇత్యనన్తర**

---

అదేమనగా- "అంభస్య పారే" అను అనువాకములోని "నతస్యేశే కశ్చన" (అతడికి ఈశ్వరుడెవడునులేడు) అనువాక్యమును, తరువాతి 'అణోరణీయాన్' అను అనువాకములో 'దహరంవిపాప్మంతదుపాసితవ్యః', "యద్వేదాదౌ" అను వాక్యములు ఉన్నవి. వీటిలో మొదటివాక్యముచే చెప్పబడు 'ఎట్టి సాటిగాని అధికుడుగాని లేని పురుషుడే 'యద్వేదాదౌ'ఇత్యాదివాక్యముచే మహేశ్వరుడని ప్రతిపాదింపబడి, 'దహరం విపాప్మం' అనువాక్యముచే దహరపుండరీక

---

**పరత్వము విశదముగా చెప్పబడుచున్నదని వివరించుచున్నారు.**

**కేవలపరతత్త్వవిశేషప్రతిపాదనపరేణ- ఈ నారాయణానువాకము "కొన్నికొన్నిచోట్ల పరతత్త్వము ఆత్మయనియు, జ్యోతిస్సనియు, ఇట్లు పలుచోట్ల పలువిధములుగాచెప్పబడుచున్నదే! వీటిలో ఏదిపరతత్త్వమ?ని నిర్ణయించుటకే ప్రవృత్తము. ఆత్మ, జ్యోతిస్ ఇత్యాది శబ్దములచే చెప్పబడువాడు నారాయణుడే అనువిషయము "నారాయణ పరంబ్రహ్మ, నారాయణ పరోజ్యోతిః" మొదలైన వాక్యములచే స్పష్టమైనదిగదా! ఇదియే ఈ అనువాకమునకు గొప్పదనము.**

**అనేన- "విశ్వాధికో రుద్రో మహర్షిః"- రుద్రుడు మహర్షి, అతడు విశ్వమంతటికిని ఉత్కృష్టుడు అనియు, "ప్రజాపతిః ప్రజా అసృజత"- చతుర్ముఖ బ్రహ్మ ప్రజలను సృష్టించెను, అనియు ఇట్లు ఎన్నో కారణవాక్యములు శివుడుమొద లైనవారికి కారణత్వమును చెప్పునవిగా కనబడుచున్నవిగదా! అని శంకించి ఆ శంకకు సమాధానమును అనుగ్రహించుచున్నారు. వాక్యములలో కొన్ని అన్యపరములు మరికొన్ని అనన్యపరములు, నారాయణానువాకమునకు నారాయణుడు తప్ప వేరుగా ఎవరిని ప్రతిపాద్యముగా చెప్పుట సాధ్యముగాదు, "నారాయణం మహాజ్ఞేయం విశ్వాత్మానం పరాయణమ్", నారాయణ పరంబ్రహ్మ తత్త్వం నారాయణః పరః", "అన్తర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణః స్థితః" ఇత్యాదిగా నారాయణుడే పరదేవతఅని కంఠోక్తముగా ఇందులో చెప్పబడినందున ఇది అనన్యపరమే. ఇట్లు అనన్యపరములుగానున్న వాక్యమలకును ఇతర అన్యపర**



**మేవ వదతి "మహాన్ ప్రభుర్వై పురుషసత్వస్యైష ప్రవర్తక" ఇతి॥**

**ఉక్తేనైవ న్యాయేన "న సన్న చాసచ్ఛివ ఏవ కేవలః" ఇత్యాది సర్వం నేయమ్॥**

**కిఞ్చ, "అంభస్యపారే"ఇత్యనువాకే "న తస్యేశే కశ్చన" ఇతి నిరస్తసమాభ్యధికసంభావనస్య పురుషస్య, "అణోరణీయాన్" ఇత్యస్మి న్ననువాకే వేదాద్యన్తరూపతయా వేదబీజభూతప్రణవస్య ప్రకృతి-భూతాకారవాచ్యతయా మహేశ్వరత్వం ప్రతిపాద్య, దహరపుణ్డరీక మధ్యస్థాకాశాన్తరవర్తితయా ఉపాస్యత్వముక్తమ్। అయమర్థః- సర్వస్య**

---

మధ్యన ఉన్న ఆకాశములోనివాడు ఉపాస్యుడని చెప్పబడుచున్నాడు. 'యద్వేదాదౌ' అను వాక్యములో మహేశ్వరత్వము ప్రతిపాదించునపుడు వేదములన్నిటికిని ఆద్యంతములుగానుండి, ఆ కారణముచే వాటికి విత్తనమువంటి ప్రణవము ఏదియున్నదో, ఆ ప్రణవమునకు బీజముగానుండు 'అ' అనుఅక్షరముచే చెప్పబడువాడే మహేశ్వరుడనిగదా చెప్పబడుచున్నది! దీని భావమేమనగా- సమస్తవేదములకును ప్రకృతియైన

---

**వాక్యములకును పరస్పరవిరోధమువచ్చినపుడు అనన్యపరవాక్యములకు అనుగుణముగనే అన్యపరవాక్యములను అన్వయించవలెనని ఒక న్యాయము. ఆ న్యాయానుసారముగా ఇచ్చట సమాధానము చెప్పబడియున్నది. (301)**

**శాస్త్రదృష్ట్యా- కౌషీతకీబ్రాహ్మణమను ఉపనిషత్తులో ప్రతర్దనుడు అను నతడు ఒకానొకప్పుడు ఇంద్రునిస్థానమునకు పోయి "మనుష్యులకు దేనిని అధ్యయనము చేయుట హితమో, దానిని నాకు ఉపదేశించవలెను' అని కోరెను. అప్పుడు నన్నే నీవు ఉపాసించుము' అని ఇంద్రుడు అతనికి ఉపదేశించినట్లు చెప్పబడినది. దీని అర్థమును సూత్రకారులు విచారించి, ఇచ్చట ఇంద్రుడు తనను ఉపాసించుటయే హితతమమని చెప్పునపుడు తాను అను శబ్దముచే తనకి అంతర్యామిగాయున్న పరమాత్మనే నిర్దేశించెననియు, అట్లు నిర్దేశించి చెప్పుట శాస్త్రస్థులకు సామాన్యమని నిర్ణయించిరి. ఆ సందర్భమున ఈ సూత్రము ఉ న్నది. సూత్రార్థము- ఉపదేశః= ఇంద్రుడు చేసిన ఉపదేశము, శాస్త్రదృష్ట్యా='ఏష సర్వభూతాన్తరాత్మా ఏకో నారాయణః"అను శాస్త్రమునుబట్టియే చేయబడెను**

**వేదజాతస్య ప్రకృతిః ప్రణవ ఉక్తః, ప్రణవస్య చ ప్రకృతిరకారః; ప్రణవ వికారో వేదః స్వప్రకృతిభూతే ప్రణవే లీనః, అకారవికారభూతః ప్రణవో ౬పి స్వప్రకృతావకారే లీనః, తస్య ప్రణవప్రకృతిభూతస్యాకాశస్య యః పరః వాచ్యః స మహేశ్వర ఇతి। సర్వవాచకజాతప్రకృతిభూతాకారవాచ్యః సర్వవాచ్యజాతప్రకృతిభూతనారాయణో యః స మహేశ్వర ఇత్యర్థః। యథోక్తం భగవతా–**

**"అహం కృత్స్నస్య జగత ప్రభవ ప్రళయస్తథా।**
**మత్తః పరతరం నాన్యత్కించిదస్తి ధనంజయ"॥(గీ. 7.6,7)**

ప్రణవము, ఆ ప్రణవమునకు ప్రకృతిగా నున్నది 'అ' అను అక్షరము. ఇట్లు ప్రణవముయొక్క వికృతియైన వేదము, తన ప్రకృతిగానున్న ప్రణవరూపమును పొందియున్నది. 'అ' అనుఅక్షరము యొక్క వికృతిగానున్న ప్రణవము తనకు ప్రకృతిగాయున్న 'అ' అను అక్షర రూపమును పొందుచున్నది. అట్టి ప్రణవమునకు ప్రకృతియైన అ అను అక్షరముచే చెప్పబడదగినవాడే మహేశ్వరుడు' అనియే. 'అ' అను అక్షరము సకలశబ్దములకు మూలము. నారాయణుడు, పదములచే చెప్పబడు వస్తువులన్నిటికి మూలము. ఆ

---

**వామదేవవత్= వామదేవుడను మహర్షి ఉపదేశించిట్లే. వామదేవుడు అట్టి ఉపదేశము చేసినట్లు బృహదారణ్యకోపనిషత్తులో ఉన్నది. పరమాత్మజీవాత్మను శరీరముగా గలిగియుండుటచే జీవాత్మను చెప్పు నీవు, నేను అను శబ్దములు పరమాత్మయందే పర్యవసించునని శాస్త్రము. ఈశాస్త్రముతోనే 'బ్రహ్మ', శివుడు' ఇత్యాదిశబ్దములు వారిలో అంతర్యామిగానుండు నారాయణునియందే చేరుచున్నవని దీని భావము.**

**తయోరింద్రాదితుల్యతయా– బ్రహ్మ, శివుడు మొదలైనవారు ఇంద్రునితో ఒకే పంక్తిలో పరమాత్మయొక్క విభూతిలోనివారేనని చెప్పబడినారు. "సబ్రహ్మ స శివః సేంద్రః సోక్షరః పరమః స్వరాట్" అనునది ఈ అనువాకవాక్యము.**

**ఆకాశప్రాణాదిశబ్దేన– ఛాందోగ్యమందొకచోట "సర్వాణి హవా ఇమాని భూతాని ఆకాశాదేవ సముత్పద్యన్తే ఆకాశః పరాయణమ్" (ఆకాశమునుండే ఈ భూతములన్నియు ఉత్పత్తిపొందినవి.. ఆకాశమే ఇతరములైన అన్నింటికిని ఉత్కృష్టము, పరాయణము) అని చెప్పబడినది.అట్లే వేరొకచోట "సర్వాణి హ వా**



**"అక్షరాణామకారో౬స్మి" (గీ. 10.33)**

---

నారాయణుడే మహేశ్వరుడు' ఇదిగదా ఈ వాక్యమునకు భావము! శ్రీ భగవానుడును ఈ అర్థమును "అహం కృత్స్నస్య", "అక్షరానాం" ఇత్యాదియైన శ్లోకములచే ప్రకాశింపజేసెను. వేదమందును ''అ ఇతి బ్రహ్మ'' అనువాక్యమునుండి, నారాయణుడు 'అ' అను శబ్దముచే చెప్పబడెనని, "అకారో వై సర్వావాక్" అనువాక్యమువలన శబ్దములన్నిటికిని 'అ' అను అక్షరమే మూలమనునదియు విశదమగుచున్నది.శబ్దములచే చెప్పబడు వస్తువులన్నిటికిని బ్రహ్మమే మూలమని స్పష్టమే. ఇట్లు 'అ' అను శబ్దముచే చెప్పబడు నారాయణుడే మహేశ్వరుడని సిద్ధించెను. ఏది పరతత్త్వము అనుదానిని ప్రతిపాదించుటయే ఉద్దేశ్యముగాగల ''సహస్రశీర్షం' ఇత్యాది నారాయణానువాకమును ఆ నారాయణుడే అందరికిని పరుడని బాగుగా

---

**ఇమాని భూతాని ప్రాణమేవాభిసంవిశన్తి"(ప్రాణము జగత్కారణవస్తు) అని చెప్పబడినది. ఈవాక్యములన్నిటికి వేదాంతులందరును, 'ఆకాశము, ప్రాణము మొదలైన శబ్దములచే పరమాత్మయే చెప్పబడుచున్నాడు.' అనియు, 'భూతాకాశము మొదలైనవి చెప్పబడలేదు' అనియు అర్థమును చెప్పిరి. ఆ న్యాయము నవలంబించి ప్రకృతమున 'బ్రహ్మ', 'శివుడు' మొదలైన శబ్దములకును పరమాత్మయే అర్థమని గ్రహించవలెనని తాత్పర్యము.**

**యత్పునరిదమ్– ఇచ్చట 'వ్యోమాతీతవాదము' అని వ్యవహరింపబడు వాదమొకటి అనువదింపబడి నిరసింపబడుచున్నది. వ్యోమాతీతవాదులు ఛాందోగ్యమందు కనబడు ఒక వాక్యమును ఆధారముగాచేసికొని పురుష సూక్తాదులచే ప్రతిపాదింపబడు నారాయణుడను పురుషునికంటె వేరు ఉత్కృష్టతరమైన వస్తువొకటి ఉన్నదనియు, అదియే పొందవలసిన పరమపురుషార్థమనియు, కావలెనని కోరువారందరిచేతను ఉపాసింపబడతగినదనియు వాదింతురు. ఆ ఛాందోగ్య వాక్యమందు నారాయణుడు 'ఆకాశ'శబ్దముచే వ్యవహరింపబడుటచే ఈ వాదులకు వ్యోమాతీతవాదులని వేరు. వ్యోమమనగా ఆకాశము. అతీత అనగా మించిన అని అర్థము. అనగా ఆకాశమని వ్యవహరింపబడు నారాయణుని కంటె పరమైన వేరొకవస్తువును పరబ్రహ్మముగా వాదించువారని అర్థము. ఆ ఛాందోగ్యవాక్య**

**ఇతి। “అ ఇతి బ్రహ్మ” ఇతి శ్రుతేః నారాయణస్య అకారవాచ్యత్వం, “అకారో వై సర్వా వాక్” ఇతి వాచకజాతస్య అకారప్రకృతిత్వం చ జ్ఞాయతే, వాచ్యజాతస్య బ్రహ్మప్రకృతిత్వం చ సుస్పష్టమ్। అతో బ్రహ్మణః అకారవాచ్యతాప్రతిపాదనాత్ అకారవాచ్యో నారాయణ ఏవ మహేశ్వర ఇతి సిద్ధమ్। తస్యైవ “సహస్రశీర్షం దేవం” ఇతి కేవలపరతత్త్వవిశేషప్రతి**

---

స్పష్టముచేయబడినది. జగత్కారణమేది అనుదానిని ప్రతిపాదించు కొన్ని వేదవాక్యములలో వేరువేరు పేర్ల ప్రయోగించబడినను ఆయా వాక్యములన్నియు అన్యపరములగుటచే అనన్యపరమైన ఈ నారాయణానువాకములో ప్రతిపాదింపబడునదియే పరతత్వముగావలెనను విషయము “శాస్త్రదృష్ట్యాతు” ఇత్యాది సూత్రమున సూత్రకారులచే నిర్ణయించబడినది. ‘బ్రహ్మ’, ‘శివుడు’వంటి వేరుపేర్ల ప్రయోగము చేయబడి వాటిచే పరబ్రహ్మము కొన్ని శ్రుతివాక్యములలో సూచింపబడినదనుటచేమాత్రము ‘ఆ బ్రహ్మాదులే

---

**మట్టిఅర్థమొకదానిని ప్రతిపాదించినదాయని ఇచ్చట విచార్యము. ఆ వాక్యార్థము- అస్మిన్ బ్రహ్మపురే=పరబ్రహ్మస్థానమైన ఈ ఉపాసకుని శరీరములో, యదిదం దహరం పుణ్డరీకం వేశ్మ= అల్పమై తామరపూవువంటి హృదయమను స్థానమేదో, తస్మిన్నన్తః దహర ఆకాశః=ఆ హృదయమందలి అత్యల్పమైన ఆకాశమొటి ఏదియున్నదో, తస్మిన్నన్తః యత్ తదన్వేష్టవ్యం తద్వి జిజ్ఞాసితవ్యం=ఆ ఆకాశమందలి వస్తువిశేషము వెదుకబడదగినది, ఉపాస్యము. ఈవాక్యమందున్న ‘ఆకాశ’శబ్దము నారాయణుని సూచించుటచే దానియందు ఉన్నదిగా చెప్పబడు వస్తువు నారాయణునికంటె వేరైనది కావలెనని వ్యోమాతీత వాదుల వాదము. అది వేరైనదనుటలో ఆక్షేపము లేదు. అట్టి వేరైనవస్తువేది అన్నదానిలోనే వివాదము. వ్యోమాతీతవాదులు దానిని ‘వేరొక పరమైన బ్రహ్మము’ అని చెప్పుదురు. “అది అతీతబ్రహ్మముకాదు, అది ఆ నారాయణునియందున్న జగత్స్రష్టృత్వము మొదలైన శక్తియు, అపహతపాప్మత్వాది గుణములే”నని శ్రీభాష్య కారుల అభిప్రాయము. ఇట్లు భావించుటకు మూడు కారణములు- (1) నారాయణునికంటె వేరు గొప్పవస్తువు లేదు(న తస్యేశే కశ్చన) అని వెనుక చెప్పబడిన నిషేధమునకు ఆ నారాయణునికంటె పరమైన వేరొకబ్రహ్మమును ఒప్పుకొనుట విరోధించును. (2) ఈశ్రుతిలోనే పైనవచ్చు**



**పాదనపరేణ నారాయణానువాకేన సర్వస్మాత్పరత్వం ప్రపంచితమ్। అనేనానన్యపరేణానువాకేన ప్రతిపాదితం పరతత్త్వమేవ అన్యపరేషు కేనాఽపి శబ్దేన ప్రతీయమానంతదేవేత్యవగమ్యత ఇతి “శాస్త్రదృష్ట్యా తూపదేశో వామదేవవత్”**(బ్ర.సూ. 1-1-31) **ఇతి సూత్రకారేణ నిర్ణీతమ్। తదేతత్పరం బ్రహ్మ క్వచిత్ బ్రహ్మశివాదిశబ్దాదవగతమితి కేవల బ్రహ్మశివయోః న పరత్వప్రసఙ్గః, అస్మిన్నన్యపరే అనువాకే తయోరిం**

---

పరబ్రహ్మము అనియే శ్రుతియొక్క తాత్పర్యము’ అని నిర్ణయించరాదు. ఎందుచేతననగా అనన్యపరమైన ఈ నారాయణానువాకములో ‘ఆ బ్రహ్మాదులందరును ఇంద్రునివలెనే బ్రహ్మముయొక్క విభూతులలోనివారే’ అని చెప్పబడినదిగదా! కొన్ని శ్రుతివాక్యములలో ఆకాశము, ప్రాణము వంటి శబ్దములచే పరబ్రహ్మము వ్యవహరింపబడుచున్నను, ఆ కారణముచే పంచభూతముల సంబంధములచే ఆకాశము ప్రాణము మొదలైనవాటినే

---

**వాక్యములను గమనిం చినచో శ్రీభాష్యకారులు చెప్పు అర్థమే శ్రుతియొక్క భావమని స్పష్టమగును. (3) వాక్యకారులును ఇట్లే వివరించిరి. వీటి విస్తారమును మూలగ్రంథములో గమనించవచ్చును.**

**పరమపురుషగుణాష్టకస్యాపి విజిజ్ఞాసితవ్యత్వమ్- కాని శ్రీభాష్యకారుల అర్థమునకు రెండు ఆక్షేపములు చెయ్యవచ్చును- (1) గుణములు ఉపాసింపదగినవి కావే అని ఒకటి, (2) గుణములను మాత్రము ఉపాసింపదగినవని చెప్పుట ఉపపన్నమా? నారాయణునియు ఉపాసించవలెననిగదా చెప్పబడవలెను? అనునది రెండవది. మొదటి ఆక్షేపమునకు సమాధానము, భగవద్గుణములను కూడ భగవానునివలెనే మనము వెదుకవలెను, తెలుసుకొనవలెను, ధ్యానించవలెననియే శ్రుతి బోధించుచున్నదనియే. రెండవ ఆక్షేపమునకు సమాధానము వాక్యమునకు అర్థము ప్రతివాదులు చెప్పినట్లుకాదనియే. “హృదయమందు ఏ ఆకాశమున్నదో, అదియును, ఆ ఆకాశమందుండు కల్యాణగుణములును ఈ రెండే వెదుకబడవలసినవి’ అనియే. దాని అర్థము “అస్మిన్ వేశ్మని యో దహర ఆకాశౌ, తస్మిన్ యదన్తర్వర్తిచ, తదుభయమపి అన్వేష్టవ్యమ్’ అనునది. అన్వయమిట్లు- ‘చ’ అను ఒకశబ్దమును అధ్యాహరించుట క్లిష్టముగదా అన్నచో,**

ద్రాది తుల్యతయా అద్విభూతిత్వప్రతిపాదనాత్ క్వచిదాకాశప్రాణాదిశబ్దైః పరంబ్రహ్మాభిహితమితి భూతాకాశప్రాణాదీనాం యథా న పరత్వమ్।

యత్పునరిదమాశంకితమ్– "అథ యదిదమస్మిన్ బ్రహ్మపురే దహరం పుణ్డరీకం వేశ్మ, దహరోస్మిన్నన్తరాకాశః తస్మిన్యదన్తస్తదన్వేష్టవ్యం, తద్వావ విజిజ్ఞాసితవ్యమ్"(ఛాం.) ఇత్యత్ర ఆకాశశబ్దేనజగదుపాదాన కారణం ప్రతిపాద్య, తదన్తర్వర్తినః

---

పరతత్త్వమని శ్రుతి చెప్పుచున్నద'ని చెప్పగలమా?

యత్పునరిదమ్- మరికొందరు క్రిందివిధముగా ఆక్షేపముచేయు చున్నారు. 'అథ యదిదమస్మిన్'' ఇత్యాదిఛాందోగ్యవాక్యమందు 'ఆకాశము' అను శబ్దముచే జగదుపాదానకారణమును ప్రతిపాదించి, ఆ ఆకాశములో నుండు ఒకతత్త్వవిశేషమే వెదుకబడవలసిన వస్తువని చెప్పబడినది. ఈ ఆకాశమే జగత్తులోని పదార్థములన్నిటికిని పేరు రూపము, వీటిని నిర్వహించు చున్నదని ఈ వాక్యమందు చెప్పబడినందున, ఆకాశశబ్దముచే, జగత్తునందలి పదార్థములపేరు, రూపము మొదలైనవాటికి కర్తగా పురుషసూక్తమందు చెప్ప బడు పురుషుడే చెప్పబడవలెనుగదా! ఆ ఆకాశములోనుండు ఒక తత్త్వ విశేషమే, వెదకబడవలసిన వస్తువు అని ఈ శ్రుతిచెప్పుపక్షమున అది 'ఆ పురుషునికంటె వేరైన తత్త్వవిశేషమొకటియుండి, అదియే అన్వేషింపబడ

---

ఈ ప్రకరణోపసంహారములో 'య ఇహాత్మాన మేతాంశ్చ సత్యాన్ కామానను విద్య వ్రజన్తి, తేషాం సర్వేషు లోకేషు కామచారో భవతి" (ఎవరు ఈ ఆత్మను తెలుసుకొని, ఆత్మను తెలుసుచుకొనుటతోపాటు దాని కల్యాణగుణములనుకూడ తెలుసుకొని పరలోకముచేరుదురో, వారు స్వతంత్రులగుచున్నారు) అని యుండుటచే ఉపక్రమవాక్యమందును అదియే వివక్షితమని చెప్పవలెను, దానిచే అధ్యాహారక్లేశమును సహ్యమేఅనుటలో ఆక్షేపము లేదు.

తదుభయమన్వేష్టవ్యమ్– ఇది వెనుక చెప్పినదానిని వివరించును. 'అథ య ఇహాత్మానమనువిద్య..'ఇత్యాదివాక్యమును ఇచ్చట ఉదాహరించుట పూర్వోక్తాభిప్రాయవివరణమునకే.

కామాః– దీనికి కల్యాణగుణములని అర్థము. ఇది గమనీయము.



కస్యచితత్త్వవిశేషస్య అన్వేష్టవ్యతా ప్రతిపాద్యతే, అస్యాకాశస్య నామరూపయోర్నిర్వాహకత్వశ్రవణాత్ పురుషసూక్తే పురుషస్య నామరూపయోః కర్తృత్వదర్శనాచ్చ ఆకార పర్యాయభూతాత్పురుషాత్

---

వలసిన వస్తువనిసూచింపబడలేదా? ఇదియే వీరు చేయు ఆక్షేపము. ఇది ఆ ఛాందోగ్యశ్రుతిలోని పూర్వాపరవాక్యములను సమగ్రముగా చదవకను వాక్యకారుల గ్రన్థమును చూడనివారిచే చేయబడు ఆక్షేపము. ఎందుకనగా ఆ శ్రుతిలోనే ఈ ఆక్షేపమునకు సమాధానము చెప్పబడినది. వాక్యకారులును దీనికి సమాధానము చెప్పిరి. ఈ ఛాందోగ్యమందు ప్రకృతవాక్యమునకు పిదప "దహరోస్మిన్నన్తరాకాశః కిం తత్ర విద్యతే యదన్వేష్టవ్యం యద్విజిజ్ఞాసితవ్యమ్' (ప్రాణుల హృదయము చిన్నది; దానికంటె చిన్నది అందలి ఆకాశము, ఆ ఆకాశములో మనచేవెదుకబడవలసిన వస్తువొకటి ఉండునా? అదియేది?) అని ఒక ఆక్షేపమును చేసికొని, దానికి సమాధానముగా "యావాన్వాఽయమాకాశస్తావానేషోఽన్తర్హృదయ ఆకాశః"( హృదయమందుండు ఆకాశమను శబ్దముచే చెప్పబడు వస్తువు ఈ లోకమున కనబడు భూతాకాశమువలె చాల

---

"సోశ్నుతే సర్వాన్ కామాన్, సహ బ్రహ్మణా విపశ్చితా" అను తైత్తిరీయోపనిషద్వాక్యమందును ఈ అర్థమేయున్నది. ఈ దహరవిద్య తైత్తిరీయోపనిషత్తులోకూడ "దహరం విపాప్మం" ఇత్యాదివాక్యమందు ఇదే అర్థముతో ప్రస్తావించబడినది.

యః పునః– ఎచ్చట విష్ణు, కార్యవస్తువులలో ఒకటిగా చెప్పబడినారు? అన్నచో, 'అథ బ్రహ్మవిష్ణురుద్రేంద్రాస్తేసర్వే సంప్రసూయన్తే' (బ్రహ్మవిష్ణురుద్రాదులందరును సృష్టింపబడుచున్నారు)అను ఉపనిషద్వాక్యములో. ఈ వాక్యము "కశ్చ ధ్యేయః"(ఎవరు ధ్యానింపదగినవారు?)అనియు, "కారణం తు ధ్యేయః" (కారణమైనవారే ధ్యానింపబడదగినవారు) అనియు వ్యవహరింపబడు ప్రకరణమందున్నది. కారణవస్తువే ధ్యానింపదగినదనియు, విష్ణువు కార్యవస్తువులలో ఒకనిగా చేంరుట ఒకేచోట చెప్పబడియుండుటచే అది విష్ణువు ధానింపదగినవారు కారు అని చెప్పినట్లు కాదా? అని ఆక్షేపము.

సంఖ్యాపూరణం– లెక్కలో పూర్తి. తనచే సృష్టింపబడిన జంతువుల మధ్య తానును అవతరించి, అట్లు తనతో వారినికూడ తనతోటివారని చెప్పునట్లు వారికిగొప్పతనమును కల్పించుటయే వారి స్థితిని పూర్తిచేయుటలోని తాత్పర్యము.

**అన్యస్య అన్వేష్టవ్యతయా ఉపాస్యత్వం ప్రతీయతే' ఇతి తదేతదనధీతవేదానాం అదృష్టశాస్త్రవిదాం చోద్యమ్। యతస్తత్ర శ్రుతిరేవాస్య పరిహారమాహ, వాక్యకారశ్చ। 'దహరోఽస్మి న్నన్తరాకాశః కి తత్ర విద్యతే యదన్వేష్టవ్యం యద్వావ విజిజ్ఞాసితవ్యం" ఇతి చోదితే, "యావాన్వాఽయమాకాశస్తావానేషోన్తర్హృదయ ఆకాశః" ఇత్యాదినా అస్య ఆకాశశబ్దవాచ్యస్య పరమపురుషస్యానవధికమహత్త్వం**

పెద్దదే) అని చెప్పబడినది. ఈ సమాధానమునకు భావమేమనగా- 'హృదయ మందున్నదని చెప్పబడు 'ఆకాశమ'ను వస్తువు పరమపురుషుడే, భూతాకాశము వలె అదియును చాల పెద్దది అని చెప్పుటలోని తాత్పర్యము, అది అపరిమిత బృహత్త్వముగలదనియే. అది సకలజగత్తుకును కారణము, ఆధారము' అనియే. ఇట్లు ప్రతిపాదించి, ఈ శ్రుతియే, పిదప "అస్మిన్ కామాస్సమాహితాః" (ఈ ఆకాశమందు సకలకల్యాణగుణగణములును శాశ్వతముగానున్నవి) అనియు, "ఏష ఆత్మా అపహతపాప్మా"(ఈ ఆత్మ ఎట్టి కర్మచేతను ఎప్పుడును స్పృశింపబడని వస్తువు) అనియు చెప్పుచున్నది. ఇట్లు చెప్పుట "హృదయ మందుండు పరమపురుషుడు ఎట్లు వెదుకబడవలసినవాడో, తెలియబడ

**సృష్టిప్రళయప్రకరణేషు- వెనుక నిర్వహించినవిధముగనే నిర్వహించుట యుక్తియుక్తమా? అనిశంకించుకొని, 'ఇతర ప్రబలప్రమాణములచే నారాయణుడే పరుడని నిర్ణయించుటచే ఇట్టి నిర్వాహము యుక్తమే'నని చెప్పుచున్నారు.**

**యత్పునః- అథర్వశిరస్సులో కనబడు వాక్యము- 'దేవా హ వైస్వర్గం లోకమగమన్। తం దేవా రుద్రమపృచ్ఛన్ 'కో భవాన్' ఇతి। సోఽబ్రవీత్ 'అహ మేకః ప్రథమమాసం, వర్తామి చ, భవిష్యామి చ నాన్యః కశ్చిన్మత్తో వ్యతిరిక్తఇతి; సోఽన్తరాదన్తరం ప్రావిశద్దిశశ్చాన్తరం ప్రావిశత్; సోఽహం బ్రహ్మ'ఇతి (దేవతలు ఒకప్పుడు స్వర్గలోకమునకు పోయిరి. వారచ్చట రుద్రునిచూచి, 'నీవు ఎవరు' అని ప్రశ్నించిరి. దానికి రుద్రుడు 'నేనొక్కడినే మొదట ఉంటిని, ఇప్పుడున్నాను, భవిష్యత్తులో ఉందును; నేను తప్ప వేరెవరును లేరు, పరమాత్మ అన్నింటియందు, అన్నిదిక్కులలోను ప్రవేశించియుండుటచే నేనే పరబ్రహ్మము). ఇందు 'రుద్రుడు తనకున్నదని చెప్పుకొనిన ఈశ్వరత్వము పరమాత్మయొక్క అంతఃప్రవేశముచే**



**సకలజగత్కారణతయా సకలజగదాధారత్వం చ ప్రతిపాద్య, 'అస్మిన్కామా స్సమాహితాః, ఏష ఆత్మా అపహతపాప్మా విజరోవిమృత్యుస్సత్యసంకల్పః' ఇతి అపహతపాప్మత్వాదిసత్యసఙ్కల్పత్వపర్యన్తగుణాష్టకం తస్మిన్ నిహిత మితి, పరమపురుషవత్ పరమపురుషగుణాష్టకస్యాపి పృథగ్విజిజ్ఞా సితవ్యత్వప్రతిపిపాదయిషయి "తస్మిన్యదన్తస్తదన్వేష్టవ్యమ్" ఇత్యుక్తమితి శ్రుత్యైవ సర్వం పరిహృతమ్। ఏతదుక్తం భవతి- "కిం తదత్ర విద్యతే యదన్వేష్టవ్యమ్?" ఇతి చోద్యస్య అస్మిన్ సర్వస్య జగతః స్రష్టృత్వ**

వలసినవాడో, అట్లే అతనియందుండు అపహతపాప్మత్వాది గుణాష్టకమును వెదుకబడవలసినదే' అను భావనచేతగదా! 'తస్మిన్యదన్త స్తదన్వేష్టవ్యమ్' అను దానికి తాత్పర్యము. "కిం తదత్ర విద్యతే(ఈ ఆకాశమందు వెదుకబడవలసిన వస్తువు ఏమియున్నది?) అను ప్రశ్నకు 'ఈ ఆకాశమందు సకలజగత్తును సృష్టించువానిగను, దానికి ఆధారముగను, నియన్తగను శేషిగను ఉన్న యోగ్యతయు అపహతపాప్మత్వాది కల్యాణగుణములును ఉన్నవి' అని సమాధానము. ఇట్లే వాక్యకారులును 'తస్మిన్యదన్తరితి కామవ్యపదేశః' అని చెప్పిరి. "కామాః"అను శబ్దమునకు "కామ్యన్త ఇతి కామాః"(ఏవి అందరిచేతను పరమపురుషార్థములుగా కోరబడుచున్నవో, అవి కామములు) అని వ్యుత్పత్తి. అవియేవనగా- అపహతపాప్మత్వాది గుణములు. ఇంతవరకు చెప్పబడిన

**ఏర్పడినదే' అని వ్యక్తమైనది.**

**ఈ శ్రుతివాక్యమునకు అర్థముచెప్పుటలో 'సోన్తరాదన్తరం ప్రవిశత్; దిశశ్చాన్తరం ప్రావిశత్'అనునది రుద్రునివాక్యముగా చెప్పబడినది. దీనికి ముందు 'అహం'(నేను)శబ్దము, తరువాత 'అహం'(నేను)శబ్దము ప్రయోగించబడినందున ఆవిధముగ చెప్పుటయే యుక్తమగును. దీనికిముందుండు ఇతి అను(309) శబ్దము, రుద్రునివాక్యము. దానితో పూర్తియైనదని చూపలేదే అన్నచో, "ఇతి" అను శబ్దము ఇచ్చట హేతువును చూపుచున్నదని దాని సమాధానము. అట్లు చెప్పక "ఇతి" అన్నదానితో రుద్రునివాక్యము పూర్తియైనదనియు,"సో ఽన్తరాత్" ఇత్యాదివాక్యమును అతడివాక్యముకంటే వేరైనదని చెప్పినను, వెనుకటి అర్థమే వచ్చును. తనలోని ఈశ్వరత్వమునకు కారణమును రుద్రుడు వివరించక శ్రుతి వివరించినదిగా**

**మాధారత్వం నియన్తృత్వం శేషిత్వం అపహతపాప్మత్వాదయో గుణాశ్చ విద్యన్త ఇతి పరిహార ఇతి। తథా కామ్యన్త ఇతి కామాః, అపహతపాప్మత్వాదయో గుణా ఇత్యర్థః। ఏతదుక్తం భవతి- యదేతద్దహరాకాశవదవాచ్యం నిఖిలజగదుదయవిభవలయలీలం పరంబ్రహ్మ, తస్మిన్యదన్తర్నిహితం అనవధికాతిశయం అపహతపాప్మత్వాదిగుణాష్టకం తదుభయమప్యన్వేష్టవ్యం విజిజ్ఞాసితవ్యమితి, యథాహ- 'అథ య ఇహాత్మానమను**

---

దేమనగా 'సకలజగత్తుయొక్క సృష్టిస్థితి సంహారాదులను లీలగాగల బ్రహ్మమే, ఈ ఛాందోగ్యములోనున్న 'దహరాకాశ' శబ్దముచే ప్రతిపాదింపబడు వస్తువు. ఆ వస్తువును, దానిలో నిహితములైన అనవధికమహిమాన్విత అపహతపాప్మత్వాదిగుణాష్టకము ఇవిరెండే అందరిచేతను అన్వేష్టవ్యములు, వేద్యములు. ఈ రెండును అన్వేష్టవ్యములనగా ఈ ఛాందోగ్యము చివరన కనబడు "అథ య ఇహాత్మాన మనువిద్య..."ఇత్యాదివాక్యముచే విశదీకరించ బడునది.

యః పునః- 'జగత్కారణమేదో అదియొక్కటే ధ్యానించబడతగినది' అను విషయమును ప్రతిపాదించునపుడు కార్యములుగానుండు వస్తువులను చెప్పినప్పుడు మధ్యన విష్ణువును చెప్పబడినారే! అనన్యపరమైన

---

**నుండుటచే ఎట్టిబాధయు లేదు. కాని 'ఆ హేతువును రుద్రుడే వివరించెన'నియే శ్రీభాష్యకారుల అభిప్రాయమని "రుద్రేణ ప్రపంచితమ్" (రుద్రునిచే వివరింపబడినది)అను మూలగ్రంథవాక్యముచే తెలియును.**

**శాస్త్రదృష్ట్యా- దీని అర్థమును 316వ పుటలో చూడవచ్చును.**

**సర్వగత్వాత్- ఈ శ్లోకార్థము- 'పరమాత్మ అంతటను వ్యాపించియుండుటచే నేను అతడే, నానుండే అన్నియు సృష్టింపబడుచున్నవి. నేనే అన్ని వస్తువులును. సనాతనునిగానుండు నానుండియే అన్నివస్తువులునున్నవి' అనియే. దీని తాత్పర్యము మూలగ్రంథములోనే స్పష్టముగా వివరింపబడినది. (310)**

**సర్వేశబ్దాః- అన్ని శబ్దములు పరమాత్మనే సూచించును.**

**కార్యావస్థః- 'చేతనవస్తువులన్నియు నిత్యములేగనుక వాటి నిష్పత్తి ఎట్లుపపన్నము? కనుక "సర్వస్యతన్నిష్పత్తేః" అని చెప్పుట అనుపపన్నమే' అని శంకించుకొని సమాధానమును చెప్పుచున్నారు. "చేతనాచేతనముల స్వరూపము**



**విద్య వ్రజన్తి సతాంశ్చ సత్యాన్ కామాన్, తేషాం సర్వేషు లోకేషు కామచారో భవతి" ఇతి।**

**యః పునః కారణస్యైవ ధ్యేయతాప్రతిపాదనపరే వాక్యే, అనన్యపరవాక్యప్రతిపాదితపర తత్త్వభూతస్య విష్ణోః కార్యమధ్యే నివేశః, స స్వకార్యభూతతత్త్వసంఖ్యాపూరణం కుర్వతో లీలయా జగదుపకారాయ**

---

నారాయణాను వాకములో 'విష్ణువే పరతత్త్వము' అని చెప్పబడినదిగదా! కార్యములైన వస్తువులలో ఒకటిగానుండు వస్తువు ఎట్లు పరతత్త్వమగును? అన్నచో దానికి సమాధానము చెప్పబడుచున్నది. పరమాత్మ జగదుపకారమునుద్దేశించి తన ఇచ్ఛచేతనే లీలగా అవతరించును. అట్టి అవతారములలో ఒకటి ఈ విష్ణ్వవతారమని తెలియవలెను. తనచే సృష్టింపబడి, తనకార్యములైన వస్తువుల మధ్యన తానవతరించి. వారి కోరికలను పూర్తిచేయుట, అట్లు అవతరించు పరబ్రహ్మముయొక్క కార్యము. ఉపేంద్రునిగా అవతరించి దేవతల కార్యమును లీలగాపూర్తి చేసెనుగదా! ఇట్లు అవతరించుట, దశరథపుత్రునిగా స్వేచ్ఛచే అవతరించి సూర్యవంశరాజుల సంఖ్యను, వసుదేవగృహమున భూభారనివృత్తికొరకు స్వేచ్ఛచేతనే అవతరించి చంద్రవంశపాలకులసంఖ్యను పూర్తిచేయుటవంటిదే. జగత్సృష్టిప్రళయాది వ్యాపారములను ప్రస్తావించు

---

**నిత్యమైనను, అవస్థాభేదముచే నిష్పత్తి ఉపపన్నమే' అనియే సమాధానము. ఇదియే 'కార్యావస్థ', 'కారణావస్థ' అని రెండవస్థలనిచ్చుట చెప్పుటలో తాత్పర్యము.**

**ఆత్మేతి తూపగచ్ఛన్తి గ్రాహయన్తి చ- ఈ సూత్రార్థము- ఆత్మేతి (అనుసంధానం కార్యం)- భగవానుని తనకు ఆత్మయనియే అనుసంధించుకొనవలెను. (తథైవ పూర్వ ఉపాసితారః)ఉపగచ్ఛన్తి- అట్లే పూర్వోపాసకులు ఉపాసించిరి, (తథైవ శాస్త్రాణి చ) గ్రాహయన్తి- అట్లే శాస్త్రములును ఉపదేశించుచున్నవి.**

**మహాభారతే- అన్నిజీవులును పరమాత్మను తమ అన్తరాత్మగా(311) గలవి. అని సిద్ధించినను, బ్రహ్మరుద్రులుకూడ అట్టివారేనని విశేషించి చూపుటకు ఈ మహాభారతశ్లోకమిచ్చుట చెప్పబడుచున్నది.**

**పరమేశ్వరః-నారాయణునిలోపలను, అతనిని నియమించుచున్న**

**స్వేచ్ఛావతార ఇత్యవగన్తవ్యః; యథా లీలయా దేవసంఖ్యాపూరణం కుర్వత ఉపేన్ద్రత్వం పరస్యైవ, యథా చ సూర్యవంశోద్భవరాజసంఖ్యా పూరణం కుర్వతః పరస్యైవ బ్రహ్మణోదాశరథిరూపేణ స్వేచ్ఛావతారః, యథా చ సోమవంశసంఖ్యాపూరణం కుర్వతో భూభారావతరణాయ స్వేచ్ఛయా వసుదేవగృహేఽవతారః సృష్టిప్రళయప్రకరణేషు నారాయణ**

---

ప్రకరణములన్నింటిలోను నారాయణుడొక్కడే పరమకారణమని ప్రతిపాదింపబడినదని ఇదివరకే చెప్పియున్నాము.

యత్పునః- అథర్వశిరస్సను ఉపనిషత్తులో, రుద్రుడు 'నేనే సకలమునకును ఈశ్వరుడను' అని స్పష్టముగా చెప్పెనేయన్నచో, అది 'అట్లు నాకు ఈశ్వరత్వము వచ్చుట పూర్తిగా పరమాత్మ నాయందు ప్రవేశించుటచేతనే'నని ఆ శ్రుతిలోనే స్పష్టము చేయబడినది. దీనివలన ఆ ఆక్షేపము సమాధానింపబడినది. అంతేకాక, సూత్రకారులుకూడ "శాస్త్రదృష్ట్యాతు"(బ్ర.సూ.1-1-31) అను

---

**ఇంకొక ఆత్మ ఏదియు లేదని సూచించుటకు ఈచ్చట 'పరమేశ్వర'శబ్దము ప్రయోగించబడినది. "విష్ణురాత్మా" – అనవధికమైన తేజస్సునుగల రుద్రునికిని నారాయణుడే అంతరాత్మ.**

**"నారాయణదర్శితపథౌ"– శ్రీవిష్ణుపురాణములో "తదాదర్శితపంథానౌ అనియున్న ఆర్షప్రయోగము. "తదాదర్శితపథౌ" అనియున్నదే వ్యాకరణ శాస్త్రమునకు తగినది గనుక శ్రీభాష్యకారులు దర్శితపథౌ" అని ప్రయోగించిరి.**

**-----**

**శ్రీః**

**ఇంతవరకును ఉపనిషద్వాక్యములతో "నారాయణుడే జగత్కారణవస్తువు' అని ఉపపాదింపబడినది. ఇకపై 'నారాయణుడు జగత్తునకు కారణమని ఉపనిషత్తులు చెప్పినను, అతడు జగత్తునకు ఉపాదానకారణము మాత్రమే కావలెను, జగత్తునకు నిమిత్తకారణము రుద్రుడే కావలెను' అనివాదించు కొందరు అవైదికుల మతమును నిరసించుచున్నారు. జన్మాద్యస్య యతః– ఇది బ్రహ్మసూత్రములలో మొదటి అధ్యాయము మొదటిపాదములో రెండవ సూత్రము. (293వపుటలో దీని అర్థమును చూడుడు). 'ఈజగత్తుయొక్క ఉత్పత్తి దేనినుండి? అనునపుడు**



**ఏవ పరమకారణతయా ప్రతిపాద్యత ఇతి పూర్వమేవోక్తమ్।**

**యత్పునరథర్వశిరసి రుద్రేణ స్వసర్వైశ్వర్యం ప్రపంచితం, తత్ "సోన్తరాదన్తరం ప్రావిశత్" ఇతి పరమాత్మప్రవేశాదుక్తమితిశ్రుత్యైవ వ్యక్తమ్। "శాస్త్రదృష్ట్యాతూపదేశో వామదేవవత్" ఇతి సూత్రకారేణ ఏవమాదీనామర్థః। యథోక్తం ప్రహ్లాదేనాఽపి–**

---

సూత్రములో ఇట్టి రుద్రాదిశబ్దములచే పరమాత్మయే గ్రహింపబడునని ప్రతిపాదించియున్నారు. ప్రహ్లాదుడును "సర్వగత్వాత్" ఇత్యాదిశ్లోకమందు ఇట్లే వివరించియున్నారు. ఇచ్చట "సర్వగత్వాదనన్తస్య" (పరమాత్మ అన్నిస్థలములలోను ఉండుటచే) అనునది హేతువై కనబడుచున్నది. పరమాత్మ, తనకు శరీరమైయుండు సమస్తచిదచిద్వస్తువులలోను ఆత్మగా నుండి

---

**దేనినుండి? అనుదానికి తాత్పర్యము దేనిని నిమిత్తకారణముగను, ఉపాదాన కారణముగను గలదో అనియే. ఎందుకనగా, 'సదేవ సోమ్యేద మగ్ర ఆసీత్ ఏకమేవాద్వితీయమ్' అను ప్రసిద్ధమైనదానినే ఇది నిర్దేశించుచున్నదిగదా! అందు కనబడు ప్రసిద్ధియు, ఉపాదానము, నిమిత్తము రెంటిని విషయముగాగలదు. సదేవ ఏకమేవ అని ఉపాదానత్వము ప్రతిపాదింపబడి, అద్వితీయమ్ అనుదానిచే మరియొక అధిష్ఠాతానివారణము చేయబడియుండుటచే నిమిత్తత్వముకూడ వివరింపబడుచున్నది గదా! కనుక ఈ సూత్రము "రెండుకారణములును వేరువేరు అని చెప్పుటను విరోధించును.**

**ప్రకృతిశ్చ– ఇదియు బ్రహ్మసూత్రము. (దీని వివరణము 309వ పుటలో చూడవచ్చును.) ఈ సూత్రమందు "జగత్తునకు ఉపాదానకారణమును బ్రహ్మమే' నని 'ప్రకృతిశ్చ' అని చెప్పబడినందున ఇదియు నిమిత్తోపాదానభేదవాదమును విరోధించుచున్నవి.**

**ప్రాప్య...– ఇట్లు అందరిచేతను పరిగృహీతమైనందున ఈ పురాణము చాల ఆప్తమైనదని ప్రకాశింపచేయబడుచున్నది. "సర్వధర్మ సర్వతత్త్వ వ్యవస్థాయామ్– అనుష్ఠానముతత్త్వస్థితి, రెండింటికిని ఈ పురాణము ప్రమాణము.**

**జన్మాదికారణం కిమ్– జగత్తుయొక్క జన్మస్థితిలయములకు కారణమేది? ఈ ప్రశ్నను పురస్కరించుకొని ఈ పురాణము ప్రవర్తించుటచే ఈ పురాణమునకు**

"సర్వగత్వాదనన్తస్య స ఏవాహమవస్థితః।
మత్తః సర్వమహం సర్వం మయి సర్వం సనాతనే॥" ఇత్యాది।

అత్ర 'సర్వగత్వాదనన్తస్య॥ ఇతి హేతురుక్తః। 'స్వశరీరభూతస్య సర్వస్య చిదచిద్వస్తున ఆత్మత్వేన సర్వగతః పరమాత్మా ఇతి సర్వేశబ్దాః సర్వశరీరం పరమాత్మానమేవాభిదధతీత్యుక్తమ్। అతః "అహం"ఇతి శబ్దః స్వాత్మ-ప్రకారప్రకారిణంపరమాత్మానమేవాచష్టే। అతఃఇదముచ్యతే "ఆత్మేత్యేవ తు గృహ్ణీయాత్సర్వస్య తన్నిష్పత్తేరిత్యాదినాహ" ఇతి వాక్యకారేణ। కార్యావస్థః కారణావస్థశ్చ స్థూలసూక్ష్మచిదచిద్వస్తుశరీరః పరమాత్మైవేతి

---

అంతటను వ్యాపించియుండుటచే, అన్నిశబ్దములును సర్వమును శరీరముగా గల పరమాత్మనే చెప్పునని ఈ శ్లోకమందు కనబడు "అహం" అను శబ్దము, నేను అని నిర్దేశించబడు ఆత్మను ప్రకారముగాగల ప్రకారిగానుండు పరమాత్మనే చెప్పుచున్నదిగనుక వాక్యకారులును "ఆత్మేత్యేవ తు గృహ్ణీయాత్" ఇత్యాదిచే 'బ్రహ్మము చేతనాచేతనములన్నిటి ఉత్పత్తికి కారణమైనందున దానిని అన్నిటికిని ఆత్మగా గ్రహించి ఉపాసించవలెననియే దీని భావము" అని చెప్పియున్నారు. పరమాత్మ కార్యావస్థలో స్థూలచేతనాచేతనములను,

---

విషయమిదియే అనితెలియును. కనుకనిది అన్యపరముకాదు. ఇతరపురాణములు ఆరంభించు ప్రకారమును చూచినచో అవి దీనివలె అనన్యపరములుకాలేవని స్పష్టమగును. దీనిని చూపుటకే "ప్రశ్నపూర్వకమ్" అని చెప్పబడియున్నది.

ప్రకృతి– సృష్టికాలమందు స్థూలావస్థయందును, ప్రళయకాలమందు సూక్ష్మావస్థయందును ఉండు ప్రకృతియు, జీవాత్మయు, ఈ రెండును పరమాత్మ యందే లయించుచున్నవి. ఇట్లు చెప్పుటచే ప్రపంచమునకు పరమకారణము పరమాత్మయే' అని చెప్పబడినది.



"సర్వస్య తన్నిష్పత్తేః" ఇత్యుక్తమ్। "ఆత్మేతి తూపగచ్ఛన్తి చ"(బ్ర.సూ. **4-1-3**)ఇతి సూత్రకారేణ చ। మహాభారతే చ బ్రహ్మరుద్రసంవాదే బ్రహ్మో రుద్రం ప్రత్యాహ।**(311)**

"తవాన్తరాత్మా మమ చ యే చాన్యే దేహిసంజ్ఞితాః।"

ఇతి రుద్రస్య బ్రహ్మణశ్చాన్యేషాం దేహినాం చ పరమేశ్వరో నారాయణో ఽన్తరాత్మతయాఽవస్థిత ఇతి। తథా తత్రైవ

"విష్ణురాత్మా భగవతో భవస్యామితతేజసః।" ఇతి। తత్రైవ।
"ఏతౌ ద్వౌ విబుధశ్రేష్ఠౌ ప్రసాదక్రోధజౌ స్మృతౌ।
తదాదర్శితపంథానౌ సృష్టిసంహారకారకౌ॥"

ఇతి। అన్తరాత్మతయావస్థితనారాయణదర్శితపథౌ బ్రహ్మరుద్రౌ సృష్టిసంహారకార్యకరావిత్యర్థః।

---

కారణావస్థలో సూక్ష్మచేతనాచేతనములను శరీరముగా గలదైనందున 'సర్వము యొక్క ఉత్పత్తికి ఆయనే కారణమ'ని చెప్పబడుచున్నది. సూత్రకారుల "ఆత్మేతితూ.."ఇత్యాది సూత్రమును దీనికి ప్ర(311)మాణము. మహాభారత మందును బ్రహ్మరుద్రసంవాదమందు బ్రహ్మ రుద్రుని చూచి "తవాన్తరాత్మా

---

పరమాత్మా చ– పరమాత్మ అన్నిటికిని ఆధారము. అనగా, అతడు సర్వాత్మ, సర్వమును అతడికి శరీరము. పరమేశ్వరః–అతనిపై వేరొక ఈశ్వరుడు లేడు. అట్టి పరమాత్మయైనవాడు విష్ణువే.

సర్వైః శబ్దైః– కొన్ని వేదాన్తవాక్యములలో అగ్ని మొదలైన శబ్దములు ప్రయుక్తములుగా నున్నను, ఆ శబ్దములన్నియు విష్ణువునే సూచించును.

సోహమిచ్ఛామి– ఇంతవరకును సంగ్రహముగా చెప్పిన విషయమును ఇప్పుడు విస్తరించి చెప్పుచున్నారు. ఈ పురాణము అన్యపరముకాదు, కేవలము పరబ్రహ్మస్వరూపవిశేషమును నిర్ణయించుటకు ప్రవర్తించుటయే ఈ విస్తారమునకు ఉద్దేశ్యము.

సోహమిచ్ఛామి– దీని అన్వయము– ఏతత్ చరాచరం జగత్ యతో బభూవ యథాబభూవ యతో భవిష్యతి యథా భవిష్యతి, యత్ర లీనమాసీత్ యథా లీనమాసీత్, యత్ర లయమేష్యతి, యథా లయమేష్యతి, యన్మయంచ

నారాయణకారణత్వోపపాదనం సమాప్తం।

------

శ్రీః

## నిమిత్తోపాదానయోరైక్యసమర్థనమ్

నిమిత్తోపాదానయోస్తు భేదం వదన్తో వేదబాహ్యాః స్యుః;

మమ చ'' ఇత్యాదిశ్లోకముచే "నీవు, నేను, ఇతరదేహులును ఇట్లుమనందరికిని పరమేశ్వరుడైన నారాయణుడే అన్తరాత్మగానున్నాడు'' అని చెప్పియున్నారు. అచ్చట కనబడు "విష్ణురాత్మా'', "ఏతౌ ద్వౌ'' ఇత్యాది శ్లోకములును బ్రహ్మ

ఇతీదం సర్వమపి శ్రోతుమిచ్ఛామి। యన్మయం= దేనితో నిండి స్థితినిపొంది యున్నది? 'దేని వికారము' అనునది అర్థము కాదు, ఎందకనగా- యత అనుదానిచేతనే ఆ ప్రశ్నము చేయబడినది. యన్మయం- ఇది ఆన్తరస్థితియొక్క కారణమును గురించి ప్రశ్నము. చ అనుశబ్దముచే బాహ్యస్థితియొక్క కారణము ప్రశ్నించబడినది.

విష్ణోః సకాశాత్- సంకల్పరూపమైన జ్ఞానముతో నున్న విష్ణువునుండి, కాశ- ప్రకాశము, జ్ఞానము; అనగా సంకల్పరూపజ్ఞానము. దానితోనున్నవాడు 'సకాశ'విష్ణు- ఇది రూఢిగా దేవతావిశేషమును సూచించుచున్నది. వ్యాపించియుండువాడు అను అవయవశక్తిచే, 'యథా బభూవ యథా భవిష్యతి' అని ప్రశ్నించబడిన ప్రకారవిషయమైన ప్రశ్నలకు సమాధానము చెప్పబడు చున్నది. స్థితి సంయమకర్తా- స్థితి, నియమనము- వీటి కారణము. ఇది బాహ్యకారణప్రశ్నకు సమాధానము. 'జగచ్చ య'- జగత్తుకూడ అతడే; అనగా, అతడే జగత్తుకు అన్తర్యామిగా నున్నాడు అని ఇది ఆంతరకారణప్రశ్నకు సమాధానము.

పరఃపరాణామ్- బ్రహ్మాదులకంటె ఉత్కృష్టుడు. పరమాత్మా- అంతటను వ్యాపించియున్నవాడు. ఆత్మసంజ్ఞితః- తాను స్వనిష్ఠుడు, ఇతరములన్నియు ఇతడియందే నిష్ఠములైయున్నవి. ఈ మూడు విశేషణములచేతను ఈ పరమాత్మ దేశకాలవస్తుపరిచ్ఛేదములులేనివాడని చెప్పబడినది. 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ' అనుదానిలోనున్న 'అనన్త'శబ్దమునకు అర్థమిదేగదా!

రూప..- రూపమ్- జాతి,వర్ణ, గుణాది ఇతర కాలపరిచ్ఛిన్నములకంటె వేరైనవి, అపక్షయాది ఆరువిధములైన వికారములులేనివాడు- జాయతే (జన్మ) అస్తి(స్థితి) పరిణమతే(మారుచుండుట) వర్ధతే(పెరుగుట) అపక్షీయతే (తగ్గుట)



"జన్మాద్యస్య యతః"(బ్ర.సూ. 1-1-2), "ప్రకృతిశ్చ ప్రతిజ్ఞాదృష్టాన్తానుప రోధాత్(బ్ర.సూ.1-4-23) ఇత్యాదివేదవిత్ప్రణీతసూత్రవిరోధాత్; "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్ ఏకమేవాద్వితీయమ్'', "తదైక్షత బహుస్యాం ప్రజాయేయ'', "బ్రహ్మవనం బ్రహ్మ స వృక్ష ఆసీద్యతో ద్యావా పృథివీ నిష్టతక్షుః'', "బ్రహ్మాధ్యతిష్ఠద్భువనాని ధారయన్'', సర్వే నిమేషా జజ్ఞిరే విద్యుతః పురుషాదధి'', న తస్యేశే కశ్చన తస్య నామ మహద్యశః'', "నేహ నానాస్తి కిఞ్చన'', 'సర్వస్య వశీ సర్వస్యేశానః'', "పురుష ఏవేదం సర్వం యద్భూతం యచ్చ భవ్యం, ఉ

రుద్రుడు, వీరిరువురును తమకు అంతరాత్మగానుండు నారాయణునిచే చూపబడిన ప్రకారమే జగత్తుయొక్క సృష్టిసంహారములను చేయుచున్నారు' అని చెప్పుచున్నవి

నారాయణుడే జగత్కారణుడను ఉపపాదనము సమాప్తము.

--------

శ్రీః

## నిమిత్త ఉపాదానములకు ఐక్యసమర్థనము

నిమిత్తోపాదానయోస్తు- జగత్తునకు నిమిత్తకారణము, ఉపాదాన కారణము వేరువేరని వాదించువారు వేదవిరుద్ధమైన విషయమును చెప్పుటచే వేదబాహ్యులే యగుదురు. ఎందుకనగా, అట్లు చెప్పుట వేదముయొక్క యథార్థమైన అర్థమును తెలసిన శ్రీవ్యాసులవారిచే రచింపబడిన జన్మాద్యస్య, ప్రతిజ్ఞాదృష్టాన్త..'' ఇత్యాది సూత్రములకును. 'సదేవ సోమ్య..'ఇత్యాది సకలశ్రు

వినశ్యతి(నశించుట) అను ఈ ఆరును వికారములు. సదాస్తీతి కేవలం వక్తుం శక్యతే-ఎల్లపుడునున్నాడు అనిమాత్రము వ్యవహరింపదగినవాడు. ఇంతవరకును కాలాపరిచ్ఛేదము వివరింపబడినది.

సర్వత్ర- ఎల్లెడలను ఇతడు వసించుచున్నాడు, అన్నియు ఇతయందు వసించుచున్నవి. కనుక అతడిని విద్వాంసులువాసుదేవుడు అని వ్యవహరింతురు. ఇది దేశాపరిచ్ఛిన్నత్వమును చెప్పుచున్నది.

అజమ్, అక్షయమ్, అవ్యయమ్-ఎట్టివికారములు లేనివాడు. 'ఇట్లు

తామృతత్వస్యేశానః", "నాన్యః పన్థా అయనాయ విద్యతే" ఇత్యాది సర్వశ్రుతిగణవిరోధాచ్చ। ఇతిహాస పురాణేషు చ సృష్టిప్రళయప్రకరణయోః నారాయణ ఏవ పరతత్త్వమి త్యవగమ్యతే। యథా మహాభారతే,

"కేన సృష్టమిదం సర్వం జగత్స్థావరజంగమమ్।
ప్రళయే చ కమభ్యేతి తన్నో బ్రూహి పితామహ॥"
"ప్రకృతిర్యామయాఖ్యాతా వ్యక్తావ్యక్తస్వరూపిణీ

---

తివాక్యములకును విరోధించును గదా! ఇతిహాసపురాణములలోను జగత్సృష్టి ప్రళయము వీటిని గురించి ప్రస్తావించు స్థలములలో, నారాయణుడొక్కడే పరతత్త్వమనిచెప్పబడియున్నది. మహాభారతమందు "ఓ పితామహా ! సమస్త స్థావరజంగములతోనున్న ఈ జగత్తు అంతయు ఎవరిచేత సృష్టింపబడినది? ఇవియన్నియు ప్రళయమునందు ఎవరిలో పోయి చేరును?" ఇదంతయు నాకు చెప్పవలెను' అని ప్రశ్నను "నారాయణుడు ఒక్కడే జగత్తంతను శరీరముగా గలవాడు, అన్ని వస్తువులకును అతడే ఆత్మ, అతడు నిత్యుడు, మహర్షులు, పితృదేవతలు, దేవతలు, మహాభూతములు ధాతువులు, ఇంకను మిగిలిన జంగమస్థావరరూపములైన వస్తువులు ఈ మొదలైన జగత్తంతయు

---

ఎట్టి వికారములు లేనివాడైనందున అతడు నిత్యుడ'ని అన్వయించుకొనవలెను. ఏకస్వరూపమ్-ఒకే స్వరూపముగలవాడు. అందుచే ఇతడికి సముడుగాని అధికుడుగాని వేరెవరునులేరని భావము. సదానిర్మలమ్- ముక్తజీవులవలెకాక ఎల్లప్పుడును నిర్మలమైన నడవడిక గలవాడు. హేయాభావాచ్చ నిర్మలమ్- బద్ధ జీవులవలెకాక కామస్పర్శమే లేనివాడు.

తదేవ- దీని అన్వయము- వ్యక్తావ్యక్తస్వరూపవత్ పురుషరూపేణ కాలరూపేణ చ స్థితం సర్వమేవైతజ్జగత్ తదేవ. దీనిచే వస్తుపరిచ్ఛేదము లేదు అని చెప్పబడినది. సర్వవస్తుసామానాధికరణమైయుండుటకు కావలసిన యోగ్యతయే వస్త్వపరిచ్ఛేదమని చెప్పుదురు. సకలజగత్తును ఆ బ్రహ్మమేనని సర్వసామానాధికరణ్యతను ఇది చెప్పుచున్నదిగదా!

స సర్వభూతప్రకృతిం- వీటిని ప్రబంధోపసంహారమందు కనబడు వచనములు. సర్వభూతప్రకృతిం-సర్వభూతములకు ప్రకృతి(అనగా మూలభూత



పురుషశ్చాప్యుభావేతౌ లీయేతే పరమాత్మని।
పరమాత్మా చ సర్వేషామాధారః పరమేశ్వరః।
విష్ణునామా స వేదేషు వేదాన్తేషు చ గీయతే।"

ఇతి। సర్వవేదాన్తేషు సర్వైః శబ్దైః పరమకారణతయాఽయమేవ గీయత ఇత్యర్థః। యథా సర్వాసు శ్రుతిషు కేవలపరబ్రహ్మస్వరూపవిశేషప్రతి పాదనాయైవ ప్రవృత్తో నారాయణానువాకః, తథేదం వైష్ణవం పురాణం

"సోహమిచ్ఛామి ధర్మజ్ఞశ్రోతుం త్వత్తో యథా జగత్।
బభూవభూయశ్చ యథా మహాభాగ భవిష్యతి।**(316)**
యన్మయం చ జగత్బ్రహ్మన్ యతశ్చైతచ్చరాచరం।

---

నారాయణునినుండే సృష్టింపబడినవి' అను సమాధానముకూడ కనబడును. అంతేకాక తూర్పు, పడమర,దక్షిణము, ఉత్తరము , ఈదిక్కులలోనున్న సమస్త శిష్టులచేతను 'ధర్మానుష్ఠానములు తత్త్వములు వీటన్నింటిని యథాతథముగా ఎరుగుటకు ఈ పురాణమొక్కటియే సరియైనప్రమాణమ' ని ఎట్టి ఆక్షేపములేక పరిగ్రహింపబడిన శ్రీవిష్ణుపురాణమును, ఆరంభమందు 'జగత్సృష్ట్యాదులకు బ్రహ్మమేకారణమని తెలియుచున్నది, ఆ కారణవస్తువేది?' అనిప్రశ్నించుకొని, దానికి సమాధానముగ బ్రహ్మముయొక్క స్వరూపవిశేషమును వివరించుటకు ఉద్యమించి, 'విష్ణువునుండి ఇవియన్నియు సృష్టింపబడినవి' అని చెప్ప

---

తత్త్వము) అనునది 'ప్రధానమ్' అను అచేతనతత్త్వమునుసూచించుచున్నది. వికారాన్- ఆ ప్రధానముయొక్క వికారములైన మహదాదులు, గుణాన్-సత్త్వరజస్తమోగుణములు. అతీతసర్వావరణః- ఎట్టి జ్ఞానసంకోచము లేనివాడు, అఖిలాత్మా- వానిచేత సమస్తవస్తువులును వ్యాపింపబడినవిగనుక అతడు సమస్తమునకు ఆత్మ. ఇంతవరకు హేయగుణములు లేకపోవుట. ఇక కల్యాణగుణత్వము. సమస్తకల్యాణత్వమ్ గుణో యస్య స సమస్తకల్యాణగుణః। స్వశక్తి-ఆ దివ్యాత్మస్వరూపము సకలమును అనాయాసముగనే ధరించుచున్నది. ఇచ్ఛా..-సంకల్పమాత్రముచేతనే విలక్షణమైన విగ్రహములను ఎత్తగలవాడు. సంసాధిత- అట్లు అవతరించుట జగద్ధితము కొరకే. తేజో....-షాడ్గుణ్యపరి పూర్ణుడు. సకలా... -దోషములు లేనివాడు.కనుక పరాణాం పరః- వ్యష్టిసమష్టి శబ్దములు

లీనమాసీద్యథా యత్ర లయమేష్యతి యత్ర చ" ఇతి పరంబ్రహ్మ కిం? ఇతి ప్రక్రమ్య,

" విష్ణోః సకాశాదుద్భూతం జగత్తత్రైవచ స్థితమ్।
స్థితిసంయమకర్తాఽసౌ జగతోఽస్య జగచ్చ సః॥
పరః పరాణాం పరమఃపరమాత్మాత్మసంజ్ఞితః।
రూపవర్ణాదినిర్దేశవిశేషణవివర్జితః॥
అపక్షయవినాశాభ్యాం పరిణామర్ద్ధిజన్మభిః
వర్జితః శక్యతే వక్తుం యస్సదాస్తీతి కేవలమ్।

చున్నది. అట్లు బ్రహ్మముయొక్కస్వరూపవిశేషమును విశదముగా చెప్పుటయే దాని ఉద్దేశ్యమని అందరును అంగీకరించియున్నారు. చివరనకూడ ఆ పురాణము 'ప్రకృతిర్యా మయాఖ్యాతా' ఇత్యాదిశ్లోకముచే 'ప్రకృతి,

కార్యకారణావస్థలలో నుండు జీవులను వ్యకావ్యక్తశబ్దములు ఆ అవస్థల లోని అచేతనమును సూచించుచున్నవి. ఈశ్వరః- ఇతడే ఈశ్వరుడు. బ్రహ్మమను నది ఇతనికంటె వేరుకాదు. సర్వేశ్వరః-అందరిని నియమించువాడు. సర్వదృక్- సర్వపదార్థముల స్వరూపమును తెలసినవాడు సర్వవేత్తా- వాటి ప్రకారములను తెలసినవాడు.

అస్తదోషం-ప్రకృతివలెకాక వికారరూపమైనదోషములేని, శుద్ధం- బద్ధజీవులవలెకాక కర్మవశ్యత్వదోషములేని, నిర్మలం-ముక్తులవలెకాక కర్మ సంబంధమునకు అర్హమగుటయను దోషములేకను, ఏకరూపం- నిత్యులవలెకాక సాటిలేనివానిగానుండు పరబ్రహ్మము, యేనసంజ్ఞాయతే- ఏది శాస్త్రజ్ఞానముచే తెలియుచున్నదో, యేన అధిగమ్యతే-ఏది పరభక్తిరూపదశనుపొందిన జ్ఞానముచే అనుభవింపబడుచున్నదో, తదేవ జ్ఞానమ్-అదియే ఉత్కృష్టమైన జ్ఞానము, అతోన్యత్ అజ్ఞానమేవ- ఇతరములన్నియు జ్ఞానములు కావు.

పరబ్రహ్మ-సాధారణప్రశ్నతో ఇట్లు విశేషవిషయముగా సమాధానము చెప్పబడుటచే ఈ పురాణము పరబ్రహ్మముయొక్క స్వరూపవిశేషమును నిర్ణయించుటకే ప్రవృత్తమని విశదముగా తెలియుచున్నది.

సృష్టిస్థిత్యన్తకరణీం- జనార్దనుడు ఒక్కడే బ్రహ్మవిష్ణురుద్రులను పేర్లను పొందుచున్నాడని తాత్పర్యము. ఆ మూడుమూర్తులును సమమేనని చెప్పరాదు.ఆ



సర్వత్రాసౌ సమస్తం చ వసత్యత్రేతి వై యతః।
తతః స వాసుదేవేతి విద్వద్భిఃపరిపఠ్యతే॥(317)
తద్బ్రహ్మపరమం నిత్యమజమక్షయమవ్యయమ్।
ఏకస్వరూపం చ సదా హేయాభావాచ్చ నిర్మలమ్॥
తదేవ సర్వమేవైతద్వ్యక్తావ్యక్తస్వరూపవత్।
తథా సురుషరూపేణ కాలరూపేణ చ స్థితమ్॥
స సర్వభూత ప్రకృతిం వికారాన్గుణాదిదోషాంశ్చ మునే వ్యతీతః।
అతీతసర్వావరణోఽఖిలాత్మా తేనాస్తృతం యద్భువనాన్తరాళే॥
సమస్తకల్యాణగుణాత్మకోఽసౌ స్వశక్తిలేశాద్ధృతభూతవర్గః।

పురుషులతో నున్న ప్రపంచమునకు పరమాత్మయే పరమకారణమని చెప్పి, 'పరమాత్మ' ఇత్యాదిచే ' ఆ పరమాత్మ నారాయణుడే' అని వివరించుచున్నది. ఈశ్లోకముల భావమేమనగా- అన్ని వేదములలోను అన్ని వేదాంతములలోను

మూడుమూర్తులకును జనార్దనుడే అంతరాత్మ అనియేతాత్పర్యము. కృత్స ప్రపంచ తాదాత్మ్యమ్- 'తాదాత్మ్యం'అనగా అతడిని ఆత్మగా గలిగియుండుట' అనియర్థము. కనుక 'ప్రపంచమంతయు అతనిని ఆత్మగాగలది' అనునది దీనియర్థము. కాని విష్ణువునకును జనార్దనుడనువాడు అంతరాత్మగదా! వారిరువురును వేరువేరా? అన్నచో 'అట్లుగాదు, జనార్దనుడే విష్ణువు, రెండును పర్యాయశబ్దములు' అని దానికి సమాధానము. ఇది ఈ క్రింది 'స్రష్టా' ఇత్యాది శ్లోకములో ప్రయోగించ బడిన 'విష్ణుః' అను శబ్దముచే తెలియు పూర్వశ్లోకములో 'జనార్దనుడు ఇట్టి నామములను పొందుచున్నాడు' అనియు, తరువాతి శ్లోకములో 'బ్రహ్మగా నుండి సృష్టించుచు, రుద్రునిగానుండి సంహరించుచున్నాడ'నియు చెప్పుట ఈ రెండు శబ్దముల పర్యాయత్వమును చెప్పుచున్నవిగదా!

స్రష్టా- ఈ శ్లోకమునకు అన్వయము- విష్ణుః స్రష్టా సన్ ఆత్మానం(సృజ్యం) సృజతి; విష్ణుః(పాలకః సన్)ఆత్మానం పాల్యం భాతి; విష్ణుః సంహర్తా సన్ ఆత్మానం సంహార్యం సంహరతి। ఇదియే ఇచ్చట వివక్షితమని తరువాత చెప్పబడు 'సృష్టించు బ్రహ్మ, సృష్టింపబడు వస్తువు, సంహరించు రుద్రుడు, సంహరింపబడు వస్తువు, ఇవన్నియు విష్ణువే' అని ఒకే వాక్యమందు చెప్పబడియుండుటచే విష్ణువుగా నుండు

ఇచ్ఛాగృహీతాభిమతోరుదేహః సంసాధితాశేషజగద్ధితో౽సౌ॥
తేజో బలైశ్వర్యమహావబోధస్వవీర్యశక్త్యాదిగుణైకరాశిః। పరః
పరాణాం సకలా న యత్ర క్లేశాదయః సన్తి పరావరేశే।
స ఈశ్వరో వ్యష్టిసమష్టిరూపో౽వ్యక్తస్వరూపః ప్రకటస్వరూపః।
సర్వేశ్వరః సర్వదృక్ సర్వవేత్తా సమస్తశక్తిః పరమేశ్వరాఖ్యః

కనబడు అన్ని శబ్దములచేతను ఈ నారాయణుడే జగత్తునకు పరమకారణమని చెప్పబడుచున్నాడనియే. అన్నిశ్రుతులయందును నారాయణానువాకము పరబ్రహ్మస్వరూపవిశేషము ఎట్టిది' అనుదానినే వివరించుటకు ప్రవృత్తమైనట్లే

అంశమందు (అనగా విష్ణువును అంతరాత్మగా గలిగి అందుచే వాని విభూతులుగనుండు అంశమందు) వీరిలో ఎట్టి విశేషమును లేదు. సృష్టింపబడు వస్తువులవలె సృష్టించు బ్రహ్మయు విష్ణువుయొక్క విభూతిలోనివాడే అని స్పష్టము. 'విష్ణువును, బ్రహ్మరుద్రులవలె విభూతిలో ఒకడేనా?' అను శంకపూర్వమే పరిహరించబడెను.

పృథివ్యాపః- పంచభూతములు సకలేంద్రియములు జీవాత్మ ఇవి యన్నిటితోనున్న ఈ జగత్తు ఆ విష్ణువే. ఎందుకనగా- అవ్యయునిగా ఉన్నను, సర్వభూతములకును ఆత్మ, విశ్వమే తన రూపముగాల విశ్వరూపుడు. ఇచ్చట విశ్వరూపః అనుపదములోనున్న రూపశబ్దమునకు శరీరమని యర్థము. 'హరేస్తనుః' అనునది దీనికి ప్రమాణముగా చెప్పబడును.

సర్గాదికమ్- తతః-ఈవిధముగా అతడు విశ్వరూపునిగా నుండుటచేత, భూతస్థం సర్గాదికమ్-సర్వప్రాణులయందును కనబడుసృష్ట్యాదివ్యాపారములు, అస్యైవ ఉపకారకమ్- పరమాత్మయొక్క లీలారసమునకు నిష్పాదకములగుటచే అతనికి శేషభూతములే.

స ఏవ సృజ్యః- సృష్టింపబడు వస్తువును అతడే, సృష్టించువాడును అతడే, రక్షింపబడు వస్తువును అతడే, రక్షించువాడును అతడే, (సంహరింపబడు వస్తువును అతడే), సంహరించువాడును అతడే, ఇచ్చట చెప్పబడిన సామానాధికరణ్యము ప్రపంచము బ్రహ్మములకు మధ్యనున్న శరీరశరీరిభావమును నిబంధనముగా గలది.



సంజ్ఞాయతే యేన తదస్తరోక్షం శుద్ధం పరం నిర్మలమేకరూపమ్।
సందృశ్యతే వాప్యధిగమ్యతే వా తద్‌జ్ఞానమజ్ఞానమతో౽న్యదుక్తమ్।"
ఇతి పరబ్రహ్మస్వరూప విశేషనిర్ణయాయైవ ప్రవృత్తమ్। అన్యాని సర్వాణి పురాణాన్యప్యేతదవిరోధేన నేయాని। తేషామన్యపరత్వం చ తత్తదారంభ ప్రకారై రవగమ్యతే। సర్వాత్మనావిరుద్ధాంశస్తామసత్వాదనాదరణీయః॥

పురాణములలో ఈ వైష్ణవపురాణము కేవలపరతత్త్వప్రతిపాదనమునే ఉద్దేశ్యముగా గలది. ఈ గ్రంథము, మొదట 'సోహమిచ్ఛామి ఇత్యాది శ్లోకములచే 'చరాచరములతోనున్న ఈ జగత్తు దేనినుండి ఉద్భవించినది?, ఎట్లుఉత్పన్న

బ్రహ్మాద్యవస్థాభిః- బ్రహ్మత్వాద్యవస్థాభిః-బ్రహ్మత్వము, రుద్రత్వము, అనునవి విష్ణువుయొక్క అవస్థాభేదములే. ఈ అవస్థయొక్క యోగము, తనశరీరమైన చేతనాచేతనవస్తువులద్వారా కలుగుచున్నదని 'అశేషమూర్తిః' అనుటచే తెలియుచున్నది. వరదః- ఇష్టములను ఇచ్చువాడు కనుక అతడే ఉపాయము. వరేణ్యః- ఉపాసింపతగినవాడు; కనుక ఉపేయుడు; వరిష్ఠః- అందరికంటెను ఉత్కృష్టుడు; కనుక ఉపాసనమునకు అపేక్షితములైన గుణములు గలవాడు.

ఆత్మశరీరయోశ్చ- శరీరగతమైన దోషములు ఆత్మకులేకుండ, ఆత్మగతమైన గుణములు శరీరమునకు లేకపోవుటయు అందరును అంగీకరించినదే.

పూర్వోక్తః- దీనికి ముందర "బ్రహ్మవిష్ణురుద్రేంద్రాస్తే సర్వే సంప్రసూయన్తే" అను వాక్యముయొక్క అర్థమును ఉపపాదనము చేయునపుడు ఈ విషయము వివరింపబడినది. **(294-308వ పుటలు చూడుడు)**

తదేతత్- ఈ శ్రీవిష్ణుపురాణమందును ఈ విషయము స్పష్టముగా చెప్పబడినదని వివరింపబడుచున్నది. "హిరణ్యగర్భో భగవాన్ వసవోథ ప్రజాపతిః" అని ఆరంభించి "అశుద్ధాస్తేసమస్తాస్తు దేవాద్యాః కర్మయోనయః" అని చివరనున్న వాక్యములచే పరమపురుషుని స్వేచ్ఛావతారముకూడ శ్రీవిష్ణుపురాణములో స్పష్టముగా చెప్పబడియున్నది.

అస్య దేవాదిరూపేణ- భగవానుడు అవతరించునపుడు అతడు స్వీకరించు విగ్రహము అప్రాకృతవిగ్రహమేననుటకు ప్రమాణముగ మహాభారత వాక్యమును చెప్పబడుచున్నది

న భూతసంఘసంస్థానః-ప్రకృతివికారమైన జగత్తులోని భూతముల

నన్వస్మిన్నపి

“ సృష్టిస్థిత్యన్తకరణీం బ్రహ్మవిష్ణుశివాత్మికాం।
స సంజ్ఞాం యాతి భగవానేక ఏవ జనార్దనః॥”

ఇతి త్రిమూర్తిసామ్యం ప్రతీయత ఇతి చేన్నైతదేవమ్। ఏక ఏవ జనార్దన ఇతి జనార్దనస్యైవ బ్రహ్మవిష్ణుశివాదికృత్స్నప్రపంచతాదాత్మ్యమస్మిన్ ప్రకరణే విధీయతే।

---

మైనది? దేనినుండి ఉత్పత్తిని పొందబోవును? దాని ప్రకారమెట్టిది? దీని ఆన్తర స్థితికి కారణమేమి? దీనిబాహ్యస్థితికి కారణమేది ఇంతకంటె ముందర లయమునకు కర్త ఎవరు? ఇకపై దీని లయమునకు కర్త ఎవరు?' అని పరబ్రహ్మమునుగురించి సామాన్యమైన కొన్ని ప్రశ్నలు వేసి పిదప 'విష్ణోః సకాశాత్'ఇత్యాదివాక్యములచేత ఆ ప్రశ్నలకు సమాధానముగా పరబ్రహ్మ స్వరూపవిశేషమును నిర్ణయించుటకై ప్రవర్తించుచున్నవిగదా! ఇట్లు ఈగ్రంథము అనన్యపరముగా దీనిని నిర్ణయించుటకే ప్రవర్తించుచుండుట చేత అన్యపరములైన ఇతరపురాణములన్నిటిని దీనికి అనుగుణముగనే

---

చేరిక వలన ఏర్పడినది కాదు భగవానుని విగ్రహము. సంస్థానము అనగా ఏర్పాటు అని అర్థము.

అజాయమానో బహుధా విజాయతే- ఈ శ్రుతివాక్యమునకు అర్థము మూలగ్రంథములలో వివరింపబడియున్నది.“కర్మవశ్యానామ్” అని మొదలు, శుభేతరజన్మాకుర్వన్నపి..” అన్నంతవరకును “అజాయమానః”అనుపదమునకు భావమును, “స్వేచ్ఛయా....జాయతే” అనుటచే “బహుధా విజాయతే” అనుదాని భావమును, వివరింపబడియున్నవి. ఇచ్చట చెప్పబడిన విషయము- 'బ్రహ్మాదులు జన్మించుటకు కారణము జన్మాన్తరకర్మము. ఆ జన్మయొక్క ఫలము ఆ కర్మాను భవము. ఆ జన్మములో వచ్చు దేహము ప్రాకృతమైనది. పరమపురుషుడు అవతరించుటకు కారణము అతని ఇచ్ఛయే. అట్లు అవతరించుటయొక్క ఫలము జగదుపకారము, ఆతడు గ్రహించు దేహము అప్రాకృతమైన దేహము.' అనియే.

తస్య ధీరాః పరిజానన్తి యోనిమ్.- ఈ వాక్యమందలి 'యోని'అను పదమునకు జన్మము అని అర్థమనునది 'బహుధా యోనిం- బహువిధ జన్మ'



“ స్రష్టా సృజతి చాత్మానం విష్ణుః పాల్యం చ పాతి చ।
ఉపసంహ్రియతే చాన్తే సంహర్తా చ స్వయం ప్రభుః॥”

ఇతి స్రష్టృత్వేనావస్థితం బ్రహ్మాణం సృజ్యం చ, సంహర్తారం, సంహార్యం చ యుగపన్నిర్దిశ్య సర్వస్య విష్ణుతాదాత్మ్యోపదేశాత్। సృజ్యసంహార్యభూతా ద్వస్తునః స్రష్టృసంహర్త్రోః జనార్దనవిభూతిత్వే న విశేషో దృశ్యతే। జనార్దన విష్ణుశబ్దయోః పర్యాయత్వేన 'బ్రహ్మవిష్ణుశివాత్మికామ్'ఇతి విభూతిమత ఏవ స్వేచ్ఛయా లీలార్థం విభూత్యన్తర్భావ ఉచ్యతే। యథేదమనన్తరమే వోచ్యతే।

“ పృథివ్యాపస్తథా తేజో వాయురాకాశమేవ చ।

---

వ్యాఖ్యానము చేయవలెనని ఇతరపురాణములు అట్లు అన్యపరములని వాటి ఆరంభప్రకారాదులనుండి తెలియును. ఈ పురాణములలో ఏది అత్యన్తవిరుద్ధ ముగానున్నదో అదియంతయు రజస్తమోమూలమని అనాదరింపదగినదే.

నన్వస్మిన్నపి- ఈ విష్ణుపురాణములోనే 'జనార్దనుడు అను భగవానుడే సృష్టికర్తయైన బ్రహ్మ అనుపేరును, స్థితికర్తయైన విష్ణునామమును, సంహారకర్తయైన రుద్రనామమును పొందుచున్నాడ'ని త్రిమూర్తి సామ్యము చెప్పబడియున్నదికదా? అందుచే విష్ణువునకే ఎట్లు పరత్వము చెప్పవచ్చును? అను ఆక్షేపము నిలువదు. ఎందుకనగా ఈశ్లోకమందు బ్రహ్మ, విష్ణు, రుద్రాది సకలప్రపంచమునకు జనార్దనుడొక్కని తాదాత్మ్యమే చెప్పబడుచున్నది. సకలప్రపంచమును జనార్దనుడొక్కనినే ఆత్మగాగలదనునదే భావము. అట్లు తాదాత్మ్యము చెప్పవలెననుట ఈ ప్రకరణమందు అపేక్షితమే. ఏలననగా, 'జగచ్చ సః' (జగత్తంతయు అతడే) అని వెనుకచెప్పబడినదిగదా! పూర్వము

---

అను వ్యాఖ్యానమందు చూడవచ్చును. 'ధీరాః'అనుదానికి 'ధైర్యగుణముగలవారు' అని అర్థముకాదు.'ధియమీరయన్తీతి ధీరాః' అను వ్యుత్పత్తి చెప్పి 'బుద్ధిమంతులలో శ్రేష్ఠులు' అని అర్థమునుచెప్పవలెనని 'ధీమతామగ్రేసరాః' అనుదానిలో చూడ వచ్చును. ఈ అర్థమును “ధీరస్తత్ర న ముహ్యతి”(2-13) అను భగవద్గీతావాక్య మందును చూచెదము.

తదేతత్- ఒకసారి “ఇట్లు జగత్తంతటికిని నిమిత్త, ఉపాదానకారణములై

సర్వేంద్రియాన్తఃకరణం పురుషాఖ్యం హి యజ్జగత్॥
స ఏవ సర్వభూతాత్మా విశ్వరూపో యతో௨వ్యయః।
సర్గాదికం తతోస్యైవ భూతస్థముపకారకమ్॥

స ఏవ సృజ్యః స చ సర్గకర్తా స ఏవ పాత్యత్తి చ పాల్యతే చ। బ్రహ్మాద్యవస్థాభిరశేషమూర్తిం హేయమిశ్రప్రపంచతాదాత్మ్యం నిరవద్యస్య నిర్వికారస్య సమస్తకల్యాణగుణాత్మకస్య బ్రహ్మణః కథముపపద్యత ఇత్యాశంక్య, ‘ స ఏవ సర్వభూతాత్మా విశ్వరూపోయతో௨వ్యయః’

---

సంగ్రహముగా చెప్పబడినదానిని ‘స్రష్టా”ఇత్యాదిశ్లోకముచే వివరించుచున్నారు. ఈ శ్లోకమందు సృష్టించు బ్రహ్మను, సృష్టింపబడు వస్తువులను, సంహరించు రుద్రుని, సంహరింపబడు వస్తువులను, చేరినవారివలె చెప్పి వాటన్నిటికిని విష్ణుతాదాత్మ్యము ఉపదేశింపబడినందున ‘సృష్టింపబడు, సంహరింపబడు వస్తువులు ఎట్లు విష్ణువుయొక్క విభూతులో అట్లే సృష్టించు బ్రహ్మ, సంహరించు రుద్రుడును విష్ణువుయొక్క విభూతులే’అని వ్యక్తమగుచున్నది. విష్ణువుయొక్క విభూతియను స్వభావముచేత ఈ ఇద్దరికిని తేడా లేదని భావము. ఈవిధముగా సకలప్రపంచమును తన విభూతిగనే గలవిష్ణువే తన

---

యుండు పరమపురుషునికంటె వేరైన పరతరమైన ప్రాప్యవస్తువొకటి యుండునా యని ఆశంకించి, అట్టిశంకను సూత్రకారులే తొలగించిరని ఉపపాదింపబడు చున్నది. “జన్మాద్యస్యయతః” అను సూత్రమును, “ప్రకృతిశ్చ” ఇత్యాదిసూత్రమును ఇదివరలోనే వివరించియున్నాము. (...వ పుట చూడుడు). ఇతరసూత్రముల అర్థము సంగ్రహముగా వ్రాయబడుచున్నది. **(326).**

పరమతః-ఈ సూత్రమునకర్థము-‘సేతువ్యపదేశము ఉన్మానవ్యపదేశము సంబన్ధవ్యపదేశము భేదవ్యపదేశము ఇట్టి వ్యపదేశములు పరమపురుషుని సూచించి శ్రుతిలో చేయబడుటచే ఈ పరమపురుషునికంటె పరమైన వేరొక వస్తువు ఉన్నదని చెప్పుచున్నది అనియే. ఇది పూర్వపక్షసూత్రము. “అథ య ఆత్మా స సేతుః” (ఈ ఆత్మ అను వస్తువు సేతువు) అని శ్రుతివాక్యము పరమాత్మకు సేతువ్యపదేశమును చేయుచున్నది. సేతు అనగా ఆనకట్ట అని అర్థముగనుక



ఇతి స్వయమేవోపపాదయతి। స ఏవ సర్వేశ్వరేశ్వరః పరబ్రహ్మభూతో విష్ణురేవ సర్వం జగదితి ప్రతిజ్ఞాయ ‘సర్వభూతాత్మా విశ్వరూపో యతో௨వ్యయః’ ఇతి హేతురుక్తః, యతో௨వ్యయోపి సర్వభూతానామయమాత్మా విశ్వరూప ఇత్యర్థః। వక్ష్యతి చ ‘తత్సర్వం వై హరేస్తనుః’ ఇతి। ఏతదుక్తం భవతి, అస్యాప్యస్యయస్యాపిపరస్య

---

సంకల్పమాత్రముచేతనే లీలార్థమై విష్ణువుగా అవతరించినందున ‘బ్రహ్మవిష్ణు శివాత్మికామ్’ అని విష్ణువునకు తనవిభూతిలో అంతర్భాగముగా చెప్పబడు చున్నది. జనార్దనుడు విష్ణువు ఇవి రెండును పర్యాయశబ్దములుగదా! ఈవిధముగా అంతయు పరబ్రహ్మయొక్క విభూతి అని తరువాతవచ్చు పృథివ్యాపః ఇత్యాదిశ్లోకములచేతచెప్పబడుచున్నది. ఈశ్లోకములలో ‘బ్రహ్మమో నిర్దుష్టమైనది, నిర్వికారము, సకలకల్యాణగుణాత్మకము; ప్రపంచము హేయగుణమిశ్రితము, ఈ రెంటికిని సామానాధికరణ్యముచే నిర్దేశించపడు తాదాత్మ్యము ఎట్లు ఉపపన్నమగును?’ అని శంకించుకొని పురాణకర్తయే

---

సేతువుద్వారా మనము ఆవలిఒడ్డుకు వెళ్ళుటవలె, ఈ పరమాత్మ వలన వేరొక ప్రాప్యమైన మరియొకవస్తువును పొందవలెననియే ఈ శ్రుతి వాక్యమునకు తాత్పర్యమని పూర్వపక్షివాదము. ఇట్లే ఇతరహేతువులను దర్శించవలెను.

సామాన్యాత్తు- ఇట్లు చెప్పుటయుక్తము కాదు. ఎందుకనగా, బ్రహ్మము నందు వ్యపదేశించబడిన సేతువను శబ్దమునకు ‘వేరొకచోటుకు తీసుకొనిపోయి రక్షించు వంతెన’ అని అర్థముకాదు. లోకమునందు ఒక్కొక్క వస్తుస్వభావము వేరొకవస్తుస్వభావముతో కలయకుండ నియమించునది అనియే అర్థము అని ఆ శ్రుతివాక్యోత్తరార్థముచే వివరింపబడినదిగదా! “అథ య ఆత్మా స సేతుర్విధృతి రేషాం లోకానామసంభేదాయ” అనిగదా పూర్ణవాక్యము.

బుద్ధ్యర్థః పాదవత్- పూర్వపక్షసూత్రమందు ‘ఉన్మానవ్యపదేశమ్’ అని చెప్పబడిన హేతువునకు ఈ సూత్రము సమాధానము. పూర్వపక్షియొక్క వాదము- “చతుష్పాత్బ్రహ్మ”(బ్రహ్మమునకు నాలుగుపాదములు గలవు) అని శ్రుతి చెప్పు చున్నది గనుక, బ్రహ్మము అవచ్ఛేదముగలది అని తేలును. ఇట్లు ఉన్మితమైన ఒక వస్తువు సేతువుగా వ్యపదేశింపబడినచో, అనుమితమైన(అవచ్ఛేదములేనిది)

**బ్రహ్మణో విష్ణోః విశ్వశరీరతయా తాదాత్మ్యమవిరుద్ధమితి। ఆత్మశరీరయోశ్చ స్వభావా వ్యవస్థితా ఏవ। ఏవంభూతస్య సర్వేశ్వరస్య విష్ణోః ప్రపంచాన్తర్భూతనియామ్యకోపి నివిష్ట బ్రహ్మాదిదేవతిర్యఙ్మనుష్యేషు తత్తత్సమాశ్రయణీయత్వాయ స్వేచ్ఛావతారః పూర్వోక్తః। తదేతద్బ్రహ్మాదీనాం కర్మవశ్యత్వం భగవతః పరబ్రహ్మభూతస్య వాసుదేవస్య నిఖిలజగదుపకారాయ స్వేచ్ఛయా స్వేనైవ రూపేణ దేవాదిష్వవతార ఇతి షష్ఠేఽంశే శుభాశ్రయప్రకరణే సువ్యక్తముక్తమ్। అస్య**

---

'స ఏవ సర్వభూతాత్మా విశ్వరూపో యతోఽవ్యయః' అని ఉపపాదించుచున్నారు. మొదటిశ్లోకమందు 'సర్వేశ్వరేశ్వరునిగను పరబ్రహ్మముగను ఉండు విష్ణువే సకలమైన జగత్తు' అని చేయబడిన ప్రతిజ్ఞకు ఇందు హేతువు చెప్పబడినది. 'అతడు వికారములేనివాడుగనున్నను సర్వభూతములకు అతడాత్మగదా! ప్రపంచమంతయు అతడి శరీరముగదా!" అనునది ఈ వాక్యముయొక్క అర్థము. 'తత్సర్వం వై హరేస్తనుః' (అదంతయు విష్ణువుయొక్క శరీరము) అని పైన చెప్పబోవుచున్నారు. ఇంతవరకు చెప్పబడినదాని భావము ఏమనగా- పరబ్రహ్మమైన విష్ణువు నిర్వికారుడైనను

---

**మరియొక వస్తువు ఉన్నదని దీనివలన తెలియుచున్నది గదా! అనియే. దీనికి సమాధానము- బుద్ధ్యర్థః- ఉపాసనకొరకు ఇట్లు ఉన్మానవ్యపదేశము చేయుట ఉపాసకుల ఉపాసనముకొరకే, పాదవత్- 'వాక్పాదః- ప్రాణః పాదః'ఇత్యాదియైన వాక్యముకొరకు చెయ్యబడిన ముద్గవాల్ వ్యపదేశమువలె.**

**స్థాన విశేషార్థప్రకాశాదివత్- బ్రహ్మము స్వయము అనవచ్ఛిన్నమైనను ఒక స్థానవిశేషముతోసంబంధముచే అవచ్ఛేదింపబడి అనుసన్ధానముచేయబడుట యుక్తమే, అంతటను వ్యాపించు ప్రకాశము ఆకాశాదులను గవాక్షఘటాది స్థానవిశేషముల సంబంధముచే మనము దానిని అవచ్ఛేదించి అనుసంధానము చేయుచున్నాముగదా!**

**ఉపపత్తేశ్చ- పూర్వపక్షసూత్రమందు 'సంబంధవ్యపదేశమ'ని చెప్పబడిన హేతువునకు ఈసూత్రము సమాధానము. శ్రుతిలో వేరొకచోట "అమృతస్యైష సేతుః"(ఈ ఆత్మ అమృతమునకు ప్రాపకము) అని ఆత్మ ప్రాపకముగను వేరొక**



**దేవాదిరూపేణావతారేష్వపి న ప్రాకృతో దేహితి మహాభారతే "న భూత సంఘసంస్థానో దేహోఽస్య పరమాత్మనః"ఇతి ప్రతిపాదితః। శ్రుతిశ్చ "అజాయమానో బహుధా విజాయతే", తస్య ధీరాః పరిజానన్తి యోనిమ్" ఇతి। కర్మవశ్యానాం బ్రహ్మాదీనామనిచ్ఛతామపితత్తత్కర్మానుగుణప్రకృతి పరిణామరూపభూతసంఘసంస్థానవిశేషదేవాదిశరీరప్రవేశరూపం జన్మావర్జనీయమ్; అయం తు సర్వేశ్వరః సత్యసంకల్పో భగవానేవంభూత**

---

ప్రపంచమందలి వస్తువులను తనకు శరీరముగాగలిగియుండుటచే, ఆ వస్తువులకు అతని తాదాత్మ్యతను చెప్పుట విరుద్ధము కాదనియే ఆత్మయొక్క స్వరూపమును శరీరస్వభావమును వేరువేరుకాదుగదా!

ఇట్టి సర్వేశ్వరుడైన విష్ణువు తనచే సృష్టింపబడిన ప్రపంచమునందలి తనచే నియామ్యులైన దేవతిర్యఙ్మనుష్యులలోవారు తనను సులభముగా ఆశ్రయించుటకు, తనసంకల్పముచేతనే అవతరించుననను విషయము పూర్వమే ఉపపాదింపబడెను. శ్రీవిష్ణుపురాణమను ఈ ప్రబంధములో, ఆరవ

---

**ప్రాప్యముగను చెప్పబడియుండుటచే ఈ ప్రాప్యప్రాపకసంబంధవ్యపదేశము వేరొకదానిని ఉన్నదని చూపుట లేదా అని పూర్వపక్షి వాదము. ప్రాప్యము, ప్రాపకము వేరువేరుగా ఉండవలెనను నిర్బంధమెక్కడనున్నది? అవి రెండును ఒకటిగనే ఉండుట ఉపపన్నమేనని సమాధానము.**

**తథాన్యప్రతిషేధాత్- ఇది 'భేదవ్యపదేశమ్' అను హేతువునకు సమాధానము. "తతో యదుత్తరతరమ్", "అక్షరాత్పరతః పరః" ఇత్యాదివాక్యములలో బ్రహ్మముకంటె వేరైనదని భేదవ్యపదేశము చేయబడి, 'పరమైన బ్రహ్మముకంటెను వేరైనది ఉత్కృష్టమైనది అయన మరియొకవస్తువున్నదని చెప్పబడినదిగదా! అని ఆక్షేపము. ఇది యుక్తముకానేరదు, ఎందుకనగా- అచ్చటనే 'యస్మాత్పరం నాపరమస్తి" ఇత్యాదివాక్యములచే 'అట్టిఉత్కృష్టవస్తువు వేరొకటి లేదు' అని ప్రతిషేధించబడుటచే ఈ వాక్యముల అర్థమును ...వపుటయందు గమనీయము.**

**అనేన- అంతేకాక, ఈ బ్రహ్మము సమస్తమును వ్యాపించియున్నదని "తేనేదం పూర్ణం పురుషేణ సర్వమ్" ఇత్యాదిగా వ్యాప్తిని సూచించు శబ్దములవలన తెలియుచున్నదిగదా! ఇట్లు బ్రహ్మము దానికంటె వేరైన సమస్తమును వ్యాపించియున్నదని, ఆ బ్రహ్మముకంటె ఉత్కృష్టవస్తువు మరేదియు లేదనియు**

శుభేతరజన్మాఽకుర్వన్నపి స్వేచ్ఛయా స్వేనైవ నిరతిశయకల్యాణరూపేణ దేవాదిషు జగదుపకారాయ బహుధా జాయతే; తస్యైతస్య శుభేతరజన్మ అకుర్వతోఽపిస్వకల్యాణగుణానన్త్యేన బహుధా యోనిం బహువిధజన్మ ధీరాః ధీమతామగ్రేసరా జానన్తిత్యర్థః।

తదేతన్నిఖిలజగన్నిమిత్తోపాదానభూతాత్, 'జన్మాద్యస్య యతః', 'ప్రకృతిశ్చ ప్రతిజ్ఞాదృష్టాన్తానుపరోధాత్' ఇత్యాది సూత్రైఃప్రతివాదితాత్ పరస్మాద్బ్రహ్మణః పరమపురుషాదన్యస్య కస్యచిత్ పరతరత్వం 'పరమతః

---

అంశమందు శుభాశ్రయప్రకరణమున బ్రహ్మాదులందరును కర్మకు వశపడిన వారనియు, పరబ్రహ్మమైన భగవానుడు వాసుదేవుడే అన్నచో తన సంకల్ప మాత్రముచే తనస్వరూపముతోడనే దేవతిర్యఙ్మనుష్యులలో అవతరించెనని వ్యక్తముగా చెప్పబడియున్నది. ఈ భగవానుడు, దేవాదులలో ఒకనిగా అవతరించుటలో, అతడి దేహము అప్రాకృతముగనే ఉన్నదను విషయము మహాభారతమందు "న భూతసంఘసంస్థానః"ఇత్యాదిశ్లోకమందు ప్రతిపాదింప బడినది. శ్రుతియు, "అజాయమానో బహ/ధా విజాయతే" అనియు, "తస్య ధీరాః పరిజానన్తి యోనిమ్" అనియు చెప్పుచున్నది. ఈవాక్యముల అర్థమే మనగా- "కర్మవశ్యులైయుండు బ్రహ్మాదులకు తమతమకర్మలకు తగిన ప్రకృతి పరిణామముచే కలుగు పంచభూతముల కలయికయగు శరీరములలో ప్రవేశింపచేయుట అను జన్మ, తాము దానిని ఎంతవద్దనుకున్నను, తమచే

---

స్పష్టమైనది గదా!

మానవే చ శాస్త్రే- ఇంతవరకును చతుర్ముఖబ్రహ్మ జగత్కారణవస్తువు కానూరదని, వేదవాక్యములతో నిరూపించబడినది. ఇకపై అదేవిషయము మను స్మృతితో నిరూపించబడుచున్నది.

ప్రాదురాసీత్తమోనుదః- సత్త్వరజస్తమస్సులు మూడును సమముగా నుండుకాలమున ప్రధానమను తత్త్వము తమస్ అని చెప్పబడును. అప్పుడు దానిని, అనిరుద్ధునిచే అధిష్ఠితమని చెప్పుదురు. అట్లు అనిరుద్ధుడని చెప్పబడు అధిష్ఠాత అప్పుడు ఆవిర్భవించెనని ఈవాక్యమునకు అర్థము. అపుడు చతుర్ముఖ బ్రహ్మ లేడుగనుకా బ్రహ్మను జగత్కారణవస్తువని చెప్పుట సరికాదని చూపుటకు



సేతూన్మానసంబంధభేదవ్యపదేశేభ్యః' (బ్ర.సూ.3-2-30) ఇత్యాశంక్య, సామాన్యాత్తు(బ్ర.సూ.3-2-31),బుద్ధ్యర్థః పాదవత్(బ్ర.సూ.3-2-32) 'స్థానవిశేషాత్ ప్రకాశాదివత్(బ్ర.సూ.3-2-33), ఉపపత్తేశ్చ(బ్ర.సూ.

---

ఈ వాక్యము చెప్పబడినది. తమోనుదః- తమస్సు అని చెప్పబడు ప్రధానమను తత్త్వమును నియమించువాడు.

సిసృక్షుర్వివిధాః ప్రజాః- పలువిధములైన ప్రజలను సృష్టించగోరి. బ్రహ్మ ఇక సృష్టింపబడు ప్రజలలోనొకడగుటచే వారికి ఈ సృష్టించు కోరిక చెప్పనేరదు.

అప ఏవ- ఈ వాక్యమును, దీనితరువాతచెప్పబడు తస్మిన్ జజ్ఞే ఇత్యాది వాక్యమును అండమునుండి పుట్టబోవు బ్రహ్మ, అండసృష్టికి కారణముకానేరదని సూచింపబడుచున్నది.

అయనం తస్య- దీని అర్థము- 'అట్లు సృష్టింపబడిన జలము, ఆ సృష్టి కర్తకు స్థానముగానున్నది. కనుక అతడికి "నారాయణుడ"ని పేర'నియే. ఈశ్లోకము గూడ ఆ ప్రకరణమునందే కనబడుచున్నదని గమనీయము. 'నారాయణ' శబ్దమునకు నిర్వచనము- నారాః అయనం యస్య సః-ఎవనికి జలము స్థానమో.

తథాచ వైష్ణవే పురాణే- వెనుక చెప్పబడిన మనుస్మృతి శ్లోకములకు వెనుకసూచింపబడినట్లు అర్థము చెప్పుటయే సరియైనదని చూపుటకు ఈ విష్ణుపురాణఘట్టము ఉట్టంకించబడినది.

భావనాత్రయాన్వయాత్- 'మూడుభావనలలో ఏదోఒకదానిలో అన్వయించియుండునది జగత్తునకు పరమకారణముగనుండుటకు విరుద్ధము' అని శ్రీవిష్ణుపురాణమునుండి తెలియుచున్నది. "భావన" అను పదమునకు అనుష్ఠింపబడవలసిన విషయమునకు కావలసినదియు, మనస్సుచే చేయబడు ప్రయత్నము' అని అర్థము. ఈ మూడువిధములైనవి ఏవనగా-

(1) అనుష్ఠింపబడవలసినది కామ్యకర్మరూపమైయుండునపుడు దానిని విషయముగాగల ప్రయత్నము ఒకటి, దీనికి కర్మభావన అని పేరు.

(2) అనుష్ఠింపబడవలసినది ఉపాస్తిరూపముగకూడనుండునపుడు దానినివిషయముగాగల ప్రయత్నము రెండవది. దీనికి 'బ్రహ్మభావన' అని పేరు.

(3) అనుష్ఠేయము కామ్యకర్మరూపముగను, ఉపాస్తిరూపముగనున్నచో వాటినివిషయముగాగల ప్రయత్నము మూడవది. ఉభయభావన అని పేరు.

**3-2-34), 'తథాన్యప్రతిషేధాత్' (బ్ర.సూ,3-2-35), 'అనేన**

---

వదలబడనిదే; సత్యసంకల్పుడై, సర్వేశ్వరుడైన భగవానుని విషయములో మాత్రము అట్టి అశుభజన్మ ఎప్పుడును ఉండదు. అట్లున్నను, అతడు జగదుప

---

దేవతలు మనుష్యులు వీరు కర్మభావనగలవారు. వీరికి కర్మానుష్ఠానము ప్రధానము. ఉపాస్తి అప్రధానము. సనకసనందనాదులు బ్రహ్మభావనగలవారు వీరికి ఉపాసనము ప్రధానము. కర్మానుష్ఠానము అంగము, అప్రధానము. చతు ర్ముఖబ్రహ్మ మొదలగు జగన్నిర్వాహకులు ఉభయభావనగలవారు. వీరికి జగ- న్నిర్వహణకాలమందు కర్మము ప్రధానము, ఇతరసమయములలో ఉపాసనము ప్రధానము. 'నేను మనుష్యుడను, నేను దేవుడను' అను విశేషజ్ఞానము ఎవరికి ఉన్నదో వారందరును ఈ మూడు భావనలలో ఒకదానిని ఆదరించవలసినవారు. అనగా సంసారబంధమునందుచిక్కుపడిన .ఈవులకే ఈ భావనలలో అన్వయము ఉ ండునని చెప్పబడినది. ముక్తులకు అనుష్ఠేయవిషయమే లేనందున వారికి ఈ భావనలలో అన్వయములేదు. ఇట్లు చతుర్ముఖబ్రహ్మకు భావనాన్వయముండు నని శ్రీవిష్ణుపురాణములో చెప్పబడుటచే వారును సంసారులలో ఒకరని స్పష్టము. అందుచే వారిని జగత్తుకు పరమకారణమని చెప్పుట అనుపపన్నమే అగును. ఇదియే ఇచ్చుట చెప్పబడు విషయము. అశుద్ధత్వేన- సంసారసంబంధమే ఇచ్చుట అశు ద్ధిఅని చెప్పబడుచున్నది. శుభాశ్రయత్వానర్హతోపపాదనాత్- వెనుక చెప్పినట్లు శ్రీవిష్ణుపురాణమందు చతుర్ముఖబ్రహ్మాదులకు భావనాత్రయాన్వయము ఉపపాదిం పబడి, ఆకారణముచే వారు ముముక్షువులచే ఉపాస్యులుకారని వివరింపబడినది. అట్లు ముముక్షువులచే ధ్యానింపబడుటకు వారు అనర్హులన్నదే వారు శుభాశ్రయ త్వమునకు అనర్హులనుటలోని అర్థము.

------

శ్రీః

## వ్యుత్పత్త్యభావవాద నిరసనము

ఈ గ్రంథములో శ్రీభాష్యకారులు ఇంతవరకు శ్రుతి, స్మృతి, పురాణ ములనెడి ఉపబృంహణములు వీటినన్నింటియందును తమ సిద్ధాంతమునకు



**సర్వగతత్వ మాయామశబ్దాదిభ్యః(బ్ర.సూ.3-2-36) ఇతి సూత్రకారః స్వయమేవ నిరాకరోతి। మానవే చ శాస్త్రే "ప్రాదురాసీత్తమోనుదః", "సిసృక్షుర్వివిధాః ప్రజాః", "అప ఏవ ససర్జాదౌ తాసు వీర్య మపాసృజత్", "తస్మిన్ జజ్ఞే స్వయం బ్రహ్మ" ఇతి బ్రహ్మణోః**

---

కారార్థము తనసంకల్పమాత్రముచే తన అనన్తకల్యాణస్వరూపముతో అనేక విధములుగా అవతరించుచున్నాడు. అట్టి అతనియొక్క బహుప్రకారమైన

---

సాధకములైన ప్రమాణములే కనబడుచున్నవనియు, పరమతముల శంకకు అవి అవకాశమునిచ్చుటలేదనియు ఉపన్యసించి, మొదటిశ్లోకమందు ప్రయోగింపబడిన 'విష్ణవే' అను పదముయొక్క అర్థమును వివరించిరి. ఇక అట్లు ఉపన్యసించబడిన అర్థమును స్థిరీకరించుటకు 'సిద్ధమైన వస్తువునకు వ్యుత్పత్తి ఉండనేరదు' అను వాదమును నిరసించుచున్నారు.

ఇది మీమాంసకులలో ప్రాభాకరులనబడువారిచే చేయబడు వాదము. దీనిని కొంచెము వివరించెదము. శబ్దమనునది ఒక అర్థమును సూచించుటకు ఏర్పాటైన సంజ్ఞ. 'ఈ శబ్దమునకు ఇది అర్థము' అని తెలిసినవానిని 'వ్యుత్పన్నుడు' అని మనము వ్యవహరించుచున్నాము. ఆ అర్థముయొక్క ప్రతిపత్తి 'వ్యుత్పత్తి' అని చెప్పబడును. ఈ అర్థజ్ఞానము మొదటమొదటలో ఒక మనిషికి ఎట్లు కలుగుచున్నది అను విషయమందు భిన్నభిన్నములైన అభిప్రాయములున్నవి. కొంతమంది అన్ని శబ్దములును ఒక కార్యముద్వారానే తమ అర్థములను తెలియ చేయుననియు, అట్లు కార్యమునకు అందక ఒక వస్తువున్నచో అది ఏశబ్దము చేతను బోధింపబడలేదని వాదింతురు. వారిమతమున 'గో' అను శబ్దము దేనిని సూచించునో తెలియనిఒక అవ్యుత్పన్నునికి, ఆ పదముయొక్క అర్థజ్ఞానము క్రిందివిధముగా కలుగుచున్నది. 'గోవును తీసుకొని రమ్ము' అని ఒక వ్యుత్పన్నుడు మొదటి మనిషిచే ఉచ్చరింపబడిన 'గోవును తీసుకొనిరమ్ము' అను శబ్దములను విని తరువాత రెండవ మనుష్యుడు గోవును తీసుకొని వచ్చుటను, మొదటి మనుష్యుడు దానిని సరేనని అంగీకరించుటయు చూచి, గోవు అను శబ్దమునకు 'ఆ మృగము

**జన్మశ్రవణాత్ తస్య క్షేత్రజ్ఞత్వమేవావగమ్యతే; తథా చ స్రష్టుః పరమపురుషస్య తద్విసృష్టస్య చ బ్రహ్మణః “అయనం తస్య తాః పూర్వం**

---

జన్మను బుద్ధిమంతులలో అగ్రేసరులైనవారు అది అశుభమైన జన్మముకాదని, అనన్తకల్యాణగుణములతో కూడినదని యథార్థమును తెలుసుకొనుచున్నారు.’ సూత్రకారులును“జన్మాద్యస్య యతః”, “ప్రకృతిశ్చ ప్రతిజ్ఞాదృష్టాన్తానుపరోధాత్”

---

అర్థము’ అను జ్ఞానమును పొందుచున్నాడు. ఇదియే వ్యుత్పత్తికి మార్గమని వారి వాదము. వేరువిధముగను ఈ వ్యుత్పత్తి సంభవించవచ్చునని వారంగీకరించలేదుగనుక, ఈ విధముగా ఒక కార్యమునకు అందకుండనుండు పరబ్రహ్మమువిషయమున ఏ శబ్దము ప్రమాణము కానేరదని వారు చెప్పుదురు. వేదవాక్యములలో ‘స్వర్గకామో యజేత’ (స్వర్గమును కోరువాడు యాగమును చేయవలెను)వంటి కార్యపరమైనవాక్యములే అర్థజ్ఞానమును కలిగించగలవు. ‘సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ’ (బ్రహ్మమనునది సత్యమై, జ్ఞానమై, అనంతమునై యున్న ఒక వస్తువు) మొదలైన కార్యములేక కేవలము సిద్ధవస్తుపరమైన వాక్యములు అర్థజ్ఞానమును కలిగించగలవి కావు. అందుచే యాగము మొదలైన కర్మములనుగురించి చెప్పు కర్మకాండమే ప్రమాణము కాగలదు; ఆత్మవస్తువును గురించి చెప్పు ఉపనిషద్భాగము ప్రమాణము కానేరదు. కనుక వేదాన్తవిచారము చేయుటయే వ్యర్థము. ఇదియే ఈవిధముగా వాదించువారి అభిప్రాయము. ఈ వాదమే వ్యుత్పత్త్యభావవాదమని వేదాన్తులు చెప్పుదురు. దీనిని ఖండించుట అందరు వేదాంతులకును అభిమతమే.

శబ్దములకు ఒక కార్యముద్వారా ప్రామాణ్యము సంభవించగలదని వేదాంతులు నిరసించలేదు. ‘కార్యపరముగనే ప్రామాణ్యము సంభవించవలెను, వేరువిధముగా సంభవింపనేరదు’ అను నిర్బంధము మాత్రము నిరసింపబడు చున్నది. ఈ నిరసనములో శ్రీభాష్యకారులు అనుసరించు మార్గము క్రింది విధముగానుండును.- శబ్దముయొక్క అర్థజ్ఞానము కలుగుట రెండు విధములు. యాదృచ్ఛికముగా కలుగవచ్చును, బుద్ధిపూర్వకముగా కలుగవచ్చును. రెండువిధములలోను కార్యముద్వారా తెలియజేయు వ్యుత్పత్తి కలుగుచున్నది అనునది మొదట నిరూపణము చేసి, తరువాత కార్యముద్వారానే వ్యుత్పత్తి



**తేన నారాయణః స్మృతః। తద్విసృష్టః స పురుషో లోకే బ్రహ్మేతి కీర్త్యతే॥” ఇతి నామనిర్దేశాచ్చ। వైష్ణవే చ పురాణే హిరణ్యగర్భాదీనాం భావనాత్రయాన్వయాదశుద్ధత్వేన శుభాశ్రయత్వానర్హోపపాదనాత్ క్షేత్రజ్ఞత్వం నిశ్చీయతే।**

**ఇతి నిమిత్తోపాదానైక్యసమర్థనమ్**

-----

శ్రీః

## వ్యుత్పత్త్యభావవాదనిరసనమ్

ఇత్యాది సూత్రములచే పరబ్రహ్మమైన పరమపురుషుడే సకలజగత్తుకును, నిమిత్తకారణము, ఉపాదానకారణములుగ నున్నాడని ప్రతిపాదించి, ఆ పరమపురుషునికంటె ఉత్కృష్టమైన వేరొకవస్తువుండునా యని “పరమతః సేతూన్మాన” ఇత్యాది సూత్రముచే ఆక్షేపించుకొని, ‘సామాన్యాత్తు’ ఇత్యాది ఆరుసూత్రములచే ఆ ఆక్షేపమును తామే నిరాకరించియున్నారు. మనుస్మృతి లోకూడ “ప్రాదురాసీత్తమోనుదః” ఇత్యాదివాక్యములచే ‘బ్రహ్మకు పుట్టుక ఉన్నదని చెప్పబడియుండుటచే, ఆ బ్రహ్మ జీవుడేనని తేలుచున్నది. ఇంతేకాక “అయనం తస్య”ఇత్యాది శ్లోకములోనారాయణుడే జగత్తునకు సృష్టికర్తయైన పరమపురుషుడనియు, బ్రహ్మఅనుబడువారు ఆ నారాయణునిచే సృష్టింపబడినవారను పేరును సూచించి వ్యక్తముగాకూడ చెప్పబడియున్నది. శ్రీవిష్ణుపురాణమందును బ్రహ్మ మొదలైనవారికి మూడువిధములైన భావనలతో అన్వయముండుటచే వారు అశుద్ధులు; ఆ కారణముచేతనే వారు శుభాశ్రయులు కానేరరు అని వ్యక్తముగా తెలియుచున్నది’ అని చెప్పబడినది.

**కలుగవలెనను నిర్బంధమును అంగీకరించినను వేదాన్తములలో చెప్పబడు బ్రహ్మముయొక్క సిద్ధి నిశ్చయముగానుండునని ఉపపాదించుచున్నారు. చివరగా ‘ఈకార్యవాక్యార్థవాదులు కార్యమని ఒకదానిని అంగీకరించుచున్నారే! ఆ కార్యముయొక్క లక్షణమేమి?’ అనుదానిని విచారించి దానికి ఒక లక్షణమును**

**యదపి కైశ్చిదుక్తమ్– 'సర్వస్య శబ్దజాతస్య విధ్యర్థవాదమన్త్రరూప కార్యాభిధాయిత్వేనైవ ప్రామాణ్యం వర్ణనీయమ్, వ్యవహారాదన్యత్ర శబ్దస్య బోధకత్వశక్త్యవధారణాసంభవాత్; వ్యవహారస్య చ కార్యత్వబుద్ధిమూలత్వా త్కార్యరూప ఏవ వేదార్థః; అతో న పరినిష్పన్నే వస్తునిశబ్దః ప్రమాణమ్' ఇతి, అత్రోచ్యతే। ప్రవర్తకవ్యావ్యవహారాదేవ శబ్దానామర్థబోధక శక్త్యవ- ధారణం కర్తవ్యమితి కిమియం రాజాజ్ఞా?**

---

కనుక బ్రహ్మ మొదలైనవారు కర్మబంధమునకు లోబడిన జీవులేనని నిశ్చయము.

నిమిత్తకారణము, ఉపాదానకారణము రెండును ఒకటేనను ప్రకరణము సమాప్తమైనది.

-------

శ్రీః

## వ్యుత్పత్త్యభావవాదముయొక్క ఖణ్డనము

"యదపి కైశ్చిత్"...- కొంతమంది 'శబ్దములన్నియు ఒక కార్యమును పురస్కరించుకొనియే తమతమ అర్థములను బోధించుచున్నవి. ఎందుచేత ననగా- ఒక వ్యవహారముచేగాక ఒక శబ్దమునకు తన అర్థమును

---

చెప్పుట సాధ్యముకాదుగనుక వారి వాదము నిలువదగదని నిరూపించి ఆ వాదమును ఖండించుచున్నారు. ఇదియే ఈ నిరసనముయొక్క రీతి.

విధ్యర్థవాదమన్త్రరూపస్య– విధి అర్థవాదము మంత్రము ఈమూడును వేదవాక్యముల విభాగములు. 'దీనిని చేయవలెను' అని విధించు వాక్యములను విధివాక్యములనియు, 'దీనిని చేసినచో ఈ ప్రయోజనము లభించును' అని కర్మలను స్తుతించు వాక్యములను అర్థవాదవాక్యములనియు, అనుష్ఠింపబడ వలసిన విషయములను ప్రకాశింపజేసి చూపు వాక్యములను మంత్రములనియు చెప్పుదురు. ఈ మూడు భాగములలోను కార్యమును సూచించు శబ్దములకు మాత్రమే స్వతః ప్రామాణ్యమున్నది, ఇతరవాక్యములకు స్వతః ప్రామాణ్యము లేదు' అనునది ప్రతివాదుల అభిప్రాయము.



**సిద్ధవస్తుషు శబ్దస్యబోధకత్వశక్తి గ్రహణమత్యన్తసుకరమ్। తథాహి, కేనచిద్ధస్తచేష్టాదినా 'అపవరకే దణ్డః స్థిత ఇతి దేవదత్తాయ జ్ఞాపయ' ఇతి ప్రేషితః కశ్చిత్ తద్జ్ఞాపనే ప్రవృత్తః 'అపవరకే దణ్డః స్థితః' ఇతి**

---

బోధింపతగిన శక్తి కలుగదుగదా! వ్యవహారములన్నియు ఏదైనొక కార్యముయొక్క జ్ఞానమునే ఆధారముగా గలవిగదా! కనుక శబ్దములు విధి వాక్యములనో, అర్థవాద వాక్యములనో మంత్రవాక్యములనో

---

వ్యవహారాదన్యత్ర– 'వ్యవహారము' అనగా 'ప్రవృత్తి' అని అర్థము. అది వాచికముగను, కాయికముగను ఉండవచ్చును. 'గోవును తీసుకొని రమ్ము' అని ఒకడు చెప్పినవెంటనే ఆ మాటను విని దానిని తెలిసిన మరియొకనిచే దానికి అంగీకరించి చేయబడు వ్యాపారమే ఇచ్చట వ్యవహారము' అన్నపదముచే సూచింపబడుచున్నది.

పరినిష్పన్నే వస్తుని– వెనుక చెప్పబడిన వ్యవహారముచే కలుగక, స్వయముగా సిద్ధమైయుండు వస్తువు 'పరినిష్పన్న వస్తు' అనియు, 'సిద్ధవస్తు' అనియు చెప్పబడుచున్నది. దానికి ఉదాహరణము 'ఆత్మ', 'బ్రహ్మము'

కేనచిత్..–ఇది యాదృచ్ఛికమగా కలుగు వ్యుత్పత్తులను సిద్ధార్థ విషయముగా నుండగలదని చూపుచున్నది. తథా బాలః..– ఇది బుద్ధిపూర్వకముగా కలుగు వ్యుత్పత్తులు సిద్ధార్థవిషయముగా ఉండవచ్చునని చూపుచున్నది.

సంబంధాన్తరాభావాత్ సంకేతయితృపురుషాజ్ఞానాచ్చ...– ఆయా శబ్దముల ప్రయోగమందు ఆయా అర్థముల జ్ఞానము కలుగుటకు కారణ మంతయు ఆయా అర్థములలో ఆయా శబ్దములను మరలమరల వ్రేలితో చూపి ఎన్నోమారులు ప్రయోగించుటయేతప్ప వేరేమియు లేదని ఈ పదములు తెలియ చేయుచున్నవి. ఈ అర్థము బోధ్యము, దానిని ఈ శబ్దము బోధించుచున్నది' అనియే బోధ్యబోధకసంబంధముతప్ప ఆ శబ్దమునకును ఆ అర్థమునకును వేరెట్టి సంబంధమును లేదు అనునదియే తాత్పర్యము. 'ఈ శబ్దమునకు ఇది అర్థము' అని సంకేతము చేయువాని జ్ఞానమును కాదు.

స్వయమపి ప్రయుంక్తే– తానును ప్రయోగించుచున్నాడు, దీని భావమే మనగా, ఈ పిల్లలకు ఈ అర్థములనుచెప్పు పురుషుడును ఇట్లే సిద్ధార్థమునందు

**శబ్దం ప్రయుఙ్క్తే, మూకవద్ధస్తచేష్టామిమాం జానన్ పార్శ్వస్థోఽన్యః ప్రాగవ్యుత్పన్నోఽప్యేతస్యార్థస్య బోధనాయ 'అపవరకే దణ్డః స్థితః' ఇతిశబ్దస్య ప్రయోగదర్శనా దస్యార్థస్యాయం శబ్దో బోధక ఇతి జానాతీతి**

---

ఏవాక్యములనాశ్రయించి ఆశ్రయించి యుండినను, వాటన్నిటికిని ఒక కార్యముద్వారానే ప్రామాణ్యమును చెప్పవలెను. కనుక ఎట్టి కార్యముద్వారా కాకుండ స్వతస్సిద్ధమై నిష్పన్నముగా నున్న ఒక వస్తువును వేదశబ్దములు బోధించుచున్నవని చెప్పుట సాధ్యము కాదు. అవి అట్లున్న వస్తువునకు ప్రమాణముకానేరదు' అని ఒక వాదమును చేయుచున్నారు. దానికి సమాధానము చెప్పబడుచున్నది. ఈవిధముగా వ్యవహారముద్వారానే శబ్దములన్నిటికిని వాటివాటి అర్థములను బోధించగల శక్తి తెలియబడవలెనని

---

**వ్యుత్పత్తితోనున్నవాడేతప్ప కార్యార్థమందు వ్యుత్పత్తిని పొందినవాడుకాదని చూపుటకే. ఈ బాలురు సిద్ధార్థమందు వ్యుత్పత్తిగలవారుగా శబ్దములను ప్రయోగించుచున్నారని చెప్పిన, ఇప్పుడు శబ్దములను ప్రయోగించువారును అట్లే వ్యుత్పత్తిని పొందియుండవచ్చునని భావించు అవకాశముండునుగదా!**

**ఏవమేవసర్వపదానాం– 'అన్ని పదములును'అన్నచో, వేదమందు కనబడు పదములు మాత్రముకాక లోకమందు కనబడు పదములును' అని సూచింపబడుచున్నది.**

**యథావస్థితసంసర్గవిశేషవాచిత్వం చ..–సిద్ధార్థపరమైన వాక్యము సిద్ధపరముగను, కార్యార్థపరమైన వాక్యము కార్యపరముగను అంగీకరింపబడ వలెనని తాత్పర్యము.**

**అపి చ –ఇక 'ప్రతివాదిచెప్పినది ఒప్పుకొన్నను, మనపక్షము సిద్ధించును' అని వివరించుచున్నారు. 'కార్యార్థమందుమాత్రమే వ్యుత్పత్తి కలుగునుగనక, కార్యార్థము కాని, కేవలసిద్ధార్థమైన బ్రహ్మముయొక్క విషయమందు శబ్దములు ప్రమాణముకావు' అనిగదా ప్రతివాదివాదము! 'బ్రహ్మమును కార్యార్థమేగనుక దాని విషయమున శబ్దములు ప్రమాణము కావచ్చున'ని సమాధానము. సిద్ధార్థమైన బ్రహ్మమును ఎట్లు కార్యార్థమని చెప్పగలరన్నచో 'వేదాంతములలో "ఆత్మా వా అరే ద్రష్టవ్యః"(ఆత్మను దర్శనసమానాకారముగా చూడవలెను) ఇత్యాది**



**కిమత్ర దుష్కరమ్? తథా బాలః, 'తాతో ఽయమ్', 'ఇయం మాతా', అయం మాతులః', 'అయం మనుష్యః', అయం మృగః' చంద్రోఽయమ్', 'అయం చ సర్పః' ఇతి మాతాపితృ ప్రభృతిభిః శబ్దైః శనైః శనైరంగులినిర్దేశేన తత్ర తత్ర బహుశః శిక్షితః తైరేవ శబ్దైస్తేష్వర్థేషు స్వాత్మనశ్చబుద్ధ్యుత్పత్తిం దృష్ట్వా, తేష్వర్థేషు తేషాం**

---

చెప్పుట రాజాజ్ఞయా? ఏ వ్యవహారముచేతను కలుగని, స్వతస్సిద్ధముగాన్ను వస్తువుయొక్క విషయములోను శబ్దములకు బోధించు శక్తి ఉన్నదని నిరూపించుట సులభము. ఒకడు 'దండము గదిలో ఉన్నది అని దేవదత్తుడను ఒకనికి తెలుపుము' అని మరియొకనిని చూచి కొన్ని చేతిసంజ్ఞలచే బోధించి పంపుచున్నాడు. వాడు ఆ సమాచారమును 'అపవరకే దణ్డః స్థితః'(దండము గదిలో ఉన్నది) అను మాటలను చెప్పి దేవదత్తునికి తెలియచేయుచున్నాడు. ప్రక్కనున్న వరియొకడు మొదటిమనుష్యునిచే చేయబడిన చేతిసంజ్ఞల అర్థమును మూగివానివలె తెలుసుకొని తాను ఇదివరకే శబ్దముల అర్థమును తెలియనివానిగానున్నను, తనచే చేతిసంజ్ఞలచే తెలియబడిన అర్థమును

---

**అనేకవాక్యములు విధిపరములుగ కనబడుటలేదా? విధిపరములైన వాక్యములచే లభించునవన్నియు కార్యార్థములేగదా!' అని ప్రత్యుత్తరము. 'ఆత్మను చూడవలెను అనునది విధివాక్యముగనున్నను, ఆత్మస్వరూపము దానివిశేషణములు మొదలైన వాటినిగురించి ఈ విధివాక్యమందు ఏమియుచెప్పబడలేదు గనుక వాటినిచెప్పు ఇతరవాక్యములకు ప్రామాణ్యమెట్లు?అని ఆక్షేపించవచ్చు. ఆ వాక్యములు వేరు వాక్యములుగను, విధిపరములుకాకను, ఉన్నను, ఆ వాక్యములలో చెప్పబడు అర్థములు ఈవిధివాక్యమందు విధింపబడువిధికి ఫలముగానుండుటచే, ఆ వాక్యములకును ప్రామాణ్యమున్నదనితరువాతి వాక్యమున వివరింపబడుచున్నది.**

**ఉపాసనవిషయకార్యాధికృతవిశేషణభూతఫలత్వేన– 'ఉపాసనవిషయ–కార్యమందు అధికృతమైనవాడు ఎవడో అతడికి విశేషణమగు ఫలముగా నుండి' ప్రతివాదుల విధిపరములైన వాక్యములకే ప్రామాణ్యముండునని వాదించినను, విధిపరములుకాని ఇతరవాక్యములును ఆవిధివాక్యశేషములుగనుక ప్రమాణము కావచ్చునని ఒప్పుకొనుచున్నారు. అట్లే ఆత్మస్వరూపగుణవిభూతులనుచెప్పు వాక్య**

**శబ్దానామంగులినిర్దేశపూర్వకః ప్రయోగః సంబంధాన్తరాభావాత్ సంకేతయితృపురుషాజ్ఞానాచ్చ బోధకత్వనిబంధన ఇతి క్రమేణ నిశ్చిత్య, పునరప్యస్య శబ్దస్యాయమర్థ ఇతి పూర్వవృద్ధైః శిక్షితః, సర్వశబ్దానామర్థమవగమ్య స్వయమపి సర్వవాక్యజాతం ప్రయుంక్తే। ఏవమేవ సర్వపదానాం స్వార్థాభిధాయిత్వం సంఘాతవిశేషాణాం యథావస్థితసంసర్గవిశేషవాదిత్వం చ జానాతీతి కార్యార్థ ఏవ వ్యుత్పత్తి రిత్యాదినిర్బంధో**

---

చెప్పుటకు "అపవరకే దణ్డః స్థితః' (లోపల దండము ఉన్నది) అను శబ్దములు ప్రయోగము చేయబడుచున్నవి అనుదానిని తెలుసుకొనుచున్నాడు. ఈ శబ్దములకు ఇది అర్థము అని అతడు తెలుసుకొనుటలో ఏమి కష్టము వచ్చును? ఈవిధముగా బాలులందరును 'వీరు తండ్రిగారు, ఈమె తల్లి, వీరు మేనమామ, ఇతడు మనుష్యుడు, ఇది మృగము, ఇది చంద్రుడు, ఇది పాము,అని తల్లి తండ్రి మొదలైన శబ్దములతో వ్రేలితో చూపి, చూపి ఎన్నోసారులు నేర్పబడి తరువాత ఆయా శబ్దములచేతనే ఆయా అర్థములలో తమకు జ్ఞానము కలుగుటను చూచి, 'ఆయావస్తువులలో ఆయా శబ్దములు వ్రేలితో మరల మరల చూపి ప్రయోగించబడుటయే ఆయాశబ్దములు ఆయాఅర్థములను బోధించుటకు కారణమగుచున్నదే తప్ప

---

**ములును ప్రమాణములుగాకూడదా అనిప్రత్యుత్తరము. దీనిని ఉపపాదించెదము. "ఆత్మావా అరే ద్రష్టవ్యః"అనునది ఉపాసనను విధించుచున్నది. కనుక ఉపాసన విషయము. 'ఆ ఉపాసనచే విశేషింపబడు కార్యము తమప్రయోజనమును సాధించియిచ్చును' అనుబుద్ధితో ఆ ఉపాసనమందు ఒకడు ప్రవర్తించునో వాడు దానియందు అధికృతుడగును. అతడు ఆ ఉపాసనముచే బ్రహ్మమను ఫలమును పొందుచున్నాడుగనుక, బ్రహ్మమను ఆ ఫలము అతనికి విశేషణమగును. ఆ ఫలము విధివాక్యములో చెప్పబడు ఉపాసనమను విషయముతో వెనుక సూచించబడినప్రకారము ఒకవిధమైన సంబంధమును పొందియుండుటచే ఆ ఫలమును చెప్పువాక్యముకూడ కార్యార్థమై తాత్పర్యమునుపొందవచ్చును. ఇట్లే ప్రతివాదులు కూడ స్వర్గాదులనుచెప్పు వాక్యములకు తాత్పర్యము కల్పింతురు.**



**నిర్నిబంధనః। అతః పరినిష్పన్నే వస్తుని శబ్దస్య బోధకత్వశక్త్యవధారణాత్ సర్వాణి వేదాన్తవాక్యాని సకలజగత్కారణం సర్వకల్యాణగుణాకరముక్త లక్షణం బ్రహ్మ బోధయన్త్యేవ।**

**అపి చ కార్యార్థ ఏవ వ్యుత్పత్తిరస్తు; వేదాన్తవాక్యాన్యపి ఉపాసన**

---

మరేసంబంధముండుట ఈ సంకేతమును చేయు పురుషుని జ్ఞానము అందు కారణము కానేరదు' అని కొంచెముకొంచెముగా నిశ్చయముగా తెలుసుకొని, మరల 'ఈ శబ్దమునకు ఇది అర్థము' అని పెద్దలచే నేర్పించబడినవారై అన్ని శబ్దములను ప్రయోగము చేయుచున్నారు. సకలపదములును ఈవిధముగనే తమతమ అర్థములను చెప్పుచున్నవనియు, అనేకపదములుగల వాక్యములలో కార్యముద్వారా అర్థమును బోధించు వాక్యములును ఉన్నవిధముగనే స్వతస్సిద్ధమైన అర్థమును బోధించు వాక్యములును ఉన్నవని అందరికిని తెలియును. కనుక వ్యుత్పత్తు లన్నియు కార్య పరములేననిచెప్పుట

---

**దుఃఖాసంభిన్న– ప్రతివాదులు తాత్పర్యమును కల్పించినట్లే మేమును తాత్పర్యమును చెప్పుదుము అనుదానిని చెప్పుటకు ఇచ్చట మూడుదాహరణములు చెప్పబడుచున్నవి. (1) "జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత"(స్వర్గమును కోరువాడు జ్యోతిష్టోమమను యాగమును చేయవలెను) అనునది ఒక విధివాక్యము. స్వర్గమనునది ఎట్లుండునో ఇది చెప్పలేదు. "యస్మిన్నోష్ణం న శీతం నార్తిః"(ఎచ్చట ఉష్ణము, శీతము, దుఃఖము లేవో)అనునది ఒక విధిలేని అర్థవాదవాక్యము, స్వర్గము ఎట్టిదో అనుదానిని ఇది చెప్పుచున్నది గనుక విధివాక్యములో చెప్పబడిన'స్వర్గము' అనువస్తువునకు ఇందులో చెప్పబడునది విశేషణమగు చున్నది. అట్లు విశేషణమగుటచే ఈ అర్థవాదవాక్యమునకు ప్రమాణమున్నదని ప్రతివాదులు ఒప్పుకొనుదురు. అట్లే మేమును బ్రహ్మము యొక్క గుణవిభూతులైన విశేషణములను చెప్పు వాక్యములకు ప్రామాణ్యము చెప్పవచ్చుననుటకు మొదటి ఉదాహరణము "దుఃఖాసంభిన్నదేశవిశేషరూపస్వర్గాదివత్"–దుఃఖముతో కలవని ఒక దేశవిశేషమను స్వర్గాదులవలెను. (2)"రాత్రీరుపేయాత్"(రాత్రిసత్రములను చేయవలెను)అనునది ఒక విధివాక్యము. ఈ సత్రములను చేయుటచే కలుగు ఫలమునుగురించి చెప్పలేదు. "ప్రతితిష్ఠన్తి హ వా ఏతే య ఏతా రాత్రీరుపయన్తి" (ఎవరు ఈ యాగములను**

**విషయకార్యాధికృతవిశేషణభూతఫలత్వేన దుఃఖాసంభిన్నదేశవిశేషరూప స్వర్గాదివత్ రాత్రిసత్రప్రతిష్ఠావత్ అపగోరణశతయాతనాసాధ్యసాధన**

కేవలము పిడివాదము మాత్రమే యగునుగాని యుక్తితోకూడిన వాదము కానేరదు. ఇట్లు సిద్ధమైన వస్తువును బోధించుటకును శబ్దములకు శక్తి ఉండునని నిర్ధారణమగుటచే వేదాన్తవాక్యములు సమస్తజగత్తునకు

---

చేయుదురో, వారికి ప్రతిష్ఠ కలుగును) అనునది మరియొకవిధిలేని అర్థవాదవాక్యము. ప్రతిష్ఠ, వీటినిచేయుటవలన కలుగుఫలము –అనుఫలమును చెప్పుటచే ఈ అర్థవాదవాక్యమునకు ప్రామాణ్యము నంగీకరింప బడుచున్నది. అట్లే బ్రహ్మముయొక్క విషయమందును మేము తాత్పర్యమును అంగీకరించవచ్చును అనుటకు రెండవ ఉదాహరణము. "రాత్రిసత్ర ప్రతిష్ఠావత్"–'రాత్రిసత్రము చేయుటచే కలుగుప్రతిష్ఠ అనుఫలమువలె. (3) "తస్మాద్బ్రాహ్మణాయ నాపగురేత" (కనుక బ్రాహ్మణుని గురించి 'నేను ఇతడిని చంపుదును' అను ప్రయత్నము చేయకూడదు)అనునది ఒక నిషేధవాక్యము. ఇది అట్లుచేసినచో ఏమి సంభవించును అనుదానిని చెప్పలేదు. "యోఽపగురుతే శతేన యాతయాత్" (ఎవడు అట్లు భయపెట్టుచున్నాడో, వానికి ఒక నరక విశేషము కలుగును) అను వాక్యము అట్లు చేయుటచే కలుగు విరుద్ధఫలమును చెప్పుటచే, అట్టి విరుద్ధఫలమును చెప్పువాక్యమునకు ప్రామాణ్యము గలదు. ఇట్లే మోక్షోపాయవిరోధిఫలమందును తాత్పర్యము చెప్పవచ్చును. అనగా నరకము మొదలైన విరోధిఫలమునుగురించి చెప్పువాక్యములకును అవి కార్యపరములు కాకపోయినను ప్రామాణ్యమున్నదని చెప్పబడినది. దీనికి మూడవ ఉదాహరణము –"అపగోరణశతయాతనాసాధ్యసాధనభావవచ్చ"– భయపెట్టుటకు శతయాతన అను నరకవిశేషమునకు ఉన్న సాధ్యసాధనభావనవలెను (అపగోరణమునకు శతయాతనా సాధనత్వము ఉన్నది). అనగా, 'చేయకూడదు' అను నిషేధింపబడిన దానిని చేయుట స్వర్గానుభవమునకు ఆటంకమగును గనుక స్వర్గమును సాధించి యిచ్చుయాగమును విధించువాక్యమునకు ఈ నిషేధవాక్యముకూడ ఉపయోగిం చునదగునని భావము. ఈ ఉదాహరణములు మూడింటిలోను అర్థవాద వాక్యములలో విధి ఏమియును లేకపోయినను, విధివాక్యములలో చెప్పబడిన విధులు ఈ అర్థవాదవాక్యములలో చెప్పబడిన



**భావవచ్చ కార్యోపయోగితయైవ సర్వం బోధయన్తి। తథాహి "బ్రహ్మవిదాప్నోతి పరమ్" ఇత్యత్ర బ్రహ్మోపాసనవిషయకార్యాధికృత**

కారణమైనదియు, సర్వకల్యాణగుణములకును ఏకైకమైన స్థానముగ వెనుక చెప్పబడిన ఇతరలక్షణములతోనున్నదియునగు బ్రహ్మమును బోధించుచున్నదనునది సిద్ధించినది.

---

విషయములను ఏదోఒకవిధముగా అపేక్షించుటచే ఈ అర్థవాదవాక్యములకు ఆ విధివాక్యముల సంబంధముచే ప్రామాణ్యత కలిగించినవిధముగనే, బ్రహ్మస్వరూపమును దాని విశేషణములైన గుణవిభూతులను, దాని ఉపాసనమును విధించు విధులకు విరుద్ధమైన ఫలమును సంసారదోషమును, ఇంకను ఇటి ఇతరాంశములనుగురించి చెప్పు విధిలేని సామాన్యవాక్యములకన్నింటికిని ఉపాసనమును విధించు విధివాక్యముల సంబంధముచే ప్రామాణ్యత ఉండును అని వివరించుటయే ఇచ్చట ఉపపాదింప బడిన విషయము.

తథాహి– ఉపాసనమును విధించు వాక్యమునకు ఉదాహరణముగా మేము వెనుక "ఆత్మా వాఽరే ద్రష్టవ్యః" ఇత్యాదివాక్యమును ఎత్తుకొని, ఆ ఉపాసనఫలము ఆ వాక్యములో చెప్పబడక దానికి అర్థవాదమైనవాక్యములో చెప్పబడినను, ఆ ఫలమునుచెప్పు వాక్యమునకు ప్రామాణ్యత ఉండునని ఉపపాదించితిమి. ఆవిషయమునే ఉపపాదించుటకు ఇచ్చట ఒక వాక్యము ఎత్తుకొనబడుచున్నది. 'బ్రహ్మవిదాప్నోతి పరమ్" అనువాక్యములో ఉపాసనము విధింపబడుచున్నదా? బ్రహ్మము ఎట్లు ఫలమని తెలియుచున్నది? ఇటువంటి విషయములను వివరించుచున్నారు. 'బ్రహ్మమును ఉపాసించువాడు పరమును పొందుచున్నాడు' అని చెప్పుట యనగా, 'పరమును పొందగోరువాడు బ్రహ్మమును ఉపాసింపవలెను' అని చెప్పుటతో సమమేగదా! ఫలసంబంధము చెప్పబడు స్థలములలన్నిటిలోను విధిని కల్పించుట న్యాయమునకు తగినదే.

బ్రహ్మోపాసనవిషయ– వెనుక 'ఉపాసనవిషయకార్యాధికృతవిశేషణ భూతఫలత్వేన' అని సామాన్యముగా చెప్పినది ఇచ్చట విశేషించి చెప్పబడుచున్నది.

అత్ర ప్రాప్యతయా... కర్మకాణ్డయందు స్వర్గమునకు విశేషణమైన దుఃఖాసంభిన్నత్వాదులవలె, ఈ ఉపనిషద్వాక్యమందును బ్రహ్మస్వరూపముతో దాని విశేషణములును సిద్ధించునని భావము.

"అపి చ.."- వ్యుత్పత్తిపూర్తిగా కార్యపరముగనే కలుగుచున్నదని ఒప్పుకొన్నను, వేదాన్తవాక్యములన్నియు అట్లు కార్యపరములుగనే యుండి

---

ఇంతవరకును అర్థవాదములలో ప్రతిపన్నమైనవాటికి సిద్ధి ఉపపాదింపబడినది. విధివాక్యములలో చెప్పబడు విధులకు అర్థవాదవాక్యములలో చెప్పబడునవి శేషములుగనుక వాటికి సిద్ధి యుండుననియే ఆ ఉపపాదనము. 'అర్థవాదములు విధివాక్యమందు ప్రతిపన్నమగుటను స్తోత్రము చేయుచున్నవి. వాటికి అట్టి స్తావకత్వము సిద్ధించుటకు విధివాక్యార్థమందు వాటికి తాత్పర్యమును చెప్పును' అని ఇప్పుడు వివరింపబడుచున్నది. విధివాక్యములలో చెప్పబడియున్న కర్మవిషయముగా ఎన్నో గుణములను వర్ణించి, అర్థవాదములు ఆ కర్మయందు ఒక శ్రేష్ఠతాబుద్ధిని జనములకు కలిగించుచున్నవి. ఆ గుణములు సిద్ధించక పోయిన శ్రేష్ఠతాబుద్ధియే కలుగదు గనుక, ఆగుణములు నిజముగనే యున్నవని ఒప్పుకొనవలెనుగదా!

ఏవం చ సతి–వెనుక ఉపపాదించినవిధముగా ఏయే విధివాక్యములలో ప్రతిపాదింపబడిన విషయమునకు ఉపయోగపడునవో ఆయా అర్థములన్నియు ప్రమాణములని అంగీకరింపబడవలెనని వచ్చినచో

అవిరుద్ధా అపూర్వాశ్చ– ఆ అర్థములు ఇతరప్రమాణములకు విరుద్ధములైనచో అవి అంగీకరించతగినవి కావు. ఇతరప్రమాణములచే సిద్ధించునపుడు వాటికి ప్రామాణ్యము అనావశ్యముగనుక 'అవిరుద్ధములు, ఇతరప్రమాణములచే సాధింపబడనివియును' అని చెప్పబడియున్నవి.

యథోక్తమ్– అర్థవాదములు విధివాక్యములకు ఉపయోగపడునవిగా యున్నచో వాటికి తమ అర్థమందు ప్రామాణ్యముగలదనుటకు శ్రీద్రమిడాచార్య గ్రంథము ఉదాహరింపబడుచున్నది.

ఋణం హి వై జాయత ఇతి– ఇది శ్రీ ద్రమిడాచార్యుల శ్రీసూక్తి. దీని అర్థమేమనగా– 'ఋణం హి వై జాయతే' అని ఆరంభించు శ్రుతివాక్యము అపదానమును స్తోత్రము చేయుటకున్నను, లేనివిషయములను చెప్పుటచే స్తోత్రము సిద్ధించదుగదా! అనియే వారి అభిప్రాయము. 'అర్థవాదవాక్యములు తాముచేయు స్తోత్రముచే కర్మలవిషయమున ఒకశ్రేష్ఠతాబుద్ధిని మనకుకలిగించుచున్నవి. అవి వర్ణించు గుణములు సత్యముగాలేక కేవలము ఆరోపితములుగా నున్నచో ఆ



విశేషణభూతఫలత్వేన బ్రహ్మప్రాప్తిః శ్రూయతే, పరప్రాప్తికామో బ్రహ్మ విద్యాదితి। అత్ర ప్రాప్యతయా ప్రతీయమానం బ్రహ్మస్వరూపం

---

సకలమును బోధించుచున్నవని ఉపపాదించగల జ్ఞానకాండమైన ఉపనిషత్తులలో ఉపాసన విషయము.దానిచే విశేషించి చెప్పబడు కార్యమేదియున్నదో ఆ కార్యమునకు అధికారి, ఆ ఉపాసకుడు. వానికొరకుఏర్పడు ఫలము వానికి విశేషణమగుచున్నది. దాని సిద్ధిలో దుఃఖమిశ్రముకాని దేశవిశేషరూపమైన స్వర్గసిద్ధిలో వలె, రాత్రిసత్రప్రతిష్ఠలోవలెను, పరస్పరము సాధ్యసాధనభావముగల అపగోరణశతయాతనలయందువలెను వేదాంతవాక్యములు ప్రమాణములుకావచ్చును. దీని నిజాన్నే 'బ్రహ్మవిదాప్నోతి పరమ్' అను వాక్యమందు ఉపపాదించుదుము. ఈ వాక్యమునకు అర్థము- 'బ్రహ్మమును ఉపాసించువాడు పరమును పొందును' అనియే. అనగా-

---

వర్ణనచేకలుగు శ్రేష్ఠతయు అసత్యమగునుగనుక కర్మలయందు ప్రరోచనను కలిగించుటకు అర్థవాదములు అశక్తములగునట్లు ప్రసంగించును. అట్టి ప్రసక్తి రాకుండ యుండవలెనుగనుక ఆ వాదములకు స్వార్థములయందు ప్రామాణ్యమవశ్యము ఒప్పుకొనబడవలెను' అనియే.

అనయైవ దిశా– ఈమార్గముననే. అనగా, విధివాక్యములకు ఉపయోగకరములైన అర్థవాదములకు స్వార్థములయందు ప్రామాణ్యము సిద్ధించినట్లు.

సర్వే మన్త్రావగతా అర్థాః–వెనుక అర్థవాదములకు ప్రామాణ్యము నిరూపించబడినది. 'అర్థవాదములకు ప్రామాణ్యము ఏర్పడుటవలె మన్త్రములకును ప్రామాణ్యము సిద్ధించున'నునది ఇచ్చటచెప్పబడుచున్నది. స్తుతిపరములైన అర్థవాదములకు స్వార్థములయందుప్రామాణ్యములేనిచో వాటికిసార్థకత ఎట్లు సిద్ధించదో, అట్లే అనుష్ఠేయార్థప్రకాశకములైనమంత్రములకు స్వార్థమందు ప్రామాణ్యములేనిచో వాటికిని ఆ అనుష్ఠేయార్థప్రకాశకత్వము సిద్ధించదని భావము.

అపి చ కార్యవాక్యార్థవాదిభిః– ఇంతవరకును సిద్ధార్థమందు వ్యుత్పత్తి యుండుననియు, అట్లు సిద్ధార్థమందు వ్యుత్పత్తి లేదని ఒప్పుకొన్నను విధివాక్యములకు శేషములైయున్నందున బ్రహ్మము మొదలైనవి సిద్ధించుచున్నవని నిరూపింపబడినది. ఇక ప్రతివాదులచే చెప్పబడు కార్యము అనునది ఉపపాదింపతగినది

**తద్విశేషణం చ సర్వం కార్యోపయోగితయైవ సిద్ధం భవతి, తదన్తర్గతమేవ జగత్స్రష్టృత్వ సంహర్తృత్వమ్ ఆధారత్వమన్తరాత్మత్వమిత్యాద్యుక్త మనుక్తం చ సర్వమితి న కించిదనుపపన్నం।**

**ఏవం చ సతి సర్వమన్త్రార్థవాదగతా హ్యవిరుద్ధా అపూర్వాశ్చార్థాః సర్వే విధిశేషతయైవ సిద్ధా భవన్తి। యథోక్తం ద్రమిడభాష్యే– "ఋణం హి వై జాయత ఇతి శ్రుతేరిత్యుపక్రమ్య యద్యప్యుపదానస్తుతిపరం**

---

'పరమును పొందగోరువాడు బ్రహ్మమును ఉపాసించవలెను' అని చెప్పుటయే.ఇచ్చట బ్రహ్మమునుపాసించుటయే విషయము దానిని విషయముగానున్న కార్యమందు అధికారి ఆ ఉపాసకుడే. అతడికి విశేషణముగా 'పరము' అని చెప్పబడు బ్రహ్మప్రాప్తియే ఫలముగా చెప్పబడు చున్నది. ఇచ్చట పొందబడవలసినవస్తువుగా సూచించబడిన బ్రహ్మముయొక్క

---

**కాదని వివరించుచున్నారు. ఇచ్చట మీమాంసకులు ఈ విషయమున ఏమి చెప్పుచున్నారోఅనునది మనము తెలుసుకొనవలెను. వారు చెప్పునదేమనగా –వేదములలో యాగమనగా ఒక ఫలమును ఉద్దేశించి విధించబడుచున్నది. అల్పకాలముండి, నశించును. యాగమను కార్యము బహుకాలము గడచిన తరువాత ఆ ఫలమును ఇచ్చునని చెప్పుట అనుపపన్నము గనుక యాగము పూర్తికాగనే 'అపూర్వము' అని ఒకటి పుట్టి చాలకాలము తరువాతఫలమును ఇచ్చి వెంటనే నశించును అని మనము ఒప్పుకొనవలెను' అనునదే. ఈ అపూర్వమునే వారు కార్యము అని చెప్పుదురు. వ్యాపారమును విధించు క్రియా– పదములన్నియు ఈ కార్యమునేప్రధానముగా చెప్పుచున్నవనవచ్చును. ఈ కార్యమే స్వయముగా ఇష్టమై, అనుకూలమైయుండినది. ఈ కార్యమునకు వారు మూడు విధములుగా లక్షణమును చెప్పుదురు. అవి యేమనగా (1) కృతిసాధ్యము, (2) ఇష్టము,(3) కృతియొక్క ఉద్దేశ్యము. మొదటి లక్షణము ప్రకారము ప్రయత్నముచే సాధింపబడునవన్నియు కార్యమగును అన్న పక్షమున కర్మము, కృతివల్లనే సాధ్యముగానుండుటచే అదికూడ కార్యముగనే వ్యవహరించబడును. రెండవ లక్షణము ప్రకారము ప్రయత్నించుకాలమున, ఏది యజమానుడిచేత ఇష్టపడబడుచున్నదో అది కార్యమని చెప్పినచో, స్వర్గము మొదలైనవియును**



**వాక్యం, తథాఽపి నాఽసతాస్తుతిరుపపద్యతే" ఇతి। ఏతదుక్తం భవతి– సర్వో హ్యర్థవాదభాగో. దేవతారాధనభూతయాగాదే సాంగస్యారాధ్యదేవతాయా శ్చాదృష్టరూపాన్ గుణాన్ సహస్రశో వదన్**

---

స్వరూపమును, దాని సమస్తవిశేషణములునుఒక కార్యముద్వారానే సిద్ధిని పొందుచున్నవి. ఆ స్వరూపమునకు దాని విశేషణములకునుచెందిన జగత్తుయొక్క సృష్టిసంహారములు వీటిని చేయుస్వభావము, ఇటువంటి ఇతరస్వభావములు, ఇంకను ఇచ్చట చెప్పబడినవి, చెప్పబడనివి, ఇవియన్నియు అట్లే సిద్ధిని పొందుచున్నవి. ఇట్లు ఉపపాదించుటలో ఎట్టి దోషమును లేదు.

ఇట్లు ఉపనిషత్తులో కనబడు ఉపాసనవిధులకు ఉపయోగి వాక్యములలో చెప్పబడు వస్తువులు సిద్ధించుపక్షమున అన్ని మంత్ర, అర్థవాదములు, వీటిలో చెప్పబడు వస్తువులును, వేరు ప్రమాణములకు విరుద్ధములు కాకుండ ఇంతవరకు చెప్పబడనివిగను ఉన్నచో, అవి ఆ విధులకు ఉపకారకములుగనేయుండుచు సిద్ధిని పొందునుగదా! ఇదే అర్థమును

---

**ఇష్టములుగనుక అవియును కార్యముగనే యుండును. ఇట్లు ఈ రెండులక్షణములును అతివ్యాప్తములగుటచే మూడవదియైన కృతియొక్క ఉద్దేశ్యమను లక్షణమే నిష్కృష్టముగా వారిచేత అంగీకరింపబడుచున్నది. అనగా 'కృతిచేసాధ్యమై ఏది కృతియొక్క ఉద్దేశ్యముగాకూడ అయినదో అది కార్యము' అని చెప్పబడినది. ఈ లక్షణమును ఇచ్చట దూషించుచున్నారు.**

**కృతిభావభావితా కృత్యుద్దేశ్యతా– 'కృతి' అనుదానికి 'మానసికపర్యన్తము' అని అర్థము. 'అది చేయబడినపిదప వచ్చిదను స్వభావమును గలదిగానుండుట' అనునది మొదటి పదమునకు అర్థము. ఇట్లుండుటతో ఆ కార్యమనునది కృతియొక్క ఉద్దేశ్యముగకూడ ఉండవలెను. 'ఉద్దేశ్యము' అనగా ఏమి అనుదానిని అనేకముగా వికల్పించి ఏదియును ఉపపన్నముకాదని నిరూపించుచున్నారు.**

**పురుషవ్యాపారరూపాయాః కృతేః– లోకమున అధికారమనునది చేతనుడైన మనుష్యునికి ఉపపన్నమగునే తప్ప వాని వ్యాపారమైన అచేతనమునకు ఉపపన్నముకాలేదని తాత్పర్యము. 'ఇది నాప్రయోజనమును సాధించి యిచ్చును,**

**సహస్రశః కర్మణి ప్రాశస్త్యబుద్ధి ముత్పాదయతి; తేషామసద్భావే ప్రాశస్త్యబుద్ధిరేవ న స్యాదితి కర్మణి ప్రాశస్త్యబుద్ధ్యర్థం గుణసద్భావమేవ బోధయతీతి। అనయైవ దిశా సర్వే మన్త్రావగతా హ్యర్థాః సిద్ధాః।**

**అపి చ కార్యవాక్యార్థవాదిభిః కిమిదం కార్యత్వంనామేతి**

---

ద్రమిడాచార్యులు తమ భాష్యమందు "ఋణం హి వై జాయత ఇతిశ్రుతేరిత్యుపక్రమ్య యద్యప్యపదానస్తుతిపరం వాక్యం తథాఽపి నాసతా స్తుతిరుపపద్యతే"- అను వాక్యముచే విరించియున్నారు. దీని తాత్పర్యమేమనగా- అర్థవాదభాగమంతయు దేవతల ఆరాధనమైయున్న యాగము మొదలైనకర్మలయొక్క, వాటి అంగములయొక్క వాటిచే ఆరాధింపబడు

---

కనుక ఇది నాది' అను బుద్ధియే అధికారమని చెప్పబడునుగదా' అది కృతికి ఎట్లు సంభవించును ఇష్టత్వమేవ– 'ఇష్టము' రెండవదిగా చెప్పబడిన లక్షణము. అది అతివ్యాప్తమని దానిని పరిష్కరించుటకు చెప్పబడిన ఉద్దేశ్యత్వము అను ఇష్టత్వము అనునదియేఅయినచో లక్షణమందు చేయబడిన పరిష్కారము అనిష్టప్రయోజనమగునుగదా!

తథాహి– ఇచ్చట ప్రతివాదులవాదమిట్లున్నది.– 'ఇష్టము'అనుదానికి మనచే కోరబడునది అనియు ప్రయత్నముకొరకు ప్రేరేపించునది అనియు రెండు ఆకారములున్నవి. వాటిలో మొదటి ఆకారమును 'ఉద్దేశ్యము' అనుదానిని సూచించునది అని ఒప్పుకొనిన పరిష్కారము వ్యర్థమగునన్నది సత్యమే. రెండవ ఆకారమును తీసుకొనిన అది వ్యర్థము కాదు. ఇదియే వారి వాదము. దీనికి ఇచ్చట చెప్పబడుసమాధానము– "ప్రేరణ అను రెండవ ఆకారము కృతిసాధ్యము అను మొదటి లక్షణమందు అన్వయించునదిగనుక ఈ పరిష్కారమును వ్యర్థము అనియే. ప్రేరేపించుట అను ఆకారము కృతిసాధ్యమనుదానితో అన్వయించుట ఎట్లనగా– ఇష్టమైన వస్తువు మన ప్రయత్నములేక సిద్ధించదగినదైనచో, మనము దానికొరకు ప్రయత్నము చేయము.మనము పెద్ద ప్రయత్నమును చేసినను అది ఫలించదని తెలిసినచో అప్పుడును ప్రయత్నమును చేయము. మనము ప్రయత్నించినచో అది లభించును అన్నపుడు ప్రయత్నింతుము కనుక, ప్రేరకత్వమనునది కృతిసాధ్యము (ప్రయత్నముచే సాధింపదగినది) అనుదానితో



**వక్తవ్యమ్। 'కృతిభావభావితా కృత్యుద్దేవ్యతా' ఇతి చేత్, కిమిదం కృత్యుద్దేశ్యత్వమ్? 'యదధికృత్య కృతిర్వర్తతే తత్కృత్యుద్దేశ్యత్వమ్' ఇతి చేత్, పురుషవ్యాపార రూపాయాః కృతేః కోయమధికారో నామ? 'యత్ప్రాప్తీచ్ఛయా కృతిముత్పాదయతి పురుషః తత్కృత్యుద్దేశ్యత్వమ్'**

---

దేవతలయొక్కయు అప్రత్యక్షములైన గుణములను వేలకొలవిగా వివరించి కర్మలు చాలశ్రేష్ఠమైనవి అను బుద్ధిని మనకు కలిగించుచున్నవి. అట్టి గుణములు లేనిచో కర్మలు విశిష్టమైనవను బుద్ధి మనకు కలుగదుగనుక కర్మలయందు మనకు గౌరవబుద్ధి కలుగుటకు ఆ అర్థవాదభాగము సత్యమైన గుణములనే బోధించుచున్నవని మనము ఒప్పుకొనవలెననియే. మంత్రభాగ

---

అన్వయము గలదే. అనగా ఏదేది ఒక మనుష్యుని ప్రయత్నము చేయునట్లు ప్రేరేపించునో అయ్యది ప్రయత్నసాధ్యముగనే ఉండవలెను అనియే. కనుక 'ప్రేరకత్వము' అనునది కృతిసాధ్యత్వము అనుదానికంటె వేరైనదని చెప్పనవ-కాశములేదు.

ఇష్టతాహేతుశ్చ పురుషానుకూలతా– ఏది మనచే ఇచ్ఛింపబడుచున్నదో అదియే మన ప్రయత్నమునకు ఉద్దేశ్యమగుననిచెప్పి, అట్లు ఇష్టమైన వస్తువులో రెండాకారములుండునని వాటిలో ప్రేరకత్వమను ఆకారమేఇచ్చట వివక్షితమని ఉపపాదించుటకు ఆ ప్రేరకత్వము అను ఆకారము కృతిసాధ్యముకంటె వేరైనది కాదుగనుక, అట్లు ఉపపాదించుట సరికాదని వెనుక ఆక్షేపింపబడినది. ఆపైన ప్రతివాదులు మరియొకవిధముగా సమర్థింపజూచుచున్నారు. అనగా, ఇష్టమైన వస్తువునకు వెనకు చెప్పబడిన రెండాకారములు కాక అనుకూలముగానుండుట అను మరియొక మూడవ ఆకారముకూడ ఉన్నది, అదియే ఉద్దేశ్యమని చెప్పబడుచున్నదని భావమనియే. దీనికి ఇచ్చట చేయబడు దూషణమేమనగా– అనుకూలముగానుండువస్తువు సుఖమొక్కటియే. కనుక ఉద్దేశ్యమనగా సుఖము అనిఅర్థముచెప్పబడినది. అది మీకు అనిష్టముగదా! అనియే. ప్రతివాదులచే ఒప్పుకొనబడు 'కార్యము' అనునది సుఖముకంటె వేరైనదనియే వారి అభిప్రాయము.

యథా పురుషాననుకూలం దుఃఖపర్యాయమ్– ఇది దృష్టాన్తముగా చెప్పబడియున్నది. పురుషానుకూలము అనునది దుఃఖముకంటెవేరైనదికాదని ఎట్లు మీరు ఒప్పుకొనుచున్నారో, అట్లే పురుషానుకూలమనునది సుఖముకంటె

**ఇతి చేత్, హన్త తర్హి ఇష్టత్వమేవ కృత్యుద్దేశ్యత్వమ్। అథైవం మనుషే- ఇష్టస్యైవరూపద్వయ మస్తి, ఇచ్ఛావిషయతయా స్థితిః పురుషప్రేరకత్వంచ, తత్ర ప్రేరకత్వాకారః కృత్యుద్దేశ్యత్వమ్' ఇతి। సోఽయం స్వపక్షాభినివేశకారితో వృథా శ్రమః। తథాహి-**

---

మందు చెప్పబడు అర్థములును ఇట్లే సిద్ధించుచున్నవి.

అపి చ కార్యవాక్యార్థవాదిభిః.."- అంతేకాక, కార్యవాక్యార్థవాదులు తమచే చెప్పబడుచున్న 'కార్యము' అను శబ్దముచే ఏమి అర్థము చేసుకొందురో అనునది వివరించవలెను. 'మానసికప్రయత్నము చేయబడినపిదప కలుగునది గను ఆ ప్రయత్నమునకు ఉద్దేశ్యమగునదిగను ఉన్నదే కార్యము' అని చెప్పు పక్షమున ప్రయత్నమునకు ఉద్దేశ్యము' అనుటలోఉద్దేశ్యమను పదమునకు అర్థమును వివరించవలెను. 'ప్రయత్నమునకు దేనినిగురించి అధికారమున్నదో

---

**వేరైనదికాదని ఒప్పుకొనవలెనుగదా అని భావము.**

**నను చ- సుఖముకంటె వేరైన దుఃఖముయొక్క నివృత్తి అనునది అనుకూలముగ కనబడుటలేదా? అనుచోద్యమునకు 'దుఃఖనివృత్తి అనునది అనుకూలముగా తోచుట అంతయు భ్రమయే'అని సమాధానము చెప్పుచున్నారు.**

**సంసారిణః- సంసారబంధములో చిక్కుకొనిన జీవులకే ఈ మూడు అవస్థలుండునుజ మోక్షము పొందిన జీవులకు ప్రతికూలముతో కలియుట అనునదే లేదు. ఒకటి అనుకూలము, మరియొకటి ప్రతికూలము అనునదం తయు కర్మయొక్క ఫలమనియే మన సిద్ధాంతము.**

**తత్ర- 'ప్రాతికూల్యసంబంధము నివర్తించుటయే అనుకూలముతో చేరుట అని చెప్పరాదు. అనుకూలముతో సంబంధము నివర్తించుటయు ప్రతి కూలముతో చేరుట యనియు చెప్పరాదు.' అనునది ఇచ్చుట చెప్పబడుచున్నది. అట్లుచెప్పుపక్షమున దుఃఖమందు అనుకూలసంబంధము, ప్రతికూలసంబంధము రెండునులేవుగనుక అప్పుడు సుఖము, దుఃఖము రెండింటిప్రసక్తి వచ్చును. అది అనిష్టముగనుక, దుఃఖనివృత్తి పొందుటను అనుకూలమని చెప్పుట సరికాదు.**

**ఇష్టస్య- ఇంతవరకును, నియోగము అనునది సుఖముకాదు అని అవలంబించి, అది అనుకూలముకానేరదు అనునది నిరూపింపబడినది. ఇక**



**ఇచ్ఛావిషయతయా ప్రతీతస్య స్వప్రయత్నోత్పత్తిమన్తరేణాసిద్ధి రేవ ప్రేరకత్వం తత ఏవ ప్రవృత్తేః। ఇచ్ఛాయాం జాతాయామిష్టస్య స్వప్రయత్నోత్పత్తిమన్తరేణాసిద్ధిః ప్రతీయతే చేత్, తతశ్చికీర్షా జాయతే,**

---

అదియే ఆ ప్రయత్నమునకు ఉద్దేశ్యము' అని చెప్పినచో, 'అట్లు అధికారము మనుష్యునకు మాత్రమే సంభవించునుగాని అతడి వ్యాపారరూపముగా నుండు వాని ప్రయత్నమునకు అది సంభవించదు'. 'ఉద్దేశ్యము' అను పదమునకది అర్థముకాదు. దేనిని పొందవలెనను కోరికతో ఒకడు ప్రయత్నము చేయునోఅది ఆమనుష్యునిచే చేయబడు ప్రయత్నమునకు ఉద్దేశ్యమని చెప్పుదుము' అన్నచో, అప్పుడు కోరబడు వస్తువే ఉద్దేశ్యమగునుగదా! 'కోరబడు వస్తువునకు రెండుఆకారములుండును. ఇష్టపడుటకు విషయముగానుండుట ఒకటి, ప్రవృత్తికై ప్రేరేపించు గుణము మరొకటి. వీటిలోప్రేరేపించు ఆకారమే ఉద్దేవ్యము' అని వివరించెదమా అన్నచో అదియును తనకక్షిలోనున్న

---

**'నియోగము ఒకసుఖవిశేషమే, కనుక దానికి అనుకూలత్వమను గుణముండును' అను వాదము నిరసింపబడుచున్నది. మొదట నియోగమనునది సుఖవిశేషము కానేరదు అనుదానిని నిరూపించుచున్నారు. 'నియోగము అనునది స్వయంప్ర- యోజనముగ నుండు పక్షమున దానికి అనుకూలత్వమును సాధించు ప్రయత్నింప బడవలెను. అది స్వయంప్రయోజనముకాదుగదా! మీ అభిప్రాయమునుబట్టి ఇప్పుడు చేయబడు క్రియాఫలముగ కాలాంతరమందు రాబోవు స్వర్గమను ప్రయోజనమును సాధించియిచ్చుటకదా నియోగమునకు ప్రయోజనము? అట్లుండుట అది ఏవిధముగ స్వయంప్రయోజనమగును?'అనునదియే ఇచ్చుట చెప్పబడు నిరూపణము. అదియట్లుండ, 'స్వర్గకామో యజేత' (స్వర్గమును కోరువాడు యాగమును చేయవలెను) అనుదానినుండే స్వర్గము ప్రయోజనమను నియోగము ప్రయోజనముకాదు అని తెలియుచున్నది.**

**నియోగస్య నియోగత్వం స్థిరత్వమపూర్వత్వం చ- నియోగమందు మూడు ఆకారములున్నవి. అవియేవనగా- (1) క్రియను చేయునట్లు ప్రేరేపించు ఆకారము, (2) చాలకాలముండు ఆకారము, (3) వేరొక ప్రమాణమునకు విషయము కాకపోవు ఆకారము. ఈ మూడును నియోగమనునది వేరొక ఫలమునకు సాధనముగానున్నది**

**తతః ప్రవర్తతే పురుష ఇతి తత్త్వవిదాం ప్రక్రియా। తస్మాదిష్టస్య కృత్యధీ-నాత్మలాభత్వాతిరేకి కృత్యుద్దేశ్యత్వం నామ కిమపి న దృశ్యతే।**

**అథోచ్యతే 'ఇష్టతాహేతుశ్చ పురుషానుకూలతా, తత్పురుషాను-కూలత్వం కృత్యుద్దేశ్యత్వమ్' ఇతి యేన్నైవమ్। పురుషానుకూలత్వం సుఖమిత్యనర్థాన్తరమ్। యథా పురుషాననుకూలత్వం దుఃఖపర్యాయమ్।**

---

అభినివేశముచే కలుగు వృథా శ్రమయే. ఎందుచేతననగా- ప్రవృత్తిచే సాధింప దగినదిగానుండుటయే ప్రేరణ యగుచున్నదే తప్ప అట్లు ప్రవృత్తిపై చేరియుండు సిద్ధికంటెను వేరైన ప్రేరణ ఏమియు లేదే! ఎప్పుడు ప్రయత్నము లేకపోయినచో కోరిన వస్తువు సిద్ధించదో, అప్పుడే ఒకడు ప్రవర్తించును. మొదట వస్తువుమీద ఇచ్ఛ, తరువాత స్వప్రయత్నము లేనిచో అది సిద్ధించదు అని తోచుట, దానితరువాత ప్రయత్నము చేయవలెనను ఇచ్ఛ చివరగా ప్రవృత్తి; ఇదేకదా కర్మము! ఇది యథార్థమును తెలిసినవారి అభిప్రాయము. 'ఒకవస్తువు

---

**అనినగదా కలుగును? జ్యోతిష్టోమయాగమును చేయనారంభించువాడు 'ఈక్రియ మనకు ఇష్టమైన స్వర్గమును సాధించి యిచ్చును' అను జ్ఞానముతో ఆరంభించునుగనుక, ఆ క్రియచే కలుగు అపూర్వమునకు ప్రేరణ అను మొదటి ఆకారము కలుగుచున్నది. కాలాన్తరమందు రాబోవు స్వర్గమునకు అది సాధనమైనందున దానికి స్థిరత్వమను రెండవ ఆకారము కలుగుచున్నది. మనము చేయు యాగమే క్షణికము, ఆ క్షణికమైన క్రియనే ఆ 'యజి' అను క్రియాపదము బోధించును; ఆ క్రియకంటె విలక్షణమైన ఒక స్థిరమైన పదార్థమును అది సూచించుచున్నది అన్నచో, అట్లు అది సూచించుట 'స్వర్గకామః' అను పదముతో అది చేరి చెప్పబడుటచేతనే. ఇవియన్నియు, ఈ వాక్యబలముచేతనే సిద్ధించుటచేత దానికి 'అపూర్వత్వము అను మూడవ ఆకారము ఏర్పడుచున్నది. ఈ మూడు ఆకారములలోను అది స్వయంప్రయోజనము కాదని బాగుగా తెలియుటచే దానికి సుఖత్వమును చెప్పుట సరికాదు.**

**న చ వాచ్యమ్- ఒకప్పుడు మీమాంసకులు క్రిందివిధముగా వాదించ వచ్చు. 'స్వర్గకామః అను పదముతో యజేతఅను పదము చేర్చి చెప్పబడినందున ఆ యజేత అనుపదమునకు అపూర్వమను స్థిరమైన ఒకపదార్థమును సూచించు**



**అతః సుఖవ్యతిరిక్తస్య కస్యాపి పురుషానుకూలత్వం న సంభవతి। నను చ, దుఃఖనివృత్తేరపి సుఖవ్యతిరిక్తాయాః పురుషానుకూలతా దృష్టా'ఇతి చేన్నైతత్। 'ఆత్మానుకూలం సుఖమ్, ఆత్మప్రతికూలం దుఃఖమ్ ఇతి హి సుఖదుఃఖయోర్వివేకః। తత్రాత్మానుకూలం సుఖమిష్టం భవతి, తత్ప్రతి కూలం దుఃఖం చానిష్టమ్। అతోదుఃఖసంయోగజ్యాసహ్యతయా**

---

మనకమిష్టమైనది అనుటకు కారణము, అది మనకు అనుకూలమైనదిగా ఉండుట. అట్లు అనుకూలముగానుండు లక్షణము కృతియొక్క ఉద్దేశ్యము.' అనిచెప్పవచ్చునా? అన్నచో అదియును ఉపపన్నముకాదు. సుఖమొకటే మనుష్యులకు అనుకూలమైనవస్తువైనందున సుఖమే ఉద్దేశ్యముగా మారును. పురుషాననుకూలము, దుఃఖము అనునవి ఎట్లు పర్యాయపదములో అట్లే పురుషానుకూలము, సుఖము అను శబ్దమును ఒకే అర్థమును చెప్పు పదములే. సుఖముకంటె వేరేదియు మనుష్యులకు అనుకూలముకాదుగదా! 'సుఖముకంటెను వేరైన దుఃఖనివృత్తి మనుజులచే అనుకూలమని కొనియాడ

---

**అశక్తి కలిగినది అని మేము చెప్పలేదు కాని, ఆ క్రియాపదముయొక్క ప్రధానమైన అర్థముగా ఆ స్థిరమైన అపూర్వమునే సాక్షాత్తుగా సూచించుచున్నదనే మేము చెప్పుచున్నాము. అపుడు దానిని స్వయంప్రయోజనమని ఎత్తుకొనవచ్చునే'. ఈ వాదమును నిలబడదు. ఎట్లనగా- ఒక్కొక్క పదమునకు ప్రధానముగా ఒక అర్థముండును. ఆ పదము ఇతరపదములతో ఒకవాక్యమందు చేర్చబడి ప్రయోగింపబడునపుడు దాని ప్రధానమైన అర్థము ఇతరపదముల అర్థమునకు తగనివిధముగనున్నచో అపుడు ఆ పదము దాని ప్రధానార్థమును పోగొట్టుకొని వేరు అర్థమును పొందుట ఉన్నది. 'గంగాయాం ఘోషః' అనునది ఒక వాక్యము అందు ప్రయోగించబడిన గంగాపదమునకు దాని ప్రవాహము అను అర్థమును విడచి 'గంగాతీరము' అను మరియొక అర్థమును పొందునుగదా! అట్లే 'స్వర్గకామో యజేత' అను వాక్యములో ప్రయోగించబడిన 'యజతే' అను క్రియా పదమునకు స్వయంప్రయోజనమును, స్థిరమైన అపూర్వమే ప్రధానమైన అర్థమున్నను, స్వర్గకామః' అను పదముయొక్క అర్థముతో అనుసంగతము కాలేదుగనుక అది ఆ ప్రధానార్థమును విడచి స్వయంప్రయోజనములేనిది,**

**తన్నివృత్తి రపీష్టా భవతి। తత ఏవేష్టతాసామ్యాదనుకూలతాదృశః। తథాహి- ప్రకృతిసంసృష్టసంసారిణః పురుషజ్యానుకూలసంయోగః ప్రతికూలసం యోగః స్వరూపేణావస్థితిరితి తిస్రోఽవస్థాః। తత్ర ప్రతికూలసంబంధ నివృత్తిశ్చ అనుకూలసంబంధనివృత్తిశ్చ స్వరూపేణావస్థితిరేవ। తస్మాత్ ప్రతికూలసంయోగే వర్తమానే తన్నివృత్తిరూపాస్వరూపేషాస్థితిరపీష్టా భవతి।**

---

బడునే! అదెట్లు?' అనడిగినచో, దానికి సమాధానము క్రిందివిధముగా చెప్పబడును. ఏదేది అనుకూలమో అయ్యది సుఖమనియు, ఏదేది ప్రతికూలమో అయ్యదిదుఃఖమనియు ఇట్లు సుఖమునకు, దుఃఖమునకు భేదము చెప్పబడును. వాటిలో తనకు అనుకూలమైన సుఖము తనచే ఇష్టపడినదిగను, ప్రతికూలమైన దుఃఖము ఇష్టవిరుద్ధముగను అగును. అనిష్టమైయున్న దుఃఖమెదురైనచో అది అసహ్యమైనదిగనుక దాని నివృత్తిని కోరుదురు. ఆవిధముగా ఆ నివృత్తి ఇష్టమైనందునమాత్రము దానినందరును అనుకూలమని భ్రమింతురు. లోకమందు ప్రకృతిసంబంధము సొందియున్న సంసారిజీవులు అందరికిని కొన్ని సమయములలో అనుకూలముతోకలసి, ఇతరసమయములలో ప్రతికూలముతో కలసి మరికొన్నివేళలలో రెండునులేక తమస్వరూపముతోమాత్రము ఉండుట అని మూడుఅవస్థలుండును. వాటిలో

---

**క్షణికమునైన యాగవ్యాపారమునే సూచించుచున్నది అని మనము ఒప్పుకొనవలెను. అట్లు ఆ ప్రధానార్థమును అది విడచినందున దానికి స్వయంప్రయోజనత్వమును సాధించుట, అట్లు అది స్వయంప్రయోజనమైనందున అది సాక్షాత్తుగా అనుకూలముగను సుఖముగను ఉండవచ్చును అని సాధించుట నెరవేరదు. ఇదియే ఇచ్చుట చేయబడు నిరూపణము.**

**లోకవ్యుత్పత్తిరపి తిరస్కృతా- ఒక వాక్యమందు ప్రయోగించబడిన ఒక పదము ఆ వాక్యమందు ఏ అర్థమును ప్రతిపాదించుచున్నదనుదానిని నిర్ణయించుటకు క్రిందివిధముగా మనము ప్రవర్తింతుముగదా! 'ఆ వాక్యమందు కనబడు ఇతరపదార్థముల అర్థముతో ఈ పదముయొక్క ప్రధానార్థము తగియున్నదా? తగియుండనిచో ఆ అర్థమును మనము వదిలివేసి సరిపోవు ఒక అప్రధానమైన**



**తత్రేష్టతాసామ్యాదనుకూలతాభ్రమః।**

**అతః సుఖరూపత్వాదనుకూలరూపతాయా నియోగస్య అనుకూలతాం వదన్తం పరిహసన్తి ప్రామాణికాః ఇష్టస్యార్థవిశేషస్య నిర్వర్తకతయైవ హి నియోగస్య నియోగత్వమ్ స్థినత్వం అపూర్వత్వం చ ప్రతీయన్తే। 'స్వర్గకామో యజేత' ఇత్యత్ర కార్యస్య క్రియాతిరిక్తతా**

---

ప్రతికూలనివృత్తియు, అనుకూలనివృత్తియు ఈ రెండును స్వరూపముతో మాత్రము ఉండుటయే అగును. కనుక ప్రతికూలముతో చేరియున్నపుడు, స్వరూపముతోమాత్రముండుటఅను మూడవ అవస్థ లోకులచే కోరబడుచున్నది. కేవలము స్వరూపముతోమాత్రముండుట అను అవస్థ ప్రతికూలనివృత్తిరూపముగనుక అనుకూలమువలె అదియు ఇష్టమగు చున్నది. ఈ కారణముచే దానిని అనుకూలమని లోకులు భ్రమింతురు.

అతః సుఖరూపత్వాత్..- నియోగము అనుదానికి అనుకూలత్వము ఉండును అని కొందరు చెప్పుటయు ప్రామాణుకులచే పరిహాసనీయమే. అనుకూలముగానుండునది సుఖమొక్కటే. నియోగము అనునది స్వయముగా

---

**అర్థమును అది ప్రతిపాదించవలెను'. ఇట్లు విచారించి తరువాతనే ఒక నిర్ణయమును చేయుదుముగదా! ఈ లోకవ్యుత్పత్తికి ఇప్పుడు ఇచ్చట మీమాంసకులచే చెప్పబడు వాదము విరోధించుచున్నదనియే ఇచ్చట చెప్పబడు విషయము. (352)**

**కారీర్యా- 'నియోగమనునది సుఖరూపమే' అని చెప్పుట స్వానుభవ విరుద్ధమేనని నిరూపించుచున్నారు. జ్యోతిష్టోమము మొదలైన యాగములచే కలుగు అపూర్వము చివరిఇష్టి ముగిసినపిదపనే సిద్ధించునుగనుకను, వేరొకజన్మమందే ఫలమునిచ్చునందునను ఆ అపూర్వముయొక్క సుఖిత్వము ఇప్పుడు అనుభవముచే తెలుసుకొనుట సాధ్యముకాదు. ఈ జన్మమందే ఫలమునివ్వగల అపూర్వమును పుట్టించు ఒక వైదికక్రియలో ఆ అపూర్వము సుఖరూపముగా అనుభవింపబడుచున్నదా లేదా అని విచారించుటకొరకు ఈ కారీరియాగము ఇచ్చుట చెప్పబడుచున్నది. 'కరీర' అనునది ఒక ముళ్ళపొదకు పేరు. (వెదురు చిగురును కూడ ఈ పదము చెప్పును) దాని సంబంధము పొందినది కారీరి. దానితో ఒక యాగము చేసినచో వర్షమును కోరువారు వర్షమును పొందుదురని**

**స్వర్గకామపదసమభివ్యాహారేణ స్వర్గసాధనత్వనిశ్చయాదేవ భవతి। న చ వాచ్యం 'యజేతేత్యత్రప్రథమం నియోగః స్వప్రధానతయైవ ప్రతీయతే, స్వర్గకామపదసమభివ్యాహారాత్ స్వసిద్ధ్యనుకూలస్య నియోజ్యస్య ప్రసిద్ధిః'**

---

ఇష్టమైనదికాదు సర్వముగా ఇష్టమైయున్న మరియొకవస్తువును సాధించియిచ్చుటచే దానికి నియోగమైయుండులక్షణము స్థిరమైయుండు గుణము, అపూర్వమైయుండు గుణము ఇట్లు ఈమూడుగుణములును సంభవించుచున్నవి. కేవలము ఒకవ్యాపారమునుమాత్రముచెప్పు యజేత అను క్రియాపదము 'స్వర్గకామో యజేత' అను వాక్యమందు ఆ వ్యాపారముకంటె వేరైన కార్యమను ఒక అర్థవిశేషమును సూచించుచున్నది అని

---

**ఈ యాగమునుచేసినవెంటనే దీనివల్ల కలుగు అపూర్వము సిద్ధించి ప్రాయేణ ఈ జన్మమందే ఫలమును ఇచ్చుచున్నదని చెప్పబడినది. అట్లు సిద్ధించుటలో వర్షము వచ్చినతరువాతనే సుఖము కలుగుచున్నదేతప్ప వర్షము వచ్చుటకు ముందుగా ఆ అపూర్వము అనుభవములో సుఖముగా కనబడలేదుగనుక నియోగము సుఖరూపమని చెప్పుట అనుభవవిరుద్ధమేగదా! 'యద్యప్యస్మిన్ జన్మని .. - కారీరియాగము చేయువానికి ఈ జన్మమందే వర్షమను ఫలము లభించుచున్నదని నియమమేదియు లేదు. అది తరువాతి జన్మములో కలుగవచ్చును. కనుక దానిచేకలుగు అపూర్వముయొక్క సుఖము అనుభవముచే తెలియబడకపోవచ్చును' అని ప్రతివాదులు వాదించవచ్చును. 'ఈ జన్మమందే కలుగవలెను అను నియమములేదనిమాత్రమే చెప్పుదురు. ఒకప్పుడు అది కలిగినను కలుగవచ్చును అప్పుడు ఆ అపూర్వమనునది సుఖరూపముకాదని అనుభవవిరుద్ధమే' అని దానికి సమాధానము.**

**కృతింప్రతిశేషిత్వమ్... ఇప్పుడు కృతియొక్క ఉద్దేశ్యము'అనగా 'కృతికి శేషిగాయుండులక్షణము' అని లక్షణముచెప్పనారంభింతురు. శేషి అనగా ఏమిఅనునది మీరు నిరూపింప అశక్తులుగనుక, ఇదియును ఉపపన్నము కానేరదు అని దీనికి సమాధానము.**

**ప్రతిసంబంధీ-పరస్పరము సంబంధముపొందిన రెండు వస్తువులను పరస్పరము ప్రతిసంబంధులు అని చెప్పుదురు. యజమానుడు. పనిమనిషియు**



**ఇతి। యజేతేతి హి ధాత్వర్థస్య పురుషప్రయత్నసాధ్యతైవ ప్రతీయతే। స్వర్గకామపదసమభివ్యాహారాదేవ ధాత్వర్థాతిరేకిణో నియోగత్వం స్థిరత్వ మపూర్వత్వం చ ఇత్యాదిహ్యవగమ్యతే। తచ్చ స్వర్గసాధనత్వప్రతీతి**

---

చెప్పునదంతయు, ఆ స్వర్గకామః అను పదముతో చేరికచే కలుగు 'అది స్వర్గమునకు సాధనము' అను నిశ్చయముచేత గదా! 'అట్లు చేరికచేత కలుగు నిశ్చయముచే అది కలుగలేదు, ఆ చేరిక లేక ఆ క్రియాపదమునకు ఆ అర్థము తన ప్రధానార్థముగా స్వయముగనే ఉన్నది, 'స్వర్గకామః' అనుదానితో చేరుటచే ఆ కార్యముయొక్క సిద్ధికి అనుకూలుడైయుండు వినియోజ్యుడైన స్వర్గకాముని ప్రసిద్ధిమాత్రమే లభించుచున్నది' అని ఒక ఆక్షేపము చేయవచ్చును. కాని అదిసరికాదు, 'యజేత' అను క్రియాపదము పురుషప్రయత్నముచే సాధింపగల వ్యాపారమును మాత్రమే చెప్పును. ఆ వ్యాపారముకంటె వేరైన కార్యమునకు నియోజ్యత్వము స్థిరత్వము, అపూర్వత్వము అను ఈస్వభావములన్నియు

---

**పరస్పరము ప్రతిసంబంధులు తండ్రియు, కుమారుదును అట్లే. అదేవిధముగా కృతియు, కార్యమును ప్రతిసంబంధులు అని చెప్పబడుచున్నది. కృతి అనునది ప్రయత్నమును కార్యమనునది ఆ ప్రయత్నముచే సాధ్యమైనదియు సూచించుచుండుటచే ఆ రెండును పరస్పరము ప్రతిసంబంధులు కావచ్చును. ఇచ్చట శేషమ్ అనగానేమి? అని ప్రశ్నించుటకు 'కార్యమునకు ఏది ప్రతిసంబంది యో అదిశేషము'అని బదులుచెప్పబడినది. 'శేషి'అనగానేమి అను ప్రశ్నకు 'శేషమునకు ఏదిప్రతిసంబంధియో అదిశేషి' అనిబదులు చెప్పబడుచున్నది. మొదటిప్రశ్నకు సమాధానముగా కార్యమునకు శేషము ప్రతిసంబంధియైనచో శేషమునకు ప్రతిసంబంధి కార్యమవలెనుగదా! అందుచే రెండవప్రశ్నకు సమాధానముగా కార్యమేశేషి అవవలెను. కార్యమనుపదములకు అర్థమేమని విచారించగా అదిశేషి అని బదులుచెప్పినచో శేషి అనగా నేమి అను ప్రశ్నకు తిరిగి కార్యమేనని సమాధానముచెప్పుట సరికాదుగదా! (కార్యమనగా కృతికి ఉద్దేశ్యముగానున్నది. కృతియొక్క ఉద్దేశ్యమనునది కృతిశేషి, కృతిశేషి అనునది కార్యమనిగదా, వీరి సాధ్యము.)**

**పరోద్దేశేనప్రవృత్తకృతివ్యాప్యత్వమ్- మనము చేయు ప్రయత్న మంతయు**

**నిబంధనమ్; సమభివ్యాహృతస్వర్గకామపదార్థాన్వయయోగ్యమ్। స్వర్గసాధనమేవ కార్యం లిఙాదయోభిదధతీతి హి లోకవ్యుత్పత్తిరపి తిరస్కృతా। ఏతదుక్తం భవతి– 'సమభివ్యాహృతవదాన్తరవాచ్యార్థాన్వయయోగ్యమేవ ఇతరపదప్రతిపాద్యమితి అన్వితాభిధాయిపదసంఘాతరూపవాక్యశ్రవణ సమనన్తరమేవ ప్రతీయతే। తచ్చ స్వర్గసాధనరూపమ్। అతః క్రియాపద నన్యార్థతాఽపివిరోధాదేవ పరిత్యక్తా' ఇతి। అత ఏవ 'గంగాయాం ఘోషః' ఇత్యాదౌ ఘోషం ప్రతి వాసయోగ్యార్థోపస్థాపనపరత్వం**

---

'స్వర్గకామః' అను పదముతో చేరుటవలననే కలిగినవి. ఈకార్యము అట్లు వేరైనదిగానుండుట, 'అది స్వర్గమునకు సాధనము' అను భావనాఫలమే. క్రియాపదములలో కనబడు లిఙ్ మొదలైన వికృతులు కూడ చేరిచెప్పబడు పదముల అర్థమునకు తగిన అర్థమునే సూచించుట కావలెనని లోకవ్యుత్పత్తి అపేక్షింపబడలేదా? ఆ లోకవ్యుత్పత్తికి భంగము వచ్చునుగదా! దీనిచే చెప్పబడునది ఒక్కొక్క వాక్యమందును ఒక్కొక్క పదముచే చెప్పబడు అర్థమును, ఆయాపదములతో కలిపి చెప్పబడు ఇతరపదముల అర్థమునకు తగినట్లుగనే ఎత్తుకొనబడవలెను, ఆ అర్థమును ఆ పదముల చేరికచే ఏర్పడు వాక్యమును విన్నతరువాతనే తోచును. ప్రకృతమున అట్లు తోచు అర్థము- 'స్వర్గమును సాధించియిచ్చు కార్యమే అయినది' అనియే. ఈ కారణముచేతనే 'కార్యము అనునది పదముయొక్క ప్రధానఅర్థముగా మొట్టమొదట తోచినదని ఒప్పుకొనబడినను ఆ అర్థముకూడ వాక్యార్థమునకు విరోధించుటచే విడువబడవలసినదే. 'గంగాయాం ఘోషః'వంటి వాక్యములలో గంగాశబ్దము ఘోషము అను పదముతో చేర్చి చెప్పుటను గమనించి ఆ గంగాపదమునకు

---

**దానిచే వచ్చు కార్యము అనుదానిని ఉద్దేశించినదే అనియే మీమాంసకుల అభిప్రాయము. దానిని ఈ వాక్యముచే చెప్పుచున్నారు. 'మరియొక దానిని ఉద్దేశించిచేయబడు కృతితో ఎల్లప్పుడును కలసియే ఉండుటకు యోగ్యత గలదియే శేషత్వమని అర్థము'. ఇట్లు చెప్పుట అసంగతము. ఉద్దేశ్యము అనుదాని అర్థమును వివరించునపుడు మరియొకదానిని ఉద్దేశించి అని ఆ ఉద్దేశము అను పదమునే ప్రయోగించి దానిని వివంరించుట వివరణమగునా? ఈ ఆక్షేపమే ఇచ్చుట**



**గంగాపదస్య ఆశ్రీయతే। ప్రథమం గంగాపదేన గంగార్థః స్మృత ఇతి గంగాపదా- ర్థస్యైవోపేయత్వాన్న వాక్యార్న్వాయీ భవతి, ఏవమత్రాపి యజేతేత్యేతావన్మాత్రశ్రవణే కార్యమనన్యార్థం స్మృతమితి వాక్యార్థాన్వయ సమయే కార్యస్యానన్యార్థతా నావతిష్ఠతే కార్యాశిధాయిపదశ్రవణ వేళాయాం ప్రథమం కార్యమనన్యార్థం ప్రతీతమిత్యేతదపి న సంగచ్ఛతే; వ్యుత్పత్తికాలే గవానయనాదిక్రియాయా దుఃఖరూపాయా ఇష్టవిశేష సాధనతయైవ కార్యతా ప్రతీతేః। అతో నియోగస్య పురుషానేకూలత్వం సర్వలోకవిరుద్ధమ్; నియోగస్య పురుషానుకూలతాపర్యాయస్వసుఖ**

---

వాసమునకు తగునట్లుగా అర్థమును తోపించు శక్తిని ప్రామాణికులు అంగీకరించిరిగదా! వాక్యమందు చేరక వేరుగా నుండునపుడు గంగాపదమునకు గంగాప్రవాహము అను అర్థము ప్రధానముగా తోచును అను కారణముతో వాక్యమందు చెప్పబడుటయందును ఆ పదమునకు ఆ అర్థమునే ఎత్తుకొన్నచో అది వాక్యార్థమునకు తగియుండనిదగుటచే, ఆ 'గంగా' అను పదమునకు గంగాతీరము' అను వేరు అర్థమును ఎట్లు ఒప్పుకొనుచున్నామో, అట్లే 'యజతే' అను పదము ఏవాక్యమందును చేరక వేరుగా ఉచ్చరింపబడినపుడు అది వేరొక అర్థమును చెప్పక కార్యమునే సూచించుచున్నదని ఒప్పుకొనినను, వాక్యమందు చేరి యుండునపుడు ఆ అర్థమును అది విడచుచున్నదనియే మనము అంగీకరించవలెను. ఇతరపదములతో చేరక ప్రత్యేకముగా ఒక పదము ఉచ్చరింపబడునపుడే కార్యము అనన్యార్థముగా తోచునని చెప్పుటయు సరికాదు. 'గోవును తీసుకొనిరమ్ము' అనువాక్యమును ఒకడు ఉచ్చరించిన వెంటనే దానిని వినిన మరియొకడు గోవు వచ్చుటను చూచి మొదట ఉచ్చరింపబడిన వాక్యమునకు అర్థమును తెలుసుకొను మూడవమనిషికి గోవును తీసుకొని వచ్చుట

---

**చేయబడుచున్నది. ఇది తప్ప దీని వివరణమునకు వేరొక ఆక్షేపము చేయబడవచ్చును. దీని వివరణములో 'కృతితో ఎల్లపుడును ఏది కలసియేఉన్నదో అది శేషము' అని చెప్పియుండుటచే కృతియు శేషమును వేరువేరుఅ ని వచ్చుచున్నది. ఇచ్చుట కృతియేశేషమని చెప్పవలెనని ఇచ్ఛించినందున దీనికి ఇది విరుద్ధమనునది మరియొక ఆక్షేపము. ఈ ఆక్షేపము శ్రీభాష్యమందు చెప్పబడి**

**రూపతాం వదతః స్వానుభవవిరోధశ్చ।(352)**

**"కారీర్యా వృష్టికామో యజేత" ఇత్యాదిషు సిద్ధేఽపి నియోగే వృష్ట్యాదిసిద్ధినిమిత్తస్య వృష్టివ్యతిరేకేణ నియోగస్యానుకూలతా నానుభూయతే। యద్యప్యస్మిన్ జన్మని వృష్ట్యాదిసిద్ధేరనియతః,**

---

వ్యాపారము స్వయముగ అనిష్టముగా తోచలేదుగదా! ఆ వ్యాపారము దుఃఖరూపముగ ఉన్నను మరియొక ఇష్టమును సాధించియివ్వగలదిగనుండుటచేమాత్రమే ఆ దుఃఖరూపమైన వ్యాపారము కార్యముగ తోచుచున్నది. కనుక నియోగము అనునది అనుకూలమైనదేనని చెప్పుట సర్వలోకవిరుద్ధము. 'నియోగం సుఖరూపమే' అని చెప్పుటయు అనుభవమునకు కుదరనిది.(352)

కారీర్యా...- 'వర్షమును కోరువాడు కారీరితో యాగము చేయవలెను' అని మొదలైన స్థలములలో నియోగము. జ్యోతిష్టోమయాగములలోవలె ఆలస్యములేకుండ వెంటనే సిద్ధించుచున్నది. కాని అది పురుషానుకూలముగ అనుభవింపబడలేదే? ఆనియోగమును నిమిత్తముగా సిద్ధించువర్షము మాత్రమే అనుకూలముగా అనుభవింపబడుచున్నది. కనుక 'నియోగము అనుకూలము'

---

యున్నది.

పరగతాతిశయ...-ఇదియే శ్రీభాష్యకారులచే 'శేషము' అనుపదమునకు చెప్పబడు లక్షణము. ఇది పూర్వమీమాంసలో "శేషః పరార్థత్వాత్"(ఏది మరియొక దానికొరకు ఉన్నదో అది ఆ మరియొకవస్తువునకు శేషము) అని చెప్పబడిన లక్షణవివరణము. ఇదియే సరియైనలక్షణమగునని మీమాంసకులచే చెప్పబడును. ఈ లక్షణప్రకారము కృతి శేషికానేరదు అని ఇచ్చట తెలియచేయబడుచున్నది. ఏ వస్తువుయొక్క స్వరూపమే అదియున్నంతకాలమును మరియొక వస్తువునకు ప్రయోజనమును చేయవలెనను ఇచ్ఛచే అంగీకరింపతగినది యగునో అది శేషము. మరియొక వస్తువునకు ప్రయోజనమే దేని పరమప్రయోజనమో అది శేషము, ఆ రెండవ వస్తువు శేషి' అని చెప్పబడినది. ప్రకృతమున స్వర్గమను ఫలోత్పత్తిని కోరియే కృతి చేయబడుచున్నది. అట్లుండుటచే 'కృతియొక్క పరమప్రయోజనము కార్యము అనుదాని ప్రయోజనమే' అని ఎట్లు చెప్పుటకు



**తథాఽప్యనియమాదేవ నియోగసిద్ధిరవశ్య ఆశ్రయణీయా; తస్మిన్నను కూలతాపర్యాయ సుఖానుభూతిర్నవిద్యతే। ఏవముక్తరీత్యా తృతీయా ధ్యేష్టత్వాతిరేకి కృత్యుద్దేశ్యత్వం న విద్యతే।**

**కృతిం ప్రతి శేషిత్వం కృత్యుద్దేశ్యత్వమితి చేత్ కిమిదం శేషిత్వమ్? కించ శేషత్వమ్? ఇతి వక్తవ్యమ్। 'కార్యప్రతిసంబంధీ శేషః,**

---

అని చెప్పుట ఎట్లు అనుభవమునకు తగినదగును? 'ఈ కారీరియాగము మొదలైనవాటిని చేయువానికి ఈ జన్మములోనే వర్షము మొదలైనవి సిద్ధించును అనునది నియతములేదుగనుక నియోగముయొక్క స్థితి అనుపపన్నమగుటయు సాధ్యమే. దాని అనుకూలత్వమును అనుభవింపబడకనే పోవును' అని సమాధానము చెప్పవచ్చునా అన్నచో, అది స్థిరముకాదు. ఈ జన్మయందు వర్షము సిద్ధించునను నియమము లేదని మాత్రము చెప్పబడుటచే కొన్ని సమయములలో వర్షము సిద్ధించవచ్చునని చెప్పబడుచున్నది. అట్లు వర్షము సిద్ధించునపుడు నియోగము నిశ్చయముగా సిద్ధించుటచే దాని అనుకూలత్వమనుసుఖమప్పుడే అనుభవింపబడవలెను

---

వీలగును? కనుక కృతిని కార్యమునకు శేషమని చెప్పుట సాధ్యము కాదు.

ఫలోత్పత్తి...- ఇచ్చట ఒక వైదికదృష్టాన్తము, ఒక లౌకికదృష్టాన్తము, ఒక ఉపనిషద్విషయదృష్టాన్తము - మూడు దృష్టాన్తములు చెప్పబడుచున్నవి. గర్భాధీన... ఈపదము జన్మచేతనే దాసులుగానున్నవారిని చెప్పుచున్నది. 'గర్భదాసుడు' అనియు వానినిచెప్పుదురు. అట్టి దాసులకుమాత్రమే తాము జీవించియున్నంతకాలమును ఇతరుల ప్రయోజనమునకే ఉండుస్వభావము సంభవించును.

అపి చ..-ఇచ్చట చెప్పబడిన విషయమును తెలుసుకొనుటకు మనము మొదట ఒక దృష్టాన్తమును ఎత్తుకొందుము. 'భోజనమునపేక్షించువారు దేవదత్తగృహమునకు పోవలెను'అని ఒకరు కట్టడిచేసినచో, ఆ కట్టడి భోజనమును అపేక్షించువారిని గురించియే చెయ్యబడినందున ఎవరు భోజనమును కోరు చున్నారో (అనగా కార్యమందుస్వకీయత్వ బుద్ధిగలవారో) వారు అందు నియోజ్యు (నియోగింపబడినవారు)లగుదురు. భోజనమును అపేక్షించనివారు నియోజ్యులు కారు. అట్లు అపేక్షించువారిలో ఎవరెవరు 'దేవదత్తుని గృహమునకు పోవుట

**తత్ప్రతిసంబంధిత్వం శేషిత్వం' ఇతి చేత్ ఏవం తర్హి కార్యత్వమేవ శేషిత్వమిత్యుక్తం భవతి; కార్యత్వమేవ విచార్యతే। 'పరోద్దేశేన ప్రవృత్త కృతివ్యాప్త్యర్హత్వమేవ శేషత్వమ్' ఇతి చేత్ కోఽయం పరోద్దేశో నామ? అయమేవ హి విచార్యతే। 'ఉద్దేశ్యత్వం నామేప్సితసాధ్యత్వమ్। ఇతి**

---

గదా! అదియు లేదుగనుక అనుభవవిరోధముస్థాపింపబడినది గనుక కృతిచే సాధింపబడు ఇష్టవస్తువుతప్ప వేరొక కృత్యుద్దేశ్యము ఉన్నదనుట కుదరదు.

కృతిం ప్రతి శేషిత్వమ్- కృతికి ఏది శేషియో అదియే దాని ఉద్దేశ్యమ'ని ఉద్దేశ్యమును వివరించవచ్చునా అన్నచో, 'శేషి శేషము వీటిఅర్థమేమి? అను దానిని వివరించవలెను. 'కార్యమునకు ఏది ప్రతిసంబంధియో అది కార్యమునకు శేషము. ఆశేషమునకు ఏది ప్రతిసంబంధియో అది ఆ శేషవస్తువునకు శేషి' అని చెప్పునపుడు, కార్యమే శేషిఅని చెప్పబడెను. కార్యమనుదానినే మేము ఉపపాదించునపుడు 'ఏది కార్యమొ అది శేషి' అని చెప్పుటతగునా?'వేరొకదానిని ఉద్దేశించి చేయబడు కృతితో ఏది ఎల్లపుడును

---

**అను వ్యాపారమును మనము చేయవలెను' అని భావించుదురో (అనగా సాధనమగు కర్మయందు స్వకీయత్వబుద్ధిగలవారో) వారి అధికారులగుదురు. అట్లు తలంచనివారు అధికారులు కారు. ఆ అధికారులలో ఎవరెవరు దేవదత్తుని గృహమునకు పోవుటయను వ్యాపారమును చేసిరో వారు కర్తలగుదురు. ఆ వ్యాపారమును చేయనివారు కర్తలుకారు. దీనినుండి నియోజ్యత్వము అధికారిత్వము కర్తృత్వము ఈ మూడు అవస్థలును కనబడుచున్నవి. ఇప్పుడు ఈ కట్టడివాక్యమందు కనబడు 'పోవలెను' అను క్రియాపదము వీటిలో ఏ అవస్థను ప్రతిపాదించుచున్నది అని విచారించినచో వేదాంతులు అది కర్తగానుండు స్వభావమునే ప్రతిపాదించుచున్నదని చెప్పుదురు. అనగా వేదాంతుల వివరణప్రకారము 'గచ్ఛేత్'అను క్రియ సామాన్యముగ కర్తను, 'భోక్తు కామః' (భోజనము అపేక్షించువారు) అను పదము 'భోజనమందు అపేక్షగల వారు' అను విశేషకర్తను చెప్పును. అట్లే మీమాంసకుల మతములో క్రియాపదము నియోజ్యసామాన్యమును, వేరొక పదము నియోజ్యవిశేషమును సూచించు చున్నవి. ఇట్లే 'జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత' (స్వర్గమును అపేక్షించువాడు జ్యోతిష్టోమయాగమును చేయవలెను) అను వేదవాక్యమందును వీరిలో వివాదమును గమనించవచ్చును. ఈ వివాదమే ఇచ్చుట**



**చేత్ కిమిదమీప్సితత్వమ్? 'కృతిప్రయోజనత్వం' ఇతి చేత్, పురుషస్య కృత్యారంభప్రయోజనమేవ హి కృతిప్రయోజనమ్; స చేచ్ఛావిషయః కృత్యధీనాత్మలాభ ఇతి పూర్వోక్త ఏవ। అయమేవ హి సర్వత్ర శేషశేషిభావః 'పరగతాతిశయాధానేచ్ఛయా ఉపాదేయత్వమేవ యస్య**

---

స్థిరముగానుండునో అది ఆ వేరొకదానికి శేషము' అని చెప్పవచ్చునా అన్నచో ఆదియును ఉపపన్నముకానేరదు. ఎందుకనగా- ఉద్దేశము అనగానేమి యనికదా ఇప్పుడు విచారణ! దానిని వివరించునపుడు ఆపదమునే ప్రయోగించుట ఎట్లుపపన్నమగును? 'ఉద్దేశ్యమనగా మనముకోరి పొందబడు వస్తువును సాధించుకొనునది' అన్నచో 'పొందుటకు ఇష్టమైనది ఏది?' అని ప్రశ్నించవచ్చు. 'కృతిప్రయోజనమే పొందగోరు వస్తువు' అనిచెప్పిన, ఒకడుచేయుకృతియొక్క ప్రయోజనమనునది ఆ కృతిని చేయునట్లు వానిని ఏది ప్రేరేపించునో అదిమనచే ఇష్టపడినదై మన కృతిచే సాధింపబడదగినదిగ నుండు వస్తువుకంటెను వేరైనదికాదు అని వెనుకనే నిరూపించియున్నాము.

---

**విచారింపబడుచున్నది.**

**సాధ్యస్వర్గవిశిష్టస్య- మీమాంసకులు ప్రశ్నించునది- 'జ్యోతిష్టోమ యాగము స్వర్గమునకు సాధనమని తెలియనిచో, స్వర్గమును సాధ్యముగా గలవాడు ఎట్లు ఆ యాగవిషయమైన కర్తృత్వములో అన్వయించును?' అనియే. వేదాంతులు వేయు ప్రతిప్రశ్నమేమనగా- కర్తృత్వమన్వయించకపోయిన నియోజ్యత్వము మాత్రము ఎట్లు అన్వయించును? అని. 'ఒక ఫలమును కోరువాడు ఆ ఫలమునకు సాధనమని తెలియని వ్యాపారమందు నియమింపబడ లేదుగనుక, ఆ నియమింపబడుటతోటే మేము మాకార్యమునకు స్వర్గసాధనత్వము నిశ్చయించుదము' అని మీమాంసకులు సమాధానముచెప్పినచో 'మేమును ఆ న్యాయముతోనే యాగమునకు స్వర్గసాధనత్వమును నిశ్చయించి స్వర్గకామ అను పదమునకు కర్తృవిశేషమును ప్రతిపాదించు యోగ్యతను స్థాపించుచున్నాము' అని వేదాంతులు సమాధానము చెప్పవచ్చునుగదా! అనగా కార్యము స్వర్గమునకు సాధనమను నిశ్చయము ఇద్దరుకక్షిదారులకును కావలసినదేనని చెప్పబడినది. కనుక దీనితో ఒక కక్షివిషయముగను ఎట్టి నిర్ణయమును చేయసాధ్యముకాదు**

**స్వరూపం సశేషః, పరః శేషీ'। ఫలోత్పత్తీచ్ఛయా యాగాదేస్తత్ప్రయత్నస్య చోపాదేయత్వమ్, యాగాదిసిద్ధీచ్ఛయాన్యత్సర్వముపాదేయమ్। ఏవం గర్భాధీనాదీనామపి పురుషవిశేషాతిశయాధీనేచ్ఛయోపాదేయత్వమేవ స్వరూపమ్। ఏవమీశ్వర గతాతిశయాధానేచ్ఛయా ఉపాదేయత్వమేవ**

---

శేషశేషిభావమునకు సరియైన లక్షణమేమి యన్నచో ' దేని స్వరూపము అది ఉన్నంతకాలమును మరియొకవస్తువునకు అతిశయమును కలిగించవలెనను కోరికతోఉండి అట్టి అతిశయమును కలిగించుచున్నదో ఆ వస్తువు శేషమన బడును. ఆ రెండవవస్తువు అనగా అతిశయమును పొందియున్న వస్తువు శేషి' అనియే. యాగములును వాటిని ఉద్దేశించి చేయబడు ప్రయత్నములును

---

అని తేలినది. కాని వేదాంతులు చెప్పునట్లే వైయాకరణులును చెప్పుటచే మీమాంసకులు చెప్పునది వైయాకరణుల శాస్త్రమైన శబ్దశాస్త్రమునకు విరుద్ధమైన దని మీమాంసకుల మతమునకు ఒక దౌర్బల్యమున్నదనియే అంగీకరించవలెను.

న క్రియాన్తరం ప్రతి- ఈ వాక్యముచే మీమాంసకుల మతము శబ్దశాస్త్రమునకు ఎట్లు విరుద్ధమగుచున్నదో ఉపపాదింపబడుచున్నది. శబ్దశాస్త్రప్రకారము ఒక క్రియకు కర్తగా చెప్పబడువానిని ఆ క్రియను వదిలి వేరొక క్రియకు కర్తగా ఎత్తుకొనుట సరికాదు. మీమాంసకుల మతము అట్లు సరికానప్పుడు కర్తృత్వాన్వయము చేయుటయనునదియే విరోధమునకు కారణము. అది ఎట్లనగా- వెనుక చెప్పబడిన మూడు అవస్థలలో నియోజ్యావస్థ అనుదానికి కార్యమందు స్వకీయత్వబుద్ధిని పెట్టువాడు అని అర్థముగనుక 'యజేత' అను పదముచే యాగక్రియకు కర్తగా చెప్పబడువానికి యాగక్రియను వదలుబుద్ధి యొక్క కర్తృత్వము కల్పింపబడినదనిగదా! కనుక 'యజేత' అను క్రియ నియోజ్యునిప్రతిపాదించుచున్నదని చెప్పుట శబ్దశాస్త్రవిరుద్ధము.

యష్ట ృత్వానుగుణమ్...- 'అట్లు కర్తృత్వబుద్ధి కలిగియుండుట యాగమందు కర్తృత్వమును చెప్పుటకు తుల్యమే. ఎందుకనగా- అట్లు చేయు స్వభావము యాగము చేయు స్వభావమునకు అనుగుణమే కదా! కనుక వేరు క్రియాన్వయము లేదు' అని మీమాంసకులు వాదించవచ్చును. అట్లు వాదించుట సరికాదు అనునది పైన చెప్పబడు దృష్టాన్తముచే స్పష్టమగును.



**చేతనాచేతనాత్మకస్య నిత్యస్యానిత్యస్య చ సర్వస్య వస్తునః స్వరూపమితి సర్వమీశ్వర శేష- భూతమ్। సర్వస్యచేశ్వరః శేషీతి "సర్వస్య వశీ", "సర్వస్యేశానః", "పతిం విశ్వస్య" ఇత్యాద్యుక్తమ్। తస్మాత్ "కృతిసాధ్యం**

---

ఫలమును కలిగించవలెనను ఇచ్ఛచేతనే అంగీకరింపబడతగినవగుచున్నవి. యాగములను సాధించుకొనవలెనను కోరికతో ఇతరములును ఉపాదేయములగుచున్నవి. కనుక యాగములు ఆ ఫలమునకు శేషము. జన్మచేతనే ఇతరులకు దాసులుగానుండువారును ఇంకను వారివంటివారును తమ స్వామియైయుండు మనుష్యుల ప్రయోజనములను చేయవలెనను కోరికచే ఉపాదేయములుగానున్న స్వరూపమును గలవారగుచున్నారు. కనుక ఆ స్వాములకు ఆ దాసులు శేషులు. ఇట్లే నిత్యమైయుండునిత్యవిభూతి అనిత్యమైన లీలావిభూతి వీటిలోకనబడు చేతనాచేతనవస్తువులు ఇవి యన్నియు ఈశ్వరుని ప్రయోజనమును చేయవలెనను ఇచ్ఛచేతనే ఉపాదేయ

---

'కృతికి ఉద్దేశ్యము కార్యము' అని మీమాంసకులు చెప్పుట ఇంతవరకు నిరాకరింపబడినది. 'ఉద్దేశ్యము'అను పదమునకు అర్థము ఏమని ప్రశ్నించగా వారు పలువిధములుగా సమాధానమును చెప్పుదురు. మొదట 'దేనిని అధికరించి కృతియున్నదో అది కృత్యుద్దేశ్యత్వము' అనియు, పిదప కృతికి శేషిగానుండుట కృత్యుద్దేశ్యత్వము' అనియును, 'కృతియొక్క ఫలవిశేషమే కృత్యుద్దేశ్యము' అనియు అర్థముచే నిరాకరింపబడినవి. కార్యమును అనుబంధించియుండు అర్థమును దూషింపబడినది. ఇదియే ఇంతవరకు చెప్పబడిన విషయము

క్షణభంగినీ- కర్మలన్నియు ఏకాలమందు అవి అనుష్ఠింపబడుచున్నవో ఆకాలమందు మాత్రము ఉండునవి. మరుక్షణమందు అవి నశించిపోవును. అవి ఏదో ఒక ఫలమును ఇచ్చుటయైనచో అవియున్నపుడే ఆ ఫలమును అవి ఇచ్చుటతప్ప అవి నశించినపిదప ఇచ్చునని చెప్పుట తగనిది. యాగము ఒక కర్మము. అది అనుష్ఠింపబడు కాలమందుమాత్రము అది యుండును. దాని ఫలమగు స్వర్గలాభము కాలాంతరమందు లభించును. దానిని అప్పుడు కర్మము ఎట్లు సాధించగలదు? ఇదియే శంక. ఈ శంకకు నివృత్తికొరకే మీమాంసకులు 'యాగమందు అపూర్వమని ఒకటి పుట్టును, అది యాగము నశించినపిదపగూడ నుండి, స్వర్గమను ఫలమును

**ప్రధానం యత్తత్కార్య మభిధీయతే"ఇత్యయమర్థః శ్రద్ధయానేష్వేవ శోభన్తే।**

**అపి చ "స్వర్గకామో యజేత" ఇత్యాదిషు లకారవాచ్య కర్తృవిశేష**

---

మగు స్వరూపమును గలవైయున్నవి. సకలవస్తువులు ఈశ్వరునికి శేషములు అను సమస్తమునకు ఈశ్వరుడు శేషి యను "సర్వస్య వశీ", సర్వస్యేశానః" ఇత్యాదిశ్రుతివాక్యములు చెప్పుచున్నవి. కనుక 'ఏ ప్రధానవస్తువు కృతిచే సాధింపబడుచున్నదో అది కార్యమని చెప్పబడుచున్నది' అను మీమాంసకుల వాక్యము 'తమ సిద్ధాంతములో ఎట్టి దోషములునుండలేవు' అను ఆగ్రహము గలవారి గోష్ఠిలో మాత్రమే శోభించును

---

**ఇచ్చును' అని చెప్పుదురు.**

**ఇన్ద్రాదిదేవతాముఖేన ఇన్ద్రాదిశబ్దవాచ్యమ్– ఈ వాక్యము ద్రమిడ భాష్యమందున్న 'ఆత్మానమ్' అను పదమునకు అర్థము వివరించుచున్నది. 'వాసుదేవమ్'– ఈ పదము భగవానుడు అన్నిటికిని అంతరాత్మ అనుపదమునకు ప్రమాణమును చూపుచున్నది. 'సర్వత్రాసౌ వసతి' (అంతటను ఇతడు వసించు చున్నాడు)అను కారణముచేగదా భగవానుడు వాసుదేవుడని చెప్పబడుచున్నాడు!**

**ఇష్టాపూర్తం– ఈ వేదవాక్యమునకు అన్వయము –బహుధా జాతం బహుధా జాయమానం విశ్వమిష్టాపూర్తం (పరమపురుషః స్వయమేవ)బిభర్తి, (సః) భువనస్య నాభిః'। ఇష్టమ్ అనునది శ్రుతిలో విహితమైన యాగాదికర్మలను, పూర్తమ్ అనునది స్మృతిలో చెప్పబడిన చెరువులను త్రవ్వించుట మొదలైన కర్మములను చెప్పును. జాతం జాయమానం అనగా భూతభవిష్యద్వర్తమానము లందు జరుగు కర్మలన్నియు చెప్పబడినవి. బహుధా అనగా కొన్ని కర్మలు అగ్నిని దేవతగను, మరికొన్ని ఇంద్రుని దేవతగను, ఇట్లు పలుదేవతల సంబంధము ఆయాకర్మలు పొందియుండుటచే వాటిని బహుళములుగానున్నవ'ని చెప్పును. ఈకర్మలన్నింటిని పరమపురుషుడే స్వయముగా స్వీకరించుచున్నాడు. అనగా ఈ కర్మలు పలుదేవతలనుద్దేశించి చేయబడునవిగా తోచినను, నిజముగా అవి పరమపురుషునొకనినే దేవతగాగలవి అని చెప్పబడినది. భువనస్య నాభిః– ఇరుసుఎట్లు చక్రమునకు ధారకమో, అట్లే పరమపురుషుడు జగత్తునకు ధారకుడు.**



**సమర్పణపరాణాం స్వర్గకామాది పదానాం నియోజ్యవిశేషసమర్పణ పరత్వం శబ్దానుశాసనవిరుద్ధం కేనావగమ్యతే 'సాధ్యస్వర్గవివిష్టస్య స్వర్గ సాధనే కర్తృత్వాన్వయో న ఘటతే' ఇతి చేన్నియోజ్యత్వాన్వయోఽపి న**

---

'అపి చ...'- ఇట్లుండగ, 'స్వర్గకామో యజేత' వంటి వాక్యములలో 'స్వర్గకామః వంటి పదములు 'యజేత' అను క్రియయందున్న వికృతిచే సూచింపబడు కర్తృసామాన్యమందున్న కర్తృవిశేషమును ప్రతిపాదించుచున్న దనిగదా శబ్దశాస్త్రజ్ఞుల అభిప్రాయము! దానికి విరుద్ధముగ ఆ పదములు నియోజ్యవిశేషమలను ప్రతిపాదించుచున్నవని మీమాంసకులు ఏ ప్రమాణము నవలంబించి సాధించుచున్నారు? 'సాధింపబడవలసిన స్వర్గముతో సంబంధముగలవాడు స్వర్గమును పొందుటకు ఉపాయమని తెలియబడని యాగక్రియాకర్తృత్వముతో సంబంధమున్నవానిగా ఉండడుగదా! కనుకనే నియోజ్యత్వముతో సంబంధముగలవాడని మేము చెప్పుదుము' అనిచెప్పినచో, అటువంటివానికి నియోజ్యత్వముతోమాత్రము సంబంధమెట్లు కలుగును? అని సమాధానము. ఆ సంబంధము కలుగుటకే శ్రుతివాక్య బలము నవలంబించికార్యమునకు స్వర్గమును సాధించియిచ్చు గుణము మాచే నిశ్చయింపబడి అట్లు నియోజ్యత్వాన్వయము ఒప్పుకొనబడుచున్నదని సమాధానము చెప్పు పక్షమున కర్తృత్వాన్వయమును సాధించుట శబ్దశాస్త్ర ప్రకారము యాగవిషయముగా వేదాంతులచేచేయబడు స్వర్గసాధనత్వనిశ్చయ మొక అంశమందు గొప్పదే. ఇట్లు నిశ్చయముచేయుట శాస్త్రసమ్మతమని ఏదృష్టాన్తముచేతనైనను తెలుసుకొనవచ్చును. 'భుజించవలెనను కోరికగల వారు దేవదత్తుని గృహమునకు పోవలెను' అను వాక్యమందు భుజింపగోరు

---

**ఇష్టపడిన ఫలమును ఇచ్చువాడు పరమపురుషుడే గనుక అతడే ధారకుడని చెప్పబడుచున్నాడు.**

**తదేవాగ్నిః– 'ఎందరోదేవతలనుద్దేశించి చేయబడు కర్మలు ఎట్లు పరమ పురుషునొక్కనినే దేవతగా గలవియని చెప్పగలము' అనునది ఈ ఉత్తరార్థము స్పష్టముచేయును. 'అగ్ని, వాయువు, చంద్రుడు ఇట్లు చెప్పబడువారందరును ఆ పరమపురుషుడేగదా!' అనునది ఈవాక్యమునకు అర్థము. అనగా ఆయాదేవత**

**ఘటత ఇతి హి స్వర్గసాధనత్వనిశ్చయః, స తు శాస్త్రసిద్ధే కర్తృత్వాన్వయే క్రియతామ్। యథా 'భోక్తుకామో దేవదత్తగృహం గచ్ఛేత్' ఇత్యుక్తే భోజనకామస్య దేవదత్తగృహగమనే కర్తృత్వశ్రవణాదేవ ప్రాగజ్ఞాతమపి భోజనసాధనత్వం దేవదత్తగృహగమనస్యావగమ్యతే। ఏవమత్రాఽపి భవతి। న క్రియాన్తరం ప్రతి కర్తృతయా శ్రుతస్య క్రియాన్తరే కర్తృత్వాన్వయ కల్పనం యుక్తమ్। "యజతే" ఇతి హి యాగకర్తృతయా శ్రుతస్యహి**

---

వానికి దేవదత్తునిగృహమునకు వెళ్ళవలసిన వ్యాపారమందు కర్తృత్వము చెప్పబడియుండుటచే, ఆఫలముతో దీనికి పూర్వజ్ఞానములేని 'దేవదత్తగృహమునకు పోవు వ్యాపారము భోజనమునకు సాధనము' అను అంశమును మేమునిశ్చయించుచున్నాముగదా! అట్లే ప్రకృతవిషయమందును.

ఒక క్రియనుగురించి ప్రతిపాదింపబడిన కర్తృత్వమును వేరొక క్రియకు తీసుకొనిపోయి అన్వయించుట యుక్తముకాదు. మీమాంసకులు 'యజేత' అను పదముచే చెప్పబడు యాగక్రియనుగురించి ప్రతిపాదింపబడు కర్తృత్వమును 'తెలుసుకొనుట' అనుక్రియలో అన్వయించి నియోజ్యత్వ

---

**లందరికిని అతడు అంతరాత్మగా నుండుటచే వారందరును అతడేనని చెప్పబడు చున్నారు. ఇట్లు చెప్పుటకు శరీరాత్మభావమే నిబంధనమని చెప్పబడినది.**

**యో యో యాం యాం– ఇవి భగవద్గీతలో ఏడవ అధ్యాయమందు 21,22వ శ్లోకములు. వీటికి అర్థము– కొందరు ఇతరదేవతలను శ్రద్ధతో ఆరాధించినను, ఆ దేవతలందరును నాయొక్క శరీరములగనుక వారు నిజముగా నన్నే ఆ శ్రద్ధతో ఆరాధించినవారగుదురు. వారు దానిని తెలియకపోయినను ఆ శ్రద్ధ నా శరీరమునే ఉద్దేశించియే చేయబడుచున్నదని అనుసంధించి నేనే ఆ శ్రద్ధను నిర్విఘ్నముగా చేయుదును. వారు అట్లు నిర్విఘ్నముగా చేయబడు శ్రద్ధతో ఆయా దేవతలను అర్చింతురు. అర్చింపబడుదేవతలు నాశరీరములుగా నున్నందున, అర్చించువారి ఇష్టములను నేనే ఇచ్చెదను. అట్లు నాచే ఇయ్యబడిన వాటినే వారు పొందుచున్నారు.**

**అహం హి...– భగవద్గీత తొమ్మిదవ అధ్యాయమందు 24వ శ్లోకము. దీని దీని అర్థము– 'నేనే అన్నియజ్ఞములచేతను ఆరాధింపబడువాడను. నేనే ఆ**



**బుద్ధౌ కర్తృత్వకల్పనం క్రియతే। బుద్ధౌకర్తృత్వకల్పనమేవ మి నియోజ్యత్వమ్; యథోక్తమ్–**

**"నియోజ్యః స చ కార్యం యః స్వకీయత్వేన సూచ్యతే' ఇతి। 'యష్టృత్వానుగుణం తద్బోద్ధృత్వమ్' ఇతి చేత్, 'దేవదత్తః పచేత్' ఇతి పాకే కర్తృతయా శ్రుతేస్య దేవదత్తస్య పాకార్థగమనం పాకానుగుణమితి గమనే కర్తృత్వకల్పనం న యుజ్యతే।**

**కించ, లిఙాదిశబ్దవాచ్యం స్థాయిరూపం కిమిత్యపూర్వ మాశ్రీయతే? 'స్వర్గకామపదసమభివ్యాహారానుపపత్తేః' ఇతి చేత్,**

---

ప్రతిపాదనమును సాధించుచున్నారు వారి సిద్ధాంతప్రకారము ఎవడు కార్యమందు స్వకీయత్వబుద్ధి కలిగియుండునో వాడే నియోజ్యుడగును. అనగా 'బుద్ధి పెట్టుట' అను క్రియలో కర్తృత్వము కల్పించబడుచున్నదు. అదియే నియోజ్యత్వమని వారి 'నియోజ్యః ఏవ' ఇత్యాదివాక్యమే చెప్పు చున్నది. 'అట్లు బుద్ధియందు కర్తృత్వాన్వయము చేయుట యాగమును చేయువాని గుణమునకు తగియున్నందున మేము చెప్పునది అయుక్తము కాదు' అని వారు వాదించుటయు సాధ్యముకాదు. ఎందుకనగా - 'దేవదత్తుడు పాకమును చేయవలెను'అని ఒక కట్టుబాటు వచ్చినచో, అప్పుడు పాకక్రియకు కర్తగా చెప్పబడిన దేవదత్తునికి 'పాకక్రియకు అతడు బయలుదేరి వెళ్ళుటయు వానిచే చేయబడవలసిన పాకక్రియకు తగినదే' అను కారణముతో అతని

---

**యజ్ఞముల ఫలములను ఇచ్చుచున్నాను' 'భోక్తా' అనగా 'ఆరాధ్యుడు' అనియు, 'ప్రభుః' అనగా 'ఫలమునుఇచ్చువాడు' అనియు అర్థము.**

**యజ్ఞైస్త్వమిజ్యసే..– ఇది విష్ణుపురాణశ్లోకము. దీనిఅర్థము– హే సర్వదేవమయ! హే అచ్యుత! సకలయజ్ఞములచేతను మీరే ఎల్లపుడును ఆరాధింపబడుచున్నారు.**

**యైః స్వధర్మపరైః– ఇదియు విష్ణుపురాణశ్లోకమే. దీనియర్థము– తమతమ ధర్మములను చేయువారందరిచేతను మీరే ఆరాధింపబడుచున్నారు. కనుక వారు ఈ మాయనంతను దాటి ఆత్మ మోక్షమును పొందుచున్నారు.**

**ఏవమేవహి..– ఇంతవరకు ప్రమాణమును నిరూపించి, ఇక 'ఈవిధ**

**కాత్రానుపపత్తిః? "సిషాధయిషితస్వర్గో హి స్వర్గకామః; తస్య స్వర్గకామస్య కాలాన్తరభావిస్వర్గ  సిద్ధౌ, క్షణభంగినీ యాగాదిక్రియా న సమర్థా'ఇతి చేత్, అనాఘ్రాతవేదసిద్ధాన్తానామియమనుపపత్తిః। సర్వైః కర్మభిరారాధితః పరమేశ్వరో భగవాన్నారాయణస్తత్తదిష్టం ఫలం దదాతీతి వేదవిదో వదన్తి।**

---

గమనక్రియకు కర్తృత్వము కల్పించుట యుక్తముకాదుగదా!(361)

కించ..-'లిజ్ మొదలైన శబ్దములు స్థాయియైన (కాలాంతరమందును ఉండునదియైన) అపూర్వము అనుదానిని చెప్పుచున్నవి' అని ఎందుకు మీరు వాదింతురు? 'అట్లు చెప్పకపోయిన స్వర్గకామ అను పదము అచ్చట చేర్చియుండుటకు తగియుండదుకదా' అని సమాధానము చెప్పినచో 'ఎట్లు తగదు?' అని మేము ప్రశ్నింతుము. 'స్వర్గకాముడు అని చెప్పబడువాడు స్వర్గమును సాధించవలెనను కోరిక గలవాడుగదా! అట్టి స్వర్గకామునికి ఒకక్షణకాలముండి వెంటనే నశించుయాగము మొదలైన క్రియలు కాలాంతర మందు కలుగబోవు స్వర్గమును సాధించియిచ్చుటకు యెట్లు శక్తిగలవి యగును? అని సమాధానము చెప్పు పక్షమున అది 'వారు వేదసిద్ధాన్తమిది అని తెలియనివారు' అనియే స్పష్టపరచుచున్నది అని చెప్పవలెను. 'పరమేశ్వరుడును భగవానుడునగు నారాయణుడు సకలకర్మలచేతను

---

**మైన అర్థమే ఉపపన్నము' అని చెప్పబోవుచు దానికి ఘటకమైయుండు శ్రుతివాక్యమును చెప్పుచున్నారు.**

**చతుర్హోతారో యత్ర..-ఈ వాక్యమునకు ప్రతిపదార్థము- చతుర్హోతారః = యజ్ఞములన్నియు, యత్ర=ఏ పరమాత్మనుండి, దేవైః సంపదమ్= దేవతల సంబంధమును, గచ్ఛన్తి= పొందుచున్నవో, అనగా- యజ్ఞములకు, దేవతలకు కలుగు సంబంధమంతయు పరమాత్మనుండియే అనిచెప్పబడినది. పరమాత్మకును కర్మలకును ఉన్న సంబంధము స్వతంత్రము, దేవతలకును, కర్మలకునున్న సంబంధము పరతంత్రము. ఎందుకనగా, వీరికి కలుగు సంబంధము వీరు పరమాత్మకు శరీరముగానున్నందువల్లనే గదా! ఈ వాక్యమందు 'సంపదం' అనగా సంబంధము అని అర్థముగ్రహించబడినది దీని అవయవార్థమును అదియే. పద్ అను ధాతువునకు గతి అని అర్థము గనుక సంపద్ అనుదానికి ప్రాప్తి అనునది**



**యథాహుర్వేదవిదగ్రేసరా ద్రమిడాచార్యాః - "ఫలసంభిభత్సయా హి కర్మభిరాత్మానం పిప్రీషన్తి, స ప్రీతోऽలం ఫలాయేతి శాస్త్రమర్యాదా" ఇతి। ఫలసంబంధేచ్ఛయా కర్మభిర్యాగదానహోమాదిభిరింద్రాది దేవతా ముఖేన తత్తదన్తర్యామిరూపేణావస్థితమింద్రాదిశబ్దవాచ్యం పరమాత్మానం భగవన్తం వాసుదేవమారిరాధయిషన్తి। స హి కర్మభిరారాధితస్తేషామిచ్ఛాని ఫలాని ప్రయచ్ఛతీత్యర్థః। తథా చ శ్రుతిః- "ఇష్టాపూర్తం బహుధా జాతం జాయమానం విశ్వం బిభర్తిభువనస్య నాభిః" ఇతి। 'ఇష్టాపూర్తమ్'ఇతి సకలశ్రుతిస్మృతిచోదితం కర్మోచ్యతే।**

---

ఆరాధింపబడువాడై అట్లు ఆరాధించువారికి వారివారి ఇచ్ఛాఫలమును ఇచ్చుచున్నాడు' అనియేగదా వేదవిత్తులు చెప్పునది! వేదమును తెలిసినవారిలో శ్రేష్ఠతములైన ద్రమిడాచార్యులును 'ఫలము తమకు కావలెననిగదా కర్మము చేయువారు పరమాత్మను ఆయా కర్మలచే ఆరాధింతురు! ఆ పరమాత్మ ఆ ఆరాధనచే తృప్తిచెందినవాడై వారు అపేక్షించు ఫలమును ఇచ్చుటకు శక్తుడు. శాస్త్రము చెప్పునది ఇదియే' అనియే చెప్పియున్నారు. దీని అర్థమేమనగా- లోకమందు ఇంద్రాదిదేవతలనుద్దేశించి యాగదానహోమాది కర్మలను చేయువారందరును ఒక ఫలమునుకోరియే ఆ ఇంద్రాదిదేవతల ద్వారా ఆ ఇంద్రాదిదేవతాశబ్దవాచ్యుడును, సకలమునకును అంతర్యామిగానున్న పరమాత్మయైన భగవానుడు వాసుదేవునే ఆరాధింపగోరుచుందురు. ఆ వాసు

---

**అర్థమురావచ్చును. అన్వయస్వారస్యమున్నందున ఈ అర్థము ఆశ్రయింపబడుచున్నది. (366)**

**భోక్తారం.. భగవద్గీత5-29. ఈశ్లోకము కర్మలతోస్వతంత్రసంబంధము భగవానుడొక్కడికే అనుటకు ప్రమాణముగా చెప్పబడుచున్నది.**

**తస్మాత్...- ఇట్లు భగవానుడు స్వతంత్రసంబంధము గలవానిగను, దేవతలందరును పరతంత్రసంబంధముగలవారనియు, చెప్పుటచే ఏమి కలిగినదో చెప్పుచున్నారు. పరమపురుషుడే ఫలమునిచ్చువాడుగనుండుటచే, ఫలసాధనత్వము కల్పించవలసినది లేదని ముఖ్యలాభము. కిం ప్రయోజనమ్- ఏమి అనుపపత్తి శమనము ప్రయోజనమైనది?**

**'తద్విశ్వం బిభర్తి' ఇంద్రాగ్ని వరుణాది సర్వదేవతాసంబంధితయా ప్రతీయమానం సకలమపి కర్మతత్తదన్తరాత్మతయావస్థితః పరమపురుషః స్వయమేవ స్వీకరోతి। 'భువనస్య నాభిః'- బ్రహ్మక్షత్రాదిసర్వవర్ణపూర్ణస్య భువనస్య ధారకః, తైస్తైః కర్మభిరారాధితస్తత్తదిష్టఫలప్రదానేన భువనానాం ధారక ఇతి నాభిరిత్యుక్తః। అగ్నివాయుప్రభృతిదేవతాన్తరాత్మతయా తత్తచ్ఛబ్దాభిధేయో ఉయమేవేత్యాహ "తదేవాగ్నిస్తద్వాయుస్తత్సూర్యస్తదు చన్ద్రమాః"ఇతి। యథోక్తం భగవతా-**

---

దేవుడు ఆయా కర్మలచే ఆరాధింపబడువానిగా ఆరాధించువారి ఇష్టముల నన్నింటిని నెరవేర్చున'నియే. వేదమును, 'ఇష్టాపూర్తం' ఇత్యాదివాక్యమందు దీనినే చెప్పుచున్నది. 'ఇష్టాపూర్తం'అనుటచే శ్రుతిస్మృతులలో విధింపబడిన సకలకర్మలును చెప్పబడినవి. 'విశ్వం బిభర్తి' అనగా ఇంద్రుడు, అగ్ని, వరుణుడు మొదలగు సకలదేవతల సంబంధమును పొందినవిగాకనబడు ఆయాకర్మలన్నియు ఆయా దేవతలకు అంతర్యామిగానున్న పరమపురుషుడే స్వయముగనే అంగీకరించుచున్నాడు' అని భావము. 'భువనస్య నాభిః' అనగా, 'బ్రాహ్మణక్షత్రియాద్యనేకజాతులతో నిండియున్న ఈ లోకమునకు ధారకుడు'

---

**ఏవం చ.. లిఙ్ మొదలైనవాటి అర్థమును స్పష్టముగా తెలియచేయుటకు ఆరంభించుచున్నారు. (367)**

**కర్తృవాచినామ్...- శాస్త్రమర్యాద ఏమనగా- ప్రకృతియు ప్రత్యయమును కలసి పదము ఏర్పడుచున్నది. కర్తను చెప్పు ప్రత్యయములన్నియు, ప్రకృతియొక్క అర్థమునకు, ప్రత్యయముయొక్క అర్థమైన కర్తయొక్క వ్యాపారమునకు ఎట్టి సంబంధమున్నదో చెప్పవలెను. వాటిలో లట్, లఙాదులు వర్తమాన,భూతకాల రూపములుగను ఇట్లున్న కర్తృసంబంధమును చెప్పును. లిఙ్ మొదలైనవయితే, కర్తృవ్యాపారసాధ్యరూపమైనసంబంధమును చెప్పును. ఇదియే ఇక్కడ చెప్పబడిన విషయము. ఇంతవరకు చెప్పినదానినుండి లిఙాది లకారములు ప్రకృత్యర్థమునకు మాత్రము కర్తృవ్యాపారసంబంధమును చెప్పుచున్నవే తప్ప, ప్రకృత్యర్థముకంటె భిన్నమైనవాటిని వేటిని చెప్పుటలేదని తేలినది.**

**అపి చ...- ఇంతవరకు అన్ని ఉపనిషద్వాక్యములు, వాటి ఉపబృంహణ**



**" యో యో యాం యాం తనుం భక్తః శ్రద్ధయార్చితుమిచ్ఛతి।
తస్యతస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహమ్॥(384)
స తయా శ్రద్ధయా యుక్తస్తస్యారాధనమీహతే।
లభతే చ తతః కామాన్ మయైవ విహితాన్ హితాన్॥"**

**'యాం యాం తనుమ్' ఇతి- ఇంద్రాదిదేవతావిశేషాస్తత్తదన్తర్యామితయా ఉవస్థితస్య భగవతస్తనవః శరీరాణీత్యర్థః।**

**"అహంహి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవచ" ఇత్యాది। 'ప్రభురేవచ' ఇతి సర్వఫలానాం ప్రదాతాచేత్యర్థః యథా చ శ్రీవిష్ణుపురాణే**

**" యజ్ఞైస్త్వమిజ్యసే నిత్యం సర్వదేవమయాఉచ్యుత।"**

---

అని చెప్పబడినది. ఆయాకర్మలచేఆరాధింపబడినవాడై భగవానుడు వారివారి ఇష్టఫలములను ఇచ్చి జగత్తును నిలబెట్టుటచే అతడు నాభిః అని చెప్పబడుచున్నాడు.తదేవాగ్నిః ఇత్యాదివాక్యములచే 'అట్లు అగ్ని, వాయువు మొదలైన దేవతలకందరికిని అంతరాత్మగానుండు భగవానుడే ఆయాశబ్దము లన్నిటిచేత చెప్పబడుచున్నాడు' అని స్పష్టమగుచున్నది. భగవద్గీతలోకూడ శ్రీ భగవానుడు 'యో యో యాం యాం తనుం భక్తః'ఇత్యాదిశ్లోకములచే ఈ

---

**ములు ఇవన్నియు 'భగవానుడే ఫలప్రదుడుగ నుండుటచే అపూర్వమని ఒకదానిని కల్పించవలసిన అవసరము లేద'ని నిరూపించబడినది. ఇక కర్మవిధివాక్యములే దేవతలకు ఫలప్రదత్వమును చెప్పుటచే అపూర్వములను కల్పించుట అనావశ్యకమని నిరూపించుచున్నారు(368)**

**వాయువ్యమ్.. ఈ వాక్యముయొక్క అర్థము- 'ఈ లోకమందు ఐశ్వర్యమును కోరువాడు వాయుదేవతనుద్దేశించితెల్లని పశువునొకదానిని బలి యిచ్చి యాగమొకదానిని చేయవలెను, వాయుదేవతయే అతి తొందరలో ఫలమును ఇచ్చు దేవత. యాగమును చేయువాడు తగిన బలిని తీసుకొని వాయువువద్దకు పోయినచో, ఆ వాయుదేవత వానికి ఐశ్వర్యమునిచ్చును' అనియే. ఇందు మొదటివాక్యమే విధివాక్యము. దానితరువాత వచ్చు వాక్యములను అర్థవాదవాక్యములని చెప్పుదురు. 'దేవతయే ఫలమునిచ్చుచున్నది' అను విషయము విధివాక్యములో చెప్పబడలేదు. అది అర్థవాదమందే చెప్పబడినద. అట్లుండగా,**

**" యైఃస్వధర్మపరైర్నాథ నరైరారాధితో భవాన్।**
**తే తరన్త్యఖిలామేతాం మాయామాత్మవిముక్తయే॥"**

**ఇతి సేతిహాసపురాణేషు సర్వేష్వేవ వేదేషు 'సర్వాణి కర్మాణి సర్వేశ్వరారాధనరూపాణి, తైస్తైః కర్మభిరారాధితః పురుషోత్తమస్తత్తదిష్టం ఫలం దదాతి' ఇతి తత్ర తత్ర ప్రపంచితమ్। ఏవమేవ హి సర్వశక్తిం సర్వజ్ఞం సర్వేశ్వరం భగవన్తమింద్రాదిదేవతాన్తర్యామిరూపేణ యాగదాన**

---

అర్థమునే చెప్పియున్నాడు. ఇచ్చట తనూం అనునది గమనీయము. తను అనగా శరీరము అని అర్థము. ఇంద్రాదిదేవతలందరును తమతమలో అంతర్యామిగానుండు భగవానునికి శరీరములే' అని దీనిచే స్పష్టమగుచున్నది. "అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ'అనుదానిలోని ప్రభుః అను శబ్దముకూడ 'ఫలమునిచ్చువాడును అతడే'అని చెప్పును. శ్రీవిష్ణుపురాణములో కూడ "యజ్ఞైస్త్వమిజ్యసే" మొదలైన శ్లోకములలో ఈ అర్థమునే చూచెదము. ఇట్లు ఇంకను పలువిధములుగా ఇతిహాసపురాణాది సకలశాస్త్రములును 'సకలకర్మలును సర్వేశ్వరుని ఆరాధనరూపములే; ఆయాకర్మలచే ఆరాధితుడై ఆ పురుషోత్తముడే వారివారి ఇష్టఫలమును ఇచ్చును' అనియే ఇంకను విస్తారముగా స్పష్టముగా చెప్పుచున్నవి. అతడు సర్వజ్ఞుడగుటచే ఆరాధనప్రకార విశేషములను అతడే సరిగా తెలుసుకొనదగినవాడు. అతడు సర్వశక్తిమంతుడు గనుక కోరబడు ఫలములనన్నిటిని ఇచ్చుటకు అతడే శక్తుడు. అతడు సర్వేశ్వరుడగుటచే అతడే

---

'విధివాక్యాన్యేవ వదన్తి' (విధివాక్యములే చెప్పుచున్నవి) అని ఎట్లు చెప్పగలము? అని ఒక శంకరావచ్చును. అర్థవాదమంతయు విధివాక్యముతో సంబంధమును పొంది దానిచే ఆ వాక్యమునకు అది శేషమైనందున ఆ విధివాక్య మునుకూడ దాని అర్థవాదవాక్యములను ఒకే వాక్యముగా ఎత్తుకొనవలెనని ఒక న్యాయమున్నది. ఆ న్యాయమునవలంబించి ఇచ్చట అర్థవాదవాక్యమును విధివాక్యముగనే చెప్పబడినదనియే ఆ శంకకు సమాధానము.

నాఽత్ర..-ఇచ్చటమరియొక ఆక్షేపముచేయబడుచున్నది. అదేమనగా - 'అర్థవాదములు విధివాక్యములలో చెప్పబడుకర్మలను స్తోత్రముచేయుటకే వచ్చినవి. అవి యట్లు అన్యపరములైనందున వాటికి స్వార్థమందు చెప్పబడు



**హోమాదివేదోదితసర్వకర్మణాం భోక్తారం సర్వఫలానాం ప్రదాతారం చ సర్వాః శ్రుతయో వదన్తి॥ (366)**

**"చతుర్హోతారో యత్ర సంపదం గచ్ఛన్తిదేవైః" ఇత్యాద్యాః। 'చతుర్హోతారః' యజ్ఞాః, 'యత్ర' పరమాత్మని దేవేష్వన్తర్యామిరూపేణాఽవస్థితే, 'దేవైః సంపదం గచ్ఛన్తి' దేవైః సంబంధం గచ్ఛన్తీత్యర్థః । అన్తర్యామి**

---

అందరిచేతను పొందబడదగినవాడు. అందుచేతనే గదా 'చతుర్హోతారః' మొదలైన శ్రుతులును ఆ భగవానుడే ఇంద్రాదిదేవతల కందరికిని అంతర్యామిగానుండి వేదమందుచెప్పబడిన యాగదానహోమాది సకలకర్మలచేతను తానేఆరాధింపబడి, తానే సకలఫలములను ఇచ్చునని చెప్పుచున్నవి. 'చతుర్హోతారః= యజ్ఞములు. యత్ర- ఎచ్చట(అనగా దేవతలలో అంతర్యామిగానుండు పరమాత్మయందు) సంపదం=సంబంధమును (అనగా ఇంద్రాదులకు యాగాదికర్మలసంబంధము

---

తాత్పర్యమును చెప్పుట సరిగాదు, కనుక కర్మములు దేవతలద్వారా ఫలమునకు సాధనమగును' అనియే. అర్థవాదములు సాధించి ఇయ్యలేవు. కాని 'విధి వాక్యమందు ఫలమును ఏది ఇచ్చునో చెప్పబడలేదే?' అని అడిగినచో, అది అనుమానముచే తెలియును అని ప్రత్యుత్తరము చెప్పవచ్చు. ఆ అనుమానమేది? - 'విధివాక్యమందు 'ఐశ్వర్యము పొందగోరువారు ఆ యాగమును చేయవలెను' అనిమాత్రమే చెప్పబడియున్నది. అందుచే ఐశ్వర్యము లభించునని నిశ్చయము. కాని అది ఎట్లు లభించును అనునది అచ్చట చెప్పబడలేదుకనుక మనము ఆ యాగముచే అపూర్వముఅని ఒకటి పుట్టి దానిద్వారా ఫలము లభించును అని 'అనుమానించుచున్నాము' అనియే. ఈ ఆక్షేపముఇచ్చట దూషింపబడుచున్నది. దూషణప్రకారము ఇట్లున్నది- కర్మలు దేవతలనద్వారా ఫలమును సాధించియిచ్చుచున్నవని ఫలసిద్ధిని స్థాపించుటలో అనుపపత్తియున్నచో మనము ఫలసాధనప్రకారమును కనుగొనుటకు అనుమానమును ఉపయోగించవలెను! అట్లు అనుపపత్తి ఇచ్చట ఏదియు లేదే! వాక్యశేషమే ఫలసాధనప్రకారమును బాగుగా బోధించుచున్నది. అది అట్లు బోధించశక్తిగలదేనని అందరును అంగీకరించిరి. 'తస్మాద్బ్రాహ్మణాయ నాపగురేత' అను వాక్యమందు దానిని చూడవచ్చును. విధిచే అపేక్షింపబడునది

**రూపేణాఽవస్థితస్య పరమాత్మనః శరీరతయావస్థితానామింద్రాదీనాం యాగాదిసంబంధ ఇత్యుక్తం భవతి। యథోక్తం భగవతా–**

**"భోక్తారం యజ్ఞతపసాం సర్వలోకమహేశ్వరమ్"ఇతి। తస్మాదిం ద్రాదిదేవతాన్తరాత్మభూతపరమపురుషారాధనరూపాణి కర్మాణి, స ఏవ**

---

ఉండుటయంతయు అన్తర్యామిగానుండు పరమాత్మకు వారు శరీరముగానుండుటచే అని చెప్పబడి నది. భగవానుడొక్కడే ఆ కర్మలయందు స్వతంత్రమైన సంబంధముగలవాడని 'భోక్తారం' ఇత్యాది గీతావాక్యమును వివరించునుగదా! ఇట్లు అన్నికర్మలును ఇంద్రాదిదేవతలకంతరాత్మయైన పరమపురుషుని ఆరాధనరూపములేననియు ఆ పరమపురుషుడే వారివారిచే కోరబడు ఫలములనన్నిటిని ఇచ్చుచున్నా డనియు ఏర్పడుచుండుటచే ఎందుకు లోకవ్యుత్పత్తికి అందకుండ క్రొత్తదైన ఒక అర్థమును వాచ్యమని అంగీకరించవలెను? 'ఇట్లైనచో, లిఙ్ మొదలైన వాటికి మీరు ఏమి అర్థమును

---

**వాక్యశేషముచే లభించునపుడు దానిని పరిత్యజించి, అప్రతిపన్నమైన వేరొక కొత్త కల్పన అయుక్తమే గదా!' అనియే.**

**ఔపాదానికీ– 'ఉపాదానము' అను ప్రమాణముచే పిద్ధమగుట ఈ పదముచెప్పుచున్నది. 'ఉపాదానము'అను ప్రమాణము అర్థాపత్తి అను ప్రమాణ ము అర్థాపత్తిఅను ప్రమాణమువలె ఒకవిధమైన అనుమానమే అగును. 'దేవదత్తుడు పుష్టిగానున్నాడు, కాని పగలు భోజనమే చేయడు' అని చెప్పునపుడు, భోజనములేకపోయినను పుష్టిగనుండుట సాధ్యముగాదుగనుక దేవదత్తుడు రాత్రి భోజనము చేయుచున్నాడు అని అనుమానముచే సాధింపబడుచున్నది. దీనిని అర్థాపత్తి ప్రమాణమని చెప్పుదురు. దీనివంటిదే ఉపాదానమను ప్రమాణముకూడ. 'ఐశ్వర్యమును పొందగోరువాడు వాయువును గురించిన యాగము చేయవలెను'అని చెప్పునపుడు క్షణమాత్రముండు యాగము ఆ ఫలమును సాక్షాత్తుగా సాధించియిచ్చుటకు అశక్తముగనుక 'ఆ ఫలమును సాధించియిచ్చుట వేరొకమార్గముగనే యుండవలెను' అని అనుమానముచే సాధింపవచ్చును. ఇట్లు అనుమానించుటను 'ఉపాదానప్రమాణము అని చెప్పుదురు. 'అభిహితాపర్యవసానమర్థాపత్తి, అభిధానపర్యవసానముపాదానమ్' అని ఈ**



**చాభిలషితఫలప్రదాతేతి కిమత్రాపూర్వేణ వ్యుత్పత్తిపథదూరవర్తినా వాచ్యతయాఽభ్యుపగతేన కల్ప్యేన వా ప్రయోజనమ్? 'ఏవం చ సతి లిఙాదేః కో వాఽర్థః పరిగృహీతః?' ఇతి చేదుచ్యతే। 'యజ దేవ పూజాయామ్' ఇతి దేవతారాధనభూతయాగాదేః ప్రకృత్యర్థస్య కర్తృ వ్యాపారసాధ్యతాం వ్యుత్పత్తిసిద్ధాం లిఙాదయోఽభిదధతీతి న కించి దనుపపన్నమ్। కర్తృవాచినాం ప్రత్యయానాం ప్రకృత్యర్థస్య కర్తృవ్యాపార సంబంధప్రకారో హి వాచ్యః। భూతవర్తమానాదికం లిఙాదిభిన్నలకారా వదన్తి, లిఙాదయస్తు కర్తృవ్యాపారసాధ్యతాం వదన్తి।**

---

చెప్పుదురు? అని ప్రశ్నించినచో మేము చెప్పు అర్థమును చెప్పుచున్నాము- 'యాగః' అను శబ్దమునకు యజ్ అనునది ధాతువు. ఆ ధాతువుకు 'దేవుని పూజించుట' అనిఅర్థము. కనుక యాగః అనునది దేవతారాధనరూపమైన ఒక కర్మ. ఇదియే యజేత' మొదలైన క్రియాపదములయందలి ప్రకృతియొక్క అర్థము. ఆ క్రియాపదములోనుండు లిఙ్ మొదలైన వికృతులు 'ఆ ఆరాధనము ఒక కర్తయొక్క వ్యాపారముచే సాధింపదగినది' అని సూచించుచున్నవి. ఇది దాని వ్యుత్పత్తిచే స్పష్టమగును. ఇట్లు అర్థమును చెప్పుటలో ఎట్టి విధమైన అనుపపత్తియు లేదు ఒక క్రియాపదముయొక్క ప్రకృతియొక్క అర్థము

---

**రెండింటికిని స్వల్పమైన తేడా యున్నది. దానిని సూక్ష్మముగా తెలుసుకొనవలెను. (370)**

**బ్రాహ్మణాయ నాపగురేత్– ఈ వాక్యము ఇదివరకు ...వపుటలో ఉదహరింపబడియున్నది. అచ్చట దీని వివరణము చూడవచ్చును. 'బ్రాహ్మణునికి ఎవడు అపగోరణముచేయునో వాడు శతయాతన అనుదండనచే దండింపబడును అనుదానినుండి 'శతయాతన అనబడు సాధ్యమునకు అపగోరణము సాధనము' అని వచ్చుచున్నది. ఈ సాధ్యసాధన సంబంధముచే అపగోరణనిషేధవిధికి ఈ అర్థవాదము ఓపయోగించును అనుదానిని ఆధారముగచేసి, శతయాతనను చెప్పు అర్థవాదవాక్యమునకు స్వార్థమందు తాత్పర్యము అందరిచేతను అంగీకరింప బడుచున్నది. అట్లే ప్రకృతమందును ఎందుకు చెయ్యకూడదు అని ప్రశ్న.**

**అత్ర పునః– తస్మాద్బ్రాహ్మణాయ నాపగురేత' అను వాక్యవిషయమందు**

అపి చ కామినః కర్తవ్యతయా కర్మ విధాయ కర్మణో దేవతారాధన రూపతాం తద్ద్వారా ఫలసంభవం చ తత్తత్కర్మవిధివాక్యాన్యేవ వదన్తి “వాయవ్యం శ్వేతమాలభతే భూతికామో వాయుర్వై క్షేపిష్ఠా దేవతా

---

కర్తయొక్క వ్యాపారముతొఎట్టి సంబంధమును పొందియున్నది అనిమాత్రమే కర్తను చెప్పు ప్రత్యయములు చెప్పవలెను గదా! లట్, లిట్ మొదలైనలకారములు భూతకాలము, వర్తమానకాలము మొదలైనవాటిని చెప్పును. లిజ్ మొదలైనవిమాత్రము ‘ఆ కర్మ కర్తయొక్క వ్యాపారముచే

---

కంటె ‘వాయవ్యమ్’ ఇత్యాదివాక్యవిషయమందు, అర్థవాదమునకు స్వార్థమందు తాత్పర్యమును అంగీకరించుటకు అధికఫలమైన కారణమొకటియున్నదని దీని వలన చెప్పబడుచున్నది. ‘బ్రాహ్మణాయ నాపగురేత’ అనువాక్యము ‘దీనిని చేయ కూడదు’అని నిషేధించుచున్నది. ‘వాయవ్యమ్’ఇత్యాదివాక్యము ‘దీనిని చేయుము’ అని విధించుచున్నది. విధేయ విరోధివిషయమందే మేము ఇట్లు ఫలసాధనత్వ స్థాపనములో సాక్షాద్విధేయవిషయమందు ఫలసాధనత్వసాధనము కైముదిక న్యాయసిద్ధమని భావము. ఇది దానికంటెను అంతరంగమని సూచన. **(371)**

హిరణ్యనిధిమ్..- ఇది ఒక లోకోక్తి. ఇచ్చట ‘నిధి(దాచిపెట్టబడినది) అనిమాత్రము చెప్పక ‘హిరణ్యనిధి’ అను పదమును ఒక విశేషాభిప్రాయమును మనసునందుంచుకొనియే శ్రీభాష్యకారులు ప్రయోగించిరి. ప్రకృతమందు ‘సకల కర్మలకును ఫలప్రదాత పరమపురుషుడు’ అనిగదా స్థాపింపబడుచున్నది. ఆ పరమపురుషునిగురించిన ఉక్తులు నిధులవలె శ్రుతివాక్యములలో ధారాళముగా నుండగా, దాటిని అనాదరించి, ‘అపూర్వము’ అని ఒక అచేతనమును ఫలప్రదాతగా చెప్పుట, భూమిలో పాతిపెట్టిన నిధియుండగా బయట ఒక పిసినారి వద్దకు పోయి అల్పమైన ద్రవ్యముకొరకు యాచించుటవలె ఉన్నదని వివక్షితము. పరమపురుషునికి దృష్టాంతముగా కేవలనిధిని చెప్పుటకంటె హిరణ్యనిధినిచెప్పుట రసవత్తరముగదా! శ్రుతియు, “యథా హిరణ్యనిధిమక్షేత్రజ్ఞాః” ఇత్యాది ఛాందోగ్య వాక్యమందు హిరణ్యనిధినే భగవానునికి దృష్టాన్తముగ చెప్పెను.

శతయాతనా- ఇచ్చట “వాయవ్యమ్” ఇత్యాదివాక్యమందు కనబడు అర్థవాదమందు తాత్పర్యమున్నదని స్థాపించుటకై “తస్మాద్బ్రాహ్మణాయ”ఇత్యాది



వాయుమేవ స్వేనభాగధేయే నోపధావతి స ఏవైనం భూతిం గమయతి” ఇత్యాదీని। నాత్ర ఫలసిద్ధ్యనుపపత్తిః కాచిదపి దృశ్యతఇతి ‘ఫలసాధనత్వావగతిరౌపాదానికీ’ ఇత్యపి న సంగచ్ఛతే। విధ్యపేక్షితం యాగాదేః ఫల సాధనత్వప్రకారం వాక్యశేష ఏవ బోధయతీత్యర్థః। ‘తస్మా

---

సాధింపతగినది’ అనియే చెప్పును.

అపి చ..-ఇక, ‘ఫలానా ఫలానా ఫలమును అపేక్షించువారు ఫలానా ఫలానా కర్మమును చెయ్యవలెను’ అని విధించి, ఆ విధివాక్యములే ‘ఈ కర్మలన్నియు దేవతారాధన రూపములు, ఆయా దేవతలే ఆయా కర్మలచే ఆరాధింపబడువారై ఆరాధించువారికి ఫలమును ఇత్తురు’ అనిచెప్పుచున్నవి. ఇట్లు దేవతల ద్వారా కర్మలఫలము సిద్ధించుచున్నది అని చెప్పుటకు ఏవిధ మైన అనుపపత్తియులేదుగనుక ఫలమును ఏది సాధించియిచ్చుచున్నదని అనుమానముచేతనే తెలుసుకొనవలెనని చెప్పుట సంగతముకానేరదు.

---

వాక్యము ఉదాహరింపబడినది. ఇప్పుడు ‘ఈ ఉదాహరణవాక్యమందు అపగోరణమునకు, శతయాతనకును సాధ్యసాధనభావము ఒకదేవతద్వారా కలుగుచున్నదని మేము అంగీకరించినచోగదా దానిని ఉదాహరించుట! మేము అట్లు అంగీకరించక అపూర్వమునే కల్పించి ఆ అపూర్వముద్వారానే ఆ సాధ్య సాధనభావము కలుగుచున్నదని చెప్పుచున్నాము’అను ఒక ఆక్షేపమును శంకించు కొని దానికి సమాధానము చెప్పుచున్నారు. ఆ సమాధానమేమనగా, నిషిద్ధమైన కర్మలను చేయువానిని భగవానుడే నిగ్రహించుననియు, వానికి దుఃఖములను సంకల్పించుననియు శ్రుతులే చెప్పుచున్నవి. అది అట్లుశ్రౌతమగుటచేచ దానిని అనాదరించి వేరు కల్పనము చేయుట న్యాయవిరుద్ధము’ అనియే.

“ఏష హ్యేవానన్దయాతి..”(తై) మొదలైన శ్రుతివాక్యములు ‘భగవానుడే పుణ్యపాపరూపములైన కర్మలకు ఫలమునిచ్చుచున్నాడు’ అని నిరూపించుటకు చెప్పబడినవి. ఈ వాక్యమునకు అర్థము ‘ఇతడే(ఈ భగవానుడే) ఆనందమును ఇచ్చుచన్నాడు’ అను లౌకికవాక్యముయొక్క వైదికరూపము.

“అథ సోభయం గతో భవతి”(తై)-(పరమాత్మధ్యానమందెప్పుడు నిరంతరస్మృతినిష్ఠను పొందుచున్నాడో) అప్పుడు వానిని వదలి భయమంతయు పోవుచున్నది. “అథ తస్య భయం భవతి”- (ఎప్పుడు ఆ ధ్యానమునకు విచ్ఛేదము కలుగుచున్నదో)

**ద్బ్రాహ్మణాయ నాపగురేత' ఇత్యత్ర అపగోరణనిషేధవిధిపర వాక్యశేషే శ్రూయమాణం నిషేధ్యస్యాపగోరణస్య శతయాతనాసాధనత్వం**

విధివాక్యమందు యాగాదులకు ఎట్లు ఫలముసిద్ధించుచున్నదనునది చెప్పబడకపోయినను, ఆ విధివాక్యమునననుసరించివచ్చు వాక్యశేషములలో అది చెప్పబడియుండుటచే వాటితో దానిని తెలుసుకొనవచ్చుననియే శాస్త్రజ్ఞానుల అభిప్రాయము.

అట్లుమనము తెలుసుకొందుమనియే 'తస్మాద్బ్రాహ్మణాయ నాప గురేత్' అనువాక్యమందు చూచుచున్నాము. ఈవాక్యముచే బ్రాహ్మణ అపగో-రణము (అనగా బ్రాహ్మణునివధించు ప్రయత్నించుట) నిషేధింపబడుచున్నది.

**అప్పుడు వానికి భయములన్నియు కలుగును.**

**భీషా..."(తై)– ఈ భగవానునికి భయపడియే వాయువు వీచుచున్నాడు, సూర్యుడు ఉదయించుచున్నాడు, అగ్ని ఇంద్రుడు, యముడు, అందరును అతనికి భయపడియే తమతమకార్యములలో ప్రవర్తించుచున్నారు.**

**ఏతస్య వా (బృ) ఈ భగవానుని ఆజ్ఞకు లోబడియే సూర్యచంద్రులు తమతమ స్థానములందు ధరింపబడినవారుగ యున్నారు ఈ భగవానుని ఆజ్ఞను నిమిత్తముగా తీసుకొని దానము చేయువారిని వారికి ప్రవణులైయుండు మనుష్యులును, యాగముచేయువారిని దేవతలును పితృకర్మచేయువారిని పితృదేవతలును శ్లాఘించుచున్నారు. "ప్రశాసనే దదతః అన్వాయత్తా మనుష్యాః స్తువన్తి, ప్రశాసనే యజమానం దేవాః స్తువన్తి, ప్రశాసనే దర్వీం పితరః స్తువన్తి' అని అన్వయము. 'దర్వీ' అనునది పైతృకకర్మలకు ఉపలక్షణముగ ప్రయోగింపబడినది.**

**అశ్రుతవేదాన్తానామ్...– పూర్వమీమాంసలో దేవతాధికరణమని యున్నది అందు కర్మమే, దేవతను అపేక్షించకనే ఫలమునిచ్చునని చెప్పబడి నది. అట్లు చెప్పబడియుండుటలో మేమెట్లుదేవతాముఖముగనే ఫలము లభించు చున్నదని చెప్పగలమని మీమాంసకులు ప్రశ్నించవచ్చు. దీనికి సమాధానము 'అట్లు చెప్పుట వేదవిరుద్ధము కనుక ఆవాక్యములను అతివాదములనియే చెప్ప వలెను. సామాన్యులకు (అనగా వేదాంతమునభ్యసించనివారికి) కర్మలయందు శ్రద్ధాధిక్యముండుటకే అట్లతివాదములున్నవేతప్ప దేవతను దేనినపేక్షింపకనే ఆయా**



**నిషేధవిధ్యుపయోగీతి హి స్వీక్రియతే। అత్ర పునః కామినః కర్తవ్యతయా విహితస్య యాగాదేః కామ్యస్వర్గాదిసాధనత్వప్రకారం వాక్యశేషావగత మనాదృత్య కిమిత్యుపాదానేన యాగాదేః ఫలసాధనత్వం ప్రకల్ప్యతే? 'హిరణ్యనిధిమపవరకే నిధాయ యాచతే కోద్రవ్యాదిలుబ్ధః కృపణం జనమ్' ఇతి శ్రూయతే, తదేతద్వ్యుష్మాసు దృశ్యతే। శతయాతనాసాధనత్వ మపి నాదృష్టద్వారేణ। చోదితాన్యనుతిష్ఠతో విహితం కర్మాకుర్వతో**

అట్లు అపగోరణము చేయుటచే దానివలన ఏమి సిద్ధించును అనునది చెప్పబడకుండుట ఆ వాక్యమును అనుసరించివచ్చు 'శతేనాయాతయేత్' (అట్లు అపగోరణముచేయువానిని శతయాతన అను దండనకు గురిచేయ వలెను) అను వాక్యశేషమునుండి ఎత్తబడుటలేదా? ఈ వాక్యశేషముచే చెప్పబడు దండన అను సాధ్యమునకు విధివాక్యమందు నిషేధింపబడు అపగోరణము సాధనమై ఆ రెండు వాక్యములలో చెప్పబడిన విషయములకు పరస్పర సాధ్యసాధనసంబంధము కలుగుటచే ఆ వాక్యశేషమునకుమనము స్వార్థమందు తాత్పర్యమున్నదని అంగీకరింతుము. ఇది నిషేధవిధిపర వాక్యము. 'వాయవ్యమ్' ఇత్యాది వాక్యము కర్మను చేయమనిచెప్పివిధించు వాక్యము. నిషేధవిధిపరమైనవాక్యవిషయమందే వాక్యశేషమునకు స్వార్థ మందు తాత్పర్యమును అంగీకరించుటలో కర్తవ్యమని(అనగా చేయబడ

**కర్మలే ఫలమునివ్వగలవని ఆవాక్యములతాత్పర్యముకాదనియే.**

**సర్వమేకం శాస్త్రమ్– వెనుకవివరించినట్లు నిర్వహించుట యేలననగా ఈ వాక్యము కారణమునుచెప్పుచున్నది. ఆ దేవతాధికరణములో చెప్పబడినది అట్లే గ్రహించినచో అది వేదవిరుద్ధమగును. వేదార్థమును సరిగా తెలిసినవారు పూర్వోత్తరమీమాంసలు ఒకే శాస్త్రమని సిద్ధాంతీకరించిరి. పరస్పరవిరుద్ధములుగా కనబడినను ఒకేశాస్త్రముగా చెప్పబడినందున వాటికి విరోధములేదనియే చెప్పవలెను. అట్లు విరోధములేదనిచెప్పుటకు మేము వెనుక వివరించినట్లుగా తాత్పర్యమును చెప్పుటయే మార్గము. కనుకనే అట్లు నిర్వహించబడినది.**

**వ్యుత్పత్త్యభావనిరాసము సమాప్తము.**

నిందితాని చ కుర్వతః సర్వాణి సుఖాని దుఃఖాని చ పరమపురుషానుగ్రహ నిగ్రహాభ్యామేవ భవన్తి।

"ఏష హ్యేవానన్దయాతి", "అథ సోఽభయం గతో భవతి", "అథ తస్య భయం భవతి", "భీషాస్మాద్వాతః పవతే భీషోదేతి సూర్యః, భీషాస్మాదగ్నిశ్చేన్ద్రశ్చ, మృత్యుర్ధావతి పంచమ ఇతి" "ఏతస్యవాఽక్షరస్య ప్రశాసనే గార్గి దదతో మనుష్యాః ప్రశంసన్తి యజమానం దేవా దర్వీం

వలసినదని) విధించు వాయవ్యమ్ అను వాక్యవిషయమందు దాని వాక్యశేష మునకు స్వార్థమందు తాత్పర్యమును ఒప్పుకొనక దానిని అనాదరించి అను మానమును వెదకి ఆ అనుమానసహాయముతో 'ఆ విధివాక్యమందు విధింప బడు యాగమునకును ఫలసాధనత్వముండున'ని ఎందుకు కల్పించవలెను? 'ఇంటిలో హిరణ్యనిధి పాతిపెట్టియుండగా దానిని అనాదరించి ఒక లుబ్ధుడు ఒక పిసినారివద్ద అల్పమైనద్రవ్యమును యాచింపబోవుచున్నాడు' అను లోకోక్తి ఒకటి వాడుకలోనున్నది. ఆ ఉక్తివలెనేయున్నది మీరు చేయు పని. పైగా

శ్రీః

## నిత్యవిభూతి సమర్థనము

తస్యైతస్య– ఇంతవరకును 'సిద్ధవస్తువులవిషయమందు శబ్దములు ఎట్టి అర్థమును బోధించలేవు' అను ప్రాభాకరమతము ఖండించబడినది. ఇట్లు ప్రాభాకరమతమును ఖండించుట అందరు వేదాంతులకును అభిమతమే. ఇక ఇతరవేదాంతులకు అనభిమతమై, విశిష్టాద్వైతవేదాంతులచే మాత్రము అంగీకరింపబడిన 'నిత్యవిభూతి' అని చెప్పబడు విభూతివిశేషమును స్థాపించు చున్నారు. మొదట 'ఆ నిత్యవిభూతిలో ఉన్నట్లు చెప్పబడు దివ్యమంగళవిగ్రహము మొదలగునవి ప్రామాణికములు' అని నిరూపించుటకు భగవానుని స్వరూపము దాని గుణములు ఈ లీలావిభూతి ఈ మూడింటినిదృష్టాంతముగా ఉదహరింప బడుచున్నవి. శ్రుతి ప్రమాణమును ఆధారముగా ఈ మూడింటిని ప్రమాణసిద్ధమే నని మనమంగీకరించినట్లు ఆ శ్రుతిప్రమాణముతోనే నిత్యవిభూతినికూడ ప్రామాణికమేనని అంగీకరించవలెనని భావము.

ఒకని సొత్తులోనివన్నియు అతని విభూతియని చెప్పబడును. అట్లే



పితరోఽన్వాయత్తాః" ఇత్యాద్యనేకవిధాః శ్రుతయస్సన్తి। యథోక్తం ద్రమిడ భాష్యే "తస్యాజ్ఞయా ధావతి వాయుః, నద్య స్రవన్తి, తేనచ కృతసీమానో జలాశయాః సమదా ఇవ మేషవిసర్పితం కుర్వన్తి"

"తత్సంకల్పనిబంధనా హీమే లోకా న చ్యవన్తే, న స్ఫుటన్తి। స్వశాసనానువర్తినం జ్ఞాత్వా కారుణాత్స భగవాన్ వర్ధయేత విద్వాన్ కర్మదక్షః'' ఇతి। పరమపురుషయాథాత్మ్య జ్ఞానపూర్వక తదుపాసనాదివిహితకర్మానుష్ఠాయినస్తత్ప్రసాదాత్తత్ప్రాప్తిపర్యన్తాని సుఖాన్యభయం చ యథాధికారం భవన్తి। తద్దానపూర్వకం తదుపాసనాది విహితం కర్మాకుర్వతో నిందితాని చ కుర్వత స్తన్నిగ్రహాదేవ తదప్రాప్తి-పూర్వకాపరిమిత దుఃఖాని భయం చ భవన్తి। యథోక్తం భగవతా–

ప్రకృతమైన 'తస్మాత్' ఇత్యాదిశ్రుతిలో చెప్పబడు 'శతయాతన' అను దండన ఫలమునకు అపగోరణము సాధనమనునది మీరు కల్పించు 'అదృష్టమ్' అను అపూర్వముద్వారా కలుగలేదు. శ్రుతులచే విధింపబడు కర్మలను సరిగా చేయువారిని అనుగ్రహించుట, విహితకర్మలను అనుష్ఠించక నిషిద్ధకర్మలను అనుష్ఠించువారిని నిగ్రహించుట పరమపురుషుడైన భగవానుడే సకల సుఖదుఃఖములను వారివారికి ఇచ్చుననిగదా! అట్లు అతడే ఆ ఫలముల నన్నిటిని ఇచ్చుచున్నాడని "ఏష హ్యేవానన్దయాతి" మొదలైన అనేకవిధములైన శ్రుతివాక్యములు చెప్పలేదా? ద్రమిడభాష్యమందును 'ఆ భగవానుని ఆజ్ఞకు లోబడి వాయువు ఎల్లప్పుడును వీచుచునే యుండును; నదులు ప్రవహించు చున్నవి. సముద్రములు మదించిన మేకలవలె అతడిచే కల్పించబడిన ఎల్లలకు లోబడియే పొంగుచున్నవి" అనియు 'అతడి సంకల్పమునకు లోబడియే ఈ

ఈశ్వరునికి రెండు విభూతులున్నవని విశిష్టాద్వైతుల సిద్ధాంతము. వాటిలో ఒకటి సంసారులైన జీవులు సంసరించు ఈ ప్రపంచము. దీనికి లీలావిభూతి అని పేరు. ఇందుండు జీవులందరును కర్మపరవశులు; ఇందు కనబడు అచేతన వస్తువులన్నియు ప్రకృతిఅని చెప్పబడు తత్త్వముయొక్క వికారములు. ఆ కారణముచే వాటిని ప్రాకృతవస్తువులని చెప్పుదురు. మరియొక విభూతియనునది ఈ కర్మపరవశులైన

" నియతం కురు కర్మ త్వం కర్మజ్యాయోహ్యకర్మణః॥"(3-8) ఇత్యాదినా కృత్స్నం కర్మ జ్ఞానపూర్వకమనుష్ఠేయం విధాయ,

" మయిసర్వాణి కర్మాణి సన్యస్య"(3-30) ఇతి సర్వస్య కర్మణః స్వారాధనతాం ఆత్మనాం స్వనియామ్యతాం చ ప్రతిపాద్య(374)

" యే మే మతమిదం నిత్యమనుతిష్ఠన్తి మానవాః।
శ్రద్ధావన్తోనసూయన్తో ముచ్యన్తే పి కర్మభిః॥
యే త్వేతదభ్యసూయన్తో నానుతిష్ఠన్తిమేమతమ్
సర్వజ్ఞానవిమూఢాంస్తాన్విద్ధి నష్టానచేతసః॥"(3-32,33)

ఇతి స్వాజ్ఞానువర్తినః ప్రశస్య విపరీతాన్వినింద్య, పునరపి, స్వాజ్ఞాను పాలనమకుర్వతాంఆసురప్రకృత్యన్తర్భావమభిధాయ అధమాగతిశ్చోక్తా-

---

లోకములన్నియు జారిపోకుండను, పగిలిపోకుండనున్నవి. సర్వజ్ఞునిగను కర్మలయందు సమర్థుడుగను ఉండు ఆ భగవానుడే తన ఆజ్ఞప్రకారము ప్రవర్తించువానిని తెలుసుకొని తన కృపచే వానికి శ్రేయస్సును ఇచ్చుచున్నాడు అను ఈ విషయమే చెప్పబడియున్నది. పరమపురుషుని యథాతథముగా తెఉసుకొని అతడిచే విధింపబడిన ఉపాసనాది కర్మలను యథావిధిగా అనుష్ఠించువారికి, అతడి అనుగ్రహముచేతనేఅతడిని పొందుట వరకు ఉన్న సమస్తసుఖములును అభయమును వారివారి అధికారమునకు తగినట్లుగా సంభవించుచున్నవి. విహితకర్మలను చేయక, నిషిద్ధకర్మలను చేయుచు వర్తించువారికి అతడి నిగ్రహముచే అతడిని పొందలేక పోవుటయే కాక, మితిలేని దుఃఖములును భయమును ఎదురగును. భగవానుడు తన గీతలో 'నీవు నీకు స్వభావముచే కలిగిన కర్మలను చేయుము, అట్లు చేయుట యనగా కేవలము జ్ఞానముతోమాత్రమున్నకంటె శ్లాఘ్యముగదా!' మొదలైన వాక్యములచే జ్ఞానముగలవారందరిని వారివారికి ఏర్పరచబడిన కర్మలను చేయవలెనని విధించి, 'సకలకర్మలను నాయందు అర్పణము చేయుము అను వాక్యముచేకర్మలన్నియు తన ఆరాధనరూపము లనియు ఆత్మలన్నియు

---

జీవులచే మోక్షమునొందిన పిదప పోవు లోకాంతరము. అ లోకమందు ఎప్పుడును కర్మబంధమునకు వశపడని జీవులుకొంతమంది, ఉన్నారు. వారికినిత్యులని పేరు.



తానహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్।
క్షిపామ్యజస్రమశుభానాసురీష్వేవ యోనిషు॥
ఆసురీం యోనిమాపన్నా మూఢా జన్మని జన్మని।
మామప్రాప్యైవ కౌన్తేయ తతో యాన్త్యధమాం గతిమ్॥"(15.19,20)

ఇతి, " సర్వకర్మాణ్యపి సదా కుర్వాణో మద్వ్యపాశ్రయః।
మత్ప్రసాదాదవాప్నోతి శాశ్వతం పదమవ్యయమ్॥"(18.56)

ఇతి చ స్వాజ్ఞానువర్తినాం శాశ్వతం పదం చోక్తమ్। అశ్రుతవేదాన్తానాం కర్మణ్యశ్రద్ధా మాభూదితి దేవతాధికరణే అతివాదాః కృతాః, కర్మమాత్రే యథా శ్రద్ధా స్యాదితి। సర్వమేకశాస్త్రమితి హి వేదవిత్సిద్ధాన్తః।

ఇతి వ్యుత్పత్త్యభావవాదనిరాసః

---

తన నియమనమునకు లోబడినవేననియు చెప్పి, పిదప 'ఎవరు ఈ నాయొక్క మతమును తప్పకుండ అనుష్ఠించుచున్నారో ఎవరు అట్లు అనుష్ఠించక పోయినను ఈ శాస్త్రార్థమందు శ్రద్ధతోనున్నవారో, ఎవరు అట్లు శ్రద్ధలేక పోయినను ఆ అర్థమందు, అసూయలేకయున్నారో, వీరందరును కర్మలనుండి విడిపించబడినారు. ఎవరు ఈ మతమును అనుష్ఠించలేదో, శ్రద్ధయు లేనివారో, అసూయవదలలేనివారో, వారు జ్ఞానములన్నింటియందును విశేషమైన మోహముగలిగి, పురుషార్థములకయోగ్యులగుచున్నారో వస్తువుల యాథాత్మ్య జ్ఞానములేనివారైనందున చైతన్యము లేనివారని చెప్పుటకుతగినవారని తెలుసుకొనుము' అని తన ఆజ్ఞాప్రకారము అనుష్ఠించువారిని శ్లాఘించియు అట్లు అనిష్ఠించనివారిని నిందించియు, మరల తన ఆజ్ఞలను మీరి వర్తించువారిని ఆసురప్రకృతిగలవారని చెప్పి, వారు అధమగతినే పొందుదురని చెప్పుచున్నారు. 'ఎవరు నన్ను ద్వేషింతురో, ఆ క్రూరులు, అశుభులైన నరాధములను సంసారములలో త్రోసివేయుదును, అందును నాకు అనుకూలముకాని జన్మలయందే పడవేతును. వారు అట్టి జన్మనుపొంది

---

ఆ లోకమందు అచేతనవస్తువులునున్నవి.కాని అవి ప్రకృతివికారములుకావు. 'శుద్ధసత్త్వమ'ని అచ్చటనొక అచేతనముండునని, దానివికారములే అచ్చట భోగ్యవస్తువులుగాకనబడునని శాస్త్రములు చెప్పుచున్నవి. ఆ వస్తువులు

శ్రీః

## నిత్యవిభూతిసమర్థనమ్

**తస్యైతస్య పరస్య బ్రహ్మణో నారాయణస్య అపరిచ్ఛేద్య జ్ఞానానన్దామలత్వస్వరూపవత్, జ్ఞానశక్తిబలైశ్వర్యవీర్యతేజఃప్రభృత్యనవధిక అతిశయాసంఖ్యేయకల్యాణగుణవత్, స్వసంకల్పప్రవర్త్యస్వేతరసమస్త చిదచిద్వస్తుజాతవత్, స్వాభిమతస్వానురూపైకరూపదివ్యరూప తదుచిత నిరతిశయకల్యాణవివిధానన్తభూషణ స్వశక్తిసదృశాపరిమితానన్తాశ్చర్య**

---

తిరిగి ఒక్కొక్క జన్మయందును విపరీతజ్ఞానముగలవారై, నన్నెప్పుడును పొందకనే ఆయాజన్మలకంటె అధమగతిని పొందుదురు.' 'ఎవడు అన్నికర్మలను 'నేనే వాటిని చేయించుచున్నాను' అను అనుసంధానముతో ఎల్లప్పుడును చేయునో, వాడు నాయనుగ్రహముచే శాశ్వతమైన నన్నే పరిపూర్ణముగా పొందును' అని తన ఆజ్ఞానువర్తులకు తన శాశ్వతప్రాప్తి లభించునని చెప్పెను. పూర్వమీమాంసలో దేవతాధికరణమున కర్మమే ఫలమునిచ్చునని చెప్పుట అతివాదమే. 'వేదాన్తమును తెలియనివారికి కర్మలయందు శ్రద్ధనశించకూడదని అట్లు అతివాదములు చేయబడినవి. పూర్వమీమాంస ఉత్తరమీమాంసలు రెండును ఒకేశాస్త్రమని వేదవిత్తులు సిద్ధాంతము చేసియున్నారుగదా!

---

ప్రకృతివికారములు కావుగనుక వాటిని 'అప్రాకృతముల'ని చెప్పుదురు.

అపరిచ్ఛేద్య..–జ్ఞాన,ఆనన్ద,అమలత్వములు. ఇవి భగవత్స్వరూపమునకు అసాధారణధర్మములు. ఆ ధర్మములే ఇచ్చుటదృష్టాన్తముగా చెప్పదగినవైనందున, ఇచ్చుటి 'స్వరూప'శబ్దమునకు 'స్వరూపనిరూపకధర్మముల'ని అర్థము చెప్పవలెను.

జ్ఞానబల...–జ్ఞానము, బలము,ఐశ్వర్యము, వీర్యము,శక్తి తేజస్సు– ఈ ఆరును భగవద్గుణములలో ప్రధానములుగనుక ఇవి ఇచ్చుటవేరుగా చెప్ప బడినవి. సౌశీల్యాదిగుణములు 'ప్రభృతి'అను శబ్దముచే గ్రహింపబడును. స్వయముగనే అన్నిటిని ఎల్లప్పుడును సాక్షాత్కరించుకొనుట జ్ఞానము, అట్లు సాక్షాత్కరింపబడిన వాటిని ధరించుట బలము; ధరించినదానిని నిలబెట్టుట ఐశ్వర్యము. అట్లు ధరించి నియమించుచుండుటచే అలసటలేకపోవుట వీర్యము, అట్లు వాటిని సాధించుట శక్తి, అట్లు సాధించుటలో సహాయత్వాపేక్షలేకుండ దేనిచేతను తాను ఆక్రమింపబడక తాను అన్నిటిని ఆక్రమించుకొనియుండుట తేజస్. ఇవియన్నియు అనవధికముగా



**నానావిధాయుధ స్వాభిమతస్వానురూపస్వరూపరూపగుణవిభవైశ్వర్య శీలాద్యనవధికమహిమమహిషీ స్వానురూపకల్యాణజ్ఞానక్రియాద్యపరి– మేయగుణానన్తపరిజనపరిచ్ఛద స్వోచితనిఖిలభోగ్యభోగోపకరణాద్యనన్త**

---

వృత్పత్త్యభావనిరాసము సమాప్తము.

శ్రీః

నిత్యవిభూతి సమర్థనము

---

ఉండుటయనగా వీటి మహిమ ఇంతయే అని చెప్పసాధ్యము కాకపోవుట.

స్వాభిమత..– లోకమందు అభిమతమైనదంతయును అనురూపమైయుండక, అనురూపమైనవన్నియు, అభిమతమైయుండకపోవుట సహజము. ఈ దివ్యరూపము (అనగా దివ్యమంగళవిగ్రహము) అట్లుగాదని దీనివలన చెప్పబడుచున్నది. ఏకరూప– అన్నిఅవస్థలలోను ఇది మారకుండనే యుండుటచే ఏకరూపమని చెప్పబడుచున్నది.

తదుచిత.. భూషణములు కల్యాణప్రదములైనవిగా నుండుట అనగా అవి అప్రాకృతములుగా నుండుటయే.

స్వాభిమత... లక్ష్మియొక్క స్వరూపము, రూపము గుణము విభవము ఐశ్వర్యము మొదలైన మహిమలు ఈఅయిదును భగవానునికి అత్యంతము అభిమతములు, అత్యంతము అనుకూలములు. ఐశ్వర్యము, శీలము, మొదలైనవి స్వరూపగుణములను చెప్పుచున్నవి. లక్ష్మియొక్క స్వరూపము భగవానునికి అనురూపమనునది "యథాసర్వగతో విష్ణుస్తథైవేయం ద్విజోత్తమ" (విష్ణువు ఎట్లు సర్వవ్యాపియో, అట్లే లక్ష్మీదేవికూడ)అనువాక్యముచే స్పష్టమైన"మహిషీ"పదము లక్ష్మినే చెప్పుచున్నది.

స్వానురూప కల్యాణ– ఇచ్చుట క్రియ అను పదము భగవానునికి చేయబడు కైంకర్యమును చెప్పును. అనన్తగరుడవిష్వక్సేనాదులను పరిజనమను పదమును, కౌశికాదులను పరిచ్ఛదములను పదమును చెప్పును

స్వోచిత...– ఇచ్చుట భోగ్య అనుపదముచే మాలలు, చందనాదులును, భోగోపకరణ అను పదముచే భోగ్యవస్తువుల వినియోగమునకు సాధనములుగా నుండు పదార్థములును చెప్పబడుచున్నవి. ఈ వాక్యముల అర్థమును శ్రీభాష్యకారుల శరణాగతిగద్య భాష్యమందు విస్తారముగ చూడవచ్చును.

**మహావిభవావాఙ్మనసగోచరస్వరూపస్వభావదివ్యస్థానాదినిత్యతానిరవద్యతాగోచరాశ్చ సహస్రశః శ్రుతయః సన్తి। (379)**

**(నీలతోయదమధ్యస్థా' ఇతి మధ్యస్థానీలతోయదా విద్యుల్లేఖేవ। సేయం**

తస్యైతస్య- పరబ్రహ్మమైన ఆ నారాయణునికి ఎట్టివిధమైన పరిమితులకును లోబడని జ్ఞానము, ఆనందము, అమలత్వము మొదలైన స్వరూపనిరూపకధర్మములుఉన్నట్లు, జ్ఞానశక్తి, బల,ఐశ్వర్య వీర్య, తేజస్సుల వంటి అపరిమితములైన, అసంఖ్యేయమైన కల్యాణగుణములున్నట్లును, తనసంకల్పమునుచేరియుండు ప్రవృత్త్యాదులుగలవై ఈ ప్రపంచమందు కనబడు సమస్తచేతనాచేతనవస్తువులున్నట్లును, వేరైనవస్తువులును అతడికి

---

**నిరవద్యతా- ఇవన్నియు, దోషములెకుండుట అనగా దుఃఖలేశముయొక్క సంబంధముకూడ లేకుండుట.**

**సహస్రశః..-ప్రత్యక్షశ్రుతులు, ఉపబృంహణములకు మూలమైయుండు శ్రుతులు ఇవన్నియు ఇక్కడ వివక్షితము.**

**మనోమయ-ఇచ్చట 'మయట్' అను ప్రత్యయముచే చెప్పబడు ప్రాచుర్యము అను అర్థము సంబంధమును చెప్పును. 'మనస్గ్రహించు వస్తువు, పరమాత్మా గ్రహించబడు వస్తువు అనబడు గ్రాహ్యగ్రాహకసంబంధము వివక్షితము.**

**నీలతోయదమధ్యస్థా- మధ్యస్థో నీలతోయదో యస్యాః అని బహువ్రీహి సమాసమును చెప్పవలెను. పదములు మారి యుండుట వేదవాక్యమగుటచేత. ముందువెనుక వాక్యములు ఇట్లు అర్థమును అపేక్షించుటచే ఇట్లు అర్థము చెప్పబడుచున్నది. 'తస్య మధ్యే వహ్నిశిఖా' (ఆ సుషిరముమధ్యను ఒరు అగ్నిశిఖ యున్నది) అని ముందరవాక్యము, తస్యాశ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః (ఆ అగ్నిశిఖమధ్యన పరమాత్మ యున్నాడు) అనునది తరువాతి వాక్యము. కనుక, నీలమేఘముమధ్య నున్న మెరుపువలె అను తత్పురుషార్థము సంగతముకానేరదు 'నీలమేఘమును మధ్యనగలమెరుపువలె'అను బహువ్రీహిసమాసమే సంగతమగును.**

**మామారజతం.. మహారజతేన రంజితమ్ (మహారజతమను వర్ణమందు తడుపబడిన) మహారజతమ్ అని ఒక వర్ణద్రవ్యమునకు పేరు.**

**తద్విష్ణోః పరమం పదం సదా పశ్యన్తి సూరయః- (విష్ణువుయొక్క ఆ**



**దహరపుణ్డరీకమధ్యస్థాకాశవర్తినీ వహ్నిశిఖా స్వాన్తర్నిహితనీలతోయదాభపరమాత్మస్వరూపా స్వాన్తర్నిహితనీలతోయదా విద్యుదివాభాతీత్యర్థః)**

**'మనోమయః ప్రాణశరీరో భారూపః సత్యసంకల్ప**

ఉన్నవి. అవియేవనగా, 1) తనకి అనురూపమై, ఏకరూపమైయున్న దివ్యరూపమొకటి, (2) ఆ రూపమునకు తగిననిరతిశయమైన మహిమగల అప్రాకృత, వివిధములైనభూషణములనేకములు, (3) తనశక్తికి తగినవియు చాల ఆశ్చర్యకరమైనవియులెక్కలేనన్ని ఆయుధవిశేషములును, (4)తనకు అభిమతమై, అనురూపమైయుండు స్వరూపమును రూపమును, ఆరూపమునకు తగిన గుణములును విభవమును, ఐశ్వర్యము, శీలాది

---

**పరమపదమును సూరులు దర్శించుచుందురు). ఈ వాక్యమందు (1) పరమపదమను స్థానమొకటి ఉన్నది, (2) అచ్చట సూరులని కొంతమంది ఉందురు, (3) వారు నిత్యులు, ఎల్లప్పుడునుదానిని చూచుచునేయుందురు, అని మూడు విషయములు విధింపబడుచున్నవి. 'అట్ల నేక అర్థములు విధింపబడుచున్నవన్నచో వాక్యభేదము ప్రసంగించునుగదా' అని శంకించవచ్చును. దానికి సమాధానము- 'ఆ అనేకఅర్థములుఅప్రాప్తములుగను, అవిరుద్ధములుగను ఉన్నపుడు ఆ అర్థములన్నియు విధింపబడుచున్నవని చెప్పుటకు ఎట్టి దోషమును లేదు' అనియే. అప్రాప్తములనగా ఏ ఇతరశ్రుతివాక్యముచేతను విధింపబడనివి అనియర్థము; అవిరుద్ధములనగా 'శ్రుతిలో ఇతరస్థలములలో చెప్పబడిన అర్థమునకు విరోధించనివి' అని అర్థము. అనగా 'సాధకబాధకప్రమాణములు'కానివి అని చెప్పబడినది.**

**'తద్గుణాస్తు...'-వెనుకచెప్పబడిన న్యాయము మీమాంసకులచే అంగీకరింపబడినదే అనుటకు ఈ సూత్రము ఇచ్చట చెప్పబడుచున్నది. 'యదాగ్నేయో ఉష్టాకపాలః' అనునది ఈసూత్రమునకు విషయవాక్యము. ఈ విషయవాక్యమునకు యథాశ్రుతమైన అర్థము 'ఏది ఆగ్నేయమో అది అష్టాకపాలముగ నుండవలెను' అనియే. అనగా, 'ఏది అగ్నిలో హోమము చేయబడవలసినదో అది ఎనిమిది కపాలములతో హోమము చేయబడవలెను' అని చెప్పబడినది. ఇందు కపాలములతో హోమము చేయబడవలెనని విధింపబడుచున్నదా? లేక అగ్నిలో హోమము చేయబడవలెనని విధించుచున్నదా? అని శంకించుకొనిరెండును అప్రాప్తములుగను,**

**ఆకాశాత్మాసర్వ కర్మాసర్వకామః సర్వగంధః సర్వరసః సర్వమితమభ్యాత్తోఽవాక్యనాదరః"**

**"మాహారజతం వాసః"ఇత్యాద్యాః। "అస్యేశానా జగతో**

---

అనతిశయమహిమాన్వితయైన లక్ష్మీదేవియు, (5) తనకు అనురూపములు, కల్యాణప్రదములైయున్న జ్ఞానక్రియాది అపరిమితగుణములనుగల అసంఖ్యేయ పరిజనపరిచ్ఛదములును, (6) తనకుతగిన సకలభోగ్యభోగోప కరణాది అనన్తమహావిభవములును, వాఙ్మనస్సులకందని స్వరూపస్వభావము లనుగల దివ్యస్థానాదులు ఇవియన్నియు నిత్యములనియు, నిర్దుష్టము లనియు చెప్పు శ్రుతివాక్యములు వేయికి పైగానున్నవి. 'సూర్యుని వర్ణమువంటి వర్ణముగల ఈ మహాపురుషుని నేను తెలుసుకొంటిని, అతడు తమస్సను ప్రకృతికి ఆవలివైపున యున్నాడు"

సూర్యునిలో సువర్ణమయముగ ఈ పురుషుడు కనబడుచున్నాడు; అతడినేత్రములు, సూర్యునిచే వికసింపచేయబడిన తామరపుష్పములవంటివి.

'హృదయమందు ఏ ఆకాశమున్నదో అందు ఈ పురుషుడున్నాడు. అతడు విశుద్ధమైన మనస్సుచేమాత్రమే గ్రహింపదగినవాడు. అతడు

---

**అవిరుద్ధములుగను ఉన్నవిగనుక, రెండును విధింపబడుచు న్నవనిమీమాంసకులు నిర్ణయించిరి. ఆ న్యాయమే ఇచ్చట అన్వయింపబడుచున్నది. ఇందులో విశేష్యము మాత్రము విధింపబడక విశేషణముకూడ విధింపబడు చుండుటచేత దీనిని విశిష్టవిధియని చెప్పుదురు. (383)**

**స్తోత్రశస్త్రరూపాః– గానముతో చేయబడు మంత్రోచ్చారణము స్తోత్రము, గానములేక చేయబడు మంత్రోచ్చారణము శస్త్రము.**

**జపాదిషు– జపము మొదలైనవాటియందు. అనగా, జపము, అధ్యయనము, వీటిలో. గట్టిగా చెప్పబడునది అధ్యయనము, ఉపాంశువుగా ఉచ్చరింపబడునది జపము.**

**బ్రాహ్మణవత్– సాక్షాత్ విధివాక్యములవలె. 'బ్రాహ్మణములు' అనునది శ్రుతిలో విధివాక్యములను చెప్పును.**

**నేయమ్– 'తద్విష్ణోః'ఇత్యాదివాక్యమందు కనబడు 'సూరులు' అను**



**విష్ణుపత్నీ"**

**"హ్రీశ్చ తే లక్ష్మీశ్చ పత్న్యౌ"**

**"తద్విష్ణోః పరమం పదం సదా పశ్యన్తి సూరయః"**

**"క్షయన్తమస్య రజసః పరాకే। యదేకమవ్యక్తమనన్తరూపం విశ్వం పురాణం తమసః పరస్తాత్"**

**"యో వేద నిహితం గుహాయాం పరమే వ్యోమన్"**

**ఇత్యాదిశ్రుతిశతనిశ్చితోఽయమర్థః। 'తద్విష్ణోః పరమం పదమ్' ఇతి–**

---

అమృతుడు, సువర్ణమువంటివాడు. (ఇందులో మనోమయ అను శబ్దములనకు శుద్ధమైన మనస్సుచేతనే గ్రహింపదగినవాడు అని అర్థము)

మెరుపువంటిప్రకాశమునుగల ఈ పురుషునినుండే అన్ని నిమిష ములును వచ్చినవి(విద్యుతః పురుషాత్ అనుపదములకు మెరుపువర్ణముగల పురుషుడు అని అర్థము.)

'నీలమైన మేఘముమధ్యనగల మెరుపుతీగవలె ప్రకాశించుచుండు' (నీలతోయదమధ్యస్థా' అనగా 'మధ్యనున్న నీలమేఘమునుగల' అని అర్థము. దహరపుండరీకము మధ్యననున్న ఆకాశములో ఈ అగ్నిశిఖ ఉన్నదని వెనుకటి వాక్యమున చెప్పబడినది. ఆ అగ్నిశిఖ తనమధ్యన నీలమేఘమువంటి పరమాత్మవిగ్రహమును గలిగియుండుటచే అది నీలమేఘమును మధ్యన గల మెరుపువలె ప్రకాశించుచున్నది అని చెప్పబడుచున్నది)

విశుద్ధమైన మనస్సుతోడనే గ్రహింపబడదగినవాడు; జగత్తులోనున్న సమస్తప్రాణులను తన శరీరముగా ధరించియున్నవాడు, ప్రకాశించుచున్న దివ్యమంగళవిగ్రహము గలవాడు, అప్రతిహతమైన సంకల్పముగలవాడు, ఆకాశమువంటిసూక్ష్మస్వరూపముగలవాడు, సమస్తజగత్తును తన కర్మగా

---

**పదము, సంసారములో ఒకప్పుడు చిక్కుపడి పిదప మోక్షమును పొందినజీవులనే చెప్పుచున్నదనిచెప్పిచో, 'నిత్యులు'అని కొందరున్నారని అంగీకరించవలసిన అవసరము లేదే అని శంకించుకొని అట్లు అది చెప్పుచున్నదని చెప్పుటకు సదా(ఎల్లప్పుడును) అను పదము బాధించుచున్నదని చెప్పుచున్నారు.**

**ననుచ...– శ్రీవైకుంఠమని అప్రాకృతస్థానవిశేషమొకటియున్నదని మేము**

**విష్ణోః పరస్యబ్రహ్మణః పరమం పదమ్। సదా పశ్యన్తి సూరయ ఇతి వచనాత్ సర్వకాలదర్శనవన్తః పరిపూర్ణజ్ఞానాః కేచన సన్తీతి విజ్ఞాయతే। 'యే సూరయస్తే సదా పశ్యన్తి' ఇతి వచనవ్యక్తిః; యే సదా పశ్యన్తి తే సూరయః ఇతి వా। 'ఉభయపక్షేఽప్యనేకవిధానం న సంభవతి' ఇతి చేన్న, అప్రాప్తత్వాత్సర్వస్య। సర్వవిశిష్టం పరమస్థానం విధీయతే।**

---

గలవాడు అనగా జగత్తుకు కర్తయైనవాడు; పరిశుద్ధమైన సకలభోగ్యములను గలవాడు, అప్రాకృతమైన సకలగంధములను సకల రసములను గలవాడు; ఈ కల్యాణగుణములన్నిటిని స్వీకరించియున్నవాడు; పరిపూర్ణమైన ఐశ్వర్యము గలవాడుగనుక అన్నిటిని తృణప్రాయముగ అనాదరించును, ఆందుచేతనే ఎట్టిమాటలను మాటాడకనుండువాడు.

'మహారజతమని చెప్పబడువర్ణమందు ముంచబడిన దివ్యవస్త్రమును ధరించియున్నవాడు; విష్ణువుయొక్క పత్నియైనయామె ఈ జగత్తుకంతకును ఈశ్వరి'

'భూమిపిరాట్టియు, లక్ష్మియు ఇతడి పత్నులు'

'ఆ విష్ణువియొక్క పరమమైన స్థానమును సూరులు ఎల్లప్పుడును చూచుచుందురు'

'ప్రకృతికి మీదనైన స్థానమందు వసించువాడు'. అతడి దివ్యవిగ్రహ

---

**అంగీకరించుటకు 'తద్విష్ణోః పరమం పదమ్' ఇత్యాది శ్రుతివాక్యమే ముఖ్యమైన ప్రమాణము. ఈ వాక్యమందు 'విష్ణువుయొక్క పరమమైన స్థానవిశేషమొకటి ఉండును; అచ్చట, నిత్యులని కొన్ని ఆత్మలున్నవి, వారు లోటులేని జ్ఞానముతో ఎల్లప్పుడును ఆ స్థానమును చూచుచున్నారు' అని చెప్పబడియున్నది. కొందరు ' ఈ వాక్యమందున్న 'విష్ణువుయొక్క పరమపదము' అనుటచే విష్ణువుయొక్క స్వరూపము చెప్పబడుచున్నదేతప్ప ఏ స్థానవిశేషమును చెప్పబడలేదని ఆక్షేపించు చున్నారు. ఆ ఆక్షేపమునకు ఇచ్చట సమాధానము చెప్పబడుచున్నది ఆ సమాధాన మేమనగా– (1) వేరు ప్రమాణములచే ఈ అర్థము సిద్ధించుచున్నది. (2) ఇచ్చట గూడ 'విష్ణువుయొక్క పరమపదము' అని విష్ణువును, పరమపదమును వేరువేరు వస్తువులుగనే నిర్దేశముచేయుచున్నారు, (3) 'పరమపదమ'ను శబ్దము స్థానమందే వ్యుత్పత్తిగలది, అనునవి.**



**యథోక్తమ్– 'తద్గుణాస్తు విధీయేరన్ అవిభాగాద్విధానార్థే, న వేదన్యేన శిష్టాః' ఇతి। యథా 'యదాగ్నేయోఽష్టాకపాలః'ఇత్యాదికర్మవిధౌ కర్మణో గుణానాం చాప్రాప్తత్వేన సర్వగుణవిశిష్టం కర్మ విధీయతే, తథాఽత్రా ఽపి సూరిభిః సదా దృశ్యత్వేన విష్ణోః పరమస్థానమప్రాప్తం ప్రతిపాద్యత ఇతి న కశ్చిద్విరోధః। కరణమన్త్రాః క్రియమాణానువాదినః స్తోత్రశస్త్ర రూపా జపాదిషు వినియుక్తాశ్చ ప్రకరణపఠితాశ్చాప్రకరణపఠితాశ్చ**

---

మనంతమైన రూపమును గలది; అది అవ్యక్తము, పురాణము, సర్వవ్యాపి, తమస్సుకు మీదను యున్నది.'

హృదయగుహలో యున్న ఈ బ్రహ్మమును ఎవడు ఉపాసించునో వాడు అప్రాకృతాకాశమని చెప్పబడు పరమపదమును (బ్రహ్మమును)పొందుచున్నాడు.

ఇట్టి లెక్కకుమించినశ్రుతులచే ఈ అర్థము నిశ్చయింపబడినది. 'తద్విష్ణోః పరమం పదమ్' అను వాక్యమందు 'పరబ్రహ్మమైన విష్ణువుయొక్క పరమపదమును ఎల్లప్పుడును సూరులు చూచుచున్నారు' అని చెప్పబడుటచే సర్వకాలమందును ఆ దర్శనమును గలకొన్ని పరిపూర్ణజ్ఞానులు ఉన్నారని తెలియచేయబడుచున్నది. 'సూరులు ఎల్లప్పుడును దర్శించుచుందురు' అనగా 'అట్లు ఎల్లప్పుడును చూచువారు సూరులు' అని అర్థమును చెప్ప వచ్చును. 'ఎట్లు చెప్పినను, ఈ వాక్యముచేత మూడు వస్తువులువిధింపబడు చున్నవని చెప్పుట సాధ్యముకాదే!' అని ఆక్షేపించనవకాశమే లేదు. ఎందుక నగా- ఆ అర్థములన్నియు, అప్రాప్తములు(అనగా శ్రుతితప్ప మరియే ప్రమాణ ముచేతను తెలియబడనివి) గనుక ఈ వాక్యమందు నిత్యసూరులు, వారిచే దర్శించబడుట అను రెండింటిచే విశిష్టమైన పరమపదమే ఇచ్చట విధింపబడు

---

**త ఇమే సత్యాః కామాః– ఇది, ఛాందోగ్యము 8వప్రపాఠక 3వఖండములో మొదటివాక్యము. దీని అర్థము –'సత్యమైన ఆ కల్యాణగుణములన్నియు అనృతముచే కప్పివేయబడియున్నవి' కామ్యతే ఇతి కామాః(ఏవి అర్థింపబడుచున్నవో అవి కామములు) అని వ్యుత్పత్తి. సకలవిషయములనుండి విరక్తుడుగానుండు ముక్తునికి భగవానుని కల్యాణగుణములు తప్ప ఇతరములైనవేటియందును దృష్టియేయుండదు**

**స్వార్థం సర్వం యథావస్థితమేవాప్రాప్తమవిరుద్ధం బ్రాహ్మణవద్బోధయన్తీతి హి వైదికాః। ప్రగీతమన్త్రసాధ్యగుణినిష్ఠగుణాభిధానం స్తోత్రమ్, అప్రగీతమన్త్రసాధ్యగుణినిష్ఠగుణాభిధానం శస్త్రమ్। వినియుక్తార్థప్రకాశినాం చ దేవతాదిష్వప్రాప్తావిరుద్ధగుణవిశేషప్రతిపాదనం**

చున్నదని చెప్పవచ్చును. జైమినిమహర్షి తమసూత్రమందు "యాగవిశేషణములు విధిచే విధింపబడుచున్నవని చెప్పవచ్చును; ఎందుకనగా, ఆ విశేషణములు ఆ విధానములో చెప్పబడు ముఖ్యవిషయముకంటె వేరైనవి కావు. కాని అవి అట్లు విధింపబడుచున్నవని చెప్పబడుటకొరకు అవి వేరు దేనివలనను వివరింపబడక యుండవలెను' అని చెప్పియున్నారు. యాగమను ఒక కర్మను విధించు 'యదాగ్నేయోऽష్టాకపాలః' అను విధిలో, కర్మము, గుణములు ఈ రెండును, అవి అప్రాప్తములు(ఇతరమైన ఏ ప్రమాణము చేతను తెలియబడలేదు) అను కారణముచే, విధింపబడు విషయములని ఎట్లు నిశ్చయింతుమో, అట్లే ఈ శ్రుతివాక్యమందును విష్ణువుయొక్క పరమపదము సూరులచే ఎల్లప్పుడును దర్శింపబడుచుండునదిగా ప్రతిపాదింపబడుచున్నది అని చెప్పుటకు ఎట్టి విరోధమును లేదు. సూరులచే అట్లు దర్శింపబడినదనుట అప్రాప్తమే. వేదార్థమును తెలసినవారందరును ఇట్లే

**గనుక, 'కామములు' అను పదము ఆ కల్యాణగుణములను గురించినది అని 'సోశ్నుతే సర్వాన్ కామాన్ సహ' అనుదానికి వ్యాఖ్యానమున చెప్పబడినది. ఆ గుణములు–అపహతపాప్మత్వాదులు. అనృతమపిధానం యేషాన్తే అనృతాపిధానాః' (అనృతమును ఆచ్ఛాదనముగా గలవి; అనగా అనృతముచే కప్పబడినవి అనియే)**

**అవిద్యా కర్మసంజ్ఞా...–ఈ వాక్యము 'అవిద్య'అనుపదము కర్మమును చెప్పుననుటకు ప్రమాణము. 'అవిద్య', 'అనృతమ్'అనుపదములు పర్యాయ పదములు గనుక 'అనృతమ్' అనునది కర్మను చెప్పుననుటకు ఇది ప్రమాణమగునని తాత్పర్యము. శ్రీభాష్యము మహాసిద్ధాంతములో ఇది వేరువిధముగా నిర్వహించబడి నది. అదియును ఇచ్చట వివక్షితము. అనగా 'ఏది ఋతముకాదో అది అనృతము. ఫలమందు సంగములేకుండుటకు ముముక్షువులచే చేయబడు కర్మము 'ఋతము' అనబడును. సంసారులచే ఫలాపేక్షతో చేయబడు కర్మము దానికంటే వేరైనదిగనుక అది అనృతము**



**వినియోగానుగుణమేవ। నేయం శ్రుతిర్ముక్తజనవిషయా, తేషాం సదాదర్శనానుపపత్తేః, నాऽపి ముక్తప్రవాహవిషయా, సదా పశ్యన్తీత్యేకైకకర్తృకవిషయతయా ప్రతీతేః శ్రుతిభంగప్రసఙ్గాత్। మన్త్రార్థవాదావగతా హ్యర్థాః కార్యపరత్వేऽపి సిద్ధ్యన్తీత్యుక్తమ్, కిం పునః సిద్ధవస్తున్యేవ తాత్పర్యే వ్యుత్పత్తిసిద్ధే? ఇతి సర్వముపపన్నమ్।**

**నను చాऽత్ర 'తద్విష్ణోః పరమం పదమ్'ఇతి పరస్వరూపమేవ పరమపదశబ్దేనాభిధీయతే, "సమస్తహేయరహితం విష్ణ్వాఖ్యం పరమం**

చెప్పుచున్నారు. 'హోమమంత్రములును, చేయబడు కర్మను అనువదించు మంత్రములును స్తోత్రమనియు, శస్త్రమనియు చెప్పబడునవియు, జపములుగా వినియోగింపబడునవియు, ప్రకృతప్రకరణమందు చదువబడునవియు, వేరు ప్రకరణములలో చదువబడునవియు, ఇవియన్నియు తమతమ అర్థమంతయు ఆయా అర్థము అప్రాప్తముగను, అవిరుద్ధముగను ఉన్నంతవరకును సాక్షాద్విధివాక్యములవలెనే యథాతథముగ బోధించుచున్నవి' అనియే వారి నిర్ణయము. 'స్తోత్ర'మనునదిగానరూపముగా ఉచ్చరింపబడుమంత్రములచే ప్రతిపాదింపబడు గుణములతోనున్న వస్తువుయొక్క గుణములను చెప్పును. 'శస్త్ర'మనునది గానములేక ఉచ్చరింపబడు మంత్రములచే ప్రతిపాదింపబడు గుణములుగల వస్తువుయొక్క గుణములను చెప్పును. వినియోగమునకు తగిన వస్తువులను ప్రకాశింపచేయు మంత్రముల విషయమందును అప్రాప్తములుగను, అవిరుద్ధములుగను ఉన్న గుణవిశేషములను కొందరు దేవతల విషయముగా చెప్పునదంతయు ఆ

**అనబడును. అనగా, బ్రహ్మప్రాప్తికి విరోధియైన కర్మమని చెప్పబడును. 'ఋతమ్' అనుపదమునకు కర్మము' అను అర్థమున్నదా అన్నచో, "ఋతం పిబన్తౌ"ఇత్యాది శ్రుతివాక్యమందు అట్లు అర్థముండుట గమనీయము.388**

**క్షయన్తమ్– వెనుక ఉదహరింపబడినవాటిలో ఇదియునొక వాక్యము. దీనియర్థము ఇప్పుడువిచారింపబడును. క్షి అనుధాతువునకు వసించు అను అర్థము కూడనున్నది. కనుక 'క్షయన్తమ్'అనగా వసించుచున్న' అనియర్థము. పరాకే అనగా 'పరస్తాత్' అనగా బయటను అని అర్థముచెప్పిన, అప్పుడు 'రజస్ అను ఒకటి**

**పదమ్॥ ఇత్యాదిష్వవ్యతిరేకదర్శనాత్। నైవమ్, "క్షయన్తమస్య రజసః పరాకే", "తదక్షరే పరమే వ్యోమన్", "యోస్యాధ్యక్షః పరమే వ్యోమన్", "యో వేదనిహితం గుహాయాం పరమే వ్యోమన్" ఇత్యాదిషు పరమ స్థానస్యైవ ప్రదర్శనాత్, 'తద్విష్ణోః పరమం పదమ్' ఇతివ్యతిరేకనిర్దేశాచ్చ। 'విష్ణ్వాఖ్యం పరమం పదమ్' ఇతి విశేషణాదన్యదపి పరంపదం విద్యత ఇతి చైతేనైవ జ్ఞాయతే। తదిదం పరమం స్థానం సూరిభిస్సదా దృశ్యత్వేన ప్రతిపాద్యతే। ఏతదుక్తం భవతి। క్వచిత్పరమం స్థానం పరమపదశబ్దేన ప్రతిపాద్యతే, క్వచిత్ప్రకృతివియుక్తాత్మస్వరూపం, క్వచిద్భగవత్స్వరూపమ్।**

---

వినియోగమునకు అనుగుణమే. 'తద్విష్ణోః పరమం పదమ్' ఇత్యాదివాక్య మందు చెప్పబడు సూరులు, ముక్తులైన జీవులే' అని చెప్పుటయు, వారికి సదాదర్శనము ఉపపన్నముగానేరదుగనుక సరిగాదు. 'ఒక్కొక్కముక్తజీవుని గురించినది ఆ శ్రుతిఅనునది సరికాకపోయినను, అది అట్లు ముక్తులైన జీవుల పరంపరను గురించినదని చెప్పవచ్చునే' అని అనుటయు అసంగతమే. ఎందుకనగా- 'సదా పశ్యన్తి'(ఎల్లప్పుడును దర్శించుచున్నారు) అనుటచే ప్రతి ముక్తజీవుడును అట్లు దర్శించుననిగదా కనబడుచున్నది. కనుక మరొక విధముగా అర్థముచెప్పినచో శ్రుతివాక్యమునకు భంగమువచ్చును. మంత్రము లనుండి, అర్థవాదములనుండి, తెలియబడు కార్యపరములైన అర్థములకే సిద్ధియుండునని పూర్వమే చెప్పబడినందున, వ్యుత్పత్తితో తెలియబడు సిద్ధవస్తుపరమైన అర్థమునకు సిద్ధియుండుననుటనుగురించి వేరే చెప్పవలెనా? కనుక ఇచ్చట చెప్పబడినవన్నియు ఉపపన్నములే.

నను చ..-'తద్విష్ణోః ఇత్యాదివాక్యమందు చెప్పబడు 'పరమం పదమ్' అనునది, పరబ్రహ్మస్వరూపమును చెప్పునని చెప్పవలెను. ఎందుకనగా, 'విష్ణు

---

**ఒకచోటనున్నది; దానికి బయట నున్నది ఈ నిత్యవిభూతి' అనిచెప్పబడును. అట్లు రజస్ అనునది ఎక్కడను ఒంటరిగానుండలేదుగనుక, రజస్ అనగా రజస్సు గుణముగాగల 'త్రిగుణప్రకృతి' చెప్పబడుచున్నదని వ్యాఖ్యానించుచున్నారు. 'తమసః పరస్తాత్' (తమస్సుకు ఆవలను) అనునప్పుడుకూడ ఇట్లే అర్థమును చెప్పవలెను.**

**ఏక వాక్యత్వాత్– దీనికి 'ఒకేవాక్యముగనుక' అని అర్థము. ఇచ్చట అట్లు**



**'తద్విష్ణోః పరమం పదం సదా పశ్యన్తి సూరయః' ఇతి పరమం స్థానమ్;**

**" సర్గస్థిత్యన్తకాలేషు త్రివిధం సంప్రవర్తతే।**

**గుణప్రవృత్త్యా పరమం పదం తస్యాగుణం మహత్॥" ఇత్యత్ర 'ప్రకృతివియుక్తాత్మస్వరూపమ్; "సమస్తహేయరహితం విష్ణ్వాఖ్యం పరమం పదమ్" ఇత్యత్ర భగవత్స్వరూపమ్। త్రీణ్యప్యేతాని పరమ ప్రాప్యత్వేన పరమపదశబ్దేన ప్రతిపాద్యన్తే। 'కథం త్రయాణాం పరమప్రాప్య త్వమ్?' ఇతి చేన్న, భగవత్స్వరూపం పరమప్రాప్యమ్; ఇతరయోరపి భగవత్ప్రాప్తిగర్భత్వాదేవ పరమప్రాప్యత్వమ్।**

---

వను పేరుగల పరమపదము సమస్తహేయగుణములచేతను విడువబడినది' అనువాక్యములో 'విష్ణువైన పరమపదమను విష్ణువే, పరమపదమని చెప్పబడి నదిగదా! అని కొందరు ఆక్షేపించవచ్చు. కాని ఆ ఆక్షేపము నిలువదు. ఎందుకనగా, 'ప్రకృతిమండలమునకు బాహ్యమైన స్థలమున నివసించు' అనియు, 'క్షయములేని పరమాకాశమందున్నాడు' అనియు, 'దీనికంతటికిని అధ్యక్షునిగానుండు ఆతడు పరమాకాశమందున్నాడు'అనియు, 'పరమాకాశ మను గుహలోవసించు నాతనిని ఎవరు ఎరిగియున్నారు?' అనియు, ఇట్లు పరమస్థానమొకటి ఉండునని వ్యక్తముగా చెప్పబడినదిగదా! ఇంతమాత్రమే గాదు, ఈవాక్యముచేతనే 'విష్ణువుయొక్క పరమపదము' అని విష్ణువును వేరుగను అతడి పరమపదమును వేరుగను చెప్పుచున్నారు. ఇక, 'విష్ణువను పరమపదము' అని చెప్పబడియుండుటచే విష్ణువుకాని పరమపదములును ఉండునని ఈ వాక్యమునుండే సిద్ధించుచున్నది. అదియే ఈ పరమమైన స్థానముగ ఇచ్చట ప్రతిపాదింపబడుచున్నది.; అదియే సూరులు ఎల్లప్పుడును దర్శించుచున్నారు. కనుక మనము తెలుసుకొనవలసిన విషయమేమనగా- 'పరమం పదం' అను శబ్దము కొన్నిచోట్ల పరమమైన ఒక స్థానవిశేషమును, మరికొన్నిచోట్ల ప్రకృతిసంబంధమునుండి తొలగియుండు శుద్ధాత్మస్వరూప

---

**అర్థముచెప్పుట అసంగతమగునుగనుక "ఒకే అర్థమును చెప్పువాక్యము లగుటచే' అని అర్థము చెప్పబడుచున్నది. (390)**

**ఏతేషాం పరిజనస్థానాదీనాం– ఇట్లు 'నిత్యవిభూతి అని ఒక స్థాన**

**సర్వకర్మబంధవినిర్ముక్తాత్మ స్వరూపావాప్తిర్భగవత్ప్రాప్తిగర్భేతి “త ఇమే సత్యాః కామా అనృతాపిధానాః” ఇతి భగవతో గుణగణస్య తిరోధాయకత్వేనానృతశబ్దేన స్వకర్మణః ప్రతి పాదనాత్। ‘అనృతరూపతిరోధానం క్షేత్రజ్ఞకర్మేతి కథమవగమ్యతే’ ఇతి చేన్న,**

**“ అవిద్యాకర్మసంజ్ఞాన్యా తృతీయా శక్తిరిష్యతే।**

మును, ఇంకను మరికొన్నిస్థలములలో భగవత్స్వరూపమును చెప్పుచున్న దనియే. ‘అది విష్ణువుయొక్క పరమపదము అను వాక్యమందు సరమమైన స్థానవిశేషమును, “ప్రాకృతగుణములులేని ఆ పెద్ద పరమపదము సృష్టిస్థితిసంహారములు లేని కాలములలో గుణసంబంధమునుపొంది, ఆ గుణముల ప్రవృత్తిచే మూడువిధములుగనుండుట కనబడుచున్నది’ అను వాక్యమందు శుద్ధాత్మస్వరూపమును, ‘సమస్తహేయగుణములచే విడువబడిన విష్ణువను పేరుగల పరమపదము’ అనుచోట భగవత్స్వరూపమును, ఇట్లు ఈ మూడును ‘పరమపదము’ అను శబ్దముచే ప్రతిపాదింపబడుచున్నవి. మూడును పరమప్రాప్యములే(అందరిచేతను చివరకు పొందబడ వలసినవే). ‘మూడును ఎట్లుపరమప్రాప్యములగును?’ అన్నచో, భగవత్స్వరూపము పరమ ప్రాప్యమనునది నిర్వివాదము. మిగతరెండును భగవానుడు పొందబడుటలో

**విశేషమును, దానిలోని అనన్తపరిజనములును ఎల్లప్పుడును నిత్యులుగానున్నారు అని చెప్పుపక్షమున, ‘సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్’(సృష్టికిపూర్వము ప్రళయకాల మందు సత్ ఒక్కటే ఉండెన)నువాక్యమునకు విరోధమురాకూడదే? నిత్యవిభూతియు నిత్యమైనచో ‘సత్తయిన బ్రహ్మమును, నిత్యవిభూతియు యున్నవి’అనిగదా చెప్ప వలెను? అను శంకించి దానికి పరిహారముచెప్పుచున్నారు. ఆ పరిహారమేమనగా– ‘ఈ నిత్యవిభూతియు, దానియందలివస్తువులును భగవానుని కల్యాణగుణములైన జ్ఞానబలాదులవలె భగవత్స్వరూపమందు అంతర్భూతములు’అనియే. సత్ఒక్కటే ఉన్నదనిచెప్పుట ఎట్లు? జ్ఞానబలాదులు నిషేధింపబడలేదే, అట్లే ఆ నిత్యవిభూతి యుండుటకూడ నిషేధింపబడదని తాత్పర్యము. కనుక సత్ అను పదమునకు ‘నిత్యవిభూతివిశిష్టమైన బ్రహ్మము’అని అర్థము.**

**కల్యాణగుణైకదేశత్వాత్– నిత్యవిభూతి గుణమగునా? జ్ఞానబలాదులు**



**యయా క్షేత్రజ్ఞశక్తిస్సా వేష్టితా నృప సర్వగా।
సంసారతాపానఖిలానవాప్నోత్యతిసన్తతాన్।
తయా తిరోహితత్వాచ్చ”**

**ఇత్యాదివచనాత్। పరస్థానప్రాప్తిరపి భగవత్ప్రాప్తిగర్భైవేతి సువ్యక్తమ్।**

**“క్షయన్తమస్యరజసః పరాకే”ఇతి రజశ్శబ్దేన త్రిగుణాత్మికా ప్రకృతి**

అవిగూడ భగవానునితోకూడనే పొందబడుటచే పరమప్రాప్యములే. ఆత్మప్రాప్తి యనునది భగవత్ప్రాప్తితో కూడినదే అని క్రింది ఉపపాదనముచే స్పష్టమగును- అదేమనగా- ‘మనలను ఆక్రమించుకొనియుండు కర్మలు నశించినచో మనకు ఆత్మప్రాప్తి కలుగుచున్నది. ఆ కర్మలే భగవానునిగుణములను మనకు తెలియ కుండ కప్పిపెట్టియుండుటచే అట్లు కప్పియుండు కర్మలు నశించునపుడు భగవద్గుణములును మనకు బహిర్గతములగును. అప్పుడు భగవత్ప్రాప్తియు సిద్ధించును గనుక ఆత్మప్రాప్తిగుణములను మనకర్మలు కప్పివేయుచున్నవని ‘త ఇమే’ఇత్యాదివాక్యముచే తెలియుచున్నది’ అనియే. ‘త ఇమే’ ఇత్యాదివాక్య మందు అనృతములచే భగవద్గుణములు కప్పివేయబడుచున్నవని మాత్రమే చెప్పబడినది. ఆ అనృతములు క్షేత్రజ్ఞులైనమనయొక్క కర్మములేనని ఎట్లు చెప్పగలమన్నచో,

‘కర్మమను పేరుగల అవిద్య మూడవ శక్తియగును. ఈ కర్మశక్తిచే

**గుణములుగనుక వాటితోకూడిన బ్రహ్మమే చెప్పబడుచున్నదని చెప్పుట అంగీకరింప తగినదే. నిత్యవిభూతి అనునది ద్రవ్యమైనందునదాని వైశిష్ట్యము ఎట్లు చెప్పబడ వలెను? అని శంక కలుగవచ్చును. ‘విశేషణములు అన్నియు గుణములుగనే ఉండవలెనని నియమము లేదే! అనియే దీనికి సమాధానము.ద్రవ్యములను, విశేషణములుగా చూచుచున్నాముగదా! ఇచ్చట ‘గుణ’మనుపదమునకు ‘విశేషణ’ మనుఅర్థమును చెప్పవలెను. ఇట్లు సమాధానముచెప్పుపక్షమున లీలావిభూతియను ఈ ప్రపంచముకూడ భగవానునికి విశేషణముగనుక అదియును నిత్యవిభూతివలె గ్రహింపబడవలెనుగదా’ అని ప్రశ్నించవచ్చును. ఆ లీలావిభూతిని అడ్డుకొనుటకు ఇచ్చట ‘కల్యాణగుణ’ అని ప్రయోగింపబడినది. కల్యాణ అనుదానికి అప్రాకృతమని అర్థము. అట్లుండ, ప్రాకృతమైన లీలావిభూతి వికారముచెందునది. అప్రాకృతమైన**

రుచ్యతే, కేవలస్యరజసోఽనవస్థానాత్। ఇమాం త్రిగుణాత్మికాం ప్రకృతిమతిక్రమ్య స్థితే స్థానే వసన్తమిత్యర్థః। అనేన త్రిగుణాత్మకాత్ క్షేత్రజ్ఞస్య భోగ్యభూతాద్వస్తునః పరస్తాద్విష్ణోర్వాసస్థానమితి గమ్యతే। "వేదాహమేతం పురుషం మహాన్తమ్, ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్" ఇత్యత్రాఽపి తమశ్శబ్దేనసైవ ప్రకృతిరుచ్యతే, కేవలస్య తమసోఽనవస్థానాదేవ। 'రజసః పరాకే క్షయన్తమ్' ఇత్యనేనైకవాక్యత్వాత్ 'తమసః పరస్తాద్వసన్తం మహాన్త మాదిత్యవర్ణం పురుషమహం వేద' ఇత్యయమర్థోఽవగమ్యతే। "సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ - యో

---

అనేక శరీరములలోనుండు క్షేత్రజ్ఞుడైన ఈ జీవశక్తి కప్పివేయబడుచున్నది. ఇట్లు కప్పివేయబడినందున ఆ జీవుడు సకలవిధములైనసంసారతాపములను పొందును' ఇత్యాదివాక్యములనుండి ఆ ప్రశ్నకు సమాధానము చెప్పబడినది. పరమస్థానప్రాప్తియు భగవత్ప్రాప్తితో కూడినదని స్పష్టమే(388)

క్షయన్తమస్య రజసః పరాకే- ఈ వాక్యమందున్న 'రజసః' అను శబ్దముచే మూడు గుణములుగల ప్రకృతియే చెప్పబడును. ఎందుకనగా- రజస్అనునది ప్రత్యేకముగా ఉండలేదుగదా! 'మూడుగుణములనుగల ఈ ప్రకృతికి బాహ్యమైన ఒక స్థానమందు వసించుచున్న' అని ఈవాక్యమునకు అర్థము.

---

నిత్యవిభూతి వికారరహితమైనది. ఈ కారణముచేతనే నిత్యవిభూతికి నిత్యత్వము.

ప్రమాణసంబంధయోగ్యత్వేసత్యపి- సత్యత్వము, ప్రమాణసంబంధము నకు యోగ్యమైనదని వికారముచెందకనుండునదనియు రెండువిధములైన ఈ లీలావిభూతిలోని పదార్థములును ప్రమాణసంబంధార్హములే, ప్రత్యక్షాదిప్రమాణములతో వాటిని గ్రహించుచున్నాము. కనుక వాటిని స్థిరములనియే మనము అంగీకరించవలెను. కాని అవి వికారముచెందుచు ఎల్లప్పుడును మార్పుచెందు స్వభావముగలవి. కనుకవాటిని నిత్యవిభూతిలోనున్న వస్తువులవలె సత్యములని చెప్పుట సాధ్యము కాదు.

చేతనానామచేతనానాం స్థిరాణామస్థిరాణాం- లీలావిభూతిలో ప్రాకృత పదార్థములచేతనములు, సంసారిజీవులు చేతనులు; నిత్యవిభూతిలో శుద్ధసత్త్వము అచేతనము, నిత్యముక్తులు చేతనులు; లీలావిభూతిలో చేతనులు స్థిరమైనవస్తువులు, అచేతనములు అస్థిరములు, నిత్యవిభూతిలొ లీలావ్యాపారాదులు అస్థిరములు, ఇతరములు స్థిరములే. **(393)**



వేదనిహితం గుహాయాం పరమే వ్యోమన్", "తదక్షరే పరమే వ్యోమన్"ఇతి తత్స్థానమవికారరూపం పరమవ్యోమశబ్దా భిధేయమితి చ గమ్యతే।"అక్షరే పరమే వ్యోమన్"ఇత్యస్య స్థానస్యాక్షరత్వ శ్రవణాత్ క్షరరూపాదిత్యమణ్డలాదయో న పరమవ్యోమశబ్దాభిధేయాః। 'యత్ర పూర్వే సాధ్యా స్సన్తి దేవాః", "యత్రర్షయఃప్రథమజా యే పురాణాః" ఇత్యాదిషు చ త ఏవసూరయ ఇత్యవగమ్యతే। "తద్విప్రాసో విపన్యవో జాగృవాగ్ంసః సమింధతే విష్ణోర్యత్పరమం పదమ్।। ఇత్యత్రాప్యయమేవార్థః ప్రతిపాద్యతే। 'విప్రాసః- మేధావినః। విపన్యవః- స్తుతిశీలాః। జాగృవాంసః-అస్ఖలితవిజ్ఞానాః। త ఏవాస్ఖలితవిజ్ఞానాస్తద్విష్ణోః పరమం పదం సదా స్తువన్తస్సమింధత ఇత్యర్థః। **(390)**

---

దీనినుండి విష్ణువుయొక్క వాసస్థానము మూడుగుణములుగలసంసారమందు చిక్కిన జీవులకు భోగ్యమైన ప్రకృతియనబడు ఈవస్తువునకు బాహ్యమైయుండునది అనితెలియును. "వేదాహమేతం" అను వాక్యమందున్న తమస్ శబ్దముచే ఆ ప్రకృతియే చెప్పబడుచున్నది. ఎందుకనగా తమస్అనునది ఒక్కటేయుండదుగనుక. 'రజసః పరాకే' అను వాక్యము, ఈ 'తమసః పరస్తాత్' అను వాక్యమును ఒకేఅర్థమును చెప్పునవి. కనుక, ఈ వాక్యమునకు తమస్సను ప్రకృతికి బాహ్యముగానున్నచోటవసించి యుండు ఈ మహాపురుషుని నేను తెలుసుకొంటిని.అతడు సూర్యునివర్ణమువంటి వర్ణముగల వాడు'అనియే అర్థమును చెప్పవలెను. ఆ స్థానము ఎట్టివికారములేనిదని 'పరమ వ్యోమ' అను పదములచే వ్యవహరింపబడుచున్నదని, 'సత్యం, జ్ఞానం' ఇత్యాదివాక్యమునుండిని 'తదక్షరే పరమే వ్యోమన్' అను వాక్యమునుండియు తెలియుచున్నది. 'అక్షరే పరమే వ్యోమన్' అనుటచే 'ఈ స్థానము వికారములేనిది'అని వివరించబడినందున వికారములను పొందగల స్వరూపముగల సూర్యమండలాదులు ఈ పరమవ్యోమశబ్దముచే చెప్పబడనేరవు. ఏ పరమపద

---

ఇతిహాసపురాణయోః- భగవానునికి ఒక దివ్యమంగళవిగ్రహమున్నది, అతడొక స్థానవిశేషమును తనవాసస్థానముగాకలిగియున్నాడు, ఇట్టి విషయములు శ్రుతివాక్యములతో ఇంతవరకునుపపాదింపబడినవి. శ్రీమద్రామాయణ మహాభారతాది

**ఏతేషాం పరిజనస్థానాదీనాం 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్" ఇత్యత్ర జ్ఞానబలైశ్వర్యాదికల్యాణగుణగణవత్ పరబ్రహ్మస్వరూపాన్త ర్గతత్వాత్ 'సదేవ' 'ఏకమేవ', 'అద్వితీయం' ఇతి బ్రహ్మోన్తర్భావో ఉవగమ్యతే, ఏషామపి కల్యాణగుణైకదేశత్వాదేవ; "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్" ఇత్యత్ర ఇదమితిశబ్దస్య కర్మవశ్యభోక్తృవర్గమిశ్రతద్భోగ్యభూత ప్రపఞ్చ విషయత్వాచ్చ। "సదా పశ్యన్తి సూరయః" ఇతి సదాదర్శిత్వేన చ తేషాం కర్మవశ్యానన్తర్భావాత్। 'అపహతపాప్మా' ఇత్యాది 'అపిపాసః'**

---

మందు సాధ్యులు, దేవతలు ఉన్నారో అను వాక్యములనుండి 'వారే సూరులు' అనియును స్పష్టమగుచున్నది. 'విప్రాసః' అనగా'మేధస్సుగలవార'నియు, 'విపన్యవః' అనగా 'స్తోత్రము చేయుచుండువారు' అనియు 'జాగృవాంసః' అనగా 'నశించని జ్ఞానము కలవారు' అనియు అర్థములు. కనుక ఈవాక్యమునకు ఆ సూరులే ఎప్పుడును తమజ్ఞానమును పోగొట్టుకొననివారై విష్ణువుయొక్క పరమపదమైన ఆస్థానమును ఎల్లప్పుడును స్తుతించుచు ప్రకాశించుచున్నారు' అనియే అర్థము.(390)

ఏతేషాం పరిజనస్థానాదీనాం-'ఈ స్థానము, ఇందుండు పరిజనములు

---

ఇతిహాసములలోను, శ్రీవిష్ణుపురాణాది పురాణములలోను ఈ విషయములు బాగుగా చెప్పబడినవని ఇప్పుడు నిరూపింపబడుచున్నది. అంతేకాక, భగవానునికి కొన్నికొన్ని భూషణములును కొన్ని ఆయుధములును ఉండునని శ్రుతిలో వ్యక్తముగా కనబడదు. ఇతిహాసపురాణములలో అది కంఠోక్తముగనున్నదని చెప్పుట ఇప్పుడు ఇచ్చట ఇతిహాసపురాణములను సంగ్రహించుటకు కారణము.

తౌ తు మేధావినౌ- మొదట శ్రీమద్రామాయణవాక్యములను ప్రమాణముగా చెప్పబడుచున్నవి. శ్రీమద్రామాయణము కేవలము కావ్యమా? అట్లైనచో అది ఎట్లు ప్రమాణమగును? అను శంకను నివర్తింపచేసి శ్రీమద్రామాయణము కేవలకావ్యము కాదు, అది కావ్యమువలెనున్నను వేదార్థమునే అది ప్రకటించుచున్నది' అని ఈ శ్లోకముచే నిరూపించుచున్నారు. ఈ శ్లోకార్థము- 'ఆ ఇద్దరుబాలురును నాల్గువేదముల విషయములను ధరింపబల బుద్ధిగలవారనియు, వేదములను వేదాంగములతో



**ఇత్యన్తేన స్వలీలోపకరణభూతత్రిగుణాత్మక ప్రకృతిప్రాకృతతత్సంసృష్ట పురుషగతం హేయస్వభావం సర్వం ప్రతిషిధ్య, 'సత్యకామః' ఇత్యన్తేన స్వభోగ్య భోగోప కరణజాతస్య సర్వస్య సత్యతా ప్రతిపాదితా। సత్యాః కామా యస్యాసౌ సత్యకామః; కామ్యన్త ఇతి కామాః। తేన పరబ్రహ్మణా స్వభోగ్యతదుప కరణాదయః స్వాభిమతా యే కామ్యన్తే తే సత్యాః। నిత్యా ఇత్యర్థః అన్యస్య లీలోపకరణస్యాఽపి వస్తునః ప్రమాణసంబంధ యోగ్యత్వే సత్యపి వికారాస్పదత్వేనాస్థిరత్వాత్, తద్విపరీతం స్థిరత్వమేషాం**

---

ఇవన్నియు, పరబ్రహ్మమని చెప్పబడు భగవానునిస్వరూపమందు, అతడి జ్ఞానబలాది కల్యాణగుణగణములవలె అంతర్భూతములే' అనియే. 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్" అను వాక్యమందు సదేవ, ఏకమేవ, అద్వితీయమ్' అను పదములతో చేరిన ఏవ అనుదాని భావము ఏమనగా- ఇవన్నియు, అతడి అప్రాకృతవిశేషణములలోనివేననిగదా! "సదేవ"ఇత్యాదివాక్యమందు ఉన్న ఇదమ్ అను శబ్దము కర్మవశ్యులుగను, భోక్తలుగనున్న సంసారిజీవులు వారికి భోగ్యమైయున్న ప్రాకృతవస్తువులను, వీటినిగల ప్రపంచమును చెప్పుచున్నది. "సదా పశ్యన్తి సూరయః" అను వాక్యమందు 'ఎల్లప్పుడును దర్శించుచుండువారు' అని చెప్పబడుటచే, ఆ సూరులు, కర్మవశ్యులుకారని సిద్ధము. 'అపహతపాప్మా'అని ఆరంభమగు శ్రుతివాక్యమును, 'అపిపాసః'

---

అధ్యయనముచేసినారనియు వాల్మీకిమహర్షి తెలుసుకొని వేదముల ఉపబృంహణ రూపముగానుండు తమగ్రంథమును వారికి ఉపదేశించిరి' దీనినుండి, శ్రీమద్రామాయణము వేదమునకు ఉపబృంహణమని ప్రకటితమైనది. వేదముయొక్క నిష్కృష్టమైన అర్థమును ప్రతిపాదించు గ్రంథములను 'ఉపబృంహణములని చెప్పుదురు. అట్టి గ్రంథములలో చెప్పబడు విషయములన్నియు ప్రమాణములేనని వివక్షితము.

వ్యక్తమేష మహాయోగీ- ఈ శ్లోకము యుద్ధకాండలోనున్నది. రావణుడు వధింపబడినవెంటనే, అతడి జ్యేష్ఠపత్నియైన మండోదరి వానివధకు ప్రలాపించునపుడు "శ్రీరాముడు కేవలమనుష్యుడు కాదు; అతడి కృత్యములను చూచినచో అతడు అమానుషుడనియే తెలియును. యమునిగనున్నాడేమో, లేనిచో ఇంద్రుడా? లేదు అతడు యముడును, ఇంద్రుడను కాదు అతడు సాక్షాత్తుగా శంఖచక్రగదాధారియైన

**భోగ్యతదుప కరణాదిషు నిత్యేషు నిరతిశయేష్వనన్తేషు సత్స్వపి అపూర్వాణామపరిమి తానామర్థానామపి సంకల్పమాత్రేణ సిద్ధిం వదతి। ఏషాం చ భోగోప కరణానాం లీలోపకరణానాం చేతనానామచేతనానాం స్థిరాణా మస్థిరాణాం చ తత్సంకల్పాయత్తస్వరూపస్థితిప్రవృత్తిభేదాది సర్వం వదతి 'సత్యసంకల్పః'ఇతి। (393)**

**ఇతిహాసపురాణయో ర్వేదోపబృంహణయోశ్చాయమర్థ ఉచ్యతే।**

---

అనునంతవరకునున్న భాగముచే భగవానుని లీలలకు ఉపకరణములైయున్న త్రిగుణప్రకృతి, ఆ ప్రకృతివికారములైన పదార్థములు వాటితో కలసియుండు సంసారిజీవులు వీరిలో కనబడు వికారస్వభావము ఇవి ఏవియు భగవానునిలో లేవు అని వాటిని ప్రతిషేధించి, 'సత్యకామః' అని ముగియు భాగముచే భగవానునికి భోగ్యమై, భోగోపకరణమైన సమస్తవస్తుజాతమును నిత్యమే అని ప్రతిపాదించబడుచున్నది. ఎవని కామములు సత్యములో అతడు సత్యకాముడు. ఏవి కోరబడుచున్నవో అవి కామములు. పరబ్రహ్మచే ఏయే తనకు భోగ్యములుగను, భోగమునకు ఉపకరణములుగను అభిమతించ బడి, కోరబడుచున్నవో అవియన్నియు సత్యములు (అనగా నిత్యములు) అనియే సత్యకాముడు అనుదానికి అర్థమగుచున్నది. భోగోపకరణముకాక లీలోపకరణముగానుండు ప్రాకృతవస్తువులును నిత్యములుగానున్నను, వాటివద్ద ప్రమాణసంబంధమునకు యోగ్యమగుటచే కలుగు నిత్యత్వము మాత్రమున్నదేతప్ప, వికారరహితమైనందున కలుగు నిత్యత్వము వాటికి లేదు. కనుక అవి స్థిరములని చెప్పుట కుదరదు. అవికారములైనందున వచ్చు నిత్యత్వముగల నిత్యవిభూతివస్తువులే స్థిరములు. అట్టి నిత్యత్వమే ఇచ్చట

---

**విష్ణువే' అని చెప్పి రోదించెను ఒక స్త్రీయొక్క మాటతో 'విష్ణువు, ఇతరదేవతలకంటె పరుడైనవాడు'అని వాల్మీకి ఇచ్చట స్థాపించిరి. ఇందు 'తమసః పరమో ధాతా' (ప్రాకృత మండలమునకు ఆవలి అప్రాకృతమైన శ్రీవైకుంఠమందుండువాడు)అని చెప్పబడు అర్థమే ఇచ్చట ముఖ్యముగా అపేక్షితము. శ్రీవైకుంఠమను అప్రాకృతస్థానమొకటి యుండుననుటకు ఇది ప్రమాణము. అనాదిమధ్యనిధనః, శాశ్వతః, ధ్రువః అని మూడు పదములున్నవి. ఇవియన్నిటికిని 'నిత్యముగానుండువాడు' అనియే అర్థము. ఇట్లు**



**" తౌతు మేధావినౌ దృష్ట్వా వేదేషుపరినిష్ఠితౌ।**
**వేదోపబృంహణార్థాయ తావగ్రాహయత ప్రభుః॥"**
**ఇతి వేదోపబృంహణతయా ప్రారబ్ధే శ్రీమద్రామాయణే,**
**" వ్యక్తమేష మహాయోగీ పరమాత్మా సనాతనః।**

---

సత్యపదముచే చెప్పబడుచున్నది. ఇట్లు అనంతములైన వస్తువులు నిరతిశయములుగానున్నను అపూర్వములైన లెక్కలేని కొత్తపదార్థములను సంకల్పమాత్రముచే సృష్టించుటకు ఆ భగవానునికి శక్తియుండునని 'సత్యసంకల్పుడను పదము చెప్పుచున్నది. లీలావిభూతిలోనున్న చేతనాచేతనరూపమై స్థిరాస్థిరరూపమైయుండు లీలోపకరణములవలె నిత్యవిభూతిలోని చేతనా-చేతన రూపమై, స్థిరాస్థిరరూప భోగోపకరణములును అతడి సంకల్పమునకు లోబడిన స్వరూపస్థితిప్రవృత్తి భేదములను గలవనియే ఈ సత్యసంకల్ప అను

---

**ఒకే అర్థమున్న మూడుపదములను ప్రయోగించుటలోని భావము ఏమనగా- మొదటి పదము భగవానుని స్వరూపము నిత్యము అనియు, రెండవ పదము గుణములతో కూడినవానిగనే భగవానుడు నిత్యుడనియు, మూడవపదము దివ్యమంగళవిగ్రహముతోకూడినవాడుగను అతడు నిత్యుడనియును సూచింప బడుటయే. దీనినుండి భగవానునికి నిత్యముగా దివ్యమంగళవిగ్రహమొకటియున్నది యని స్పష్టమగుచున్నది. 'నిత్యశ్రీః' అను పదము అతడికి లక్ష్మియను పత్ని యొకరు యున్నదని సూచింపబడుచున్నది. శంఖచక్రాద్యాయుధములు అతనికిగలవని చూపుటకు శంఖచక్రగదాధరః అను పదము ప్రయోగింపబడెను.**

**సర్వబ్రహ్మమయః- ఇచ్చట బ్రహ్మ అను పదము జీవునిసూచించుచున్నది. శుద్ధజీవస్వరూపము అతడికి శేషమని తాత్పర్యము.**

**సమస్తాః- బద్ధజీవుడు, ముక్తజీవుడు కర్మరూపమైన అవిద్య ఇవి శక్తులు. "విశ్వరూపవైరూప్యమ్" అనగా 'సన్నివేశముయొక్క వైలక్షణ్యము' అని అర్థము.**

**నిత్యైవైషా- లక్ష్మి అతడికి పత్ని అనుటకు ఇది ప్రమాణము. (396)**

**ఏకాన్తినః- పరమపదమను సాధనమొకటి యుండును అనుటకు ఇది ప్రమాణము.**

**అన్తస్తద్ధర్మోపదేశాత్- ఇది బ్రహ్మసూత్రములలో ఒకటి. దీని అర్థమేమనగా-**

అనాదిమధ్యనిధనోమహతః పరమో మహాన్।
తమసః పరమో ధాతాశంఖచక్రగదాధరః॥
శ్రీవత్సవక్షా నిత్యశ్రీరజయ్యః శాశ్వతో ధ్రువః॥"
" శరా నానావిధాశ్చాపి ధనురాయత విగ్రహమ్।
అన్వగచ్ఛన్తకాకుత్థ్సంసర్వో పురుషవిగ్రహమ్॥

---

పదమునకు తాత్పర్యము(393)

ఇతిహాసపురాణయోః- వేదమునకు ఉపబృంహణములగు ఇతిహాస పురాణములలోకూడ ఈ అర్థమే స్పష్టపరచబడినది. "తౌ తు మేధావినౌ" ఇత్యాదిశ్లోకమందు చెప్పబడినట్లు వేదమును ఉపబృంహణముచేయవలెనని ఆరంభింపబడిన శ్రీమద్రామాయణమందు "ఈరాముడుమహాయోగియైన

---

**అన్తః- ఆదిత్యమండలములోను, అక్షిలోను కనబడు పురుషుడు జీవునికంటె విలక్షణమైన పరమాత్మయే. ఎందుకనగా- 'తద్ధర్మోపదేశాత్' -ఆ పరమాత్మకే సంభవించగల ధర్మవిశేషము ఈ ఉపనిషత్తులో ఉపదేశింపబడినది. ఛాందోగ్యమందు కనబడు 'య ఏషోన్తరాదిత్యే హిరణ్మయః పురుషో దృశ్యతే' అనియు, 'అథయ ఏషోన్తరక్షిణీ పురుషోదృశ్యతే అని ఆరంభమగు వాక్యములచే విలక్షణపుణ్యశాలులైన ఆదిత్యుడు, ఇంద్రుడు, మొదలైన జీవులలో ఒకడు చెప్పబడుచున్నాడా? లేదనినచో, వారికంటె వేరైన పరమాత్మ చెప్పబడుచున్నాడా? అని సందేహించుకొని, జీవునికండెను వేరైన పరమాత్మయే చెప్పబడుచున్నాడు' అని ఈ సూత్రముచే శ్రీవ్యాసులవారు సిద్ధాంతీకరించిరి. ఇట్లు సిద్దాంతీకరించుటకు కారణమేమనగా ఈ ఛాందోగ్యమందే ఈవాక్యములకు క్రింది వాక్యములలో ఈ పురుషునిగురించి చెప్పునపుడు 'స ఏష సర్వేభ్యః పాప్మభ్యః ఉదితః' (అతడు ఎట్టి కర్మబంధముతోడను సంబంధములేనివాడు) అని అతడి అపహతపాప్మత్వము చెప్పబడినది. అట్టి అపహతపాప్మత్వము జీవులలో ఎవ్వరికిని సంభవించసాధ్యము కాదుగనుక ఇచ్చట ప్రతిపాదింపబడువాడు పరమాత్మయే అని సిద్ధించినది. ఈ ఉపనిషత్తులో భగవానుని అపహతపాప్మత్వము చెప్పబడుటయేకాక అతడికి దివ్యమంగళవిగ్రహమొకటియున్నదనియు, 'హిరణ్మయః పురుషో దృశ్యతే'(బంగారమువంటి ప్రకాశించుచున్న ఒక పురుషుడు అచ్చట కనబడుచున్నాడు), 'యథా కప్యాసం పుణ్డరీకమేవమక్షిణీ'(అతడికి తామరపుష్పమువంటి రెండు నేత్రములుగలవు) ఇత్యాదివాక్యములచే చెప్పబడినది. ఆ దివ్యమంగళవిగ్రహము**



**వివేశవైష్ణవం తేజః సశరీరః సహానుగః॥"(395)**
**శ్రీమద్వైష్ణవపురాణే**
**" సమస్తాశ్శక్తయశ్చైతా నృప యత్ర ప్రతిష్ఠితాః।**
**తద్విశ్వరూపవైరూప్యం రూపమన్యద్ధరేర్మహత్॥"**

---

పరమాత్మయే; ఇతడు ఎప్పుడును ఉండువాడు ఇతనికి ఆదిమధ్యాంతములు లేవు, మహిమాన్వితులైన బ్రహ్మేంద్రాదులకంటె చాల మీదివాడు, ప్రకృతి మండలమున కావలనున్న అప్రాకృతమైన వైకుంఠలోకమందుండువాడు, శంకచక్రగదాద్యాయుధములను గలవాడై జగత్తును రక్షించువాడు ఇతడే. ఇతని వక్షమందే శ్రీవత్సమను పుట్టుమచ్చయున్నది తనను వదలియుండలేని లక్ష్మీదేవిని ఇతడు పత్నిగా గలవాడు. ఇతనిని జయించుట ఎవరికిని సాధ్యము గాదు, ఇతడు శాశ్వతుడు ఇతడు స్థిరమైనవాడు' 'పలువిధములైన బాణములను కోదండమను వింటిని ఎల్లప్పుడును ధరించియుండు పొడవైన విగ్రహముగల వాడు. పురుషుని ఆకారములను ధరించియుండు ఇతడిని

---

**మన మాంసచక్షువులకు కనబడదు. విశుద్ధమైనమనస్సుచేతనే అది తెలుసుకొనుట సాధ్యమనియు అచ్చట చెప్పబడినది. అటువంటి అతీంద్రియరూపము పరమాత్మకే ఉండునని ' చక్షుషా గృహ్యతే నాऽపి వాచా'(అతడి రూపము కంటికి అందనిది, వాక్కుచేతనుకూడ వర్ణింపలేనిది), 'మనసా తు విశుద్ధేన' (శుద్దమైన మనస్సుచే మాత్రమే దానిని గ్రహించుట సాధ్యము) ఇత్యాది ఇతరవాక్యములనుండి స్పష్టమగుచున్నందున ఇచ్చట ప్రతిపాదింపబడువాడు పరమాత్మగనే ఉండవలెను. ఇదియే ఇచ్చట ఉపపాదింపబడు విషయము.**

**తప్తకార్తస్వరగిరివరప్రభః- పుటముపెట్టబడిన శ్రేష్టమైన బంగారు పర్వతముయొక్క ప్రభవంటి ప్రభగలవాడు. ఇది 'హిరణ్మయః' అను పదమునకర్థము. ఇచ్చట 'హిరణ్మయః'(సువర్ణమయమైన)అని ఔజ్జ్వల్యమును సూచించుటకుమాత్రము ప్రయోగింపబడినది.**

**గంభీరాంభస్సముద్భూత- ఇది యథా కప్యాసం పుణ్డరీకమేవమక్షిణీ' అను శ్రుతివాక్యమునకు అర్థమును వివరించునది. ఈ శ్రుతివాక్యమునకు మూడుఅర్థములు వ్యాఖ్యాతలచే ఉపపన్నమైన అర్థములుగా చెప్పబడుచున్నవి. అవి- (1) కే-**

మూర్తం బ్రహ్మ మహాభాగ సర్వబ్రహ్మమయో హరిః।
నిత్యైవైషా జగన్మాతా విష్ణోః శ్రీరనపాయినీ॥"
" యథాసర్వగతో విష్ణుస్తథైవేయం ద్విజోత్తమ!"
" విష్ణోరేవానురూపాం వై కరోత్యేషాత్మనస్తనుమ్"
" ఏకాన్తినస్సదా బ్రహ్మధ్యాయినో యోగినో హి యే।
తేషాం తత్పరమం స్థానం యద్వై పశ్యన్తి సూరయః॥"
" కలా ముహూర్తాదిమయశ్చ కాలో।
న యద్విభూతేః పరిణామహేతుః॥"

**మహాభారతే చ,**

---

అనుసరించియే అన్నికల్యాణగుణములునుండును. ఇతడు తన శరీరముతో, తన అనుచరులతోను విష్ణుసంబంధమైన తేజస్సుతోనుండును' అని ఇతడిని గురించి చెప్పబడియున్నది.

శ్రీవిష్ణుపురాణమందును- 'ఈ శక్తులన్నియు ఎచ్చట ప్రతిష్ఠితములై యున్నవో, ఆ భగవద్రూపము విలక్షణమైనసన్నివేశముతోకూడినది. అది వేరుద్రవ్యమే. అది అపరిమితమైనది', హరియను విష్ణువు విగ్రహముతోకూడిన బ్రహ్మమే, సకలజీవులును అతడికి శేషభూతములే. జగత్తుకంతకును తల్లిగానుండు నిత్యమైన ఈ లక్ష్మి ఆ విష్ణువును విడచి ఎప్పుడును దూరముగా నుండనిది, విష్ణువు ఎట్లు అంతటను వ్యాపించియున్నాడో అట్లే ఈమెయు అంతటను వ్యాపించియున్నది. విష్ణు దేవతగా అవతరించినచో ఈమెయు దేవతల దేహమును ధరించును. విష్ణువు ధరించు రూపములకు అనురూప మైన రూపమునే ఈమె ఎప్పుడును తనరూపముగా చేసికొనును.' 'విష్ణువునకు పరమమైన స్థానమొకటియున్నది; ఎల్లప్పుడును బ్రహ్మమునే ధ్యానించుచు

---

**జలములందు, అప్యాస్తే-నిలబడియుండిన, కే అప్యాస్తే ఇతి కప్యాసమ్। ఇచ్చట 'అప్యాస్తే అన్నదానిలోని అ లోపించుటచే కాప్యాసమ్ అను రూపముకాక కప్యాసమ్ అను రూపము వచ్చినది. జలములనుండి తీయబడిన తామరపుష్పముకంటె జలములలోనుండు పుష్పమునకు శోభఅధికముగనుక అట్లు ఇచ్చట వర్ణింపబడినది.**



"దివ్యం స్థానమజరం చాప్రమేయం,
దుర్విజ్ఞేయంచాగమైర్గమ్యమాద్యమ్।
గచ్ఛ ప్రభో రక్ష చాస్మాన్ ప్రపన్నాన్‌కల్పే కల్పే జాయమానఃస్వమూర్త్యా॥"
"కాలస్సపచ్యతే తత్ర న కాలస్తత్ర వై ప్రభుః।" ఇతి। పరస్య బ్రహ్మణో రూపవత్త్వం సూత్రకారశ్చ వదతి "అన్తస్తద్ధర్మోపదేశాత్" ఇతి। యే ఉ_సావాదిత్యమణ్డలాన్తర్వర్తీ తప్తకార్తస్వరగిరివరప్రభః సహస్రాంశుః శతసహస్రకిరణో గంభీరాంభఃసముద్భూతసుమృష్టనాల రవికర వికసిత పుణ్డరీకదలామలాయతేక్షణః సుభ్రూలలాటః సునాసః, సుస్మితాధర

---

ఏకాన్తులుగను, యోగులుగను ఉండువారు ఆ పరమమైన స్థానమందు ఉందురు. అ స్థానమును సూరులను నిత్యులు ఎల్లప్పుడును దర్శించుకొను చుందురు. ఆ స్థానము నిత్యమైనది. కలా, ముహూర్తము మొదలైన కాలభేదములు ఆ విభూతికి ఎట్టి పరిణామములను కల్పించశక్తి లేనివి.

మహాభారతమందును- విష్ణువుయొక్క స్థానమైన వైకుంఠమనునది ఒక దివ్యమైనస్థానము. దానికి నాశము లేదు. అది అంతులేని గొప్పతనము గలది. అది మన ఇంద్రియములచే తెలుసుకొన సాధ్యముగానిది. శాస్త్రముల చేతనే దానిని తెలుసుకొనసాధ్యము. అది అనాది. హే ప్రభో!ఆ లోకమునకు మీరు వెళ్ళవచ్చు కాని ప్రతికల్పమందును మీరు మీయొక్క దివ్యమూర్తితో అవతరించి మీకు దాసులమైయుండు మముమలను కాపాడవలెను.' అచ్చట కాలమునకు ఎట్టి శక్తియు లేదు. ఇచ్చట వస్తువులు ఆ కాలముచే మార్పు

---

**(2) కమ్- జలమును పిబతి - త్రాగుచున్న అని కపిః-అనగా తామర కాడ అని చెప్పబడినది. కపౌ-ఆకాడయందు ఆస్తే- ఉన్నటువంటి, అని కప్యాసమ్। కాడనుండి కొయ్యబడిన తామరపుష్పముకంటెను కాడతోనున్న తామరపుష్పమునకు శోభఅధికము గనుక ఈ వర్ణనము. (3) కమ్- జలమును పిబతి- ఆకర్షించుచున్నవాడు అని కపిః- సూర్యుడు, కపినా- సూర్యునిచే ఆస్యతే- వికసింపచేయబడుచున్న, అని కప్యాసం। సూర్యకిరణములచే వికసించు తామరపుష్పమునకు, మరియొకవిధముగా వికసించిన తామరపుష్పముకంటె శోభ అధికము గనుక ఈ వర్ణనము. ఈ మూడు అర్థములను శ్రీభాష్యకారులు 'గంభీరాంభస్సముద్భూత (లోతైన జలములో పుట్టినట్టి**

**విద్రుమః సురుచిరకోమలగణ్డః కంబుగ్రీవః సమున్నతాంసవిలంబి చారు రూపదివ్యకర్ణకిసలయః పీనవృత్తాయతభుజః**

---

చెందును కాని అచ్చట దానికి మార్చుట సాధ్యము గాదు.'

పరబ్రహ్మమునకు రూపమున్నది అనునది సూత్రకారులును 'అన్తస్తద్ధర్మోపదేశాత్' అను సూత్రముచే తెలియచేసిరి. ఆ సూత్రముయొక్క తాత్పర్యము- సూర్యమండలమందు వర్తించుచున్నట్టు కనబడు పురుషశ్రేష్ఠుడు సాక్షాత్ పరమాత్మగను పరబ్రహ్మముగనుఉండు నారాయణుడే, ఎందుకనగా- అతని ధర్మములుగదా వాటిని చెప్పుఉపనిషత్తులో నిర్దేశింపబడియున్నవి? ఆ ఉపనిషత్తులో చెప్పబడియున్నదానినుండి ఆ పరమపురుషుడు

---

'సుమృష్టనాళ(దృఢమైన కాడతోనున్న), 'రవికరవికసిత'(సూర్యకిరణములచే వికసింపచేయబడిన) అని మూడు విశేషణములచే వివరించిరి. 'పుణ్డరీక' అను శబ్దము తెల్లతామరపుష్పమునే చెప్పును. కాని ఆ అర్థము ఇచ్చట ఉపపన్నము కాదుగనుక, ఇచ్చట ఆ శబ్దము ఎరత్రామరపుష్పమునే చెప్పుచున్నదని నిర్వాహము.

'లావణ్యమ్' అను పదము శోభను, 'సౌందర్య' అనునది అవయవశోభను చెప్పును.

తస్యైతే గుణాః-ఈ ఉపనిషత్తులోని వాక్యములలో సర్వలోకేశ్వరత్వాదులు చెప్పబడియుండుట సత్యమే; దానిచే ఇచ్చట ప్రతిపాదింపబడువాడు పరమాత్మయేనని ఎట్లు సిద్ధించును?' అని ఒక శంక కలుగవచ్చును. దానికి పరిహారముగా "తస్యైతే గుణాః'(ఇవన్నియు అతడిగుణములుగదా!) అని ఇచట చెప్పబడినది. **(401)**

ప్రాజ్ఞః- దీనికి విపశ్చిత్'అనునది అర్థముగనుక, విపశ్చిత్అని వేరొకచోట వ్యక్తముగా చెప్పబడునది బ్రహ్మమే (బ్రహ్మణా సహ విపశ్చితా' అనుట గమనీయము) ఇచ్చటను ప్రతిపాదింపబడుచున్నది. అట్లే 'సర్వాన్తరః' అను శబ్దములోకూడ 'అన్యోన్తర ఆత్మా ఆనందమయః" అనుదానిని గమనించవలెను.

లోకకామేశోపదేశాత్- దీనికి లోకకామేశత్వోపదేశాత్ అనుదాని ఉద్దేశ్యము తచ్చేతనానామ్- కొన్ని కోశములలో 'తచ్చేతసామ్' అను పాఠాంతరమొకటి కనబడును ఆ పాఠమందు అర్థము ఏమియో వివరింపబడలేదు.

స్వరూపతయా నిర్దేశాత్- దీనికి 'స్వరూపముగా నిర్దేశింపబడినందున' అని అర్థము తోచగలదు. అది జ్ఞానాదులవిషయములో విరుద్ధము గనుక, 'స్వరూపనిరూపక



**చారుతరాతితామ్రకర- తలానురక్తాంగులీభిరలంకృతస్తనుమధ్యో విశాలవక్షస్థలః సమవిభక్త సర్వాంగో నిర్దేవ్యదివ్యరూపసంహననః స్నిగ్ధవర్ణః ప్రబుద్ధపుణ్డరీకచారు చరణయుగళః స్వానురూప**

---

శ్రేష్ఠమైనబంగారు కొండవంటి ప్రభతోకూడినవాడనియు, కోటిసూర్యుల కిరణములవలె అనేకకిరణములుగలవాడనియు, లోతైననీళ్ళలో పుట్టిన దృఢమైన కాడతోనున్న, సూర్యకిరణములచే వికసింపచేయబడిన తామర పుష్పదళములవంటి అమలమైన(ఎట్టి దోషములేని) విశాలమైన నేత్రములు గలవాడనియు, అందమైన కనుబొమలు, నుదురు, నాసికలను గలవాడని, చక్కని మందస్మితముతోకూడిన పగడమువంటి పెదవులుగలవాడని

---

ధర్మతయా నిర్దేశాత్ అని అర్థము చెప్పవలెను.

హిరణ్మయః- ఇది శ్రుతిలో కనబడు శబ్దము. దీనికి 'హిరణ్యముచే చేయబడిన"అని అర్థము కాదు. 'హిరణ్యము వలె జ్వలించుచు'అనియే అర్థము. మొదటలో చెప్పబడిన అర్థము విరుద్ధముగనుక, అది గ్రహించబడలేదు**(403)**

యథాభూతవాది- ఇచ్చట చెప్పబడు న్యాయము ఇదియే- ఏదేది ప్రామాణికమో, అదంతయు అంగీకరింపదగినది. జ్ఞానాది కల్యాణగుణములు ప్రామాణికములు, అట్లే రూపమును ప్రామాణికమే. ఇట్లు వీటిలో ఒకటిమాత్రము అంగీకరించి మరొకదానిని అంగీకరించకపోవుట న్యాయవిరుద్ధము'అనియే.

తథాస్యేశానా- వాక్యకారులును , భాష్యకారులును అగు ద్రమిడాచార్యులును రూపమును సమర్థించిరి. వారిచే చెప్పబడిన న్యాయము పత్నీపరిజనాదులలోకూడ అన్వయించును గనుక, అవన్నియు, వారందరును తమభావములోస్వీకరించబడిన వారనియే ఇచ్చట చెప్పబడుచున్నది. **(424)**

ఏతదుక్తం భవతి-వెనక "యథా జ్ఞానాది" అని ఆరంభించు వాక్యముచే ఉపపాదింపబడు విషయమే తిరిగి ఇచ్చట చెప్పబడుచున్నది. వెనుక కల్యాణగుణములు ఎట్లు ప్రామాణికములో, అట్లే రూపమును ప్రామాణికముగనుక, ఇదికూడ అంగీకరింపబడవలెనని చెప్పబడినది. ఈ వాక్యము కల్యాణగుణములను ప్రామాణికములని అంగీకరించనివారికొరకే. ఇందు చెప్పబడు విషయము- "మీరు భగవత్స్వరూపమునంగీకరించి, కల్యాణగుణముల నంగీకరించకుండుట సరికాదు.ఎందుకనగా- స్వరూపము వలెనే, గుణములును ప్రామాణికములే' అనియే.

**పీతాంబరధరోఽమలకిరీటకుణ్డలహారకౌస్తుభ కేయూరకటక నూపురోదరబంధనాద్యపరిమితాశ్యర్యానన్తదివ్యభూషణః శంఖచక్ర గదాసిశార్ఙ్గ శ్రీవత్సవనమాలాలంకృతో ఽనవధికాతిశయసౌందర్యా హృతా శేషమనోదృష్టివృత్తి ర్లావణ్యా మృతపూరితాశేష చరాచరభూత జాతో ఽత్యద్భుతా చిన్త్యనిత్యయౌవనః పుష్పహాససుకుమారః పుణ్యగంధ వాసితానన్తదిగన్తరాళ త్రైలోక్యాక్రమణప్రవృత్తగంభీరభావః కరుణాను రాగ మధురలోచనావలోకితాశ్రితవర్గఃపురుషవరోదరీదృశ్యతే। సచ**

కోమలమైన బుగ్గలుగలవాడనియు, శంఖమువంటి మెడగలవాడనియు ఉన్నతమైన భుజములు, చక్కని దివ్యమైన చెవులు, ఎర్రని అరచేతులతో చేరియున్నవ్రేళ్ళచే అలంకరింపబడినవాడనియు, సన్నని నడుమును, విశాలమైన వక్షస్థలముతో సమముగా విభజించబడిన సర్వాంగములతో వర్ణించుటకు అలవికాని దివ్యరూపముతో ప్రియమైన తిరుమేనివర్ణముతో వికసించుచున్న తామరపుష్పమువంటి అందమైన శ్రీపాదయుగళముతో, తనకు అనురూపమైన పీతాంబరమును ధరించియున్నవాడనియు, నిర్మలమైన కిరీటము, కుండలములు, హారములు కౌస్తుభము, కేయూరము, కటకము, నూపురము ఉదరబంధము వంటి అనేకాసంఖ్యేయ ఆశ్చర్యకరములైన అనన్త దివ్యభూషణాలంకృతుడనియు, శంఖచక్రగదాసిశక్తిశార్ఙ్గాది దివ్యాయుధ ములను, శ్రీవత్స,వనమాలాదులను ధరించినవాడనియు, అపరిమితమైన సౌందర్యముచే సకలజగత్తుల మనస్సును దృష్టిని ఆకర్షించియున్నాడనియు, తనలావణ్యమను అమృతముచే సకలచరాచరములను నింపుకొని అత్యాశ్చర్యకరమై మనస్సుచేకూడ తలంచలేని నిత్యయౌవనుడనియు పుష్పహాససుకుమారుడనియు పుణ్యగంధములవాసనలచే సకలదిక్ప్రదేశ ములను సువాసితముచేయుచు మూడులోకములను తన గాంభీర్యముచే ఆక్రమించి తన ఆశ్రితులనందరను కరుణతో, ప్రీతిచేతను మధురమైన తన

**స్వరూపమును ప్రామాణికముగా అంగీకరించినివారును ఉందురు. వారికి వేదాః ప్రమాణం చేత్" అని ఆరంభమగు తరువాతి గ్రంథముచే సమాధానము చెప్పబడుచున్నది.**



**నిఖిలజగదుదయవిభవలయ లీలో నిరస్తసమస్తహేయః సమస్తకల్యాణగుణనిధిః స్వేతరసమస్తవస్తు విలక్షణః పరమాత్మా పరంబ్రహ్మ నారాయణ ఇత్యవగమ్యతే। 'తద్ధర్మోపదేశాత్'- "స ఏష సర్వేషాంలోకానామీష్టే సర్వేషాం కామానాం" ," స ఏషసర్వేభ్యః పాప్మభ్య ఉదితః", ఇత్యాదిదర్శనాత్। తస్యైతే గుణాః "సర్వస్య వశీ సర్వస్యేశానః, అపహతపాప్మా విజరః" ఇత్యాది "సత్య సంకల్పః"ఇత్యన్తమ్, "విశ్వతః పరమం నిత్యం విశ్వం నారాయణం హరిమ్", "పతిం విశ్వస్యాత్మేశ్వరః" ఇత్యాదివాక్యప్రతిపాదితాః వాక్యకార శ్చైతత్సర్వమాహ- "హిరణ్మయః**

కటాక్షముచే అనుగ్రహించుచు ప్రకాశించుచున్నాడనియు బాగుగ వివరించ బడుచున్నది. అతడు సకలజగత్తుయొక్క సృష్టిస్థితిసంహారములను తన లీలగా చేయుచున్నాడు. అతనివద్ద ఎట్టి హేయగుణములును లేవు, సకలకల్యాణ గుణములకును అతడు స్థానము.తనకంటె ఇతరవస్తువులన్నిటికంటెను అతి మాత్రవిలక్షణుడు. ఇట్టి శ్రీమన్నారాయణుడే ఆ ఉపనిషద్వాక్యముచే చెప్ప బడుచున్నాడని ఎట్లు నిశ్చయించబడినదనగా-ఆ ఉపనిషత్తులో అట్టి నారాయణునికి అసాధారణధర్మములే నిర్దేశింపబడినవిగదా! 'అతడు సర్వలోకప్రభువు; అందరి ఇష్టములను తీర్చువాడతడే; అతడికి ఎట్టి కర్మబంధమును అంటదు; అనియే అచ్చట కనబడు నిర్దేశము. ఇట్టినిర్దేశము 'సమస్తమును తనవశములోనుంచుకొనువాడు; అన్నిటికిని శేషి; కర్మస్పర్శము లేనివాడు; జరామరణాదులు అతడికి లేవు' అని ఆరంభించి 'అతడు సత్యసంకల్పుడు' అని పూర్తియగు వాక్యములచే 'ఈలోకములోనున్న సమస్తచేతనములకంటెను ఉన్నతుడు; అతడు నిత్యుడు; అతడే అన్నిటికి

**ఔత్పత్తికః- ఉత్పత్తిచే కలుగునది. అనగా, "స్వాభావికమ్" అని చెప్పబడినది. (405)**

**నను చ- శబ్దములు స్వభావముచేతనే అర్థమును బోధించువైనచో ఆ బోధన ఎందుచే వాటికున్న్ని పరస్పరసంబంధజ్ఞానము నపేక్షించియున్నది? అట్లు అది అపేక్షించుటచే శబ్దములు స్వభావముచేతనే అర్థమును తెలుసుకొనుచున్నవి అని చెప్పుట అయుక్తమని తెలియుటలేదా? అది సంకేతముచేతనే కలుగుచున్నదని**

పురుషో దృశ్యత ఇతిప్రాజ్ఞః సర్వాన్తరః స్యాల్లోకకామేశోపదేశాత్ తథోదయాత్పాప్మనామ్’ ఇత్యాదినా। తస్య చ రూపస్యానిత్యతాని వాక్యకారేణైవ ప్రతిషిద్ధమ్- ‘స్యాత్తద్రూపం కృతక మనుగ్రహార్థం తచ్చేతనానామైశ్వర్యాత్’ఇతి। (ఉపాసితారనుగ్రహార్థః పరమపురుషస్య రూపసంగ్రహ ఇతి)పూర్వపక్షం కృత్వా, “రూపం వాతీంద్రియమన్తః కరణప్రత్యక్షం తన్నిర్దేశాత్” ఇతి సిద్ధాన్తితమ్। యథా జ్ఞానాదయః పరస్య

---

అంతరాత్మ; అతడే నారాయణుడు; హరి; ఈ విశ్వమంతటికి అగడే శేషి; అతనికంటె వేరొక ఈశ్వరుడు లేడు; అను వాక్యములచేతను, ఆ నారాయణుడను పరమాత్మకే అట్టిగుణములుండునని వేరు శ్రుతివాక్యములనుండి తెలియును. వాక్యకారులును ఈ అర్థమునే క్రిందివాక్యముచే ప్రకటించిరి- ‘స్వర్ణమయుడైన పురుషుడు కనబడుచున్నాడని చెప్పు ఉపనిషద్వాక్యముచే ‘ప్రాజ్ఞునిగను, సమస్తమునకంతరాత్మగను నుండు పరమాత్మయే సూచింపబడుచున్నాడు, ఎందుకనగా- ‘అతడు సకలలోకేశుడు, సకలకర్మలకును ఈశ్వరుడు, ఏ కర్మయు అతనిని స్పృశించనేరదు’అని అచట ఉపదేశింపబడియున్నది గదా!(401)

భగవానుని ఈ రూపము ఒకవేళఅనిత్యమా? అను శంకయు, ఆ వాక్యకారులచేతనే పరిహరింపబడినది. ‘ఒకవేళ ఈశ్వరుడు తన ఐశ్వర్యమును ఈ రూపమును ఆశ్రితుల అనుగ్రహమునుద్దేశించి చేసియున్నాడా?అను వాక్యముచేఈ రూపము ఉపాసించువానిని అనుగ్రహించుటకు పరమ పురుషునిచే ఒకసారి స్వీకరింపబడినరూపముగాఉండునేమోనని శంకించి, వాక్యకారులు ‘ఆరూపము ఇంద్రియములచే గ్రహింపరానిది, అది శుద్ధమైన అంతఃకరణము మాత్రము చేతనే గ్రహింపదగినరూపము, ఎందుకనగా-

---

చెప్పవలెనుగదా! ఇదియే ఇచ్చట ఆక్షేపింపబడుచున్నది.

ధూమాది- కొండపై పొగకనబడుటచే అచ్చట అగ్నియున్నదని తెలియుటకు, పొగకు, అగ్నికి ఉన్నసంబంధజ్ఞానము తప్పక కావలెనుగదా! అట్లే ఇచ్చటను. ఇచ్చట మరియొక దృష్టాంతముకూడ చెప్పవచ్చు. ఇంద్రియములకు పదార్థములను తెలుపు



బ్రహ్మణః స్వరూపతయా నిర్దేశాత్ స్వరూపభూతా గుణాస్తథేదమపి రూపం శ్రుత్యా స్వరూపతయా నిర్దేశాత్ స్వరూపభూత మేవ। భాష్యకారేణైతద్వ్యాఖ్యాతమ్-“న వా మాయామాత్రం అంజసైవ విశ్వసృజో రూపమ్; తత్తు న చక్షుషా గ్రాహ్యం, మనసా త్వకలుషేణ సాధనాన్తరవతా గృహ్యతే ‘న చక్షుషాగృహ్యతే నాపి వాఽచా మనసా తు విశుద్ధేన ఇతి శ్రుతేః। న హ్యరూపాయా దేవతాయా రూపముపదిశ్యతే

---

అట్టి నిర్దేశమే అచ్చట చేయబడుచున్నది’ అను వాక్యముచే ఆ శంకను పరిహరించిరి. దీని భావమేమనగా- జ్ఞానాదులు పరబ్రహ్మముయొక్కస్వరూపనిరూపక ధర్మములని నిర్దేశింపబడినవి అను కారణముతో వాటిని స్వరూపభూత గుణములుగను,(ఆ కారణముచే నిత్యములుగను)మనము ఎట్లు గ్రహించుచున్నామో; అట్లే ఈ రూపమును శ్రుతిలో పరబ్రహ్మముయొక్క స్వరూపనిరూపకధర్మముగాచెప్పబడినందున దీనినికూడ దీనినికూడ ఆ పరబ్రహ్మస్వరూపమువలె నిత్యమనియే మనము గ్రహించవలెను’ అనియే (ద్రమిడాచార్యులైన)భాష్యకారులచేతను ఇది ఇట్లే వ్యాఖ్యానింపబడినది. ‘జగత్ స్రష్టయొక్కఈ రూపము ఇంద్రజాలవస్తువులవలె మాయాసృష్టముకాదు, అది ఈ మాంసచక్షువుచే చూడబడలేనిది. వేరుసాధనములతో శుద్ధమైన మనస్సుచే మాత్రమే గ్రహింపబడతగినది. ‘న చక్షుషా గృహ్యతే నాఽపి వాచా’(అది కంటికి అందనిది, వాక్కుకును అందనిదే,) ‘‘మనసా తు విశుద్ధేన’’(విశుద్ధమైన

---

శక్తి సహజమైనను, అవి కాంతి మొదలైనవాటిని అపేక్షించును గదా! అట్లే ఇచ్చట సంబంధజ్ఞానము ఉపకరించుచున్నది. (407)

ఏవం తర్హి- ఇట్లు శబ్దముకూడ సంబంధగ్రహణమును అపేక్షించుపక్షమున, శబ్దము అర్థమును చెప్పునప్పుడెల్లప్పుడును అనుమానముద్వారానే అర్థము కలుగుచున్నదని వచ్చునుగదా! అది సరియైనదా? దీనికి సమాధానము- ఈరెండింటిచేతను కోరబడు సంబంధజ్ఞానములువేరైనవే. అనుమానమందు జన్యజనకసంబంధమనియు, శబ్దమందు బోధ్య బోధకసంబంధమనియు వాటికి పరస్పరము భేదము చెప్పబడును.

ఏవంగృహీత- ఇట్లు అన్ని శబ్దములకును బోధకత్వశక్తి స్వాభావికమును

**యథా భూతవాది హి శాస్త్రమ్; 'మాహారజతం వాసః, ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్' ఇతి ప్రకరణాన్తరనిర్దేశాశ్చ సాక్షిణః' ఇత్యాదినా। "హిరణ్మయ ఇతి- రూపసామాన్యాచ్చంద్రముఖవత్"ఇతి చ వాక్యమ్। తచ్చ వ్యాఖ్యాతమ్- "న మయడత్ర వికారమాదాయ ప్రయుజ్యతే అనారభ్యత్వాదాత్మనః"ఇతి। యథా జ్ఞానాది కల్యాణగుణానన్త్యనిర్దేశాత్ అపరిమితకల్యాణగుణవిశిష్టం పరం బ్రహ్మేత్యవగమ్యతే, ఏవమాదిత్య వర్ణం పురుషమిత్యాదినిర్దేశాత్ స్వాభిమతస్వానురూపకల్యాణతమరూపః పరబ్రహ్మభూతఃపురుషోత్తమో నారాయణ ఇతి జ్ఞాయతే।**

---

మనసు చేతనే గ్రహింపబడునది)అని శ్రుతులును చెప్పును. రూపములేని దేవతకు రూపముండునని శ్రుతి ఎప్పుడును ఉపదేశించదు. ఎందుకనగా- శ్రుతి వస్తువులను యథాతథముగనే ఉపదేశించునుగదా! ''మాహా రజతం వాసః'' (అతడి వస్త్రము మహారజతవర్ణము గలది), ''ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్'' (ప్రకృతిమండలమునకు ఆవలనున్న ఒక స్థానవిశేషమందు సూర్యునివర్ణము వంటి వర్ణముగలవానిగ అతడు ప్రకాశించుచున్నాడు.)అని వేరుప్రకరణములలో శ్రుతినిర్దేశములు దీనికి సాక్షులు. అంతేకాక, ''హిరణ్మయ ఇతి రూపసామాన్యా చ్చంద్రముఖవత్''(హిరణ్మయ అను శబ్దమునకు స్వర్ణముతో చేయబడిన' అని అర్థము కాదు. 'స్వర్ణమువలె ఉజ్జ్వలమైయుండు' అని మాత్రమే అర్థము. రూపము సమానము అనుటలోమాత్రమే దృష్టి.. చంద్రముఖము అనుచోటవలె) అనియు వాక్యకారులవాక్యము. దీనిని వ్యాఖ్యానించునపుడు ద్రమిడాచార్యులు వ్యాఖ్యానించునపుడు ఈ క్రిందివిధముగా చెప్పుచున్నారు-'హిరణ్మయ అను శబ్దమందు కనబడు- మయట్'అను ప్రత్యయము, వికారార్థమును

---

**నున్నచో లౌకికశబ్దరాశులనియు, వైదికశబ్దరాశులనియు వచ్చు విభాగము ఎట్లు కలుగు నన్నచో, అది కలుగువిధమును వివరించుచున్నారు. (408)**

**ఏతదేవ- వేదశబ్దరాశులు ఉచ్చారణము పూర్వజ్ఞాపకముతో కలుగుచున్నవని యున్నను, రెండు శబ్దరాశులును పురుషాధీనములుగానుండుటచే, వేదమునకు మాత్రము ఏవిధముగ అపౌరుషేయత్వము చెప్పవచ్చుననగా- వేదశబ్దరాశులు**



**తథా "అస్యేశానా జగతో విష్ణుపత్నీ", "హ్రీశ్చ తే లక్ష్మీశ్చ పత్న్యౌ", "సదా పశ్యన్తి సూరయః", "తమసః పరస్తాత్", "క్షయన్తమస్య రజసః పరాకే" ఇత్యాదినా పత్నీపరిజనస్థానాదీనాం నిర్దేశాదేవ తథైవ సన్తీత్యవగమ్యతే। యథాఽహ భాష్యకారః "యథాభూతవాది హి శాస్త్రమ్" ఇతి। ఏతదుక్తం భవతి యథా 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ'ఇతి నిర్దేశాత్ పరమాత్మస్వరూపం సమస్తహేయప్రత్యనీకానవధికానందైకతానతయా అపరిచ్ఛేద్యతయా చ సకలేతరవిలక్షణ మవగమ్యతే, యథా చ 'యస్సర్వజ్ఞ**

---

(దానిచే చేయబడిన అని అర్థమును)చెప్పుటలేదు. ఎందుకనగా, విగ్రహముతోనున్న ఆత్మ అట్లు చేయలేనిదిగనుకనా? జ్ఞానాది కల్యాణగుణానన్త్యమును చెప్పు శ్రుతివాక్యబలముచే పరబ్రహ్మమును కల్యాణగుణములతోనున్నవాడని మనమెట్లు తెలుసుకొనుచున్నామో, అట్లే 'ఆదిత్యవర్ణమ్' ఇత్యాదిశ్రుతి నిర్దేశబలముచే పరబ్రహ్మమై, పురుషోత్తముడైయున్న నారాయణుడు తనకు అభిమతమై, అనురూపమైయున్న ఒకరూపముతోనుండునని తెలియవలెను.

తథాస్యేశానా ...-''అస్యేశానా జగతో విష్ణుపత్నీ'' విష్ణువునకు పత్ని, ఈ జగత్తుకంతటికిని ఈశ్వరి), ''హ్రీశ్చ తే లక్ష్మీశ్చ పత్న్యౌ''(భూమిదేవియు, లక్ష్మీదేవియు నీకు పత్నులు) ''సదా పశ్యన్తి సూరయః''(నిత్యసూరులు ఎల్లప్పుడును దర్శించుచుందురు) ''తమసః పరస్తాత్''(ప్రకృతిమండలమునకు ఆవల అతడి స్థానమున్నది), ''క్షయన్తమస్య రజసః పరాకే''(ఈ ప్రకృతిమండల మునకు మీదనున్నది అతడి స్థానము) ఇత్యాదిశ్రుతివాక్యములచే నిర్దేశింపబడి భగవానునికి

---

**పురుషాధీనములుగనుండుటలో పురుషబుద్ధిమూలములుకానందున వాటికి అపౌరుషేయత్వము చెప్పబడుచున్నదని ఇచ్చట వివరింపబడుచున్నది.**

**నిత్యత్వమ్- ఈ నిత్యత్వము పదములు నిత్యములుగనుండుటయను అక్షరములు నిత్యములుగ నుండుటను చెప్పులకాదు. పదనిత్యత్వమనగా- వర్ణనిత్యత్వము అపౌరుషేయమగుటకు ప్రయోజకమని చెప్పుపక్షమున, మనుష్యులచే వ్రాయబడిన గ్రంథములును అపౌరుషేయములగును. కనుక, అనాదికాలముగా ఒక**

**స్సర్వవిత్, 'పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ', 'తదేవ భాన్తమనుభాతిసర్వం తస్య భాసా సర్వమిదంవిభాతి" ఇత్యాది నిర్దేశాత్ రూపపరిజనస్థానాదయశ్చ సకలేతరవిలక్షణాః స్వాసాధారణా అనిర్దేశ్యస్వరూపస్వభావా ఇతి।**

**వేదాః ప్రమాణం చేద్విధ్యర్థవాదమంత్రగతం సర్వమపూర్వ మవిరుద్ధమర్థజాతం యథావస్థితమేవ బోధయన్తి। ప్రామాణ్యాంచ**

---

పత్నులు, పరిజనములు ఒక స్థానవిశేషము ఉన్నవని మనము తెలుసుకొనవలెను. "యథా భూతవాది హి శాస్త్రమ్"(ఉన్నదున్నట్లుగనే శాస్త్రము చెప్పునుగదా!) అని భాష్యకారులు చెప్పిరి. కనుక, మనకి తెలియవలసినది ఇదియే- 'పరమాత్మస్వరూపము సకలహేయ సంబంధములు లేనిది, అంతు లేని ఆనందమునకు స్థానమనియు, ఎట్టిపరిమితులు లేనిదనియు సకలేతర వస్తువిలక్షణమనియు, మనమెట్లు 'సత్యంజ్ఞానమనన్తం బ్రహ్మ' అను శ్రుతి నిర్దేశముచే తెలుసుకొనుచున్నామో, ఆ బ్రహ్మముయొక్క గుణములన్నియు అపరిమితములు, అసంఖ్యేయములు, ఇతరవస్తువులలో కనబడు వాటికంటె విలక్షణము లనియు, "యస్సర్వజ్ఞః సర్వవిత్", "పరాస్యశక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియాచ";"తదేవ భాన్తమనుభాతి సర్వం తస్యభాసా సర్వమిదం విభాతి" అనియు ఇత్యాది శ్రుతినిర్దేశములనుండి మనమెట్లు

---

**ఆనుపూర్వితో ఉచ్చరింపబడుచు వచ్చుటయే అది చెప్పును. (409)**

**ఋగ్యజుస్సామాథర్వభేదభిన్నాః- ఋక్, యజుస్, సామము అథర్వణము అని వేదములు విభజింపబడియున్నవి. అందుచే అవి అనంతములని ఎట్లు చెప్పుదురు అన్నచో, ఇట్లు నాలుగు భాగములుగా అవియున్నను, ఒక్కొక్కభాగమునందును అవి అనంతములైన శాఖలున్నందున అవి అనన్తములేనని చెప్పవచ్చునుగదా!**

**వేదానామనన్తత్వాద్దురవగాహత్వాచ్చ- వేదముల అర్థములను వివరించు ఉపబృంహణములను పేరుతో కొన్నిగ్రంథములున్నవి. అట్లు వేదములు ఉపబృం హణములను అపేక్షించుచున్నచో వాటికి నిత్యత్వము ఎట్లు చెప్పగలమని ఆక్షేపమొకటి యున్నది. వేదములనంతములుగను దుర్గ్రాహ్యములుగా నుండుటచే వాటికి ఉపబృంహ ణములు అవసరమగుచున్నవి. కనుక, ఆ కారణముచే వాటికి అనిత్యత్వముచెప్పుట**



**వేదానాం "ఔత్పత్తికస్తు శబ్దస్యార్థేన సంబంధః"ఇత్యుక్తమ్। యథా అగ్నిజలాదీనామౌష్ణ్యాదిశక్తియోగః స్వాభావికః, యథా చ చక్షురాదీనాం ఇంద్రియాణాం బుద్ధివిశేషజననశక్తిః స్వాభావికీ, తథా శబ్దాస్యాపి బోధన శక్తిః స్వాభావికీ। న చ హస్తచేష్టాదివత్సంకేతమూలం శబ్దస్య బోధకత్వ మితి వక్తుం యుక్తమ్, అనాద్యనుసంధానావిచ్ఛేదేఽపిసంకేతయితృ పురుషాజ్ఞానాత్। యాని సంకేతమూలాని తాని సర్వాణి సాక్షాద్వా, పరంపరయా వా జ్ఞాయన్తే। న చ దేవదత్తాదిశబ్దవత్కల్పయితుం యుక్తమ్, తేషు చ సాక్షాద్వా పరంపరయావా సంకేతో జ్ఞాయతే। గవాదిశబ్దానాంతు**

---

తెలుసుకొనుచున్నామో, అట్లే "ఆదిత్యవర్ణం" ఇత్యాది నిర్దేశములనుండి భగవానునికి రూపము, పరిజనములు, స్థానవిశేషము మొదలైనవి యున్నవని ఇవన్నియు ఇతరవస్తువులలో కనబడు రూపాదులకంటె విలక్షణములని, ఇవన్నియు అతడికే అసాధారణమైనవనియు, వీటి స్వరూపము, స్వభావము ఎవ్విధముగను, ఇట్టివని నిర్దేశింపసాధ్యము కానివనియుతెలుసుకొనుచున్నాము.

వేదాః ప్రమాణం చేత్- (అర్థవాదములైన వేదభాగములకు స్వార్థమందు తాత్పర్యము లేదుగనుక, బ్రహ్మస్వరూపవేం అంగీకరింపతగనిదని శంకించుట యు సరిగాదు.) వేదములలో కనబడు విధిభాగములో, అర్థవాద భాగములో, మంత్రభాగములో, ఇవన్నియు, ఇతరసాధక ప్రమాణములు కాక ఇతరప్రమాణములకు విరోధించక నున్నంతవరకు వాటిచే చెప్పబడు అర్థములు ఉన్నదున్నట్లుగనే బోధించుచున్నవని చెప్పబడుచున్నది. వేదములలోనున్న శబ్దములకునువాటిచే బోధింపబడు అర్థమునకు ఉన్న సంబంధము సహజముగనే వచ్చుచున్నదని చెప్పవలెను. అగ్ని, జలము మొదలైనవాటికి వేడిగానుండుట, చల్లగానుండుట మొదలగు ధర్మములవలె కన్ను మొదలగు ఇంద్రియములకు బుద్ధివిశేషమును కలిగించు శక్తి స్వభావముచేతనే కలుగు సంకేతముచే కొన్నికొన్ని చేతిసంజ్ఞలకు కొన్ని కొన్ని అర్థములను ఏర్పరచుకొనినట్లు శబ్దశక్తి సంకేతముచే కలుగుట లేదు. ఎందుకనగా, అట్లు ఒక సంకేతమెవరిచేత చేయ్యబడుచున్నదని

అనాద్యనుసంధానావిచ్ఛేదేపి సంకేతయితృజ్ఞానాదేవబోధకత్వశక్తిః స్వాభావికీ। అతోఽగ్న్యాదీనాం దాహకత్వాదిశక్తివదింద్రియాణాం బోధకత్వ శక్తిచ్చ శబ్దస్యాఽపిబోధకత్వశక్తిరాశ్రయణీయా॥

నను చ ఇంద్రియవచ్ఛబ్దస్యాపి యది బోధకత్వం స్వాభావికమ్, సంబంధగ్రహణం బోధకత్వాయ కిమిత్యపేక్ష్యతే? లింగవదిత్యుచ్యతే। యథా జ్ఞాతసంబంధనియమం ధూమాది అగ్న్యాదివిజ్ఞానజనకం, తథా జ్ఞాతసంబంధనియమః శబ్దోఽపి అర్థవిశేషబుద్ధిజనకః। ఏవం తర్హి శబ్దోప్యర్థవిశేషస్య లింగమిత్యనుమానమేవ స్యాత్। మైవమ్, శబ్దార్థయోః

---

ఇప్పుడు ఎవరికిని తెలియదుగదా! దాని అనుసంధాన మనాదినుండి ఎట్లు భంగములేకుండ అనువదింపబడుటచే, సంకేతముచేయు పురుషుని జ్ఞానము మరవబడినదని చెప్పుట సాధ్యముకాదు. ఏయేవి సంకేతముచే కలుగుచున్నవో అవి సంబంధించినవిషయములన్నిటికంటెను ఆ సంకేతము ఎవనిచే చెయ్యబడుచున్నదని సాక్షాత్తుగనో, పరంపరగనో తెలియబడుచున్నది. (ఒకనిపేరుమీద వ్యవహరింపబడుచు)దేవదత్తుడు వంటి శబ్దములవలె వీటిలోకూడ మనమొక సంకేతమును కల్పించకూడదా! అని అడుగుటయు యుక్తముగాదు. దేవదత్తుడుమొదలగు పేరులలో సాక్షాత్తుగనో పరంపరగనో సంకేతము తెలియబడుచునేయున్నది. 'గో'(పశు వు) మొదలైన శబ్దములవిషయమున అనాదికాలముగా అనుసంధానము

---

సాధ్యముకాదనియే ఈ ఆక్షేపమునకు సమాధానము.

ఏవమితిహోస...- ఈ ప్రకరణమందు విస్తారముగా చెప్పబడిన విషయములను ఇచ్చట సంగ్రహముగా చెప్పుచున్నారు.

అనన్తమహావిభూతి- ఈ పదము నిత్యవిభూతిని చెప్పుచున్నది. అది అనన్తమైయున్నదనగా ఎట్టి నాశము లేక నిత్యమైయుండుట. తరువాత నానావిధ ఇత్యాదిపదము లీలావిభూతిని చెప్పుచున్నది.

సర్వం ఖల్విదం ....- ఇట్టివాక్యములలో బ్రహ్మమును ప్రపంచమును ఒకటియేనను విషయము చెప్పబడుచున్నది. సృష్టికి పూర్వము కారణావస్థలో (ఒకటే యుండు' అని శ్రుతిచెప్పుటచే, ఈ వాక్యములచే చెప్పబడు ఐక్యము' అవి రెండును స్వరూపముచే ఒకటి' అనుదానినే చెప్పవలెను అని అద్వైతులు చెప్పుదురు. జీవుడును



సంబంధో బోధ్యబోధకభావ ఏవ, ధూమాదీనాం తు సంబంధాన్తరమితి తస్య సంబంధస్య జ్ఞానద్వారేణ బుద్ధిజనకత్వమితి విశేషః। ఏవం గృహీత సంబంధస్య బోధకత్వ దర్శనాత్ అనాద్యనుసంధానావిచ్ఛేదేఽపి సంకేతా జ్ఞానాత్ బోధకత్వశక్తిరేవేతి నిశ్చీయతే। ఏవం బోధకానాం పద సంఘాతానాం సంసర్గవిశేషబోధకత్వేనవాక్యశబ్దాభిధేయానాముచ్చారణ క్రమో యత్ర పురుషబుద్ధిపూర్వకః, తే పౌరుషేయాః శబ్దా ఉచ్యన్తే, యత్ర తు తదుచ్చారణక్రమఃపూర్వపూర్వోచ్చారణక్రమజనిత

---

ఎట్లు భంగములేకనే అనువదింపబడుటలోను, సంకేతముచేసినవాడెవరన్నది తెలియదు. కనుక, ఆ శబ్దములలో కనబడు అర్థబోధకత్వశక్తి స్వభావసిద్ధమనియే చెప్పవలెను. కనుక నిప్పులో కనబడు దాహకశక్తివలె ఇంద్రియములలో కనబడు బుద్ధివిశేషబోధకత్వశక్తివలె, శబ్దమందు కనబడు అర్థబోధకత్వశక్తియు స్వభావసిద్ధమనియే సిద్ధించినది.

ఇట్లు ఇంద్రియములవలె శబ్దములును స్వభావముచేతనే అర్థమును చెప్పు శక్తిగలవిగనుక, అట్లు అవిఅర్థమును చెప్పుటలో వాటికి వాటిఅర్థమునకు ఉన్న ప్రత్యేకసంబంధజ్ఞానముతో ఎందుకు చేరియున్నది? అన్నచో, "లింగమందు కనబడునట్లే ఇచ్చటను' అనియే దానికి సమాధానము. అనగా- పొగను చూచినవెంటనే ఆ పొగయున్నచోట

---

బ్రహ్మమును స్వరూపముచేతఒకటని చెప్పుపక్షమున బ్రహ్మమే స్వర్గము నరకము మొదలైనవాటిని అనుభవించునదిగా ప్రసంగించును గనుక, వారికి స్వరూపైక్యము చెప్పుట అసంగతమనియు, శరీరశరీరిభావముతో బ్రహ్మమును జీవవాచిశబ్దముచే శాస్త్రములు చెప్పుచున్నవని చెప్పుటయే సంగతమగునని విశిష్టాద్వైతవాదులు నిర్వహింతురు. ఇదియే ఇచ్చట వివరింపబడుచున్నది.

సమష్టిరూప...-మహదహంకారాదులను అపేక్షించి ప్రకృతి కారణమగుటచే ప్రకృతి అనునది ఇచ్చట సమష్టి అని చెప్పబడుచున్నది.

విభజ్య...- ప్రళయకాలమందు చేతనాచేతనములన్నియు ఒకటిగా ఒక అవ్యక్తావస్థను పొందియుండును. అవి వ్యక్తావస్థనుపొందునట్లు చేయుటయే ఇచ్చట విడదీసి అనుటచే సూచింపబడుచున్నది.

**సంస్కారపూర్వకః సర్వదా అపౌరుషేయాస్తే, తే చ వేదా ఇత్యుచ్యన్తే। ఏతదేవ వేదానామపౌరుషేయత్వమ్ నిత్యత్వం చ, యత్పూర్వపూర్వోచ్చారణక్రమజనితసంస్కారేణ తమేవ క్రమవిశేషం స్మృత్వా తేనైవ క్రమేణో చ్చార్యమాణత్వమ్। తే చానుపూర్వీవిశేషేణ సంస్థితా అక్షరరాశయో వేదా ఋగ్యజుస్సామాథర్వభేదభిన్నా అనన్తశాఖా వర్తన్తే। తే చ విధ్యర్థవాద మంత్రరూపా వేదాః పరబ్రహ్మభూత నారాయణస్వరూపం తదారాధన ప్రకారం ఆరాధితాత్ఫలవిశేషం చ**

---

అగ్నియు ఉండునని తెలియుటకు  పొగకు, అగ్నికి ఉన్న సంబంధజ్ఞానము ఎట్లు అపేక్షితవెూ, అట్లే ఒక శబ్దమును వినగనే, దాని అర్థము స్ఫురించుటకు, ఆ శబ్దమునకు, దాని అర్థమునకు న్న సంబంధనియమన జ్ఞానము కావలెననియే. అప్పుడు శబ్దమునకు అర్థము తోచునపుడు కలుగు జ్ఞానము హేతువును చూచి. అనుమానించుటవలె,  అనుమానవే అగుచున్నదిగదా! అని శంకించవచ్చు. అట్లు కాదు. శబ్దమునకు అర్థమునకు ఉన్న సంబంధము ఒకవిధమైన సంబంధజ్ఞానముద్వారా బుద్ధి కలుగుచున్నది అనిమాత్రము. రెండుచోట్లనుసమానము. ఇట్లు సంబంధము తెలియగనే శబ్దములు అర్థమును బోధించుటచే ఆ బోధకత్వశక్తి స్వాభావికమని, అదిఒక సంకేతమేచే ఏర్పడలేదనియు నిశ్చయింపబడుచున్నది. సంకేతము చేయువారి జ్ఞానమున్నచో అది

---

**ఆత్మతయా ప్రవిశ్య...–జీవులకు అచేతనవస్తువులకు ఉన్న సంసర్గము అనాది గనుక, 'జీవులను భూతములలో ప్రవేశపెట్టి' అని చెప్పక "జీవులను భూతములలో ఆత్మగా ప్రవేశింపచేసి' అని చెప్పుచున్నారు. అట్లు దేహములలో ఆత్మగా ప్రవేశింప చేయుట ఇప్పుడే.**

**అన్యోన్యసంసృష్టే– పృథివ్యాదిభూతములను సృష్టించిన పిదప వాటిని ఒకదానితోనొకటి కలుపుట అను వ్యాపారమొకటియుండునుగదా! దానిని పంచీకరణమని చెప్పుదురు. అదియే ఇచ్చట సూచింపబడుచున్నది. (413)**

**చిదధిష్ఠితైః– 'చేతనులైన జీవులతో కలసియుండును' అనునదియే దీనికి**



**బోధయన్తి। పరమపురుషవత్ తత్స్వరూపతదారాధనత్త్వాద్దురవగాహత్వాచ్చ పరమపురుషనియుక్తాః పరమర్షయః కల్పేకల్పే నిఖిలజగదుపకారార్థంవేదార్థం స్మృత్వా స్మృత్వా విధ్యర్థవాదమంత్రమూలాని ధర్మశాస్త్రాణీతిహాసపురాణాని చ చక్రుః। లౌకికాశ్చ శబ్దా వేదరాశేరుద్ధృత్యైవ తత్తదర్థవిశేషనామతయా పూర్వవత్ప్రయుక్తాః పారంపర్యేణ ప్రయుజ్యన్తే। నను చ వైదికా ఏవ సర్వే వాచకాః**

---

సంకేతముచే కలుగునని చెప్పవచ్చును! అనుసంధానము అనాదికాలముగా వచ్చుటలో అట్టి  సంకేతియొక్క జ్ఞానమును కనబడలేదుగదా!

ఈవిధముగా శబ్దముల అర్థమును స్వభావముచేతనే తెలిసికొనుటచే ఎన్నో శబ్దములు ఒకటి కలసి వాక్యము అని వ్యవహరింపబడు పదసముదాయములునువాటిచే తెలుపబడు అర్థములకు పరస్పరసంబంధపురస్సరముగా ఒక జ్ఞానవిశేషమును తెలియచేయును. ఆ శబ్దములు ఒక మనుష్యుని బుద్ధిక్రమము చే చేరినవై ఆ క్రమమందు ఉచ్చరింపబడునపుడు వాటిని పౌరుషేయములు అనియు(మనుష్యునిచే ఏర్పరచబడినవి) అట్లు మనుష్యుని బుద్ధిపురస్సరముగాకాక అనాదికాలముగా ఉచ్చరింపబడుచున్నవైనచో అప్పుడు వాటిని అపౌరుషేయములనియు, దానిని తెలిసినవారు చెప్పుదురు. వేదములని చెప్పబడువన్నియు, ఇట్లు అపౌరుషేయములే. ఈ కారణముచేతనే వేదములు నిత్యములనియు చెప్పబడుచున్నవి. అనగా పూర్వపూర్వోచ్చారణచే వచ్చిన క్రమముచే కలుగు సంస్కారముతో ఆ క్రమమును తలచుకొనుచు ఆ క్రమముననే ఉచ్చరించుటయే అపౌరుషేయత్వము, అదియేం నిత్యత్వమని చెప్పబడినది. ఇట్టి

---

**అర్థము. చేతనులు ఆత్మగా దేహములలో ప్రవేశించుట భూతములు అన్యోన్యము కలియునట్లు చేసినపిదపనే గనుక, భూతముల పంచీకరణమునకు పూర్వము చేతనులు దేహములలో ఆత్మలుగా అధిష్ఠించుట అని చెప్పుట సంగతముకాదు.**

**ప్రవిశ్య...– వెనుక జీవులనుగురించి చెప్పునపుడు 'ప్రవేశ్య' (ప్రవేశింపజేసి) అనియు, ఇచ్చట 'ప్రవిశ్య' (ప్రవేశించి) అనియు చెప్పుటనుండి వెనుక చెప్పబడిన**

**శబ్దాశ్చేత్, ఛందస్యేవం భాషాయామేవమితి లక్షణాభేదః కథముపపద్యతే। ఉచ్యతే- తేషామేవ శబ్దానాం తస్యామేవానుపూర్వ్యాం వర్తమానానం తథైవ ప్రయోగః, అన్యత్ర ప్రయుజ్యమానానామన్యథేతి న కశ్చిద్దోషః॥**

**ఏవమితిహాసపురాణధర్మశాస్త్రోపబృంహితసాంగవేదవేద్యః పరబ్రహ్మభూతో నారాయణో నిఖిలహేయప్రత్యనీకః సకలేతరవిలక్షణోఽపరిచ్ఛిన్నజ్ఞానానన్దైకస్వరూపః స్వాభావికానవధికాతిశయాసంఖ్యేయ**

---

క్రమవిశేషముతో నుండు అక్షరకూటములైన వేదములు ఋక్, యజున్,సామ,అధర్వములని నాలుగువిధములు, ఒక్కొకవిధము నందును అనన్తములైన శాఖలుండును ఒక్కొక్కవేదమందును విధియని కొన్ని భాగములు, అర్థవాదమని కొన్ని, మంత్రములని కొన్ని భాగములును ఉండును. ఇవన్నియు పరబ్రహ్మమైన నారాయణుని స్వరూపమును అతడిని ఆరాధించు పద్ధతులును, అట్లు ఆరాధించినవానినుండి పొందుఫలవిశేషములను బోధించును. అట్లు నిత్యమైన పరమపురుషుని బోధించుటచే ఆ పరమ పురుషునివలెనే అతడి స్వరూపాదులను బోధించు శబ్దములును నిత్యములే. కాని ఈ వేదములు అనంతములుగా సులభములుగా తెలియునివిగా నుండుటచే పరమపురుషుడైన నారాయణునిచే ఆజ్ఞాపింపబడినవారైన కొందరు మహర్షులు ఒక్కొక్క కల్పమునందును వేదముల భాగములైన విధి. అర్థవాద మంత్రభాగములయందు చెప్పబడిన అర్థములను లోకహితములను ఉద్దేశించి తాము శాస్త్రములనియు ఇతహాసములనియు పురాణములనియు, అనేక గ్రంథములలో వివరించిరి. లోకములో జనులు

---

**జీవులప్రవేశము పరాధీనమనియు, ఇచ్చట చెప్పబడు పరమాత్మప్రవేశము పరమాత్మయొక్క ఇచ్ఛచేతనే చెయ్యబడుచున్నదనియు స్పష్టమగుచున్నది.**

**పరమాత్మత్వేనావస్థితమ్- పరమాత్మ అట్లు అన్నింటికిని ఆత్మగా లోపల ప్రవేశించియుండుటలో కూడ తన పరమాత్మత్వమునకు కొంచెమైనను నశించకనే యున్నదని ఇది చెప్పుచున్నది.**

**సోఽకామయత...-ఇది తైత్తిరీయ ఉపనిషద్వాక్యము. బ్రహ్మము అచేతనప్రకృతి, జీవుల కంటె విలక్షణమనియు, అట్లు అది భిన్నమైయుండుటలో**



**కల్యాణగుణాకరః స్వసంకల్పానువిధాధిస్వరూపస్థితిప్రవృత్తిభేదచిదచిద్వస్తుజాతోఽపరిచ్ఛేద్య స్వభావానన్తమహావిభూతిర్నానావిధానన్తచేతనాచేతనాత్మకప్రపంచలీలోపకరణ ఇతి ప్రతిపాదితమ్।**

**"సర్వం ఖల్విదం బ్రహ్మ", "ఐతదాత్మ్యమిదం సర్వం తత్త్వమసి శ్వేతకేతో", "ఏనమేకే వదన్త్యగ్నిం మరుతోఽన్యే ప్రజాపతిమ్। ఇంద్రమేకే**

---

నిత్యవ్యవహారములలో ఉప యోగపడు శబ్దములును వేదరాశినుండే గ్రహించబడి కొన్నికొన్ని అర్థములను చెప్పునవిగా పరంపరగా పూర్వమువలెనే ప్రయోగింపబడుచున్నవి. ఇట్లు అన్ని వాచకశబ్దములును వేదములనుండే వచ్చినవిగనుక, వైదికశబ్దములకును లౌకికశబ్దములకును లక్షణభేదము చెప్పుట ఉపపన్నమగునా? శాస్త్రములలో వాటికి లక్షణభేదము చెప్పబడియున్నదే, దానినుండి వాటికి శబ్దభేదమును ఉన్నదని తేలుటలేదా? అన్నచో దానికి సమాధానము చెప్పబడుచున్నది. వేదములలో ప్రయోగించబడిన శబ్దములకు లోకములో వాడబడుచున్న శబ్దములకును లక్షణభేదమున్నది, అది అవి కనబడు క్రమభేదమునకు చెందినదే తప్ప శబ్దభేదమునకుచెందినది కాదు.

ఏవమితిహాస- ఇట్లు ఇతిహాసము, పురాణము ధర్మశాస్త్రము వీటిచే ఉపబృంహితములైన సాంగవేదములచే ప్రతిపాదితమైన పరబ్రహ్మమైన

---

**అది వాటియందు అనుప్రవేశించి యుండుటచే, వాటిని చెప్పు పేరులు మొదలైనవాటికి అంతరాత్మగా ఉండు ఆ బ్రహ్మమును చెప్పునని చూపుటకు ఈ శ్రుతివాక్యము ఇచ్చట చెప్పబడుచున్నది. సః= ఆనందమయుడైన ఆ పరమాత్మ 'బహుస్యాం' – దేవమనుష్యాది రూపములుగా అనేకములుగా అగుదును, ప్రజాయేయ= దానికొరకు ఆకాశము మొదలైనవిగా అగుదును' అని, అకామయత= సంకల్పించెను. సతపోఽతప్యత=అట్లు సృష్టింపబడవలసిన విషయములనుగురించి ఆలోచనారూపమైన తపస్సును చేసెను. సచ్చ=(ఎల్లప్పుడును ఏకరూపముగా నుండు)చేతనవస్తువుగను, త్యచ్చ=(వికారాస్పదమైన)అచేతనవస్తువుగను, 'నిరుక్తమ్' అనుదానికి (జాతి, గుణము మొదలైనవాటిని చెప్పు శబ్దములచేత)వాచ్యమైన (అచేతనమ్)అనుట ఉద్దేశ్యము. 'అనిరుక్తమ్'= జాతి గుణములులేని (చేతనవస్తువు). నిలయనమ్=(చేతనవస్తువులచే)ధరింపబడియుండు**

పరే ప్రాణమపరే బ్రహ్మశాశ్వతమ్।", "జ్యోతీంషి శుక్లాని చ యాని లోకే త్రయో లోకా లోకపాలాస్త్రయీచ। త్రయోగ్నయశ్చాహుతయశ్చ పంచసర్వే దేవా దేవకీపుత్ర ఏవ", "త్వం యజ్ఞస్త్వం వషట్కారస్త్వ మోంకారః పరన్తపః। ఋతధామా వచసః పూర్వో వసూనాం త్వం ప్రజాపతిః", "జ్యోతీంషి విష్ణుర్భువనానివిష్ణు ర్వనానివిష్ణుర్గిరయోదిశశ్చ। నద్యస్సముద్రాశ్చ స ఏవసర్వం యదస్తి యన్నాస్తి చ విప్రవర్య" ఇత్యాది సామానాధికరణ్యప్రయోగేషు సర్వైః శబ్దైః సర్వశరీరతయా సర్వప్రకారం

---

నారాయణుడు సకలహేయపదార్థములకును ప్రతిభటుడనియు అతనికంటే ఇతరమైన వస్తువులకంటెను విలక్షణుడనియు, అపరిమితమైన జ్ఞానానంద ములు స్వరూపముగా గలవాడనియు, సహజమైన, అంతులేని పరత్వము గలవాడును అసంఖ్యేయమైన కల్యాణగుణములకన్నిటికిని ఏకైకస్థానమనియు తనసంకల్పముతోచేరియున్న స్వరూపసత్తి ప్రవృత్తిభేదములుగల చేతనాచేతన వర్గములు గలవాడనియు, అపరిమితస్వరూపస్వభావములుగల నిత్యమైన మహావిభూతిని గలవాడనియు, అనేకవిధములైన అనన్తములైన చేతనా చేతనవస్తువులచే ఏర్పడు ప్రపంచమును తన లీలలకు స్థానముగా గలవాడనియు, ఇంతవరకును ప్రతిపాదింపబడినది. "ఇవన్నియు బ్రహ్మము, ఇవన్నియు బ్రహ్మమును ఆత్మగా గలిగినవి, ఓ శ్వేతకేతూ! నీవును ఆ బ్రహ్మమే"

---

(అచేతనవస్తువు), అనిలయనమ్=(అచేతనవస్తువులకు)ఆధారముగానున్న చేతన వర్గము, విజ్ఞానమ్=జడస్వరూపముకాని(చేతనవస్తు), అవిజ్ఞానమ్– జడస్వరూపమైన (అచేతనవస్తువు); సత్యం చ= నిర్వికారముగానుండుటచే సత్యమని చెప్పబడు చేతన వస్తువు, అనృతంచ=వికారాస్పదముగానున్నందున అసత్యమని చెప్పబడు అచేతన వస్తువు. సత్యమభవత్= (ఇట్లు అనేకవిధములైనరూపమును ధరించియున్నను, ఆ పరమాత్మ ఎల్లప్పుడును ఒకేవిధముగానుండుటచే) సత్యముగనే యున్నది. ఈ శ్రు తిచే స్పష్టమగు విషయమును నిర్వికారమగుట 'బ్రహ్మమునకును, చేతనాచేతన వస్తువులకును వైలక్షణ్యము యుండుటలో బ్రహ్మము వాటిని అనుప్రవేశించి వాటియొక్క పేరులనుకూడ పొందుచున్నది' అనియే.



బ్రహ్మైవాభిధీయత ఇతిచోక్తమ్। సత్యసంకల్పం పరంబ్రహ్మ స్వయమేవ బహుప్రకారం స్యాదితి సంకల్ప్య క్వచిత్సమష్టిరూపమహాభూతసూక్ష్మవస్తు భోక్తృవర్గసమూహం చ స్వస్మిన్ ప్రలీనం స్వయమేవ విభజ్య, తస్మాద్భూత సూక్ష్మాద్వస్తునో మహాభూతాని సృష్ట్వా, తేషు చ భోక్తృవర్గమాత్మతయా ప్రవేశ్య, తైశ్చిదధిష్ఠితై ర్మహాభూతైరన్యోన్యసంసృష్టైః కృత్స్నం జగద్విధాయ, స్వయమపి సర్వస్యాత్మతయా ప్రవిశ్య, పరమాత్మత్వేనావస్థితం

---

"ఇతడిని కొందరు అగ్ని అనియు, కొందరు ప్రజాపతియైన బ్రహ్మయనియు, కొందరు ఇంద్రుడనియు కొందరు ప్రాణమనియు, మరికొందరు శాశ్వతమైన బ్రహ్మమనియు చెప్పుదురు", "ఈ లోకమందు కనబడు ప్రకాశములైన జ్యోతిస్సులును, మూడు లోకములును, ఆ లోకములను పాలించు లోకపాలకులును మూడు వేదములును, మూడువిధములైన అగ్నులును, అయిదు రకములైన ఆహుతులును, సకలదేవతలును, ఇవన్నియు కృష్ణుడే" "నీవే యజ్ఞము, నీవే వషట్కారము, నీవే ఓంకారము, నీవే ఋతుధాముడను వసువు, నీవే ప్రజాపతి,", "జ్యోతిస్సులన్నియు విష్ణువే, లోకములన్నియు విష్ణువే, అడవులు,

---

బ్రహ్మప్రాప్త్యుపాయశ్చ– ఇట్లు సిద్ధవస్తువును గురించిన విషయములను సంగ్రహించి, ఇప్పుడు దానిని పొందుటకు కావలసిన ఉపాయమునుగురించి సంగ్రహించుచున్నారు.

భక్తినిష్ఠా– భక్తియోగము నభ్యసించుట. 'పరభక్తి' అనునది భగవానుని పొందుటకు పూర్వావస్థ.

ప్రీతిశ్చ జ్ఞానవిశేష ఏవ– 'జ్ఞానముకదా మోక్షమునకు ఉపాయముకావలెను? అట్లుండగా, భక్తిని మోక్షోపాయమని చెప్పుట ఎట్లు ఉపపన్నమగును? అని శంకించు కొని దానికి సమాధానముగా 'భక్తియు, ఒక జ్ఞానవిశేషమే అని చెప్పుచున్నారు.

నను చ– ఇచ్చుట చెయ్యబడు ఆక్షేపమేమనగా– భక్తి అనునది ఒకవిధమైన ప్రీతియైనచో ప్రీతియు, సుఖమును ఒకటేగనుక భక్తి అనునది ఒకవిధమైన సుఖమేనని చెప్పవలెను. ప్రీతియు ఒకజ్ఞానవిశేషము గనుక, జ్ఞానవిశేషమే సుఖమనిగదా సిద్ధిం చును, అది అనుపపన్నమేగదా! ఎందుకనగా– లోకములో (వైశేషికమతస్థులు)

సర్వశరీరం బహుప్రకారమవతిష్ఠతే। యదిదం మహాభూతసూక్ష్మవస్తు తదేవ ప్రకృతిశబ్దేనాభిధీయతే। భోక్తృవర్గసమూహ ఏవ పురుషశబ్దేన చోచ్యతే। తౌ చ ప్రకృతిపురుషౌ పరమాత్మశరీరతయా పరమాత్మ ప్రకారభూతౌ తత్ప్రకారః పరమాత్మైవ ప్రకృతిపురుషశబ్దాభిధేయః।

"సోఽకామయత బహుస్యాం ప్రజాయేయేతి। తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్। తదనుప్రవిశ్య సచ్చత్యచ్చాభవత్।**(414)**

నిరుక్తం చానిరుక్తం చ నిలయనం చానిలయనం చ విజ్ఞానం

---

పర్వతములు, సముద్రములు దిక్కులు, నదులు ఇవన్నియు విష్ణువే, ఇంద్రియములకు పట్టుబడు వస్తువులును వాటికి పట్టుబడకుండ, మనస్సుచేమాత్రము తలంచ బడునవియును ఆ విష్ణువే" ఇట్లు అన్నియు భగవానుడే అని సామానాధి కరణ్యమును చెప్పుస్థానములన్నింటి యందును శరీరశరీరిభావమును అవలంబించియే అట్టి సామానాధి-కరణ్యమును చెప్పబడుచున్నది. అన్ని శబ్దములచేతను ఆ బ్రహ్మమే చెప్పబడుచున్నదని వివరింపబడినది. సత్యసంకల్పుడైన ఆ పరబ్రహ్మమైన భగవానుడు తానే బహుప్రకారముగా అవవలెనని సంకల్పించి తనయందే

---

సుఖమును జ్ఞానముచేసిద్ధించు మరియొకపదార్థమనిగదా చెప్పుదురు' అనియే. దీనికి ప్రత్యుత్తరము 'సుఖమనునది జ్ఞానముకంటెను వేరైన పదార్థముకాదు; సుఖమనునది ఒకవిధమైన జ్ఞానవిశేషమే' అనియే. ఇదియే ఇచ్చట ఉపపాదింపబడుచున్నది.

పరమపురుషః- లోకమందు ఏది ఒకనికి సుఖముగానున్నదో, అది వానికి సుఖముగానుండుట ఎవరును చూడలేదుగదా! బ్రహ్మమును అట్లు ఇతరులకు మాత్రము సుఖముగా ఉన్నదా? అని శంకించుకొని, 'అట్లు లేదు, బ్రహ్మము భక్తలకు సుఖముగా ఉండుటలో తనకును సుఖముగనే ఉన్నది అని చెప్పుచున్నారు. బ్రహ్మమనునది ఎవనికి జ్ఞానవిషయమగుచున్నదో, వానికి అది సుఖముగనే ఉన్నది. తనకును జ్ఞానవిషయమగుటచే తనకును సుఖమనుటలో ఆక్షేపము లేదు.**(417)**

శేషత్వాత్ ప్రతిసంబంధితయా అనుసంధీయమానమ్- భక్తులు బ్రహ్మము విషయములో చేయు ప్రీతి 'తాము ఆ బ్రహ్మముయొక్క దాసులు' అను అనుసంధానముతోబాటు కూడియే యుండును.



చావిజ్ఞానం చ సత్యం చానృతంచ సత్యమభవత్"
ఇతి పూర్వోక్తం సర్వమనయైవ శ్రుత్యా వ్యక్తమ్।

బ్రహ్మప్రాప్త్యుపాయశ్చ శాస్త్రాధిగతతత్త్వజ్ఞానపూర్వకస్వకర్మాను గృహీతభక్తినిష్ఠాసాధ్యానవధికాతిశయ ప్రియవిశదతమ ప్రత్యక్షతాపన్న

---

లయముచెందియున్న మహాభూతసూక్ష్మమను వస్తువును, దానిని అనుభవించు కర్మమును చేసిన చేతనవర్గమును తానే వేరుచేసి, ఆ మహాభూతసూక్ష్మమునుండిస్థూలమైన భూమ్యాది భూతములను సృష్టించి, ఆ భూతములయందు భోక్తలుగానున్న జీవులను (వాటికర్మలకు

---

నను చ-'దాస్యమనునది ఎల్లప్పుడును దుఃఖమే గదా! దానిని ఎట్లు సుఖమని చెప్పగలము? అని ఆక్షేపము. దానికి సమాధానము 'సుఖమనబడునది, దుఃఖమనబడునది స్వాతంత్ర్యమును, పారతంత్ర్యమును చేరినవి కావు. కాని జన్మాంతర కర్మముకారణమగా మనకు సంభవించు దేహాత్మభ్రమమును స్వతంత్రాత్మభ్రమమును చేరియున్నవి' అనియే. ఏదేది ఆతమకు అనుకూలమో అదంతయు సుఖము, ఏదేది ప్రతికూలమో అదంతయు దుఃఖము. కనుక, మనము ఆత్మను స్వతంత్రమను భ్రమించుటచే అట్లు భ్రమింపబడినదికాదు. కాని జన్మాన్తరకర్మకారణముగా మనకు సంభవించు దేహాత్మభ్రమకు, స్వతంత్రాత్మభ్రమకు చెందినవే'అనియే. ఏదేది ఆత్మకు అనుకూలమో అదంతయు సుఖమే. ఏదేది ప్రతికూలమో అదంతయు దుఃఖమే. కనుక మనము ఆత్మను స్వతంత్రమని భ్రమించినచో అట్లు భ్రమింపబడిన స్వాతంత్ర్యమునకు పారతంత్ర్యము ప్రతికూలముగనుక అది దుఃఖమగునేతప్పఅది అట్లు దుఃఖమగుట ఆ పారతంత్ర్యముకాదు.

కం బ్రహ్మ- బ్రహ్మము అపరిమితసుఖమననుటకు ఈ శ్రుతి ప్రమాణము. 'కమ్' అనగా సుఖమని అర్థము. బ్రహ్మముకంటె ఇతరములన్నియు అల్పములు అస్థిరములు అయిన సుఖమునే ఇచ్చుననుటకు "నరకస్వర్గసంజ్ఞా"ఇత్యాది పురాణ వాక్యము ప్రమాణముగ చెప్పబడినది.

వస్తువస్త్వాత్మకం కుతః- ఏకాన్తసుఖమగుట, ఏకాన్తదుఃఖమగుట ఏ వస్తువును- ఈ లోకమున లేదని అర్థమును ఈ వస్త్వాత్మకమైన వస్తువేది? అను ప్రశ్న చెప్పుచున్నది.**(421)**

అనుధ్యానరూపపరభక్తిరేవేత్యుక్తమ్। భక్తిశబ్దశ్చ ప్రీతివిశేషే వర్తతే। ప్రీతిశ్చ జ్ఞానవిశేష ఏవ।

నను చ "సుఖం ప్రీతిరిత్యనర్థాన్తరమ్, సుఖఞ్చ జ్ఞానవిశేషసాధ్యం పదార్థాన్తరమ్"ఇతి లౌకికాః; నైవమ్- యేన జ్ఞానవిశేషేణ తత్ సాధ్యమిత్యుచ్యతే, స ఏవ జ్ఞానవిశేషస్సుఖమ్। ఏతదుక్తం భవతి-

విషయజ్ఞానాని సుఖదుఃఖమధ్యస్థ సాధారణాని, తాని చ విషయాధీనవిశేషాణి తథా భవన్తి; యేన చ విషయవిశేషణ విశేషితం జ్ఞానం సుఖస్య జనకమిత్యభిమతం తద్విషయం జ్ఞానమేవ సుఖమ్।

---

తగినట్లుగా) ఆత్మలుగ ప్రవేశపెట్టి జీవులతో కలసియుండు ఆ మహాభూతములను ఒకదానితోనొకటి కలిపి ఆ మహాభూతములతో జగత్తునంతయు సృష్టించి తానును అన్నింటియొక్క లోపలను అంతరాత్మగా ప్రవేశించి, ఈవిధముగా తాను పరమాత్మగను ఇతరమంతయు తనయొక్క శరీరముగను ఉండునట్లు చేసి, తన పరమాత్మత్వమును ఏవిధముగను నశించకుండనే అన్నిపదార్థములకు ఆత్మగా బహుప్రకారములుగా యుండెను. వెనుక చెప్పబడిన మహాభూతసూక్ష్మమను వస్తువు ప్రకృతిఅను శబ్దముచేతను, దానికి ఆత్మగా ప్రవేశపెట్టబడిన జీవవర్గమును పురుషుడను శబ్దముచేతను వ్యవహరింపబడు చున్నవి. ఈ ప్రకృతియు, పురుషుడును పరమాత్మకు

---

సేవా శ్వవృత్తిః- ఈ వాక్యముచే నిందింపబడు సేవ "సేవింపతగనివారికి సేవ చేయుట' అనుదానిని చెప్పుచున్నదని ఎట్లు చెప్పగలరనినచో "స హ్యాశ్రమైస్స దోపాస్యః" ఇత్యాది వాక్యము దానిని వివరించుచున్నది.

ఇయమేవ భక్తిరూపా- ఈ సేవయు భక్తిరూపమే. 'భక్తి అనునది ఒక జ్ఞానవిశేషముగనుక అది మోక్షమునకు ఉపాయమగును; సేవనుకూడ ఎట్లు మోక్షమునకు ఉపాయమని చెప్పగలము?' అన్నచో, సేవకూడ భక్తిరూపమే' అని సమాధానము చెప్పబడుచున్నది. 'భజ్' అను ధాతువునకు 'సేవచేయుట' అను అర్థమున్నది.

న సందృశే తిష్ఠతి- ఈ శ్లోకము మహాభారతమందున్నది. దీని మొదటి



తదతిరేకి పదార్థాన్తరం నోపలభ్యతే; తేనైవ సుఖిత్వవ్యవహారోపపత్తేశ్చ।

ఏవంవిధ సుఖరూపజ్ఞానస్య విశేషకత్వం బ్రహ్మవ్యతిరిక్తస్య వస్తునః సాతిశయమస్థిరం చ బ్రహ్మణస్త్వనవధికాతిశయం స్థిరం చేతి ''ఆనందో బ్రహ్మ'ఇత్యుచ్యతే। విషయాయత్తత్వాత్ జ్ఞానస్య సుఖరూపతయా బ్రహ్మైవ సుఖమ్। తదిదమాహ "రసో వై సః"। "రసగ్ం హ్యేవాయం లబ్ధ్వానందీ భవతి"ఇతి। బ్రహ్మైవ సుఖమితి బ్రహ్మలబ్ధ్వా సుఖీభవతీత్యర్థః పరమ పురుషః స్వేనైవ స్వయమనవధికాతిశయ

---

శరీరముగానుండి అతడికి ప్రకారములగుచున్నవి. వాటిని అట్లు ప్రకారముగా యుండుటచే ఆ పరమాత్మయే ఆ ప్రకృతి పురుషశబ్దములచే చెప్పబడుచున్నాడు. ఇవన్నియు, ''సోஉకామయత'' ఇత్యాదిశ్రుతివాక్యములచే విశదముగా చెప్పబడుచున్నది.

బ్రహ్మప్రాప్త్యుపాయశ్చ- బ్రహ్మమును పొందుట అనునది పరభక్తిచేతనే సాధ్యమని ఇదివరకే చెప్పబడినది. ఆ పరభక్తిని సాధించుకొను మార్గము క్రింది విధముగానుండును- మొదట శాస్త్రములనుండి తత్త్వజ్ఞానమును పొంది, ఆ జ్ఞానముతో తమతమ వర్ణాశ్రమధర్మములను అనుష్ఠించుచు పిదప శాస్త్రములలో చెప్పబడిన భక్తియోగమును అ వర్ణాశ్రమధర్మానుష్ఠానముతో సరిగ్గా అభ్యసించి, ఆ అభ్యాసముచే తనకు భగవానునియందుండు ప్రీతి ముదిరి, ఆ ప్రీతి అతిమిక్కుటమైనదగుటచే దర్శనసమానాకారమైన స్పష్టమైన భగవద్ధ్యానమొకటి కలుగును ఆ ధ్యానము స్థిరమైయున్నచో దానిని పరభక్తి అని చెప్పుదురు. కనుక ఈ భక్తి అనునది ఒక ప్రీతివిశేషము, ఆ ప్రీతియు, ఒక జ్ఞానవిశేషము.

---

భాగము కఠోపనిషత్తులోకూడ నున్నది అందుచే దీనిని ఉపనిషద్వ్యాఖ్యానమని చెప్పుచున్నారు. ఉపనిషత్తులో "హృదామనీషామనసాభిక్లుప్తో య ఏతం విదురమృతాస్తే భవన్తి" అను ఉత్తరార్థములో "భక్త్యా చ ధృత్యా చ" ఇత్యాది వాక్యము మహాభారత శ్లోకములోనున్నది. ఉపనిషత్తులో కనబడు "హృదా" అను పదమునకు "భక్త్యా" అని వ్యాఖ్యానము. 'మనీషా మనసా' అనగా శాంతి దాంతి మొదలైనవాటితోనున్న మనస్సుచే అని అర్థము. ఆ అర్థమిచ్చుట ఆ అర్థము ఇచ్చుట "ధృత్యా" అనుపదముచే

సుఖస్సన్ పరస్యాపి సుఖం భవతి। సుఖరూపతావిశేషాత్ బ్రహ్మ యస్యజ్ఞానవిషయో భవతి స సుఖీ భవతీత్యర్థః। తదేవం పరస్య, బ్రహ్మణో ఽనవధికాతిశయాసంఖ్యేయ కల్యాణగుణగణాకరస్య నిరవద్యస్య అనన్తమహావిభూతేః అనవధికాతి శయ సౌశీల్యసౌందర్యవాత్సల్యజలధేః సర్వశేషిత్వాదాత్మనః శేషత్వాత్ ప్రతిసంబంధితయాఽనుసంధీయమాన మనవధికాతిశయప్రీతివిషయం సన్ పరం బ్రహ్మైవ ఏనమాత్మానం

---

నను చ..- కాని, 'సుఖము ప్రీతి- ఈ రెండును ఒకే అర్థమును చెప్పు పదములుగదా! సుఖమనగా ఒక జ్ఞానవిశేషముచే పొందబడు మరియొక వస్తువు అని లోకమందు చెప్పబడలేదా? అట్లు జ్ఞానముయొక్క కార్యమైయున్న సుఖమును జ్ఞానమే అని ఎట్లు చెప్పగలము? అని ఒక ఆక్షేపము ఇక్కడ రావచ్చును. సుఖము జ్ఞానముచే సాధింపబడగలదైనను అది జ్ఞానమే' అని చెప్పినచో,అది అసంగతమే అగును. మేము అట్లు చెప్పలేదు. మేము చెప్పునదేమనగా, 'సుఖము, దుఖము- సుఖమును దుఖమును కానిది' ఈ శబ్దములన్నియు, వాటివాటిసంబంధించిన విషయముల జ్ఞానములనే చెప్పుచున్నవి. ఆ సుఖాదులకు పరస్పరమున్న విశేషములన్నియు, ఆయా విషయములతో చేరియున్నందున వాటిలో ఆయా విషయములకు తగినట్లు సుఖముగను, దుఃఖముగను , సుఖము, దుఃఖముకానివిగను అగును. ఒక విషయమందు ఒకనికి సుఖమును అనుభవించునపుడు ఆ విషయజ్ఞానమే వానికి సుఖమగుచున్నదితప్ప ఆ జ్ఞానముకంటె సుఖమని మరియొక వస్తువు ఉండుట అనునది లేదు. ఒకడు సుఖిగానుండుట ఆ విశేషముయొక్క జ్ఞానముతోడనే నిర్వహించుటయు సాధ్యమే.

---

వివరింపబడుచున్నది. ఇంద్రియములను విషయములనుండి త్రిప్పుటకు కావలసిన ధృతియే ఇచ్చట వివక్షితము. "భక్త్యా చ ధృత్యాచ సమాహితాత్మ" అను శ్లోకమందుం డుటచే దానిని మార్చి "ధృత్యా సమాహితాత్మాసన్ భక్త్యా పశ్యతి" అని అన్వయముఎట్లు చెయ్యబడుచున్నది? అన్నచో వేదాన్తశాస్త్రములలో భక్తి అనియే మోక్షమునకు ఉ పాయముగా చెప్పబడియుండుటచే దానికి విరుద్ధముగా ధృతిని, దానికి ఉపాయముగా



ప్రాపయతీతి।

నను చ 'అత్యన్తశేషతైవాత్మనోఽనవధికాతిశయం సుఖమిత్యుక్తం భవతి। తదేతత్సర్వలోకవిరుద్ధమ్। తథా హి సర్వేషామేవ చేతనానాం స్వాతన్త్ర్యమేవేష్టతమం దృశ్యతే పారతన్త్ర్యం దుఃఖతరమ్। స్మృతిశ్చ

" సర్వం పరవశం దుఃఖం సర్వమాత్మవశం సుఖమ్'

" సేవా శ్వవృత్తిరాఖ్యాతా తస్మాత్తాం పరివర్జయేత్"

ఇతి। తదేతదనధిగతదేహాతిరిక్తాత్మస్వరూపాణాం శరీరాత్మాభిమాన విజృంభితమ్। తథాహి- శరీరం హి మనుష్యత్వాదిజాతిగుణాశ్రయపిణ్డ భూతం స్వతంత్రం ప్రతీయతే। తస్మిన్నేవాహమితి సంసారిణాం ప్రతీతిః। ఆత్మాభిమానో యాదృశస్తదనుగుణైవ పురుషార్థప్రతీతిః। సింహవ్యాఘ్ర వరాహమనుష్యయక్షరక్షఃపిశాచదేవదానవస్త్రీపుంసవ్యవస్థితాత్మాభిమానానాం

---

ఏవం విధ- ఈ సుఖరూపమైన జ్ఞానము బ్రహ్మముకంటె ఇతరవస్తువుల విషయములో కొంతపరిమితికి లోబడినదిగను, శీఘ్రముగ నశించిపోవునదిగ నున్నది. బ్రహ్మయొక్క విషయమందు అది అపరిమితమైనదిగను, శాశ్వతమైనది గనున్నది. శ్రుతియు, "రసో వై సః" (అతడు రసమే), "రసగ్ం హ్యేవాయం లబ్ధ్వా ఆనందీ భవతి( అటువంటి రసమును పొందిన జీవుడు ఆనందమును పొందినవాడగుచున్నాడు) అని చెప్పుచున్నది. బ్రహ్మము సుఖమైనదగుటచే, ఆ బ్రహ్మమును పొంది అతడు సుఖియగుచున్నాడు అని అర్థము. పరమపురుషుడైన భగవానుడు ఇట్టి జీవునికి సుఖముగా నుండి తనకును అపరిమితమైన సుఖముగా నున్నాడు. అతడు సుఖరూపముగా ఉండుట తన విషయములో ఒక విధముగను, జీవుని విషయములో ఇంకొకవిధముగను ఉండదుగదా! అతడు తనకు్క తనకంటె

---

చెప్పుట సరికాదను కారణముచేమాత్రము అని "భక్త్యా త్వనన్యయా"ఇత్యాదిభగవద్గీతా వాక్యము దానికి ప్రమాణముగా చెప్పబడుచున్నది. (424)

సారాసార వివేకజ్ఞాః- ఇది ఈ గ్రంథకర్తయొక్క భావమును వివరించుచున్నది. ఎట్టి అభినివేశమును లేక ప్రమాణములచేతనే యథార్థమును తెలుసుకొనగల శక్తిగల ప్రామాణికులనుద్దేశించియే ఈ గ్రంథము రచింపబడినది అనియే భావము.

సుఖాని వ్యవస్థితాని। తాని చ పరస్పరవిరుద్ధాని। తస్మాదాత్మాభిమానానుగుణపురుషార్థవ్యవస్థయా సర్వం సమాహితమ్। ఆత్మస్వరూపం తు దేవాది దేహవిలక్షణం జ్ఞానైకాకారం, తచ్చ పరశేషతైకస్వరూపమ్। ఆత్మా జ్ఞానమయోమలాః' ఇతి, స్మృతే జ్ఞానైకాకారతా పురుషార్థతా ప్రతిపన్నా, "పతిం విశ్వస్య" ఇత్యాది శ్రుతిగణైః పరమాత్మశేషతైకాకారతా చ ప్రతీతమ్। అతః సింహవ్యాఘ్రాదిశరీరాత్మాభిమానవత్ స్వాతన్త్ర్యాభిమానో உపి కర్మకృతవిపరీతాత్మజ్ఞానరూపో వేదితవ్యః। అతః కర్మకృతమేవపరమ పురుషవ్యతిరిక్తవిషయాణాం సుఖత్వమ్। అత ఏవ తేషామల్పత్వ మస్థిరత్వం చ, పరమపురుషస్యైవ స్వత ఏవ సుఖత్వమ్।

---

ఇతరవస్తువులకో (జీవునికో) ఎవనికి జ్ఞానవిషయమైనను వానికి అతడు సుఖమే అగుచున్నాడు అనియే ఈ శ్రుతి వాక్యమునకు అర్థము. పరబ్రహ్మము అంతులెని పరత్వముగలది అసంఖ్యేయ మైన కల్యాణగుణములకు ఏకైకమైన స్థానమనియు, ఎట్టిదోషములు లేనిదనియు, అతడి విభూతియు మిగువిస్తారమైనదనియు, (ఈ విధముగా, అది చాల ఉన్నతమైన వస్తువుగా ఉన్నను) అది చాల సులభము, అంతులేని సౌశీల్యము, సౌందర్యము, వాత్సల్యము మొదలైనగుణములతో నిండియున్నదనియు, సమస్తజీవాత్మలకును అది శేషి, సకలజీవులును ఆ బ్రహ్మమునకు శేషములు; కనుక జీవులచే తాము ఆబ్రహ్మమునకు శేషమనియు, అది తమకు శేషి అనియు అనుసంధానము చేయబడునపుడు అది అంతులేనిప్రీతికి విషయమగుచున్నది, అట్లు ప్రీతివిశేషమునకు విషయమై అది జీవులను తనవద్దకు చేర్చుకొనుచున్నది.

నను చ- 'ఈవిధముగా చెప్పుటనుండి, భగవానునికి జీవులందరును

---

"కాలోహ్యయం నిరవధిర్విపులా చ పృథ్వీ" అని పెద్దలు వచించనట్లు అట్టి పెద్దలు ఎక్కడో ఒకచోట ఎప్పుడైనా ఒకప్పుడు తప్పక యుందురు అని భావించి వారియొక్క సంతోషమున్నచో అదియే చాలునని భావము. గరీయాంసః- పెద్దలు, అనగా మహాజ్ఞానాధికులు, మాత్సర్యము లేనివారు. వారికి మాత్రమే ప్రమాణ తర్కములు సరిగా ప్రయోగించుట, దానిచే ఇది దుర్బలము, ఇది ప్రబలము అని నిర్ణయించగల



అతస్తదేవ స్థిరమనవధికాతిశయం చ।

"కం బ్రహ్మ" ఇతి శ్రుతేః। బ్రహ్మవ్యతిరిక్తస్య కృత్స్నస్యవస్తునః స్వరూపేణ సుఖత్వాభావః కర్మకృతత్వేన చాస్థిరత్వం భగవతా పరాశరేణ ఉక్తమ్।

" నరకస్వర్గసంజ్ఞే వై పాపపుణ్యే ద్విజోత్తమ!
వస్త్వేకమేవ దుఃఖయాసుఖాయేర్వ్యాగమాయ చ॥

---

అత్యన్తము శేషమైయుండుటే ఆ జీవుల సుఖముకొరకు అగుచున్నదని చెప్పబడుచున్నది. ఇది లోకవిరుద్ధముగదా! లోకములోని వస్తువులన్నియు, స్వాతంత్ర్యమును మిక్కిలి ఇష్టముగను, పారతంత్ర్యమును పెద్దదుఃఖముగను భావింతురుగద! స్మృతియందును 'పరవశముగానుండుట పూర్తిగా దఃఖమని, స్వతంత్రముగా నుండుటచే సుఖమనియు మరియొకనికి సేవచేయుటయనగా కుక్కచేయు పనియని పెద్దలు చెప్పియున్నారు. కనుక దానిని అన్నిప్రయత్నముల చేతను తొలగించుకొనవలసినదేనని చెప్పబడుచున్నది.(వస్తుస్థితి ఇట్లుండగా, శేషమైయుండుట ఎట్లు సుఖమని చెప్పగలము) అని ఒక ఆక్షేపము ఇచ్చట చేయువచ్చును. ఈ ఆక్షేపముదేహముకంటె వేరైన ఆత్మస్వరూపమును తెలియనివారు చేయునది. శరీరమే ఆత్మఅని అభిమానించువారే ఇట్టి ఆక్షేపమును చేయుదురు. దీని తత్త్వమేమనగా - లోకమందు శరీరమే శరీరమే అనుచు ఒక మాంసపిండమును చెప్పుదుము.ఆ మాంసపిండముతోనే వీడు మనుష్యుడు, వీడు మనుష్యుడు కాడు వీడు ఫలానా గుణముగలవాడు, వీనికి ఈ ఫలానా గుణము లేదు' ఇత్యాది వ్యవహారములు కలుగుచున్నవి. ఆ శరీరము మనకుస్వతంత్రమని అనిపించుచున్నది. ఆ శరీరమునే సంసారబంధ

---

శక్తి యుండునుగనుక, వారే ఈ శబ్దముచే చెప్పబడుచున్నారు.

శ్రీ సుదర్శనసూరీణాం భాష్యభావానుయాయినా।
శ్రీనివాసేన వివృతః శ్రీమద్వేదార్థసంగ్రహః॥

శ్రీ వేదార్థసంగ్రహవ్యాఖ్యానము సంపూర్ణము.

********

కోపాయ చ యతస్తస్మద్వస్తువస్త్వాత్మకం కుతః॥”

సుఖదుఃఖాద్యేకాన్తరూపిణో వస్తునో వస్తుత్వం కుతః, తదేకాన్తతా పుణ్యపాపకృతేత్యర్థః। ఏవమనేకపురుషాపేక్షయా కస్యచిత్సుఖమేవ కస్యచిద్దుఃఖమేవం భవతీతి వ్యవస్థాం ప్రతిపాద్యఏకస్మిన్నపి పురుషే న వ్యవస్థితమిత్యాహ–

“ తదేవ ప్రీతయేభూత్వా పునర్దుఃఖాయ జాయతే।

---

మందు చిక్కుకొనిన మనమందరమును 'నేను' (అనగా 'ఆత్మ')అని అనుకొనుచున్నాము. నేను ఒకదానిని పురుషార్థముగా అర్థించుట (అనగా మనము పొందవలెనని కోరునది) అట్లు అర్థించకుండుట ఆ ఆత్మాభిమానము నకు చెందినది కాదుగదా! లోకమందు సింహము,పులి, వరాహము, మనుష్యుడు రాక్షసుడు, పిశాచము, దేవత, అసురుడు స్త్రీ, పురుషుడు ఇత్యాది దేహవ్యవస్థగల సమస్తమునకు వాటివాటి ఆత్మాభిమానమునకు తగిన సుఖములువ్యవస్థిత ములుగా కనబడును. ఆ సుఖములు ఒకదానికున్నట్లు వేరొకదానికి లేవుగదా! కనుక పురుషార్థముల వ్యవస్థ ఆత్మాభిమానమునకు తగినట్లుగనే ఏర్పడినందున స్వాతంత్ర్యము సుఖముగను పారతంత్ర్యము దుఃఖముగను మనకు తోచును. ఆత్మయను వస్తువు దేహముకంటె విలక్షణమైన స్వరూపముగలది. దాని ఆకారము కేవలము జ్ఞానమే, అది అదేసమయమున ఈశ్వరునికి శేషభూతమే. “ఆత్మా జ్ఞానమయః”(ఆత్మ జ్ఞానముతోనిండియున్నది), “పతిం విశ్వస్య”(ఈశ్వరుడు జగత్తంతటికిని శేషి) ఇత్యాది వాక్యములు 'ఆత్మయను వస్తువు జ్ఞానమునే ఆకారముగా



తదేవ కోపాయ యతః ప్రసాదాయ చ జాయతే।

తస్మాద్దుఃఖాత్మకం నాస్తి న చ కిఞ్చిత్సుఖాత్మకమ్॥ (421)

ఇతి। సుఖదుఃఖాత్మకత్వం సర్వస్య వస్తునః కర్మకృతం, న వస్తుస్వరూప కృతం; అతః కర్మావసానే తదవైతీత్యర్థః। యత్తు “సర్వం పరవశం దుఃఖం” ఇత్యుక్తం తత్పరమపురుషవ్యతిరిక్తానాం పరస్పర శేషశేషిభావాత్ తద్వ్యతిరిక్తం ప్రతిశేషతా దుఃఖమేవేత్యుక్తమ్। “సేవా శ్వవృత్తిరాఖ్యాతా” ఇత్యత్రాపి అసేవ్యసేవా శ్వవృత్తిరిత్యుక్తమ్।

“స హ్యాశ్రమైస్సదోపాస్యస్సమస్తైరేక ఏవ చ” ఇతి సర్వైరాత్మ యాథాత్మ్యవేదిభిః సేవ్యఃపురుషోత్తమ ఏక ఏవ। యథోక్తం భగవతా

---

గలది' అనుటకు, 'ఈశ్వరునికే అదే సమయమున శేషము' అనుటకును ప్రమాణములగుచున్నవి. అందుచే, సింహము, పులి ఇత్యాదుల విషయమున శరీరాత్మాభిమానము కలుగునట్లు ఈశ్వరపరతంత్రమైన ఆత్మవిషయమున స్వాతంత్ర్యమను విపరీతజ్ఞానము మనకు కలుగుచున్నది. ఇట్లు కలుగుటయంతయు, మనను కట్టియుంచు కర్మకార్యమే. కనుక పరమపురుషునికంటె వేరువిషయములలో మనకు కలుగు సుఖరూపజ్ఞానము ఆ కర్మకారణముగనే కలుగుచున్నది. అందుచే కర్మము నశించినపుడు అదియును నశించునుగనుక అది అల్పము, అస్థిరమైనది. పరమపురుషునియందు కలుగు సుఖరూపజ్ఞానము స్వయముగా సుఖరూపముగనుక (కర్మకారణముగా వచ్చునది కాదు గనుక) అది అపరిమితము, నిత్యముగనున్నది. శ్రుతియు “కం బ్రహ్మ” (బ్రహ్మము స్వయముగనే సుఖము) అని చెప్పుచున్నది. బ్రహ్మేతర వస్తువులు స్వరూపముచే సుఖములుకావనియు, వాటివలన కలుగు

**“ మాం చ యోఽవ్యభిచారేణ భక్తియోగేన సేవతే।**
**స గుణాన్సమతీత్యైతాన్ బ్రహ్మభూయాయకల్పతే॥”**
**ఇతి॥ ఇయమేవ భక్తిరూపా సేవా(422)**

**“ బ్రహ్మవిదాప్నోతి పరమ్”, “తమేవం విదిత్వా అమృత ఇహ భవతి”, “బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి” ఇత్యాదిషు వేదనశబ్దేనాభిధీయత ఇత్యుక్తమ్ ‘యమేవైష వృణుతే తేన లభ్యః’ ఇతి విశేషణాత్ “యమేవైష వృణుతే”ఇతిభగవతా వరణీయత్వం ప్రతీయతే। వరణీయశ్చ ప్రియతమః। యస్య భగవత్యనవధికాతిశయా ప్రీతిర్జాయతే సస ఏవ భగవతః ప్రియతమః। తదుక్తం భగవతా–**

---

సుఖజ్ఞానము కర్మకారణముగా కలుగునదిగనుక అది అస్థిరమనియును పరాశరభగవానునిచే చెప్పబడుచున్నది. ‘‘నరకము, స్వర్గము అని చెప్పబడువన్నియు, ఒకడు చేయు పుణ్యపాపముల ఫలమే. ఒకే వస్తువు కొందరికి సుఖముకొరకును, కొందరికి దుఃఖమునకును, కోపము, ఈర్ష్యాదులకును అగుటచే, పరబ్రహ్మముకంటె ఇతరమైన వస్తువులకు వస్వాత్మక మైన వస్తుత్వము ఉండునా?’ అనగా- ఈ వస్తువులకు ఏకాన్తసుఖత్వముగాని ఏకాన్తదుఃఖత్వముగాని వస్తుత్వముకాదు. వీటివిషయమున సుఖత్వదుఃఖత్వాది భావనలు వారువారు చేసిన పుణ్యాపాపరూపమైన కర్మకార్యమే’ అని తాత్పర్యము. ఇట్లు ఒకే వస్తువు ఒకనికి సుఖముగను, మరొకనికి దుఃఖముగను ఉండుట అనునది ఏకారణముచేత అనుదానిని ప్రతిపాదించి, ఆ పై ఒకే మనుష్యునికి ఒకే వస్తువు ఒకసమయమున సుఖముగను, వేరొకసమయమున దుఃఖముగను అగుటచే అందును ఒకవిధమైన వ్యవస్థలేదనియే, చెప్పుచున్నారు. ‘ఒకవస్తువే ఒకప్పుడు ప్రీతికారణమై, ఇంకొకసమయమును దుఃఖకారణమగుట అట్లే కోపము కొరకు స్పష్టతకొరకును



**“ ప్రియో హి జ్ఞానినోత్యర్థమహం స చ మమ ప్రియః” ఇతి। తస్మాత్పరభక్తిరూపాపన్నమేవ వేదనం తత్త్వతో భగవత్ప్రాప్తిసాధనమ్। యథోక్తంభగవతా ద్వైపాయనేన మోక్షధర్మే సర్వోపనిషద్వ్యాఖ్యానరూపమ్ “న సందృశే తిష్ఠతి రూపమస్య న చక్షుషా పశ్యతి కశ్చ నైనమ్। భక్త్యా చ ధృత్యా చ సమాహితాత్మా జ్ఞానస్వరూపం పరిపశ్యతీహ’’**

---

అగుచున్నది.కనుక దుఃఖమునే ఇచ్చునదిగా సుఖాత్మకమగు ఏ వస్తువును లేదు. అనగా వస్తువులు సుఖాత్మకముగనో, దుఃఖాత్మకముగనో ఉండుట కర్మకారణముగనేతప్ప వస్తుస్వరూపమునకు చెందినది కాదు. కనుక కర్మనశించగనే ఆ సుఖదుఃఖములును నశించును.

యత్తు సర్వమ్- పరతంత్రమైనదంతయు దుఃఖమని చెప్పుటయు పరమపురుషునికంటె ఇతరమైనవస్తువులవల్లనే వచ్చును. ఎందుకనగా ఇతరవస్తువులకు మనము శేషము కాముగదా!, అవి మనకు శేషులును కావు. పరమపురుషుడొక్కనికే మనము శేషభూతులమగుటచే అతడికితప్ప ఇతర వస్తువులకు మనము శేషవృత్తిని చేయుట దుఃఖమే యగును. ‘‘శేషత్వము శునకవృత్తియని చెప్పబడుటకూడ దాసత్వమును ఊడిగముచేయుటకు అనర్హమైనవారినిగురించి చెప్పబడినది. భగవానుడు ఆత్మస్వరూపమును యథార్థముగా తెలుసుకొనినవారందరిచేతను దాస్యముచేయించుకొనదగినవాడు. ‘ఏ ఆశ్రమస్థుడైనను అందరికిని అతడొక్కడే ఉపాస్యుడు’ అని అతడట్టి కైంకర్యమును స్వీకరించుటకు

**"ధృత్యాసమాహితాత్మా భక్త్యా పురుషోత్తమం పశ్యతి సాక్షాత్కరోతి ప్రాప్నోతీత్యర్థః। భక్త్యా త్వనన్యయా శక్యః" ఇత్యనేనైకార్థ్యాత్। భక్తిశ్చ జ్ఞానవిశేష ఏవేతి సర్వముపపన్నమ్॥ (424)**

**సారాసారవివేకజ్ఞా గరీయాంసో విమత్సరాః।**

---

తగినవాడని చెప్పబడినది. శ్రీకృష్ణుడును 'ఎవడు నిశ్చలమైన భక్తితో నన్ను ఉపాసించునో, వాడు ఈ ప్రకృతిని దాటి మోక్షమును పొందుచున్నాడు' అని అనుగ్రహించియున్నాడు. "బ్రహ్మవిదాప్నోతి పరమ్" (బ్రహ్మమును తెలుసుకొనినవాడు పరమును పొందుచున్నాడు), "తమేవం విద్వానమృత ఇహ భవతి"(అతడిని ఈవిధముగా తెలుసుకొనినవాడు అమృతుడగు చున్నాడు), "బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి"( బ్రహ్మమును తెలుసుకొనినవాడు బ్రహ్మముగనే అగుచున్నాడు) ఇత్యాది వాక్యములలో చెప్పబడిన తెలుసుకొనుట అను శబ్దము వెనుక చెప్పబడినభక్తిరూపమైన సేవయే చెప్పునని చెప్పబడుచున్నది. "యమేవైష వృణుతే తేన లభ్యః"(ఎవనిని ఆ పరమపురుషుడు వరించుచున్నాడో వాడే అతనిని పొందుటకు తగినవాడు)అను వాక్యమందును "యమేవైష వృణుతే"(ఎవనిని అతడు వరించునో) అనుటచేభగవానుడు వరించునని తెలుచున్నది. అట్లు భగవానునిచే వరింపబడు వాడు భగవానునికి మిక్కిలి ప్రీతిపాత్రుడగును. అట్లు అతడు అంతప్రీతిపాత్రు డగుటకు అతడు భగవానునియందు అమితమైన ప్రీతినిగలవాడవవలెనుగదా! భగవానుడే 'భక్తునకు నేను అతిమాత్ర ప్రీతిపాత్రుడను, అతడును నాకు అతి మాత్ర ప్రీతిపాత్రుడే'అని ఈ అర్థమును ప్రకటించుచున్నాడు. కనుక భగవానుని యథార్థముగ తెలుసుకొనుట అని చెప్పబడు పరభక్తియే అతడిని పొందుటకు ఉపాయము'. మహాభారతమోక్షధర్మములో సకలోపనిషద్వ్యాఖ్యాన రూపముగా ఒకవాక్యము భగవానుడైన ద్వైపాయనులనుగ్రహించిరి అదేమనగా- "అతడి రూపము కంటికి అందదు, ఎవడును అతడిని



**ప్రమాణతంత్రా స్సన్తీతి కృతోవేదార్థసంగ్రహః॥**

**ఇతి శ్రీభగవద్రామానుజాచార్య విరచితో వేదార్థసంగ్రహః**

********

---

కంటితో చూచెను అనునదిలేదు. ఇంద్రియములను నియమించు శ్రుతిచే శాన్తిని పొందిన మనస్సుచే భక్తిచేతనే జ్ఞానస్వరూపుడైనఅతడిని చూచుచున్నాడు' అని అన్వయము. "చూచుచున్నాడు' అనగా "సాక్షాత్కరించుకొనుచున్నాడు' అనగా పొందుచున్నాడు' అని అర్థము. ఇట్లు అన్వయించుకొనుటయేమి అనగా- ఈ వాక్యమును "భక్త్యా త్వనన్యయా శక్యః" (భక్తి ఒక్కదానిచేతనే నేను పొందబడదగువాడను) అను వాక్యమును ఒకే అర్థమును చెప్పుచున్నది గదా! భక్తి అనునది జ్ఞానవిశేషమే కనుక ఇచ్చట చెప్పబడినదంతయు ఉపపన్నమే.

సారాసార...- 'ఇది సారము, ఇది అసారము' అని విభజించుటకు యోగ్యతగలదియు, అనేకమైన వేదార్థములను గ్రహించినవారును మాత్సర్యము లేనివారును కొందరు ప్రమాణములను బట్టి వ్యవహరించువారును ఉన్నారని వాని అభిమతవిషయముగా ఈ వేదార్థసంగ్రహము రచించబడినది.

********